శ్రీ చైతన్యశిక్షామృతము.

[భక్తి సిద్ధాంత సారసర్వస్వము]

అది

శ్రీ ఠాకుర భక్తివినోదునిచే

వంగభాషయందు రచింపబడి పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరుగ్రామమున

నివసించుచున్న

శ్రీరామానంద గౌడీయ మఠమందు బ్రహ్మచారియగు

ఉపదేశక, భక్తిరంజక

ఉల్లాపంతుల జగన్నాథం బి. ఏ. గారిచే

ఆంధ్రీకరింపబడి

వంగదేశమునకు ప్రాచీన రాజధాని మండలమైన శ్రీ మాయాపురమున

వెలసిన

శ్రీ విశ్వవైష్ణవ రాజసభాధ్యక్షులును

పరమహంస పరివ్రాజకాచార్యవర్య (108) శ్రీ శ్రీ విష్ణుపాద

శ్రీమద్భక్తి సిద్ధాంత సరస్వతి గోస్వామి

మహోదయులనుగ్రహించిన "నందనకోట" యందు నెలకొల్పబడిన

త్రిదండిస్వామి భక్తిరక్షక శ్రీధరునిచే

ప్రకటింపబడి

చెన్నపురి

"మినర్వా" ముద్రాలయమునందు

ముద్రింపబడినది.

పేపరు బైండు రు. 2-0-0.]   1934.   [కాలికో బైండు రు. 2-8-0.

My Divine Master's Blessings.

My Affection Incarnate,

1st February 1933.

*　　　　　*　　　　　*


*　*　I find the Supreme Lord has granted you such a cogent potentia to inculcate His Transcendental ideas among the Andhra-knowing people in the South　*　*　This book, I am sure, will enlighten the noble-minded Andhras in the transcendental Science and grammar of unalloyed devotion.

The Object of our devotion has smiled on you and will surely bestow His Blissful Blessings with laurels on your noble self through the medium of the Telugu-knowing savants.

Krishna has His Full Blessings showered on you and has given you opportunities to undertake this arduous task of translating the whole gist of the Teachings of the Supreme Lord.

Affectionately Yours,

Siddhanta Saraswati.



పరమహంస పరివ్రాజకాచార్యవర్య (108)

శ్రీ శ్రీమద్భక్తి సిద్ధాంత సరస్వతీ గోస్వామి ఠాకురు.

FOREWORD.

The Teachings of Sri Krishna Chaitanya are undying nectar. They are to be found in the immaculate career of the Supreme Lord as well as in his words meant for the guidance of his followings. The reading public in general will be immensely profitted if they care to receive. These Teachings in preference to the current ideas prevalent in civic society and the intellectual conception of Brahman and Maya.

The writer of this book is the great pioneer in the sphere of true devotion as it first fell to him in the present age the selfless and arduous task of reviving the true doctrines and precepts of The Supreme Lord Sri Krishna Chaitanya with comparative and scientific elucidation of various other theistic and atheistic thoughts. No less than one hundred works in different languages, specially in Bengali, Sanskrit and English—inestimable products of his most facile, versatile, powerful, gifted and inimitable pen are available in our midst at present. He has systematically collected the unprecedented Teachings of the Supreme Lord with very great care from the books of his true devotees who have a right to call themselves as *taught* of the Transcendental Teacher. The usefulness of the Teachings may be realised

by one and all who have a sincere mind to gain something real in their present life.

The Teachings, if carefully examined, will bear testimony to the necessity of embracing the devotional career in lieu of wordly fruitive activities whether ethical or practical, as well as of protecting themselves from the intellectual speculation of cessation from all sorts of turmoils resulting from phenomena.

The nice collection of the Teachings has brought immense good to modern Bengalee readers inasmuch as they are arranged to suit the inquisitive readers anxious to move in the path of eternal good. Upto this time, the book has not drawn the attention of the savants outside Bengal, because of its having been written originally in Bengali although many have attempted hitherto to translate the book into various languages including Hindi and English.

The present translator, *Upadesaka* M. R. Ry. Y. Jagannatham, B. A., *Bhakti-tilaka*, is a great, zealous and enthusiastic worker of the Andhra province, and he was never known to have flinched from the sacred, noble and selfless duty of bringing the Transcendental Teachings of the Supreme Lord before his fortunate brother-readers, who will, I doubt not, appreciate and encourage his labour of love to their eternal good

and benefit. He has actually rendered this Telugu Translation with unparalleled patience and perseverance. I have every hope that the able and worthy pen of *Upadesaka Bhakti tilaka* has closely followed the original, and thus uncovered the priceless treasure of the Teachings of the Supreme Lord to provide a full and undistorted view thereof to the Andhra people. True devotees of other provinces will also, I hope, follow suit in translating this book into their respective vernaculars for the eternal benefit of their fortunate countrymen.

It will not be out of place to mention here that this book has attracted the attention of the people of Bengal and it will no doubt attract the truly religious minds of the holy Country of Andhra too.

Sree Chaitanya Math,
Sreedham Mayapur
(Old Navadwip)
The 1st of October 1934.

SIDDHANTA SARASWATI.

PUBLISHER'S NOTE

It is the wish of our most beloved Master that Shree Chaitanya-Sikshamrita (the nectarine Teachings of the Supreme Lord Shree Krishna-Chaitanya), the great work of Shreela Thakur Bhaktivinode in Bengali, should be translated into the Telugu language to enable all sincere and God-fearing souls, resident in the Andhra country, to have easy access to the genuine Teachings of Mahaprabhu Shree Krishna-Chaitanya. A loyal and erudite disciple of His Divine Grace Om Vishnupad Paramahamsa Paribrajakacharyya (108) Shree Shreemad Bhakti Siddhanta Saraswati Goswami Maharaj, Mr. Y. Jagannatham, B.A., Bhakti-tilaka has been permitted to take up the translation which was finished by him in the early part of 1933. It could not, however, be ready for the Press till the beginning of 1934 when Messrs. Thompson & Co. Ltd. of Madras took up the printing of the book and they deserve all praise for its neat and attractive execution.

Shreela Thakur Bhaktivinode is the pioneer of the revival of the present world-wide movement of unalloyed devotion to the Feet of Shree Krishna promulgated by the Supreme Lord Shree Krishna-Chaitanya about 450 years ago. The religion of

transcendental spiritual love taught by Mahaprabhu Shree Chaitanya was put into writing by his associates and specially by Shree Rupa Goswami in his Bhaktirasamrita-sindhu and other immortal works.

But the Teaching of Mahaprabhu handed down intact by Shree Rupa and the other Goswamis was forgotten in course of time, and for a period of nearly two centuries the people allowed themselves to be misled by false doctrines and immoral practices of a large number of pseudo-sects who professed to teach and follow the religion of Mahaprabhu. Shreela Thakur Bhaktivinode made his appearance in this world in the early part of the last century by the Will of Krishna for making the Teaching of Mahaprabhu handed down by Shree Rupa once more available to the present age, which he did by his masterly exposition of the subject in his numerous works.

The movement thus initiated by Shreela Thakur Bhaktivinode has since spread to all parts of the world by the mercy of our Divine Master Om Vishnupad Paramahamsa Paribrajakacharyya (108) Shree Shreemad Bhakti Siddhanta Saraswati Goswami Maharaj through the preachers of the Gaudiya Math instituted by His Divine Grace for carrying on the propaganda from the Press and the pulpit in a vigorous form.

The movement has been extended in an effective form to the Madras Presidency since 1929 with the Installation of the Holy Foot-Prints of Shreeman Mahaprabhu at Shree Kurmam, Simhachalam, Kovvur and Mangalagiri. These Places were blessed by the Feet-Dust of the Supreme Lord during His travels in the South in 1510-11 A.C. Maths have subsequently been established in Madras City and at Kovvur for serving as permanent propaganda centres within the Presidency. The Madras Gaudiya Math has distinguished itself by the publication of a considerable body of devotional literature treating of the Teaching of Mahaprabhu in the English language, including a most instructive brochure on Rai Ramananda from the pen of His Divine Grace. The religion of love was first given to the world by Mahaprabhu Shree Krishna-Chaitanya at Kovvur on the bank of the sacred Godavari in a conversation with Rai Ramananda who was then the Governor of the place. With the publication of the translation of Shree Chaitanya-Sikshamrita into the Andhra language the movement in the Presidency enters on a new phase.

Sriman C. V. Venkataramana Aiyangar, B.A., B.L., who is well-known in this country for his many-sided activities in the cause of religion and public service, has very kindly promised to contri-

bute liberally by offering to bear the entire cost of the publication of the book. His Divine Grace has been graciously pleased to send His blessings to this noble friend of humanity. May the All-Love Shree Krishna shower His blessings on this great well-wisher of the Gaudiya Math for associating himself with the service of dispensing unalloyed devotion to the Feet of Shree Krishna, the eternal religion of all pure souls ; and may the All Love be pleased to attract him with an ever-increasing love to the service of His Lotus Feet.

THE GAUDIYA MATH,
ROYAPETTAH,
MADRAS,
Dated the 11th December 1934.

TRIDANDI-BHIKSHU
BHAKTI RAKSHAK SRIDHAR.

పీఠిక.

"బ్రహ్మజ్ఞానముకంటె నుత్కృష్టమగు జ్ఞానమొకటి కలదా? ఉన్నచో నది యేది? దానికి ఫలమెయ్యది? భగవంతుఁడు, లేక, ఈశ్వరుఁడనువాఁ డొకఁడు కలఁడా? అతని సంబంధమగు జ్ఞానమునకుఁ బేరేమి? అతఁడు సోపాధికుఁడా? నిరుపాధికుఁడా? జగత్తనునదెయ్యది? దానికస్తిత్వము కలదా? లేక నది మిథ్యాభూతతత్త్వమా? జీవుఁడన నెవఁడు? అతఁడు చిన్మయుఁడా? లేక మాయాకల్పితుఁడా? అతనికస్తిత్వము గలదా? ఈశ్వర జగత్తులతో నతనికిఁ గల సంబంధమెట్టిది? అతని స్వధర్మమెయ్యది?"— ఇత్యాదికమగు జిజ్ఞాస కొందఱు మానవులకుఁ దమ పూర్వజన్మసుకృతముచేఁ గలుగుచున్నది.

ఈప్రశ్నల కుత్తరము లాలోచించువారు సాధారణముగఁ గర్మఠులు, యోగులు, జ్ఞానులు, భక్తులు నను నాలుగు తెగలకుఁ జెందియుందురు. ఈ నాలుగు తెగలవారలకును దమ జిజ్ఞాసాఫలముగ నేర్పడు నుత్తరము లధ్యాత్మవిచారమందుఁ దమ దృష్టికనురూపముగ లభించెడు నవస్థాన తారతమ్యమునుబట్టి సహజముగ భిన్నభిన్నములై యుండును. కాని పై ప్రశ్నల కన్నిఁటికిని వాస్తవమును, సమగ్రమునునగు సమాధానము కావలయునన్నఁ బ్రాకృత పురుషుల నాశ్రయింపక నప్రాకృత తత్త్వపరిచయముగల మహాపురుషు నొకని నాశ్రయింపవలసియుండును. కాంతాకనకములయొక్కయుఁ, దద్వికారములయొక్కయు సమ్మేళనమే ప్రకృతియనఁబడుచున్నది. కాని కాంతాకనకములయందనురక్తి జయింపఁబడినంతనే ప్రకృతి జయము గలుగుచున్నదనుట సరికాదు. ఏమనఁ, బ్రతిష్ఠారూపమగు ప్రకృతి వాసన మహాబలీయమగుచు నెంతటివానినైనను విడుచునదికాదు. కావునఁ బ్రతిష్ఠాజయమే ప్రకృతి జయమగుచున్నది. కనుక కామినీ కాంచన ప్రతిష్ఠలను నిర్జించిన యతఁడే యప్రాకృతుఁడగుచున్నాఁడు. అట్టి యప్రాకృతుఁడగు

మహాపురుషుఁడు లభించినఁగదా యప్రాకృత విషయపరిచయము మనకుఁ గలుగఁగలదు?

శ్రీకృష్ణ మాయామోహితమగు నీకలియుగమునఁ బరమ పావనమగు మన భారతవర్షమునందుఁ గూడ నందఱును గురుస్థానమలంకరింపఁ బూనువారేకాని శిష్యపదవి నంగీకరించువారు ప్రాయికముగఁ గానరారు. అందఱును గురువులే యగుటచే మాయావాద ప్రచారకులును, హరినామ విక్రయ జీవనులును, బరమతదూషకులును, మర్మోద్ఘాటకములగు పరుషవాక్యము లాడువారును, దర్శన స్పర్శనాదులకో యని స్త్రీలను శిష్యురాండ్రుగఁ బరిగ్రహించువారును, సమయోచిత సంభాషకులును, నితాంతహేయమగు రహస్య ప్రవర్తనముగలవారును నగు గురునామధారకులు దేశమందంతటను నిండి యాసురవృత్తి నవలంబించి కలిధర్మ పోషకులగుచున్నారు. అందువలనఁ గలిజన నిస్తారకుఁడగు మహాపురుషుని గుర్తించుట యీకాలమున దుర్ఘటమగుచున్నది.

కాని భాగ్యవశమున నట్టి యప్రాకృత లక్షణ లక్షితుఁడగు మహావ్యక్తియొక్క చరణముల సేవ లభించినవానికి నప్రాకృత తత్త్వ పరిచయము సులభమగుచున్నది. పైనిఁ జెప్పిన నాలుగు తరగతులవారిలో భక్తుని కొక్కనికే ప్రకృతిసంబంధము పూర్తిగ విడివడుచున్నదను విషయ మీగ్రంథమున సహేతుకముగ నిరూపింపఁబడినది. భక్తిదేవి స్వతంత్ర వృత్తి గలదగుచు జ్ఞానయోగకర్మలను దన కన్నుసన్నలనే మెలఁగునట్లొనర్చుచున్నదను విషయము వైజ్ఞానిక విధమున నిందు విమర్శింపఁబడినది.

శుద్ధభక్తియను శబ్దమే మన యాంధ్రదేశమున నింతవఱకును వినరాదు. కర్మమిశ్రమును, జ్ఞానమిశ్రమును, సోపాధికమును, బహ్వీశ్వర పూజారూపమును నగు భక్తియొక్క యీషత్పరిచితిమాత్రము కలదు కాని యదియైనను వైజ్ఞానికపద్ధతితో నాచరించువిధము గూడఁ దెలియఁబడదయ్యెను. భగవంతునియొక్కయు, భగవదధికార ప్రాప్త జీవులయొక్కయు నామము

లన్నింటియందును సమబుద్ధిచేసి యెవరికిఁ దోఁచినట్లు వారలానామములను గీర్తింపుచుఁ దన్మూలమున నామాపరాధమొనర్చి యాసంగతి నెఱుంగఁజాలకున్నారు. కొందఱు కపటరతినిగాని, జడరతినిగాని ప్రకటించుచు భావసంపన్నత్వముకొఱ కుద్యుక్తులై హాస్యాస్పదులగుచున్నారు. భక్తునకును, భజనీయునకును గల సంబంధముగూడఁ దెలియకుండఁ గొందఱంధ ప్రక్రియగ భజన సలుపుచున్నారు.

ఇట్టి మహాలోపములు సాధ్యమైనంతవఱకు నివారణ కాఁగలవనుచు నీజన్మయందు నాకు లభించిన యీతనుమానసములను సద్వినియోగము సేయు-తలఁపుతో సన్మద్గురుసార్వభౌముల యాజ్ఞగైకొని వారి కత్యంతప్రియమును, వంగభాషాంతర్గతమును నగు నీ "శ్రీ చైతన్యశిక్షామృతము"ను గుర్వనుగ్రహబలముచే నాంధ్రీకరించితిని. ఇందుఁ బైని వివరించిన ప్రశ్నలన్నింటికిని సరళములును, వైజ్ఞానికములును నగు సదుత్తరములు లభించుటయే కాక కోమల శ్రద్ధగలవారలకైనను జైవధర్మమగు శుద్ధభక్తి నెట్లు క్రమప్రథతో వైజ్ఞానిక విధానమున నాచరింపనగునో తద్విషయముగూడ నత్యద్భుత సామర్థ్యముతో నతి విపులముగ వివరింపఁబడినది. నేయేల? శుద్ధభక్తియొక్క సర్వోచ్చస్థితిని స్థాపించుచుఁ దదుపలబ్ధికొఱకు నుపకరించు సూక్ష్మాతిసూక్ష్మ విషయములనుగూడఁ బ్రదర్శించెడు నపూర్వగ్రంథ మాంధ్రభాషయం దిప్పటికిది యొక్కటియే యని నొక్కి వక్కాణింపవచ్చును. సంసారసముద్రమును దరించుటకై యాంధ్రసోదర సోదరీమణులకు లభించిన భక్తిపోతము త్రోవరేవెఱుఁగకుండ జనుండు నట్లు లీయుత్తమగ్రంథము చుక్కానువలెను, దిక్సూచికవలెను ఉపకరించుననుటలో నెట్టి సందేహమును లేదు. ఆంధ్రదేశ మహాశయు లీ విషయము నవిలంబితముగ గ్రహింతురుగాక.

ఈగ్రంథమున కంతకును మకుటమువలెనున్న "జ్ఞానవిచార" మను నధ్యాయమును శ్రద్ధాసహితముగను, నిష్పాక్షికముగను ఒక్కసారిపఠించినను చాత్తలికతానిరాసులగు బ్రహ్మమతస్థులు మున్నగువారలకుఁ గల నిశ్చితాభి

ప్రాయములఁ గూర్చి వారలకది పునర్విమర్శనమున కాహారమిడుటయే కాక భక్తివంకఁ గొంచెపుదృష్టితోఁ జూచు బ్రహ్మజ్ఞాన సర్వస్వులగు నిర్విశేష వాదులచేఁగూడ నది తల యూపించఁగలదని చెప్పవచ్చును.

భక్తిసిద్ధాంత సారస్వతమని చెప్పనొప్పు నీ గ్రంథమునకు వంగభాష యందు "శ్రీ చైతన్యశిక్షామృత" మను నామము గలదు. గుర్వాజ్ఞ ననుస రించి యీనామమే యీ నా యనువాదమునకుఁ గూడ నియుక్తమైనది. స్వయం భగవానుఁడగు శ్రీకృష్ణుఁడు భక్తజనుల ననుగ్రహించుటకై స్వదా స్యమంగీకరించి భక్తరూపుఁడగుచుఁ వంగదేశమున "ప్రాజ్ఞవ (శ్వేత) ద్వీప" మందు "నదియా" యను పట్టణమున నేఁటికి 448 సంవత్సరముల క్రిందటఁ గృష్ణ చైతన్యనామముతో నుదితుఁడయ్యెను. ఈ మహనీయునికే గౌరా (శ్వేతా)ంగుఁడను మఱియొక పేరుగూడఁ గలదు. భాగ్యవంతులగు నీతని యనుయాయులు గౌరీయులనఁబడుచున్నారు. శ్రీ చైతన్యస్వామి జీవుని స్వధర్మమును సుస్పష్టముగ నిరూపించి మాయాధీనుఁడగు జీవుఁడు మాయఁ దొలఁగి తన స్వధర్మమును మఱల గ్రహించుటకు వలయు శిక్ష తన పారిష దుల కనుగ్రహించెను. ఆశిక్షయే యీ యనువాదగ్రంథమున నాంధ్రులకు లభింపఁగలదు. ఆనందమయ విగ్రహుఁడగు సాక్షాద్భగవంతుని ముఖము నుండి వెలువడిన శిక్ష యమృతమే యగుచున్నది గాన నా శిక్షామృత మీ గ్రంథమందు వృష్టులుగను, ధారలుగను నిరూపింపఁబడినది.

జీవుని కస్తిత్వములేదనియు, బ్రహ్మయే మాయావరణము నొంది జీవ నామముతో వ్యవహరింపఁబడుచున్నాఁడనియు, మాయఁ దొలఁగినేని జీవుఁడే బ్రహ్మ యగుచున్నాఁడనియుఁ జెప్పి యిట్లు కేవలాద్వైత వాద ప్రయుక్తమగు నభేదవాదమును శ్రీ శంకరస్వామి ప్రకటించెను. తదుపరి శ్రీ రామానుజస్వామి బ్రహ్మయనిన స్వభావముచే నిర్దోషుఁడును, నవధి లేని వియు, నత్యుత్తమములు, నసంఖ్యాకములు నగు కళ్యాణగుణములు గల పరమ పురుషుఁడునగు నీశ్వరుఁడేయనియు, జీవుఁడు చిద్రూపియు, నణు

ప్రాయుఁడనియుఁ జెప్పి జీవేశ్వరులకు స్వరూప స్వభావ వైలక్షణ్యము గలుగుటచే భేదమొప్పుకొనుచున్నను జీవసృష్టియే కాక సర్వముగూడ నీశ్వర శరీరమే యగుటచే మఱల వారల కభేదమంగీకరించి యివ్విధమున నతఁడు వెండియు నద్వైతవాదమునే యాదరించెను. శ్రీమధ్వస్వామి జీవేశ్వరుల కస్తిత్వమును, గేవల భిన్నత్వమును గలదని చెప్పి కేవలద్వైతవాదమును స్థాపించెను. శంకరుని నిర్విశేషాద్వైతమును, రామానుజుని విశిష్టాద్వైతమును, ఆనందతీర్థుని శుద్ధద్వైతమును జీవేశ్వరసంబంధమగు కేవలాభేదమును గేవలభేదమును, మాత్రమే స్థాపించుటచే నవి శ్రుత్యభిప్రాయము ననుసరింపనందున నసంపూర్ణసిద్ధాంతములే యగుచున్నవి. ఏమన, "యాయాశ్రుతిర్జల్పతి నిర్విశేషం, సాసాభిధత్తే సవిశేషమేవ." కనుక భేదాభేదలక్షణములు గల ద్వైతాద్వైతములను రెండుమతములను నిరసించు నభిప్రాయముతోడనే శ్రుతులయం దచ్చటచ్చట నుభయమతపోషకములగు వాక్యము లుపయోగింపఁబడుట దానెఱిఁగియుండుటచే భగవంతుఁడగు శ్రీ చైతన్యదేవుఁడు భేదాభేదములయొక్క యుగపత్సత్యత్వము నంగీకరించి యది మానవయుక్తి కందనిదగుటచే దీని నచింత్యభేదాభేదతత్త్వమని పేర్కొని సత్యాన్వేషణమున కిదియే యవధియని సిద్ధాంతీకరించెను. ఈ తత్త్వము ప్రథమవృష్టి పంచమధారయందుఁ జక్కగ వివరింపఁబడెను. ఈరీతిగ శ్రుతివాక్యముల సమంజసతఁ జూపు కార్యము శ్రీ చైతన్యదేవునికే సాధ్యమయ్యెను. ఈ యపూర్వవిషయము గూడ నీగ్రంథమందే లభ్యమగుచున్నది కావున నాంధ్ర సోదరసోదరీమణులు దీనిని గ్రహించి కృతార్థులయ్యెదరుగాక.

శ్రీ చైతన్యుని శిక్ష వంగభాషయందు శ్రీ ఠాకురు భక్తివినోదునిచే రచింపఁబడినది. ఈమహానీయుఁడు క్రీ. శ. 1838 సంవత్సరము సెప్టెంబరు తే 2 దిని నవద్వీపమండలమం దుదితుఁడై 35 సంవత్సరములు దొరతనము

వారిక్రింద ప్రధాన దండనాథ పదవి మున్నగు పదవుల నలంకరించి 20 సంవత్సరము లుపకారవేతనము నొంది 1914 సంవత్సరము జూను తే 23 దిని జగద్రంగమునుండి తిరోహితుండయ్యెను. ఈ పరమపావనుండు తన జీవితకాలములో నాంగ్లేయ, వంగ, ఉత్కళ, హింది, పారసీక, సంస్కృత భాషలలో శతాధికములగు గ్రంథములను శుద్ధభక్తిని గూర్చి రచించి యథార్థ వేదాంతమార్గ ప్రదర్శకుండయ్యెను. నే నిపు డాంధ్రీకరించిన యీ చైతన్య శిక్షామృతము శుద్ధభక్తియందుఁ బ్రథమపాఠరూపమగుచు వారి రచనలలో నొక చిన్నగ్రంథమే యగుచున్నది. అయిన నిది విశేషమహత్త్వము గలదగుచు నాంధ్రదేశమునకే కాక దక్షిణ భారతదేశమునకే యిది యపూర్వ గ్రంథమగుచున్నది.

శుద్ధభక్తిరహితమును, గర్మాసక్తమును, శుష్క వేదాంతనిరతమును నగు నాంధ్రలోకము నుద్ధరింప నెంచి యస్మద్గురువరులు వంగభాషలో నున్న యీ యుత్తమగ్రంథము నాంధ్రీకరించుటకుఁ దగిన యాజ్ఞయు, శక్తియు 1932 సంవత్సరమున భువనేశ్వరమందు వారితో నేనుండు దినములలో నా కనుగ్రహించిరి. సత్యము చెప్పవలయుననిన, వారు నన్ను నిమిత్తమాత్రముగఁ జేసికొని వారు సంకల్పించిన యీ యాంధ్రీకరణకార్యము నన్నుఁ బట్టి వారే యొనర్చిరని చెప్పక తీఱదు. కాని యీవిషయమందఱకు బోధపడునదియు, విశ్వసనీయమగునదియు, గాదు. శక్తిసంచార మొనర్పఁజాలని కేవల మనుష్యుఁడు యథార్థగురు వెన్నఁడును గాఁజాలఁడు.

ఆంధ్రీకరణము పూర్తియైనదని నేను విన్నవింప శ్రీ గురువరు లీగ్రంథ మచ్చుపడవలయునని సంకల్పించుటయు నా కార్యము వెంటనే సఫలమయ్యెను. శాంతమూర్తులును, నవనీత తుల్యహృదయులును, విద్వన్మణులును, గురుశ్రేష్ఠులును నగు భక్తిరక్షక శ్రీధరస్వామివారును, గురుకార్య

దీక్షాపరులును, మహోపదేశములును నగు శ్రీ హయగ్రీవబ్రహ్మచారిగారును నాయాంధ్రీకరణమునుబరిశీలించి యనుమోదించిన యలఁతికాలముననే సాధుజనాగ్రణియగు భక్తిశాస్త్రి శ్రీమాన్ నృసింహానంద బ్రహ్మచారిగారును, నిగర్వ శిరోమణులును, వినీత వేషులును, పరోపకార పారీణులును నగు భక్తి క్షేమ శ్రీ సి. వి. కృష్ణస్వామి అయ్యరు బి. ఏ గారును గలసి చెన్నపురి థామ్సన్ కంపెనీ యధికారులగు సుదార హృదయులు శ్రీమాన్ సి. వి. వేంకటరమణ అయ్యంగారి సాయమువడసి వారిచే నీ గ్రంథము నచ్చొత్తింపించిరి.

వంగ భాషామాతృకయందుఁ గల ప్రమాణ శ్లోకాదులను గొన్నింటిని నేనిందు వదలిపెట్టితిని. ఏమన, వానికి మాతృకలగు గ్రంథముల పేళ్లయిన మన యాంధ్రదేశమందింతవఱకుఁ దెలియనందున నట్లొనర్చితిని. ఈ గ్రంథమున భాగవతప్రమాణములే మెండుగఁ గాననగును. "భా" యనిన శ్రీ భాగవతమనియు, "11-11-6" అనిన నేకాదశస్కంధమును, నేకాదశాధ్యాయమును, ఆఱవశ్లోకమునని యర్థము. ఈరీతిగ నన్నియును గ్రహింపనగును.

ఈగ్రంథ మచ్చుపడుచుండు దినములలో ముద్రితపత్రముల నన్నింటిని నేనొక్కఁడనే సవరింపవలసివచ్చుటచేతను, నాకాపనియందుఁ దగినంత యనుభవము లేకుండుటచేతను, గ్రంథమచ్చుపడునది కేవలాంధ్ర ముద్రణాలయము కాకుండుటచేఁ దదధికారులసాయముగూడ నాకంతగ నుపయోగింపకుండుటచేతను, ఈగ్రంథమం దచ్చుతప్పులు కొన్ని చూపట్టుచున్నవి. ద్వితీయముద్రణమం దెట్టి స్ఖాలిత్యములును లేకుండునట్లు చేయఁ బ్రయత్నింతును. అయినను వీనియందే దృష్టి నిలుపక యిది యపూర్వ గ్రంథమను విషయము జ్ఞప్తియందునిచి విషయగ్రహణమందే పాఠక మహాశయులు సంసక్తులగుచుఁ దమజన్మమును జరితార్థత నొందింతురు గాకయని కోరుచున్నాను.

ఈగ్రంథము శ్రీ ఠాకురు భక్తివినోదుని గ్రంథమందుఁ బ్రథమభాగమే యగుచున్నది. "రసతత్త్వ" మను ద్వితీయభాగము చిన్నగ్రంథమే యైనను నిగూఢవిషయము గలిగి యర్హత గల జీవులచేతనే పఠనీయమగుచున్నది. శ్రీ గుర్వనుగ్రహముచే నది కూడ నచిరకాలములోఁ బ్రత్యేకగ్రంథముగ వెలువడఁగలదు.

ఇట్లు హరిభక్త పాదరేణువు

యల్లాపంతుల జగన్నాథం బి. ఏ.

ఉపదేశక, భక్తితిలక.

శ్రీరామానంద గౌడీయమఠము
కొవ్వూరు (పశ్చిమగోదావరిజిల్లా)
1934సం॥ అక్టోబరు తే 15 ది

విషయసూచిక.

ప్రథమవృష్టి—సామాన్యరీతిని బరమార్థ నిర్ణయము సేయుట.

ద్వితీయవృష్టి—గౌణవిధి, లేక, ధర్మాచారము.

తృతీయవృష్టి—ముఖ్యవిధి, లేక, వైధీభక్తి.

చతుర్థవృష్టి—రాగానుగాభక్తివిచారము.

పంచమవృష్టి—భావభక్తి విచారము.

షష్ఠవృష్టి—ప్రేమభక్తి విచారము.

శ్రీ శ్రీ రాధాకృష్ణాభ్యాం నమః.

శ్రీ చైతన్యశిక్షామృతము.

ప్రథమ వృష్టి—ప్రథమ ధార.

శ్లో. సంసారదావానలలీఢలోక
త్రాణాయ కారుణ్యఘనాఘనత్వం
ప్రాప్తస్య కల్యాణగుణార్ణవస్య
వందేగురోః శ్రీ చరణారవిందమ్.

నమస్కారము.

భ్రమజనితములును, అసంపూర్ణములును, ఒకదానినొకటి సదా యధిక్షేపించుచుండునవియును నగు సకల సిద్ధాంతములును ఏ కృష్ణభక్తియందు పర్యవసానము నొందుచున్నవో అట్టిభక్తిని మన కనుగ్రహించిన శ్రీకృష్ణచైతన్యునను ముందుగ సమస్కరించి "శ్రీ చైతన్యశిక్షామృత" మను పేరు గల యీగ్రంథమును రచించుటయందుఁ బ్రవృత్తుఁడ నగుచున్నాను.

వస్తు నిర్దేశము— ఈశ్వరుఁడు, చిత్తు, జడము.

ప్రపంచమందు మూఁడు పదార్థములు గోచరించుచున్నవి. ఆమూఁటికిని ఈశ్వరుఁడనియు, జేతనమనియు, జడమనియుఁ బేళ్లు. * ఇచ్ఛాశక్తి లేని పదార్థములను మనము జడములందుము. మన్ను, ఱాయి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, ఇల్లు, వనము, పైరు, వస్త్రము, శరీరము మొదలగు నిచ్ఛారహి-

---

* సుపర్ణావేతౌ సయుజౌ సఖాయౌ, యదృచ్ఛయా కృతనీడౌ చ వృక్షే,
ఏకస్తయోః ఖాదతి పిప్పలాన్న, మన్యోనిరన్నోఽపి బలేవ భూయాన్.
భా. 11.11.6.

తములగు వస్తువులు జడములు. మనుష్యుడు, పశువు, పక్షి, పురుగు, పతంగము మొదలగునవి చేతనములు. వీనియందు విచారశక్తియు, జ్ఞానశక్తియుం గూడ గలవు. కాని మనుష్యునియందు గల విచారశక్తి యితర చేతన పదార్థములయందు లేదు. అందువలననే మనుష్యుడు సమస్త చేతనాచేతనములకును రాజని గ్రంథములు చెప్పుచున్నవి. * సమస్త చేతనాచేతనములను సృష్టించినవాడు ఈశ్వరుడు. ఈశ్వరునకు జడశరీరము లేకపోవుటచే వానిని మనము చూడజాలము. అతడు పూర్ణస్వరూపుడగు శుద్ధ చేతనపదార్థము. అతడే సకలమును సృష్టించువాడును, రక్షించువాడును, నియమించువాడును. † అతడనుగ్రహించెనా మనకు సకల శుభములును గలుగును. లేనియెడల మనకు సర్వనాశనరూపములగు నమంగళములే గలుగుచుండును. అతడు భగవత్స్వరూపముతో వైకుంఠధామమునందు సదా రాజ్యము చేయుచుండును. అతడు సమస్తప్రభువులకును ప్రభువు. అతని యిచ్ఛానుసారముగ ప్రపంచమునందలి సమస్తకార్యములు జరుగుచుండును.

ఈశ్వరుని యాకృతి జడముకాదు. జడపదార్థములందెట్టి స్థూలరూపముగలదో, అట్టి స్థూలస్వరూపమీశ్వరునకులేదు. ఆ కారణముచేతనే మనము నింద్రియముల మూలమున గుర్తింపజాలము. కనుకనే యీశ్వరుడు నిరాకారుడని మనకు వేదము చెప్పుచున్నది.

---

* సృష్ట్వా పురాణి వివిధాన్యజయాత్మశక్త్యా, వృక్షాన్ సరీసృపపశూన్ ఖగదంశమత్స్యాన్. తైస్తైరతుష్టహృదయః పురుషం విధాయ, బ్రహ్మావలోకధిషణం ముదమాప దేవః.

భా. 11.9.28.

† స్థిత్యుద్భవప్రలయహేతురహేతురస్య, యత్స్వప్నజాగరసుషుప్తిషు సద్బహిశ్చ దేహేంద్రియాసుహృదయాని చరంతియేన, సంజీవితాని తదవేహి పరం నరేంద్ర!

భా. 11.3.39.

సమస్తపదార్థములకును ఏదో యొక స్వరూపముండియే యున్నది. కనుక ఈశ్వరునకుఁగూడ నొక స్వరూపము గలదు.*

భగవంతుని చిన్మయ స్వరూపము.

జడవస్తువుల స్వరూపము జడమయము. చేతన పదార్థముల స్వరూపము చేతనమయము. మనము నిజముగఁ జేతనపదార్థములమైయుండియు జడ శరీర సంపన్నులమగుచున్నాము. అందువలన మన చేతనమగు స్వరూపము జడమయస్వరూపముచే నావరింపఁబడి గుప్తమైనది. ఈశ్వరుఁడు విశుద్ధ చేతనమయుఁడు. అతనికిఁ జేతనమయస్వరూపము తప్ప వేరొండు స్వరూపము లేదు. ఆ చేతనమయస్వరూపమే యతని యాకారము. అట్టి యీశ్వరుని యాకారమును మనము మన శుద్ధచేతనమగు నేత్రముతో, అనఁగా, భక్తి నేత్రములతోఁ జూడఁ గలుగుదుము † కాని జడనేత్రముతో, అనఁగా, మాంసనేత్రముతోఁ జూడఁజాలము.

నాస్తిక స్వభావము.

కొందఱు నిర్భాగ్యులకు ఈశ్వర విశ్వాసముండదు. వారల జ్ఞాన నేత్రము మూయఁబడియుండుటయే యిందులకుఁ గారణము. తమ జడచక్షువులతో నీశ్వరుని యాకారముఁ జూడఁజాలరు గనుక ఈశ్వరుఁడనువాఁడు లేనే లేఁడని వారల యూహ. పుట్టంధులు సూర్యుని యాకారము గనుట లేనట్లె సమగ్రులో, అట్లే నాస్తికు లీశ్వరవిశ్వాసవిహీనులై యసమర్థులగుచున్నారు.

* అంగాని యస్య సకలేంద్రియ వృత్తిమంతి, పశ్యంతి పాంతి కలయంతి చిరం జగంతి ఆనందచిన్మయ సదుజ్జ్వలవిగ్రహస్య, గోవింద మాది పురుషం తమహం భజామి

బ్రహ్మసంహిత 5.32.

† ప్రేమాంజనచ్ఛురిత భక్తివిలోచనేన, సంతస్సదైవ హృదయేషు విలోకయంతి యం శ్యామసుందర మచింత్యగుణస్వరూపం, గోవిందమాది పురుషం తమహం భజామి.

బ్రహ్మసంహిత 5.38.

* మనుష్యుఁడు స్వభావసిద్ధముగ నీశ్వర విశ్వాసము కలిగియేయున్నను బాల్యకాలమునుండియు నసాధువుల సహవాసము కలిగి వారలచేఁ గుతర్క పరిచితి నొంది తన్మూలమునఁ గ్రమక్రమముగఁ జెడు సంస్కారములకు లోఁబడుటచే నీశ్వర విశ్వాసము వానికిఁ గలుగదు. అట్టి విశ్వాసము లేకుంటచే వానికే నష్టముగాని యీశ్వరునకెట్టి నష్టమును గలుగదుగదా ?

“వైకుంఠధామ” మని చెప్పుటచే నది యేదో ఒక జడమయ ప్రదేశ మనుకొనుట యుచితము కాదు. మద్రాసు, బొంబాయి, కాశ్మీరము, కలకత్తా, లండను, ప్యారిస్ మున్నగు సకల స్థానములును జడమయములు. ఆ యా స్థానములకుఁ బోవలెనన్న ననేకములగు జడమయభూములను, జడమయదేశములను దాఁటి పోవలసియుండును. సముద్రముమీఁదగాని, రైలుమార్గమునఁగాని పోయినను మనకు విశేషకాలము పట్టును. కాలినడకచేతను గూడ మన మా యా స్థలములకుఁ బోఁగలుగుదుము. కాని వైకుంఠమట్టి జడ స్థానియమగు ప్రదేశము కాదు. అది సమస్త జడ జగత్తు నతిక్రమించిన యొక యవస్థా విశేషము † అది చిన్మయమును, నిత్యమును, నిర్దోషము నగు స్థానము. [illegible]

చిద్ధామ, మనఁగా వైకుంఠము భక్తిచే లభ్యమగునది.

---

* ప్రవృత్తించ నివృత్తించ జనా నవిదురాసురాః నశౌచం నాపిచాచారో నసత్యం తేషు విద్యతే అసత్య మప్రతిష్ఠం తే జగదాహు రనీశ్వరం అపరస్పర సంభూతం కిమన్యత్కామహైతుకం.

గీతా 16.7 & 8.

† శ్రియః కాంతాః కాంతః పరమపురుషః కల్పతరవో
ద్రుమా భూమిశ్చింతామణి గణమయీ తోయమమృతం
కథా గానం నాట్యం గమనమపి వంశీప్రియసఖీ
చిదానందం జ్యోతిః పరమపి తదాస్వాద్యమపి చ
స. యత్ర క్షీరాబ్ధి స్స్రవతి సురభీభ్యశ్చ సుమహాన్

తోఁ జూచుటకుఁగాని, మనస్సుతో నూహించుటకుఁగాని యది సాధ్య పడదు. అట్టి యచింత్యమగు ధామమునఁ బరమేశ్వరుఁడు సదా విరాజమానుఁడై యుండును. వానిని మనము సంతుష్టునిఁ జేయగలిగినచో మన మాతని యవస్థానమునకుఁ బోయి నిత్యము పరమేశ్వరుని సేవ చేయుచు నుండగలము.

జడజగత్తు సుఖము

ఈ జగత్తునందు మనము దేనిని సుఖమనియందుమో అది నిత్యమైనది కాదు. క్షణకాలముండి యది నశించిపోవును. ఈ ప్రపంచమందు సమస్తము దుఃఖమయము. జన్మ మనేక కష్టములకును, దుఃఖములకును, ఆస్పదమగుచున్నది. జననమందిన వెనుక నాహారాదులచేఁ గదా శరీర పుష్టి కలుగును? అట్టి యాహారాదులు లభింపనియెడల క్లేశములకుఁ గారణమగును. శరీరమునకుఁ బీడ కలుగని సమయమే లేదు. శీతము, ఉష్ణము మొదలగునవి శరీర సంబంధములగు పీడలు. ఈ పీడలు తొలఁగవలెనన్న నాశరీరము నే యనేక కష్టములకుఁ బాలుచేసి ధన సంపాదనమందు వినియోగింపవలసి యుండును. ఇండ్లు మున్నగునవి కట్టుకొననియెడల సుఖజీవనము కలుగదు. వివాహము చేసికొనుటయు, బిడ్డలను గనుటయు, గృహనిర్మాణానంతర మవసరముగఁ దోఁచును. క్రమముగ వృద్ధత్వము సంభవించినపుడు మనుజుని కేదియును రుచింపదు; దేనియందును బుద్ధిపోదు. ఇతరులతో వాద ప్రతివాదములు సేయుచు ననేక కష్టము లనుభవింపవలసియుండును. నిజముగ సంసారమునందు దుఃఖ మిశ్రితము గాని సుఖము లేనే లేదు. ఏ క్షణకాలము దుఃఖములేనట్లు మనకుఁ గనుపించునో, మనకుఁ గల యేదే నొక లోపమే క్షణ

నిమేషార్ధాఖ్యో వా వ్రజతి న హి యత్రాపి సమయః
భజే శ్వేతద్వీపం తమహమిహ గోలోకమితి యం
విదంతస్తే సంతః క్షితివిరళచారాః కతిపయే.

బ్రహ్మసంహిత 5-55 & 56.

కాలమందు పూర్తియైనట్టు మనసు గోచరించునో, దానినే లోకమున సుఖాముగ భావింతురు. ఇటువంటి సంసారమునందు గలకాలము మనము ప్రవర్తింపుచుండుట చాలఁ గష్టకరమగు విషయము. పరమేశ్వరుని వైకుంఠస్థానమును బొందఁగలిగితిమేని మఱి యిట్టి యనిత్య సుఖ దుఃఖము లెవ్వియు మనకు గలుగవు. నిరంతర నిత్యానందలాభము మనము పొందఁగలుగుదుము. కనుక పరమేశ్వరుని సంతుష్టునిఁ జేయుమార్గము నన్వేషించుటయే మనకుఁ గర్తవ్యము.

ప్రథమ వయస్సున జ్ఞానోదయ మగుచుండఁగనే ఈశ్వరభజన మారంభించు టావశ్యకము.

మానవునకేనాఁడు జ్ఞానోదయమగుచున్నదో ఆనాఁటనుండియే పరమేశ్వర తుష్టిసాధన మొనరించుట మనుజునకు శ్రేయస్కరము * "ప్రస్తుతము మనము సంసారమందలి సుఖభోగముల ననుభవించి వార్ధక్య దశ రాఁగానే యీశ్వర తోషణసాధనముల నవలంబింత" మని యాలోచింతుమేని నేదియు జరుగదు. కాల మతిక్రమించినచో నది మఱల వచ్చునదికాదు. ఏదినమందు గర్తవ్యజ్ఞానము కలుగుచున్నదో అదినమునుండియే హరితోషణసాధనము నవలంబించుట చాల నవసరము. ముఖ్యముగ, మానవ జీవనము మిక్కిలి దుర్లభమును, అస్థిరమును అగునది. † మనల నేనాఁడు

---

* కౌమార ఆచరేత్ప్రాజ్ఞో ధర్మాన్ భాగవతానిహ
దుర్లభం మానుషంజన్మ తదప్యధ్రువ మర్థదమ్.
తతో యతేత కుశలః క్షేమాయభవమాశ్రితః
శరీరం పౌరుషం యావన్న విపద్యేతపుష్కలమ్.

భా. 7-6-6 & 10.

† లబ్ధ్వాసుదుర్లభమిదంబహుసంభవాంతే, మానుష్యమర్థద మనిత్యమపీహ ధీరః తూర్ణం యతేత నపతేదనుమృత్యుయావన్నిఃశ్రేయసాయ విషయః ఖలుసర్వతస్స్యాత్. భా. 11-9-29.

మృత్యువు తనవాత వేసికొనునో అది యెవ్వరును జెప్పఁజాలరు. బాల్యమందుఁ బరమేశ్వర తుష్టిసాధనము సేయుట అసంభవమని మనమెన్నఁడును దలఁపరాదు. మనము ఇతిహాసములను దిలకించినయెడల ధ్రువుఁడును, ప్రహ్లాదుఁడును మిక్కిలి చిన్నబిడ్డలై యుండఁగనే యీశ్వరానుగ్రహమునకుఁ బాత్రులైరనువిషయము మనకుఁ దెలియును. ఒక మానవ మాత్రునకుఁ జేయ సాధ్యపడిన యొక కార్యము వేఱొక మానవుఁడు సేయఁబూనినఫు డది చేయఁగలిగియే యుండునుగదా ? ఇందువిషయమై సందేహము దేనికి ? ముఖ్యముగ నేది ప్రథమ వయస్సునుండియు నభ్యసింపఁబడుచున్నదో, అది క్రమ క్రమముగ మనుష్యునకు స్వభావరూపముగఁ బరిణమించి తీఱును.

భజన మొనర్పుటకు నాలుంగు కారణములు.

పరమేశ్వర తుష్టిసాధన * కొఱకు అవస్థాభేదమును బట్టి మానవ బృందము సేయు యత్నమునకు నాలుంగు కారణములు గనఁబడుచున్నవి. అవి యేవన,—(1) భయము (2) ఆశ (3) కర్తవ్య బుద్ధి (4) రాగము. నరక భయముచేతను, ధనాభావముచేతను, బీడ లేక మృత్యుభయముచేతను బరమేశ్వరుని భజించువారు భయప్రేరేపణచే నీశ్వరారాధన సేయుచున్నారు. సంసార సుఖోన్నతి లాభము గోరుచు విషయతర్పణముకొఱకు హరిభజనము సేయువారు ఆశావశులై యీశ్వరసాధన సేయువారని చెప్పనగును. ఈశ్వరారాధనచే లభ్యమగు పవిత్రసుఖము ప్రప్రథమమున భయముచేతనో, లేక ఆశచేతనో తదారాధన

* తుష్టేచ తత్ర కిమలభ్యమనంత ఆద్యే, కింతైర్గుణవ్యతికరాదిహయే స్వసిద్ధాః, ధర్మాదయః కిమగుణేనచ కాంక్షితేన, సారంజుషాంచరణయోరుపగాయతాంనః, ధర్మార్థకామ ఇతియోఽభిహితస్త్రివర్గ ఈక్షాత్రయీనయదమౌ వివిధాచవార్తా, మన్యే తదేత దఖిలం నిగమస్య సత్యం, స్వాత్మార్పణం స్వసుహృదః పరమస్యపుంసః.

భా. 7-6-33 & 34.

ముందు ప్రవృత్తులగు వారి నసేవులను దదాశా భయ పరిత్యాగపూర్వకముగు శుద్ధభజనమం దనురక్తులుగఁ జేయు సమర్థమై యుండును. సృష్టికర్తయెడలఁ గృతజ్ఞత సూచించుచు వాని నుపాసించువారు కర్తవ్యబుద్ధిచే నీశ్వర తోషణము సలుపువారని చెప్పనగును. భయముచేఁగాని, ఆశచేగాని, కర్తవ్య బుద్ధిచేఁగాని ప్రేరేపింపఁబడక కేవల స్వభావానుసారముగ నీశ్వరసాధన లాలసులగువారు రాగము కారణముగ నీశ్వరుని భజించువారని చెప్పబడును. ఏదేనొక విషయమును గనినంతమాత్రమునఁ జిత్తమెట్టివిచారము సేయక, యే ప్రవృత్తిక్రమమున దానివంకఁ బరువెత్తిపోవునో ఆ ప్రవృత్తికి రాగమని పేరు. పరమేశ్వరునిఁ దలఁచినంతమాత్రమున నట్టి ప్రవృత్తి యెవని చిత్తమందు జన్మించునో అట్టివాఁడు రాగవశతచే నీశ్వరభజనము సేయువాఁడని చెప్పఁబడును.

రాగభజనమే శుద్ధమైనది—దాని స్వరూపము, పరిచయమును.

భయ–ఆశాకర్తవ్యబుద్ధుల ప్రేరేపణచే నుపాసనలు సేయు నీశ్వరభజనమంత విశుద్ధమైనది కాదు. * రాగమార్గముచే నీశ్వరుని భజించువారలే యథార్థసాధకులు. జీవునకును, ఈశ్వరునకును నిగూఢమగు నొక సంబంధము గలదు. రాగోదయమైనచో నట్టి సంబంధ పరిచయము మనకు లభ్యమగుచున్నది. జీవేశ్వరుల సంబంధము నిత్యమైనదే కాని జడబద్ధజీవుని పక్షమున నది గుప్తమైయున్నది. తరుణము లభించినపు డా సంబంధము వ్యక్తమై తీరును. అగ్గిపుల్ల గీచినపుడుగాని, చకుముకిరాతికి ఘర్షణ మిచ్చినప్పుడుగాని యగ్ని యేరీతి నుద్భవిల్లునో, అట్లే సాధనక్రమమున జీవేశ్వర సంబంధము ద్యోతితమగును. భయ–ఆశాకర్తవ్యబుద్ధుల ప్రేరణమున నీశ్వరోపాసనము చేసిన కొందఱను

---

* గోప్యః కామాద్భయాత్కంసో, ద్వేషాచ్చైద్యాదయో నృపాః
సంబంధాద్వృష్ణయస్స్నేహా, ద్యూయంభక్త్యా వయం విభో.

భా. 7.1.33.

భజనానైరంతర్యకారణముచేఁ దత్సంబంధము విదితమగుచున్నది. ఎట్లన, ధ్రువుఁడు మొదట రాజ్యప్రాప్తికొఱకు హరిని భజించెను; కాని సాధన క్రమమున నతని హృదయమందుఁ దత్పవిత్ర సంబంధ జనిత రాగోదయ మయ్యెను; అంతట నతఁడు సంసార సుఖసంబంధములగు వరములను మఱి వేడలేదు.

భయమును, ఆశయు నితాంత హేయములు. సాధకునిబుద్ధి యేనిముస మందుఁ జక్కఁబడుచున్నదో, లేక, నిర్మలమగుచున్నదో, ఆనిముసమందే యాతఁడు భయమును, ఆశను వర్జించును; అపుడతనికిఁ గర్తవ్య బుద్ధియొక్కటియే యాశ్రయప్రాయమగును, పరమేశ్వరుని యందలి రాగ మెంతవఱకతనికిఁ గలుగదో, అంతవఱకతఁడు కర్తవ్యబుద్ధిసాధనమును విడువఁడు. కర్తవ్యబుద్ధివలన విధిసన్మానము, అవిధిపరిత్యాగము నను రెండువిధములగు విచార ముద్భవించుచున్నది. పూర్వులును, వారికిఁ బూర్వులును నగు మహాపురుషులు పరమేశ్వర సాధనకొఱకుపకరించు నే సకలపద్ధతులను విచారపూర్వకముగ సంస్థాపించుచు శాస్త్రములందు లిఖించియుండిరో, ఆపద్ధతులకు విధియని * పేరు.

నైధభజనము కర్తవ్యాకర్తవ్య మూలమైనది.

కర్తవ్యబుద్ధి శాసనమునుండియే శాస్త్రశాసనమును, విధియును సమ్మానితము లగుచున్నవి.

దేశ విదేశములయందును, మఱియు ద్వీప ద్వీపాంతరములందును నివసించు మానవగణముల యితిహాసములనుగాని, చారిత్రములనుగాని మనము పరిశీలించినయెడల క్రమ వికాసమునుబట్టి నీశ్వరవిశ్వాసము మానవజాతియొక్క సాధారణ

చేతనవృత్తియొక్క

* నకర్హిచిన్మత్పరాశ్శాంతరూపే నంక్ష్యంతి నోమేఽనిమిషోలేఢి హేతిః
యేషామహంప్రియ ఆత్మానుతశ్చసఖాగురుసుహృదో దైవమిష్టం.
భా. 3-25-38.

యీశ్వర విశ్వాసము, ధర్మమని స్పష్టపడక మానదు. నాగరికతలేని

భజనమును. యడవిజాతులుగూడఁ బశుమాంసము భక్షింపుదుఁ

బశువులవలెఁ గాలము గడపుచున్నను సూర్యచం

ద్రులకును, పెద్దపెద్ద పర్వతములకును, నట్టి పెద్దపెద్ద నదీనదములకును, మఱియుఁ బెద్దపెద్ద వృక్షములకును దండమువలె సాఁగిలిమ్రొక్కుచు నవియే తమకు సర్వప్రదములును, సర్వనియామకములు నని భావింపుదు వానికిఁ బూజ సల్పుదురు. వారిట్లుచేయుట కేమికారణము? జీవుఁడు నితాంతబద్ధ దశయందున్నను, దనచేతన యాచ్ఛాదింపఁబడనంత కాలమును, చేతన ధర్మపరిచయస్వరూపమగు నీశ్వర విశ్వాసముతప్పక వానియందుఁ గొంతవఱకు ద్యోతకమగుచునే యుండును *

---

* కాలేన నష్టాప్రళయే వాణీయం వేదసంజ్ఞితా
మయాదౌ బ్రహ్మణేప్రోక్తా ధర్మోయస్యాం మదాత్మకః॥
తేనప్రోక్తా స్వపుత్రాయ మనవే పూర్వజాయసా
తతోభృగ్వాదయోఽగృహ్ణం స్సప్తబ్రహ్మమహర్షయః॥
తేభ్యోమునిభ్య స్తత్పుత్రా దేవదానవగుహ్యకాః,
మనుష్యాసిద్ధగంధర్వా స్సవిద్యాధరచారణాః॥
కిందేవాః కిన్నరా నాగా యక్షకింపురుషాదయః॥
బహ్వ్యస్తేషాం ప్రకృతయో రజస్సత్త్వతయోభువః॥
యాభిర్భూతాని భిద్యంతే భూతానాం మతయ స్తథా
యథాప్రకృతి సర్వేషాం చిత్రావాచస్స్రవంతిహి
ఏవంప్రకృతి వైచిత్ర్యా ద్భిద్యంతే మతయోనృణాం
పారంపర్యేణ కేషాం చి త్పాషండ మతయోఽపరే.

భా. 11.14.3 to 8.

నాస్తికతయు, దాని మూఁడువిధములగు తెరువులును.

అసభ్యస్థితి తొలఁగి సభ్యావస్థ ప్రాప్తమై యతనికి వివిధ విద్యా వ్యాసంగ మలవడినపుడతని యీశ్వరవిశ్వాసము కుతర్క మూలమునఁ గొంతవట్టుపిహితమగును. అపుడతని మనము నాస్తికవాదమునుగాని, అభేద వాదాంతర్గతమగు నిర్వాణవాదమునుగాని సహజముగ నాదరించును. ఇట్టి కుతర్కవాదములపై మనస్సు పోవుచుంట కుతర్కరోగముచే దుర్బలమైన జీవుని చేతనయొక్క యస్వస్థలక్షణమని యెఱుంగనగును. నితాంతమగు నసభ్యావస్థకును, ఈశ్వర విశ్వాసోప యోగియగు నుత్కృష్టావస్థకును నడుమ మానవ జీవనమందు మూఁడవాంతరావస్థలు * కనఁబడుచున్నవి. ఆమూఁడవస్థలయందును జీవుని యున్నతికిఁ బ్రతిబంధకరూపములగు నాస్తికవాదము, జడవాదము, సందేహవాదము, నిర్వాణవాదము మున్నగు ననేక విధములగు పీడలు కొందఱు వ్యక్తుల నావరించి వారల నతి దుస్థితికిఁ దెచ్చును. కాని యా మూఁడవస్థలయందుండు ప్రతి మనుజునకును ఇట్టి రోగము లంకురించుననుట సమంజసము కాదు. కాని యీరోగములచేఁ బీడింపఁబడువారికి మాత్రము తమ తాత్కాలికావస్థయే తమకు ప్రతిబంధకమగుటచే నుచ్చ జీవనాధికార లాభము వారు వాంఛింపరు. అసభ్యులగు వన్యజాతి గణము నాగరికత నొందినంతనే తమ నీతిబలముచేతను, విద్యా నైపుణ్యబలముచేతను, అతిశీఘ్రముగ వర్ణాశ్రమ రూప ధర్మము నవలంబించి యీశ్వర భక్తిసాధనమున కుపకరించు భక్త జీవనలాభమును బొందుచున్నారు. ఇదియే మానవజాతియొక్క నిసర్గోన్నతిక్రమము. కాని ప్రతిబంధక రూపరోగము తగుల్కొనినయెడల నవైసర్గికావస్థ జీవునకుఁ గలిగియే తీఱును.

---

* కేవలనైతికావస్థ, సేశ్వరనైతికావస్థ, సాధనభక్త్యావస్థ.

మానవగణమునందలి దేహములయొక్కయు, మనములయొక్కయుఁ బరస్పర విభిన్నత్వము.

మానవగణము వేఱు వేఱు దేశములందును, వేఱు వేఱు ద్వీపములందును నివసించుటంబట్టి భిన్న భిన్న ప్రకృతులుగల వారగుచున్నారు. మానవుని ముఖ్య ప్రకృతి మాత్రము ప్రపంచమందంతటను ఒకే విధముగ నుండును. గౌణ ప్రకృతి భిన్నభిన్నముగ నుండును. మానవుని ముఖ్య ప్రకృతి యొకేవిధము గలదయ్యును, గౌణ ప్రకృతి ననుసరించి సంపూర్ణైకత్వముగల యిద్దఱు మానవులను బ్రపంచమునం దెచ్చటనైనను మనము గనఁజాలము. ఏకగర్భమందు జన్మించిన యిరువు రన్నదమ్ములయందే యాకృతి సాదృశ్యముగాని, ప్రకృతి సాదృశ్యముగాని లేక పరస్పర భిన్నత్వమే సూచింపఁబడుచుండ భిన్నభిన్న దేశములందు జన్మించిన మానవులకైకత్వ లాభమబ్బును ? ఆయాదేశములందలి జలము, వాయువు, పర్వతములు, వన నిర్మాణవిధానము, భోజనపదార్థములు, శరీరముపై ధరించుటకు వినియోగించు సకల ద్రవ్యములు, మున్నగునవి యెట్లు భిన్నభిన్నములుగ నుండునో, అట్లే యచ్చట జన్మించిన మనుజుల యాకారము, వర్ణము, వ్యవహారము, వస్త్రాదిధారణము, ఆహారము సహజముగ వేఱువేఱయి యుండును. మనోభావములు గూడ నదేవిధముగ నాయాదేశములందు వేఱువేఱుగ నుండును. ఆ మనోభావముల కంతర్గతమగు నీశ్వరభావము గూడ ముఖ్యాంశముచే నేకత్వము నొందియున్నను గౌణాంశముచే భిన్నభిన్నముగనే యుండును. ఈ కారణముచేత నాయాదేశములందలి మానవులు అసభ్యావస్థ తొలఁగి క్రమముగ సభ్యావస్థయు, వైజ్ఞానికావస్థయు, నైతికావస్థయు, తుదకు భక్త్యావస్థయు నెపుడు ప్రాప్తించుచున్నవో, అపుడదేక్రమమున వారలకు భాషాభేదము, వస్త్రాదిధారణభేదము, ఆహారభేదము, మనోభావభేదము కలిగి యట్లే యీశ్వరుని భజించువిధానమునందుఁ గూడ వారలయందు భేదము ద్యోతకమగుచుండును. పక్షపాతములేకుండ మనము విచారించినపుడు మనుజా

అందుఁ గనఁబడు నిట్టి గౌణభేద సమూహముచేత నష్టమేమియు లేదని చెప్ప వచ్చును. ముఖ్యభజనవిషయమైన సర్వమానవులందును ఏకత్వము సిద్ధించియున్నచో ఫలకాలమునందట్టిదోషమును గలుగనేరదు. కనుకనే శ్రీమన్మహాప్రభువు, "విశుద్ధ సత్త్వస్వరూపుఁడగు భగవంతుని భజింపుము. కాని భక్త్యధికారముగల యితరుల భజనవిధానము నెన్నఁడును నిందింపకుము" * అని మనలను గట్టిగను శాసించినాఁడు.

పైనిఁ జెప్పఁబడిన కారణము బట్టి నానాదేశములందలి మానవుల భిన్న భిన్నమతములందు దిగువ సూచింపఁబడిన

వివిధ ధర్మములను ప్రకారము భేదములు కొన్ని కనఁబడుచున్నవి.

ఇట్టి పంచవిధభేదము. అవి యేవన,

(1) ఆచార్యభేదము,

(2) ఉపాసకుని మనోవృత్తి భేదమును, భజనానుభావ భేదమును,

(3) ఉపాసనా ప్రణాళీభేదము,

(4) ఉపాస్యతత్త్వమునకు సంబంధించిన భావభేదమును, క్రియాభేదమును,

(5) భాషాభేదమును బట్టి నామభేదమును, వాక్యాది భేదములును.

ఆచార్యభేదమును బట్టి ఋషిగణ మొకదేశమందును, మహమ్మదు మున్నగు ప్రచారకగణము వేఱొకదేశమందును,

(1) ఆచార్యభేదము. క్రీస్తుప్రభృతి ధర్మాత్ముల గణ మింకొకదేశమందును, తత్తద్దేశీయులగు పెక్కుర పండితులచే

---

* శ్రద్ధాం భాగవతే శాస్త్రేఽనిందామన్యత్ర చైవ హి

భా. 11.3.30.

విశేషముగ సమ్మానింపఁబడుచున్నారు. తమ తమ యాచార్యపురుషులను యథాయోగ్యముగ సన్మానించుట ఆయాదేశములవారికి ముఖ్య కర్తవ్యమే. మఱియుఁ దమ యాచార్యులు తమ కనుగ్రహించిన శిక్షాప్రణాళియే యితర దేశములందలి యాచార్యుల శిక్షాప్రణాళికంటె శ్రేష్ఠమయినదనుచు భజననిష్ఠాలబ్ధికొఱకు మాత్ర మట్టివిశ్వాసము తమదేశములందుఁ దాము గలిగి వర్తించుటయు యుక్తమే. కాని యిట్టి వివాదజనకమగు ప్రతిష్ఠ నితరదేశములందుఁ ప్రచారముసేయు టెంతమాత్ర ముచితముకాదు. ఇందువలన లేశమైనను జగన్మంగళము కలుగనేరదు.

(2) & (3) చింతాభేదము, అనుభవభేదమును బట్టి విభిన్నభజనప్రణాళి.

ఉపాసకుల మనోధర్మభేదమును బట్టియు, భజనానుభావభేదమును బట్టియు సాధకుఁడొక దేశమం దాసనోపవిష్టుఁడై యంగన్యాస కరన్యాస ప్రాణాయామాది క్రియాకలాప సహితముగ నీశ్వరభజన మొనర్చును. మఱియొక దేశమందు వెనుక గోఁచిలేని వస్త్రపరిచ్ఛదము గలిగి తనభజనకొఱకు నిర్మింపఁబడిన ముక్తి మందిరము దెసకుఁ దిరిగి సాఁగిలిపడిగాని, నేలం గూలిగాని రాత్రింబవళ్లయిదు తడవలు భగవానుని నుపాసించును. వేఱొక దేశమందు సాధకుఁడు భజన మందిరమందుఁగాని, తన గృహమందుగాని మోకాల బడి, చేతులు జోడించి, తన దీనస్థితిని బ్రకటింపుచు భగవద్యశోగాన పూర్వకముగ నీశ్వరారాధనము సేయును. భజనకాలమందీసాధకులు వినియోగించు వస్త్రాహార విశేషములును, వ్యవహార, శుద్ధతాఽశుద్ధత విశేషములును, తమతమ దేశాచారముల ననుసరించియుండును.

వేఱువేఱు మతములవారి యుపాసనాక్రమమును మనము చూచిన యెడల వారల యుపాసనాప్రణాళియందుఁ గల భేదములను మనము గుఱుతింపఁగలము.

భిన్నభిన్నమతములయం దుపాస్యతత్త్వమునకు సంబంధించిన భావభేదమును, క్రియాభేదమును గూడ రూపించుచున్నవి. ఎవరిచిత్తమునందు భక్తిరసము పొంగి పొరలి పాఱుచుండునో అట్టివారు తమ యాత్మయందును, మనమునందును, జగత్తునందును బరమేశ్వరుని ప్రతిచ్ఛవిరూపమగు శ్రీమూర్తిని సంస్థాపించికొని తద్రూపమున హరి నారాధింతురు. ఆ శ్రీమూర్తియందు భగవదభిన్నభేదజ్ఞానము గలిగి దాని నారాధింతురు. తర్కప్రియత్వముగల మతమువారైనచోఁ దమతమ మనస్సులయందొక యీశ్వరభావమును నిర్మించికొని తదుపాసనము సేయుదురు; కాని భగవానుని ప్రతిమూర్తిని స్వీకరింపరు. కాని వాస్తవముగ నీశ్వరభావముకూడ ప్రతిమూర్తియే. *

(4) క్రియాభేదమును, భావభేదమును బట్టి యర్చనభేదము.

భాషాభేదము ననుసరించి యనేకులు పరమేశ్వరున కనేకవిధములగు నామములిడి యాయాపేళ్లతో వానినిఁ దమకుఁ దోఁచినరీతిని బిలుచుచుందురు. అట్లే తమ మతములకుఁగూడ వేలు వేలుఁ పేళ్లిడుకొందురు. భజనకాలమందు దాముపయోగించు సమస్తవాక్యములు నట్లే భిన్నభిన్నములుగ నుండును.

(5) భాషాభేదమును బట్టి యీశ్వరుఁడు భిన్నభిన్న నామాంకితుఁడగుట.

ఈయైదువిధములగు భేదమును బట్టి ప్రపంచమందలి ధార్మిక మతములన్నియు నొకదానికంటె నొకటి విభిన్నములగుచున్నవి. అట్లు భిన్నత్వము కలిగియుండుట సహజమే కాని భేదబుద్ధికలిగి యొకదానితో నొకటి

ఇతరుల గౌణభజనప్రణాళిని నిందింపకుండు

* అర్చాయాం స్థండిలేఽగ్నౌ వా సూర్యేఽప్సు హృది వా ద్విజే

* * *

పూజాం తైః కల్పయేత్సమ్యక్సంకల్పః కర్మపావనీమ్.
శైలీదారుమయీలౌహీ లేప్యాలేఖ్యాచసైకతీ
మనోమయీమణిమయీ ప్రతిమాష్టవిధాస్మృతా.

భా. 11.27.9 to 12.

టయు, సేవగింపనందు టయు.

వివదించుచుండుటెంతయు నన్యాయమును, నష్టకారణమును; ఇతర మతస్థులు తమ భజనాలయమందు భజన సేయుచుండువేళ మన మచటనుండుట సంభవించునేని, మనముపాసించు పరతత్త్వమే మఱియొకవిధముగ నపుడా మందిరమందుపాసింపఁబడుచున్నదని మాత్రము మనము భావించుట యుచితము. "భగవదుపాసనాక్రమమందు నాకుఁ గల వేఱువిధమగు నభ్యాసముచేత నేనీమతమువారి ప్రణాళియందుఁ బ్రవేశించుటకు సమర్థుఁడను గాను. అయినను వారి భజనపద్ధతిని గమనించుటచే నాదగు భజనప్రణాళియందిపుడు నాకు మఱింత యాదరమేర్పడుచున్నది. పరతత్త్వమొకటిగాని రెండుకాదు. ఈమందిరమున నే యుపాసనామూర్తిని జూచుచున్నానో దానికి నాదండవత్ప్రణామము. ఇంతేకాక, ఇచట భిన్నాకారము దాల్చిన నాప్రభువును నాయుపాసనామూర్తియందు నాకుఁ బ్రేమ మఱింత వృద్ధియగునట్లనుగ్రహింపవలయునని నేనిచటఁ బ్రార్థించుచున్నాను" *

అనుచు నీరీతిని వ్యవహరించుట యుక్తము.

నిందయు, అసూయయుఁ బరిత్యాజ్యములు.

అట్లుకాక భిన్నోపాసనాప్రణాళికయెడ ద్వేషమును, అసూయయుఁ గలిగి పరహింసయు, బరనిందయు జేయువార లసారులనియు, హతబుద్ధులనియు నెఱుంగ నగును. వృథా వివాదముల నిట్లు పెంచుటచేఁ దమ చరమప్రయోజనమునే తాము మఱచినవారగుచున్నారు.

ఈసందర్భమున నొకవిషయ మాలోచింపవలసియున్నది. భజనప్రణాళికలయందలి భేదములను నిందించుట తెలివిలేమియగుట నిజమేకాని యం

---

* శ్రీనాథే జానకీనాథే చాభేదే పరమాత్మని
తథాపి మమ సర్వస్వః రామః కమలలోచనః.

హనుమద్వాక్యమ్.

అసద్ధర్మ ప్రణాళిని నిరసించుటావశ్యకము.

దేదేని యథార్థదోషమున్నయెడల మనము వాని నాదరింపరాదు. * మీఁదు మిక్కిలి మనవట్టి ప్రణాళికలను సర్వనాశన మొనర్చుటఁ గూర్చి సదుపాయము లాలోచింపుచు దత్ప్రయత్నమందుండుటయే సర్వ జీవ మంగళకరము. ఇందువలననే శ్రీ శ్రీ మహాప్రభువు బౌద్ధ, జైన, నిర్విశేషవాదులతో విచారపూర్వకముగ సంప్రదించి వారలను మంచిమార్గమందుఁ బెట్టెను. శ్రీమన్మహాప్రభుని చరిత్రము ప్రభుని భక్తులందఱకును సర్వవిధముల నాదర్శముగ నుండఁదగినది.

అసద్ధర్మముయొక్క— వివిధప్రకారములు.

నాస్తికవాదము, సందేహవాదము, జడవాదము, అనాత్మవాదము, స్వభావవాదము, మఱియు నిర్విశేష వాదరూపమగు సకలానర్థములు గల మతమును భక్తజనులు ధర్మానురూపమతముగఁ బరిగణింపరు. అట్టి మతమును విధర్మమనియు, ఛలధర్మమనియు, ధర్మాభాసమనియు, లేక, అధర్మమనియుఁగూడఁ జెప్పుదురు. ఇట్టి మతావలంబుల యవస్థ మిగులశోచనీయము. కావున జీవుఁడిట్టి యనర్థములపాలఁ బడకుండునట్లు భక్తగణము తమశక్తి వంచనలేకుండఁ బ్రయత్నము సేయవలెను.

---

* విధర్మః పరధర్మశ్చాప్యాభాస ఉపమాఛ్ఛలః
అధర్మశాఖాః పంచేమా ధర్మజ్ఞోఽధర్మవత్త్యజేత్
ధర్మబాధో విధర్మస్స్యాత్పరధర్మోఽన్యచోదితః
ఉపధర్మస్తుపాషండో దంభోవా శబ్దభిచ్ఛలః
యస్త్విచ్ఛయా కృతఃపుంభిరాభాసోహ్యాశ్రమాత్పృథక్
స్వభావ విహితోధర్మః కల్పతేఽన్యోపశాంతయే

భా. 7-15-12 to 14.

విమలప్రేమ * యే జీవుని నిత్యధర్మము. పైనిఁ జెప్పఁబడిన యైదు విధములగు భేదములును నిర్దిష్టములుగ నున్నను ఏమతమునకు విమలప్రేమ ముద్దిష్టతత్త్వమగుచున్నదో ఆమతమే సార్థకమతము. బాహ్యభేదములను బట్టుకొని వాదప్రతివాదములు సేయుట యుచితము కాదు. మతోద్దేశము నిర్మలమైనచో నామతము సలక్షణమైనదనియే చెప్పవలెను. నాస్తికవాదము, సందేహవాదము, బహీర్వాశ్వరవాదము, జడవాదము, అనాత్మవాదము, లేక, కర్మవాదము, స్వభావవాదము, నిర్విశేషవాదము ననునవి సహజముగఁ బ్రేమ విరుద్ధమతములు. ఈవిషయ మీ గ్రంథమందాయాచోట్ల నిరూపింపఁబడును.

ఈశ్వరప్రీతియే నిత్యధర్మము.

కృష్ణప్రేమయే విమలప్రేమ†. ప్రేమధర్మము తనకాశ్రయముగ నొక తత్త్వమును, దనకు విషయముగ వేఱొక తత్త్వమును సదా కలిగియే యుండును. విషయాశ్రయ వ్యతీతమగు ప్రేమ మెచ్చటను అనుభవనీయము కాదు. జీవుని హృదయమే ప్రేమకు

కృష్ణప్రేమమును, దాని ధర్మమును.

---

* ధర్మః స్వనుష్ఠితః పుంసాం విష్వక్సేన కథాసు యః
నోత్పాదయేద్యది రతిం శ్రమ ఏవ హి కేవలం. భా. 1-2-8.

† భక్తియోగేన మనసి సమ్యక్ప్రణిహితే మలే
అపశ్యత్పురుషం పూర్ణం మాయాంచ తదుపాశ్రయామ్
యయాసమ్మోహితోజీవ ఆత్మానంత్రిగుణాత్మకమ్
పరోఽపి మనుతేఽనర్థం తత్కృతం చాభిపద్యతే
అనర్థోపశమం సాక్షాద్భక్తియోగమధోక్షజే.
లోకస్యాజానతోవిద్వాంశ్చక్రే సాత్వత సంహితామ్
యస్యాంవైశ్రూయమాణాయాం కృష్ణేపరమపూరుషే
భక్తిరుత్పద్యతే పుంసశ్శోకమోహ భయాపహా
భా. 1-7-4 to 7.

నాశ్రయము. శ్రీకృష్ణభగవానుఁడొక్కఁడే ప్రేమకు విషయము. సంపూర్ణమును, నిర్మలమును నగు ప్రేమ యెపుడుదయించునో అపు డుపాస్యవస్తువు యొక్క బ్రహ్మత్వము, ఈశ్వరత్వము, నారాయణత్వమును శ్రీకృష్ణస్వరూపమందే యవస్థితి నొందును. ఈగ్రంథమును సమగ్రముగఁ బఠించి తదుపరి సాధకుఁడొనర్చు ప్రేమాలోచనమును బట్టి యీవిషయమై విశ్వాసము మఱింత మఱింతగా నతనికి దృఢపడును.

కృష్ణనామము చెవిని బడినంతమాత్రముననే యానామము విషయమై వివాదమునకు దిగువానికి యథార్థతత్త్వమెన్నఁటికిని స్ఫురింపదు. నామమునుగూర్చిన వివాదము కేవల నిరర్థకము. నామమేవిషయము నుద్దేశించి నదో అదియే జీవునికి ప్రాప్య విషయము.

భాగవతమునందే నిత్యమును, సత్యమును అగుధర్మము చెప్పఁబడినది.

సర్వశాస్త్రశిరోమణియగు శ్రీమద్భాగవతమందు వర్ణింపఁబడిన శ్రీకృష్ణచరితామృతము విద్వద్వరుఁడగు శ్రీ వ్యాసమహర్షికి సాక్షాత్ సమాధియందు లభించిన తత్త్వము. శ్రీ నారదుని యుపదేశ క్రమమున వ్యాసదేవుఁడు భక్తిరూపమగు సహజ సమాధి నెపుడు పొందఁగలిగెనో అపుడతనికి శ్రీకృష్ణుని స్వరూపదర్శనలాభము సంప్రాప్తమయ్యెను. అపుడతఁడు పరమపురుషుఁడగు కృష్ణునియందు జీవునికి శోక మోహ భయ నాశినియు, నిరుపాధికమును, అగుభక్తి, లేక ప్రేమ ముదయించు విధమున శ్రీకృష్ణచరితామృతమును వర్ణించెను. శ్రీకృష్ణచరితామృత పఠనమునందుఁగాని, శ్రవణమునందుఁగాని యధికారభేదమును బట్టి జీవునికిఁ గలుగు ప్రతీతి, లేక విశ్వాసము ద్వివిధము. ఆ రెండువిధములగు ప్రతీతిని విద్వత్ప్రతీతి యనియు,

విద్వత్ప్రతీతియు, నవిద్వత్ప్రతీతియు.

నవిద్వత్ప్రతీతియనియు, జెప్పుదురు. అవతారకాలమందుఁ బ్రాపంచిక చక్షుర్గోచరమైన శ్రీకృష్ణునిచరిత్రము విద్వజ్జనులపక్షమున విద్వత్ప్రతీతిని, జడబుద్ధిగల పామరజనపక్షమున నవిద్వ

త్ప్రతీతిని విస్తరింపఁగలిగెను. విద్వత్ప్రతీతిని గూర్చియు, అవిద్వత్ప్రతీతిని గూర్చియు వివరముగఁ దెలిసికొన నిచ్ఛగలవారు "షట్ సందర్భ" గ్రంథమునుగాని, "భాగవతామృత" గ్రంథమునుగాని, మాద్వారా రచితమైన "శ్రీకృష్ణసంహిత" యను గ్రంథమునుగాని బాగుగఁ జదివి తెలిసి వారివద్ద తద్విచారము సేయవలెను. ఈగ్రంథమందు వానిని వివరించుట దుస్సాధము. విద్యాశక్తిమూలమున నేప్రతీతి జన్మించునో అది విద్వత్ప్రతీతియనియు, అవిద్యామూలమునఁ గలిగిన ప్రతీతి అవిద్వత్ప్రతీతి యనియు, మాత్రము సంక్షేపార్థముగ నిచటఁ జెప్పబడును.

విద్వత్ప్రతీతి యవశ్యగ్రాహ్యము.

శ్రీకృష్ణచరితామృతము గూర్చి యే యవిద్వత్ప్రతీతి లోకమందు గలదో దానిమూలమున లోకమందలి సకల వివాదములును గలుగుచున్నవి. విద్వత్ప్రతీతిచే నట్టి వివాదము లెన్నఁటికిని గలుగవు.* పరమార్థలాభమును గూర్చిన వాసనగలవారు విద్వత్ప్రతీతిచేఁ గలుగు శీఘ్రలాభమునే సదా కోరుదురుగాత! అవిద్వత్ప్రతీతిని గ్రహించి వృథా వివాదములు సేయుచు యథార్థస్వార్థహానిఁ బొందుటవలన నేమి ప్రయోజనము గలదు? †

---

* న చాస్య కశ్చిన్నిపుణేన ధాతురవైతి జంతుః కుమనీష ఊతీః
నామాని రూపాణి మనోవచోభిః సంతన్వతో నటచర్యామివాజ్ఞః॥
స వేద ధాతుః పదవీం పరస్య దురంతవీర్యస్య రథాంగపాణేః
యోఽమాయయా సంతతయాఽనువృత్త్యా భజేత తత్పాదసరోజగంధ।

భా. 1.3.37 & 38.

† విద్యావిద్యే మమ తనూ విద్ధ్యుద్ధవ శరీరిణామ్
బంధమోక్షకరీ ఆద్యే మాయయా మే వినిర్మితే
ఏకస్యైవ మమాంశస్య జీవస్యైవ మహామతే
బంధోఽస్యావిద్యయానాదిర్విద్యయా చ తథేతరః

భా. 11.11.3 & 4.

విద్వత్ప్రతీతిని గూర్చి దిగ్దర్శనముగ నిచటఁ గొంచెము వివరింపుచున్నాను. ప్రాపంచికవిషయమగు జడచింత నతిక్రమించి చిద్వస్తూపలబ్ధి కొఱకు సమర్థులగువారలకే విద్వత్ప్రతీతి లాభము గలుగును. వారు తమ చిన్మయ నేత్రములతోఁ గృష్ణస్వరూపమును దర్శింతురు. చిత్కర్ణములతోఁ గృష్ణలీలల నాకర్ణింతురు. చిద్రసనతోఁ గృష్ణరసమునే సర్వభావములతో నాస్వాదింతురు. కృష్ణలీలలన్నియు నప్రాకృతములును, జడాతీతములును.

విద్వత్ప్రతీతికిఁ ఫలము చిద్విలాసము, అవిద్వత్ప్రతీతికి ఫలము నిర్విశేషోపలబ్ధి.

తన యచింత్యశక్తిక్రమమున శ్రీకృష్ణుఁడు తనంతట తానే మాంసనేత్రమునకుఁ గనిపించును గాని చక్షురాది జడేంద్రియములు తమ స్వశక్తిచే వాని నెన్నఁడును సాక్షాత్కరింపఁజేసికొనఁ జాలవు. కృష్ణావతార కాలమందుఁ బ్రాపంచికేంద్రియములకు గోచరమైన భగవల్లీలలు విద్వత్ప్రతీతిచేఁ దప్ప వేఱొకవిధమున వస్తుసాక్షాత్కార రూపమగు ఫలము నీయ జాలవు. ప్రపంచమునందు సాధారణముగ నవిద్వత్ప్రతీతియే వ్యాపించియుండును. అవిద్వత్ప్రతీతిమూలమున ననేకులు కృష్ణతత్త్వము ననిత్య తత్త్వముగ భావింతురు. కృష్ణశరీరమందు జన్మవృద్ధిక్షయాదికమును గల్పింతురు. నిర్విశేషతత్త్వమే వాస్తవమగు పరతత్త్వమనియు, సవిశేషతత్త్వము కేవల ప్రపంచసంబంధియనియు నీయవిద్వత్ప్రతీతిచేతనే చెప్పఁబడుచున్నది. ముఖ్యముగఁ గృష్ణతత్త్వమునందు నామ రూప గుణ పరికర వైశిష్ట్యాది విశేషత్వము కనిపించుచుండుటచే నాతత్త్వము ప్రాపంచిక తత్త్వమని సిద్ధాంతీకరింపఁబడినది.

యుక్తియొక్క అసమర్థత.

పరతత్త్వమిట్టిదని యుక్తిచే నిర్ణయించుటకు సాధ్యముకాదు. అపరిమేయ పదార్థమును ససీమ నరయుక్తి యెట్లు గ్రహింపఁగలదు? కనుకనే జీవునియందుఁ గల భక్తివృత్తిమూలముననే పరమతత్త్వమును దెలిసికొనుటకును, ఆస్వాదించుటకును సాధ్యమగునని

చెప్పఁబడుచున్నది. దేనిని మనము విమలప్రేమయందుమో దానినే ప్రే మావస్థయందు "భక్తి" యని చెప్పుదుము. విద్యాశక్తియే కృష్ణశక్తి యగుటచే జీవునికిఁ గృష్ణకృపచేఁ దప్ప వేఱొకవిధముగ విద్యాప్రీతి కలుగ నేరదు.

కృష్ణుఁడొక్కఁడే ప్రేమకు విషయము.

పరతత్త్వమునకు సంబంధించి జగత్తునందు వ్యవహరింపఁబడుచున్న సకలభావములలోఁ గృష్ణస్వరూపభావమే ముఖ్యముగ విమలప్రేమను బుట్టించుటయం దత్యంతోపయుక్తమగుచున్నది. మహమ్మదీయశాస్త్రమందుఁ జెప్పఁబడిన "అల్లా" భావముచే విమలప్రేమ మెంతమాత్రమును నియుక్తముకాదు. భగవంతుని కతిప్రియబంధువగు పైగంబరుగూడ భగవత్స్వరూప సాక్షాత్కారమును బొందియుండలేదు. ఏమన, ఉపాస్యతత్త్వమతనికి సఖ్యభావలక్షితముగ నున్నను దద్భావమైశ్వర్యమునకు సంబంధించినదగుటచే భగవంతుఁ డుపాసకునికి దూరగుఁడైనాఁడు. క్రిశ్చియన్ మతమందుఁగల గాడ్ (God) భావము గూడ నిట్లే యత్యంత దూరగత తత్త్వము. ఇఁక బ్రహ్మభావము భగవత్తత్త్వమున కెంత దూరమందుండునో యెవరు చెప్పఁగలరు? శ్రీమన్నారాయణుఁడుగూడ జీవుని సహజప్రేమకు సంబంధించిన వస్తువు కాఁడు. శ్రీకృష్ణుఁడొక్కఁడే జీవుని విమలప్రేమకు సాక్షాద్విషయస్వరూపుఁడగుచుఁ జిన్మయమగు వ్రజ (బృందావన) ధామమందు నిత్యవిరాజమానుఁడై యుండును.

కృష్ణధామపరిచయము.

కృష్ణుని నివాసస్థానమానందమయము. అచ్చట నైశ్వర్యము పూర్ణరూపముననున్నను దాని ప్రభావము మాత్రమందించుకయుఁ గానరాదు. * సమస్తమును మాధుర్యమయమై నిత్యానందస్వరూపమై యుండును. పండ్లు, పూవులు, చిగుళ్లు నచటి సంవిద్విశేషము.

---

* తస్మాదర్థాశ్చ కామాశ్చ ధర్మాశ్చ యదపాశ్రయాః
భజతానీహయాత్మాన మనీహం హరిమీశ్వరం

గోవర్గమే యచటి ప్రజలు. గోపాలురే సఖులు. గోపసుందరులే సహచారిణులు. వెన్నయు, పెరుగును, పాలును భోజనపదార్థములు. అచటి సమస్త వనములును, ఉపవనములును కృష్ణప్రేమతో నిండియుండును. యమునానది సదా కృష్ణుని సేవింపుటకొఱకే యువ్విళ్లూరుచుండును. అచటి సమస్తప్రకృతియుఁ గృష్ణపరిచర్య సేయుచుండును. ఏ యపరిమేయవస్తు వితరస్థలముల యందుఁ బరబ్రహ్మరూపమున నందఱచేఁ బూజయు, సన్మానము నందుచుండునో అతఁడే యీ వ్రజధామమందందఱికిని ప్రాణధనమై, యొకప్పుడు తన్నుపాసించు భక్తునితో సమానత్వము నొందుచు, మఱియొకప్పుడు వానికంటె హీనస్థితి నుండుటభినయించుచు, నందొప్పుచుండును. ఇదియే భగవంతుని లీల.

ఐశ్వర్య శిథిలుఁడగు మాధుర్యమయ కృష్ణుఁడే ప్రేమకు విషయము.

ఈవిధముగ భగవంతుఁడు వ్యవహరింపనిచో క్షుద్రజీవుఁ డెట్లు పరమతత్త్వముతోఁ ప్రేమానుబంధము గలియుండుటకు సమర్థుఁడగును? పరమతత్త్వమగు భగవంతుఁడు పరమలీలామయుఁడును, స్వేచ్ఛామయుఁడును, జీవుని విమలప్రేమను సదా గోరువాఁడునై యున్నాఁడు. సహజముగ సర్వైశ్వర్యములు గల భగవంతుఁడు మానవునివలె సుఖాభిలాషియై తన్నుఁ బూజింపుమని యెవరినైనఁ గోరుటకాని, తన్నుఁ బూజించిన సంతుష్టి నొంది సుఖింతునని యెన్నఁడైన ననుటకాని సంభవింప నేరదు. పరమ చమత్కార లీలారస

నాలం ద్విజత్వం దేవత్వమృషిత్వం చాసురాత్మజాః
ప్రీణనాయ ముకుందస్య సవృత్తం న బహుజ్ఞతా
నదానం సతపో నేజ్యా నశౌచం నవ్రతానిచ
ప్రీయతేఽమలయా భక్త్యా హరిరన్యద్విడంబనం
తతో హరౌ భగవతి భక్తిం కురుత దానవాః
ఆత్మౌపమ్యేన సర్వత్ర సర్వభూతాత్మనీశ్వరే

భా. 7-7-50 to 55.

మున కాధార స్వరూపుఁడగు కృష్ణభగవానుఁడు తన నైశ
మంతయు మాధుర్య రసమంద పిహితమొనర్చి యప్రాకృ
నుందుఁ దద్రసాధికారులగు జీవులతోఁగూడి పైనిఁ జెప్పిన వి
సమతాహీనతల నొందుచు సదా ఆనందించుచుండును.

మాధుర్యమయుఁడగు కృష్ణుఁడే ప్రేమకు విషయము.

విమలప్రేమ, మనఁగా పూర్ణప్రేమ యొక్కటియే స్వీకరించువారు తమప్రేమను విష నితఃప మతినేని నాదరింపఁగలు మతములందుఁ గృష్ణుఁడు, బృందా వనుఁడు, గోపిక, గోధనము, యమ ప్రభృతిశబ్దములు స్వీకరింపఁబడినను బడకున్నను, విశుద్ధప్రేమయే పరమప్రయోజనముగఁ గల సాధ రాంతరముచేతఁగాని, వాక్యాంతరములచేతఁగాని, ఆ యాల శించు నామ ధామ రూప లీలోపకరణ సముదాయము స్వీ రింపనగును. కానఁ గృష్ణునికంటె విమలప్రేమకు విషయముగ లేదని చెప్పవలెను.

రాగముదయింపనంత వఱకును విధి యవలంబనీయము.

అయినను సాధకునికి విశు యింప కుండునంతవఱకతఁడు గా విధిని నవలంబించి కర్తవ్యబుద్ధి లనము సేయుచుండు టావశ్యక వృష్టిని గనుము.

విధి-రాగ-మార్గము లనుబట్టి కృష్ణభజనము.

మనము గాఢముగ విచారించినయెడలఁ గృష్ణ ప్రేమ 'విధి', 'రాగము' అను రెండు మాత్ర మున్నట్లు స్పష్టపడును. మిక్కిలి యరుదుగ లభించు నుపా దయమైనయెడల విధి బలహీన రాగోదయమగునంతవఱకును విధి నాశ్రయించుటే మానవుని

ష్యము. ఇందువలననే శాస్త్రమునందు విధిమార్గమనియు, రాగమార్గమనియు రెండుమార్గము లుల్లేఖింపఁబడినవి. రాగమార్గము కేవలము స్వతంత్రమైనది. ఈమార్గమునఁ బోవువారికి శాస్త్రసాహాయ్య మవసరమే లేదు. భగవత్కటాక్షము పూర్తిగఁ గలిగియుంటచే నత్యంతము భాగ్యవంతులును, ఉచ్చాధికారులు నగువారలే యీమార్గమునఁ బోవ సమర్థులు. ఈకారణముచే విధిమార్గ నిబంధనలే శాస్త్రమునం దుల్లేఖింపఁబడినవి.

జాగతికమగు విధియే నీతి.

పరమేశ్వరునందు విశ్వాసములేని నిర్భాగ్యుల జీవయాత్రా నిర్వాహముకొఱకు కొన్నికొన్ని నిబంధనలు లిపిబద్ధములైనవి. ఆనిబంధనల సముదాయమునకు 'నీతి' యని పేరు. ఏ నీతియందుఁ బరమేశ్వర చింతకు సంబంధించిన వ్యవస్థ లేదో ఆనీతి యన్యప్రకారముగ నెంత సౌష్ఠవముగ నున్నను మానవ జీవనమును సార్థకము సేయుటకెంతమాత్రమును సమర్థముకాదు. ఆనీతి యత్యంతము బహిర్ముఖమగు నీతి. ఈశ్వర విశ్వాసమును, ఈశ్వరారాధనమును గర్తవ్య కర్మలుగ నాదరించెడి నీతినే మానవజీవనవిధిగఁ జెప్పవచ్చును. ముఖ్యమనియు, గౌణమనియు, విధి రెండువిధములు.

ఈశ్వర విశ్వాసమూలకమగు నీతియే యథార్థమగు నీతి.

గౌణవిధి, ముఖ్యవిధియు.

ఈశ్వర తుష్టిసాధనమే మానవజీవనముయొక్క యేకమాత్ర తాత్పర్యమగుచుండ నేవిధి యాతాత్పర్యమునే యవ్యవహిత రూపమున నిర్దేశించుచున్నదో, దానినే ముఖ్యవిధి యందురు. ఏవిధి యా తాత్పర్యమునే కొంచెము వ్యవధానముతో నిర్దేశించుచున్నదో దానిని గౌణవిధి యందురు. ఈవిషయ మొక యుదాహరణమువలన స్పష్టపడును. ప్రాతః స్నానమనునది యొక విధి. ప్రాతః స్నానముచేసినయెడల శరీరము స్నిగ్ధమును, రోగశూన్యమును అగును. మనస్సు నిశ్చలత్వము నొందును. మనస్సు నిశ్చలమగునెడల నీశ్వరోపాసనము సాగును. ఇచట

స్నానమునకు వ్యవధాన రాహిత్యమగుఫలము శరీర స్నిగ్ధతయగుటచే మానవ-
జీవన తాత్పర్యమగు నీశ్వరోపాసనమున కిది వ్యవధాన శూన్యఫలము
గాదు. శరీరస్నిగ్ధతాఫలమే స్నానవిధికిఁ జరమఫలముగఁ బరిగణింపఁబడిన
యెడల నీశ్వరోపాసనారూపఫలము లభింప నేరదు. ఈశ్వరోపాసనారూప
ఫలమునకును, స్నానవిధికిని నడుమ వేఱు వేఱవాంతరఫలములు గలుగు
చుండుటచేఁ దత్ఫలములన్నియు నీశ్వరోపాసనావిషయమున వ్యవధాన-
స్వరూపములగుచున్నవి. ఏస్థలమందు వ్యవధానము గలుగుచున్నదో, అచ్చ-
టనే వ్యాఘాతములు గూడ సంభవించుచుండును.

గౌణ-ముఖ్యవిధుల పరిచయము.

భగవదుపాసనమే ముఖ్యవిధికి సాక్షాత్ఫలము. * ఇచట విధికిని, ఉపాసనకును నడుమ నవాంతరములుగ నుండు ఫలములు లేవు. హరినిఁ గీర్తించుట, హరికథలను వినుట ముఖ్యవిధియని చెప్పనగును. ఏమన, నీరెంటికిని సాక్షాత్ఫలము భగవదుపాసనము-
హరిభక్తియే ముఖ్యవిధియగుటచే సదా హరినామస్మరణమే చేయుచుఁ గూర్చుండినయెడల, ననగా, గౌణవిధి నవలంబింపనియెడల, శరీర యాత్ర సాగనేరదు. శరీరయాత్రను మనము నిర్వహింపనియెడలఁ బ్రాణము నిలువదు. ప్రాణము నిలువనియెడల హరిభక్తిరూపమగు ముఖ్యవిధి యేవిధముగ నాచరింపఁబడును? గౌణవిధికి సహజలక్షణమేమనిన, నది నరజీవనమున కలంకారస్వరూపములగు శిల్పము, కారుకర్మము మున్నగు సమస్త పార్థివ విద్యలను, అట్లే సభ్యత్వమును, బారిపాట్యమును, నధ్యవసాయమును, మఱియు శారీరిక మానసిక సామాజిక నీతిసమూహమును మానవవ్యక్తియం దేకీకృతము సేయుచు నిర్వంచనముగ నరునిచే భగవచ్చరణామృతమును సదా పానము సేయించును. తన కధీశ్వరియగు ముఖ్యవిధికిఁ దాను సదా సహచారిణి

---

* నేహ యత్కర్మ ధర్మాయ న విరాగాయ కల్పతే
న తీర్థపదసేవాయై జీవన్నపి మృతో హి సః

భా. 3.23.56.

యగుచు నేలికసాని కృపవలనఁ దచ్చరణామృతపానముచే నరజీవనమునకు సాధనకాలమునందును బరమానందసుఖము గలిగించును.

నరజీవనము నందలి భిన్నభిన్నావస్థలు.

వన్యజీవనము, సభ్యజీవనము, జడవిజ్ఞానసంపన్నజీవనము, నిరీశ్వర నైతికజీవనము, సేశ్వర నైతికజీవనము, వైధభక్తజీవనము, ప్రేమభక్తజీవనము—ఇట్లు నానాప్రకారములగు నరజీవనములు పరిలక్షితములగుచున్నను ప్రకృత నరజీవనావస్థ సేశ్వర నైతిక జీవనమునుండియే స్వీకరింపఁబడుచున్నది. నరజీవనము సేశ్వరము కానియెడలఁ దానెంత సభ్యత్వము నందియున్నను, ఎంతటి జడవిజ్ఞాన సంపత్తు నొందియున్నను, ఎంత నైతికమైనను, బశు జీవనముకంటె నొకప్పుడును శ్రేష్ఠమైనది కాఁజాలదు. సేశ్వర నైతిక జీవనమునకు సంబంధించిన విధినిషేధముల నాధారము చేసికొనియే ప్రకృత నరజీవనము నిర్వహింపఁబడుచున్నది. కనుక నే యీగ్రంథమందు నరజీవన విచారము సేశ్వర నైతికముతోఁ బ్రారంభింపఁబడినది. సభ్యత్వమును, జడవిజ్ఞాన సంపత్తియు, నీతియు, సేశ్వర నైతిక జీవనమునకుఁ బ్రధానాలంకారములుగ మాత్రము పరిగణింపఁబడుచున్నవి. ఇట్టి సమస్తాలంకారములతోఁ గూడుకొన్న సేశ్వర నైతికజీవనము భక్తజీవనముగ నెట్లు పరిణమించి చరితార్థత నొందుచున్నదో ఆవిషయమీగ్రంథమును సమగ్రముగఁ బఠించినఁ దేటఁబడును. జీవుని జీవనమే జైవధర్మము. మానవావస్థయందలి జైవధర్మమునకే మానవధర్మమని పేరు.

భక్తిహీనతయే పశు ధర్మము.

ముఖ్య ధర్మము, గౌణధర్మమును.

ఆ ధర్మము గౌణము, ముఖ్యమననియు, సంబంధికము, స్వరూపగతమననియు, రెండు విధములు. గౌణము, లేక, సంబంధికమనునది జడధర్మము, జడగుణములను, జడ సంబంధమును నది యాశ్రయముగఁ గొని వర్తించుచుండును. ముఖ్యధర్మము, లేక, స్వరూపగతధర్మము శుద్ధజీవుని నాశ్రయముగఁ గొని వర్తించుచుండును. ముఖ్య

ధర్మమే యథార్థమగు జైవధర్మము. గౌణధర్మము కేవల జడగుణ సంబంధి యగుటచే నది ముఖ్యధర్మముయొక్క గుణీభూతావస్థా విశేషము తప్ప వేఱొండు కాదు. జడగుణములు దూరీభూతములైనచో జైవధర్మము కేవలీభూతమై ముఖ్యధర్మమగుచున్నది. గౌణధర్మమునే సోపాధికధర్మమని చెప్పుదురు. ఉపాధిరహితమైనచో నదియే ముఖ్యధర్మమగుచున్నది. గౌణవిధి నిషేధము, లనఁగా, బుణ్యపాపములు గౌణధర్మాంతర్గతములు. గౌణ ధర్మము జీవుని నెన్నఁడును విడుచునది కాదు; కేవల గుణముక్తావస్థయందు ముఖ్యధర్మరూపమునఁ బరిణామము నందును. జడబద్ధావస్థయందు ముఖ్య ధర్మ మయథాభూత పరిణతినొంది గౌణధర్మమగుచున్నది. మఱల నా గౌణ ధర్మమే యథాభూత పరిణతిక్రమమున ముఖ్యధర్మమగుచున్నది.

కావున ముందుగ గౌణవిధి నిషేధ విచారపూర్వకముగ ముఖ్య విధి నిషేధములును, వెనుక జైవధర్మమునకు సిద్ధావస్థారూపమగు ప్రేమ భక్తియును, విచారింపఁబడును.

'ఈశ్వరుఁడు,' 'భగవంతుఁడు' 'కృష్ణుఁడు' అనుశబ్దములు (నామములు.)

ఈవృష్టియందు మొదట 'ఈశ్వర' నామమును, వెనుక 'భగవాన్' శబ్దమును, గడపటఁ 'గృష్ణ' నామమును వ్యవహరింపఁబడినవి. ఇట్లని యీశ్వర భగవత్కృష్ణ తత్త్వములు వేఱువేఱు తత్త్వములుగ * జదువరి భావింపరాదు. కృష్ణుఁడే జీవుని శుద్ధోపాసనా విషయమగు కేవల స్వరూపతత్త్వము. కృష్ణుఁడే భగవత్తత్త్వముయొక్క పూర్ణ మాధుర్య ప్రకాశ రూపుఁడు. ఆకృష్ణు డన్యతత్త్వములతోఁగాని, యన్య పదార్థములతోఁగాని, సంబంధించినవానిగ మన మెపుడు భావింతుమో, అపుడు మనమతనినే యీశ్వరునిగఁ జెప్పుచు, నతనినే యీశ్వరనామముతో వ్యవహరించు

* వదంతితత్తత్త్వవిదస్తత్త్వం యద్జ్ఞానమవ్యయమ్
బ్రహ్మేతి పరమాత్మేతి భగవానితి శబ్ద్యతే

భా. 1.2.12.

చున్నాము. ఈకారణముచేతనే యీదృష్టి పరిచ్ఛిన్నముగ పదార్థ త్రయ మును వర్ణించుచు నందుఁ దృష్టశాస్త్రమునకు బదులుగ నిత్యశాస్త్రము వ్యవహరింపఁబడినది. ఈశ్వరభావమునకు [illegible] శ్రీకృష్ణునికి సృష్టియందలి సకలపదార్థములపై శేషశేషిత్వములతో దాని పరిచయ మాత్రమని తెలియనగును. పదార్థములను బరిగణించునపుడు నిత్యశాస్త్రమే సర్వత్ర వ్యవహరింపఁబడినది. చిత్తు, అచిత్తు, ఈశ్వరుఁడు, అను పదార్థ పరిగణనము.

ప్రథమవృష్టి—ద్వితీయధార.

శ్రీ కృష్ణ చైతన్యుని శిక్షా ప్రణాళిక.

శ్లో. మహాప్రభోః కీర్తన నృత్యగీత
వాదిత్ర మాద్యన్ మనసో రసేన
రోమాంచ కంపాశ్రు తరంగ భాజో
వందే గురోశ్శ్రీ చరణారవిందమ్.

శిక్షామృతగ్రంథమున కుపాదానము.

శ్రీమన్మహాప్రభుని శిక్షా విధానమును గూర్చి మనము తెలిసికొనఁ గోరినయెడల శ్రీ చైతన్య చరితామృతమునే మన మవలోకింపవలసి యుండును. ఇందు విషయమై మహాప్రభువు తానెట్టి గ్రంథమును రచించియుండ లేదు. శ్రీ శిక్షాష్టకమని చెప్పఁబడు నెనిమిది శ్లోకములుతప్ప తదితరమేమియు మహాప్రభువు వ్రాయలేదు. "పద్యావళి" యనుగ్రంథమందు మఱికొన్ని శ్లోకములు సంగ్రహింపఁబడియున్న మాట నిజమే కాని యందానుపూర్వికమగు నుపదేశమెద్దియు మనకు లభ్యము కాదు. పైగ్రంథమేకాక మఱికొన్ని క్షుద్రగ్రంథము లొకటి అఱ ప్రభురచితములని చెప్పుచు నెవరెవరో ప్రకటించిరి. కాని నేనాగ్రంథములను బాగుగ విచా యవియన్నియు మహాప్రభుని పేరితో నితరులు వ్రాసినవని నిశ్చయించి రోదయులగు గోస్వాములు రచించిన సమస్త గ్రంథములయందును ప్రభుని శిక్షావిధానము మనకు సమగ్రముగ లభ్యమగుచున్నను ని నిజరచనలని చెప్పుచు నాగ్రంథములయం దెచ్చోటను ఎట్టి ను వ్రాయఁబడలేదు. శ్రీ చైతన్య చరితామృతమే ప్రామాణిక . అందు ప్రభునిచరిత్రమును, ప్రభుని యుపదేశములును మనకుఁ

పూర్తిగ లభ్యమగుటయే కాక, అందలి యుపదేశములన్నియు నాగ్రంథమునందు గనబడు గోస్వాముల ప్రమాణ వాక్యములచేత సమగ్రత నొందుచున్నవి. ఈ కారణముచేతనే శ్రీ చరితామృతము సర్వత్ర సర్వజనాదరణీయమగుచున్నది. శ్రీమన్మహాప్రభువు నిత్యరంగమును విడిచిపోయిన వెనుక శ్రీ కృష్ణదాస కవిరాజ గోస్వామి యనువారీ గ్రంథమును రచించెను. మహాప్రభుని సాక్షాచ్ఛిష్య బృందమగు శ్రీ రఘునాథదాస గోస్వామి, శ్రీ రూప గోస్వామి మున్నగు సజ్జనులు శ్రీ చరితామృత రచనయందు కవిరాజ గోస్వామికి సాహాయ్యపడిరి. ఇంతేకాక "శ్రీ చైతన్య చంద్రోదయ" నాటకమును రచించిన శ్రీ కవికర్ణపూర మహోదయుండును, "శ్రీ చైతన్య భాగవత" మును రచించిన శ్రీ బృందావనదాస ఠాకురును, శ్రీ చైతన్య చరితామృతమునకు వలయు సామగ్రిని శ్రీ కవిరాజ గోస్వామి కనుగ్రహించిరి. కనుక మన మెన్నివిధముల నాలోచించినను చరితామృతమే శ్రీమహాప్రభుని శిక్షకు ప్రమాణగ్రంథమగుచున్నది.

వివిధఘటనలు.

శ్రీమన్మహాప్రభు యిరువదినాలుగు సంవత్సరముల వయస్సువరకు గృహస్థ ధర్మమందుండెను. ఆ కాలమున శ్రీవాసాంగణమందును, గంగా తీరమందును, వైదిక పాఠశాలలయందును, రాజ మార్గములయందును హరి నామ మాహాత్మ్యమును గూర్చియు, హరి కీర్తనముయొక్క కర్తవ్యతను గూర్చియు, నతఁడు సకల జీవులకు సర్వహితరూపమున బోధించెను. తదుపరి తాను సన్న్యాసాశ్రమము స్వీకరించి శ్రీ పురుషోత్తమ (జగన్నాథ) క్షేత్రమందు శ్రీ సార్వభౌమ భట్టాచార్యులు మున్నగువారికిని, విద్యానగరమందు శ్రీరాయరామానందులకును, దక్షిణదేశమందు వేంకట భట్ట ప్రభృతులకును, ప్రయాగయందు శ్రీరూప గోస్వామికిని, అట్లే హాస్యమునకును, నవ్వుటాల ననువారె శ్రీరఘుపతి యుపాధ్యాయులకును, శ్రీ వల్లభ భట్ట మహోదయునకును, శ్రీ కాశీయందు శ్రీ సనాతన గోస్వామి, శ్రీ ప్రకాశానంద సన్న్యాసి ప్రభృతులకును, ఏమేమి యుపదేశించెనో, ఆ యుపదేశములందే శ్రీ మహా

ప్రభుని సమస్తశిక్షయు మనము యథార్థముగ లభింపఁగలదు. అట్టి శిక్షావిధానమును బూర్తిగ విచారించి యీ శిక్షాప్రణాళిని నేనీగ్రంథమున సంగ్రహించితిని.

శ్రీ నామ ప్రచారము.

జగత్తునందలి సకల జీవులయెడలను అపారమగు దయను జూపుచు శ్రీ మహాప్రభువు విశుద్ధ వైష్ణవ ధర్మము, అనగా, జైవధర్మమును భారతదేశమునందంతటను ప్రచారిత మొనర్చెను. కొన్ని దేశములకుఁ దానే స్వయముగఁ బోయి యద్దానినిఁ బ్రకటించెను. కొన్ని కొన్ని దేశములకుఁ బ్రచారకులనుఁ బంపి ప్రకటింపించెను. ప్రచారకులకు మితిలేనిశక్తి ననుగ్రహించి దేశదేశములకుఁ బంపించెను. మహాప్రభుని ప్రచారకబృందమంతయుఁ బ్రేమబద్ధులై కార్యసాధన మొనర్చిరి కాని వేతనమును గాని, మెప్పును గాని వారెన్నఁడును గోరలేదు. విశుద్ధమగు నడవడిక గల ప్రచారకులచేతనే తప్ప నితరులచే విశుద్ధ ధర్మప్రచారము నిర్వహింపఁబడ నేరదు. ఈకారణముచేతనే యితర మతములకు సంబంధించిన కొలువులు, కూలి యిచ్చి చేయించెడి ప్రచారములవల్ల కార్య సాఫల్యము కలుగనేరదు.

శ్రీ చైతన్య చరితామృతమున నాదిలీలయం దష్టమ పరిచ్ఛేదమున నిట్లు వ్రాయఁబడినది:—

"పంచతత్త్వరూపమున శ్రీమహా ◆ ప్రభువు తా నిఖిలధరణి
ముంచి కృష్ణనామప్రేమను గా ◆ వించె ధన్య మీ జగతి
మహనీయుల రూప సనాతనులను ◆ మథుర కంప నవ్వారు
బహువిధముల నెఱపిరి నాయకులై ◆ పరమార్థ భక్తి దగు తీరు
నిత్యానందుని గౌడదేశమున ◆ నియమింప శుద్ధభక్తి
నత్యాదరమునఁ గ్రుమ్మరించెనట ◆ నబ్బుర మాతని శక్తి
స్వయముగఁ దా దక్షిణదేశమునకుఁ ◆ జనియెఁ బ్రచారముకొఱకు
దయతో నచ్చటఁ గృష్ణనామమును ◆ దానమిడియె నెల్లరకు
సేతువువలెను గృష్ణప్రేమను ◆ జిలికి జనులఁ గొలిచేర
ప్రీతిగఁ బోచెను భవబంధములు ◆ తెంచి వైచి యలవోక"

గౌరశిక్షాసారము.

శ్రీ మహాప్రభుని శిక్షామూలమెద్దియనినఁ గృష్ణ ప్రేమమే జీవుని నిత్య ధర్మము. ఈ ధర్మ ధనమునకు నిత్యదూరుఁడై జీవుఁడుండఁజాలఁడు. కృష్ణుని మఱచుటచేఁ గలిగిన మాయామోహమున జీవుని కన్యవిషయానురాగముకలిగి క్రమముగ నా ప్రేమధర్మము గుప్తప్రాయమై జీవాత్మయొక్క యంతఃకోశమున మఱుఁగుపడినది. ఇందువలననే జీవునికి సంసారదుఃఖము గలుగుచున్నది. మఱల సౌభాగ్య ఘటనాక్రమమున “నేను నిత్య కృష్ణదాసుఁడ” నను విషయము జీవుని కెపుడు స్మరణకు వచ్చునో, అపుడీ ధర్మము పునరుదితమై జీవునికి స్వాస్థ్యప్రాప్తి నొదవించును.

సత్య విశ్వాసమే **మూలము.**

ఈ సత్య విషయమందు విశ్వాసమే జీవుని సకల మంగళములకు మూలము. ఈవిశ్వాసము రెండువిధములుగ జన్మించును. సంసారక్షయోన్ముఖతగల యొకానొక జీవునకు బహు జన్మ సుకృతిఫలముగ స్వాభావ సిద్ధ విశ్వాసముదయించును.

“భాగ్యవశతచే శ్రద్ధోదయమై ♦ వ్వనికిఁ గలుగు నాతండు
యోగ్యుఁడగుచు సాధుసంగలాభము ♦ నొందెడి నల ధన్యుండు”.

శ్రద్ధకే మఱియొక పేరు విశ్వాసము. చరితామృతమందు మధ్య లీల 23-వ అధ్యాయమున 9-వ సంఖ్య నిట్లు వ్రాయఁబడినది.

-“నిర్వచనము శ్రద్ధకు విశ్వాసము ♦ నిశ్చయాత్మకమగు మతి
సర్వకర్మలొనరించినటులె కృ ♦ ష్ణభక్తి సల్పెడి సుకృతి”

“కృష్ణ భక్తి చేసినయెడల జీవుఁడు సమస్త కర్మలు చేసినవాఁడగుచున్నాఁడు” *అనునట్టి దృఢనిశ్చయమునకే శ్రద్ధయని పేరు.

---

* యథాతరోర్మూల నిషేచనేన, తృప్యంతి తత్ స్కంధభుజోపశాఖాః
ప్రాణోపహారాచ్చ యథేంద్రియాణాం, తథైవసర్వార్హణమచ్యుతేజ్యా
భా. 4.31.14.

భజన క్రమము.

సుకృతిఫలముగఁ గలిగిన యాత్మప్రసన్నత్వముచే నాత్మయొక్క నిత్యధర్మమునందిదియే స్వతస్సిద్ధమగు శ్రద్ధ యుదయించుచున్నది. అట్లుదయించిన* శ్రద్ధ జీవునకు యుక్తస్థాని సంగమందు భజన పద్ధతి నవలంబించుటచే సర్వానర్థ నాశనమగుచుండఁ గ్రమముగ నిష్ఠగను, రుచిగను, ఆసక్తిగను బరిణమించి తుదను భావపర్యంత మున్నతి లాభము నొందుచున్నది.

రాగమార్గవిచారము స్వతంత్రమైనది.

స్వతస్సిద్ధమగు శ్రద్ధ ప్రబలరూపమున జన్మించినయెడల జీవునికి రాగమార్గోపలబ్ధి కలుగును†. మఱి యతనికి యుక్తితోఁగాని, విధితోఁగాని పనిలేక కృష్ణరతిరూపమగు భావమార్గమున జరిఁదు నిర్భయముగఁ బ్రవర్తింపుచు నాత్మోన్నతి సాధనమందు మిగుల సమర్థుఁడై యుండును. ఒకవేళ శ్రద్ధ ప్రబలరూపమునఁ గాక కోమలముగ నుదయించినయెడలఁ దక్షణమే సద్గురు సేవనమొనర్చి వాని యనుగ్రహము నొందఁగలిగినచో నవశ్యముగ నా శ్రద్ధ ప్రబలమగును.

కోమలశ్రద్ధకు శాస్త్ర విచారమావశ్యకము.

శాస్త్రవిశ్వాసమును, గురువాక్య విశ్వాసమును శ్రద్ధాపరిచయ లక్షణము లగుచుండ శాస్త్రవిచారమువలన సాధారణముగ నెంతటి ప్రయోజనము గలదో వేఱుగఁ జెప్పవలసిన పనిలేదు.

---

* యదృచ్ఛయా మత్కథాదౌ జాతశ్రద్ధస్తు యః పుమాన్
న నిర్విణ్ణో నాతిసక్తో భక్తియోగోఽస్య సిద్ధిదః
భా. 11.20.8

† తావత్కర్మాణి కుర్వీత న నిర్విద్యేత యావతా
మత్కథాశ్రవణాదౌ వా శ్రద్ధా యావన్న జాయతే
భా. 11.20.9

చరితామృతమున నాదిలీలను సప్తమాధ్యాయమునఁ బ్రభు వాక్య మిట్లున్నది :—

“అనెఁ బ్రభు విట్టులు, వినిరా గారవము ♦ విను మాగజసాధరణ!
నను మూర్ఖునిగా గురువెఱింగి గా ♦ శాసించె నిట్టులు కరుణ
నీవు మూర్ఖుఁడవు వేదాంతము పై ♦ నీ కధికారము సున్న
కావున నిచ్చెద కృష్ణనామము జప ♦ మీవు సేయుమా యన్న!
కృష్ణమంత్రము జపి పేరునట్టు వా ♦ కలుష క్లేశములు ద్రుంచెఁగాక
కృష్ణనామము గానమున లభియించుఁ ♦ గృష్ణు చరణ మబ్బెను
నామ జపమునకే కను కలికాలము ♦ నకు వేఱు గాక, గతి
నామంబు సర్వమంత్రసారము నని ♦ శాస్త్రమర్మము జగతి.
ఇట్టులనుచుఁ దానొక శ్లోకము జా ♦ కెఱిఁగి చెప్పి కొమ్మనుచుఁ
బట్టుదలగ వల్లించు నాని గా ♦ కృష్ణనామము సుఖంబు,
‘హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలమ్
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతి రన్యథా’
గురువాక్యము పాలించి నే నిరంతరము నామకీర్తనంబు
జరుపఁ గ్రమక్రమముగ మతి భ్రాంతి చే ♦ నానాట్య మా మనసంబు
చెప్పఁగఁ బోయిన నా దైర్యము చె ♦ ల్లిపోగ; నవ్వుచు భక్తి-
నవ్వితి నేడ్చితి నర్తించితి గా ♦ నము చేసితి నైవెఱ్ఱి—
అప్పుడు ధైర్యము గొంటిఁ దెలుపుకొని ♦ యుంటిని నా జ్ఞానమ్ముఁ
గప్పివైచె నీ కృష్ణనామ జప ♦ కాలాబ్ది తోసమ్ము
మనసు చెదెను బూర్తిగ నా; కిపుడు ♦ స్థైర్య మానకుండనైతి
ననుచు గురువుకడకేఁగి చెప్పుకొం ♦ టిని యిటు మీయనికటి—
‘ఇచ్చితివయ్యా గోస్వామి మంత్రం బిది ♦ యేమి దాని మహిమంబు
పిచ్చివాఁడనైపోతిని దాని జ ♦ పించి నే ననుదినంబు
నను నవ్వించెను; ఏడ్పించెను; చే ♦ సెను నన్ను నాట్యమొనర్ప’
ననవిని గురుదేవుఁడు నవ్వుచుఁగొని ♦ యనియె సాదరముతోడఁ

"కృష్ణనామ మను మహామంత్రమున ♦ కిదియె స్వభావము సుమ్ము
కృష్ణనామజపమున భావంబుద ♦ యించు నిశ్చయము సమ్ము
వరకృష్ణప్రేమమె పరమంబగు ♦ పురుషార్థము గానగుటc
బురుషార్థ చతుష్టయము తృణముతో ♦ సరిదూcగు దానియెదుట".

శాస్త్రార్థవిశ్వాసమే శ్రద్ధ.

ఈ ప్రభువాక్యమునందు నేను సంగ్రహించిన శ్లోక విషయము గలదు. "పుట్టుదలగ వర్ణింపు దాని మాధుర్యం తెలుcగు" మనునది. దీనినిcబట్టి మనము శాస్త్రవిచారమే శ్రద్ధాపుష్టికిc గారణమనియు, దన్మూలమున శ్రద్ధవలcగ మోక్షతిలాభము గలుగుననియుc దెలిసికొనవలసి యున్నది. మహాప్రభుని మతమందు శాస్త్రమనcగా వేద శాస్త్ర మొక్కటియే ప్రమాణముగాని కేవల తర్కాదిశాస్త్రము లెంతమాత్రమును ప్రమాణములు కావు. సన్యాసి శిష్యులం దాదిస్తవమున 132-వ సంఖ్యను, "స్వతః ప్రమాణ వేద ప్రమాణ శిరోమణి" యనియు, మధ్యలీల నిరువదవ యధ్యాయమందు 122-వ సంఖ్యను సనాతన గోస్వామి శిక్షయందు.

"జీవులు మాయావశతc గృష్ణ వి ♦ స్మృతులైగని కృష్ణుండు
తా విరచించెc బురాణములను వే ♦ దములను స్వయముగ నెందు"

అని చెప్పెను.

కోమలశ్రద్ధయనియు, దృఢశ్రద్ధయనియు శ్రద్ధ రెండువిధములు. దృఢశ్రద్ధవలన నుదయించెడి భక్తి యత్యంత మేదురమై స్వభావసిద్ధముగ భావరూపముననుండును. ఇందువిషయమై శ్రీమన్మహాప్రభుని యుపదేశము శ్రీ శిక్షాష్టకమందు సంపూర్ణరూపమున నున్నది.

కోమలశ్రద్ధయు, దృఢశ్రద్ధయు.

కోమలశ్రద్ధవిషయమై మహాప్రభువు సనాతనున కిట్లు సెలవిచ్చియుండెను.

(చైతన్య చరితామృత మధ్యలీల 23-వ అధ్యాయమున 9-13 శ్లోకములు)

కోమలశ్రద్ధయొక్క యున్నతిక్రమము.

"భాగ్యవశతచే శ్రద్ధోదయము • వ్యనికిఁ గలుగు నాతండు
యోగ్యుఁడగుచు సాధుసంగలాభము • నొందెడి సలధమ్యుండు
సాధుసంగముచేఁ గలుగు జీవునికి • శ్రవణంబు కీర్తనంబు
సాధనభక్తి సకర్తనివర్తన • జరుగు నిది నిశ్చయంబు
సకలానర్థములడఁగ భక్తిని • ష్ఠయొదవుఁ గానుదయము నొందు
నిరనానిష్ఠయె శ్రవణాదుల రుచి • నొసఁగెఁ గేఁగనుండు
రుచి గుణదయించిన యప్పుడె భక్తియె • ప్రముదించును భావభక్తి
ప్రమదగా భక్తికిఁ బ్రీత్యంకురమే • ఫలమని విజ్ఞులనుభక్తి
ప్రీతి గాఢమయ్యె ప్రేమ నదియే ధ • రించును ప్రేమాద్వయము
అతిత సత్యానంద ధామమున • సాక్షాత్కారము జరుగు"

దృఢశ్రద్ధగలవారికి శాస్త్రవాక్యములతోఁ బ్రయోజనము లేదు. కోమల శ్రద్ధగలవారికి శాస్త్రవాక్యపాలనము, సాధుసంగము తప్ప వేఱొండు గతిలేదు. కోమలశ్రద్ధగలవారు శిక్షను స్వీకరింపుటచే నితాంతప్రయోజనము గలుగు. సద్గురు సన్నిధానమున శాస్త్రశిక్షాలాభము, మంత్రగ్రహణము పొంది సాంప్రదాయికమార్గమున సర్వ నామ సాధనాభ్యాసము చేయఁగా చేయఁగా వారల శ్రద్ధకుఁ గ్రమోన్నతి గలుగును. ఇట్టి క్రమోన్నతి గలుగుటకు వారలకు దశ మూలశిక్షలే యావశ్యకము:—ప్రమాణమొక్కటియు, ప్రమేయము, లక్షణగా, ప్రమాణిత విషయములు తొమ్మిదియు.

దృఢశ్రద్ధయే గాని ము, కోమలశ్రద్ధయొక్క యాచరణము.

దృఢశ్రద్ధగల భక్తుల హృదయమునందలి వ్యతిరిక్తవిశ్వాసముచే నే కేవల హరి నామము సాధింపఁబడుచున్నదో, ఆనామానుగ్రహముచేతనే సమస్త ప్రమేయము లును, దమంతటఁ దామే సహజముగ ప్రకాశి

దృఢశ్రద్ధ.

తము లగుచున్నవి. ప్రమాణవిచారము దృఢ శ్రద్ధాళువుల విషయమై యవసరమే లేదు.

కోమలశ్రద్ధుల వేదాదిశాస్త్రములే మూల ప్రమాణములు.

కోమల శ్రద్ధాళువులకుఁ బ్రమాణావలంబనము లేనియెడల వారలు దుష్ట సంగదోషముచే శీఘ్రముగ స్థానభ్రష్టులగుదురు. బ్రహ్మవిస్తార స్వరూపమగు వేదమొక్కటియే వారికిఁ బ్రమాణము. వేదము విపులమైనది. అందుఁ గర్మాధికారులఁ గూర్చియు, జ్ఞానాధికారులు మున్నగువారిని గూర్చియు ననేక శాస్త్రీయనియమములు సంగ్రహింపఁబడుటచే శుద్ధభక్తియం దధికారముగలవారిం గూర్చిన యుపదేశములను సులభముగ సంగ్రహించుట కవకాశము లేదు. వేదముయొక్క మూలతాత్పర్యము వేదశాస్త్రముసందాయాస్థలముల నభిధేయరూపమున వర్ణింపఁబడియున్నది. ఆమూలతాత్పర్యమును దెలుపుటకే సకల సాత్త్వికపురాణములును విరచింపఁబడినవి. ఆ సాత్త్విక పురాణములలో శ్రీమద్భాగవతము సర్వశ్రేష్ఠమై వేద తాత్పర్యమును సాత్త్వికముగ వ్యాఖ్యానించుటయం దద్వితీయమై యున్నది. కావున భాగవత శాస్త్రమును, తదనుగత పాంచరాత్రాది తంత్ర శాస్త్రములును, గూడఁ బ్రమాణములుగనే పరిగణింపఁబడుచున్నవి.

సనాతన శిక్షయందుఁ బ్రభు విట్లు సెలవిచ్చెను:—

(చైతన్య చరితామృత మధ్యలీల 20.124.125).

—వేద ప్రతిపాద్య విషయము.—

"సంబంధము నభిధేయమును బ్రయో ♦ జనమును వేదము చెప్పు
సంబంధంబను నుడి కృష్ణ ప్రా ♦ ప్తిం బచరింపఁగ నొప్పు
పరభక్తి సాధనం బభిధేయా ♦ హ్వాయ యుత యాంద్రు. జనంబు
పురుషార్థ శిరోమణియగు ప్రేమమె ♦ పరమ ప్రయోజనంబు".

సంబంధము — వస్తుతత్త్వములగు చిత్ (జీవ), అచిత్, ఈశ్వరులను గల పరస్పర సంబంధమే సంబంధ శబ్దమున నుద్దేశింపఁబడుచున్నది. వాస్తవముగఁ గృష్ణుఁడే యేకమాత్రవస్తువు. ఆవస్తువునకుఁ జిచ్ఛక్తియు, అచిచ్ఛక్తియు [illegible] గలవు. అచిచ్ఛక్తి పరిణామముచే నచిజ్జగత్తును, జీవశక్తి పరిణామముచే జీవ జగత్తును సంభవము లగుచున్నవి. సంబంధ విచారముచే జీవునకుఁ గృష్ణదాస్యము మఱలఁ బ్రాప్తించుటే సంబంధ స్థాపనమని తెలియవలెను.

(1) కృష్ణుఁడే సంబంధ విషయము.

—సార్వభౌమునికిట్లు చెప్పుచున్నది.

“ [illegible] నా ◆ విధియు ప్రయోజనంబు
వేదములన్నియు భగవంతుని చే ◆ [illegible] సంబంధంబు”

మఱలఁ జైతన్యచరిత మధ్యలీలను 20.124 సంఖ్యగల శ్లోకమందు, “సంబంధమనఁ గృష్ణప్రాప్తియనియు, సాధనము భక్తిప్రాప్తి” యనియుఁ జెప్పఁబడినది.

ఈసంబంధ తత్త్వవిచారము వేదశాస్త్రములు [illegible] ప్రమేయములుగ నిరూపింపఁబడినవి. అవి యెట్లనఁగ,—

సప్త ప్రమేయములు.

(1) కృష్ణ విచారము.
(2) కృష్ణశక్తి విచారము.
(3) కృష్ణ[illegible] తత్త్వవిచారము.
(4) జీవ తత్త్వవిచారము.
(5) జీవుని సంసార విచారము.
(6) జీవుని నిస్తార విచారము.
(7) అచింత్య భేదాభేద విచారము.

అనునవి. ఈ యేడు ప్రమేయములను వేఱువేఱుగ విచారించినతేని సంబంధజ్ఞానము మనకుఁ బూర్తిగ లభింపఁగలదు.

(2) కృష్ణభక్తి యభిధేయము. అభిధావృత్తి-లక్షణావృత్తి.

అభిధేయము.—రచనకు శబ్దవిన్యాసమే కదా కారణము? ఏదే నొక రచనయందుఁ గల శబ్దముల సహజార్థమే శక్తివలన ద్యోతకమగుచున్నదో దానినే శబ్దములయొక్క యభిధాశక్తి యందురు. "దశ గజములు" అని చెప్పినపుడు పది సంఖ్యగల యేనుఁగుల పిండు మాత్రమే మన కనుభవనీయమగుచున్నది. ఈ సహజార్థమునే మన మభిధేయమందుము. అభిధాశక్తియేకాక లక్షణా నామకశక్తి మఱియొకటి కలదు. "గంగాయాం ఘోషః (పల్లి)" యనునది దీనికి నిదర్శనము. గంగా జలమందు పల్లి యుండదు గాన శబ్దముల లక్షణాశక్తి మూలమున గంగాతీరమందలి పల్లి యని మనము గ్రహించుచున్నాము. ఏస్థలమందు లక్షణార్థము ప్రయోజనమో యచట నభిధాశక్తి కార్యకారి కాఁజాలదు. ఏస్థలమందు సహజముగ స్వాభావికార్థము గ్రాహ్యమగుచున్నదో అచట నభిధాశక్తియే కార్యకారియగును.

కృష్ణభక్తియే యేకమాత్రాభిధేయము; ఇది యష్టమప్రమేయము.

అభిధాశక్తిచే వేదశాస్త్రమం దేయర్థము లభ్యమగుచున్నదో అదియే మనము గ్రహింపఁదగినది. వేదశాస్త్రమందలి యథార్థమగు నర్థమే వేదశాస్త్రాభిధేయము. ఆ యథార్థమగు నర్థమును దెలిసికొనుటయే మనమఁ గర్తవ్యము. వేదములన్నిఁటిని మనము చక్కఁగఁ బరిశీలించినచో భగవద్భక్తియే వేదశాస్త్రాభిధేయమని స్పష్టపడక మానదు. కర్మ, జ్ఞానము, యోగము మున్నగునవి యభిధేయమున కవాంతర సంబంధము కలదిగఁ జెప్పనగును గాని ముఖ్య సంబంధము వానికెంతమాత్రమును లేదు. కనుక నిశాస్త్రమందుఁ గృష్ణప్రాప్తికి సాధనభక్తియే ముఖ్యోపాయముగఁ జెప్పఁబడుచున్నది. ఇది యొక ప్రమేయము.

ప్రయోజనము దేని నుద్దేశించి సాధకోపాయ మవలంబింపఁ బడుచున్నదో అదియే ప్రయోజనము. జీవునిప్రేమ

(3) కృష్ణప్రేమయే ప్రయోజనము; ఇది నవమ ప్రమేయము.

సిద్ధియే పొందవలసిన ప్రయోజన మంగీకారప్రమేయము. ఇది సులభముగఁ బొమ్మనది ప్రమేయములు నిరూపింపఁ బడినవి. కనుక నే మహాజనులు శిక్షయందిట్లు చెప్పిరి—

“ఈ గతిని సంబంధతత్త్వమభి • ధేయమయ్యెను నీకథను !
ఏకమాత్ర కృష్ణప్రాప్తియే • ప్రాకృతబోధమునంగ
మను చెప్పిన భక్తిగీతాలక్షణము; • వినుటకు ఫలముగ బొందు
మని కల కృష్ణుఁడు కృష్ణప్రేమం • బను ప్రయోజనము వరము”

ఈ ప్రణాళి ననుసరించి శ్రీమన్మహాప్రభువు వైష్ణవధర్మశిక్షను లోకమున కనుగ్రహించెను.

ప్రథమవృష్టి—తృతీయధార.

కృష్ణుఁడు, కృష్ణశక్తియు, రసమును.

శ్లో. శ్రీ విగ్రహారాధన నిత్యనానా
శృంగార తన్మందిర మార్జనాదౌ
యుక్తస్య భక్తాంశ్చ నియుంజతోఽపి
వందేగురోశ్శ్రీ చరణారవిందమ్.

కృష్ణుఁడే పరతత్త్వము.

సచ్చిదానంద విగ్రహస్వరూపుఁడగు శ్రీకృష్ణుఁడే పరముఁడును, పరమేశ్వరుఁడును, అనాదియు, సర్వమునకాదియు, సకల కారణకారణుఁడును. కృష్ణునకు శాస్త్రములందు గోవిందుఁడను నామాంతరము గలదు. సనాతన శిక్షయం దిట్లున్నది:—

"విను శ్రీకృష్ణస్వరూప విచారము ♦ సనాతనా! ఆతఁడు
అనయమద్వయ జ్ఞానతత్త్వము వ్ర ♦ జాధిపుని తనయుఁడు
సర్వాదియు సర్వాంశియుఁ దా శా ♦ శ్వత కిశోర శేఖరుఁడు
సర్వాశ్రయుఁడు చిదానందమూర్తి ♦ సర్వుఁడు సర్వేశ్వరుఁడు
భగవానుఁడు స్వయముగఁ గృష్ణుఁడు శా ♦ శ్వత గోలోకనివాసి *
తగ సర్వైశ్వర్యమయుఁడు గోవిం ♦ దాపర నామోద్భాసి

చై. చ. మధ్య 20.152.155.

---

* గోలోకనామ్ని నిజధామ్ని తలేచతస్య
దేవీ మహేశ హరిధామసు తేషు తేషు
తేతే ప్రభావ నిచయా విహితాశ్చయేన
గోవింద మాది పురుషం తమహం భజామి

బ్రహ్మసంహిత 5.43.

ఈశ్వర స్వరూపానుభవము నైన జగత్సృష్టిచే మనకు సదా లభ్యమగుచున్నది. పరమేశ్వరుఁడు మానవునకే యనుభవశక్తి ననుగ్రహించెను, దానివలననే యుపాధిగలను గల జీవులందఱును ఈశ్వర స్వరూపానుభవమును బొందుచున్నారు. మానవుని యనుభవశక్తి మూఁడువిధములు.

స్థూలదేహము, సూక్ష్మదేహము, జీవ, మనము ఆత్మగతానుభూతియు.

(1) స్థూలదేహగతియగు జ్ఞానేంద్రియశక్తి.
(2) సూక్ష్మదేహ (మనో) గతమగు బోధశక్తి.
(3) జీవాత్మయొక్క స్వరూపగత చిద్విజ్ఞానశక్తి.

చక్షువు, కర్ణము, నాసిక, జిహ్వ, త్వక్కు, అను నైదును జ్ఞానేంద్రియములు. ఈ యింద్రియముల మూలమున నిప్పుడు గలుగు బాహ్యజ్ఞానము కేవల జడజ్ఞాన మాత్రమే. మనోగతములగు, జడజ్ఞాన ప్రతిఫలన రూపములగు అను చింతా, స్మరణ, ధ్యాన, ధారణాదులచే జడజ్ఞానమును, కేవల చిదాభాస ధర్మమును, మాత్రము ప్రాప్తించును. కావున నీరెండువిధములగు జ్ఞానవృత్తులును ప్రకృతి సంబంధములైనవే. ఈ రెండు వృత్తులమూలమున నీశ్వరస్వరూపము గాని, చిదానందతత్త్వానుభవము గాని మనకెంతమాత్రమును గలుగ నేరదు. కనుక విజ్ఞానాత్మశక్తి * నవలంబింపవలెను; లేనిచో మతియెన్నఁటికిని ఈశ్వర స్వరూప దర్శనలాభము మనకు సంభవింపదు.

పరమాత్మదర్శనము, బ్రహ్మదర్శనము.

జడములగు జ్ఞానేంద్రియముల నాశ్రయించి యీశ్వర స్వరూప దర్శనముఁ గనఁ బ్రయత్నించుమానవులు సవస్థాంతా రాను ధ్యాన ధారణాది యోగాంగములఁ జేసిగాని, సృష్టిజగత్తున నీశ్వరుఁడాత్మరూపుఁడను వ్యతిరేక చింత నవలంబించి పరమాత్మదర్శన

*యథాయథాత్మా పరిమృజ్యతేఽసౌ, మత్పుణ్యగాథా శ్రవణాభిధానైః
తథాతథా పశ్యతి వస్తుసూక్ష్మం, చక్షుర్యథైవాంజనసంప్రయుక్తమ్.
భా. 11.14.26.

రూపముగు నొకసమాధిని గల్పింతురు. ఇట్లు చేయుటచే వారల కప్రాకృత దృష్టి సంపూర్ణముగఁ బ్రాప్తింపదు; కేవల ప్రాకృత జ్ఞాన నిషేధపూర్వకమగు నొకవిధమగు ఖండజ్ఞానము మాత్రమే లభించును. ఏ మానవులు వీనికంటె నధికతరమగు వ్యతిరేకచింత నవలంబించి సమస్త ప్రాకృత రూపములను ధిక్కరింపుచు నిరాకారమును నిర్వికారమును నగు నొక పరమేశ్వర స్వరూపమును గల్పింతురో, అట్టి వారు బ్రహ్మ దర్శనము మాత్రమభిలషించినవా రగుచున్నారు. బ్రహ్మదర్శనము యథార్థముగ భానమాత్రమే. *కనుకనే సనాతనునను మహాప్రభువిట్లు సెలవిచ్చెను.

"జ్ఞాన యోగ భక్తులనెడి మూఁడగు ♦ సాధనములఁ గ్రమముగను
మూనుగ బ్రహ్మయుఁ బరమాత్మయు భగ ♦ వానుఁడు నేనిఁగుఁ దెలియును.

చై. చ. మధ్య 20.157.

మఱియ నిట్లు సెలవిచ్చెను.

"వాదిరి నాగౌణముఖ్యవృత్తుల ♦ వ్యతిరేకాన్వయములను
ఆవేదమె చెప్పెను కేవలునిగ ♦ నా కృష్ణుని యిమ్ములను"

చై. చ. మధ్య.

త్రివిధ దర్శనము.

ఫలితార్థమేమన, జీవుఁడు ద్రష్టస్వరూపుఁడగుటచే తన దృష్టి కను రూపముగు నీశ్వరస్వరూపము దర్శింప నిచ్ఛగించు నపుడు తన యధికారస్థానము ననుసరించి తత్ స్థానోచిత ద్రష్టవ్య స్వరూపములనే చూడఁగలు

* వాచంయచ్ఛ మనోయచ్ఛ ప్రాణాన్యచ్ఛేంద్రియాణిచ,
ఆత్మాన మాత్మనా యచ్ఛ నభూయః కల్పసేఽధ్వనే.
యోవై వాఙ్మనసీ సమ్యగసం యచ్ఛన్ ధియాయతిః
తస్యవ్రతం తపోదానం స్రవత్యామ ఘటాంబువత్.
తస్మాద్వచో మనః ప్రాణాన్నియచ్ఛేన్మత్పరాయణః
మద్భక్తియుక్తయా బుద్ధ్యా, తతః పరిసమాప్యతే

భా. 11.16.43 to 45.

గాను. కర్మయోగముచే బరమాత్మయు, జ్ఞానయోగముచే బ్రహ్మయు, భక్తియోగముచే భగవంతుడును మనకు సంబంధముగ లక్షింపబడు చున్నారు. తత్త్వవేత్తలగు పండితులద్వయజ్ఞానతత్త్వమునే తత్త్వమని పిలుతురు. * ఆయద్వయ చిద్విగ్రహమునే యా యా యధికారులు తమ తమ యధికారానురూపముగ వేర్వేరు పేరు పేరు విధములుగ సాక్షాత్క-రింపజేసికొనుచున్నారు. బ్రహ్మయు, బరమాత్మయు, భగవానుడును వాస్తవముగ నొక్కటే తత్త్వము. ఆ తత్త్వము నెవరే దృష్టితో నెం దనుకొన జూడగోరుదురో, అందరి అభిమతమగు తత్తత్త్వ ప్రకారముల నెవి తాను గ్రహించిన మేరకే సర్వోత్తమత్త్వము స్థిరపఱచుకొనుచుండును.

కృష్ణుడే భగవంతుడు.

ఆ భగవానుడే కృష్ణుడు. కృష్ణుని సామాన్య నరస్వరూపునిగను, సామాన్య నర లీలామయు గలవానిగను భావించి వానిని వ్యతిరేకించువారల తత్త్వజ్ఞానము మిగుల క్షుద్రమైనదిగ నెన్నదగును. కృష్ణుడే స్వయం భగవానుడను విషయము ద్యోతించు సందర్భమున శ్రీభాగవతాది గ్రంథములయందలి మర్మములను † శ్రీమన్మహా ప్రభువు సనాతనున కీవిధమున ననుగ్రహించెను.

“భక్తియోగ భగవద్వ్యాప్త్యాత్మత • నవ్యరూపమై సౌఖ్య
ముక్తిపంథుడేగ మాత్రియుద్యమ • సంఖ్యరూపముల దాల్చి
అరయుద్వయంరూపా వేళ తదే • కాత్మరూపములు మూడు
ధరియించియు భగవంతుడుండు నీ • త్రయము స్థితినే కాదు

* వదంతి తత్తత్త్వవిదస్తత్త్వం యజ్ఞానమద్వయమ్
బ్రహ్మేతి పరమాత్మేతి భగవా నితిశబ్ద్యతే

భా. 1.2.11.

† ఏతే చాంశకలాః పుంసః కృష్ణస్తు భగవాన్ స్వయమ్
ఇంద్రారి వ్యాకులం లోకం మృడయంతి యుగే యుగే

భా. 1.3.28.

అగును స్వయంరూపుఁడు కృష్ణుఁడె; ద్వితీ ♦ యంబు ప్రకాశమూర్తి
భగవంతుఁడు స్వస్వరూపకృష్ణుఁడె ♦ వ్రజమందు గోపమూర్తి
ఆకర్ణింపు సనాతన! యింక స్వ ♦ యంప్రకాశ విభవంబు
ప్రాకటముగఁ బ్రాభవమున మఱి వై ♦ భవమున నొప్పు ద్వితయము
చై. చ. మధ్య. 20.164 to 167.

వీఁడు నవతరించు సందర్భమా ♦ ర్విధముల శ్రీకృష్ణుండు
అందొక్కటి పురుషావతారము గు ♦ ణావతారమింకొండు
మఱియొక్కటి లీలావతారము ♦ మన్వంతర గత మొకటి
మఱి శక్త్యావేశావతారము ♦ మఱియు యుగగతం బొకటి
చై. చ. మధ్య. 20.245 & 246.

భగవదాజ్ఞ నడిపెడు బ్రహ్మశివుల్ ♦ భక్తావతారములగు
జగములఁ బ్రోచెడి విష్ణువు కృష్ణ ♦ స్వరూపాకృతిం జెందు *
చై. చ. మధ్య. 20.317.

సమగ్రైశ్వర్యము, సమగ్రవీర్యము, సమగ్రయశము, సమగ్రశ్రీయు, సమగ్రజ్ఞానము, సమగ్రవైరాగ్యము నను నీ యాఱింటిని "భగ" యని వ్యవహరింతురు. ఏపురుషుఁ డీ యాఱును గలిగియుండునో అతఁడే భగవంతుఁడు. ఈ సమస్తమును కృష్ణుఁడే యవధి యగుటచేఁ గృష్ణుని యందివి పూర్ణముగఁ బ్రకాశించుచుండును గాన, కృష్ణుఁడే స్వయం భగవంతుఁడు. కృష్ణునికంటె నధికుఁడు కాని, కృష్ణునితో సమానుఁడు కాని మఱి యొకఁడు లేఁడు. కృష్ణుఁడు స్వయంరూపుఁడై గోలోకమందు సదా నివసించుచుండును. తదేకాత్మరూప పురుషగణము కృష్ణేచ్ఛ ననుసరించి తమ తమ కార్యములను జేయుచుందురు. మహావిష్ణువే కృష్ణుని ప్రథమ పురుషావతారము. అతఁడు

కృష్ణుని యొక్కయు, తత్ప్రకాశము యొక్కయుఁ బరిచయము.

* సృజామి తన్నియుక్తోఽహం, హరో హరతి తద్వశః
విశ్వం పురుషరూపేణ పరిపాతి త్రిశక్తిధృక్
భా. 2.6.31.

కారణసముద్రమున శయనించియుండును. గర్భోదకశాయి, క్షీరోదకశాయి
యను పురుషావతారము లతని యంశములు. రామ నృసింహాద్యవతారములు
శ్రీకృష్ణుని యంశ కళావతారములు. పురుషావతారములన్నియు మూలముగ
కృష్ణుడే స్వయంభగవానుడు. కృష్ణుడు తన అచింత్య శక్తిచే సర్వవ్యాపి
స్థితుడైయున్నను యుగ పద్ధతిన ప్రతిగ్రహ నందనుడై యవతరించు
చున్నాడు. ఉపనిషత్తులయందు చెప్పబడిన బ్రహ్మ కృష్ణుని శరీరకాంతి
యే. * వేదములందును, యోగ శాస్త్రములందును వర్ణింపబడిన పరమాత్మ
కృష్ణుని యొక్క యంశమాత్రము. † ఈ గుణమయములగు శాస్త్రప్రమా
ణము లనేకములు గలవు గాని తర్కాది శాస్త్రాదుల యందలి యుక్తుల
సహాయముగ నిట్టివి తెలిసికొనజాలవు. మనకిపుడు దృగ్గోచరమగుచున్న సౌర
జగత్తు సూర్య స్వరూపమునుండి వెలువడి సర్వత్ర యెట్లు వ్యాపించెనో,
అట్లే చిదానంద స్వరూపుడును, అప్రాకృతుడును, సర్వ ప్రథమ యుక్తు
డును నగు శ్రీ కృష్ణ భగవంతునినుండి యసంఖ్యములగు కిరణములు వెలు
వడి సర్వగములై సర్వత్ర వ్యాపించి వ్యతిరేక చింతాశీలురగు జ్ఞానుల
చిత్తములందు బ్రహ్మస్వరూపమున నిరాకారాది వ్యతిరేక ధర్మములతో
ప్రతిఫలించియుండును. ఈ జగత్తును సృజియించి దానియందు ప్రవేశించిన
కృష్ణాంశమునకే యోగి గణము పరమాత్మ యను పేరుమిడి దాని నమసం

---

* యస్య ప్రభా ప్రభవతో జగదండకోటి,
కోటిష్వశేష వసుధాది విభూతిభిన్నమ్
తద్బ్రహ్మ నిష్కలమనంత మశేషభూతం,
గోవిందమాది పురుషం తమహం భజామి

బ్రహ్మసంహిత 5.40.

† కృష్ణమేన మవేహి త్వ మాత్మాన మఖిలాత్మనాం
జగద్ధితాయ సోఽప్యత్ర దేహీవాభాతి మాయయా

భా. 10.14.55.

ధింతురు. ప్రాకృత సత్త్వగుణ వికార రూపములగు నిరాకార నిర్వికార ధర్మములు ఖండజ్ఞానముగల పండితుల సమాసనావిషయములయ్యెను. భగవత్పూజనమున్న నరపూజగను, గుణపూజగను బరిణమించుటను భయముతో ఖండ వితండితాభిమానులగు పురుషగణము నిరాకార నిర్వికార ధర్మముల నాశ్రయించి శుద్ధప్రేమ భండారమునకుఁ గడుంగడు దూరమగు చున్నారు.

కృష్ణ దర్శనమందలి యోగ్యత.

పవిత్రమగు చైతన్య ధర్మమునకిట్టి విప్లవము చెడు సంప్రదాయ దోషము వలన సంభవించుచున్నది. శ్రీకృష్ణునిమహత్త్వము, శ్రీకృష్ణుని సౌందర్యము నెవరి హృదయములందు స్థిరీభూతములగుచున్నవో అట్టివారు నిరాకారాది వ్యతిరేకబుద్ధినుండి యుద్ధరింపఁబడి యప్రాకృత రాజ్యదర్శన లాభము నొందుదురు. ఇట్టి యనంత సుఖలాభ ప్రాప్తి జీవుని భాగ్యఫలము వలననే కలుగును. మానవుని దుర్భాగ్యఫలముగ సామాన్య ప్రాకృతవిజ్ఞానముచే వంచితమగు బుద్ధి యప్రాకృతరాజ్యముపైఁ బ్రసరింపఁ జాలదయ్యెను. కృష్ణుఁడాద్యంతములు లేని యప్రాకృతకాలమునందు సర్వోచ్చ స్థితిగల గోలోకమునకు నాయకుఁడయ్యును దన యచింత్యశక్తి క్రమమున స్వచ్ఛందవృత్తితో గోలోకమందలి ప్రజలతోఁ గూడ భూమండలమునకు దనంతటఁ దానే యవతరించి శుద్ధసవిశేషధర్మమును సదా సంచరించును. ఈ సమస్త కృష్ణలీలలు సాత్త్వగత విశుద్ధ సమాధి మూలముననే జీవుని కవగతములగుచుండును * గాని చర్మచక్షువుచే నిట్టివి యనుభవనీయములు కావు. స్వశక్తిమూలమున శ్రీకృష్ణుఁడెప్పుడైనను మాంసనేత్రమునకు సాక్షా

* అథో మహాభాగ భవానమోఘదృక్
శుచిశ్రవాః సత్యరతో ధృతవ్రతః
ఉరుక్రమస్యాఖిల బంధముక్తయే
సమాధి నానుస్మర యద్విచేష్టితమ్.

భా. 1.5.13.

[illegible]నప్పుడు, అట్టి [illegible] మాత్రము [illegible]
సున్న. ఏమనగ, కృష్ణలీలా సంశ్రవణము, [illegible]
[illegible] ఆత్మ[illegible] భక్తి
[illegible] నానిని
[illegible] *[illegible]
అహంకారములో[illegible]
[illegible]
దానికి [illegible]
[illegible]
అట్టి [illegible] కృష్ణలీలా [illegible] యుపాయము
[illegible]
[illegible] బాధ [illegible] మోహ [illegible]
[illegible] వర్ణము, [illegible] విద్య,
[illegible], బలము, [illegible] ధనము,
రాజ్యము [illegible]
[illegible]
[illegible]

* భక్తియోగేన మనసి సమ్యక్ప్రణిహితేఽమలే
అపశ్యత్పురుషం పూర్ణం మాయాం చ తదపాశ్రయామ్.
యయా సమ్మోహితో జీవ ఆత్మానం త్రిగుణాత్మకమ్
పరోఽపి మనుతేఽనర్థం తత్కృతం చాభిపద్యతే.
అనర్థోపశమం సాక్షాద్భక్తియోగమధోక్షజే
లోకస్యాజానతో విద్వాంశ్చక్రే సాత్వతసంహితామ్.
యస్యాం వై శ్రూయమాణాయాం కృష్ణే పరమపూరుషే
భక్తిరుత్పద్యతే పుంసః శోకమోహభయాపహా.

భా. 1.7.4 to 7.

గ్రముగ విచారించినచోఁ బ్రహ్మలోకాలయమునఁ గృష్ణలోకమునఁ గల జ్ఞునఁ గారణము సహజముగఁ దెలియఁబడును. *

అప్రాకృత నిర్ధారము.

ప్రకృతిమయ విజ్ఞానముయొక్క దుర్గతి తెలిసికొనిన, నది తన యథాకారమున కతీతములగు వస్తు విషయములను తెలిసికొనుటయందు మిక్కిలి యాభిరుచి గలిగి యుండును. అప్రాకృత తత్త్వవిషయమునందు దాని కట్టి యధికారమును లేదు. అయినను నిర్గుణ జ్ఞానమున దాని వెంటఁ బరువెత్తి సహజముగ దానిం బొందలేక వ్యతిరేకబుద్ధితో మఱలివచ్చి దానివిషయమై యూహించి యొకవిధమగు నొక సిద్ధాంతమును స్థాపించి కొని దానిం బొందు ప్రయత్నము మఱి సేయదు. సత్సంగముచే జీవునకుఁ గలుగు దైన్యమువలన దానిపైఁ గృష్ణకృప కలుగును. అప్పుడా జీవున కప్రాకృత తత్త్వానుభవము విషయమై యధికారము గలుగును. కేవల జడ జ్ఞాన విచారముచే నప్రాకృత జ్ఞానలాభము కలుగుట సున్న. †

కృష్ణశక్తి—కృష్ణశక్తి యనంతమైనది. అనంతములగు సృష్టజగత్తునం దేయేస్థానముల నేయే శక్తులు ప్రకాశితములగుచున్నవో తద్విషయము మన క్షుద్ర జైవజ్ఞానముచేతఁ దెలిసికొనఁజాలము. చిజ్జగత్తునం, దనఁగా, విరజానది కవ్వలియొడ్డున వైకుంఠమును, దాని యుపరిభాగమున గోలోక వ్రజమును

---

* శ్రియా విభూత్యాభిజనేన విద్యయా,
త్యాగేన రూపేణ బలేన కర్మణా
జాతస్మయేనాంధధియ స్సహేశ్వరాన్,
సతోఽవమన్యంతి హరిప్రియాన్ ఖలాః

భా, 11.15.9.

† అథాపి తే దేవ పదాంబుజ ద్వయప్రసాదలేశానుగృహీత ఏవహి
జానాతి తత్త్వం భగవన్మహిమ్నో, న చాన్య ఏకోఽపి చిరం విచిన్వన్.

భా. 10.14.29.

ప్రకాశించుచున్నది. [illegible] యోగమాయ [illegible] త్రిశక్త్యాత్మకమై ప్రకాశించుచున్నది. [illegible] మాయాశక్తి ప్రకాశమే ప్రధానముగ [illegible] శక్తి ప్రకాశము [illegible] నున్నది. *

[illegible] నిజ స్వరూప

మాయాశక్తి. [illegible] అచింత్య [illegible] శక్తి యని

[illegible] శాస్త్రము [illegible]

శక్తికి "మాయ" యను పేరు [illegible]. "మీయతే అనయా ఇతి మాయా" ([illegible] అది మాయ) అను నర్థమునుబట్టి కృష్ణుని [illegible] మాయ [illegible] చెప్పబడుచు న్నది. మాయచేత [illegible] కృష్ణ [illegible]. [illegible] మాయ [illegible] శక్తియని చెప్పి దాని "విద్యా" యనియు, "అవిద్యా" యనియు [illegible] విభజించి [illegible] యనియు, [illegible] మాయాశక్తి యనియు భిన్న భిన్న నామములు [illegible]. వాస్తవముగ [illegible] శక్తి [illegible] కృష్ణుని [illegible] అచింత్య శక్తి. దాని ఛాయయే యపరాశక్తి యందురు. ఈ ఛాయారూపమగు మాయాశక్తియే † సమస్త జడ బ్రహ్మాండములకు [illegible]. [illegible] మాయాశక్తి [illegible], అది ఛాయారూపము [illegible] మాయాశక్తి కాని స్వరూపశక్తి [illegible] మాయాశక్తి కాదని శ్రీమద్భాగ వత [illegible] తెలుపుచున్నది.

---

* కోవేత్తి భూమన్ భగవన్ పరాత్మన్,
యోగేశ్వరోతీర్భవతస్త్రిలోక్యాం
క్వవా కథం వా కతి వా కదేతి,
విస్తారయన్ క్రీడసి యోగమాయామ్.

భా. 10.14.21.

† ఋతేఽర్థం యత్ప్రతీయేత, నప్రతీయేత చాత్మని
తద్విద్యా దాత్మనో మాయాం, యథాభాసో యథాతమః.

భా. 2.9.33.

"కరలుచు మూర్తిపై పరిణమించె శ్రీ ◆ కృష్ణ స్వరూపశక్తి
ఘన చిచ్ఛక్తి యొకటి గంపగు జీ ◆ వశక్తి మాయాశక్తి"

చై. చ. మధ్య. 20.111.

మఱల నిట్లు సెలవిచ్చెను.

"శ్రీకృష్ణుని శక్తులలోన ◆ శ్రీతయము ప్రధానము
వారిలోన నగు జ్ఞానేచ్ఛా క్రియలని ◆ వాని దగు లక్షణంబు"

చై. చ. మధ్య. 20-252.

సార్వభౌమునకుఁ బ్రభువిట్లనుగ్రహించెను.

"ఎనఁగు సచ్చిదానంద మయముగాదు ◆ ఈశ్వర స్వరూపంబు
పొనఁగును చిచ్ఛక్తియు నంశత్రయి ◆ ముగ నొందె గ్రమరూపంబు
ఆనందాంశము హ్లాదిని; సంధిని ◆ యాద్యంశ సదంశముగ
మానుగ సంవిత్తియ్యెను కృష్ణ ◆ జ్ఞానముగఁ జిదంశముగ
అంతరంగముగఁ జిచ్ఛక్తి తట ◆ స్థాఖ్యయము జీవశక్తి;
ఎంతయు బహిరంగము మాయాఖ్యము ◆ ఇవి చేయుఁ బ్రేమభక్తి"

చై. చ. మధ్య. 6.158 to 160.

ఫలితార్థమేమియనఁ, కృష్ణుని యొక్క శక్తియున్నను, స్వరూపశక్తియున్నను, పరాశక్తియున్నను ఒక్కటియే. ఆ పరాశక్తికి మూఁడు విధములగు విభావములును, మూఁడు విధములగు ప్రభావములును, మూఁడు విధములగు ననుభావములును కృష్ణేచ్ఛచేఁ గలుగుచున్నవి. *

(1) చిచ్ఛక్తి - జీవశక్తి - మాయాశక్తి యను నీ మూఁడును విభావములు.

(2) ఇచ్ఛాశక్తి - క్రియాశక్తి - జ్ఞానశక్తి యను నీమూఁడును ప్రభావములు.

---

* యస్మిన్ విరుద్ధగతయో హ్యనిశం పతంతి, విద్యాదయో వివిధశక్తయ ఆనుపూర్వ్యాత్ తద్బ్రహ్మ విశ్వభవమేక మనంత మాద్య మానంద మాత్ర మవికార మహం ప్రపద్యే. భా. 4.9.16.

(౬) సంధిని - హ్లాదిని - సంవిత్తు అను నిమూడు స్వరూపభావములు.

[illegible] శక్తి గూడ ప్రభావమునందు చిచ్ఛక్తియందలి గోలోకము, [illegible] మున్నగు లీలాపీఠములును, కృష్ణుడు, [illegible] గోవిందుడు మున్నగు నామములును, ద్వైత శక్తి పరిణామములు. [illegible] ప్రవృత్తి [illegible] ములును, గోలోక [illegible] ప్రవృత్తి [illegible] సంస్థానములును, [illegible] నామములును, ప్రకాశితము లగుచున్నవి.

[illegible] గూడ ప్రభావమునందు చిచ్ఛక్తి [illegible] మున్నగునవి సంగతము లగుచున్నవి. [illegible] దప్ప నితరము లేదు. [illegible] శక్తి [illegible] ప్రకాశము. జీవశక్తి గూడ [illegible] శక్తియందలి [illegible] ప్రభావములచే [illegible] [illegible] ప్రథమించెను.

[illegible] ప్రభావముచే కృష్ణ [illegible] శ్రీగోముఖావ [illegible] ప్రకాశితము లగుచున్నది. [illegible] హ్లాదినుల విచిత్రత (variegatedness) చిచ్ఛక్తియందే యుపలక్షితము గుచున్నది. [illegible] ప్రయోజన [illegible] లీలయొక్క [illegible] భావసిద్ధి ఘటించుచున్నది. కృష్ణుని శక్తి యనీయము, అనంతమును, అపారమును. చిచ్ఛక్తియొక్క [illegible] నిత్యత్వము గలదు. [illegible] దిట్లున్నది.

"నిత్యమంద్రము చిచ్ఛక్తి లీలలకు ♦ నిర్మించిన సర్వమ్ము
సత్త్వత్వంబది సంకర్షణుని ♦ ద్వవలన నొందును సుమ్ము"

మాయాశక్తికి నామాంతరము జడప్రకృతి. దానిగూర్చి యిట్లు చెప్పఁబడినది.

జడప్రకృతి.

"సృజించుచు నటించు (సంకర్షణుఁడు) మాయా
సాధనముచే బ్రహ్మాండమగుగదమ్ము
నిజముగఁ గాదు జడీయప్రకృతి వా◆ని సృష్టికిఁ గారణమ్ము
జడమునుండి యెట్టు వెలువడు నీశ్వర◆శక్తి లేని సర్గము?
ఇదును సంకర్షణుఁడు స్వశక్తిని ◆ [illegible] సృష్టికి మూలము
ఈశ్వరశక్తి గరించి ప్రకృతి సృజ◆యించు [illegible]
నశ్వరలోహము దెట్లు దహించు న◆గ్ని [illegible]"

చై. చ. మధ్య. [illegible]

కృష్ణుని క్రియాశక్తికి సంకర్షణశక్తి యందురు. మాయాశక్తి [illegible] నశ్వరపరిణామమే జడజగత్తు. [illegible] జీవశక్తి [illegible] (తటస్థ) శక్తినిగూర్చి కొంత విచారము సేయఁబడును.

కృష్ణరసము—శ్రీకృష్ణుఁడే స్వయం రసతత్త్వము. [illegible] వేదమే చెప్పును. [illegible]

రసతత్త్వము.

[illegible] రసతత్త్వ విచారము సేయుఁబడును [illegible] రసమన నేమిటియో ప్రస్తుత విచారణ [illegible]

వాక్యములు ప్రకృతి సంబంధములు కావున నవి దేనిని [illegible] అది ప్రయత్నపూర్వకముగ నెట్టి సుందరపదములతోఁ జెప్పినను ప్రాకృతమే యగును; అథవా ప్రాకృతమువలెనైనఁ దోఁచును. ప్రకృతి ప్రస్తావమునందు జాతకునకు శ్రద్ధయున్నచో వాని శుద్ధచిత్తమున నప్రాకృతరసము [illegible] వించియేతీరును. సత్సంగమును, సుకృతియు, నిట్టి ఫలమునకుఁ గారణములు. తర్కవేదన మెంతఁజేసినను అప్రాకృత రస ముదయింపఁజేయదు. దుష్టసంగము వలన నుదయించు ప్రాకృతరసము జిజ్ఞాసువును నరాశయు (Psilanthro-pist) స్థితికిఁ దెచ్చి యథాపతితునిగఁ జేయును. మానవుఁడు సర్వదినముల జాగరూకుఁడగునేని రసతత్త్వమూర్తిని కనుభవమునకు రాఁగలఁడు. శ్రీ

కృష్ణుడు సగుణుడున్న ప్రాకృత గుణరహితుడును, సర్వ ముఖ్యాధారుడును
డును. ఈ యుభయవిధములగు గుణములలో వేరువేరు గుణము లనురూపముగ
జీవులయందు గోచరించుచున్నవి. ఈ రెండువిధ గుణములు వరుస
... గోచరించుచు నుండి ప్రకృతి గుణములు గూడ శివ, బ్రహ్మ,
అగ్ని, సూర్యాది దేవతలయందు లభించుచున్నవి. అందువలన నాదేవ
తలు స్వతంత్రముగ విభిన్నవ్యక్తులును జీవకోటికంటె మిక్కిలి మహిమతో
వ్యవహారము సాగించుచున్నారు. ఈ యోగ్యులైనను ... ...
... ప్రకాశించుచుండు దివ్యమైన గుణములు గూడ ... ...
విష్ణుతత్త్వమందును, వివిధ ... ... ప్రకాశ
మగుచున్నవి. అట్టిగ విష్ణుతత్త్వమున ... గోచరించు నలువదిగుణములే
... ... ప్రకృతి ... ... గుణములు శ్రీకృష్ణుని
యందు ... ... చేత కృష్ణుడు మూర్తిమంతుడైన
సత్యస్వరూపుడును, సర్వ శక్తిమంతుడును, సర్వ ... ... తత్త్వము,
... కృష్ణ స్వరూప శక్తి ... విచిత్రతగలదో, అదియంతయు
మూర్తీభవించి శ్రీకృష్ణుని కాంతా దాస్య సఖ్య వాత్సల్య మధుర ... సేవన
ములను ... ... హ్లాదిని (సుధా ...) ... ...
శ్రీ రాధా ... ... గోలోకమునందు నిత్య నివాసము గల
దివ్యురాలై కృష్ణుని ... ... విద్యుచ్ఛక్తి ...
ప్రకాశము ... ... ప్రకాశింపజేయుచున్నది. ఎవరి
యందు ప్రకృతి గుణముల నతిక్రమింపగల శక్తిలేదో, అట్టివారలీరహస్యము గను
గొనుటకు గాని, ... విమర్శచేయుటకైనగాని యెంతమాత్రము
... కారు. కావున వారు ప్రాకృతజ్ఞానవంతులై ప్రజలను సమ్మోహనము
చేయుదురు. ఇందువలననే యెవరు శ్రద్ధాన్వితులై ప్రజలను వర్ణింపగా
లేక, తద్వర్ణన మాకర్ణింపగా, అట్టివారు చిరకాలమునకు ... శక్తి ...

మగు ప్రేమ లాభమును బొంది జనోదితహృద్రోగము నుండి ముక్తు* లగుదురని శ్రీమద్భాగవతమునందుఁ జెప్పఁబడెను. ఇదే శ్రీరూపశిక్షకు చరమ శిక్ష.

---

* విక్రీడితం వ్రజవధూభి రిదం చ విష్ణోః
శ్రద్ధాన్వితో ను శృణుయాదథ వర్ణయేద్యః
భక్తిం పరాం భగవతి ప్రతిలభ్య కామం
హృద్రోగ మాశ్వపహినోత్య చిరేణ ధీరః ॥

భా. 10.33.40.

ప్రథమావృత్తి—[illegible]సుధాధార.

[illegible] వ్యూహము; [illegible] వ్యూహము; ముక్తి వ్యూహము.

శ్లో. [illegible]
[illegible]
[illegible]
వందేగురోశ్శ్రీ చరణారవిందమ్.

[illegible]

[illegible] గలదు. అది [illegible]

[illegible]

"[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible].

జీవులు రెండు విధములు.

నిత్యబద్ధులును, నిత్యముక్తులును.

[illegible] ద్వివిధమ్ము [illegible] ♦ [illegible] సముదాయమ్ము
నిత్యముక్తులొకటి [illegible] ♦ నిత్యబద్ధనిచయమ్ము
కృష్ణపదోన్ముఖులు నిత్యముక్తులు ♦ కృష్ణప్రభులను వీరు
కృష్ణ[illegible] ♦ [illegible] వారు
నిత్యబద్ధులనఁ గృష్ణుని [illegible] ♦ నిత్యబహిర్ముఖ [illegible]

—నిత్యబద్ధుల విధి.—

నిత్య సంసారిష్ఠులు స్వర్గంబో ♦ నరకంబులో [illegible]
వారిని భంస్వృతియందు మిగుల మా ♦ యారాక్షసి దండించు
వారక తాపత్రయము దావాగ్నిని ♦ వారినెప్పుడుం గ్రాంగిచు
దానుండగుచుం గామక్రోధంబుల ♦ తావనముల ఘనతే
వేసతి తుదకోక సాగనుపు సమీ ♦ పి వ వాలం[illegible]
కృష్ణమంత్ర మిద మాయారాక్షసి ♦ యిట నీని వోడుసియుం
కృష్ణభక్తి లభియించు సద్బుధ ♦ కృష్ణుని భక్తియె మా నాగు

చై. చ. మధ్య. 22.7.15.

సనాతన శిక్షయందు మహాప్రభుని [illegible] చెప్పంబడినది.

—జీవుని స్వరూపము.

"పావనుండవగు భానుండు కోపము ♦ [illegible]
జీవునిం [illegible] స్వరూపము ♦ [illegible]
అల శ్రీకృష్ణు తటస్థశక్తియే ♦ యగు జీవు ; డెరువురకుం
గల భేదాభేదతత్త్వ మద్భుత ♦ గతి నిందు మనకు దోచెడి

చై. చ. మధ్య. 20.108.109.

మరల రూపశిక్షయం దిట్లున్నది.

"వినుమీ గతి బ్రహ్మాండమెల్ల వ్యా ♦ పించిన జీవ వివయము
ఎనుబది నాలుగు లక్షల రీతులు ♦ గనుచుండును నిశ్చయము
శతభాగము కేశాగ్రమునం బున ♦ శ్రుతిఖండముల యందు
అతి సూక్ష్మజీవుం డొక్కడానిలో ♦ నతి సాదృశ్యమునొందు.

చై. చ. మధ్య. 19.138, 139.

సార్వభౌమ శిక్షయందుం బ్రభు విట్లు చెప్పెను.

—ఈశ్వరుండును, జీవుండును.—

" మాయాధీశుం డీశుండు జీవుండు ♦ మాయావశుండ నవొప్పు
నాయీశునితోం జెప్పుటభేదం ♦ బాజీవునికిది తప్పు

[illegible]
[illegible]

[illegible] 6.162, 163.

[illegible]

[illegible] వారలభిమలు.

* క్షీరం యథా దధి వికారవిశేషయోగాత్
సంజాయతే న హి తతః పృథగస్తి హేతోః
యః శంభుతామపి తథా సముపైతి కార్యా
ద్గోవింద మాదిపురుషం తమహం భజామి.

బ్రహ్మసంహిత. 5.45.

విభిన్నాంశ జీవ తత్త్వము.

చిచ్ఛక్తియొక్క అణుమాత్ర ఖండాంశములు విభిన్నాంశరూపముగ జీవతత్త్వముగనున్నవి. * జీవులే [illegible] యు లేరు. చిచ్ఛక్తి, మాయాశక్తి, [illegible] ను డు తత్త్వములకు తటస్థశక్తియని పేరు. తటస్థశక్తియందు మాయాశక్తియొక్క తత్త్వమేమియు [illegible]ంచదు.

కాని క్షుద్రతా వశముచే తటస్థశక్తి మాయాధీనమగుటకు యోగ్యమగుచుండును. కృష్ణుని యచింత్యశక్తి [illegible] శక్తి యొకటి యిట్టిదయుండెను. ఇందులకు కారణము కృష్ణుని [illegible]. విభిన్నాంశులగు జీవులు స్వకర్మ ఫలభోగయోగ్యులు. † [illegible] స్వతంత్రేచ్ఛచే వారు కృష్ణసేవ నభిలషించుచో, [illegible] వారు మాయచేగాని, కర్మచేగాని పరాధీనులు కారు. [illegible] స్వతంత్రేచ్ఛ యపవ్యవహారమున [illegible] వారు [illegible] సేవాధర్మమును మఱచుదురు. [illegible] వారు మాయా మోహితులై కర్మ[illegible]లగుదురు. కృష్ణసేవానర్మమే తమ స్వధర్మమనుట వారి [illegible] దృఢపడినప్పుడే ముక్తి వారికి [illegible]

---

* వాలాగ్ర శతభాగస్య శతధా కల్పితస్య చ

భాగో జీవః స విజ్ఞేయః స చానంత్యాయ కల్పతే.

శ్వేతాశ్వతరోపనిషత్.

సూక్ష్మాణా మప్యహం జీవో దుర్జయానా మహం మనః,

భా. 11.16.11.

† ఆత్మానమన్యం చ స వేద విద్వా

నపిప్పలాదో న తు పిప్పలాదః

యోఽవిద్యయా యుక్స తు నిత్యబద్ధో,

విద్యామయో యస్స తు నిత్యముక్తః.

భా. 11.11.7.

పీడనుండియు, వాని స్మృతి యును.* ఇట్లగుటచే జ్ఞానపూర్వమే జీవునకు కర్మబంధనము [illegible] స్థితియు [illegible] బంధనమును [illegible]త్వము చెప్పబడెను. వీరినే నిత్యబద్ధులని యందురు. ఎవరికి కర్మబంధములేదో వారు నిత్యముక్తులు. కర్మబంధము గలవారు నిత్యబద్ధులు.

ఈ శాస్త్రములలో జీవేశ్వర [illegible] భేదము [illegible] యున్నది. [illegible] [illegible]ను, జీవుడు [illegible] [illegible] దును. [illegible] [illegible]

మున జీవునకు నిత్యత్వమునయు, [illegible] భిన్నమును [illegible]నియు చెప్పబడునుగాని జీవుడు [illegible] భిన్నత్వముగాదు విదారించబడుచున్నది. కావుననే శ్రీమద్భాగవతమున జీవునకు [illegible] ప్రకాశత్వము చెప్పి యుండుట [illegible] సంగ్రహించెను. సూర్యుని కిరణములును, అగ్నికణములు, [illegible] ఉదాహరణములుగ చెప్పి బ్రహ్మభిన్నుండుగను జీవునకు నిత్యభిన్నత్వము స్థిరపరచెను. "అహం బ్రహ్మాస్మి" యను శ్రుతివాక్యము [illegible] జీవునకు

---

* భయం ద్వితీయాభినివేశతః స్యా
దీశాదపేతస్య విపర్యయోఽస్మృతిః
తన్మాయయాఽతో బుధ ఆభజేత్తం
భక్త్యైకయేశం గురుదేవతాత్మా.

భా. 11.2.37.

† త్వం నిత్యముక్తపరిశుద్ధ విబుద్ధ ఆత్మా
కూటస్థ ఆదిపురుషో భగవాంస్త్ర్యధీశః
యద్బుద్ధ్యవస్థితి మఖండితయా స్వదృష్ట్యా
ద్రష్టా స్థితావధి మఖో వ్యతిరిక్త ఆస్సే.

భా. 4.9.15.

పరబ్రహ్మత్వ మేనాఁటికిని సిద్ధింపదు. కృష్ణుఁడు (కృష్ణ) సర్వవ్యాపకుఁడగు పరంబ్రహ్మ. జీవుఁడు చిత్కణస్వరూపుఁడని చెప్పుటకొఱకుఁ వేదములందు వస్తుతః బ్రహ్మమని చెప్పఁబడుచున్నాఁడు. పరబ్రహ్మస్వరూపుఁడగు శ్రీకృష్ణునియొక్క స్వరూపకాంతియే పరము బ్రహ్మతత్త్వము. శ్రీకృష్ణుఁడు జగన్మధ్యమునఁ దనయొక్క అంశమును పరమాత్మస్వరూపమున ప్రవేశింపఁ జేసెను. జగత్తునకు వెలుపల వ్యతిరేకముగ నిత్య లోకమగు వైకుంఠమును నచింత్య దృశ్యాప్రాప్య బ్రహ్మస్వరూపమున నిజదేహకాంతిని వెలయించెను. కృష్ణునియొక్క యచింత్య విభిన్నాంశమే జీవజాలము. మనుష్య పశు పక్షి కీటపతంగ భూత ప్రేతాద్యది వివిధ యోనులయందు వ్యాపించియున్నారు. సమస్త జీవకోటియందును మానవుఁడే శ్రేష్ఠుఁడు; ఏమనఁ, కృష్ణభక్తి పొందుట కతనికే యోగ్యత గలదు. మానవజన్మమును పొందిన జీవుఁడు కర్మాచరణముచేత స్వర్గ నరకాదిభోగముల ననుభవించుచుండును. మాయామోహితుఁడగు జీవుఁడు కృష్ణుని మఱచి ఐహికములగు వివిధ వాంఛాఫల సిద్ధులను సదా కోరుచుండును.

జీవ స్వరూపము.

అణు చైతన్యుఁడగు జీవుఁడు పూర్ణచైతన్యస్వరూపుఁడగు కృష్ణునికి సహజముగ దాసుఁడు. కృష్ణదాస్యమే జీవ స్వరూపము. జీవుఁడు తన నిత్యస్వరూపమును మఱచి బద్ధభావమును బొందుచున్నాఁడు. నిజ నిత్య స్వరూపము మఱల సద్గురువలన నతని స్మృతికి వచ్చినయెడల నప్పుడే యతనికి ముక్తభావము ప్రాప్తించును. చైతన్యవస్తువున కది స్వాభావికమగు శక్తి ధర్మమై యయ్యది తదను చైతన్యజీవునియం దణుప్రమాణముగ నుండియే తీఱును. అణుప్రమాణస్థితిచే జీవుఁడు స్వాభావికముగ నిత్యముక్తుఁడయ్యును ముక్తావస్థయందుఁ గృష్ణశక్తి లవమునఁ బ్రాప్తించుటచేఁ దాను దదనురూపముగ శక్తిమంతుఁడగును. "నేను చైతన్య వస్తువును" అని యెంత కాల మభ్యాసము సల్పినను జీవునకు శక్తిలాభము కలుగదు. మఱియు నట్టి యభ్యాసముచేఁ గలుగు ముక్తి నిర్వాణ రూపము క్రియే యగును. "నేను

స్వప్న[illegible]" అను వ్యాఖ్యానమునందుఁ జేసినటుల [illegible] [illegible]ఁకందానుభవలాభము [illegible] ద్వారా [illegible].

బద్ధజీవులు [illegible] శరీరములు, [illegible] శరీరములతో నొప్పుచుందురు.

బద్ధజీవుల [illegible]

వర్ణ.

[illegible] [illegible] ములు [illegible] నున్నవి.* [illegible] [illegible] [illegible] జీవత్వము నిర్మిం పఁబడలేదు. అయిన జీవత్వము నిర్మింపఁబడినదని చెప్పినచో మాయావాదము సంఘటించును. జీవుఁడు సహజముగ శుద్ధ చిదానందస్వరూపుఁడే [illegible] చెప్పుదురు. [illegible] [illegible] కర్మబంధనములచే కట్టుబడుటచే [illegible] నున్నాఁడు. అట్లు కట్టుఁ బడుటకుఁ గారణము కృష్ణ [illegible] స్వధర్మమును దాను మఱచు టయే. శుద్ధజీవుని శక్తియు, ఆకారము, వికారము [illegible] [illegible] యుండును. జీవుఁ డెల్లప్పుడు [illegible] [illegible] ములుగనే యుండును. జీవుఁడు మాయాబద్ధుఁడైనప్పుడు [illegible] శుద్ధ [illegible] [illegible] [illegible] లింగదేహము [illegible] చెప్పుదురు. [illegible] [illegible] కర్మభూమిలో [illegible] స్థూలదేహ మొకటి [illegible] లింగదేహమున [illegible] [illegible] చేర్పఁబడినదనిఁ కర్మప్రవృత్తునిగ † నొనరించును. ఈ రెండు శరీరములును శుద్ధస్వరూపమునకు [illegible] మాయిక వికారము లగుటచే [illegible] యొకదానినొకటి పోలియుండును. భూమి, జలము, అనలము, వాయువు,

---

* మనః కర్మమయం నృణా మింద్రియైః పంచభిర్యుతమ్
లోకాల్లోకం ప్రయాత్యన్య ఆత్మా తదనువర్తతే

భా. 11.22.36,

† మల్లక్షణ మిమం కాయం లబ్ధ్వా మద్ధర్మ ఆస్థితః
ఆనందం పరమాత్మాన మాత్మస్థం సముపైతిమాం.

భా. 11.26.1.

ఆకాశము సను మాయిక స్థూలభూతములు గలసి జీవుని స్థూలదేహ నిర్మాణమునకు కారణములై యున్నవి. మనస్సు, బుద్ధి, అహంకారము అను మూడును లింగశరీరమును లింగదేహ నిర్మాణ మొనరించుచున్నవి *

జీవుని స్వరూపస్థితి.

ఈ రెండావరణములును తొలగినప్పుడు జీవుడు మాయావలని మోక్షము పొందుచున్నాడు. అప్పుడే ఆతని యాత్మ స్వరూపచిచ్ఛరీరము ప్రకాశించుచున్నది. ఆ చిచ్ఛరీరమునందలి యింద్రియాదులతోడనే ముక్తపురుషుడు సకలకార్యములు నిర్వహించును. స్థూలజగత్తునందు నరుడు చేయు ఆహారద్వారా గమ్యము, విహారము, స్త్రీసంగము, మలమూత్రవిసర్జనము, శరీరాభిమానము, సేవ, (గురుదేవ విషయమున) మొదలగు నిర్బంధన క్లేశము మున్నగునవి చిచ్ఛరీరమున కెన్నడును లేవు. అయినను జీవుని దేహాభిమాన దోషమునకు వికృత ధర్మముచే స్థూలశరీరముచే జేయబడు మాయాకార్యములు జీవుడు భ్రాంతివశతను తానే యొనరించినట్లుగ భావించి సుఖదుఃఖములను భోగించుచుండును. †

---

* భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా.
అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్
జీవభూతాం మహాబాహో! యయేదం ధార్యతే జగత్.

గీ. 7-4, 5.

† ప్రకృతేరేవ మాత్మాన మవివిద్యా బుధః పుమాన్
తత్త్వేన స్పర్శసంమూఢ స్సంసారం ప్రతిపద్యతే.
సత్త్వసంగాదృషీన్ దేవాన్ రజసా సురమానుషాన్
తమసా భూత తిర్యక్త్వం భ్రామితో యాతి కర్మభిః.
నృత్యతో గాయతః పశ్యన్ యథైవానుకరోతి తాన్
ఏవంబుద్ధి గుణాన్ పశ్య న్ననీహోఽప్యను కార్యతే.
యథాంభసా ప్రచలతా తరవోఽపి చలా ఇవ

ముక్తపురుష సంబంధమగు రహస్యవిషయ మొకటి గలదు. కాను

భాగవతీ తనువు.

ముక్తదేహయ్యను జనిజ్ఞానాభిమానముగాని, జడత్వాతిరేకముగ నిర్వాణబుద్ధిగాని యతని కెప్పుడైనఁ గలుగనేని భక్తిస్వభావము భాగవతీ తనులాభమతని కెప్పుడెటిని గలుగనేరదు. * భక్తి [illegible] ఫలమగును. సాధుసంగతుల మునను, గలుగు [illegible] ముక్తుఁడని భాగవతీ తనులాభమును గలుగు చున్నది. † జ్ఞానుల [illegible] ముక్త [illegible] తనలోఁ దాము [illegible] ముక్త [illegible] జీవునికి దుర్గతియే ప్రాప్తించును. ‡

[illegible] ప్రాప్యమాణో [illegible] ప్రకృతి [illegible].
యథా మనోరథధియో విషయానుభవో మృషా
స్వప్నదృష్టాశ్చ దాశార్హ తథా సంసార ఆత్మనః.
అర్థే హ్యవిద్యమానేऽపి సంసృతిర్న నివర్తతే
ధ్యాయతో విషయానస్య స్వప్నేऽనర్థాగమో యథా.

భా. 11.22.50 to 55.

* హన్తాస్మిన్ జన్మని భవాన్ మా మాం ద్రష్టుమిహార్హతి
అవిపక్వకషాయాణాం దుర్దర్శోऽహం కుయోగినామ్.

భా. 1.6.22.

† ఏవం కృష్ణమతేర్బ్రహ్మన్ నాసక్తస్యామలాత్మనః
కాలః ప్రాదురభూత్కాలే తడిత్సౌదామనీ యథా.
ప్రయుజ్యమానే మయి తాం శుద్ధాం భాగవతీం తనుమ్
ఆరబ్ధకర్మనిర్వాణో న్యపతత్ పాఞ్చభౌతికః

భా. 1.6.28, 29.

‡ యేऽన్యేऽరవిన్దాక్ష విముక్తమానిన
స్త్వయ్యస్తభావాదవిశుద్ధబుద్ధయః

జీవుని శుద్ధస్వరూపమును, బద్ధస్వరూపమును, ముక్తస్వరూపమును, సంక్షేపముగ నిచట విచారింపఁబడినవి. జీవునికి [illegible] కర్తవ్యములు వేఱొక స్థలమున విచారింపఁబడును.

ఆరుహ్యకృచ్ఛ్రేణ పరంపదం తతః
పతంత్యధోऽనాదృత యుష్మదంఘ్రయః

భా. 10.2.32.

ప్రథమవృష్టి—పంచమధార.

అచింత్యభేదాభేదతత్త్వము.

శ్లో. శ్రీరాధికామాధవయో [illegible]
మాధుర్య లీలాగుణ [illegible]
ప్రతిక్షణా స్వాదన లోలుపస్య
వందే గురోః శ్రీ చరణారవిందమ్.

కృష్ణుడు, [illegible] ప్రధానము, బద్ధజీవుడు, ముక్తజీవుడు అను [illegible] ధారల యందు విచారింపబడినవి. [illegible] భేదాభేదసంబంధతత్త్వము సంక్షేపముగ విచా[illegible] శ్రీ[illegible]ని యొక్క దేశ[illegible] [illegible] [illegible].

శ[illegible] పరిణామవాదము.

"వ్యాస[illegible] పరిణామవాద * [illegible] ♦ [illegible]
వ్యాస[illegible] శంకరుడు ♦ [illegible] వాదము
పరిణామవాదమున వికారి త ♦ [illegible] ఈశ్వరుడు
వరియగు వాదము వివర్తమే యని ♦ స్థాపించెను శంకరుడు
పరిణామవాదము తనకు దానే ♦ ప్రమాణ మిది నిశ్చయము
శరీరమందాత్మబుద్ధి సేయుటె ♦ వరిగ వివర్తాలయము

---

* యథోల్ముకా ద్విస్ఫులింగా ద్ధూమాద్వాపి స్వసంభవాత్
అప్యాత్మత్వే నాభిమతా ద్యథాగ్నిః పృథగుల్ముకాత్.

భా. 3.28.40.

అవిచింత్యశక్తి సమవేతుండగు ♦ నలఘుఁడు తానువికారిగాక
తనవిచింత్యప్రభయు బరిణమింపుచుఁ ♦ బ్రహ్మాండము * లన్నియు విరచిన
అందువలన నవిచింత్యశక్తిపై ♦ నగు నీ జగదుద్భవంబు
ఇందులకు గల ప్రాకృత చింతామణి ♦ యే యగు దృష్టాంతంబు
చింతామణి వేవేల్ రత్నములను ♦ సృష్టించియు నలనాఁ
సుంతయైన మారక తోఁచుటెటులె ♦ శోభిల్లును గాంతులతో
లేదు స్వరూపైశ్వర్యమ్ముల హా ♦ నియు మాయాసంబంధంబు
వేదములన్నియు భగవంతునితో ♦ పేర్కొనెడి సంబంధంబు
పరశక్తి వినా భగవంతుఁడు లే ♦ వలయు నిర్విశేషుండు
అభిధేయము లేదన్నఁ బూర్ణతను ♦ హాని యెట్లు గాకుండును?”

మఱల సార్వభౌముని శిష్యునందుఁ బ్రభు విట్లు వచియించెను.

“ఏముఖ్యార్థ మునుపనిషద్వాక్య శక్తి ♦ చేత ముఖ్యమును లోకమున
ఆముఖ్యార్థము వ్యాససూత్రములు ♦ వ్యాఖ్యానించెఁ గావున
అవలంబించి ముఖ్యార్థము వల గౌ ♦ ణార్థ కల్పన మదేల?
అవలంబించి యభిధేయము లక్షణ ♦ నవలంబించుటదేల?”

సన్న్యాసి శిష్యులయందు మఱల నిట్లు చెప్పెను.

“ప్రణవమను మహావాక్యము వేద ♦ మ్ములకు వరనిధానంబు
ప్రణవ మీశ్వరస్వరూపమును స ♦ ర్వ విశ్వసంస్థానంబు
సర్వాశ్రయుఁడగు నీశ్వరుండె వా ♦ స్తవ ప్రణవోద్దేశంబు
సర్వగతులఁ దత్త్వమసి యను టే ♦ కనుగు వేదవాక్యంబు

---

* కాలాద్గుణవ్యతికరః పరిణామః స్వభావతః
కర్మణో జన్మ మహతః పురుషాధిష్ఠితాదభూత్.
మహతస్తు వికుర్వాణాద్రజస్సత్త్వోపబృంహితాత్
తమః ప్రధానస్త్వభవద్ద్రవ్యజ్ఞానక్రియాత్మకః.

భా. 2.5.22, 23.

ఇట్టి ప్రణవ మహావాక్యము నే ◆ ఇదే శబ్దములచే నీవు *
చెప్పబడిన మహావాక్యము [illegible] ◆ ని యని స్థిరముగా నీవు
వ్యాస మూర్తియును ప్రభువు చెప్పె గీ ◆ శ్వర వచనములే యందు
వ్యాసభాష్యమున [illegible] ◆ దాని వచించెను యందు
ప్రథమయు ద్విప్రతిపత్తియు గానిదా ◆ [illegible] ప్రమాణంబు
ఇదియే [illegible] ◆ [illegible]యుల నిది [illegible]
ని యర్థముగు [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
దాని [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] దామించి
భగవంతుడే [illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]

[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible]
[illegible] ◆ [illegible] వాక్యములు [illegible]”

ప్రణవమే మహావాక్యము.

భగవంతుడగు శ్రీ కృష్ణచైతన్య దేవుని మతమున ని మహావాక్యములకు ఫలితార్థమును ప్రణవ (ఓంకార) మనునది శ్రీ కృష్ణుని నామము; అది వేదముల కాది బీజము, ఇతరము సర్వవేదమయమగు శబ్ద బ్రహ్మము “ప్ర + ను (స్తుతికరా) + అణ్”—ఈ

* ఓం తత్స దితి నిర్దేశో బ్రహ్మణ స్త్రివిధ స్స్మృతః.
గీ. 17.28.

ప్రకారము ప్రణవమున్ను పొంది [illegible]. [illegible] పరబ్రహ్మ యొక్క శక్తిపరిణామమే [illegible] ములు సృష్టింపబడినవి. [illegible] ప్రణవమే [illegible] మహావాక్యము. వేదములయొక్క [illegible] మహావాక్య విశేషముతో. మాయావాదరూపియగు శ్రీ శంకరాచార్యస్వామి [illegible] వాక్యము నొప్పుకొనక

(1) అహం బ్రహ్మాస్మి (నేనే బ్రహ్మను.)
(2) ప్రజ్ఞానం బ్రహ్మ (జ్ఞానమే బ్రహ్మము.)
(3) తత్త్వమసి (నీవే అగుదువు.)
(4) ఏకమేవాద్వితీయం ([illegible] లేని ఒకటే.)

అను నాలుగు ప్రాదేశిక వేదవాక్యములే మహావాక్యములని చెప్పి సిద్ధాంతీకరించెను. [illegible] ప్రణవము [illegible] వున, [illegible] వాక్యములను ప్రమాణ [illegible], [illegible] లగు నేనే [illegible] వాక్యములను మహావాక్యములని చెప్పి కేవలాద్వైతమును ప్రచురించెను. మాయాబద్ధులగు జీవుని సత్యత్వము మాయాసంబంధమువలననియు, బ్రహ్మమునకు ఈశ్వరత్వము మాయోపాధి కారణమే యనియు, బ్రహ్మనిర్వాణమునందు, మాయానివృత్తిచే జీవన్ముక్తియనియు చెప్పుచు నిట్టి విషయములనే యనేకము సంగ్రహించెను. ఈ కారణముచేత నతని సిద్ధాంతమందు జీవునకు పరబ్రహ్మతోగల శుద్ధసంబంధము ప్రకటితమగుటకేమియు నవకాశములేకుండెను. కావున వేదముయొక్క సర్వాంగవిచార మాతని మతమందుండగా లేదు. ఇందువలననే శ్రీమధ్వాచార్యస్వామి యా వేదవాక్యములకు కొన్నింటిని సాకారము చేసికొని ద్వైతవాదస్థాపనగావించెను. దానియందుకూడ వేదముయొక్క సర్వాంగ విచారములేకుండుటచే సంబంధతత్త్వము ప్రస్ఫుటితము కాలేదు. శ్రీమద్రామానుజాచార్యులు చేసిన విశిష్టాద్వైతవాదమందు సంబంధజ్ఞాన

నిర్విశేష, సవిశేష వాదములు.

[illegible] ప్రచారము గావించెను. ద్వైతాద్వైతవాదియగు శ్రీనింబార్కస్వామియు సవిశేషమగు [illegible] సిద్ధాంతమునే ప్రకటించెను. శ్రీ [illegible] స్వామిగారు [illegible] ద్వైతాద్వైత [illegible] సంబంధతత్త్వ [illegible] యుపపత్తిని [illegible] శ్రీ [illegible] ప్రభువు [illegible] నిత్యత్వము [illegible] ముతో భేదా [illegible] మూలమగు [illegible] జగత్తు [illegible] ప్రస్థాన సిద్ధాంతము [illegible] ప్రమాణ వాక్య [illegible] ఉపనిషత్తులందు ప్రకాశితమగుచున్నది. ఉపనిషత్తు [illegible] చిన [illegible] వ్యాససూత్రములు పూర్తిగ సమర్థించుచున్నవి. వ్యాససూత్రముల భాష్యమే శ్రీమద్భాగవతము. వ్యాససూత్రములందలి "జన్మాద్యస్యయతః" అను ద్వితీయసూత్రమునందు బరిణామవాదముయొక్క సత్యత్వము చెప్పబడిన యుపదేశమే గానబడు చున్నది. "యతో వా ఇమాని భూతాని జాయంతే" అను వేదమంత్రమందుఁ గూడ ని యుపదేశమే గానగును. భాగవతమందును ని [illegible] ర్థమే స్వీకరింపబడుచున్నది. పరిణామవాదమును స్వీకరించినయెడల వస్తువునందు వికారా దులు సంభవించుననెడు సందేహముతో శ్రీశంకరాచార్యస్వామి వివర్తవాద మాశ్రయించెను. వాస్తవముగ బ్రహ్మవివర్తమే సకల దోషములకును మూలము. పరిణామవాదమే సర్వశాస్త్రసమ్మతమగు విశుద్ధ సత్య తత్త్వము. పరమేశ్వరుని శక్తికి సత్యత్వములేదని భావించినచోఁ బరమేశ్వరునకు వివర్తవికారాది మహాదోషములు కలుగును. కాని పరబ్రహ్మయొక్క నిత్య స్వభావరూపయగు పరాశక్తిని మనమంగీకరించిన యెడల నట్టి దోషాదు లెవ్వియు సంభవింపవు. ఆశక్తియందుఁ గల విచిత్ర వికారమునుండియే విశ్వము సంభవించినది. ఆ విచిత్రవికారమునకు సత్యత్వముగలదు. బ్రహ్మ

[illegible] చింత్య భేదాభేద వాదమునందు, శక్తి పరిణామవాదమే బ్రహ్మసూత్ర మతము.

యొన్నఁడును వికారిగాఁడు. జీవజగత్తును, జడజగత్తును బ్రహ్మముయొక్క శక్తివికారఫలములే. మణినుండి స్వర్ణప్రసవము జరుగుచున్నను మణి విగ్రహము నొందక యథాస్థితి నుండునని పురాణములయందు ఉదాహరణము స్పష్టముగు నున్నది, "కృష్ణశక్తియే సమస్తసృష్టిని గలిగించెను. దానివలనఁ గృష్ణుఁడు వికారిగాఁ" డను సిద్ధాంతమును చెప్పుచున్నది. సృష్టి మును శక్తిపరిణామమే. చిచ్ఛక్తియొక్క పూర్ణపరిణామముచే వైకుంఠాది ధామ నామ రూపగుణ లీలా ప్రభృతులును, అణుపరిణామముచే జీవాణు రూప జీవసమూహమును సృష్టింపఁబడినవి. మాయాశక్తియొక్క పరిణామముచే సమస్త జడజగత్తును, మఱియు జీవుని స్థూలసూక్ష్మశరీరములును, సృష్టింపఁబడినవి. జడజగత్తునఁగాఁ బదునాల్గు భువనములని యర్థము. వేదాంత సూత్రములందును, ఉపనిషత్తులయందును శక్తిపరిణామవాదమే సర్వత్ర కనఁబడును. మహత్తత్త్వము అహంకారము ... పృథ్వీ తత్త్వముల క్రమపరిణామము ... పరిణామవాదము. కేవలా ద్వైతవాదమును బట్టి యుండెఁ బొలార్పకను ... అవిద్యాకల్పితములగు జీవజగత్తుల భానము మాత్రమే ... దును. * శుద్ధపరిణామ వాదమందుఁ గృష్ణేచ్ఛచే జీవజగత్తునందును, జడ జగత్తునను సత్యత్వము సిద్ధించుచున్నది. సృష్టి కల్పితమును, భ్రాంతిమూల మును గాదు. మఱలఁ గృష్ణేచ్ఛచే నాసృష్టి లయించుచున్నదని చెప్పుటచే జగత్తుయొక్క నశ్వర స్వభావముమాత్రమే చెప్పఁబడుచున్నది. చిత్స్వ స్వరూపుఁడగు పరమేశ్వరుఁడు జగత్తును సృష్టించి తా నంతర్యామి రూపమునను౦డియును స్వయం పూర్ణశక్తి బరిపేవిగుఁడును. స్వేచ్ఛామయుఁ

* శ్రేయ స్స్రుతిం భక్తి ముదస్య తే విభో
క్లిశ్యంతి యే కేవలబోధ లబ్ధయే
తేషామసౌ క్లేశల ఏవ శిష్యతే
నాన్యద్యథా స్థూల తుషా వఘాతినామ్.

భా. 10.14.4.

దును నగు (శ్రీకృష్ణ స్వరూపములో నిత్యపృథక్ స్థితియుం దగుచు ఒకరొకర్ల
చుండును. * ఈ యుభయానిత్య తత్త్వము గలిసికొనఁ గాలిన వారలే కృష్ణుని
యొక్క నిత్యప్రాప్తియును, మాన్యత్వమును, మరి మోదంగల సమస్తులు. ఇదే
కృష్ణునకును, జీవునకును గల సహజ సంబంధము. సర్వగజగత్తులో జీవున
కనిత్య సాంసారిక బంధము మాత్రమే కలదు. ఈ మృత్తికాగ్యమున జీవుడు
జీవుఁడు తనకు గల కృష్ణతోఁగల సంబంధము గలిసికొని తనను తానుగ
స్వరూపము గలుగువానిగా. ... జీవునకు ...
గనుక ... జీవునకుఁ గల్పిత ... సంబంధము గలదు.

ఈ విధముగ ప్రకాశము కృష్ణునియొక్క జీవునకుఁగల భేదాభేదము
లును, శక్తి కృష్ణునితో జగత్తునకుఁ గల భేదా

అచింత్యభావము
తర్కాతీతము.

భేదములును, యుగపత్సత్యత్వము గలవని ప్రకట
పడుచున్నది. ఈ సత్యత్వముయొక్క సమంజసత
మానవయుగు నగయుక్తిచే సాధింప వలనుపడదు.
కనుకనే యీ నిత్య భేదాభేదతత్త్వము “ అచింత్య ” మని చెప్పుటకుఁ
గారణమైనది. అచింత్యవిషయమైనను దీనిచే యుక్తిగాని, తర్కముగాని
యనంతుష్టి నొందఁజాలవు. అచింత్యశక్తి యుక్తుఁడగు భగవంతుని పక్షమున
నిది సమంజసమగుట నిజమే. కాని యాశక్తి నేనెది నిర్వంతిరా కాఁ
బడుచున్నదో అది భగవత్స్వరూప లక్షణము. † అచింత్యభావములను

* యథా మహాంతి భూతాని భూతేషూచ్చావచేష్వను
ప్రవిష్టాన్య ప్రవిష్టాని తథా తేషు న తేష్వహమ్.

భా. 2.9.34.

† అచింత్యాః ఖలు యే భావా న తాంస్తర్కేణ యోజయేత్.
ప్రకృతిభ్యః పరం యచ్చ తదచింత్యస్య లక్షణం.
“ నైషా తర్కేణ మతి రాపనేయా ”

ఇత్యాది వేదవాక్యాని.

[illegible] మూల[illegible] [illegible] [illegible] ప్రయోజనమని [illegible] [illegible]
మనసుపదేశించియే యున్నారు. [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible].* ఈ విధముగా [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]?

* యావానర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే ।
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః ॥

గీ. 2.46.

ప్రథమ వృష్టి—మహాకాశ.

సాధన నిర్ణయము.

శ్లో. [illegible]
[illegible]
[illegible]
[illegible].

ప[illegible] తెలిసికొని విముక్తుడగుటకే [illegible] ప్రవర్తన [illegible] [illegible] సంబం

వివర్తవాదము. [illegible] తెలిసికొనవలెనన్న [illegible], జీవుడు తనను గృహస్థునిలోని గల సత్యసంబం
ధము [illegible] జ్యోతిరములు [illegible] యనేక కష్ట
ములు ననుభవించుచున్నాడని. ఈకష్టము లెట్లు నివారింపబడును? ఆ విష
యము విచారించిన మూలమున మనకు తెలియబడిన దేమన: బాహ్య
సంబంధము లెల్ల త్యాగింపబడు నేని జీవునకు సకలదుఃఖములును దూరీ
భూతములై పరమానంద సుఖ ప్రాప్తి గలుగును. జీవుడు నిత్యసిద్ధముగ
చిద్రూపుడు. జీవునకు నిజముగ బంధనము గాని, క్లేశములు గాని లేవు. దేహామే
నేనను నభిమాన రూపమగు వివర్తముచే జీవుని కిట్టికష్టములు సంభవించు
నవి. రజ్జువునందలి సర్పజ్ఞానము, శుక్తియందలి రజతజ్ఞానము ననునవి
రెండును వివర్తవిషయమున ప్రసిద్ధోదాహరణములు. మాయావాది యీ
రెండుదాహరణములను సరిగా నర్థముచేసికొనజాలక బ్రహ్మవివర్తమే
జీవుని సత్త్వమను భ్రాంతినొందుచుండును. సద్గురుకటాక్షముచే తెలుపబడని

సరియగు స్వరూపము తెలియుచున్నదో, అట్టి [illegible] జీవుని సత్తకు సంబంధించినది కాదనియు, [illegible] జీవునకుంగల యోగ్యబుద్ధికి మాత్రమే సంబంధించి చెప్పఁబడినదనియు, నతఁడు తెలిసికొనును. ప్రత్యేకముగ నతని [illegible] [illegible] [illegible]. పరిణామమునకును, వివర్తమునకును గల భేద మిది. వస్తువొక యన్య విధమగు నాకృతినొందుచో నపుడు దానిని వికార * మనియు, పరిణామ మనియుఁ జెప్పుదురు. ఆ [illegible] సంబంధము గలదై [illegible] [illegible] మాఱుచున్నది. ఇది పరిణామము. వస్తువులేకున్నను [illegible] సన్యవస్తువు నందన్యథాబుద్ధి యెప్పుడు కలుగుచున్నదో అపుడు దానిని వివర్తమందురు. ఎట్లన, సర్పరూపముగ వస్తువులేకున్నను రజ్జువునందు మిథ్యా సర్పభ్రాంతి కలుగుటయు, వెండి యుండుటలేకో [illegible] [illegible] [illegible] వెండి యను భ్రాంతి నొందుటయును. [illegible] ,, [illegible] తత్త్వతో అన్యథాబుద్ధి [illegible] '' [illegible] వివర్తమును గలుగుచున్నది. [illegible] కేవల శుద్ధచిద్వస్తువు. వాస్తవముగ నతనికి [illegible] లేదు. కాని వివర్త బుద్ధి కలుగునపు డతఁడు స్వదేహమునందు [illegible] [illegible] మున వివర్తభ్రాంతి నొందును. † [illegible] వివర్తము లక్షితమగుచున్నది. కాని యీ వివర్తబుద్ధి [illegible] కృష్ణుని సద్గురు సన్నిధిని జీవుఁడు సదుపదేశ లాభము నొందుటచే, [illegible]

* అతత్త్వతోఽన్యథా బుద్ధి ర్వివర్త ఇత్యుదాహృతిః
సతత్త్వతోఽన్యథా బుద్ధి ర్వికార ఇతి శబ్ద్యతే.
[illegible]

† స ఏష యర్హి ప్రకృతే ర్గుణే ష్వభివిషజ్జతే
అహంక్రియా విమూఢాత్మా కర్తాస్మీ త్యభిమన్యతే
తేన సంసార పదవీ మవశోఽభ్యేత్య నిర్వృతః
ప్రాసంగికైః కర్మదోషైః సదసన్మిశ్రయోనిషు.

భా. 3.27.2, 3.

"వాసుదేవ" అను [illegible] ప్రసవమైయున్నదో, అప్పుడు జీవునకు మరల సంసారబుద్ధి కలుగదు. * ముఖ్యముగ మోక్ష[illegible]మైనది కృష్ణ భక్తి [illegible] మున్నది. మోక్షాభి సంధి స్వధర్మము[illegible] సాధన [illegible]; [illegible] నేదు కర్తృ [illegible] సంధి [illegible]. † [illegible] భక్తి అశక్యము. భక్తి [illegible]ము. [illegible] గాము భక్తి [illegible]. [illegible] మునో భక్తిసాధనము[illegible] [illegible] బూనుదను. ‡ [illegible] కర్మలు [illegible] సాధనము[illegible] యని [illegible] డును ముఖ్యసాధనములు మార్గము [illegible]. § [illegible] ప్రథమ విత్తు [illegible].

* ఏవం గురూపాసనయైకభక్త్యా విద్యాకుఠారేణ శితేన ధీరః।
వివృశ్చ్య జీవాశయమప్రమత్తః సంపద్య చాత్మానమథ త్యజాస్త్రమ్.
భా. 11.12.24.

† యస్త ఆశిష ఆశాస్తే న స భృత్యః స వై వణిక్.
భా. 7.10.4.

‡ నాలం ద్విజత్వం దేవత్వ మృషిత్వం వాసురాత్మజాః
ప్రీణనాయ ముకుందస్య నవృత్తం నబహుజ్ఞతా.
నదానం నతపో నేజ్యా నశౌచం నవ్రతానిచ
ప్రీయతేఽమలయా భక్త్యా హరి రన్య ద్విడంబనమ్.
భా. 7.7.51, 52.

§ దానవ్రత తపోహోమ జపస్వాధ్యాయ సంయమైః
శ్రేయోభిర్వివిధైశ్చాన్యైః కృష్ణే భక్తిర్హి సాధ్యతే.
భా. 10.47.24.

[illegible] ♦ [illegible]
జ్ఞానయోగ [illegible] భక్తిదేవి ♦ [illegible]
ఈ మూడింటికిని ఇచ్చు [illegible] ♦ భక్తి [illegible]
ఆ మూడింటికి భక్తి వినా ఫలము లే ♦ [illegible]
భక్తి వినా జ్ఞానము కేవలముగ ♦ [illegible]
ముక్తి నిచ్చుటకో కేవల కృష్ణ ♦ [illegible]
జీవుడు కృష్ణుని నిత్యదాస్యమును ♦ దా విస్మరించు [illegible]
తిరుగుటచే వానికి [illegible] ♦ [illegible]
నేయు జీవుడు కృష్ణనిజ [illegible] ♦ [illegible]
మాయతో [illegible] శ్రీకృష్ణుని [illegible] ♦ [illegible]
చాతుర్వర్ణ్యాశ్రమితర కృష్ణభ ♦ [illegible]
[illegible] ♦ [illegible]
జీవన్ముక్తాభిమానము [illegible] ♦ [illegible]
కేవల శుద్ధము కాదటని బుద్ధి ♦ కృష్ణభక్తి [illegible]*

శ్రీమన్మహాప్రభువు చెప్పనదే [illegible], కర్మయు, [illegible] జ్ఞానము, సాధనములుగ [illegible] శాస్త్రములందు నిర్దేశింపబడెను. [illegible] బుద్ధిగల పండిత గణ మాయాశాస్త్రముల తాత్పర్యమును [illegible], [illegible] వానినే ముఖ్యాభిధేయములుగ నిర్ధారించిరి.

భక్తి వ్యతిరిక్తములగు కర్మ, యోగ, జ్ఞానములు నిష్ఫలములు.

---

* ముఖబాహూరుపాదేభ్యః పురుషస్యాశ్రమైః సహ
చత్వారో జజ్ఞిరే వర్ణా గుణైర్విప్రాదయః పృథక్.
య ఏషాం పురుషం సాక్షాదాత్మప్రభవమీశ్వరం
న భజంత్యవజానంతి స్థానాద్భ్రష్టాః పతంత్యధః.

భా, 11.5.2,3.

అధికారి భేదమును బట్టి ప్రయోజనము బహువిధములుగనున్నవి. అందులో ప్రవృత్తి నివృత్తి భేదములు ప్రసిద్ధములైయున్నవి. ... యుక్తావస్థ యున్న ... వానికై జ్ఞానము ... సాధనము లగు వి... సాధనములు సాధనమాత్రములే యగుచు గాని ముఖ్యసాధనములు గాని, ... గాని, ... ఈ సాధనము ... ముఖ్య ఫలము గానున్న ఉపాసనము ... ఉపాసనమనగ ... మాత్రమే గాని బ్రహ్మనిష్ఠ్యవిషయమై ... యున్నది. ధర్మసాధన ప్రవృత్తులగు ... ప్రవృత్తిర్లోక ప్రసా సమాహారమునకు ధర్మశాస్త్రము మాత్రము లేని మనుజుల సంఖ్యకు ... నము లేనందున ...* ప్రవృత్తి ధర్మము వాని ... సయ్యాది గౌణ ఫలప్రదాయకములైనవి ... కేవల జ్ఞానముచే ముక్తి సంభవించదు. సంబంధజ్ఞానము ... కలిగియున్నచో దాని ప్రధాన ఫలమే ముక్తి యగుచున్నది. ధర్మ ఫలమును ముక్తి కా సహాయకముగ నే గాంచు నవాంతర ... ఫలము మాత్రమే ... నున్నది. ... గర్భితము. నాలుగువర్ణములను, నాలుగాశ్రమములను. ఏ దేశ కాల ... నము గలదో దానినే ధర్మమందురు. దీనినే త్రివర్గ ధర్మమని కూడ చెప్పుదురు. ఈ గ్రంథమున ద్వితీయ ... త్రివర్గ ధర్మవివరణ ... గననగును. దానివిషయమై ప్రధాన ... దేశమాత్ర, సంసారమాత్రమున్నగునవి స్వచ్ఛందముగ నిర్వహించు ప్రవృత్తి యందున్న పురుషులకు ముఖ్య వైధ సాధనయందు బలప్రాప్తి కలుగును. కనుకనే ప్రవృత్తి యందున్న బహిర్ముఖ పురుషగణము ప్రవృత్తి ధర్మ ... విధమున వర్ణాశ్రమ ధర్మ ప్రతిపాలన ... గలరు. కాని ధర్మ

---

* పర్వర్గ సంయుక్తైః కాలతః స్వర్గ్య నియమ చోదనాః
తదంతా యది నో యోగా నావహేయుః శ్రమావహాః.

భా. 7.15.29.

ద్వేషము లేక వర్ణాశ్రమ ధర్మాచరణ మొనర్చువారు మాత్రము స్వధర్మసాధన
ము నర్పువారైయున్న నశేషగాములే యగుచున్నారు.

ఈగ్రంథమునఁ ద్వితీయవృష్టియందు సాధనభక్తి వివరింపఁబడినది. వైధసాధనభక్తి శుద్ధభక్తి యనఁబడును. ప్రేమ సాధనమునకు యోగ్యమై యుండును.

ప్రేమ నిత్యసిద్ధము.

జీవుని కీశ్వరుని యెడల నే ప్రేమగలదో, అదియే జీవుని స్వాభావికము నిత్యధర్మము. ఆ ప్రేమయే సాధ్యవస్తువు. దాని యుపలంభ్యమైనది సాధనవిధానము గాని దిగ వలసినది. సాధ్యవస్తువు నిత్యసిద్ధము కదా! సిద్ధవస్తువు సాధ్యమెట్లగును? అను విచారమై శ్రీమన్మహాప్రభువు క్రింది విధముగ తెలిపెను.

“సాధనభక్తి విధము వివరింతును ♦ సనాతనా! ఏక విధము
సాధింపనగును దీనినుండి కృ ♦ ష్ణప్రేమ మహాధనము
దీని [స్వ] రూపలక్షణమును శ్రవణా ♦ దిక ప్రక్రియాభిహితము
దానఁ ప్రేమ ధనముద్భవించు నో ♦ తటస్థ లక్షణ మిము
సిద్ధవస్తువగు కృష్ణప్రేమము ♦ చిరము సాధనవలన
శుద్ధచిత్తమునఁ దప్పక యుదయిం ♦ చును శ్రవణాదులవలన”

ప్రభు వాక్యములనఁ దాత్పర్యమేమనినఁ, ప్రేమయే సిద్ధవస్తువు.

కృష్ణప్రేమము స్వప్రకాశమైనది.

మాయామోహిత దశయందున్న జీవునియందది తటస్థలక్షణము నొందియుండును గాని స్వరూపలక్షణముతో నుదయించదు. కృష్ణ నామము, గుణము, రూపము, లీలాకథనము, శ్రవణము, కీర్తనము, స్మరణము మున్నగు కార్యములు సాధనభక్తియొక్క స్వరూపలక్షణములు. * ఆసాధనభక్తి సేయుఁగాఁ జేయుఁగా గన్పిగృతము నగ్నివలెఁ

* శ్రవణం కీర్తనం విష్ణోః స్మరణం పాదసేవనం,
అర్చనం వందనం దాస్యం సఖ్య మాత్మ నివేదనమ్.

ప్రేమ మొదట తటస్థరూపమున నుదయించును. తరువాత లింగశరీరము భంగమగుచుండ, సరగా, వస్తుసిద్ధిసమయమున నది స్వరూపలక్షణములోఁ బ్రకాశించును. కృష్ణప్రేమము సిద్ధవస్తువు కావున నది సాధనమూలమున నుదయించునది కాదు. కేవలము శ్రవణాదులచే శుద్ధచిత్తమున నది యుదయించును. ఈవిధముగ శ్రవణాది సాధనావశ్యకత స్పష్టమగుచున్నది.

ఈసాధన భక్తి (1) వైధీ సాధనభక్తియనియు, (2) రాగానుగ సాధనభక్తియనియు, రెండువిధములు. దీనిఁగూర్చి శ్రీమన్మహాప్రభుని వాక్య మిట్లున్నది.

"సాధన భక్తియు రెండువిధములని ♦ శాస్త్రములు చెప్పుచుండు
వైధీభక్తి యొకటి రాగానుగ ♦ భక్తి యనఁగ నింకొండు"
ఏనరుఁడొందఁడో రాగ మతఁడు శా ♦ స్త్రానుమతిం భజియించు
దానిని వైధీభక్తియందు శా ♦ స్త్రములెల్లను గీర్తించు"

కృష్ణేతర విషయములందు బద్ధజీవుఁ డెపుడు విశేషానురాగము గలిగి యుండునో, అప్పుడతనికిఁ గృష్ణునియెడలఁ బ్రేమ

వైధీభక్తి. మించు మించుగ లేనటులే కనఁబడుచుండును. అప్పుడు శుభాకాంక్షియగు జీవుఁడు కేవల శాస్త్ర విధినిఁ బాలింపుచుఁ గృష్ణ భజన మొనర్చును. ఈభజనమే వైధీభజన మనఁ బడును. శాస్త్రమునందలి శాసనవాక్యములను శిరసావహించి యందు నిరూపింపఁబడిన సకల విధి నిషేధములయందును దృష్టినిలిపి సర్వకార్య ములను నిర్వహించుచుండును. ఇదియే యతని జీవనమునకుఁ బ్రాథమిక శుభోదయము. శాస్త్రవాక్యములయందలి శ్రద్ధయే యతఁ డిట్లు కృష్ణ భజన మందుఁ బ్రవర్తిల్లుటకుఁ గారణము. ఆశ్రద్ధ మొదటఁ గోమలముగ నుండి,

ఇతి పుంసార్పితా విష్ణౌ భక్తిశ్చేన్నవలక్షణా,
క్రియేత భగవత్యద్ధా తన్మన్యేఽధీతముత్తమమ్.

భా. 7-5-23, 24.

తదుపరి మధ్యమముగను, దృఢ ఉత్తమరూపముగను పరిణమించి ఫలసిద్ధి నొసంగుచున్నది. ఉత్తమ రూపము నొందిన యీ శ్రద్ధ సాధు సంగముచేఁ గృష్ణభజనము సల్పుటచే నిష్ఠ, రుచి, ఆసక్తి, మఱియు భావ పర్యంత మను స్థానాంతరముల నొందినపుడీ విధి యొక్క చరితార్థతారూపము వహించును. అపుడు సాధకుఁడు తెలిసికొనునదేమనఁ, గృష్ణుఁ డొక్కఁడే సర్వదా స్మరింపఁదగినవాఁడు. ఒకప్పుడైన నతనిని స్మరింపకుండు టుచితము గాదు. సకల విధి నిషేధములు నీరెండు మూల విధి నిషేధములకుఁ గింకరప్రాయములు" * లని. ఈ యవస్థయందున్న సాధకునికి విధి నిషేధములయందలి నియమాగ్రహము క్షీణించిపోవుచుండుటచే వైధభక్తి సాధనమునందలి యధికారానుసారము కొన్ని కొన్ని విధులను పరిత్యజింపుటయు, కొన్ని కొన్ని నిషేధములను స్వీకరింపుటయు, గాననగును. †

సాధనభక్తి వివరమీక్రింది ప్రభువాక్యములచే గ్రహింపవచ్చును.

—చౌషష్ఠి సాధన భక్త్యంగములు.—

"సాధన భక్త్యంగములెల్ల వి ♦ స్తరింపఁబనిలేదనుచు
సాధనాంగములఁ గొన్ని ప్రభువు వి ♦ స్తరించె నిట్లు వినుమనుచు:-
గురు పదాశ్రయము, ధర్మశిక్ష, అడు ♦ గుటయు దాని తత్త్వాలు

---

* స్మర్తవ్య స్సతతం విష్ణు
ర్విస్మర్తవ్యో న జాతు చిత్
సర్వే విధి నిషేధాస్స్యు
రేతయో రేవ కింకరాః.

† స్వే స్వేఽధికారే యా నిష్ఠా స గుణః పరికీర్తితః
విపర్యయస్తు దోషస్స్యా దుభయో రేష నిశ్చయః.
కర్మణాం జాత్యశుద్ధానా మనేన నియమః కృతః
గుణదోష విధానేన సంగానాం త్యాజనేచ్ఛయా.

భా. 11.20.26, 27

గురుసేవయు, సాధుమార్గ గమనము ♦ పరవిశ్వాగ్రహణంబు
ఘన కృష్ణప్రీతిని భోగత్యా ♦ గము తీర్థావాసంబు
తనువుండుటకై యెసవుట, ఏకా ♦ దశియం దుపవాసంబు
గోవిప్రాశ్వత్థ వృక్ష వైష్ణవ ♦ ముల ధాత్రీ పూజనము
సేవనమును విడి నామాపరాధ ♦ సేవల పరివర్జనము
బహు శిష్యాగ్రహణంబున వైష్ణవ ♦ పరిజన నిరాసనంబు
బహుగ్రంథ కళాభ్యాస వర్జనము ♦ వ్యాఖ్యావర్జనంబు
హాని లాభముల సమదృష్టియు శో ♦ కాదులకు లోఁగ మనికి
ఏనాఁ డన్యదేవతల శాస్త్రములఁ ♦ దానిందింపక మనికి
వినకుండుట గ్రామ్యవార్త ♦ వైష్ణవ విష్ణునింద సేవనము
మనమున ప్రాణుల నొంచింపమి యును ♦ మాత్రముఁ బాలుబలనము
పరిచర్యయు దాస్యమును సఖ్యమును ♦ వందనము పూజనంబు
స్మరణము శ్రవణము కీర్తనంబు నా ♦ త్మనివేదన కార్యంబు
ఎదుట నృత్యగీతములు, విజ్ఞపనము, ♦ యెంతయు సాగిలి వినతి
ఎదురేఁగుట, వెన్నాడుటయు, తీర్థ ♦ గృహదర్శన ప్రీతిగతి
పరిక్రమము స్తవమును పాఠమును జ ♦ పంబును సంకీర్తనము
మిళితధూపము గంధము మాల్యంబును ♦ మహాప్రసాదాశనము
ఆరతి మహోత్సవ శ్రీమూర్తి స ♦ దాలోకన భాగ్యంబు
కోరికొలుచు, టిష్టవస్తువిడుట, అ ♦ నంతతమగు ధ్యానంబు
తదీయములగు మధురాభాగవత ♦ తద్వైష్ణవ సేవనంబు
సదాచరణ యోగ్యములని శ్రీకృ ♦ ష్ణ ప్రధానార్థి మతంబు
కృష్ణునికోసమై యఖిలచేష్టలును ♦ కృష్ణ కృపాలోకనము
కృష్ణభక్త సహితముగఁ జేయుటయుఁ ♦ కృష్ణోత్సవ దర్శనము
శరణాపత్తియుఁ గార్తికాదులను * ♦ సద్వ్రత నిర్వహణంబు

* (1) కార్తికము (2) మాఘస్నానము (3) వైశాఖకృత్యము.

అఱువది నాల్గంగము; లొండెడు ని ◆ య్యాది మహిమ మహాత్మ్యంబు.
నామకీర్తనము భాగవత శ్రవ ◆ ణమును సాధుసంగంబు
శ్రీమూర్తిని శ్రద్ధమెయిఁ గొల్చుటయు, ◆ నా మథురావాసంబు
పంచాంగము లివి శ్రేష్ఠంబులు స ◆ ర్వ సాధనాంగములందు
ఇంచుక సల్పినఁ గృష్ణప్రేమ జ ◆ నించి తీఱు నిక్క మెందు."

శ్రేణీ విభాగము.

ఈ యఱువదినాల్గంగములయందును శ్రవణాదులగు తొమ్మిదియుఁ బ్రధానాంగములు; తక్కిన యన్నియు సహాయాంగములు. ప్రారంభమున వివరించిన పదియంగములును భక్తిభవనమునకుఁ బ్రవేశ ద్వారములవంటివి; తరువాతి పదియంగములును భక్తిప్రతికూల విషయములను నిషేధించునవియును, భక్త్యనుకూల విషయగ్రాహకములునని చెప్పవచ్చును. వీనిలో ధాత్రి, అశ్వత్థము, గోవు, విప్రుఁడు మున్నగువాని పూజనాదులు సమాజనిష్ఠాకర్తవ్య విశేషములు. ఇవియు ప్రారంభమందు భక్తి కనుకూలించు విషయములు. సాధనభక్తి పరిపక్వస్థితికి వచ్చినప్పుడీ యఱువదినాల్గంగములయందును మదను వివరించిన యైదంగములు మాత్రమే విశేష పాలనీయము లగుచున్నవి.

సాధన రహస్యము.

సాధన పర్వమందొక రహస్యము గలదు. క్రమపద్ధతిని సాధనము సాగుచుండినపుడప్రాకృతజ్ఞానమును, భక్తియు, ఇతర (కృష్ణేతరవస్తు) వైరాగ్యము ననునీమూఁడును యుగపద్ధర్మమున సమభాగములుగ వృద్ధిఁ బొందుచుండును. కాని యెచట వీనియందు వ్యతిక్రమము కనఁబడునో, అచ్చట సాధనమూలమున నేదియో దోషము గలదని తెలిసికొనవలసి యుండును.* సకలవిధములచేతను సాధుసంగము, గురు కటాక్షము తప్ప

---

* భక్తిః పరేశానుభవో విరక్తి, రన్యత్ర చైష త్రిక ఏకకాలః ।
ప్రపద్యమానస్య యథాశ్నతః స్యుస్తుష్టిః పుష్టిః క్షుదపాయోఽనుఘాసం ॥

భా. 11.2.42.

సాధకునిఁ దుర్మార్గపతనమునుండి రక్షింపఁగలుగునది యొకఁడు లేదు. శ్రీమన్మహాప్రభువిట్లు సెలవిచ్చిరి.

"ఏకాంగము సాధింపుము; కొలువు మ ♦ నేకాంగముల నతిమ్ము
నీమఁ బ్రేమ జన్మించుటనఁగ ద ♦ న్నిష్ఠచేతనే నమ్ము"

ఏకాంగసాధకులు, బహ్వంగసాధకులు.

ఏకాంగసాధకులలోఁ బరీక్షిత్ప్రభువు (శ్రవణము), శుకుఁడు (కీర్తనము), ప్రహ్లాదుఁడు (స్మరణము), లక్ష్మి (పాదసేవనము), పృథువు (అర్చనము), అక్రూరుఁడు (వందనము), హనుమంతుఁడు (దాస్యము), అర్జునుఁడు (సఖ్యము), బలిచక్రవర్తి (ఆత్మనివేదనము), మున్నగువారిల నుదాహరణములుగఁ జెప్పిరి. బహ్వంగసాధకులలో నంబరీషు నుదాహరించిరి.

పారమహంస్యము వైధము కాదు.

సాధనకాలమున సాధకుని హృదయ మెంతవఱకుఁ గామగ్రస్తమై యుండునో అంతవఱకు నతనికి వర్ణాశ్రమాది ధర్మములయం దపేక్షయుండును. కామమును విడిచి శాస్త్రవిధి ననుసరించి సాధనభక్తి నలుపువారలు ఋణత్రయమునుండి విముక్తులగుచున్నారు.*

"కామమేది శాస్త్రవిధిఁ గృష్ణు ను ♦ ద్దేశమై కొల్చువాఁడు
ఏమియు ఋణపడఁ డా దేవర్షి పి ♦ తృ దేవతలకేవాఁడు."

సాధనభక్తి నిష్కామమయ్యేని విధిధర్మములతో సాధకునికిఁ బని లేదు. అట్టిని నిషిద్ధాచారమునం దతనికిఁ బ్రవృత్తియును బుద్ధిపోదు. శుద్ధ సాధనభక్తియందుఁ బాపాచరణ మసంభవము. ఒకవేళఁ దనయందుఁ దెలియక నే

* దేవర్షి భూతాప్తనృణాం, పితౄణాం
నకింకరో నాయమృణీచ రాజన్
సర్వాత్మనా యశ్శరణం శరణ్యం
గతో ముకుందం పరిహృత్యకర్తం.

తనచే నకస్మాత్తుగ నేదేని నీచ పాపకార్య మొనర్పఁబడినను దానికిఁ ప్రాయశ్చిత్తము చేయవలసిన యావశ్యకతయు లేదు. *

జ్ఞానవైరాగ్యములు భక్తికి సోపానములు కావు.

మున్ముందుగ జ్ఞానవైరాగ్యములను సంపాదించి తదుపరి భక్తిని సంపాదించుటయే యుచితక్రమమని కొందఱి మతము. కాని యిదిపిచ్చిక్రమము. ఇందువిషయమై మహాప్రభువు "జ్ఞానవైరాగ్యాదు లెన్నఁడును భక్త్యంగములు కా"వని సెలవిచ్చియేయున్నారు.

భక్తి స్వతంత్ర వృత్తిగలది. జ్ఞానవైరాగ్యములు భక్తిదేవి కించుమించుగ దాసరూపములగుచు దవ్వులనుండియే యామెను గొలుచుచుండును.† అహింస, యమము, నియమము, మున్నగుధర్మములు భక్తితోపాటు స్వాభావికముగ గలుగునవియె. వీనిం గూర్చి వేఱే ప్రయాసపడవలసిన యగత్యములేదు. తదుపరి ప్రభువిట్లు సెలవిచ్చిరి.—

—రాగానుగ భక్తి.—

" మునువైధీభక్తి సాధనంబును ♦ వినిపించితిఁ బూర్తిగను
వినురాగానుగ భక్తిలక్షణం ♦ బును సనాతనా! ఇఁకను
రాగాత్మిక భక్తియనఁ గేవలము ♦ వ్రజవాసులదే సొమ్ము
రాగానుగ మగుఁ దదనుగమన సాం ♦ ద్రభక్తియోగము సమ్ము
" ఇష్ట " మందు గాఢతృష్ణ కలుగుట ♦ యేస్వరూపలక్షణము
" ఇష్ట " మునందావిష్టత యనునది ♦ యే తటస్థ లక్షణము

---

* స్వపాదమూలం భజతః ప్రియస్య త్యక్తాన్యభావస్య హరిః పరేశః
వికర్మ యచ్చోత్పతితం కథంచి ద్ధునోతి సర్వం హృది సన్నివిష్టః.
భా. 11.5.41, 42.

† తస్మాన్మద్భక్తియుక్తస్య యోగినో వై మదాత్మనః
నజ్ఞానం నచవైరాగ్యం ప్రాయశ్శ్రేయో భవేదిహ.
భా. 11.20.31.

రాగమయంబగు భక్తికి జెల్లును • రాగాత్మిక నామంబు
వేగిరపడు నేధన్యుఁడో దానిని • విని వలుప నజస్రంబు
అను గమనము వ్రజవాసులభావము • నతిలోభముతో నతము
అనుమోదింపమి శాస్త్రయుక్తి రా • గానుగ ప్రభృతుల మతము
బాహ్యమొందు సాధనము దీనికి • భ్యంతర మొక సాధనము
బాహ్యమునసాధక దేహముతోడ శ్ర • వణమును సంకీర్తనము
మననముఁ జేయుట స్వసిద్ధదేహ • స్మరణంబును భావనము
దినము రేయి వ్రజమందు దొరకఁడుట • తిరిగి కృష్ణసేవనము
తనగురువగు కృష్ణప్రేష్ఠుని యూ • థమునఁ దాఁ జేరుకొంట
అనవరతముఁ గృష్ణసేవ యంత • ర్మనమునఁ జేయుచునుంట
దాససఖ్య పిత్రాది ప్రేయసీ • తర తమ సంగ్రహణంబు
వాసిగ రాగసరణి నిజనిజ భా • వంబుల బరిగణనంబు
ఈరాగానుగభక్తి నిరంతర • మిఁకరుసేకు కీ రీతి
వారికిఁ గృష్ణపదసేవయందు • ద్భవించు నంతయుఁ బ్రీతి
భావంబని రతియని తాఁ బిలువం • బడు నిప్రీత్యంకురము
తావకుఁడగుఁ గృష్ణుఁడు వీరికిఁ బర • తంత్రుని రీతిగఁగరము.

ఇదియే రాగానుగసాధనభక్తి విచారము. ఈవిధముగ వైధీసాధనభక్తికిని, రాగానుగ సాధనభక్తికిని గల భేదము నిరూపించి శ్రీమన్మహాప్రభు వభిధేయసాధన తత్త్వ వివరణము ముగించెను. చతుర్థవృష్టియందు రాగానుగ తత్త్వ విచారము స్పష్టీకరింపఁ బడుచున్నది.

క్రమపథమే మంగళ ప్రదము.

అపూర్వ సిద్ధాంత సంతుష్టులగు కొందఱి యభిప్రాయాను సారము భక్తి ప్రాప్తికి సాధనావశ్యకతతోఁ బనిలేదు. వారలు వర్ణాశ్రమధర్మ జీవనముగాని, వేదా యొక్కుమాటలుగాఁ గృత్రిమలక్షణ యుక్తముగ ప్రేమభక్తిలోఁ బ్రారంభించు కృతక జీవనము

గాని ముఖ్యముగ నభిలషింపరు. కాని భక్త్యుపదేశమును మనము పూర్తిగ గమనించితిమేనిఁ గ్రమోన్నతియే మంచిదనియు, నగ్గజనకమనియు, స్పష్టపడ గలదు. మొట్టమొదట వర్ణాశ్రమనిష్ఠలోఁ గూడుకొన్న ధర్మజీవనము నిర్వహింపఁ బడునేనిఁ దదుపరి యున్నతిక్రమమున వైధభక్తి జీవన మావశ్యము లభించును. తుదకుఁ గ్రమపరిణతిచేఁ బ్రేమభక్తి లాభము గలిగి జీవనము సంపూర్ణత్వము నొందును.* అధికారోన్నతి ననుసరించి యీసాధనప్రణాళి యందు మార్పు లాయాజీవనముల కనురూపములగుచు నవశ్యముగ నుండియే తీరును.

కర్మ ఆత్మ ధర్మము కాదు.

కాని యిట్టి క్రమావలంబనముచే మనుష్య జీవనమున కవనతియే సంభవించునని మఱికొందఱి యభిప్రాయము. మొదట వ్యవసాయదారుఁడు గను, పిమ్మట వ్యాపారస్థుఁడుగను, దదుపరి రాజకీయోద్యోగిగను, తుదకు ధర్మవ్యవసాయి యగు బ్రాహ్మణుఁడు గనుఁ బురుషుఁడు క్రమోన్నతి లాభము నొందునేని బ్రాహ్మణత్వమే కాక చివరకు సన్న్యాస సహితముగ బ్రహ్మత్వము గూడ సిద్ధించునని వారనుకొందురు. కాని యిదికేవల మాత్మవంచనము మాత్రమే.† ఈధర్మజీవనము లన్నియుఁ గేవల పార్థివోన్నతినిఁ గల్పించునవే కాని తామెంతటి ప్రయ

---

* సతాం ప్రసంగాన్మమ వీర్యసంవిదో
భవంతి హృత్కర్ణ రసాయనాః కథాః,
తజ్జోషణాదాశ్వపవర్గ వర్త్మని
శ్రద్ధారతిర్భక్తి రనుక్రమిష్యతి.

భా. 3.25-25.

† మతిర్నకృష్ణే పరతస్స్వతో వా, మిథోఽభిపద్యేత గృహవ్రతానామ్,
అదాంతగోభిర్విశతాం తమిస్రం, పునఃపునశ్చర్విత చర్వణానామ్.

భా. 7-5.30.

త్నము సలిపినను అవి యాత్మోన్నతికిఁ సాధనములు కాఁజాలవు. ఈపార్థివ జీవనముల నన్నిఁటి నతిక్రమించి మానవుఁడు పారమార్థిక జీవనమును సహజముగ నొందుట కనుకూలించు వ్యవస్థయే శ్రీమన్మహాప్రభు వుపదేశించెను.

సాధన భక్తిమూలమున నాత్మోన్నతి క్రమము.

వర్ణాశ్రమ ధర్మమును పాలించుటచే దేహయాత్ర నిర్వహింపఁబడుచున్నది. యోగాదులచే మనస్సనగ్గి సాధింపఁబడుచున్నది. కాని సాధనభక్తిచేతనే యాత్మోన్నతి లభించుచున్నది. భక్తిసాధకునకు వ్యవసాయమందు నేర్పుఁదనముకాని వ్యాపారమునందు దక్షత్వముకాని, యుద్ధకర్మమునందుఁ జాతుర్యము కాని, అంతగా లేకున్నను దన యధికార క్రమమున నతఁ డస్వచ్ఛ మానవ జీవన నిర్వాహకమునకుఁ బరిపాకము నొందినవాఁడే యగుచున్నాఁడు. ఒకానొక చతురుఁడగు రాజమంత్రికిఁ దుపాకిఁ గాల్చుటయందతిసామర్థ్యము లేక పోయినను అతఁడే సకలయోధగణములకు నుత్తమాంగమువలెనుండి నాయకపదవి నలంకరించును. ఈరీతిగ సాధకభక్తునియొక్క సర్వోచ్చస్థితి నెవఁడు తెలిసికొనునో, అతఁడే నిజముగ బుద్ధిమంతుఁడు, అతఁడే యవశ్యముగ భగవత్కృపాలాభము నొందువాఁడు. *

---

* యదాయస్యాను గృహ్ణాతి భగవానాత్మభావితః
సజహాతి మతింలోకే వేదేచ పరినిష్ఠితామ్.

భా. 4.29.46.

యేవా మయీశే కృతసౌహృదార్థా, జనేషుదేహం భరవార్తికేషు
గృహేషు జాయాత్మజరాతి మత్సు, నప్రీతియుక్తా యావదర్థాశ్చలోకే.

భా. 5-5.3.

ప్రథమవృష్టి—సప్తమధార.

ప్రయోజనతత్త్వము.

శ్లో. సాక్షాద్ధరిత్వేన సమస్తశాస్త్రై
రుక్తస్తథా భావ్యత ఏవ సద్భిః
కింతు ప్రభోర్యః ప్రియ ఏవ తస్య
వందే గురోశ్శ్రీ చరణారవిందమ్.

భగవంతుఁడగు శ్రీకృష్ణచైతన్య చంద్రుఁడు సనాతనున కిట్లు సెలవిచ్చెను.

“విను సనాతనా! భక్తిఫలంబగు ♦ ప్రేమ ప్రయోజనంబు
పనిపడి దీనిని వినినఁ బుట్టుఁబో ♦ భక్తి రస జ్ఞానంబు
కృష్ణునియందలి రతి గాఢమయ్యె ♦ నే నదియే ప్రేమంబు
కృష్ణ భక్తిరసమున కయ్యెడు నది ♦ యే స్థాయీ భావంబు”

సాధనభక్తి విధము.

ప్రభుని వాక్యములకుఁ దాత్పర్యమేమనిన, ప్రథమమున సాధనావస్థయందు భక్తికి ‘భక్తి’ నామమే యనువర్తించును. తదుపరి సాధన ఫలోదయకాలమున నా భక్తికి ‘భావా’ వస్థ ప్రాప్తించును. తఱువాత నా భక్తియే ప్రేమరూపము వహించును. సాధనభక్తియొక్క యవధికి భావమనియు, రతియనియుఁ, బ్రీత్యంకురమనియుఁ బేళ్లు.* వైధీ సాధనభక్తికిని, రాగానుగ సాధనభక్తికిని గల ధర్మభేదమేమనిన, వైధీ భక్తిఁ గొంచె

---

* పరస్పరానుకథనం పావనం భగవద్యశః,
మిథోరతిర్మిథస్తుష్టిర్నివృత్తిర్మిథ ఆత్మనః.

మాలస్యముగ భావావస్థ కలుగును. రాగానుగ భక్తి కడి మిగుల స్వల్ప కాలములోనే ప్రాప్తించును.* రాగానుగ భక్తుల హృదయములందు శ్రద్ధ 'నిష్ఠ'ను గ్రోడీభూత మొనర్చుకొని 'రుచి' రూపమున జనియించును. కనుకనే యది 'భావ' రూపముగ మాఱుట కంతో కాలము పట్టదు. †

భావ లక్షణము.

సాధకుని హృదయమునందెపుడు భావోదయమగుచున్నదో అప్పుడీక్రింద వివరించిన లక్షణము లతనియందుఁ గానవచ్చును. మహాప్రభువు వాని నిట్లు చెప్పుచున్నారు.

"మొలఁచు నెవని చిత్తమున నూతన ◆ ముగ నీ ప్రీత్యంకురము ‡
కలఁగఁజాలఁదు ప్రాకృతమగు క్షోభము ◆ వలన; నది శుభంకరము

స్మరన్తః స్మారయంతశ్చ మిథోఽఘౌఘహరం హరిమ్
భక్త్యా సంజాతయా భక్త్యా బిభ్రత్యుత్పులకాం తనుమ్.

భా. 11.3.30, 31.

* శృణ్వతాం గృణతాం వీర్యాణ్యుద్దామాని హరేర్ముహుః
యథా సుజాతయా భక్త్యా శుద్ధ్యేన్నాత్మా వ్రతాదిభిః.

భా. 6.3.32.

† కేవలేన హి భావేన గోప్యో గావో నగా మృగాః
యేఽన్యే మూఢధియో నాగాః సిద్ధా మామీయురంజసా.
యం న యోగేన సాంఖ్యేన దానవ్రతతపోఽధ్వరైః
వ్యాఖ్యాస్వాధ్యాయ సన్న్యాసైః ప్రాప్నుయాద్యత్నవానపి.

భా. 11.12.8, 9.

‡ క్వచిద్రుదంత్యచ్యుతచింతయా క్వచి-
ద్ధసంతి నందంతి వదంత్యలౌకికాః
నృత్యంతి గాయంత్యనుశీలయంత్యజం,
భవంతి తూష్ణీం పరమేత్య నిర్వృతాః.

భా. 11.3.32.

కృష్ణభక్తియందుఁ దప్ప వృథగ నొ ♦ కింతయుఁ గాలము పోదు
తృష్ణా భుక్తులు సిద్ధులు నింద్రియ ♦ తృప్తులఁ గోరిక లేదు
తానుత్తములం దుత్తముఁడయ్యును ♦ హీనునివలెఁ జనుచుండు
మానక కృష్ణుఁడు ప్రోచునంచు నెం ♦ తే నమ్మికతో నుండు
కృష్ణదర్శనము నాకెపు డగునని ♦ యెదురు చూచుచునె యుండు
కృష్ణ నామ గానమున సర్వదా ♦ యితని కభిరుచి యుండు
కృష్ణుని గుణములు వర్ణించుటయం ♦ దితనికిఁ బరమాసక్తి
కృష్ణుని వసతి గృహావాసమునం ♦ దితనికిఁ గడు ననురక్తి"

పంచమ వృష్టియందు శ్రీమన్మహాప్రభుని వలన నీ సమస్తోపదేశములకు విపుల వ్యాఖ్యానము గన నగును. ప్రేమ లక్షణ మత్యంత దురూహము. కనుకనే దానివిషయమై మహాప్రభుని వాక్యము లిట్లున్నవి.

ప్రేమ లక్షణము.

"కృష్ణరతికి లక్షణము లింటి విఁక ♦ నేల దాని వివరణము?
కృష్ణప్రేమను లక్షణమెద్దియొ ♦ యిపుడు సనాతన! వినుము
కలుగును కృష్ణప్రేమము పూర్ణము ♦ గా నెవ్వరి చిత్తములఁ
దెలియం డెంతటి విజ్ఞుఁడయ్యు వా ♦ రల వాక్కార్యాంకములు"

ప్రేమము శాంత దాస్య సఖ్య వాత్సల్య మధుర భేదములచే నైదువిధములు. వీనియందు మధుర ప్రేమ, మనఁగా, మధుర రస మన్నిటికంటె శ్రేష్ఠమైనది. మధుర రసమునందుఁ గృష్ణ మాధుర్య సమగ్రానుభవము మనకు లభించుచున్నది. * మధుర రస స్థితుఁడగు భక్తునికిఁ బ్రేమయొక్క యత్యున్నత స్థితి కూడ

ప్రేమయొక్క విషయాశ్రయ గుణ వర్ణనము.

స్పృహాంహి శ్రేయసార్థాయ వ్యక్తిర్భగవతో నృప!
అవ్యయస్యాప్రమేయస్య నిర్గుణస్య గుణాత్మనః

సంప్రాప్తించిరో తెలియును.* వ్రజమధురగణముసందే కృష్ణుని యిఱువది నాలుగు గుణములును సంపూర్ణముగఁ బ్రకటితములగుచున్నవి. తద్రూపమున ననంతమాధుర్యము వ్రజభక్తియందు మాత్రమే కలుగుట కవకాశముగలదు. భక్తగణ చూడామణియగు శ్రీమతి రాధికను గూర్చి మహాప్రభు విట్లు సెలవిచ్చెను.

“ అనంతగుణ [శ్రీ] రాధికయా యిఱువదియైదుగ ననగు గుణములందు•
మనినది యాగుణములచే పూర్ణగ • వశుఁడగు శ్రీకృష్ణుండు.”

మహా భాగ్యవశతచే మధురరసము నధికారులగువారు మాత్రమే తద్రసాస్వాదనము చేయఁ గలుగుదురు.† తనగన మిట్టిదని యొరులకిని మాటలతో బోధపఱచుట కవకాశమే లేదు. కావుననే ప్రభు విట్లు వచించిరి.

...మధురరస మాస్వాద్యమే కాని వివాచ్యము గాదు....
“ కృష్ణభక్తిలేనివారి కెప్పటి • చేతద్రససేవనము?
“కృష్ణభక్తులే చేయుదురీ యీ • తత్ప్రేష్ఠ రసాస్వాదనము”

ఈవిధ ముస్తమును శ్రీమన్మహా ప్రభువు సనాతనునకు ముందుగ నుపదేశించి ప్రేమభక్తికిఁ బ్రతికూలములగు శుష్కవైరాగ్యము నెట్లు విడువవలెనో,

---

కామం క్రోధం భయం స్నేహమైక్యం సౌహృదమేవచ
నిత్యం హరౌ విదధతో యాంతి తన్మయతాం హి తే.
భా. 10.29.14, 15.

* మయి నిర్బద్ధహృదయాః, సాధవః సమదర్శనాః,
వశీకుర్వంతి మాం భక్త్యా, సత్ స్త్రియస్సత్పతిం యథా.
భా. 9.4.66.

† స వై ప్రియతమశ్చాత్మా యతో నభయ మణ్వపి,
ఇతి వేద స వై విద్వాన్ యో విద్వాన్ స గురుర్హరిః.
భా. 4.29.51.

తత్ప్రాప్తి కనుకూలమగు యుక్తవైరాగ్యము నెట్లు సంపాదింపవలెనో, తద్విషయమునను శిక్షకూడ తదుపరి యనుగ్రహించెను.

“ చెప్పె యుక్తవైరాగ్య తత్త్వమా ♦ మహాప్రభువు సర్వంబు
చెప్పె శుష్కవైరాగ్య జ్ఞాన వి ♦ ధేమ్ర ప్రతిషేధంబు. ”

శుష్కవైరాగ్యము.

యుక్తిలక్షణమును, యుక్తి కనుకూలమగు వేదవాక్య లక్షణావృత్తిని అనుసరించి కొందఱు మాయావాదులు శుష్కనిశ్చయము నిట్లుండునని, “ నేను బ్రహ్మ నను మాటలో సందేహములేదు కాని ప్రపంచమను మాయము సన్నావరించుటచే బ్రహ్మానుభవమునకు దూరుడనైతిని. ఈ ప్రపంచము నుండి విముక్తుండ నగుటకు నాకేది యుపాయము? మానవదేహము ప్రపంచమేకదా? అట్లే గృహము ప్రపంచము; స్త్రీపుత్త్రులు ప్రపంచము; ఆహారాదులు ప్రపంచము; వేయేల? సకలమును ప్రపంచమే. కావున నీ ప్రాపంచికోత్పాతమునుండి విడువడి యెట్లు వేఱుటకు నే నేమిచేయవలసి యుండును? ”

అనుచు వ్యస్తమనస్కులై తమ శక్తికొలఁదిగా విధూత ముక్తులవలె పూని కౌపీనాదులు ధరింతురు. శుష్కద్రవ్యములు మాత్రమే భుజింతురు. ఆలుబిడ్డలను బరిత్యజింతురు. తాము ముముక్షువులని పలుకులు పలుకుటకు గాను గృహవిసర్జనము చేసి యవధూతలవలెఁ ద్రిమ్మరుదురు. లేదా మఠములందైన వసింతురు.

ఇట్లు చేయుటవలన వారల కేమిలాభముగలిగెను? వైరాగ్యము నవలంబించు విధమెఱుంగక, హరి సంబంధముచేతనే యయ్యది ప్రపంచోద్ధారక మగునను విషయము నుపేక్షించి వారలు శుష్కజ్ఞానము మాత్రమే సదా భావించుచుందురు. “ నేను పాపమును విడిచితిని; పుణ్యమును విడిచితిని; సమస్తమును సన్న్యసించితిని ” అని చెప్పుదురు. సత్యమే. కాని దీని వలని లాభమేమిటో వారలకుఁ దెలియదు. మరణించినను పలుకును

వేదాంతసూత్రములను, అందలి యధికరణములను బట్టి పలార్థ్యముఁ గాలక్షేపము సేయుచుందురు. మరణమురాఁగానే వారిబుద్ధివంటి బుద్ధిగలవారలే యెవరో నలుగురైదుగురుఁ జేరి వారల నెత్తిపైఁ దెంకాయలు గొట్టి వారిని భూమిలోఁ బాతిపెట్టుదురు. ఇట్టి జన్మకు జీవయాత్రపూర్తియగుటయే కాని భగవంతునిలో వారలైక్యమగుటయే లేదు. వారలు బ్రహ్మానను టింత వఱకే. వీరివలెఁగాక యెవరు దేహగేహములయందును, భోజన శయనము లందును, దిక్కాలములయందును, హరి సంబంధమే స్థాపించికొని, తదను శీలన మొనరించుచుఁ గ్రమముగ భక్తి నభివృద్ధిపఱచు కొందురో, వార లాభక్తిచేఁ జరమఫల మగు ప్రేమము నవశ్యముగఁ బొందుదురు.*

పైఁ జెప్పిన వైరాగ్యమునకే ఫల్గువైరాగ్యమని పేరు. దీనిని నిషేధించి శ్రీమహాప్రభువు యుక్తవైరాగ్యమును సనాతనున కుపదేశించెను. అదియే దాసగోస్వామికి నీవిధముగ నుపదేశించెను.

"స్థిరమతివై బొమ్మింటికి ; నిటు పి ◆ చ్చివాఁడ వగుటయుచితము
దొరకుఁ గ్రమక్రమముగ సాధవసిం ◆ ధుకూల ; మిది నిశ్చితము
ప్రజల మెప్పుకై పూనవలదు మ ◆ ర్కట వైరాగ్యము నీవు
భుజియింపు యథా యోగ్యముగ విష ◆ యముల నిష్పృహతో నీవు

---

* జాతశ్రద్ధో మత్కథాసు నిర్విణ్ణః సర్వకర్మసు
వేద దుఃఖాత్మకాన్ కామాన్ పరిత్యాగేఽప్యనీశ్వరః॥
తతో భజేత మాం ప్రీతః శ్రద్ధాలుర్దృఢనిశ్చయః
జుషమాణశ్చ తాన్ కామాన్ దుఃఖోదర్కాంశ్చ గర్హయన్॥
ప్రోక్తేన భక్తియోగేన భజతో మాఽసకృన్మునేః
కామా హృదయ్యా నశ్యంతి సర్వే మయి హృది స్థితే॥
భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః
క్షీయంతే చాస్య కర్మాణి మయి దృష్టేఽఖిలాత్మని॥

భా. 11.20.27 to 30.

అంతర్నిష్ఠను గొనిసేయుము బా♦హ్యజగద్వ్యవహారంబు
ఎంతయుఁ ద్వరలో నుద్ధరించు నినుఁ♦ గృష్ణుం డిది సత్యంబు."

చై. చ. మధ్య. 16.237 to 239.

యుక్తవైరాగ్యము. స్వచ్ఛంద జీవనముసేయు తలఁపుగలిగి, స్వగృహత్యాగము సేయక, భార్యా పుత్త్రులతోఁ గలసియుండి, సర్వవిషయముల ననాసక్తభావముతో ననుభవించుచు, సంతరనిష్ఠను గలిగి భక్తిసేయఁ గలిగెనేని నట్టి మనుజునిఁ గ్రమముగఁ బ్రపంచము విడిచిపోయును. భక్తిబలముచేఁ బ్రాభవము నొందిన యతని యాత్మ భగవత్సంబంధలబ్ధిచే స్థిరత్వము వహించును.* అట్లుగాక మోక్షార్థియై యిట్టి క్రమోన్నతి యత్నమును బరిత్యజించెనేని వదరు మర్కట వైరాగ్యమునది జీవితము దోషపూరితమగును. "యథా యోగ్యముగ విషయముల ననుభవింపు" మనుటచేఁ గేవలమింద్రియ ప్రీతికొఱకు విషయములను భోగింపు టుచితముగాదనియు, పరమాత్మయగు కృష్ణునితోఁగల సంబంధమును స్థాపించుటకొఱ కెంతవట్టు విషయగ్రహణ మవసరమో అంతవఱకే గ్రహింపుమనియు, నర్థము. ఇట్టి విషయానుభవముచే నాత్మయెంతయుఁ బ్రసన్నమగుచుఁ బ్రపంచాతీతత్వమొందుచుండ, నట్టి యాత్మ యపుడా విషయములు విడిచిపోవును. దేహమును, గేహమును, కృష్ణపూజనమునకు వలయు సమస్తోపకరణములును, సమాజమును, నపుడు యుక్తవైరాగ్యమున కుపకరణములగుచున్నవి. సాధకుండు కేవల మంతర నిష్ఠగలవాఁడైనచో నంతయు మేలయగును. బాహ్యనిష్ఠ కేవలము లోక

ధర్మస్య హ్యాపవర్గ్యస్య నార్థోఽర్థాయోపకల్పతే
నార్థస్య ధర్మైకాంతస్య కామో లాభాయ హి స్మృతః॥
కామస్య నేంద్రియప్రీతిర్లాభో జీవేత యావతా
జీవస్య తత్త్వజిజ్ఞాసా నార్థో యశ్చేహ కర్మభిః॥

భా. 1.2.9, 10.

వ్యవహారమునకే పనికి వచ్చును. కావున హితమగు నంతర నిష్ఠ కుదిరెనేని భవబంధమును, ప్రపంచసంబంధమును, సత్వరముగఁ దిరోహితములగును. భక్తి శుద్ధమగుచున్న కొలఁది శుద్ధ జ్ఞానమును, శుద్ధ వైరాగ్యమును తదనురూపముగనే వృద్ధినొందుచుండును.

సరళ (అకపట) భక్త జీవనమునందుఁ గేవల కృష్ణ నామాశ్రయమే సర్వోత్తమమగు సాధనము.* శ్రీమన్మహాప్రభువు సనాతనున కిట్లు సెల విచ్చెను.

"నవవిధ భక్తులు శ్రేష్ఠములగును భజ ♦ న ప్రణాళికలందుఁ గడు
ఇవి తగు నెంతయుఁ గృష్ణప్రేమను ♦ గృష్ణుని మనకిడ నెవ్వడు
నామ భజన మా తొమ్మిదింటిలో ♦ నజ సర్వశ్రేష్ఠంబు
ప్రేమ నొసఁగు నిరపరాధముగఁ గీ ♦ ర్తించినఁ దన్నామంబు."

చై. చ. అంత్య. 4.70, 71.

మఱల నిట్లు సెలవిచ్చిరి.

"సంఖ్య మీఱవు దుర్బుద్ధి విడిచి త ♦ ద్విధంబుకీర్తనమ్ము
కొనగ నిడుఁ గృష్ణప్రేమ ధనం ♦ బలంతి కాలమున నమ్ము
కృష్ణునిఁ గొలుచుటకు నీచజాతుల ♦ కేటు లేకుండును సత్తి? †
కృష్ణసేవకుల సత్కుల విప్రుల ♦ కేవిధ నేర్పడు ముక్తి?
కృష్ణునిఁ గొలువని వాఁడె క్షుద్రుఁడతి ♦ హీనుండు నభక్తుండు
కృష్ణుఁ గొల్చుటకు జాతికులాది ని ♦ కృష్ట పర్వు లేకుండు

---

* ఏతన్నిర్విద్యమానానా మిచ్ఛతా మకుతోభయమ్
యోగినాం నృపనిర్ణీతం హరేర్నామానుకీర్తనమ్.

భా. 2.1.11.

† ధిగ్జన్మ నస్త్రివృద్విద్యాం ధిగ్వ్రతం ధిగ్బహుజ్ఞతామ్
ధిక్కులం ధిక్క్రియాదాక్ష్యం విముఖా యే త్వధోక్షజే.

భా. 10.23.40.

వన నిధి తుల్యము దీనులయెడ భగవంతుని దయ యని నమ్ము
ధని పండితుఁడు కులీనుఁడు సహాయించుము గడు నభిమానమ్ము."

మహాప్రభుని యీ వాక్యరత్నములను పరశ్రద్ధ మీ క్రింద వివరించిన రీతిని గ్రహింప నగును.

వర్ణాశ్రమము ననుసరించి హరిభజన ప్రణాళి.

"భగవద్విషయమునందు నీకు శ్రద్ధ యుదయించెనేని సత్వరముగ సాధు సాంగత్యము నొంది వారలచే హరి నామము గ్రహింపుము. జ్ఞానకర్మముల గొడవ పెట్టుకొనక చిత్తశోధము నొందుము. సంఖ్యావిధిక్రమమున "హరే కృష్ణ" ఇత్యాది పదునారు నామములను నిరంతరము కీర్తించుటకు ప్రయత్నము చేయుచుండుము. దేహమును, గేహమును, భార్యయు సమాజమును నాయొక్క శీలనమునకనుకూలించువానిగఁ జేసి, వాని రక్షణమునకెంతటి ప్రయాసమావశ్యకమో దానినిఁ గృష్ణార్పణము చేసి నియోగింపుము. ఇతర విషయములకొఱకుఁ బ్రయాసపడకుము. పైనిఁ జెప్పినవిషయముల కొఱకైనను అతి ప్రయాసపడుట మానివేయుము. ఇంద్రియములకుఁ బ్రియమగు వస్తువుల నాహరింపకుము. అన్యవిషయములను వ్యవహరింపకుము. జీవుని శుద్ధభావమును, అనుకూల రాగాదులును, ఇంద్రియములును, మనఃప్రభృతులగు నంతరింద్రియములును, వినాశముగాని, వికారముగాని, యొందకుండుట కెంత యాహారమవసరమో, అంతమాత్రమే ప్రాణవృత్తిరూపమును, పరిమితమును నగు సాత్త్వికాహారమును భుజించి దేహమును రక్షించుకొనుము. * అధిక

---

* ప్రాణవృత్త్యైవ సంతుష్యేన్మునిర్నైవేంద్రియప్రియైః
జ్ఞానం యథా న నశ్యేత నావకీర్యేత వాఙ్మనః.

భా. 11.7.39.

పథ్యం పూతమనాయస్తమాహార్యం సాత్త్వికం స్మృతమ్
రాజసం చేంద్రియప్రేష్ఠం తామసం చార్తిదాశుచిః.

భా. 11.25.23.

ప్రయాసమును, అధికకష్టమును, లేశమంత నిర్మింపనగు నట్టి నిర్జనావాసము నొకదానిని స్వీకరింపుము. కృష్ణభక్తిం బ్రతిపాలింపనిచో నీ వొక భక్తసమాజము నందుండి దాని నున్నతపదవికిఁ దెచ్చుటకు యత్నింపుము. ఇది మున్నియుఁ జేయవలయు ననుట కర్థమేమనిన, నిర్జన స్థానమున నిశ్చింతమై ప్రబల ప్రయత్న సహితముగ నామ భజనము సాగవలయు ననియే. * స్త్రీలంపటత్వమును, స్త్రీలంపటుల లంపటత్వమును, ఒకేమారుగఁ బరిత్యజింపుము. భక్తిలేనివారల సాంగత్యము చేయకుండుట కాదు మిగుల జాగరూకుఁడవు కమ్ము. † అన్యులఁ గూర్చియుఁ, కన్య విషయములఁ గూర్చియు, అనవసరముగఁ జర్చ లెప్పుడును చేయకుము. నిష్కపటవృత్తి నవలంబించి నిన్నుఁ గూర్చి నీవు మిక్కిలి వినయముగ నుండుము. అత్యంత సమానబుద్ధితో సమస్తకార్యములను సాధింపుము. యథార్థముగ లోకోపకారము సేయుము. నీ కులమును, ధనమును, బరిజనమును, రూపమును,

---

వనం తు సాత్త్వికో వాసో గ్రామో రాజస ఉచ్యతే
తామసం ద్యూతసదనం మన్నికేతం తు నిర్గుణమ్.

భా. 11.25.25.

* న యత్ర వైకుంఠకథాసుధాపగా
న సాధవో భాగవతాస్తదాశ్రయాః.
న యత్ర యజ్ఞేశమఖా మహోత్సవా
స్సురేశ లోకోఽపి న వై స సేవ్యతాం.

భా. 5.19.24.

† నహ్యన్యో జుషతో జోష్యాన్ బుద్ధిభ్రంశో రజోగుణః
శ్రీమదాదాభిజాత్యాది ర్యత్ర స్త్రీ ద్యూతమాసవః.
హన్యంతే పశవో యత్ర నిర్దయై రజితాత్మభిః
మన్యమానై రిమం దేహ మజరా మృత్యు నశ్వరమ్.

భా. 10.10.8 & 9.

బలమును, పాండిత్యమును, పదవినిఁ దలఁచుకొని యున్నఁడును గర్వింపకుము. సర్వమానవకోటిని యథాయోగ్యముగ గౌరవింపుము.* జీవితము నిట్లు సంస్కరించుకొని నిరంతరభావపూర్ణుఁడవై హరినామము సేయుము. ఇట్లొనర్చితివేనిఁ గృష్ణానుగ్రహముచే విశుద్ధప్రేమలాభము నొందుదువు. ధర్మము, అర్థము, కామము, మోక్షమును నీ నాల్గును దాసులవలె నిన్ను సదా కొలుచుచుండును.† కామలేశమేదైన నీహృదయమున డాఁగియున్నచో దానింగూర్చి యతిదీనవృత్తి నవలంబించి గర్హాపూర్వకముగ దానిని స్వీకరించియే నిష్కపట హరిభజనము సేయుచుండుము. కొలఁది దినములలో భగవంతుఁడు నీహృదయమునఁ బ్రవేశించి దానినిఁ గామరహితమొనర్చుచు నీప్రేమను ననుగ్రహపూర్వకముగ స్వీకరించును.‡ శ్రీమన్మహాప్రభుని యుపదేశములందు, "నామరుచి—జీవదయ" యను నీరెండును ఎవనియం దెంతవఱకుద్యోతిత మగుచుండునో,

---

* తృణాదపి సునీచేన తరోరపి సహిష్ణునా
అమానినా మానదేన కీర్తనీయస్సదా హరిః.

శ్రీశిక్షాష్టకమ్.

† భక్తిస్త్వయి స్థిరతరా భగవన్ యదిస్యా
ద్దైవేన నః ఫలితదివ్యకిశోరవేషః
ముక్తిస్స్వయం ముకుళితాంజలి సేవతేఽస్మాన్
ధర్మార్థకామగతయస్సమయప్రతీక్షాః.

శ్రీకృష్ణకర్ణామృతమ్.

‡ శృణ్వతాం స్వకథాః కృష్ణః పుణ్యశ్రవణకీర్తనః
హృద్యన్తస్థో హ్యభద్రాణి విధునోతి సుహృత్సతామ్.

భా. 1.2.18.

అతఁ డంతవట్టు వైష్ణవుఁడు.* ఇతరసద్గుణ సంపాదనమునకై యతఁడు పాటుపడ నవసరమే లేదు. భక్తజనములందు సకల సద్గుణములును దమంతటఁదామే యుద్భవమొందును.† భక్తగణము స్వభావసిద్ధముగ శ్రేయాచరణమునందే సదా ఆనందలాభము నొందుచుండుదురు.‡ కృష్ణదాసుఁడయ్యెనేని సేవకుఁ డునా మఱల దుఃఖములనుగాని, క్లేశములనుగాని, యనుభవింపఁడు.§ గురువును, ఆత్మవర్గమును ఏ యే సమయములందు సంగయోగ్యులో తద్విషయ మందు భక్తుఁ డతి జాగరూకుఁడై యుండు టావశ్యకము.¶ భావుక భక్తుని

---

* సోఽభివ్రజ్యాచలాం భక్తిం, తస్మిన్నేవాఖిలాత్మని
తద్భక్తేషు చ సౌహార్దం, భూతేషు చ దయాం పరాం.

భా. 10.41.51.

† యస్యాస్తి భక్తిర్భగవత్యకించనా, సర్వైర్గుణైస్తత్ర సమాసతే సురాః
హరావభక్తస్య కుతో మహద్గుణా మనోరథేనాసతి ధావతో బహిః.

భా. 5.18.12.

‡ ఏతావజ్జన్మ సాఫల్యం, దేహినామిహ దేహిషు
ప్రాణైరర్థైర్ధియా వాచా, శ్రేయ ఆచరణం సదా.

భా. 10.22.40.

§ తావద్రాగాదయః స్తేనాస్తావత్కారాగృహం గృహం
తావన్మోహోఽంఘ్రినిగళో, యావత్కృష్ణ న తే జనాః.

భా. 10.14.36.

¶ గురుర్న స స్యాత్స్వజనో న స స్యాత్పితా న స స్యాజ్జననీ న సా స్యాత్
దైవం న తత్స్యాన్న పతిశ్చ స స్యాన్న మోచయేద్యః సముపేతమృత్యుమ్.

భా. 5.5.18.

శారీరా మానసా దివ్యా వైయాసే యే చ మానుషాః
భౌతికాశ్చ కథం క్లేశా బాధేరన్ హరి సంశ్రయాన్.

భా. 3.22.37.

జీవన మత్యంత పవిత్రమైనది. వాని 'రుచి' సర్వదా విశుద్ధముగనే యుండును.*

—సాధ్యసాధన తత్త్వములు.—

ఈ సమస్తోపదేశ సారమును శ్రీమన్మహాప్రభువు శ్రీరఘునాథదాస గోస్వామికి సంక్షేపముగ నిట్లు సెలవిచ్చిరి.—

" నగుచు శ్రీమహాప్రభువనియెను రఘు ♦ నాథునితో నిట్లు.
ఇంక నీకుపదేష్టగ స్వరూపునే ♦ నిచ్చియుంటి నిద శ్రీగి
వానివద్ద నేర్వుము సాధనత ♦ త్త్వంబు సాధ్య తత్త్వంబు
నే నెఱుంగనివి గలవెన్నియు మఱి ♦ తా నెఱుంగు సర్వంబు
ఐన నీకు శ్రద్ధగలదేని నా ♦ యాజ్ఞావచనములందు
ఈ నా వాక్యములను భావించుట ♦ యు నీ కగును బసందు:—
వినకుండుట గ్రామ్యకథల గ్రామ్య వ ♦ చనములు పలుకకయుంటు
తినకుంట సుఖాద్యముల సువస్త్రము ♦ లను దా ధరింపకుంట
మానదుఁడగుచు నమానియగుచు నా ♦ మమెప్పుడు సేయుచునుంట
మానసమున వ్రజయోగ్య 'యుగళ' సే ♦ వానిరతుండగుచుంట
ఇవి చెప్పితి సంక్షేపముగా మఱి ♦ యిదియే యుపదేశముగ
వివరించు స్వరూపుఁడు నీకన్నియు ♦ వినుమట సవిశేషముగ.

ఈవిధముగ శ్రీమన్మహాప్రభువు దాసగోస్వామికి సర్వకాలభజన ప్రణాళికూడ రహస్యముగ నుపదేశించెను. శ్రీస్వరూపునివలన మనకు సంప్రాప్తించిన యీసమగ్రోపదేశ మీగ్రంథమున వేఱొకచోట వివరింప

---

* అర్థేంద్రియారామ సగోష్ఠ్య తృష్ణయా,
తత్సమ్మతానామ పరిగ్రహేణచ,
వివిక్తరుచ్యా పరితోష ఆత్మని
వినా హరేర్గుణ పీయూష పానాత్.

భా. 4.22.23.

బడినది. దానిం గ్రహింపుట కధికారము సంపాదించుటకు భక్తగణము ప్రయత్నింతురుగాక.

నిర్బంధినీమతి.

భావభక్తిస్వరూపము నుద్దేశించి యేబుద్ధిచే నుత్తమమును, ఏకాంతమును, వగు శుద్ధభక్త్యనుశీలనము సేయఁబడుచున్నదో, అట్టి ప్రేమభక్తిస్వరూపము నుద్దేశించి యేబుద్ధిచే భావభక్తి నిర్బంధానుశీలనము సేయఁబడుచున్నదో, ఆబుద్ధినే నిర్బంధినీమతి యని చెప్పుదురు. ఇట్టి నిర్బంధినీమతి కలిగెనేని భక్తి యతి శీఘ్రముగ సిద్ధించును. దీనికే యుపయుక్త యత్నాగ్రహమని మఱియొక పేరు గలదు. సాధకగణము మున్ముందుగ నీ నిర్బంధినీమతినే యాశ్రయింపవలెను. యత్నాగ్రహమును విడనాడి యీ విషయమం దుపేక్ష సహించుట యుక్తముకాదు.

గౌ ణ వి ధి వి చా ర ము.

ద్వితీయ వృష్టి—ప్రథమ ధార.

గౌ ణ వి ధి వి భా గ ము.

శ్లో. వాచా నిర్మలయా సుధా
మధుర యాయాంనాథ! శిక్షామదా
స్త్రాం స్వప్నేఽపి న సంస్మరా
మ్యహమహం భావావృతో నిస్త్రపః
ఇత్యాగశ్శత శాలినం
పునరపి స్వీయేషుమాం బిభ్రత
స్త్వత్తో నాస్తి దయానిధి
ర్యదుపతే మత్తో న మత్తోఽపగః.

భక్తియే ముఖ్యాభిధేయము, కర్మ జ్ఞానములు గౌణాభిధేయములు.

ఏభక్తి జీవుని కుపేయ రూపముగ ప్రేమను సంఘటించుటకై యేశాస్త్ర శాస్త్ర నిర్దిష్టోపాయమును ఆ శాస్త్రాభిధేయ మనఁబడుచున్నదో, అయ్యది ప్రథమవృష్టియందే నిరూపింపఁబడినది. కర్మగాని, జ్ఞానముగాని ముఖ్య (సాక్షాద) భిధేయములు కావను విషయముగూడ విచారింపఁబడినది. కాని కర్మజ్ఞానములచేఁ గొంత ప్రయోజనము లేకపోలేదు. ఏమన, నివి రెండును గౌణోపాయములుగను, శ్రవణాది ముఖ్య విధులు ముఖ్యోపాయములుగను

చెప్పఁబడుచున్నది. గౌణముక్తైనను బద్ధుఁడగు జీవుని విషయమున జ్ఞానకర్మలభిధేయములుగనే పేర్కొనఁబడినవి. *

జ్ఞానకర్మలు గౌణాభిధేయములు; భక్తి ముఖ్యాభిధేయము. జ్ఞానకర్మలు భక్తి సాధనమున నుపాయములు; భక్తి ప్రేమ సాధనమున నుపాయము. ఈవిషయమంతయుఁ గ్రమ క్రమముగ విచారింపఁబడును. శరీరమును, మానసమును, సమాజమును, భక్తికనుకూలించునట్టి వ్యవస్థా పరిణతి నొందుటను జ్ఞానకర్మలు తోడ్పడునేని సర్వదా జ్ఞానకర్మల కభిధేయత్వము సిద్ధించుచున్నది. అట్లు కానిచో వీనికి బహిర్ముఖతాదోషము సంభవించును. అందువలననే యీరెంటిని గూర్చిన విశేష నింద శాస్త్రములందు మనము వినుచున్నారము.

గౌణవిధిని మొదట నేను యుక్తిగ విస్తరించి తదుపరియాల సిద్ధాంతముగ ముఖ్యవిధిని వివరింతును.

జన నిష్ఠా విధి, సమాజ నిష్ఠా విధి, పరలోక నిష్ఠా విధి యని గౌణ విధి మూఁడు విధములు. వీనిలో జన నిష్ఠావిధి (1) శరీర నిష్ఠా విధి, (2) మనోనిష్ఠా విధి యని మరల రెండువిధములు.

శరీర నిష్ఠా విధి.

మానవ శరీరము బలిష్ఠమైనచో సుఖజీవనము సేయవచ్చునను సత్సిద్ధాంతములో నే యే వ్యవస్థలు కల్పింపఁబడినవో తద్వ్యవస్థా సముదాయమునకుఁ జేరు శరీర నిష్ఠా విధి. † మిత పానము, మిత భోజనము, మిత నిద్ర, వ్యాయామము మున్నగు నే గొ

---

* యోగాస్త్రయో మయా ప్రోక్తా, నృణాం శ్రేయోవిధిత్సయా
జ్ఞానం కర్మ చ భక్తిశ్చ నోపాయోఽన్యోఽస్తి కుత్రచిత్.
భా. 11.20.6.

† నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంతమనశ్నతః
న చాతి స్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున !
యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు
యుక్త స్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా

విధులు కలవో యనియును, అటులే శరీరము రోగగ్రస్తమైనపుడుఁ దన్నివారణార్థ మాయుర్వేదశాస్త్రమున నెట్టి చికిత్సా ప్రకరణములు గలవో యని యును, దీని శరీర నిష్ఠావిధిగఁ జెప్పఁబడుచున్నది. శరీర నిష్ఠావిధిని జక్కఁగఁ బరిపాలింపనిచో మానవకోటి జీవయాత్ర సుఖముగ నిర్వహింపఁజాలదు. మనోనిష్ఠా విధిని జక్కఁగఁ బరిపాలింపనిచో మనస్సునకుఁ గల యుపలబ్ధి శక్తి (Perception), ధారణాశక్తి (Retention), కల్పనాశక్తి (Conception). విభావనాశక్తి (Imagination), వివేచనాశక్తి (Power of Judgement) మున్నగునవి చక్కఁగఁ బెంపొంది తమ తమ కార్యములను లెస్సగ నిర్వహింపుటయందు సమర్థములై యుండవు. విజ్ఞానము, శిల్పము మున్నగునవి యభివృద్ధి నొందఁజాలవు. మనస్సునఁ దాపరించియున్న కుసంస్కార రూపమగు తమము విగళితము కాదు. విషయసంబంధమగు శుద్ధ జ్ఞానమెంతమాత్రమును లభింపదు. బుద్ధిని లౌకికచింతనుండి తొలఁగించి పరమేశ్వర చింతనమందుఁ బ్రవేశపెట్టుట కవకాశము లేదు. చివరకుఁ బాపచింతనములును, నిరీశ్వర భావమును సర్వదా మనస్సు నావరించి మానవునిఁ బశుప్రాయునిగ నొనర్చును. కావున జన నిష్ఠా విధి మానవజీవితమును ఫలవంతముగ నొనర్చుటయందు మిగులఁ బ్రయోజనీయముగనున్నది.

మనోనిష్ఠ.

మానవగణము సమాజబద్ధముగ నివసించు స్వభావము గలది. కావున సమాజము సుస్థిరస్థితికిఁ దెచ్చుటకును, బాహుళ్యముగ నొనర్చుటకును, సమాజ నిష్ఠావిధులు కల్పింపఁబడినవి. సమాజ నిష్ఠా విధులన్నిటిలో

సమాజ నిష్ఠా విధి.

యదా వినియతం చిత్తమాత్మన్యేవావతిష్ఠతే
నిస్పృహస్సర్వకామేభ్యో యుక్త ఇత్యుచ్యతే తదా
సర్వభూతస్థమాత్మానం సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః

గీ. 6-16 to 18 & 29.

వివాహమనునది యుత్కృష్టవిధి. మానవసమాజమునందు వివాహవిధియే లేకుండె నచో సమాజము తగినంత యున్నతస్థితికి రాజాలదు. * కొన్ని కొన్ని దేశ ములయందు మొదట వివాహవిధి లేకుండుటచే నప్పటి మానవగణము స్వేచ్ఛావిహార మొనర్చుచుఁ బశువులమాదిరి వర్తించుచుండిరి. కాని కొంత కాలమున కాదేశములయం దనేక సామాజికోన్నతములు సంభవించుట వలన వివాహవిధి వారలచే నవలంబింపఁబడెను. యథేచ్ఛావర్తనము విడిచి యొక్కొక్క పురుషుఁ డొక్కొక్క స్త్రీని బరమేశ్వర సాక్షిగను, సర్వ జన సమ్మతముగను, వరించుటచే సంసారయాత్రకుఁ బునాది యేర్పడుచున్నది. ఈవరణమునకే వివాహమని పేరు. సంతానము గలిగినచో వారలను జక్కఁగఁ బరిపాలించియును, విద్యాధికము వారల కొసంగియును, సుఖజీవనోపా యము వారలకుఁ దల్లిదండ్రులు కల్పించుచున్నారు. సంసారమందుఁ బ్రవ ర్తించుచున్న మానవులందఱు నన్నదమ్ములవలెఁ గలసిమెలసియుండుటచేతను, బరుల కష్టములకుఁ దోడ్పడుచుండుటచేతను, న్యాయమార్గమున ధర్మసంపాద మొనర్చుచు జీవనము గడపుచుండుటచేతను, సర్వదా సత్యపాలనము, నసత్య వర్జనము నొనర్చుచుండుటచేతను, సంఘాభ్యున్నతిని విధిబద్ధ మొనర్చు చున్నారు. సమాజనిష్ఠయందుఁ బ్రవర్తించుట మానవజాతియొక్క ప్రధాన ధర్మము. ఈ ధర్మము సర్వదేశములయందును, సర్వకాలములయందును, ద్యోతకమగుచు నేయున్నది. ఏదేశపు మానవగణమునందు సామాజికోన్నతియు, సభ్యత్వమును, సమృద్ధముగఁ గనఁబడుచున్నదో, ఆదేశమునందలి సమాజ నిష్ఠావిధి యత్యంత పరిపక్వముగను, బద్ధమూలముగను, నున్నదని తెలియ నగును. జాతులన్నిటిలో నార్యజాతియొక్క సామాజికోన్నతియు, సభ్యత్వ మును సర్వోత్తమములనుట సర్వవాదిసమ్మతము. ఈ యార్యజాతియందుఁ గల శాఖోపశాఖలలో భారతీయులనఁబడు నార్యశాఖయందు విద్యయు,

* నగృహం గృహమిత్యాహు ర్గృహిణీ గృహముచ్యతే
తయాహి సహితః సర్వాన్ పురుషార్థాన్ సమశ్నుతే.

ఇతిస్మృతిః.

బుద్ధియు, సమాజమును, అధికతరోన్నతి వహించియున్నవి. ఇది యెందఱు నంగీకరించిన విషయమే కదా? కాని యీ యార్యశాఖ నేఁటికి వృద్ధావస్థ నొంది బలహీనమయ్యెను. అయినను, ఇంతమాత్రమున దాని సామాజిక గౌరవమునకు నెంతయుఁ గొఱంతగలుగుటలేదు. అర్వాచీనులలోఁ గొందఱు భారతీయుల యౌన్నత్యముఁ గూర్చియు, సభ్యత్వము గూర్చియుఁ, ఘృణీకార భావముతోఁ బ్రశంసించినను, భారతీయులకు వాస్తవముగ నెట్టిన్యూనతయు నందువలనఁ గలుగనేరదు. భారతీయార్యశాఖయందు సమాజ నిష్ఠా విధి యెంతటి యుచ్చావస్థ ప్రాప్తించెనో తద్విషయము వైదిక ధర్మశాస్త్రములు చదివినవారికి మాత్రమే తెలియఁగలదు. వాస్తవముగ మన ఋషుల నాఁటనే సమాజ నిష్ఠా విధి భారతీయార్య శాఖయందుఁ బరాకాష్ఠ నొందినది. ఈ విషయము సమస్త సభ్యోదయులకును, వైజ్ఞానికులకును, గూడ సంగీకారవిషయమే. వారును సమాజ నిష్ఠావిధిని వైజ్ఞానిక విచారక్రమమున రెండుభాగములుగ విభజించి వానికి 'వర్ణ విధి', 'ఆశ్రమ విధి', యని పేరిడిరి.* సమాజ నిష్ఠగల మానవుల యవస్థ స్వభావమనియు, నవస్థానమనియు రెండువిధములు. జన నిష్ఠాధర్మమునుండి స్వభావమును, సమాజ నిష్ఠాధర్మమునుండి యవస్థానమును, ఏర్పడుచున్నవి. సమాజ బద్ధుఁడగుటచే మానవుని జన నిష్ఠాధర్మమునకు లోపము గలుగదు. సరేకదా సమాజసంబంధ క్రమమున నభ్యుదయ పుష్టిఁ జెందును. మానవుని స్వభావక్రమమున వర్ణవిధియు, నవస్థానక్రమమున నాశ్రమవిధియు వ్యవస్థాపితము లయ్యెను. మానవుని శారీరికములును, మానసికములును నగు వృత్తులన్నియు ననుశీలనక్రమమునఁ బెంపొందుటచేఁ గ్రమముగ నొకస్థాయీ అవస్థ ప్రాప్తించును. అట్టి యవస్థయందే ప్రవృత్తి

---

* యస్త్వయాభిహితః పూర్వం ధర్మస్త్వద్భక్తిలక్షణః
వర్ణాశ్రమాచారవతాం సర్వేషాం ద్విపదామపి.

భా. 11.17.1.

యుత్తరములగు నన్ని సత్పురుషులపై బ్రభుత్వమిం
చునో, ఆప్రవృత్తియే యామానవుని స్వభావమని
చెప్పఁబడును. ఆస్వభావము బ్రహ్మస్వభావ
మనియు, క్షత్రియస్వభావమనియు, వైశ్యస్వభావ
మనియు, శూద్ర స్వభావమనియు, నాలుగువిధములు. మానవుని యుత్కృష్ట
ప్రవృత్తిక్రమమునఁ బైఁజెప్పిన నాలుగువిధములగు స్వభావములును గలుగు
చున్నవి. నికృష్టప్రవృత్తిక్రమమున నంత్యజస్వభా
వము గలుగుచున్నది. అంత్యజ స్వభావమునకు
స్వభావ కార్యకర్మమింది చేయొందు విధిలేదు. *

వర్ణవిధియు, నాశ్రమ విధియు.

స్వభావము నాలుగు విధములు.

జన్మమెత్తినది మొదలు ప్రజలప్రవృత్తి యుద
యించు నంతవఱకు మానవునికి సంసర్గమూలకముగను, అనుశీలన మూలకము
గను, దత్ప్రవృత్తి మొదట బీజముగనుండి, వెనుక సంకురముగను, అవల
వృక్షముగను, బరిణమించి క్రమక్రమముగ నభివృద్ధినొందును. స్వభావో
త్పత్తి పూర్వకర్మానుసారముగ నగుచుండునని శాస్త్రకారులుగూడ లిఖించి
యున్నారు. ఏవంశమున నెవరుజన్మింతురో ఆవంశస్వభావమే వైశవగా
అయియుండియు వారికి సంసర్గజనితస్వభావమై యుప్పొదవుచుండును. తదుపరి
విద్యావిశేషముచేతను, అనుశీలనానుసారముగను, అపుగ సంస్కారక్రమమునను,
దత్స్వభావము కొంతయున్నతిఁ జెందుటయో, లేక, యవనతినందుటయో
సంభవించును. ఇది స్వభావసిద్ధనియమము. శూద్ర స్వభావముగల జనకుని
శూద్రస్వభావ సంతానమును, బ్రహ్మస్వభావముగల మానవునకు బ్రహ్మ
స్వభావసంతానమును నవశ్యముగ నుత్పన్నమగును. కాని యీవిధినియ
సర్వత్ర చెల్లుననుట సమంజసముకాదు. ఇందువలననే శాస్త్రకారులు

* అశౌచమనృతం స్తేయం నాస్తిక్యం శుష్కవిగ్రహః
కామః క్రోధశ్చ తర్షశ్చ స్వభావోఽన్త్యవసాయినాం.
భా. 11.17.20.

స్వభావ నిరూపణపూర్వకముగ వర్ణనిర్ణయమొనరించుచు ఋషిప్రాయముతో సంస్కారవిధిని స్థాపించియుండిరి. కాని యీసంస్కారవిధి కాలక్రమమునఁ దాఱుమాఱయ్యెను. వర్ణనిర్ణాయకమగు నాసంస్కారవిధి గాను రానుత్పన్నమగుటచే దేశమున కవనతి సంభవించెను.* వర్ణవిధియే శాశ్వతమగు సామాజిక ధర్మమనుటలో నెట్టి సందేహమును లేదు.

వైజ్ఞానికపద్ధతిచే నవస్థానములు (1) బ్రహ్మచర్యము (2) గార్హస్థ్యము (3) వానప్రస్థము (4) సన్యాసము అని నాలుగవస్థానములు. నాలుగు విధములు.

వివాహమునకుఁ బూర్వమెవఁడు విద్యాభ్యాసమును, దేశభ్రమణమును సేయుచుండునో, అతఁడు బ్రహ్మచారి.

ఎవఁడు వివాహాది సంసారమందుఁ బ్రవర్తింపుచుండునో, అతఁడు గృహస్థుఁడు.

వయస్సు ముదురుటచే నెవఁడు లౌకికవిషయములనుండి విరమించి నిర్జనస్థలమున నివాసమొనర్చునో, అతఁడు వానప్రస్థుఁడు.

ఎవఁడు సంసారమునందలి సమస్తబంధములను త్రెంచివైచి స్వేచ్ఛావిహారమొనరించుచుండునో, అతఁడు సన్యాసి.

సకలవర్ణములకును, సకలాశ్రమములకును గల సంబంధము విచారించుటచే నేధర్మము స్థాపింపఁబడుచున్నదో, ఆధర్మమునకు వర్ణాశ్రమ ధర్మమని పేరు. ఈవర్ణాశ్రమధర్మమే భారతీయార్యశాఖయొక్క సామాజికవిధి. ఇట్టివిధి యేదేశమందు లేదో, ఆదేశము సుసభ్యదేశమని చెప్పుటకువలను పడదు. ఈవిషయమిచ్చట సంక్షేపముగ మాత్రము విచారింపఁబడినది. తృతీయధారయందిది విపులముగ విచారింపఁబడును.

---

* యస్య యల్లక్షణం ప్రోక్తం పుంసో వర్ణాభివ్యంజకం
యదన్యత్రాపి దృశ్యేత తత్తేనైవ వినిర్దిశేత్.

భా, 7.11.35.

ద్వితీయసృష్టి—ద్వితీయధార.

పుణ్యకర్మము.

శ్లో. ౧. గోపాలాజిర కర్దమే విహ
రసే విప్రాధ్వరే లజ్జసే
బ్రూషే గోకులహుంకృతై
స్తుతిశతైర్మౌనం విధత్సే విదాం
దాస్యం గోకులపుంశ్చలీషు
కురుషే స్వామ్యం న దాంతాత్మసు
జ్ఞాతం కృష్ణ! తవాంఘ్రి పల్లవ
యుగం ప్రేమాచలం మంజులమ్.

పారలౌకికనిష్ఠావిధిగ్రంథమున మానవుని కర్మ ననుసరించి పరలోక సంబంధమగు ఫలనిర్ధారము చేయఁబడుచున్నది.

పాపపుణ్యములు. సమాజాపేక్షితమగు సత్కార్యాచరణ మొనరించుచుండు నతఁడు మరణానంతరము స్వర్గమునకుఁ బోవును. అసత్కార్యమొనర్చునతఁడు నరకమనుభవించును. సత్కార్యముఁ బుణ్యకర్మమనియు, అసత్కార్యముఁ బాపకర్మమనియు, నామాంతరములు. పుణ్యము నార్జించుటకగు విధులన్నియును, పాపనివారణమునకగు నియమములన్నియు సేకృతమైనచో నద్దానినిఁ బరలోక నిష్ఠావిధియని చెప్పుచున్నారు. సత్కార్యములనియు, వర్ణాశ్రమగతధర్మములనియు వక్కాణింపఁబడునవి తదనుష్ఠాతల యధికారభేదమునుబట్టి తామసరాజససాత్త్విక శ్రద్ధాభేదములతో నొప్పుచుండును. ఆశ్రద్ధ ప్రవృత్తిపరమనియు, నివృత్తిపర

అధికార భేదమును బట్టి కర్మవిధి.

మనియు, రెండువిధములు. ప్రవృత్తిపరముగ శ్రద్ధను కనిష్ఠాధికారు లవలంబింతురు. మధ్యమాధికారులు ప్రవృత్తినివృత్త్యు (ఉభయా) త్మకముగ శ్రద్ధ నవలంబింతురు. ఉత్తమాధికారులు కేవల నివృత్తిపరముగ శ్రద్ధ నవలంబింతురు.* బహుదేవతా పూజావిధి ప్రవర్తింపుచున్నచోటం దద్విధికి సంబంధించిన సమస్తకర్మములతోం గేవల భగవత్పూజనము సల్పుట సాత్త్వికజనులకు విధియైయున్నది. ఇంద్రియతృప్తిరూపముగు భోగము భగవద్భక్తులకొఱకు నుద్దేశింపఁబడినది కాదు. ఏకర్మముల నాచరింపుటచే వారల కప్రాకృతలాభముగల్గునో తత్కర్మాచరణమందే వారు ప్రవర్తింపవలయును.† కర్మకే జీవనయాత్రయని మఱియొకపేరు. తత్త్వజ్ఞానులౌ సర్పవలసిన కర్మలవిషయము నిర్ధారణసేయుచు భక్త్యనుకూలముగు కర్మలుమాత్రమే కర్తవ్యములనియు, భక్తికిం బ్రతికూలించు కర్మ

* త్రివిధా భవతి శ్రద్ధా దేహినాం సా స్వభావజా
సాత్త్వికీ రాజసీ చైవ తామసీ చేతి తాం శృణు.
యజంతే సాత్త్వికా దేవాన్ యక్షరక్షాంసి రాజసాః
ప్రేతాన్ భూతగణాంశ్చాన్యే యజంతే తామసా జనాః.

గీ. 17-2, 4.

అస్మింల్లోకే వర్తమానః స్వధర్మస్థోఽనఘః శుచిః
జ్ఞానం విశుద్ధ మాప్నోతి మద్భక్తిం వా యదృచ్ఛయా.

భా. 11.20.11.

† నజాతు కామః కామానాముపభోగేన శామ్యతి
హవిషాకృష్ణవర్త్మేవ భూయ ఏవాభివర్ధతే.

భా. 9-19-14.

కుర్యాత్సర్వాణి కర్మాణి మదర్థం శనకైః స్మరన్
మయ్యర్పిత మనశ్చిత్తో మద్ధర్మాత్మ మనోరతిః.

భా. 11-29-9.

లత్యంత శ్లాఘ్యములనియు, భగవానుఁడగు శ్రీకృష్ణుఁడు శ్రీ భగవద్గీతయందు స్థిరపరచెను.*

స్వరూపగత, స్వభావగత పుణ్యములు.

నేను యథాగతములగు పుణ్యపాపములను సంక్షేపముగ వివరించి విచారింపుదును. వానిని వైజ్ఞానిక రూపమున విభజింపుట చాల కష్టము. ఒకానొక ఋషి పుణ్యపాపములను శారీరకములు, మానసికములు, సామాజికములు, ఆధ్యాత్మికములనుచు నాలుగు విధములుగ విభజించెను. మఱియొకఁడు వానినే కాయికములు, వాచికములు, మానసికములనుచుఁ ద్రివిధముగ విభజించెను. ఇంకొకఁడు వానినే కాయికములు, ఐంద్రియకములు, అంతఃకరణికములనుచు మూఁడు విధములుగఁ జెప్పెను. కాని మనమీ విషయ మాలోచించినపుడు పైనఁజెప్పిన విభాగము లెవ్వియును సర్వాంగసుందరములు కావని మనకుఁ దేటపడ గలదు. నేను పుణ్యకర్మలను స్వరూపగతములు, సంబంధగతములనుచు రెండుగ విభజించుచున్నాను. న్యాయ్యము, దయ, సత్యము, పవిత్రత, మైత్రి, ఆర్జవము, ప్రీతి మున్నగునవి స్వరూపగత పుణ్యకర్మములు. ఈ పుణ్యకర్మములన్నియు జీవస్వరూపము నాశ్రయించి సర్వకాలములయందును తత్స్వరూపాలంకారములుగ నుండుటచే వీనిని స్వరూపగత పుణ్య

* నహి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్
కార్యతే హ్యవశః కర్మ సర్వః ప్రకృతిజైర్గుణైః
గీ. 3.5.

కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యంచ వికర్మణః
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః.
గీ. 4.17.

కర్మ ణ్యకర్మయః పశ్యేదకర్మణిచ కర్మయః
సబుద్ధిమాన్ మనుష్యేషు సయుక్తః కృత్స్నకర్మకృత్.
గీ. 4.18.

కర్మములుగఁ జెప్పుచున్నారు. బద్ధావస్థయం దీకర్మ లౌకిక పుణ్యములై "పుణ్య" ములని వ్యవహరింపఁబడుచున్నవి. ఇది గాక లిక్త్యుక్త సమస్త కర్మములును జీవుని బద్ధ బంధకర్తిచే నుత్పన్నములగుటను వానిని సంబంధగత పుణ్యములని చెప్పుచున్నారు. నిర్బద్ధావస్థయందు వీని ప్రయోజనములేదు. పాపమెన్నఁడును జీవునికి స్వరూపగత కర్తవ్యము గాదు. బద్ధావస్థయం దది జీవుని నాశ్రయించును. స్వరూపగతపుణ్యములకు విరోధములగు నే పాపములు గలవో వానిని స్వరూపగత విరోధి పాపములని చెప్పఁబడును. ద్వేషము, అన్యాయము, అసత్యము, చిత్తక్రోధము, నిష్ఠురత, క్రూరత, లాంపట్యమునునవి కొన్ని స్వరూప విరోధి పాపములు. ఇతరములగు సమస్తపాపములును, జీవసంబంధిక పుణ్యవిరోధములే. మిగుల సంక్షేపముగ నేను పాపపుణ్యవిచారము సేయుదునని చెప్పుటచే నాయా కర్మల స్వరూప సంబంధ విభాగము నిరూపింపలేదు. దానిని దిగ్దర్శనముగ మాత్రము చూపించి దానిని గుఱించి యుక్తించుకొనుటయే లిఖించితిని. నా సూచించిన దానిఁబట్టి పాఠక మహాశయుఁడు కొంచెము పరిశ్రమ మొనరించినచోఁ దద్విభాగము నాయాసముగఁ జేయఁగలిగి యుండును.

మిక్కిలి ప్రధానములగు పుణ్యకర్మములు పది విధములు:—

పుణ్య శ్రేణీ విభాగము.

(1) పరోపకారము (2) గురుజన సేవనము (3) దానము (4) ఆతిథ్యము (5) పాతివ్రత్యము (6) మహోత్సవము (7) వ్రతము (8) పశుపాలనము (9) జగద్వృద్ధి (10) న్యాయాచరణము.

I. వీనిలోఁ బరోపకారము (i) పరకష్టనివారణము (ii) పరోన్నతి సాధనము నని రెండువిధములు.

వీఁడు నావాఁడనియు, వీఁడు పైవాఁడనియు వివేచనము సేయకుండ

ద్వివిధ పరోపకారము.

సర్వజనులకును యథా సాధ్యముగ నుపకారమొనర్చుటయందు మానవుఁడు ప్రవర్తింపవలెను. లోకమునందలి సకల విధములగు కష్టములు తనకుఁ బ్రాప్తించినపుడెట్లుండునో, అట్లే యిత

రులకుఁగూడ నుండునని తెలిసికొనవలెను. తనకేదైన కష్టము సంభవించి నపుడు తన్నివారణార్థ మితరు లెవ్వరైనఁ దనకొఱకుఁ బాటుపడవలెనని తాను స్వాభావికముగఁ గోరుచుండును. అట్లే తనవంటి పరులకుఁ గూడఁ గష్టములు కలిగినపుడుండునని యెఱిఁగి తాను వారలకొఱకుఁ బాటుపడి వారల కష్టములను నివారింపు టుచితము. స్వార్థపరత్వ మీకార్యమునకు వ్యాఘాతము గలిగించునని తెలిసికొని దానిని సాధ్యమగునంత వఱకుఁ బాఱఁదోలి పట్టుదలగఁ బరోపకారమునకై ప్రయత్నింపుటావశ్యకము. శారీరకములు, మానసికములు, సామాజికములు, ఆధ్యాత్మికములు నను చతుర్విధకష్టములును ఇతరులకుఁ గలిగినపుడు వానిని నివారింపఁ దలఁపవలెను.

(i) పీడ, క్షుత్తు మున్నగునవి శారీరక కష్టములు.

(ii) దుశ్చింత, [illegible], శోకము, భయము మున్నగునవి మానసిక కష్టములు.

(iii) సంసారము చేయుటకు సమర్థత లేకుండుటయు, కలిగిన సంతానమునకు విద్యాభ్యాసమును, వివాహమును సరిగ్గ చేయఁజాలమియు, వృత్తివ్యాప్తులను సంపాదింపుటకు వలయు ద్రవ్యముగాని, సాధనములుగాని లేకుండుటయు, మున్నగునవి సామాజిక కష్టములు.

(iv) సంశయము, నాస్తికత, పాపస్పృహ మున్నగునవి ఆధ్యాత్మిక కష్టములు.

పరుల కష్టముల నివారించు టెంత యుచితమో, పరుల యున్నతికిఁ బాటుపడు టంతయావశ్యకము. అర్థమొసఁగి గాని, శరీరకష్టము చేసి గాని, యుపదేశ మూలకముగఁ గాని, తన యాప్తులచే సాయము చేయించి గాని, యితరులకు శారీరక మానసిక సామాజికాధ్యాత్మికోన్నతి నమకూర్చుట ప్రతిమానవునికిని కర్తవ్యము.

II. గురుజన సేవనము మూఁడు విధములు.

—త్రివిధ గురుజన సేవనము.—

(1) మాతాపితలను పాలింపుటయు, సేవింపుటయు,

(2) ఉపదేశకులను పాలింపుటయు, సేవింపుటయు,

(3) గురుజనులనందఱను సన్మానింపుటయు, సేవింపుటయును.

తల్లిదండ్రులయాజ్ఞలను బరిపాలింపుటయును, వారలను యథాసాధ్యముగ సేవింపుటయు, సంతతికిఁ బ్రధాన కర్తవ్యములు. శైశవకాలమున మనము నిరాశ్రితులము, నసమర్థులమైయుండ మనల నెవ్వరు తమ ప్రాణభంగమునైన జూడకుండ రక్షించి పరిపాలించిరో, అట్టి తలిదండ్రులను దాము సమర్థులై యుండుకాలమునం దన్నివిధములచేతను సేవింపు టుచితము. ఇందువిషయమై విశేషముగఁ జెప్పుట యనావశ్యకము. బాల్యమునుండియు నెవరు మనకు విద్యయు, సదుపదేశమును, ననుగ్రహించిరో, అట్టివారిని పాలింపుటయు, సేవింపుటయు నుచితము.

పరమార్థమంత్రోపదేశమును, బరమార్థజ్ఞానోపదేశమును, మనకెవఁ డనుగ్రహించెనో, అట్టి యుపదేష్ట యందఱికంటె నధిక గణనీయుఁడును సేవ్యుఁడును. *

---

* అసంకల్పాజ్జయేత్కామం క్రోధం కామవివర్జనాత్
అర్థానర్థేక్షయా లోభం భయం తత్త్వావమర్శనాత్
ఆన్వీక్షిక్యా శోకమోహౌ దంభం మహదుపాసయా
యోగాంతరాయాన్మౌనేన హింసాం కాయాద్యనీహయా
కృపయా భూతజం దుఃఖం దైవం జహ్యాత్సమాధినా
ఆత్మజం యోగవీర్యేణ నిద్రాం సత్త్వనిషేవయా
రజస్తమశ్చ సత్త్వేన సత్త్వం చోపశమేన చ
ఏతత్సర్వం గురౌ భక్త్యా పురుషో హ్యంజసా జయేత్
యస్య సాక్షాద్భగవతి జ్ఞానదీపప్రదే గురౌ

సంపర్కముచేత నెవరు మనకుఁ బెద్దలో, వయస్సుచేతను, జ్ఞానము చేతను ఎవరు శ్రేష్ఠులో, అట్టివారలు గురుజనులు. వారిని సన్మానించుటయు, సమయమును బట్టి వారి గోగడి పరిచర్య సేయుటయును, యుక్తము. గురుజను లేదే నొకయన్యాయకార్యమునేయు నాజ్ఞాపించిన నదిచేసి తీరవలెననుట కాదుగాని వారలట్టు లాజ్ఞాపించి నందులకుఁ బరుషములును, నవమానసూచకములును నగు వాక్యములచేతను, వర్తనముచేతను వారల యెడల మనము దురాగ్రహము చూపరాదు. తియ్యని మాటలచేతను, సద్భావముచేతను, సమయము నెఱిఁగి వారలకుఁ దమయభిప్రాయముగఁ దద్విషయ విచారము సలుపుటచేతను, వారిని శాంతింపఁజేసి యుక్తాయుక్తవిచారణమునకై మున్నిడిన యాజ్ఞను వారు ఉపసంహరించుకొను నట్లొనర్చవలెను.

III. అర్థముగాని, ద్రవ్యముగాని యోగ్యపాత్రమున నిడుటయే దాన మనఁబడును. అపాత్రునకు దాన మిడువలదు. నిరర్థకముగా నపవ్యయము నొనర్చిన వాఁడుగఁ బరిగణింపఁ బడుచున్నాఁడు. అట్టి దానము పాప కార్యమనియు తెలియవలెను.

దానము* పండ్రెండు విధములు—

—దానశ్రేణీ విభాగము.—

(1) బావులు, చెఱువులు త్రవ్వించిన మూలమున జలదానము.

(2) ఉపయుక్తస్థానములయందుఁ జెట్లను నాటుట, పెంచుట మూలమున ఛాయాదానమును, వాయుదానమును.

మర్త్యస్యార్థప్రయుతం తస్య సర్వం పంజరకంచవత్
యథావార్తాదయోహ్యర్థా యోగస్యార్థం నబిభ్రతి
అనర్థాయ భవేయుశ్చ పూర్తమిష్టం తథాసతః.

భా. 7-15-22 to 26 & 29.

* దానం స్వధర్మో నియమో యమశ్చ శ్రుతంచ కర్మాణిచ సద్వ్రతాని
సర్వే మనోనిగ్రహలక్షణాంతాః పరోహియోగో మనసస్సమాధిః.

భా. 11-23-46.

(3) ఉపయుక్త స్థలములందు దీపదానము.
(4) ఔషధదానము.
(5) విద్యాదానము.
(6) అన్నదానము.
(7) పంథాదానము.
(8) ఘట్టదానము.
(9) గృహదానము.
(10) ద్రవ్యదానము.
(11) సుఖాద్యములందలి యగ్రభాగదానము.
(12) కన్యాదానము.

ద్వాదశవిధ దానములు.

దప్పిగొనిన వానికి జలదాన మొసంగుటుచితము. దప్పిగొనిన మనుజుఁడు గృహాగతుఁ డయ్యెనేని శీతలములగు జలములను వానికిఁ ద్రాగనీయవలెను. అందరికిని జలపాన మొసఁగుటకు గాను బావులు, చెరువులు, కొలఁకులు మున్నగునవి త్రవ్వించుట పుణ్యకార్యము. పనికివచ్చు చోటులఁగని యిష్టాపూర్తములను నిర్మింపవలెను.* ఎచ్చట జల మత్యంతావశ్యకమో, అచ్చట బావులు మున్నగునవి త్రవ్వింపనగును. తీర్థములు మున్నగు స్థలములందు దేశజనులకు జలము కావలసియుండును. అచ్చట నలుగురికి నుపయోగించు నూతులు మొదలగునవి లేనిచోఁ గూపాదుల నవశ్యకముగఁ ద్రవ్వింపవలయును.

నదీతీరములందును, విశ్రామ స్థలములందును, మార్గముల కిరువంకలను రావి మున్నగు పెద్ద పెద్దచెట్లను నాటి వానినిఁ బెంచవలయును. తన యింటియందును, నితర పవిత్రస్థానములందును, తులసిచెట్లు మున్నగునవి

---

* ఇష్టాపూర్తేన మామేవ యో యజేత సమాహితః।
లభతే మయి సద్భక్తిం మత్స్మృతి స్సాధుసేవయా.

భా. 11.11.46

చేయవలెను. దానిచే లౌకికమును, ఆధ్యాత్మికమును నగు మేలు మనము లభింపఁగలము.

ఘట్టములయందును, తోటలయందును, సంకట స్థలములయందును, బాటసారుల సుఖముఁగోరుచుకొనుచు దీపదానము సేయవలెను. గాలి కొట్టినప్పు డారిపోవకుండ నట్టి స్థలములలో సాధారణమేర్పడిన పైఁ జెప్పిన చోటుల యందు దీపములుంచఁబడెనేని విశేషోపయోగముగ నుండును. చంద్రుఁడు లేని సమయములందును, మేఘము లావరించియున్న సమయములందును రాత్రి దీపము వెలుఁగుచుఁ గావలసియుండును. ఎవఁడెంతవట్టు దీపదానము సేయఁ గలిగియుండునో అతఁడంతవట్టు పుణ్యము సంపాదించినట్లేయని తెలియవలెను. ఆకాశదీపములు కేవల కార్తికమాసమునందే పెట్టవలెననుట సరికాదు. కార్తికమాసమునుండి పెట్టవలయునని శాస్త్రోపదేశము. ఆకాశదీపములు మిగుల నెత్తుగఁ బెట్టినచో నవి శోభకొఱకే యగునుగాని యెవ్వరికి నుపకరించవు.

ఔషధదానము రెండువిధములు. రోగుల యింటికిఁబోయి మందు లిడుట మొదటిది. తనయింటికి రోగులువచ్చినపుడు మందులిడుట రెండవది. ఇంతేగాక యొకచో ప్రత్యేకౌషధాలయము స్థాపించుటకూడ నౌషధదాన మనిపించుకొనును. ఇందువిషయమై యెవరికెంతవఱకు సాధ్యపడునో, వారలంతవఱకు శక్తివంచనలేకుండ దానము సేయుటయే యుక్తము.

తనద్రవ్యమును వెచ్చించి విద్యార్థులను దనయింటఁబెట్టుకొని విద్యాదాన మొసంగుటయు, వారలను విద్యాలయములకుఁ బంపి యచ్చటవారిని దనద్రవ్య సాహాయ్యముచేఁ జదివించుటయు, విద్యాదాన మనఁబడును. బాలురకును, బాలికలకును విద్యాదానము సేయుట ప్రధాన కర్తవ్యము.

అన్నదానము రెండువిధములు. తనయింటికి వచ్చినవారి కన్నమిడుట మొదటిది. సత్రముసంబంధముగ నన్నమిడుట రెండవది.

దుర్గమ స్థలములందును, కష్టగమ్య స్థలములందును, బాటల నేర్పఱచుట పంథాదాన మనఁబడును. చిరకాలముపయోగించునట్లు రాలతోఁగాని, ఇటుకలతోఁగాని పంథానిర్మాణ మొనర్చుట అధిక పుణ్యప్రదము.

నదులవెంటఁగాని, తటాకములవెంటఁగాని యుండునట్లు కొఱకు మంచిరీతిని ఘట్టనిర్మాణమొనర్చుట ఘట్టదానమనఁబడును. ఘట్టములవద్ద సుఖనివాసార్థముగ విశ్రామస్థానము, ఉద్యానము, ఆచ్ఛాదనము, సోపానములు మున్నగువాని యేర్పఱచుటవలన నధికపుణ్యము లభించును.

దబ్బులేనందుచే గృహములు నిర్మించుకొనఁజాలనివారికి గృహదానము నొసంగుట పుణ్యజనక కార్యము. అవసరమైనవేళ లేనివారికి ద్రవ్యమునుగాని, అర్థమునుగాని యోగ్యపాత్రములకిచ్చుట ద్రవ్యదానమనఁబడును.

శ్రేష్ఠములగు తినుబడివస్తువులందు నగ్రభాగ మితరులకిచ్చి మిగిలినది తాను భుజించుట యుక్తము.

సద్గుణుఁడును, యోగ్యుఁడు నగువానికి పాలింపబడిన కన్యాదానము సేయుట కన్యాదానమనఁబడును.

IV. జనప్రత్యాతిథ్యము, సమాజప్రత్యాతిథ్యము నని యాతిథ్యము రెండు విధములు.

ద్వివిధమగు నాతిథ్యము.

అతిథి తనయింటికి వచ్చినపుడు గృహస్థుఁడు వానిని యథాయోగ్యముగ సేవింపవలెనుగాని యుపేక్ష సేయరాదు. శాస్త్రములందుఁ జెప్పిన రీతిని గృహస్థుఁడు తనయింట స్నానాదికము ముగించిన పిమ్మట నింటి వెలుపలకుఁబోయి సింహద్వారముకడ్డ నిలువఁబడి భోజనము సేయని యతిథి తనకు లభించునేమోయని వానికొఱకు ముహూర్తము పిలువవలెను. ఎవ్వఁడైన లభించినచో వానికి ముందుగ భోజనమిడి వెనుకఁ దానును దన పరివారమును భుజింపవలెను. మధ్యాహ్నము సుమారొకటిన్నర గంటలకు నతిథిని పిలువవలెనను విధికలదు. కాని ప్రస్తుతకాలమం దంతవఱకు భోజనము సేయకుండుట కష్టము గనుక తాను భుజించుట కుద్యుక్తుఁడగుచుండు సమయమునకుఁ గొంచెము ముందుగ నభ్యాగతుఁడగు నతిథికొఱకుఁ బిలుచుట కర్తవ్యము. అభ్యాగతుఁడగు నతిథి యనినఁ దిరిపెమెత్తుటే వృత్తిచేసికొనియున్న భిక్షుకులని యర్థము కాదు.

సమాజశ్రేయో వినియోగమునకు సామాజికాతిథ్యము కర్తవ్యము.

V. పావిత్ర్యము

చతుర్విధ పావిత్ర్యము.

(1) శౌచమనియు,

(2) స్నానాపస్థ గో గృహాదికముల స్వగృహ దేవ మందిరాది మార్జనమనియు,

(3) జనసంపర్కమనియు,

(4) తీర్థయాత్రయనియు, నాలుగు విధములు.

దీనిలో శౌచము, అంతశ్శౌచమనియు, బహిశ్శౌచమనియు, రెండు విధములు.

చిత్తశుద్ధి అంతశ్శౌచమనిపేరు. పాపగర్హితములగు క్రియలచేతను, దుర్వ్యసనముల చేతను, చిత్తశుద్ధి కలుగదు. పాపగర్హితమైనవియు, మలభయముగ జీర్ణము కానివియు, ఉద్రేకము కలిగించునవియు నగు ఆహారమును, పానీయమును, చిత్తశుద్ధికి సహకారులు. విహారము చేయువాడును, ఇతర పాపకృత్యములలోన దుర్వ్యాపారుడును, దాంతిక ద్రవ్యములు భుజించుటచేతను, త్రాగుటచేతను చిత్తము కలుషితమగుచుండును. చిత్తశుద్ధికొఱకు చెప్పబడిన యుపాయము లందు విష్ణుస్మరణము ప్రధానోపాయము. పాపవృత్తిని శోధించుటకే ప్రాయశ్చిత్తమేర్పడినది. చాంద్రాయణాదికములు కర్మప్రాయశ్చిత్తములు అనగా పాపకర్మ తొలగిపోవునుగాని తత్సంస్కారములగు పాపవాసన తొలగిపోదు. అనుతాపరూపమగు జ్ఞానప్రాయశ్చిత్తము చేతనే పాపవాసన దూరీకృతమగుచున్నది. కాని యీశ్వర వైముఖ్యమను పాపబీజము కేవల హరిస్మరణము చేతనే దూరీభూతమగుచున్నది.* ప్రాయశ్చిత్త తత్త్వవిదా

* గురూణాంచ లఘూనాంచ గురూణిచ లఘూనిచ
ప్రాయశ్చిత్తాని పాపానాం జ్ఞాత్వోక్తాని మహర్షిభిః.
తైస్తాన్యఘాని పూయంతే తపోదాన వ్రతాదిభిః
నాధర్మజం తద్ధృదయం తదపీశాంఘ్రిసేవయా.
భా. 6.2.16 & 17.

రము బహుళమైనది; దానిని గ్రంథాంతరములందుఁ జూచునది. తీర్థ జలములందు స్నానముచేయుట, గంగాస్నానాది పుణ్యస్నానములు, దేవతా దర్శనము మొదలగువానిచేఁ జిత్తశుద్ధి కలుగుచున్నది.

తన శరీరము, వస్త్రములు, గృహము మున్నగువానిని శుద్ధపఱచుటయు, మలరహితముగ నొనర్చుటయు, బహిశ్శౌచ మనఁబడును. స్వచ్ఛములగు జలములందు స్నానముసేయుటయు, శుద్ధవస్త్రములను ధరించుటయు, సాత్త్వికద్రవ్యములను భుజించుటయు. త్రాఁగుటయు శౌచలక్షణములు. మలమూత్రములును, అపవిత్ర ద్రవ్యములును శరీరమున గంటినయెడల జల ప్రక్షాళనముచేఁ దదంగమును శుద్ధిపఱచు టుచితము.

బాటలను, ఘట్టములను, గోశాలలను, అంగడులను, స్వగృహమును, దేవతా మందిరములను, జక్కగ నూడ్చుటచేఁ బవిత్రత ఘటించుచున్నది. తమయిండ్లను, ఘట్టములను, నడదారులను, గోమందిరములను, ప్రాంగణములను ఎల్లపుడు శుద్ధముగనుంచుట సర్వ మానవ కర్తవ్యమైయున్నది. ఇవియె కాక యితర రాజమార్గములును, ఘట్టములును, బజారులును, దేవమందిరము మున్నగునవియును గ్రామ మధ్యమందున్నచో వానినిఁ గూడ శుద్ధపఱచుట యందఱికి విధియై యున్నది. గ్రామము పెద్దదైనచో గ్రామస్థులందఱును జేరి తమలోఁ దాముగాని, దొరతనము వారి సాయముచేఁగాని యర్థసంగ్రహమొనర్చి యీ సమస్తకార్యములను సాధించిరేని గ్రామస్థులో మహా పుణ్యకర్మ మాచరించిన వారగుచున్నారు.

తమతమ యిండ్లయందుఁ గల తోఁటలును, ఉద్యానములును, దాము స్వయముగ శుద్ధస్థితిలో నుంచుట కర్తవ్యము. ఇతరస్థలములయందున్న వనములను పైనఁజెప్పిన విధముగ నాచరించి శుద్ధపఱచు టుచితము.

తీర్థయాత్ర లొనర్చుటచే మానవగణ మనేకవిధములుగఁ బవిత్రమగుచున్నది. సాధు సంగలాభమే తీర్థయాత్రలకుఁ బరమోద్దేశమైనను తీర్థములకుఁ బోవువారందఱును దాము పవిత్రులమైతిమని తమ చిత్తములలోఁ

దలఁచుకొనుటచేఁ దన్ముఖ్యముగఁ బూర్వపోషితవృత్తు లనేకములు నశించి పోవును.

VI. మహోత్సవములు మూఁడువిధములు.

త్రివిధ మహోత్సవములు.—

(1) దేవతాపూజల కొఱకగు నుత్సవములు.

(2) సాంసారికములైన బ్రహ్మోత్సవము లనఁదగు యజ్ఞాదులు.

(3) సాధారణములైన యానందవర్ధనము కొఱకగు నుత్సవములు.

దేవతాపూజల కొఱకగు సమస్తోత్సవములును సదా పుణ్యము కలుగఁజేయు నవి. అవి యన్నియుఁ బుణ్యజనకములని చెప్పుటలో సందేహమేమున్నది? అనేక జనులొకచోటఁ గూడుట, ఆహారాదు లారగించుట, గీతవాద్యముల చప్పుడు, చిత్రపుత్తళికాదు లున్నగర్దిగయు, బీదల కన్నదానమును, బంధువుల కర్థదానమును, ఇవియన్నియు సమాజము వృద్ధిఁబొందఁజేయు జగన్మంగళ సాధక పుణ్యకర్మలని చెప్పుట కేమియును సందేహము లేదు. ఈ మహోత్సవములన్నియుఁ జేయుటకు సమర్థత కలిగియుండియును ఎవరు వీనినిఁ జేయకుందురో, వారలు తమ కర్తవ్యకర్మలయం దశ్రద్ధాళువులుగను నగుచున్నారు. విశేషమేమనిన, ఈ సమస్త మహోత్సవములయందు సెప్పు దీక్షాభావము సమ్మిళితమయ్యెను, అట్టి యుత్సవము లేవిధముచేతను గూడఁ బహిష్కార్యములు కావు.

సంసారమునకు సంబంధించిన నానావిధ ఘటనలు గలవు. పుత్త్రపుత్త్రికల జన్మము, అన్నప్రాశనము, ఉపనయనము, వివాహము, తల్లిదండ్రులకుఁ జేయు శ్రాద్ధము, మున్నగు నానావిధ సాంసారిక యజ్ఞములు మహోత్సవములే యగుచున్నవి. యథాసాధ్యముగ నాయాకార్యము లాచరింపుచుండుటయే కర్తవ్యము. గ్రామస్థులందఱు నొకచోటఁ జేరి సలుపు బహిరంగపూజనములును, దేవతోత్సవములును సాధారణము లగు నానంద వర్ధక కర్మలుగ నెంచవలెను. ఇట్టి యుత్సవములన్నిటికిని జను

లందఱు గొంచెము గొంచెము సాయము చేసికొని క్రమక్రమముగ పెద్ద పెద్ద కార్యములను గూడ సాధనము సేయుటకు వారలవాటు పడుదురు.

జామాత్రాగ్రహణోత్సవము, అరంధనోత్సవము, భగినీకృత భ్రాతృపూజనము, సహాన్నోత్సవము, పిష్టకోత్సవము, తిరునాళ్ళోత్సవము మున్నగు సామాజికోత్సవము లనేకములు గలవు.

VII. (1) శారీరక వ్రతములనియు, (2) సాంఘిక వ్రతములనియు, (3) పారమార్థిక వ్రతములనియు, వ్రతములు మూడు విధములు.

త్రివిధ వ్రతములు.

ప్రాతఃస్నానము, పరిశ్రమము, సాష్టాంగ దండప్రణామము మున్నగు నవి వ్యాయామాసనబంధనములగు శారీరక వ్రతములు. ఒకానొక ధాతువు ప్రకోపించినప్పుడు శరీరమున కస్వస్థత గలుగును. తన్నివారణార్థ మమావాస్యా వ్రతము, పూర్ణిమావ్రతము, సోమవారవ్రతము మున్నగు ప్రత్యేక వ్యవస్థలు గలవు. ఆయా నిర్దిష్ట దినములం దాహార వ్యవహార పరిత్యాగములును, ఉపవాసములును, ఇంద్రియ సంయమము పూర్వకముగ దీక్షగ దినమును గడుపుట శ్రేయోదాయకము. ఆవశ్యక స్థలములం దాయా వ్యవస్థల నవలంబించుట పుణ్యకార్యమగును.

ఉపనయనము, చౌలము, వివాహము మొదలగు వ్రతసమూహమును, సామాజిక విచారమును బట్టి యధికార క్రమమున నొకానొక వర్గమున కొకానొక వ్రతవ్యవస్థయు, సాధారణ జనులకు వేఱువేఱుగా వ్రత వ్యవస్థలును, నియమింపబడినవి. వివాహము, సవర్ణ సామాన్యముగా నొక వ్యవస్థ. ఒక పురుషుడు తనకు సవర్ణయగు నొక స్త్రీని వివాహమాడును. ఏకపత్నీవ్రతమే పురుషునికి కర్తవ్యము. ఒక భార్య యుండగా నింకొక స్త్రీని వివాహమాడుట కేవల కామసంతర్పణము కొఱకే. అట్టి పునర్వివాహము నీచప్రకృతిగల వ్యక్తి కుచితమగు కార్యము. సంతానము లేనప్పుడొక భార్య యుండగా నేకొక స్త్రీని వివాహమాడు వ్యవస్థ యొప్పుకొప్పుటయు కలదు.

మహాభారతమునం దుల్లేఖింపఁబడిన నానా వ్రతములును, మఱియు, పదునాల్గుదానములును గోపదార్థసాధకవ్రతము లేవేవి కలవో అవియును, జేతి పానమార్థకవ్రతము లనఁబడుచున్నవి. ఇటువంటి నాలుగేకాదనులును, జన్మాష్టమీ ప్రవర్తకులగు నాలుగు ఉపాంతములును, నానావ్రతములు. కేవల గోపమార్థ సాధనమే యీవ్రతములన్నిటియొక్క ముఖ్యోద్దేశము. భక్తి విభాగస్థలములన నివి యన్నియు విచారింపఁబడును. "శ్రీహరి భక్తి విలాసము" నం దీ వ్రతములన్నియును వివరింపఁబడినవి.

VIII. పశుపాలన మొక గొప్ప పుణ్యకార్యము.

(1) పశూన్నతి సాధనమనియు,

(2) పశుపోషణము రక్షణమనియు, నయ్యది రెండువిధములు.

ద్వివిధ పశుపాలనము.

మనకు నేలాఁ ధనముల నుపకరించెడు పశువుల యున్నతి సాధనమునకై ప్రయత్నించుట మనకందఱకుఁ గర్తవ్యము. పశువులపాలను మనకు లేనియెడల సంసారకార్యము లుత్తమ రూపమున: గొనసాగ నేరవు. కావునఁ బశువుల యారోగ్యమును, బలమును, ప్రకృతియు, నున్నతస్థితికి దెచ్చుటకై ప్రయత్నము సేయు టుచితము. వాని కేదే నొక విశేషాహారము గల్పించుటయు, వానిలోని మంచియుత్తమములగు స్త్రీ పురుష జాతులను సంయోగ మొనర్చుటయు, పశూన్నతికి గారణము లగుచున్నవి. పశువులన్నిటిలోను గోవుల యున్నతి సాధనము గల్పించుట నితాంత కర్తవ్యము. వానిపాలును నేయినే కృషికార్యములును. సామాన్యుల యొక్కమతి ధనము కూడను, ఇట్లుగా సాగుచున్నవి. బలిష్ఠములును, సుందరాకృతులును, నగు వృషభములచే గోవులయందు సంతానోత్పత్తి కల్పించు టుచితము. ఈ యభిప్రాయము గలిగియే శ్రాద్ధకాలములయందు బాలవృషభముల కచ్చు వేసి స్వేచ్ఛావర్తనమునకై వదలుచున్నారు. అట్లు విడువఁబడిన యెద్దులు యథేచ్ఛగా విహరించుటచే వానియొడళ్లు పెరిగి బలిష్ఠములై బలముగల

గోజాతి సంతానమును గనుటకు మిక్కిలి సమర్థములై యున్నవి. పశువులు సంసారమునకు ఉపకారకములైయున్న విధము నాలోచించి వాని యాహార మిడి, చాలా నిర్మలముగనుంచి వానిని పోషించుటయు, రక్షించుటయు మన యుచితము. గో పోషణము, గో రక్షణము మన కార్యము భారతవర్షమున నొక విశేష పుణ్య జనక కార్యముగఁ బరిగణింపఁబడుచున్నది.

IX. జగద్వృద్ధికార్య మీక్రింద వివరించినరీతిగ నాలుగువిధములు.

—చతుర్విధ జగద్వృద్ధి కార్యములు.—

(1) విధ్యుక్తముగఁ బెండ్లాడి సంతానము గనుట

(2) కలిగిన సంతానము నుచితరీతిని పాలించుట, రక్షించుటయు,

(3) సంతానమునకు సంసార నిర్వహణయోగ్యతను గల్పించుట,

(4) సంతానమునకుఁ బరమార్థ శిక్షాదాన మొసంగుట.

ఉచితవయస్సున సమయుక్తయగు స్త్రీనిఁ బెండ్లాడి శరీరస్వాస్థ్యము గాని, చిత్తస్వాస్థ్యము గాని, చెడకుండునట్లు విధ్యుక్తముగను, జగత్పర* సౌభాగ్యదాయకముగను, సంసారమును నిర్వహించుట మానవునికి విధియై యున్నది. అట్లొనర్చినపు డీశ్వరేచ్ఛయున్నచో సంతానోత్పత్తి కలుగవచ్చును. కలిగిన సంతానమునుఁ బ్రయత్నపూర్వకముగఁ బాలించుటయు, రక్షింపుటయు వానికి విధాయకమైయున్నది. క్రమముగ వారలను విద్యాగలిగి కార్యదక్షులుగఁ జేయవలసియుండును, యుక్తవయస్సు వచ్చినేని వివాహము చేసి వారలను గృహస్థులుగఁ జేయుటకుఁ బ్రయత్నింపవలయును. వారల కాయావయస్సులయందు శారీరక విధులను, ధర్మమును, నీతియు, బర

* గృహార్థీ సదృశీం భార్యా ముద్వహే దజుగుప్సితాం
యవీయసీం తు వయసా సవర్ణా మనుక్రమాత్.

భా. 11.17.38.

మార్గ తత్త్వమును, బోధింపనగును. ఇట్టి కార్యము లొనరింపుచునే తాను వైరాగ్యము నలవర్చుకొనవలెను.*

X. న్యాయాచరణము బహువిధములు గలది. అందుఁ గొన్నింటిని మాత్రమే క్రిందఁ బొందుపఱచుచున్నాను.

న్యాయశ్రేణి విభాగము.—

(1) క్షమ
(2) కృతజ్ఞత
(3) సత్యకథనము.
(4) ఆర్జవము.
(5) ఆస్తేయము.
(6) అపరిగ్రహము.
(7) దయ.
(8) వైరాగ్యము.
(9) సచ్ఛాస్త్ర సమభ్యాసము.
(10) తీర్థ భ్రమణము.
(11) సద్విచారము.
(12) శిష్టాచారము.
(13) ఇజ్య.
(14) అధికారనిష్ఠ.

క్షమ.

(1) నేరము చేసిన వానిని దండించి తీఱవలయునను మనోవాంఛను విడుచుటయే క్షమ యనఁబడును. అపరాధిని దండించుటలో నెట్టి యన్యాయమును లేదు కాని యట్టివానిని క్షమించుట యంతకంటెఁ గొప్ప

* యదృచ్ఛయోప పన్నేన శుక్లే నోపార్జితేనవా
ధనేనాపీడయన్ భృత్యాన్న్యాయే నైవాహరేత్క్రతూన్
కుటుంబేషు నసజ్జేత న ప్రమాద్యే త్కుటుంబ్యపి
విపశ్చిన్నశ్వరం పశ్యేదదృష్టమపి దృష్టవత్
పుత్రదారాప్తబంధూనాం సంగమః పాంథ సంగమః
నగృహైరనుబధ్యేత నిర్మమో నిరహంకృతిః
కర్మభిర్గృహమేధీయై రిష్ట్వామామేవ భక్తిమాన్
తిష్ఠేద్వనంవా ప్రవిశేత్ప్రజావాన్వాపరివ్రజేత్.

భా. 11.17.50 to 54.

న్యాయము. ప్రహ్లాదుఁడు, హరిదాసఠాకురు మున్నగువారు తమ శత్రువులను దాము క్షమించి జగత్తున కాదర్శరూపులైరి.

(2) ఎవ్వరైనను మన కుపకారముచేసినచో దానిని స్వీకరించుటయు, స్మరించుటయుఁ గృతజ్ఞత యనఁబడును. ఆర్య సంతతివారి కృతజ్ఞతాగుణము తమ తల్లిదండ్రులను సేవించుటయందు ద్యోతితమగుచున్నది. జననీ జనకులు జీవించి యున్నంతవఱకుఁ దమశక్తివంచనములేక వారిని సేవించుటయే కాక, వారుచనిపోయినప్పు డశౌచగ్రహణ రూపమున కష్ట స్వీకారమును, శయనభోజనము లందలి సుఖత్యాగమును, గావించుచు దానభోజనాదులతో వారలకు శ్రాద్ధకార్యములు నిర్వహించుచుందురు. మఱల యేటేటను, ఆయానియమిత సమయములందును, వారలకు శ్రాద్ధతర్పణములు సలిపి తమకృతజ్ఞతను వెల్లడింతురు. అందఱియెడలను గృతజ్ఞతఁ జూపుట పుణ్యకర్మయగుచున్నది.

కృతజ్ఞత.

(3) సత్యమువచించుటచే వెల్లగను విశ్వాసపాత్రుఁడగువాని ప్రవృత్తి బలమునకు సత్యకథనమని పేరు. సత్యవ్రతము గల పురుషులు పుణ్యవంతులును, జగత్సకలం తయుఁ బూజనీయులు నగుచున్నారు.

సత్యకథనము.

— ఆర్జవము. —

(4) సరళభావమునకే యార్జవమని పేరు. మానవజీవనము సరళ మగుచున్నకొలఁది పుణ్యవంత మగుచుండును.

(5) ఇతరులద్రవ్యము నన్యాయముగ గ్రహింపకుండుటే యస్తేయము. పరిశ్రమము వలనఁగాని, న్యాయమార్గానుసారము గాఁగాని, దానరూపకముగఁగాని ద్రవ్యార్జనము సేయఁబడని యెడల నాద్రవ్యముపైఁ బరిగృహీత కట్టియధికారమునులేదు. శుద్ధి, భక్తిమున్నగు సమర్థులే భిక్షాగ్రహణమునకుఁ దగినవారు.

అస్తేయము.

(6) పరిశ్రమము సేయుటకు సమర్థత గలిగియుండినపుడు తనకాల
మున ద్రవ్యసంపాదనము సేయుటయే యుక్తము.
అపరిగ్రహము. అట్టిసమర్థతగలవారు బిచ్చమెత్తినచో నద్దానిని
బరిగ్రహమందురు. అట్లు సేయకుండిన నదియే
యపరిగ్రహము.

(7) సర్వజీవులయందును దయగలిగియుండు టుచితము. యుక్తమును
సత్ప్రమాణములతోఁ జూపుదయను వైధదయ యని
దయ. పేరు. రాగతత్త్వమందుఁ జేరిన దయావృత్తి
వేఱొకచోట విచారింపఁబడును. కేవలము
మానవజాతి యెడలనే దయగలిగియుండి పశుజాతియెడల దయారహితముగ
వ్యవహరింపవచ్చునను సిద్ధాంతము న్యాయ్యమైనది కాదు. ఎవరికైనను
కష్టము వాటిల్లినపు డదియెట్లు నివారణ కాఁగలదో, అవిధముగఁ బ్రవర్తించుట
మానవుని కుచితము.

(8) శమము, దమము, తితిక్ష, ఉపరతి యలవడుటచే విషయరా
గము దూరమగుటకుఁ బేరు వైరాగ్యము. అంత
వైరాగ్య శమదమో రింద్రియ నిగ్రహము శమము. బహిరింద్రియ
పరతులు. నిగ్రహము దమము. దుష్టవాసనలను, కష్టము
లను సహించుట కభ్యాసపడుటయే తితిక్ష.
సామాన్యవిషయములయెడల నాలంబనత్యాగమే యుపరతి. వైరాగ్యము
పుణ్యకార్యములలో నొకటిగఁ బరిగణింపఁ బడుచున్నది. వైరాగ్యము
వాస్తవముగఁ గుదిరినవానికిఁ బాపచింతయుండదు. విధ్యుక్తముగ వైరాగ్య
ధర్మ క్రమాభ్యాసము సేయనగును. రాగమార్గమున వైరాగ్య మప్రయత్నము
గను, సహజసిద్ధముగను, కలుగును. ఈవిషయము వేఱొకచోట వివరింపఁ
బడును. వైరాగ్యము నభ్యసించుట పుణ్యకర్మము. చాతుర్మాస్యము, దర్శ,
పౌర్ణమాసి మున్నగు శారీరక వ్రతములను జేయఁగా జేయఁగా వైరాగ్య మల
వడఁగలదు. మొదట శయన భోజనాదులకు సంబంధించిన సుఖాభిలాష

క్రమముగ విడిచి, తదుపరి సర్వవిషయములందలి సుఖాభిలాషను విడిచి, కేవల జీవధారణమునకు మాత్ర మెంతవఱకు విషయగ్రహణ మవసరమో, అంతవఱకుమాత్రమే వానిని గ్రహించు నభ్యాసము మనుజుని కెప్పుడు సమగ్రముగ బలపడునో, అప్పుడతనికి వైరాగ్యావస్థ వచ్చెనని చెప్పవలెను. వైరాగ్యాభ్యాసమెప్పుడు పూర్ణమగు నప్పుడు సన్న్యాసరూపమగు చతుర్థాశ్రమమునకు మానవుని కధికారము గలుగుచున్నది.

(9) సచ్ఛాస్త్రములను సన్మానించుట సర్వజనులకును కర్తవ్యము.

సచ్ఛాస్త్ర సన్మానము.

సాధ్యసాధన విచారము లిపిబద్ధమైనచో దానినే సచ్ఛాస్త్రమందురు. సుయోగ్యతా ప్రసిద్ధి గలిగి శాస్త్రప్రణయన మొనరించిన మహానీయులే సత్ శాస్త్రకర్తలు. సుయోగ్యతా ప్రసిద్ధి లేక విధి నిషేధ వ్యవస్థానిర్ణయమును, పరమార్థవిచారమును చేయుటయందుఁ బ్రవృత్తులగుచు శాస్త్రకల్పనము చేయువారలు అసద్విచారకులగుటచే నసచ్ఛాస్త్రకర్తలగుచున్నారు. ఏశాస్త్రమందయుక్తమును, నాస్తికమును నగు మతము నంగీకరించునో, అది యసత్తర్కజనితశాస్త్రమని చెప్పనొప్పును. అట్టి శాస్త్రమును సన్మానించు టెవ్వరికి నుచితము కాదు. ఒకగ్రుడ్డివాఁడు వేఱొక గ్రుడ్డివానికి దారిజూపినపు డిరువురునుబోయి యొకబావిలోఁ గూలినట్లు లా యసచ్ఛాస్త్ర ప్రణేతలును, తచ్ఛాస్త్రానుగాములగు సత్యాంధ జనులును, కుమార్గగతులగుచు శోచనీయులగుచున్నారు. సచ్ఛాస్త్రములన వేదమును, వేదానుగతములగు శాస్త్రములు నని తెలియనగును. అట్టి శాస్త్రములను స్వయం విచారము చేయుటయు, నితరులకు వానిని బోధించుటయును, పుణ్యకర్మములు.

(10) తీర్థాటనము సలిపినవారికి ననేకవిషయములు తెలియుటయును,

తీర్థభ్రమణము.

అనేక కుసంస్కారములు దూరమగుటయును, సంభవించుచున్నది.

సద్విచారము.

(11) సద్విచార, మనఁగా, వివేకమనునది సర్వమానవులును సర్వదా కలిగియుండవలసిన సద్గుణము. "లోకమనఁగేమి? నేనెవరు? ఎవరీలోకమును సృజించిరి? నాకర్తవ్యమేమి? నాకర్తవ్యమును నేనాచరించిన యెడల నాకేమిలభించును?" అను నిట్టిపరిశీలనబుద్ధి లేనివారలను నరులలోఁ బరిగణింపరాదు. పశువునకును, మనుజునకును భేదమేమియనినఁ బశువు సద్విచారశూన్యమైనది. మానవుఁడావిచారము సేయఁగల సమర్థుఁడు. ఆత్మశోధనయే సద్విచారమునకు ఫలము.

శిష్టాచారము.

(12) శిష్టాచారము పుణ్యజనకము. పూర్వపుసాధువులేయే యాచారములను పాలించిరో, ఎట్టివి పాలింపుమని యితరుల కుపదేశించిరో, అవియన్నియుఁ గలసి శిష్టాచారమనఁబడును.* కాలక్రమమున శిష్టాచారము పరివర్తన మొందుచున్నది. ఎట్లనిన, సత్య త్రేతా ద్వాపర యుగముల యందు గోవధము మున్నగు కార్యములు శిష్టులాచరించెడి యజ్ఞాదుల యందుఁ బ్రవర్తితములయ్యెను. ఆ యాచార మీకలికాలమున నుత్సన్నమైనది. పూర్వకృతములగు సకలవిధులును సద్విచారముచేఁ బరీక్షింపఁబడి శిష్టాచారరూపమున సంగ్రహింపఁబడుట కర్తవ్యము.

పాత్రభేదమును బట్టి మర్యాద.

పాత్రవిచారక్రమమున జనులను సన్మానించుట ప్రధమశిష్టాచారము. దీని నే మర్యాదయందురు. మర్యాదాభంగముచే మహాదతిక్రమ దోషము కలుగును. మర్యాదాక్రమ మీక్రిందవ్రాసిన విధమునఁ దెలియవలెను. ఎట్లనిన, సాధారణ నరులకందఱకును సామాన్య

---

* తానాతిష్ఠతి యస్సమ్యగుపాయా న్పూర్వదర్శితాన్
అవరశ్శ్రద్ధయోపేత ఉపేయాన్విందతేఽంజసా
తాననాదృత్య యోఽవిద్వా నర్థానారభతే స్వయం
తస్య వ్యభిచరంత్యర్థాః ప్రారబ్ధాశ్చ పునః పునః.

భా. 4.18.4 & 5.

మర్యాదయే చేయవలెను. ఏదేని పదవినలంకరించిన నరులకంతకంటె నధికమర్యాద చేయవలెను. ఈవరుసను మర్యాదను వృద్ధిచేయుచు భక్తజనులయెడల నందరికంటె నధికమర్యాద చూపవలెను. బ్రాహ్మణ మర్యాదయు, వైష్ణవ మర్యాదయు నీక్రింది విధిక్రమమున సర్వత్ర లక్షింపఁబడుచున్నవి.

(i) సాధారణజన మర్యాద.
(ii) సభ్యజన మర్యాద (దీని కంతర్గతము రాజ మర్యాద).
(iii) పద మర్యాద.
(iv) విద్యా మర్యాద.
(v) సద్గుణ మర్యాద (దీనికంతర్గతము బ్రాహ్మణ మర్యాద, మఱల దీని కంతర్గతము సన్న్యాసి మర్యాదయు, వెండియు దీని కంతర్భూతము వైష్ణవ మర్యాదయును).
(vi) వర్ణమర్యాద.
(vii) ఆశ్రమ మర్యాద.
(viii) భక్తి మర్యాద.

పదమర్యాద యనుటవలన రాజసన్మానమును, విద్యామర్యాదయనుటవలనఁ బండిత సన్మానమును, వర్ణమర్యాదయనుటవలన బ్రాహ్మణ సన్మానమును, ఆశ్రమ మర్యాద యనుటవలన సన్న్యాసి సన్మానమును, ఇట్లే భక్తి మర్యాద యనుటవలన యథార్థ భక్త జన సన్మానము నని తెలియఁదగును.

ఇజ్య.

(13) ఈశ్వరపూజనమునకే ఇజ్యయని పేరు. ఇది సకలజనులకును బుణ్యజనకమగు కర్మము. సమస్త విధులయందును నిజ్యయే ప్రధాన విధియని యెఱుంగఁదగును.

అధికారనిష్ఠ, కర్మ-అకర్మ-వికర్మ.

(14) అధికార భేదమును బట్టి యిజ్యావిధానమందు భేదములు గలుగుచున్నవి. సత్కర్మము పుణ్యజనకము. అసత్కర్మము పాపజనకము. కర్మము, అకర్మము, వికర్మము నను త్రివిధకర్మభేదము శాస్త్రములందుల్లేఖింపఁబడినది. పుణ్యకర్మమునకే కర్మయని

పేరు. ఏకర్మ చేయకపోవుటచే దోషము కలుగుచున్నదో, అది సేయకుండుటయే అకర్మ. పాపకర్మమునకే వికర్మ యని పేరు.

నిత్యము, నైమిత్తికము, కామ్యము నని కర్మములు మూఁడువిధములు. కామ్యకర్మ మన్నివిధములచేతను విడువఁదగినది. నిత్య నైమిత్తిక కర్మలు గ్రాహ్యములును, పాలనీయములును. ఈశ్వరోపాసనము నిత్యకర్మము. పితృతర్పణాదులు నైమిత్తికములు. *

---

* ఇష్టం దత్తం హుతం జప్తం మదర్థం యద్వ్రతం తపః.

భా. 11.19.23.

ద్వితీయవృష్టి—తృతీయధార.

కర్మాధికారము, వర్ణవిచారము.

శ్లో. నయస్య జన్మకర్మాభ్యామ్
న వర్ణాశ్రమ జాతిభిః
సజ్జతే స్మిన్నహంభావో
దేహేవైస హరేః ప్రియః.

అధికారవిచారము, అనఁగా, యోగ్యతావిచారము.

అధికారనిర్ణయ మొకప్రధాన న్యాయవ్యావరణకార్యము. యోగ్యతకే అధికారమని పేరు. యోగ్యత రెండు విధములు. ఏకర్మ కెవరు యోగ్యులగుదురను నది మొదటిది. ఒక కర్మ చేయుటయందొకవాఁడు దనకు యోగ్యత గల దనునది రెండవది. సకలజనులును సకలకర్మము లొనర్చుటకు యోగ్యులై యుండరు. ఒకానొకఁ డొక పుణ్యకర్మ సేయ సమర్థుఁడైయుండిన నుండవచ్చును గాని యది సమగ్రముగ నెఱవేర్చుటకు యోగ్యత యతనికి లేకపోవచ్చును. కావుననే యోగ్యతావిషయము గమనింపకుండ నెవఁడైనఁగర్మ చేసినచో నాకర్మ ఫలవంతమయ్యెననిగాని, కాలేదనిగాని చెప్పుటకు వలనుపడదు. అందువలన మున్ముందుగ నధికార నిర్ణయము సేయుట మిగులఁ గర్తవ్యము. కర్మ సేయువాఁడు తనకందులకుఁ గల యోగ్యతను నిర్ణయింపఁజాలఁడు. కనుక సమర్థుఁడగు నొకగురువు చెంతకుఁ బోయి తన యధికారవిషయము ముందుగ వాని వలనఁ దెలిసికొనవలెను. ఉపదిష్టమగు కర్మ యొనర్చుటకు వలయు సమయ ప్రక్రియా నిర్ణయము సేయుపని పురోహితునిదై యున్నది. కావుననే జనులు గురువునుగాని, పురోహితునిగాని సహజముగ వరింతురు. నేఁటికాలపుఁ

గురువులును, నేఁటికాలపుఁ బురోహితులును శాస్త్రకారుల యభిప్రాయమును ననుసరించినవారు కారు. నామమాత్ర గురువులను, నామమాత్ర పురోహితులను వరించుట పుస్తకాచరణమువలె నిరర్థకమగును. గ్రామమందు విశేష యోగ్యతగలవానినే వరించు టుచితము. తన గ్రామమం దట్టివాఁడు చిక్కఁడేని నితరగ్రామములం దట్టివానికొఱ కన్వేషించుట కర్తవ్యము.

కర్మాచరణమునకు వలయు యోగ్యత విషయమై యొకానొక యుదాహరణమిడుట కర్తవ్యము. లేనియెడల నది సత్వరముగ బోధపడునది కాదు. చెఱువు త్రవ్వించు టొకానొక పుణ్యకర్మము. ఆ పని తాను స్వయముగఁ జేయఁదలఁచినచోఁ దానికి వలయు బలము, సాధనములు, భూమి, సాహాయ్యము లభించినపుడే కర్మ సేయుటకు యోగ్యత కలుగుచున్నది. ధనము వెచ్చించి యాపని సేయఁదలఁచినచో, వలయు ధనము కలిగియుండవలెను. తనకెంతవఱకు బలము, సాధనములు, భూమి, సాహాయ్యము, ధనమును గలవో, అంతవఱకే యతని కా కార్యనిర్వహణమున కధికారము కలిగియుండును. అనధికారి కట్టిఫలప్రాప్తియుఁ గలుగదు. అట్టివాఁ డేదైనఁ గర్మ చేయఁ బూనినచోఁ దప్పక ప్రత్యవాయము గలుగును. వివాహకార్యము సేయఁ బూనినపుడు శరీర యోగ్యతయు, సంసారము చేయుటకొఱకు వలయు సామర్థ్యమును, దాంపత్య వ్యవహారమున కుపయుక్తమగు మానస సంస్కారము మున్నగు యోగ్యతల సరయు టావశ్యకము. ఈవిధముగఁ దానే కార్యము సేయ సంకల్పించినను దానిం జేయుటకుఁ దనకధికారమున్నదా లేదా యను విషయము మున్ముందుగ నిర్ణయింపఁబడు టుచితము.

అధికారము— స్వభావగతమును, అవస్థాగతమును.

స్వభావగతాధికారమనియు, నవస్థాగతాధికారమనియు, నధికారము రెండువిధములు. మానవ జీవితమును గూడ శిక్షాకాలము, కార్యకాలము, విశ్రామకాలము నని మూఁడువిధములుగ విభజింపనగును. మానవగణ మెంతకాలము విద్యోపార్జనము సేయుచుండునో, అంతవఱకు శిక్షాకాలమనఁబడును. ఈ

కాలమున గ్రంథావలోకనము, సత్సంగము, పరకృత కర్మాది దర్శనము, ఉపదేశగ్రహణము మున్నగునవి సేయుటచే నేప్రవృత్తి యపుడు ప్రబలముగ నున్నదో అదియే ఆమానవుని స్వభావముగఁ జెప్పఁబడుచున్నది. ఏవంశమందుజన్మించినవాని కాని తదనుగతమగు నాలోచనము, ఉపదేశము, సంగము ఘటించుటచే వంశీయస్వభావోపదేశ సంగములు భిన్నప్రకారములుగ వానియందుఁ బ్రకాశితము లగుచుండును. ఒకప్పుడు తద్వ్యతిరేకమగు స్వభావముగూడ నాయాస్థలములయందు లక్షితమగుచున్నది. ఫలితార్థమేమనిన, శిక్షాకాలము సమాప్తమై కార్యకాలము ప్రారంభము కాఁగ పూర్వము ఏవ్యక్తియందేస్వభావము గనఁబడుచున్నదో, అదియే యాతని స్వభావము. వైజ్ఞానిక మతమున విషయవిభాగము సేయఁగల ఋషులు స్వభావమును, (1) బ్రహ్మస్వభావము (2) క్షత్రస్వభావము (3) వైశ్యస్వభావము (4) శూద్ర * స్వభావము నని నాలుగువిధముల విభజించిరి.

స్వభావనిర్ణయము.

* శమోదమస్తపశ్శౌచం సంతోషః క్షాంతిరార్జవం
మద్భక్తిశ్చ దయాసత్యం బ్రహ్మప్రకృతయస్త్విమాః
తేజోబలం ధృతిశ్శౌర్యం తితిక్షౌదార్యముద్యమః
స్థైర్యం బ్రహ్మణ్యమైశ్వర్యం క్షత్ర ప్రకృతయస్త్విమాః
ఆస్తిక్యం దాననిష్ఠాచ హ్యదంభో బ్రహ్మసేవనమ్
అతుష్టిరర్థోప చయైర్వైశ్య ప్రకృతయస్త్విమాః
శుశ్రూషణం ద్విజగవాం దేవానాం చాప్యమాయయా
తత్రలబ్ధేన సంతోష శూద్ర ప్రకృతయస్త్విమాః
అహింసాసత్యమస్తేయ మకామక్రోధలోభతా
భూతప్రియహితేహాచ ధర్మోఽయం సార్వవర్ణికః.

భా. 11.17.15 to 20.

బ్రాహ్మస్వభావము. ఏ స్వభావమువలన నంతరింద్రియ నిగ్రహము, బహిరింద్రియ నిగ్రహము, సహిష్ణుతాగుణము, శుద్ధాచారము, సరళతయు, జ్ఞాన విచారము, ఈశ్వరారాధనము మున్నగు విషయములందు సహజముగఁ బ్రవృత్తి కలుగుచున్నదో, అదియే బ్రాహ్మస్వభావము.

క్షత్రస్వభావము. ఏ స్వభావమువలన వీరత్వము, తేజస్సు, ధారణాశక్తి, దక్షత, యుద్ధమందు నిర్భయత్వము, దానము, జగద్రక్షణము, జగచ్ఛాసనము, ఈశ్వరపూజనము మున్నగు సకలగుణములను వెలువడించునో, ఆ స్వభావమును క్షత్రస్వభావమని చెప్పనగును.

వైశ్య స్వభావము. ఏ స్వభావమువలనఁ గృషికార్యము, పశుపాలనము, వాణిజ్యము చేయుటయందుఁ బ్రవృత్తి గలుగుచున్నదో, అది వైశ్యస్వభావము.

శూద్ర స్వభావము. ఏ స్వభావమువలనఁ గేవల పరసేవనముచే జీవింపవలయునను ప్రవృత్తి కలుగుచున్నదో అది శూద్రస్వభావముగఁ జెప్పుదురు.

అంత్యజ స్వభావము. కర్తవ్యాకర్తవ్య జ్ఞానము లేకుండుట, న్యాయాన్యాయవిచారణశూన్యత, నిరంతర కలహప్రియత్వము, నితాంత స్వార్థపరత్వము, ఉదర సర్వస్వము, విసృష్ట వివాహ నిరసనము మున్నగునవి యంత్యజ స్వభావలక్షణములు. ఇట్టి స్వభావము నరుని నాశ్రయించి యున్నంతకాల మతఁడు నరులలోఁ బరిగణింపఁబడుటకై యవకాశమును లేదు. కావున నరస్వభావము నాలుగువిధములని మాత్రమే చెప్పఁబడినది.

స్వభావానుసారముగ వర్ణనిర్ణయమే. స్వభావానుసారముగఁ బ్రవృత్తియు, గుణములును, తదనుగతముగ కర్మయును సంభవించుట సహజము. స్వభావ విరుద్ధముగ కర్మ చేయఁబడినచో నది సమగ్రమును, ఫలవంతమును, గానేరదు. స్వభావాంత

విజ్ఞాన సమ్మతమును, ఆర్యర్షి సమ్మతమును.

మనకే యింగ్లీషులో జీనియస్ (Genius) అందురు. ఎంతకాలమునుండియో పొందుకొనియున్న నర స్వభావమును మార్పఁదలఁచుట సులభము కాదు. కావున స్వభావానుగతమగు కర్మలు చేయుచునే జీవయాత్ర గడపుటయు, పరమార్థచింతనము సేయుటయు, కర్తవ్యములు. ఈ భారతదేశమందలి మానవులయందుఁ బైనిఁ జెప్పిన నాలుగువిధములగు స్వభావములను బట్టి నాలుగువర్ణము లేర్పడెను. వర్ణవిభాగముచేతనే సమాజమునకు స్థాయియేర్పడుటయు, సామాజిక కృత్యములన్నియు సహజముగ ఫలవంతములగుటయు, సంభవించుచున్నది. ఇందువలన జగత్తునకుఁ గూడ సర్వ మంగళమొనఁగూడుచున్నది. ఏ సమాజము వర్ణవిభాగము సంగీకరించెనో, దాని పునాది విజ్ఞాన నిశ్చితమనియు, నా సమాజము సర్వ మానవజాతికినిఁ బూజనీయమైనదనియు, తెలియంగనగును. కొందఱీ విషయమై కలుగువింత సందేహములను గ్రింద వ్రాయుచున్నాను. "యూరపుఖండమునం దిట్టి వర్ణవిభాగ వ్యవస్థ లేకున్నను, అచ్చటి జనులు మహోన్నతములగు కార్యములొనర్చుటయందుఁ గుశలులగుటయు, నితర ఖండవాసులకు మాననీయులగుటయు సంభవించినపుడు వర్ణవిభాగము స్వీకరించుటవలన నేమి ప్రయోజనము గలదు?" కాని యిట్టిసందేహము నిరర్థకము. యూరపునందలి జాతులన్నియును మిగుల నవీనములును, ఆధునికములును. నవీనజాతులయందలి బాల మానవులును మిక్కిలి బలవంతులును, సాహసికులునైయుందురు. తమ బలసాహసముల కారణముచేఁ బూర్వజాతులవలనఁ దాము సంగ్రహించిన విద్యను, విజ్ఞానమును, కౌశలమును బట్టి జగత్తునందు వారట్టి మహాకార్యముల నొనర్పఁ గలుగుచున్నారు. జాతి క్రమముగఁ బ్రవీణమయ్యెను నందు వర్ణ విధాన స్వభావముగల వ్యవస్థలేనిచో నతిశీఘ్రముగఁ బతనమొందును. భారతీయార్యజాతియం దిట్టి వర్ణవిధానముండుటచేతనే యిప్పటి వృద్ధావస్థయందుఁ గూడ జీవితలక్షణములు దానియందుఁ బ్రకాశించుచున్నవి. రోము, గ్రీసుజాతు లొకానొక కాలమందు యూరపుజాతులన్నిటికంటె బలవంత

ములుగను, వీర్యవంతములుగను, నుండెను. కాని యూజాతుల ప్రస్తుతావస్థ యెట్లున్నది? తమయందు జాతిలక్షణములు లేనందుటచే నితరములగు నాధునికజాతుల ధర్మములను, లక్షణములను, అవలంబించి భిన్నరూపమునఁ బరిణామము నొందెను. ఇట్లేల నయ్యెనన, వారలకు స్వదేశ వీర పురుషాభిమానము కొంచెమైనను లేదు. మనదేశమందలి యార్యజాతి రోము, గ్రీసు జాతులకంటెఁ గూడఁ బ్రాచీనమయ్యును దానికి భారతీయ పూర్వ వీరపురుషాభిమానము గలదు. దీనికేమి కారణము? వర్ణాశ్రమవిధాన సిద్ధాంతమందు సంపూర్ణముగఁ బ్రకాశించుచుండుటచే, దానియందుఁ గల జాతిలక్షణము లేవియుఁ బోలేదు. మ్లేచ్ఛజాతులవగు రాజపుత్రులిఁ దిప్పటికిని శ్రీరామచంద్రుని వంశమువారమని సగు వీరులమనియే చెప్పుకొనుచుందురు. జాతియొక్క వృద్ధావస్థను బట్టి భారతవాసు లెంతటి పతితులైనను దమయందు వర్ణవిధాన మెంతవఱకుఁ బ్రవర్తించుచుండునో అంతవఱకు వారలార్యులనియే పిలువఁబడుదురుగాని యనార్య శబ్దము వారలయెడల నెప్పటికిని వర్తింపదు. యూరపునందలి రోము ప్రభృతులగు నార్యవంశజాతులు హూణ (Hun), వ్యాండల్ (Vandal) ప్రభృతులగు నంత్యజ జాతులతోఁ గలసిపోయిరి. యూరపు జాతుల వర్తమాన పరిస్థితుల నాలోచించినచో నభ్యుదయ చిహ్నము లేసమాజమునందుఁ దోఁచుచున్నవో, ఆ సమాజము స్వభావ జనితమగు వర్ణ ధర్మము నవలంబించినదనియే చెప్పనగును. యూరపునందు వైశ్యస్వభావము గలిగియుండు మనుజుఁడు వాణిజ్యము చేసి యందు మూలమునఁ దనయున్నతి సాధనమొనర్చును. క్షత్రస్వభావముగలిగి యుండు మనుజుఁడు సైనికకర్మ మొనర్చును. శూద్రస్వభావము గలిగియుండువారు సాధారణముగ సేవాకార్యమున దనురక్తులగుదురు. వాస్తవముగఁ గొంత వఱకైనను వర్ణధర్మము సమాజమునఁ బాలింపఁబడనియెడల సభ్యత చిరస్థాయి కానేరదు. వివాహాది ప్రక్రియలచేతను వర్ణసమ్మతములగు నుచ్చనీచావస్థలచేతను జాతిస్వభావము రక్షింపఁబడుచున్నది. కొంతవఱకైనను వర్ణవిధాన మవలంబించియే యూరపు జాతులయందు సమాజసంస్థాపనము సేయఁ

బడినను ఆవర్ణధర్మము వైజ్ఞానికవిధమున నాగరికులయందు సంపూర్ణపరిణతి నొందలేదు. యూరపునందు సభ్యత్వమును, జ్ఞానమును, ఉన్నతస్థితికి వచ్చుచున్నకొలఁది వర్ణధర్మముకూడ దానిననుసరించియే సమగ్రత నొందుచుండును.

వైజ్ఞానికప్రణాళి, అవైజ్ఞానిక ప్రణాళియును రెండువిధములగు ప్రణాళికలచే లోకమునందలి సకలవ్యాపారములును సాగుచుండును. వైజ్ఞానిక ప్రణాళి యవలంబింపఁబడనంతవఱకు నాయా వ్యాపారము లవైజ్ఞానిక ప్రణాళిచేతనే నిర్వర్తింపఁబడుచుండును. వైజ్ఞానిక ప్రణాళిక్రమమునఁ బొగయోడలు మున్నగునవి నిర్మాణము కాకముందు జలప్రయాణ మవైజ్ఞానిక నౌకాదులచేతనే నిర్వహింపఁబడినది. సమాజనిర్వహణము గూడ నిట్లే. వర్ణవిధానము సర్వాంగసుందరముగ నేదేశమం దెంతవఱకుఁ బ్రచలితము కాలేదో, అంతవఱకా దేశమం దవైజ్ఞానికమగు ప్రాథమిక స్థితియే గోచరమగుచుండును. భారతభూమియందుఁ దప్ప నితరములగు సకలదేశములందును ఇట్టి యవైజ్ఞానిక స్థితియే సమాజములయందుఁ బ్రచలితమగుచున్నది. ఇందువలననే భారతదేశము కర్మక్షేత్రమని చెప్పఁబడుచున్నది.

వర్తమాన వర్ణాశ్రమ విధి దూషితము.

ఇప్పుడు మనము తెలిసికొనఁదగిన విషయమేమన, వర్ణవిధానము భారతఖండమందిప్పుడు స్వాస్థ్య లక్షణములతో నొప్పుచున్నదా? యనునది. లేదనియే యీప్రశ్న కుత్తరము. భారతదేశమందు వర్ణవిధానము సమగ్రరూపమున సంస్థాపింపఁబడినను గొంతకాలమునకు దాని కనారోగ్యస్థితి సంభవించుటచే ననేకకష్టములును, బరివర్తనములును గలిగినవి. అట్లు కానియెడల జాతియొక్క వృద్ధావస్థయందు భారతీయుఁడు యుద్ధకార్యములనుండి విరమించి యుపకార చేతనము నొందిన జ్యేష్ఠభ్రాతవలె నితరజాతుల కుపదేశకునిగ నుండు సుఖస్థితినే స్వీకరించి యుండును. ఆ యనారోగ్యస్థితి యెట్టిదియో తెలిసికొనుట మనకుఁ గర్తవ్యము.

వృత్త్యనుసారముగ బ్రాహ్మణత్వ నిరూపణము.

త్రేతాయుగ ప్రారంభమున నార్య జాతియందు విజ్ఞాన విచారము సంపూర్ణముగఁ బ్రకాశించుచుండుటచే నాసమయమున వర్ణాశ్రమ వ్యవస్థ స్థాపింపఁబడెను.* ప్రతి వ్యక్తియు నపుడు తన స్వభావానుసారముగ వర్ణ నిర్ణయముఁ బొందెడి విధి యాకాలమున నుండెను. ఆయా వర్ణానుసారముగ నధికారమును బొందిన వారాయా వర్ణనిర్దిష్టములగు కర్మలను జేయుచుండిరి. శ్రమవిభాగవిధియు, స్వభావ నిరూపణ విధియుఁ దమకుఁ దోడ్పడుచుండ జగత్తునందలి సమస్త కర్మలును జక్కఁగ నిర్వర్తింపఁబడుచుండెడివి. తండ్రియొక్క వర్ణాశ్రమ ధర్మములే బిడ్డలకుఁగూడ స్వభావసిద్ధముగ నబ్బుచుండెడివి. జాబాలి, గౌతముఁడు, జనశ్రుతి, చిత్రరథుఁడు మున్నగువారల వైదికేతిహాసములే యిందుల కుదాహరణములు. తండ్రివర్ణము నిర్దిష్టమగుచుండెడి చోట్లఁ దత్సంబంధముగు స్వభావమును, వంశమును గూడ యోజించి వర్ణనిరూపణ చేయఁబడుచుండెడివారు. క్షత్రియుఁడగు నరిష్యంతుని వంశమున దగ్నివేశ్యుఁడను వాఁడు స్వయంజాతుకర్ణనాను మహర్షి యయ్యెను. వాని వంశీయులందఱు నగ్ని వేశ్యాయను లనఁబడువారలై ప్రసిద్ధ బ్రహ్మణుల సంఘములగుచున్నారు.

---

* ఆదౌ కృతయుగే వర్ణో నృణాం హంస ఇతి స్మృతః
కృతకృత్యాః ప్రజా జాత్యా తస్మాత్కృత యుగం విదుః
వేదః ప్రణవ ఏవాగ్రే ధర్మోఽహం వృషరూపధృత్
ఉపాసతే తపోనిష్ఠా హంసం మాం ముక్త కిల్బిషాః
త్రేతా ముఖే మహాభాగ ప్రాణాన్మే హృదయాత్త్రయీ
విద్యాప్రాదురభూత్తస్యా అహమాసం త్రివృన్మఖః
విప్రక్షత్రియవిట్ఛూద్రా ముఖబాహూరుపాదజాః
వైరాజాత్పురుషాజ్జాతా య ఆత్మాచార లక్షణాః

భా. 11-17-9 to 12.

ఐలవంశమందు క్షత్రియుఁడగు హోత్రుని పుత్రుఁడగు జహ్నువు బ్రాహ్మణుఁడయ్యెను. భరతవంశమునందు జన్మించిన భరద్వాజుఁడే వితథరాజు. వానివంశమందలి నరుఁడు మున్నగు వారలకు క్షత్రియ సంతానము కలిగెను. గార్గుఁడు మున్నగువారలకు బ్రాహ్మణ సంతానము గలిగెను. క్షత్రియుఁడగు భర్మ్యశ్వుని వంశమందు మౌద్గల్య గోత్రీయులగు శతానందుఁడు కృపాచార్యుఁడు మున్నగువారు జన్మించిరి. ఇట్టి యుదాహరణములు శాస్త్రములందసంఖ్యములుగ నున్నవి. వానిలోఁ గొన్నియే యిందుఁ బొందుపఱచినాను. ఈవిధముగ ప్రకృత సంస్కార మే కాలమునఁ బూర్తిగ సాగుచుండెనో ఆ కాలమున భారతీయుల యశస్సు మధ్యాహ్న సూర్యునివలె మిగుల ప్రభావవంతమై యుండెను. సర్వ జాతులును భారతీయులను జగత్ప్రభువులుగను, దండదాతలుగను, గురువులుగను, భావించి పూజించుచుండెడివారు. ఈజిప్టు, చైనా మున్నగు దేశములవార లాకాలమున భారతీయులయెడల భయభక్తులుగలిగి, వారలవలన సదుపదేశముల నందుచుండెడివారు.

వర్ణ వ్యభిచారము.

వర్ణాశ్రమరూపమగు ధర్మము దేశమునఁ జాలకాలము విశుద్ధ రూపమునఁ బ్రవర్తించిన పిమ్మటఁ గాలక్రమమున క్షాత్రస్వభావముగల జమదగ్నియు, నతని పుత్రుఁడగు పరశురాముఁడు సద్వైధరూపమున బ్రాహ్మణులమధ్యఁ బరిగణింపఁబడుటచే వారలు స్వార్థపరులై, స్వభావవిరుద్ధ ధర్మానుసారులై, బ్రాహ్మణులకును, క్షత్రియులకును, శాంతిభంగము కలిగించిరి. తన్మూలమున నాయుభయవర్ణములయం దేకలహ బీజము నాటఁబడెనో, దాని ఫలస్వరూపముగ నిప్పటి జన్మగతవర్ణ వ్యవస్థయేర్పడెను. కాలానుసరణముగ మన్వాదిశాస్త్రములందుఁ గూడ నీ యస్వాభావికవిధి గుప్తభావమునఁ బ్రవేశింపఁగాఁ దమ స్వవర్ణము ప్రాప్తించునను నాశలేని క్షత్రియులు బౌద్ధధర్మముల సృష్టించి తన్మూలమున బ్రాహ్మణులను సర్వనాశనముసేయుటకుఁ దలపెట్టిరి. వారలెపుడట్లుచేసిరో దాని ప్రతిక్రియయుఁ

కూడ సంతతులవర్తనముగనే యోజింపఁబడెను. దీనికిఁ బర్యవసానముగ జన్మగతవర్ణవిధానము మఱింత దృఢమయ్యెను. ఒకవంక నీ దుర్వ్యవస్థయు, వేఱొకవంక స్వదేశనిష్ఠయుఁ దమ్మునుబట్టి బలాఢ్యుండగు భారతవాసులగు నార్యసంతతి యిపు డుత్సన్నప్రాయమయ్యెను.

స్వభావ హీనతయే వర్ణ విశృంఖలతకు మూలము.

బ్రహ్మస్వభావములేని బ్రాహ్మణనామధారకులు స్వార్థపరత్వముతో ధర్మశాస్త్రరచనకుఁ దలపడి యితర వర్ణములను వంచించుటకు మొదలిడిరి. క్షత్రస్వభావములేని క్షత్రియులందఱును యుద్ధమం దసమర్థులగుటచే రాజ్యభ్రష్టులై తుదను బౌద్ధధర్మ ప్రచారము సలిపిరి. వణిక్స్వభావములేని వైశ్యగణము జైనాది ధర్మప్రచారము సేయుచు భారతదేశమందలి విపులవాణిజ్యమును నాశనము నొనర్చిరి. శూద్రస్వభావములేని శూద్రులందఱును తమ స్వభావమునకు విహితమగు కార్యములం దధికారులు కాకుండుటచే దస్యుప్రాయులైరి. ఇందువలన వేదాదిశాస్త్రచర్చలు దేశమునఁ గ్రమముగ రూపుమాసెను. మ్లేచ్ఛరాజులందఱును భరతఖండము నాక్రమించి యందధికారులైరి. ఓడవర్తకము పూర్తిగ రూపుమాసెను. సేవాధర్మముకూడఁ జక్కగా సాగలేదు. ఇట్లగుటచేఁ గలిపురుషుని యధికారము ప్రబలమయ్యెను.* అయ్యయో! సర్వజాతులకును శాసనకర్తయు, గురువునగు భారతీయార్యజాతికి నేఁటి కెంతగతిపట్టెను! ఈదుర్దశ కేవలజాతివార్ధక్యదశచేతఁ గల్గినదిగాక యవైధ

* గృహస్థస్య క్రియాత్యాగో వ్రతత్యాగో వటోరపి
తపస్వినో గ్రామసేవా భిక్షోరింద్రియలోలతా
ఆశ్రమాపసదా హ్యేతే ఖల్వాశ్రమవిడంబనాః
దేవమాయావిమూఢాం స్తానుపేక్షే తానుకంపయా
ఆత్మానంచే ద్విజానీయాత్పరం జ్ఞానధుతాశయః
కిమిచ్ఛన్ కస్య వా హేతోర్దేహం పుష్ణాతి లంపటః.

భా. 7.15.38 to 40.

వర్ణవిధానక్రమముచే సంభవించెనని యెలుఁగెత్తి చెప్పవచ్చును. ఏపరమేశ్వరుఁడు సర్వజీవులను, సర్వవిధులను నియంతయో, ఎవఁడు సర్వామంగళములను దొలఁగించి మంగళముల నొదఁగూర్పఁగల సమర్థుఁడో, అట్టిపరమేశ్వరుఁడు సంకల్పించినచో నొక శక్త్యావిష్ట పురుషుఁ డవతరించి యథార్థవర్ణధర్మమును మఱల సంస్థాపింపఁడునా? పురాణకర్తలుగూడ నావలెనే యిట్టియాశ పెట్టుకొని కల్కిదేవుని యాగమనముకొఱకుఁ బ్రతీక్షించుచున్నారు. మఱు, దేవాపిరాజుల యుపాఖ్యానమునందుఁగూడ నిట్టిప్రతీక్షణము దృష్టమగుచున్నది. ఇఁక మనము ప్రకృతవిధి ననుసరింతుము గాక.

వర్ణమునుబట్టి కర్మాధికారము.

ఏవర్ణము వారికేకర్మలు చేయుటయం దధికారముగలదో, ఆవిషయము ధర్మశాస్త్రములందు రచింపఁబడియె యున్నది. కానీ చిన్నిపొత్తమున దానినివివరముగ రచింపుట దుస్సాధము. అతిథులకొఱకు కన్నదానము సేయుట, పవిత్రతకొఱకుఁ ద్రిషవణస్నాన మాచరించుట, దేవపూజనము, దేవీపూజనము, వేదపఠనము, గురుస్థానస్వీకరణము, పౌరోహిత్యము ఉపనయనాది వ్రతములు, బ్రహ్మచర్యము, సన్న్యాసము మున్నగువానియందుఁ గేవలబ్రాహ్మణులకే యధికారము.

ధర్మయుద్ధము, రాజ్యశాసనము, ప్రజారక్షణము, పెద్ద పెద్ద దానములు సేయుట—వీనియందు క్షత్రియుల కధికారము.

పశుపాలనము, పశురక్షణము, కృషికార్యము, వాణిజ్యకార్యములందు వైశ్యుల కధికారము.

మంత్రరహితముగ దేవపూజనము, తక్కిన మూఁడు వర్ణములను సేవించుట యనువానియందు శూద్రుల కధికారము.

వివాహాదివ్రతములు, ఈశ్వరునియెడల భక్తి, పరోపకారము, సాధారణదానము లొసర్చుట, గురుసేవనము, ఆతిథ్యము, పావిత్ర్యము, మహోత్సవము, గోసేవనము, జగద్వృద్ధి కరణము, న్యాయ్యాచరణము మున్నగు సకలకార్యము లొనర్చుటయందు సర్వ వర్ణములయందలి స్త్రీలకును, పురు

షులకును, అధికారము గలదు. స్త్రీజనమునకు పతి సేవా కార్యమందే విశేషాధికారము గలదు. ఏ స్వభావముగలవారి కే కర్మ యుపయోగించునో, ఆ స్వభావముగలవారి కా కర్మ యొనర్చుటయం దధికారము గలిగియుండును. ఇదియే మూల సిద్ధాంతము. ఎవని కే కర్మలు చేయుటయం దధికారముగలదో, ఆ విషయ మెవరికి వారే తమ సరళబుద్ధి నుపయోగించి తెలిసికొనఁ గలిగియుండవలెను. అట్లు తెలిసికొనఁజాలనియెడల సమర్థుఁడగు గురువుచెంతకుఁ బోయి వాని నడిగి తెలిసికొనవలెను. నిర్గుణులగు భక్తగణమీ సకలవిషయములఁ గూర్చియు నింకను వివరముగఁ దెలిసికొన నిచ్ఛగించెనేని శ్రీమద్గోపాలభట్ట నిర్మితమగు "సత్క్రియాసార దీపిక" ను బఠింపనగును.

ద్వితీయవృష్టి—చతుర్థధార.

ఆ శ్ర మ వి చా ర ము.

శ్లో. నాహం విప్రోనచ నరపతిర్నాపి వైశ్యో నశూద్రో
నాహం వర్ణీ నచగృహపతి ర్నోవనస్థో యతిర్వా
కింతుప్రోద్యన్నిఖిలపరమానంద పూర్ణామృతాబ్ధే
ర్గోపీభర్తుః పదకమలయోర్దాస దాసానుదాసః.

వర్ణము, ఆశ్రమము.

మానవుని స్వభావము కర్మనిర్మాపకము నగును. మానవుని యాశ్రమము కర్మావస్థితికిని గారణములు. ఏ మానవుం డే యాశ్రమమందుండునో, ఆ యాశ్రమమునే యాధారము చేసికొని యతని కర్మ యవస్థితి నొందుచున్నది. కావుననే వర్ణమును, ఆశ్రమమును, బరస్పరాధారభూతములుగ నుండును. ఈ కారణము బట్టియే కర్మను వర్ణాశ్రమ ధర్మముగఁ జెప్పుదురు.

బ్రాహ్మణ స్వభావమునకే బ్రహ్మచర్యాధికారము.

బ్రహ్మచర్యము, గార్హస్థ్యము, వానప్రస్థము, సన్యాసమునని యాశ్రమములు నాలుగువిధములు. * బ్రాహ్మణ స్వభావముగలవారికే బ్రహ్మచర్యమం దధికారము. అట్టివాఁడు సంయత చిత్తుఁడై, శుద్ధాచారము గలిగి, యత్యంత వినీతభావముతో, నానావిధములగు శరీరకష్టముల నోర్చి, గురుకులమందు వసిం

---

* విప్రస్యాధ్యాపనాదీని షడన్యస్యాప్రతిగ్రహః
రాజ్ఞోవృత్తిః ప్రజాగోప్తు రవిప్రాద్వాకరాదిభిః 7.11.14.

చుచు నధ్యయనము సమాప్తియగు నంతవఱకు బ్రహ్మచర్యము నవలంబింప వలెను. అధ్యయనము పూర్తికాఁగానే గురువునకు దక్షిణ యొసఁగి వాని యనుమతి నొంది గృహస్థాశ్రమమునఁ బ్రవేశింపనగును.

మురారిగుప్తునిఁ బ్రశంసించు స్థలమున చైతన్య చరితామృతమం దిట్లు లిఖింపఁబడినది.

"ప్రతిగ్రహము సేయక దైన్యనకే ◆ వ్యాపారలబ్ధైన ధనము
సతత మాత్మవృత్తి మూలమున నగు ◆ నలుపఁ గుటుంబ భరణము"

చాతుర్వర్ణ్యములను గార్హస్థ్య ధర్మాధికారము.

గృహస్థాశ్రమమునందు సర్వ వర్ణములవారి కధికారము గలదు. బ్రాహ్మణులు బ్రహ్మచర్యము పరిపిన వెనుక గృహస్థాశ్రమము స్వీకరింతురు. క్షత్రియులు తమకుపకరించు సకల శాస్త్రములును యథోచితముగఁ బఠనము చేసి గురుకులమును విడిచి వచ్చి గృహస్థాశ్రమమును స్వీకరింతురు. వైశ్యులు పశుపాలనమునకును, వాణిజ్యమునకును, కృషికార్యమునకును ఉపయోగించు వేదవిద్యను మాత్ర మభ్యసించి వెనుక గృహస్థులయ్యెదరు. శూద్రగణము యుక్తవయస్కులు కాఁగానే గృహస్థ ధర్మ మంగీకరింతురు. ఏ మనుజుని కే వర్ణధర్మ మందధికారము గలదో తద్విషయము నతని కధ్యయనకాలము సమీపించుటకు ముందే తండ్రిగాని, కుల పురోహితుఁడుగాని, ఆర్యమండలిగాని, భూ

వైశ్యస్తువార్తా వృత్తిస్స్యాత్ నిత్యం బ్రహ్మకులానుగః
శూద్రస్యద్విజశుశ్రూషా వృత్తిశ్చ స్వామినో భవేత్ 7.11.15.
వృత్తిస్సంకరజాతీనాం తత్తత్కుల కృతా భవేత్
అచౌరాణామపాపానా మంత్యజాన్తేవసాయినః 7.11.30.
వృత్త్యా స్వభావకృతయా వర్తమానస్స్వకర్మకృత్
హిత్వాస్వభావజంకర్మ శనైర్నిర్గుణతామియాత్.
భా. 7.11.32.

స్వామిగాని నిర్ణయింపవలసియుండును. ఏ బాలుని యందే స్వభావము గనఁబడుచున్నదో, ఆ స్వభావానుగుణముగనే వానిచే నధ్యయన కార్యము చేయింపవలెను. అధ్యయన కార్యమం దొక్కింతయు నాసక్తి లేక, సేవా కార్యమం దభిలాషయు, దక్షతయుఁ గలవాని నధ్యయన కార్యాదులందు నియోగించుట నిష్ఫలమని యెఱింగి శూద్ర కర్మాభ్యాసము చేయించినచో, నతనికి సేవాకార్యమునందుఁ బాటవము గలుగును. గృహస్థుఁడు గాఁగానే యర్థోపార్జనము చేయుట తని కావశ్యకము. వేఱు వేఱు వర్ణముల వారర్థోపార్జనమునకై వేఱు వేఱుపాయము లవలంబింతురు. యజనము, యాజనము, అధ్యయనము, అధ్యాపనము, దానము, ప్రతిగ్రహణము ననునాఱును బ్రాహ్మణకర్మములు. వీనిలో యాజనము, అధ్యాపనము, ప్రతిగ్రహము ననువానిచే నర్థోపార్జనము సేయనగును. యజనము, అధ్యయనము, దానము ననువానిచే సాంసారిక స్థితియందుండి వ్యయము సలుపవలెను. క్షత్రియవర్ణము కరకుల్యాది గ్రహణము, అస్త్ర వ్యవసాయము మూలమున విత్తోపార్జనము చేసి సంసారపాలనమును, జీవికా నిర్వాహమును సలుపవలెను. పశుపాలనము, వాణిజ్యము, కృషికార్యము మూలమున వైశ్యగణమును, త్రివర్ణ సేవనముచే శూద్ర గణమును దమ తమ జీవికా నిర్వాహమొనర్పనగును. బ్రాహ్మణగణ మాపత్కాలమందు క్షత్రియులయు, వైశ్యులయు, ధర్మ మవలంబింపవచ్చును. కాని యెంతయో కఠినమగు నాపదవచ్చినప్పుడు తప్పఁ బైనిఁ జెప్పిన మూఁడు వర్ణములవారును శూద్ర ధర్మమవలంబింపరాదు. గృహస్థుఁడగు నతఁడు విధి పూర్వకముగఁ బెండ్లాది విధులను గన నగును. పిండ ప్రదానముచేఁ బితృదేవతల కృతజ్ఞతా స్వీకారమును, యజ్ఞాచరణముచే దేవతాపూజనమును, అన్నాదికముచే నతిథిసేవనమును, సత్య వ్యవహారమూలమున సర్వభూతార్చనమును సేయనగును. పరివ్రాజకులును, బ్రహ్మచారులును గేవల గృహస్థ సాహాయ్యముచేతనే జీవించువారు గావున గృహస్థాశ్రమము సమస్తాశ్రమములకంటె శ్రేష్ఠమైనది. వాన

వానప్రస్థ కృత్యములు.

ప్రస్థము మూఁడవ యాశ్రమము. వయఃపరిపాకము కలిగినంతనే తనభాగ్యమును బుత్రునికప్పగించియో, తనను సంతానములేనియెడల భార్యను దనవెంటఁ గొనిపోయియో గృహస్థుఁడు వనమందుఁ బ్రస్థానపూర్వకముగ వానప్రస్థాచరణము సలుపవలెను. అట్టిస్థితియందుఁ దనకుఁగల సుఖములన్నియు సర్వవిధములచేత నుపసంహరింపఁబడవలెను. నేలపైఁ బరుండుటయు, వల్కలముల ధరించుటయు, క్షౌరకర్మమును విడుచుటయు, మునివృత్తి నవలంబించుటయు, త్రిసంధ్యా స్నానమును, యథాసాధ్యముగ నభ్యాగతసేవనము, ఫలమూలభక్షణము. ఏకాంతస్థలమునఁ బరమేశ్వరారాధనము మున్నగునవి వానప్రస్థకర్మములు. సర్వవర్ణముల వారికిని వానప్రస్థాశ్రమమునం దధికారముగలదు.

సన్యాస కృత్యము.

సన్యాసమనునది చతుర్థాశ్రమము.* సన్యాసినే భిక్షుఁడనియు, బరివ్రాజకుఁడనియుఁ, బిలుతురు. పైనఁ జెప్పిన యాశ్రమత్రయమందున్న వారలలో నెవరైనను నితాంత వైరాగ్యపరులును, సంసారమునందు మమతాశూన్యులును, సర్వకష్టములు సహించువారును, తత్త్వజ్ఞులును, జనసంగమందు స్పృహలేనివారును, బ్రహ్మపరులును, నిర్ద్వంద్వులును, సర్వజీవులయందును సమబుద్ధిగలవారును, దయాళువులును, నిర్మత్సరులును, యోగయుక్తులునైనచో వారలు సన్యాసాశ్రమస్వీకారమున కధికారులగుచున్నారు. సన్యాసిగణము సదా యీశ్వరచింతనమునే చేయుచుండును. పల్లెయందు నొకరాత్రికి మించి నివసింపరు. పట్టణమునం దైదురాత్రుల కధికముగ నివసింపరు. చాతుర్మాస్యము నొక

---

* యర్హిచిత్తవిజయే యత్తః స్యాన్నిస్సంగోఽపరిగ్రహః।
ఏకోవివిక్తశరణో భిక్షుర్భైక్షమితాశనః॥

భా. 7.15.30.

యుచిత ప్రదేశమునందు విధివిహితముగఁ గడపుచుందురు. ప్రారంభావస్థయందు బ్రాహ్మణగృహములయందే భిక్ష స్వీకరింతురు. బ్రాహ్మణవర్ణము తప్ప నితరవర్ణము లెవ్వియు నీయాశ్రమమును స్వీకరింపుట కర్హములుకావు.

శారీరక సామర్థ్యముగాని, మానసిక సామర్థ్యముగాని లేని వారట్టి యాశ్రమము నవలంబించుటకును బనికిరారు.

దుర్బలులకు నాశ్రమాభావము.

అట్టివారలాయా యాశ్రమవాసుల యనుగ్రహముచేతనే జీవింపవలసియుండును. వారలకు యథాసాధ్యముగ సాయము చేయుచు నన్యాశ్రమముల వారలకును విధియైయున్నది. స్త్రీలు గృహస్థాశ్రమమును, సందర్భానుసారముగ వానప్రస్థాశ్రమమును దప్ప నితరాశ్రమములను స్వీకరింపుటకు వారలకు హక్కులేదు. ఎవతెయో ఒక యసాధారణశక్తిసంపన్నురాలగు నాఁడుది విద్యా, ధర్మ, సామర్థ్యములను సంపాదించి బ్రహ్మచర్య సన్యాసాశ్రమములను స్వీకరింపుటచేఁ దత్ఫలప్రాప్తి నందుటకు యత్నించిన యత్నింపవచ్చును, లేదా, పొందవచ్చును. కాని సాధారణముగఁ గోమలశ్రద్ధయు, గోమలశరీరమును, గోమలబుద్ధియుఁ గల స్త్రీలవిషయమై నిదియొక విధియని చెప్పుటకు మాత్రము వలనుపడదు.

స్త్రీలకు గార్హస్థ్యమే యుపయుక్తాశ్రమము.

బాగుగ నాలోచించినచో గృహస్థాశ్రమ మొక్కటియే యాశ్రమమని చెప్పవలెను. దీని నాధారము చేసికొనియే తక్కిన మూఁడాశ్రమములును సాగుచున్నవి. మానవజాతి స్వభావసిద్ధముగ గృహస్థధర్మ లక్షణములతో నొప్పుచుండును. విశేషాధికార లాభముగల యొకరొకరో స్వల్పసంఖ్యాకులు బ్రహ్మచర్యవానప్రస్థసన్యాసాశ్రమములను స్వీకరింతురు. అట్టివారలను మనము వేళ్ల

గృహస్థాశ్రమమే సాధారణోపయోగాశ్రమము.

పై లెక్కింపవచ్చును. అట్లయ్యును, నాయా యాశ్రమములందు కొన్నివిశేషాధికారములు లక్షితమగుచుండుటచే నీ నాలుగాశ్రమముల పృథక్స్థితి నిరూపింపనిదే సమాజజ్ఞానమునకు సంబంధించిన తాత్త్వికావస్థ సిద్ధింపనేరదు.

ధర్మశాస్త్ర సమూహము.

ఇటువంటి ధర్మశాస్త్రములందును, పురాణాదులందును, సమస్తస్మృతి శాస్త్రములందును గృహస్థాశ్రమ విధులన్నియు విపులముగ గాంచింపబడియున్నవి. సదాచారమను పేరిట మనువులును, ఋషులును, ప్రజాపతులును దనుచే రచింపబడిన శాస్త్రములలో నాయా సమయములందు గృహస్థుండే కార్యములు చేయవలయునో, ఏకార్యములు చేయఁగూడదో, తద్విషయము నాహ్నిక, పాక్షిక, మాసిక, షాణ్మాసిక, వార్షికాదుల రూపమున లిపిబద్ధ మొనర్చిరి. ఇవియు నసంఖ్యములై దేశకాలభేదములచే వివిధరూపములలో నొప్పుచుండును. అందువలన వాని సంక్షిప్తతత్త్వమేతప్ప మరేమియు వ్రాయుట కిచట వీలుచిక్కలేదు.

ద్వితీయ వృష్టి—పంచమ ధార.

ఆహ్నికము.

శ్లో. సంధ్యావందన భద్రమస్తు భవతే, భోస్స్నాన తుభ్యంనమో
భోదేవాః పితరశ్చ తర్పణవిధౌనాహం క్షమఃక్షమ్యతాం
యత్రక్వాపి నిషీద్యచేతసి యదూత్తంసస్య కంసద్విషః
స్మారంస్మార మఘంహరామి తదలంమన్యే కిమన్యేనమే.

గృహస్థుని శారీరిక మానసిక కృత్యములు.

బ్రాహ్మముహూర్తమున నిద్రలేచి, యాదినమునఁ బగటి యందును, రాత్రియందును పారమార్థికములను, ఐహికములు నగు నేయే కార్యములు చేయవలసి యుండునో, వాని నన్నిఁటి నొక్కమారు యోజించి స్థిరపఱచవలెను. ప్రత్యూష కాలమున శారీరకవిధి కవిరోధముగు స్థానవిశేషమునఁ బురీషవిసర్జనము చేసి ముఖమును, బాహువులు మున్నగు సర్వేంద్రియములను శుభ్రపఱచుకొనవలెను. నిర్మల జలమందు స్నానముచేసి యథాయోగ్యముగ శుభ్రవస్త్రముల ధరింప వలెను. తదుపరిఁ దనవర్ణధర్మానుసారముగు ధనార్జనోపాయముఁ గని తన్మాత్రమున నర్థసంగ్రహము సల్పవలెను. శరీరావస్థకు విరోధము కానిచో మధ్యాహ్నవేళనుగూడఁ దానమాడి యీశ్వరపూజనము, తర్పణాదికము మున్నగునవి యాచరింపవలెను. అప్పటి కన్నాదికము పదనమై సిద్ధముగ నున్నచోఁ గొంత సర్వభూతతృప్తికొఱకును, గొంతఁ బతితులకొఱకును, అసమర్థులకొఱకును వేఱుగనునిచి యతిథికొఱకు గృహప్రాంగణమందు నిలువఁబడి నిరీక్షింపవలెను. అతిథి దొరకెనేని వానికి శ్రద్ధాపూర్వకముగ

భోజనమిడవలెను. తనయూరివారి కాతిథ్యమిడవలయుననువిధి యెచ్చటను లేదు. ఇతరదేశములనుండి వచ్చినవారలును, సంబంధహీనులును, అకించనులునగు భోజనాభిలాషివ్యక్తులకు ముఖ్యముగ నాతిథ్యమివ్వనగును. అతిథి యొక్క గోత్రము, జాతి మున్నగువానినిఁ దెలిసికొనుటకుఁ బ్రయత్నింపరాదు. పాపరహితుఁడగు బ్రాహ్మణుఁ డరుదెంచెనేని వానికిఁ దప్పక భోజనమిడవలెను. తదుపరి గర్భిణులకును, ఆశ్రితులకును, వృద్ధులకును, బాలురకును భోజనమిడి వెనుకఁ దాను భుజింపవలెను. తూర్పుదెసగఁ గాని, ఉత్తరముఖముగఁ గాని కూర్చుండి భుజింపవలెను. ప్రశస్తమును, పవిత్రమును, పాపకర్ములచేఁ దాఁకఁబడనిదియును, సుపథ్యమును, నగు నన్నాదికమును పరిశుద్ధమగు పాత్రమునం దిడికొని భుజింపవలెను. అకాలమందు భుజింపరాదు. భోజనమైన వెనుక భగవచ్చింతనము సేయవలెను. సోమరితనము మాని యత్నక్లేశసాధ్యములు కాని కార్యములు తదుపరి నిర్వహింపనొప్పును. సచ్ఛాస్త్ర చింతనము సేయుచుఁ దద్దివస శేషాంశమును గడపవలెను. సాయంసంధ్యవేళను సమాహితచిత్తముతో సంధ్యావందనము సేయవలెను. మధ్యాహ్నకాలమందువలెనే సాయంసమయమందుఁగూడ నతిథి ప్రభృతులను బక్వాన్నాదులతోఁ దృప్తిపఱచి వెనుకఁ దానుభుజింపవలెను. అతిథి రాత్రివేళ శయనించుట కుచితమగు స్థానమును, శయ్యయు, నిడవలెను. గృహస్థమును, సంసజ్జితమును, నల్లి పిపీలికాదిశూన్యము నగు మంచమున శయ్యపైఁ దూర్పుతట్టునఁ గాని, దక్షిణపుతట్టునఁ గాని శిరస్సునిడికొని పరుండవలెను. పడమటివైపునఁ గాని, యుత్తరపు దిక్కునఁ గాని తలపెట్టి పండుకొనినచో రోగములుగలుగును. విధినుల్లంఘించి స్త్రీ సాంగత్యము సేయరాదు. వేయేల? సంక్షేపముగఁ జెప్పవలసివచ్చినపుడు గృహస్థుఁడు శారీరిక మానసికవిషయముల నుత్తమరూపమునఁ బరిపాలింపుచుఁ బాపరహితమగు నంతఃకరణముగలిగి, విశేషపరిశ్రమమూలమున ద్రవ్యసంపాదనము సేయుచుఁ దన నాధారము చేసికొని జీవించువారలను, గురుజనులను, అతిథులను, నిరా

ప్రతివ్యక్తులను లెస్సగఁబోషింపుచుఁ దనశరీరయాత్రను నలుపవలయుననియే చెప్పవలెను.

దైనిక కృత్యాదులు నిర్విఘ్న కర్తవ్యములు.

ఆహ్నికతత్త్వమందుఁ జెప్పఁబడిన విధులన్నియు నేఁటికాలమున సంపూర్ణరూపమున నాచరింపుటకు వలను పడదు. ఇతరదేశముల రాజనీతియు, వ్యవహారమును, దేశమందంతటను వ్యాపించినపుడు పూర్వమతనియమములను పాలించుట చాలఁగష్టము. ప్రస్తుతపు దొరతనమువారి సమస్తకార్యములును మధ్యాహ్నకాలమునందే నిర్వర్తింపఁబడుటచే ముందుగ భుజింపుటయు, వెనుక ధనోపార్జనకార్యముల నడుపుటయుఁ బ్రయోజనీయములైనవి. ఇంతియకాక కాలక్రమమున భారతదేశమున స్వాస్థ్యనీతియు మిగుల వెనుకఁబడినది. అందువలన వేళదప్పి భోజనము, త్రిషవణస్నానము, రాత్రిజాగరణము మున్నగునవి నలుపుట కెవరికిని సాధ్యము కాదు. ఆహారము, వ్యవహారము, స్నానము, శయనము మున్నగు సకలకార్యములు నెట్లునిర్విఘ్నములుగను పాపరహితములుగను నిర్వహింపుట కవకాశముగనుండునో, అట్లే యవియన్నియు నాచరణీయములని మనమహర్షుల ముఖ్యతాత్పర్యము. కావున నాయా యాశ్రమముల వారందఱును నివృత్తిపరులును, శ్రద్ధావంతులును, నగుచుఁ దమతమ వివేచనానుసారముగ నాహ్నికకార్యములను నలుపుట యుక్తము.*

* ప్రవృత్తంచ నివృత్తంచ ద్వివిధంకర్మవైదికమ్
ఆవర్తతే ప్రవృత్తేన నివృత్తేనాశ్నుతేఽమృతమ్
హింస్రం ద్రవ్యమయం కామ్యమగ్నిహోత్రాద్యశాంతిదమ్
దర్శశ్చపూర్ణమాసశ్చ చాతుర్మాస్యం పశుస్సుతః
ఏతదిష్టం ప్రవృత్తాఖ్యంహుతం ప్రహుతమేవచ
పూర్తం సురాలయారామకూపాజీవ్యాది లక్షణమ్.

భా. 7.15.47 to 49.

ఆయా దైనికకృత్యములు.

శారీరక, మానసిక, సామాజిక, పారలౌకిక నిష్ఠావిధుల సమూహమే యాహ్నిక కార్యములందుఁ బాలింపఁబడుచున్నది. ప్రాతరుత్థానము, దేహసంస్కారము, ఉచిత పరిశ్రమము, స్నానము, సకాలభోజనము, బలకారకములును, ఆరోగ్యకరములును, పుష్టికరములును నగు ద్రవ్యములను భక్షించుటయును, స్వచ్ఛ జలపానము, విహారము, శుభ్రపఱచిన వస్త్రములను ధరించుటయును, తొమ్మిదిగంటలకాలము దాటని నిద్రయు నను శారీరకవిధుల ననుదినమును బాలించుట మనసుఁ గర్తవ్యము. దినమంతయు నిర్వహింపవలసిన కార్యములను జింతించుటయుఁ, ధ్యానశిక్షయు, విమల విచార శిక్షయు, భూగోళ, ఖగోళ, ఇతిహాస, రేఖాగణిత, బీజగణిత, సాహిత్య, ప్రకృతతత్త్వ, రసాయనతత్త్వ, చికిత్సాతత్త్వ, పదార్థతత్త్వ, జీవగతి తత్త్వాదులగు వివిధ విద్యలయొక్క పరిశ్రమము నుపయుక్తరీతిని సలిపి తన్మూలమున మనోనిష్ఠావిధినిఁ బాలింపవలెను. న్యాయపూర్వకముగ ధనసంపాదనము, యథాసాధ్య సంతానపాలనము, ప్రయోజనీయమగు సామాజిక క్రియాసాధనము, జగదున్నతిని గూర్చు కార్యములలో నొప్పటియందు యథా సాధ్యప్రయత్నము, మున్నగునవాచరించి దైనికాహ్నిక క్రియలను నిర్వర్తింపవలెను. సంధ్యావందనాదికమగు పరలోక ధర్మాచరణ సంబంధ క్రియల మూలమునఁ బారలౌకికాహ్నిక క్రియల నొనర్పుటుచితము. కర్మలలో నధికాంశమాహ్నికములే. కొన్ని కర్మములుమాత్రము పాక్షికములు, కొన్ని మాసికములు, కొన్ని షాణ్మాసికములు, కొన్ని వార్షికములు, మఱికొన్ని విషమసామయికములును. నిత్యకర్మమాత్రమే యాహ్నికము. నైమిత్తిక కర్మములన్నిటిలోఁ గొన్ని కర్మలు సమసామయికములు; కొన్ని విషమ సామయికములును.

గృహస్థుని జీవనము సర్వదా పుణ్యమయమును, పాపరహితమును నై యుండవలెను. పుణ్యమయ జీవన వ్యవస్థ యింతవఱకును నిరూపింపఁబడి

నది. పాపకూపస్వస్థితి జీవుని కలవడు నభిప్రాయములో మిక్కిలి ప్రధానము లగు పాపములను గొన్నింటి నిచట వివరింతుము. *

ప్రధానపాపములు పదునొకండువిధములు. వానిని క్రింద జూపుచున్నాను.

—పాప శ్రేణీ విభాగము.—

(1) హింస, లేక, ద్వేషము.
(2) నిష్ఠురత.
(3) క్రౌర్యము, లేక, కౌటిల్యము.
(4) చిత్తవిభ్రమము.
(5) మిథ్యా వ్యవహారము.
(6) గుర్వవజ్ఞ.
(7) లాంపట్యము.
(8) స్వార్థ పరవశత.
(9) అపావిత్ర్యము.
(10) అశిష్టాచారము.
(11) జగన్నాశకార్యము.

నరహింస, పశుహింసయు.

(1) నరహింస, పశుహింస, దేవహింస యని హింస మూడువిధములు. ఇతరులకు నష్టము గలిగింపవలయునను కోర్కెకు హింస యని పేరు. ద్వేషమునుండి హింస యుత్పన్నమగుచున్నది. ఏదే నొక విషయమందాసక్తి కలిగియుండుటకు రాగమని పేరు. అట్టి

---

* స్తేయం హింసానృతం దంభః కామః క్రోధస్స్మయో మదః
భేదో వైరమవిశ్వాస స్సంస్పర్ధా వ్యసనానిచ
ఏతే పంచదశానర్థా హ్యర్థమూలా మతా నృణామ్
తస్మాదనర్థ మర్థాఖ్యం శ్రేయోఽర్థీ దూరత స్త్యజేత్.
భా. 11-23.18 & 19.

యెడ నొక విషయమునందు విరక్తి గలుగుటకుఁ బేరు ద్వేషము. ఉచితరాగము పుణ్యవిషయముగనే పరిగణింపఁబడుచున్నది. అనుచితరాగమునకే లోభత్వమని పేరు. రాగముయొక్క విపరీతధర్మమే ద్వేషము. ఉచితద్వేషము గూడఁ బుణ్యవిషయముగనే చెప్పఁబడుచున్నది. అనుచితద్వేషము ఈర్ష్యకును, హింసకును, గూడ మూలము. సంసారమునందుఁ బ్రవర్తింపుచుండు సర్వజనులును ఒకరియెడల నొకరు సౌహార్ద్ర ప్రీతితో వ్యవహరించుట కర్తవ్యము. పాపబుద్ధిగలవారు దీనులను వ్యతిరేకముగఁ బ్రవర్తించి యితరుల యెడ నిర్దయయు, హింసయుఁ బ్రకటించుచుందురు. హింస యనునది యొక గొప్ప పాపము. హింసాపరిత్యాగమే యందరకుఁ గర్తవ్యము. నరహింస యత్యంత గురుతరపాపము. ఏ నరుని మనము హింసింతుమో, ఆనరుని యందుండెడి మాహాత్మ్య తారతమ్యమును బట్టి మన మొనర్చిన హింసకు గురుత్వ లఘుత్వస్థితులు ప్రాప్తించుచున్నవి. బ్రాహ్మణహింస, జ్ఞాతిహింస, స్త్రీహింస, వైష్ణవ హింస, గురుహింస యను సకల హింసలును, నధికతర పాపయుక్తములు. పశుహింసయు సామాన్య పాపము గాదు. స్వార్థపరులై పశుహింస చేయునట్టి యుదరపరాయణులగు మానవులు మానవ ప్రవృత్తిని విడిచి పశుప్రవృత్తి నవలంబించిన వారగుచున్నారు. పశుహింస చేయుట మానిన గాని నరస్వభావము తేజోవంతము కానేరదు.

వేదాది శాస్త్రములందుఁ జెప్పఁబడిన పశుయాగము, బలిదానము మున్నగువాని యభిప్రాయము మానవుని పశుప్రవృత్తినిఁ గ్రమముగ సంకుచితపఱచుటయు, నట్టి ప్రవృత్తినుండి విరమింపుమని చెప్పుటయు ననియే.* వాస్తవముగఁ బశుహింస పశుధర్మమే కాని మానవధర్మము కాదు.

---

* లోకే వ్యవాయామిషమద్యసేవా, నిత్యాస్తు జంతోర్న హి తత్ర చోదనా
వ్యవస్థితిస్తేషు వివాహయజ్ఞ, సురాగ్రహైరాసు నివృత్తిరిష్టా
యద్ఘ్రాణభక్షో విహితస్సురాయా స్తథా పశోరాలభనం న హింసా
ఏవం వ్యవాయః ప్రజయా న రత్యై ఇమం విశుద్ధం న విదుస్స్వధర్మమ్.
భా. 11.5-11 & 13.

దేవహింస గూడ గురుతరమగు పాపము. ఈశ్వర పూజనములందు సకల మానవులును భిన్నభిన్న దేశములందు భిన్న భిన్న ప్రక్రియా విధానములు కలిగియున్నారు. ఆయా ప్రక్రియల ననుసరించుటచేతనే భగవద్భక్త్యుపాసనారూపమగు పరమధర్మము వారికి లభ్యమగుచున్నది. అనభిజ్ఞులును, అతాత్త్విక ధర్మనిరతులు నగు స్వల్పబుద్ధులు తమ ప్రక్రియా వ్యవస్థయే శ్రేష్ఠమైనదని చెప్పుచు సర్వదేశములందలి వ్యవస్థలను నిందింతురు; ఇంతేకాక, అన్యదేశములందలి యీశ్వర మందిరములను, ఈశ్వర చిహ్నములను గూడ నాశనము సేయుదురు. పరమేశ్వరుఁ డొక్కఁడేకాని యిద్దఱు గారు. కావున నిట్టి నికృష్టకార్యము లొనర్చుటచే నాయద్వితీయుఁడగు పరమేశ్వరునే హింసించినవారగుచున్నారు. సత్పురుషులిట్టి పశుప్రాయములగు పనులు చేయక వానిని సదా నిరసించుటయే ధర్మము. *

దేవహింస.

(2) నర ప్రతినిష్ఠురత, పశుప్రతి నిష్ఠురత యని నిష్ఠురత రెండు విధములు. నరస్త్రీలయెడల నిష్ఠురతఁ జూపుటచేతనే లోకమునందనేక విధములగు నుత్పాతములు సంభవించినవి; దయాగుణము జగత్తును బూర్తిగఁ బరిత్యజించెను; నిర్దయారూపమగు నధర్మము జగత్తునఁ బ్రవేశించెను. సిరాజ్ ఉద్దౌలా, నీరో (Sirajuddaulah, Nero) మున్నగు దుర్మార్గ వర్తనులచే లోకమున కెన్నియో అనర్థములు వాటిల్లెను. కావున నెవ్వని మనమందు నిష్ఠురతా ప్రవృత్తి తలసూపియుండెనో, అట్టివారు దయాగుణము నభ్యసింపుటవలనను, దయాప్రకటితములగు కార్యములను జేయుచుండుటవలనను, దన్నిష్ఠురభావమునుఁ గ్రమముగఁ బరిత్యజింపనగును. ఇప్పుడు మనదేశమున

నిష్ఠురత.

---

* యే కైవల్య మసంప్రాప్తా యే చాతీతాశ్చ మూఢతామ్
త్రైవర్గికా హ్యక్షణికా ఆత్మానం ఘాతయంతి తే

భా. 11.5.16.

నెలకొనియున్న క్షుద్రనీతి సంప్రదాయములందుఁ బశువులయెడ నిష్ఠురత యంగీకరింపఁబడియున్నది. ఇది యాసంప్రదాయ వ్యవస్థాపకుల యపయశస్సునే చాటుచున్నది. స్వార్థపరత్వముచే నాలియు, జాలియు లేని కొందఱు జనులు బండ్లకుఁ గట్టు యెద్దులకును, గుఱ్ఱములకును, ఎంతటి కష్టము గలిగించుచున్నారో, అదియెవ్వరైనఁ జూచినచో గుండెలు ప్రక్కలై తీఱును. అట్టిపశువులయెడ నిష్ఠురత మనము విడిచితీరవలెను.

కుటిలత.

(3) క్రౌర్యము, లేక, కుటిలతయను నదొకగొప్పపాపము. స్వార్థపరత్వముచేఁగాని, యజ్ఞానవశతచేఁగాని యొక మనుజుఁడు లోకమునుజనులయెడల వక్రబుద్ధితో వ్యవహరించుటకుఁ గుటిలత్వమని పేరు. విశేషద్వేషముగలిగించు కుటిలతకే క్రూరత్వమని పేరు. ఈరెంటియందు నాసక్తులగు వారలు ఖలు లనఁబడుదురు.

(4) మాదకసేవనము, వ్యభిచారప్రాబల్యము, నాస్తికత, జూద్యమునను నీనాల్గును జిత్తవిభ్రమము* నందలి భేదములు.

చతుర్విధ చిత్తవిభ్రమము (i) మాదకసేవనము.

మాదకసేవనముచే లోకమునందుఁ గలుగుచున్న యనర్థములనుగూర్చి వ్రాయుటఁ గష్టసాధ్యముగ నుండును. సమస్తపాపములును మాదకవస్తువులనే యాశ్రయించి యున్నవనిమాత్రము ఘంటాపథముగఁ జెప్పవచ్చును. అన్నిరకముల సారాయిలును, గంజా, సిద్ధి, చరస్, నల్లమందు, పొగాకు, పోఁకలు మున్నగునవి మాదకద్రవ్యములుగఁ బరిగణింపఁబడుచున్నవి. మాదకములోఁ గొన్నిచిత్తమునకుఁ దీక్ష్ణతకలిగించి

---

* అభ్యర్థితస్తదా తస్మై స్థానాని కలయే దదౌ
ద్యూతం పానం స్త్రియస్సూనా యత్రాధర్మశ్చతుర్విధః
పునశ్చయాచమానాయ జాతరూపమదాద్విభుః
తతో౽నృతం మదః కామం రజో వైరంచ పంచమమ్.

భా. 1.17.37 & 38.

మనుజుని స్వాస్థ్యమును జెఱచును. నల్లమందు చిత్తమును మిగుల శిథిలపఱచి మానవునిఁ బశుమాత్రునిగ నొనర్చును. పొగాకు పైనిఁజెప్పిన చిత్తక్షతా శైథిల్యముల నంటినిగలిగించి మానవప్రకృతికి జడత్వమునుగూర్చి తత్సేవకునిఁ దానులోఁబఱచుకొనును. మాదకసేవన మత్యంత భయానకమగు పాపము. దురభ్యాసమును గుదుర్చుటకై హితోపదేశము సేయుటకుఁదప్ప మఱియేకారణముచేతనైనను మాదకసేవిదగ్గ రెవఁడును బోఁగూడదు.

(ii) షడ్రిపు ప్రాబల్యము.

కామక్రోధ లోభమదమోహమాత్సర్యములను నీయాఱును మానవ చిత్తమునకు శత్రువులు. వీనికిఁ జిత్తము పైనధికారము కుదిరెనేని మానవుఁడు పాపాత్ముఁడగును. స్వచ్ఛందముగను, నిష్పాపముగను దేహయాత్రసాగుటకై వలయు సర్థోపార్జనము సేయించు ప్రవృత్తినిఁ గామమనరాదు. తద్వ్యతిరిక్తమగు వాసననే కామమని చెప్పవలెను. ఈకామమే మనకు సమస్తోపద్రవములను గలిగించును. కామము పరిపూర్తికాదేని నదియే క్రోధముగఁ బరిణమించును. క్రోధము గలిగినచో దానినుండియే కలహము, నిష్ఠురభాషణములు, ఇతరుల దేహములను నొప్పించుట, ఆత్మహత్యమున్నగు పాపకార్యములు చేయఁబడుచున్నవి. క్రమముగ లోభగుణముగూడఁ దలచూపి మనుజునిఁ బాపభూయిష్ఠునిగఁ జేయును.

అందఱికంటె నేను శ్రేష్ఠుఁడనని చెప్పుకొనుటయే మదము. మానవుఁడు తానెంత యల్పజ్ఞానుఁడనని చెప్పుకొనునో, అంతటి సద్గుణ మతనికిఁ గలుగును. మదపరిత్యాగమును జేసియే తీరవలెననుటచే యాథార్థ్య పరిత్యాగముగూడఁ జేయుమనియర్థము కాదు. తనవద్ద నేదైన సుగుణమున్నచో దానిపైఁ దానాధారపడియుండుట యుచితమే యగును. విశేషించి, "నేను భగవంతునికి దాసుఁడ" ననిఁ దన్నుఁగూర్చి చెప్పుకొనినచో మదగుణము తనచెంతకురాదు.

మోహము స్వభావసిద్ధముగఁ బెడుగుణము. ఒరులపచ్చ నోర్వలేని గుణమే మాత్సర్యము. ఇదియే సమస్తపాపములకును మూలము. ఈయాఱు గురుశత్రువులలో నేశత్రువు నరుని చిత్తము నాక్రమించినను దన్మూలమున నతనికిఁ జిత్తవిభ్రమము గలుగును.

(iii) నాస్తికత.

చిత్తవిభ్రమమునుండియే నాస్తికత కలుగుచున్నది. నాస్తికత రెండు విధములు. పరమేశ్వరుఁడు లేఁడను నిశ్చయము కలిగియుండుట మొదటిది. పరమేశ్వరుఁడున్నాఁడో లేఁడో యనుసందేహము కలిగియుండుట రెండవది. నాస్తికత యట్టిచిత్తవిభ్రమవిశేషమో అది మఱల మఱల మన కనుభవమునకు వచ్చుచునేయుండును. చిత్తవిభ్రమరూపమగు నున్మాదరోగముగల వారందఱును నాస్తికులైన నగుదురు; లేదా, సందేహవాదులైన నగుదురు. చిత్తము స్వస్థతఁ జెందియున్నప్పుడు చాలమంది కీశ్వరవిశ్వాసము ప్రబలముగ నేయుండును. కాని యీపాడురోగ మంకురించినచో నది పటాపంచలై యెచటఁబోవునో తెలియదు. ఒకవేళ నీరోగము మఱలఁ గుదిరినచో మఱల విశ్వాసముగలుగుచుండును. ఈయున్మాదగ్రస్తులగు వారిలోఁగూడఁ గొందఱనుదినమును "హరే కృష్ణ" యున్నగునామము లుచ్చరింపుచునే యుందురు. కాని వారిని బోయి యడిగినచో "నేనే ఆవస్తువు" నని చెప్పుదురు. ఇదంతయుఁ జిత్తవిభ్రమమే.

(iv) జాడ్యము.

జాడ్యము, లేక, ఆలస్యమనునదికూడఁ బాపములలెక్కలోఁ జేరినదియే. జడతలేకుండఁ జేసికొనుట పుణ్యవంతులకుఁ గర్తవ్యము.

(5) మిథ్యావ్యవహారము నాలుగువిధములు. ఎట్లనిన:—

(i) కల్లలాడుట (ii) ధర్మకాపట్యము (iii) వంచనము, లేక, మిథ్యాచరణము (iv) పక్షపాతము.

(i) మిథ్యాకథనము.

అబద్ధమాడుట సర్వథా నిషిద్ధము. అందులోఁ బ్రమాణము చేసి అసత్యము చెప్పుట యధిక దోషముగఁ జెప్పఁబడుచున్నది. కావునఁ గల్లలాడు పెట్టినవాఁ డుండును. ఎట్టియవస్థయందునుగూడఁ దగదు. సంసారవిషయములందు సదా అసత్యములు పలుకుచుండువాని సందఱును మిగులఁ దృణీకారభావముతోఁ జూతురు.

(ii) ధర్మకాపట్యము.

ధర్మ (మత) కాపట్యము చాల భయంకరమగు పాపము. ఇట్టి పాపాత్ములగు వారలు వైరాగ్యవతులుగ లోకమునకుఁ జెప్పికొందురు. తిలకధారణము, కంఠమునందు మాలలు, కౌపీనము, బహిర్వాసనము, యజ్ఞోపవీతము మున్నగు ధర్మచిహ్నములన్నియు బైటనఁ జక్కఁగఁ గనఁబడుచుండును. కాని లోపలవారలకు భగవద్భక్తి యుండదు. వీరలే ధర్మధ్వజులు.

(iii) వంచనము.

మనస్సులోనుండున దొకటియు, పైకిఁ జెప్పునది వేఱొకటియుఁ గలిగి యెవరు లోకమందుఁ గపటవృత్తి నాచరించుచుందురో వారలే వంచకులని చెప్పి, చూచినవా రందఱును వారల నేవగింతురు.

(iv) పక్షపాతము.

యథార్థపక్షము నెఱిఁగియు ఏకారణముచేత నైననేమి యన్యాయ పక్షమున నుండి దానిని సమర్థించుటకుఁ బేరు పక్షపాతము. ఇది యన్నివిధములచేతను వర్జనీయము.

త్రివిధ గుర్వవజ్ఞ.

(6) గుర్వవజ్ఞ మూఁడువిధములు. మొదటి తల్లిదండ్రుల ననాదరము సేయుట. రెండవది యుపదేశకుల ననాదరణము చేయుట. మూఁడవది యితర గురుజనుల ననాదరము సేయుట.

గురువులగువారు ప్రమాదవశమున నన్యాయముగ దండించినచో వారిపైనిఁ గొంచెమైనను గినుక వహింపరాదు. వినయముగను, నేర్పుతో

పను, వారలను బ్రసన్నులుగఁ జేయుటకే ప్రయత్నింపవలెను. గురుజనులిడు నట్టి న్యాయ్యములగు నాజ్ఞలను బరిపాలింపుచుండుటయే గుర్వాజ్ఞ.

(7) అర్థలాంపట్యము, స్త్రీలాంపట్యము, ప్రతిష్ఠాలాంపట్యము నని లాంపట్యము మూఁడువిధములు.

త్రివిధ లాంపట్యము.

ధనమందును, విషయాదులయందును గల లంపటత్వమునకే యర్థలాంపట్యమని పేరు. అర్థలాంపట్య క్రమమున మానవుని ధనాశయు, విషయాశయు, నమితముగఁ బెరిఁగి వానిసౌఖ్యమునంతయుఁ జెఱిచి వేయును. కావున నీలాంపట్యము దొలఁగుమార్గము సంక్షేపముగఁ జెప్పవలయుననిన, నిట్టియర్థముగాని, విషయముగాని యొకవేళ సంప్రాప్తించినపుడు మఱల వానిపై నాశ హృదయమునఁ బుట్టకుండునటులు చేయుటయే కర్తవ్యము.

స్త్రీలాంపట్యము మహాపాపములలో నొకటి. పరస్త్రీసంగము గాని, వేశ్యాసంగముగాని యెన్నఁడును జేయఁదగినది కాదు. తాను గట్టు కొన్నస్త్రీతో సహవాసము చేసినప్పుడు సైతము కొన్నికాలిక, సామాజిక విధులయందు దృష్టినిలిపియుంచుట యుక్తము. కొందఱుపురుషులు స్త్రీల చెప్పుచేతలలోఁ దిరుగుచుందురు. అట్టివారు సర్వనాశనమగుటలో సందేహములేదు. న్యాయవిరుద్ధముగ స్త్రీసాంగత్యముచేసినచో దేహదౌర్బల్యము, జననేంద్రియముల కయథాపరిపాలనము, బుద్ధిహానియు దౌర్బల్యమును, నల్పాయుష్కుగల సంతానమును సంభవించును. మనదేశమునఁ బురుషుని కిరువదియొక్క సంవత్సరములును, స్త్రీకిఁ బదునాఱుసంవత్సరములును, రాకపూర్వమే నిషేకముజరుపుట చాల ననుచితమగునని. పర్వదినమందును, స్త్రీ గర్భవతిగానున్నప్పుడును, ఋత్వవసానము సంభవించినపుడును, సంగము నిషేధింపఁబడుచున్నది. ధర్మప్రవృత్తినవలంబించి స్త్రీలాంపట్యమును హృదయమునుండి దూరస్థముచేయు టెల్లరకును గర్తవ్యము.

ప్రతిష్ఠాలాంపట్యమూలమున మానవుఁడొనర్చు సకలకార్యములును నితాంతస్వార్థపరము లగుచున్నవి. కావుననే దానినిఁగూడఁ బాపమని చెప్పి దూరగతము చేయుచున్నారు. ధర్మాచరణము నిక స్వార్థభావముతో నొనర్చుటుచితము.

(8) స్వార్థ సర్వస్వత మహత్తరమగు నొకపాపము. మానవ జీవనోన్నతి కొఱకును, పరలోకసంబంధమగు శాస్త్రమంగళలాభముకొఱకును, జేయఁబడు సకలయత్నములకును స్వార్థమని పేరు. ఇట్టి స్వార్థమును విడువవలసిన విధిలేదు. ఏయ్యది తనకును, లోకమునకును ఒకేకాలమున మంగళసాధనమగుచున్నదో, అదియే భగవంతుని దగు నొక యాజ్ఞావ్యక్తిగ ప్రవృత్త స్వార్థమని చెప్పనొప్పును. అట్టి స్వార్థమును విడిచితిమేని జగన్మంగళకార్యాచరణమునుండి విరమించినవారమే యగుచున్నాము. పరులకుఁ గేవలమమంగళముగూర్చు స్వార్థమే నిందనీయమగు స్వార్థమగుచున్నది. ఇట్టి స్వార్థపరత్వమువలననే తనపై నాధారపడియుండు వారియెడల దయాకార్పణ్యము, ఇతరులను సత్కరింపుటయందు సంకుచితబుద్ధియును, విరోధము, చౌర్యము, అసంతోషము, అహంకారము, మాత్సర్యము, హింసయు, లాంపట్యము, అసూయయు మున్నగు బహువిధపాపములు సంభవింపుచున్నవి. ఏమనుజుఁ డెంతవట్టు స్వార్థసర్వస్వత గలిగియుండునో, ఆమనుజుఁ డంతవట్టు తనకును, ఇతరులకును, అమంగళములఁ గూర్చువాఁడగుచున్నాఁడు. కావున స్వార్థసర్వస్వతారూపమగు పాపమును హృదయమునుండి తొలఁగించి దూరస్థము చేయకున్నచో మనుజుఁ డెట్టి సత్కార్యము చేయుటకును సమర్థుఁడై యుండఁడు. *

స్వార్థ పరత్వము.

---

* ప్రాయేణదేవ మునయ స్త్వవిముక్తకామా,
మౌనం చరంతివిజనే బరమార్థనిష్ఠాః,
నైతాన్విహాయకృపణాన్ విముముక్ష ఏకో,
నాన్యత్త్వదస్యశరణం భ్రమతోఽనుపశ్యే. భా. 7.9.44.

(9) శారీరక మానసిక భేదములను బట్టి యపావిత్ర్యము ద్వివిధము.

ద్వివిధమగు నపవిత్రత.

శారీరకమైనను మానసికమైనను, నదియే దేశగతాపావిత్ర్యమనియు, కాలగతాపావిత్ర్యమనియు, పాత్రగతాపావిత్ర్యమనియు మూఁడు విధములగు చున్నది. పవిత్రతలేని దేశమునకుఁ బోయినప్పుడు దేశగతాపావిత్ర్యము కలుగుచున్నది. దేశములోని మనుజులు నింద్య చరిత్రులగునప్పు డాయాదేశముల కపవిత్రత వాటిల్లుచున్నది. కావుననే ధర్మశాస్త్రములం దక్కారణ మ్లేచ్ఛదేశ గమనమునకును, వాసమునకును, అపావిత్ర్య దోషము చెప్పఁబడియున్నది. దేశజ్ఞాన లాభముకొఱకును, అన్యదేశములకు మంగళ మొనఁగూర్చుటకొఱకును, యుద్ధము చేసియో, కౌశలముఁ జూపియో ఆయాదేశములను దుష్టులవారినుండి తొలఁగించుటకొఱకును, లేక, ఆదేశము లందు ధర్మప్రచారము చేయుటకొఱకును, మ్లేచ్ఛ దేశగమనము సేయుట నిషిద్ధము కాదు. మ్లేచ్ఛదేశములయందలి క్షుద్రవిద్యలను, క్షుద్రమతములను దాసులవలెఁ బుచ్చుకొనుటకుఁ గాని, అచ్చటి జనులతో సహవాసముచేయు నభిప్రాయముతోఁ గాని మ్లేచ్ఛదేశగమనము సేయువారల యార్యజాతికిఁ దప్పక యవనతి కలుగును. ఇట్టి దోషము సంభవించినవారు ప్రాయశ్చిత్తార్హులగుదురు.

కర్మకాండవిషయమై యధికమాసములు మున్నగువాని కపవిత్రత చెప్పఁబడినది. సకలకర్మలును నియమితరూపమున విధ్యుక్తములై యుండుటఁ బట్టి ఆయా నియమితకాలములయం దాయా కర్మలు చేయుట యుక్తము. అధిక మాసములయందును, గ్రహణములు మున్నగు పెద్దపెద్ద ఘటనా సమయములయందును, నియమితకార్యములను నిర్వర్తించుట యక్రమము. ఏమన, నాయాపనులవిషయమై నాయాకాలము లకాలములనఁబడుచున్నవి. అకాలగతకార్యముల నపవిత్రత యాశ్రయించియే యుండును. అకాల స్త్రీగమనము, అకాల భోజనము, అకాల నిద్ర మున్నగు వ్యావహారిక కార్యములం దపవిత్రత ద్యోతితమగుచున్నది.

అపాత్రులచేఁ జేయఁబడు కార్యమునకుఁ దప్పక యపవిత్రత కలుగుచున్నది. త్రాగఁబోతులును, స్త్రీలంపటులును జేసిన వంటకమునకును, దేవతాపూజనమునకును, అపావిత్ర్యదోషము సంభవించుచున్నది. శరీరమును, వస్త్రమును, శయ్యయు, గృహమును శుద్ధపఱుపనియెడల నపవిత్రత కలిగితీరును. మలమూత్ర విసర్జనము చేసినపిదప జలప్రక్షాళనముచే నపావిత్ర్యదోషమును బాపుకొనుటుచితము. భయముచేతను, మాత్సర్యముచేతను, చిత్తమున కపవిత్రత కలుగుచున్నది, దానికిఁ జిత్తమునం దిఱికించుకుండుటయే కర్తవ్యము.

(10) అశిష్టాచారము గూడ నొక పాపకార్యమే. సత్పురుషుల వ్యవహారమునందుఁ గల సదాచారము నవలకుఁ ద్రోచి మ్లేచ్ఛాచారమే శ్రేష్ఠమైనదని స్థిరపఱచువారు అశిష్టాచారులు. మ్లేచ్ఛ సహవాసము కొంతకాలము చేయుటచేఁ బవిత్రమగు వర్ణాశ్రమధర్మము తమకు రుచింపక మ్లేచ్ఛులవలెనే స్వేచ్ఛావిహారము సలుపువారు విజ్ఞానసిద్ధమగు సదాచారమునకు విరుద్ధముగ సంచరించుటచేఁ బతితులగుచున్నారు. వీరుఁ గూడఁ బ్రాయశ్చిత్తార్హులే.

అశిష్టాచారము.

(11) జగన్నాశకార్యమైదువిధములు:—

—పంచవిధ జగన్నాశకార్యము.—

(i) సత్కార్యములకు వ్యాఘాతమొనర్చుట.
(ii) ఫల్గువైరాగ్యము.
(iii) ధర్మము పేరితో నసదాచార ప్రవర్తనము.
(vi) అన్యాయ యుద్ధము.
(v) అపచయము.

ఇతరు లెవ్వరైనను సత్కార్య నియుక్తులైనపుడు వానికిఁ దాను స్వయముగఁగాని, పరుల మూలమునఁగాని వ్యాఘాతమొనర్చుటకుఁ జేయు ప్రయత్నమే జగన్నాశకార్యమనఁబడును.

భగవద్భక్తివలనఁగాని, జ్ఞానమువలనఁగాని సహజముగఁ బుట్టిన విషయవైరాగ్యమే యుత్తమమైనది. కాని ప్రయత్నపూర్వకముగ సంపాదించిన వైరాగ్యము కేవల మమంగళకరము. సంసారమందుండి గృహస్థధర్మము నుత్తమమార్గమునఁ బాలించుట సాధారణ మానవులకుఁ గర్తవ్యము. యథార్థ వైరాగ్యము జన్మించినచో సన్యాసాశ్రమ విహితమగు నాచరణమునైన నవలంబింపవచ్చును. లేదా భగవత్సేవాపరుఁడగుచు గృహకార్య లంపటత్వము క్రమముగఁ దగ్గించుకొనుచునైన నుండవచ్చును. ఇట్లు చేయుటకే యథార్థవైరాగ్యమని పేరు.

యథార్థ వైరాగ్యము.

గృహనిర్వాహకము కష్టముగఁ దోఁచియో, లేక, గృహకల్లోలము లేవైనఁ గలుగుటచేతనో, కొందఱు గృహస్థధర్మమును విడుతురు. ఇది మిగులఁ బాపకార్యము. క్షణిక వైరాగ్యము గలిగిన మాత్రమున నాశ్రమ త్యాగము చేయుట కెవ్వరికి నధికారము లేదు. అజ్ఞానులగు కొందఱు తాముచేయునది తప్పని తెలియక, భక్తిని దరువాత సంపాదింపవచ్చునని యాలోచించి, ముందు "వైరాగి" వేషము వేసి దాని కనుకూలములగు వైరాగ్యచిహ్నము లన్నియు ధరింతురు. ఇది కేవలము పిచ్చికార్యము. వారల వైరాగ్యము స్వభావసిద్ధముగఁ గలిగినది కాక క్షణిక వైరాగ్యమగుటచే వేషధారణచే భక్తి కలుగు టసంభవము. కుదరు జరుగునదేమనినఁ గొన్నాళ్లకీ వైరాగ్యము పూర్తిగ నంతరించి తద్వేషధారికి దుష్ప్రవర్తనమును, ఇంద్రియలోలత్వమును గలిగించును. సాధారణముగ నెవ్వఁడైనను దనకుఁ గలిగియున్న వైరాగ్యాధికారము ననుసరించియే తాను దద్రూపమగు నాచారమునందుఁ బ్రవర్తింపుటకు యోగ్యుఁడగుచున్నాఁడు. తమతమ యధికారముల కనురూపముగ నేయే యాచారములు నిరూపింపఁబడినవో, ఆయా యాచారములే ఆయా యధికారుల విషయమై సదాచారములగుచున్నవి. * అధికార విచా

* స్వే స్వేఽధికారే యా నిష్ఠా స గుణః పరికీర్తితః
విపర్యయస్తు దోషః స్యాదుభయోరేష నిశ్చయః.

భా. 11.21.2.

రము చేయకుండఁ దనకధికారము లేని యాచారము నవలంబించినపుడు తనకును, లోకమునకును గూడ ననిష్టము వాటిల్లును. ఉచ్చాధికారమునకు యోగ్యులు కాకున్నను కొందఱు దుష్టాలోచనములు మనమున నిడికొని, ఆయధికారమునకు సంబంధించిన కార్యములన్నియును దాము చేయుచుందురు. ఇందువలనఁ గ్రమముగ జగన్నాశమే యగుచున్నది.

ధర్మ (మత) ము పేరితో దురాచారములు జరుగుట యనేక స్థలము లందుఁ జూచుచున్నాము. కపట సన్యాసుల వర్ణాశ్రమ లోప రూపమగు ధర్మ ప్రవర్తనమును, అట్లే నేడా, బాఉల్, కర్తాభోజా, దర్వేష్, కుంభపటియా, అతిబాడీ, స్వేచ్ఛాచారి, కపట బ్రహ్మవాది మున్నగు వార లొనర్చు వర్ణాశ్రమ విరుద్ధ కృత్యములన్నియును, అత్యంత హానికరములు. ఇట్టి కార్యము లొనర్చువారు సంపాదించు పాపములు జగన్నాశన హేతువులుగ నెఱుంగవలెను. సహజీయుఁడు, నేడా, బాఉల్, కర్తాభోజా మున్నగువారు చేయు నక్రమమగు స్త్రీసంపర్కము కేవల ధర్మవిరుద్ధమైనది.

రాజ్యవృద్ధికొఱకు కొన్నికొన్ని యుద్ధములు చేయఁబడుచున్నవి, అవి యన్నియు నధర్మములును, జగన్నాశకములును నగు కార్యములు. ధర్మశాస్త్రములందు ధర్మయుద్ధమే చెప్పఁబడినది కాని యితర యుద్ధములు చెప్పఁబడలేదు.

పాపము, అపరాధము.

అర్థము, సమర్థత, సమయము, సామగ్రియు, న్యాయ రీతిని వ్యయపఱచుటయే విధి. అన్యాయరూపమున వ్యయపఱచినచో నపవ్యయమనియెడి పాపము సంభవించును. పాత్ర గౌరవలాఘవములను బట్టి పాపములకు గురుత్వ లఘుత్వములు సిద్ధించుచున్నవి. గురుత్వ లఘుత్వానుసారముగనే పాపము, పాతకము, అతిపాతకము, మహాపాతకము మున్నగు నామములు కలుగుచున్నవి. మానవులయెడలను, ఈశ్వరుని యెడలను జేయఁబడు పాపము నపరాధమందురు. అపరాధమనునది పాపము

అన్నిటికంటెఁ గఠినమైనది కావున విడువఁదగినది. రాఁబోవు వృష్టియందు ముఖ్యప్రవృత్తి సహితముగ విధి విచారింపఁబడును.

త్రైవర్గిక ధర్మము, ఆపవర్గిక ధర్మమును.

ఈ చిన్నగ్రంథమందు ధర్మాధర్మములు, పాపపుణ్యములు, విధినిషేధములు కేవల దిగ్దర్శనప్రాయముగనే విచారింపఁబడినవి. వీనింగూర్చి విశేషముగఁ దెలిసికొనఁగోరువారు మహాత్ములచే రచింపఁబడిన యిరువది ధర్మశాస్త్రములయందును, ఇతిహాసములయందును, పురాణములయందును, గల తత్సంబంధ విషయములను బఠింపవలెను. నశ్వరమగు నీలోకమున ధార్మిక జీవన మొక్కటియే యుత్కృష్ట విషయము. కావున నందఱు నట్టి జీవనలాభము పొందుటకై ప్రయత్నింపు టుచితము.* సత్కర్మలన్నియును త్రైవర్గికములనియు, ఆపవర్గికములనియు రెండువిధములు. త్రైవర్గిక ధర్మ మనిత్యమును, కర్మకాండమయమును, క్షుద్రమును, స్వార్థపరమును. ఆపవర్గికధర్మ మూర్ధ్వస్థితి గలదియును, మోక్షస్థితి నిచ్చునదియు, నగుచున్నది. కృష్ణభక్తి రూపమగు విశుద్ధాపవర్గిక ధర్మ మన్నిఁటికంటె శ్రేష్ఠమును, కాలరహితమును. ఈధర్మమున మోక్షాభిసంధి యించుకయు లేదు. భక్తియే దానిస్వరూపము.

---

* వర్ణాశ్రమవతాంధర్మ ఏష ఆచారలక్షణః

సఏవ మద్భక్తియుతో నిశ్శ్రేయసకరః పరః.

భా. 11.18.48.

ముఖ్య విధియను వైధీ భక్తియొక్క సాధారణ విచారము.

తృతీయ వృష్టి—ప్రథమ ధార.

వైధీభక్తిలక్షణము.

శ్లో. భక్తిస్త్వయి స్థిరతరా భగవన్! యది స్యా
ద్దైవేన నః ఫలిత దివ్య కిశోరవేషః
ముక్తిస్స్వయం ముకుళితాంజలి సేవతేఽస్మాన్
ధర్మార్థ కామ గతయస్సమయ ప్రతీక్షాః.

ఆర్థికధర్మము, పారమార్థిక ధర్మమును.

శాస్త్రీయ విధినుండి యుత్పన్నమైన ధర్మమును వైధ ధర్మమందురు. వైధధర్మము రెండువిధములు. మొదటి దార్థికము, లేక త్రైవర్గిక వైధధర్మము. రెండవది పారమార్థికము, లేక, అపవర్గిక వైధ ధర్మము. ధర్మార్థ కామము లను మూఁటికిని వర్గమని పేరు. వీనిచే నేధర్మము సాధింపఁబడుచున్నదో, అది త్రైవర్గిక ధర్మము. ఈ ధర్మమువలన శారీరిక, మానసిక, సామాజిక, న్యాయపర (Ethical) జీవనముల యున్నతి సాధింపఁబడుచున్నది; మఱియు శరీర వినాశానంతరము స్వర్గసుఖము కలుగుచున్నది. స్వర్గసుఖ మనిత్యమైనది. దానిని భోగించి జీవుఁడు మఱలఁ గర్మభూమి కేతెంచును. ఇంతకు ముందు విస్తరింపఁబడిన వర్ణాశ్రమ ధర్మమే వాస్తవమగు నార్థికధర్మము. ధర్మార్థకామములను నీమూఁడు నొక దాని కింకొకటి ఫలమగుచుఁ జక్రాకారముగఁ బ్రవర్తింపుచుండును. జీవుఁడు వీనిచేఁ గర్మజడుఁడే యగుచుండును గాని ముక్తిలాభము నొందఁజాలఁడు. ఈ త్రైవర్గిక ధర్మమునకుఁ దాత్పర్య మైహికార్థలాభమే కనుక దీని నార్థిక

మను పేరు వచ్చెను. కర్మమున కెన్నెన్ని యవాంతరఫలములు గలవో వాని సముదాయమున కంతటికి సర్గమని పేరు. * అర్థము మొదలుగ గర్భరూపము వహించి యితరార్థములకుఁ గారణభూతమగుచున్నది. ఈధర్మార్థశృంఖలము పరిపూర్తి నొందినపిదప సంపాదింపఁబడు సర్గమునకే పరమార్థమనియు, సమ

---

* బ్రహ్మవర్చసకామస్తు యజేత బ్రహ్మణస్పతిం
ఇంద్రమింద్రియకామస్తు ప్రజాకామః ప్రజాపతీన్
దేవీంతుమాయాం శ్రీకామస్తేజస్కామో విభావసుమ్
వసుకామో వసూన్రుద్రాన్ వీర్యకామస్తు వీర్యవాన్
అన్నాద్యకామస్త్వదితిం స్వర్గకామోదితేస్సుతాన్
విశ్వాందేవాన్ రాజ్యకామస్సాధ్యాన్ సంసాధకోవిశామ్
ఆయుష్కామోఽశ్వినౌదేవౌ పుష్టికామ ఇలాంయజేత్
ప్రతిష్ఠాకామః పురుషో రోదసీ లోకమాతరౌ
రూపాభికామోగంధర్వాం స్త్రీకామోప్సర ఊర్వశీం
ఆధిపత్యకామస్సర్వేషాం యజేత పరమేష్ఠినం
యజ్ఞంయజేద్యశస్కామః కోశకామః ప్రచేతసం
విద్యాకామస్తుగిరిశం దాంపత్యార్థ ఉమాంసతీం
ధర్మార్థఉత్తమశ్లోకం తంతుం తన్వన్పితౄన్యజేత్
రక్షాకామః పుణ్యజనాన్ ఓజస్కామోమరుద్గణాన్
రాజ్యకామోమనూన్దేవాన్ నిరృతిం త్వభిచరన్యజేత్
కామకామో యజేత్సోమ మకామః పురుషంపరం
అకామస్సర్వకామోవా మోక్షకామ ఉదారధీః
తీవ్రేణభక్తియోగేన యజేతపురుషంపరం
ఏతావానేవ యజతా మిహ నిశ్శ్రేయసోదయః
భగవత్యచలోభావో యద్భాగవతసంగతః.

భా. 2.3.2 to 11.

స్వర్గమనియుఁ జేయు. బహుదేవతానిష్ఠ, లేక, భగవన్నిష్ఠయే త్రైవర్గిక ధర్మ లక్షణము. ఇందులకుదాహరణ మిచ్చుచున్నాను. వివాహమునకు వారికర్మము, సంతానోత్పత్తి దానికర్థము. సంతానోత్పత్తి కర్మరూపము వహించినపుడు (సంతతివారు పితృకర్మ చేయునపుడు) పిండప్రదానరూపమున స్వర్గము సాధింపఁబడుచున్నది. పిండప్రదానము మూలఁ గర్మరూపము వహించినపుడు పితృలోకప్రాప్తియను నర్థము కలుగుచున్నది. పితృలోకప్రాప్తిచే సంతానమునను మంగళరూపమగు నర్థము సమకూలుచున్నది. సంతాన శుభోదర్కము మూలఁ గర్మరూపము వహించినచో నది యితరార్థములకుఁ గారణమగుచున్నది. ఇవన్నియు ననిత్యఫలజనకములు.* సంతానసుఖము, తదుపరిమోక్షజనితశాంతి,—యీరీతిగ బ్రహ్మసుఖపర్యంతము ధర్మార్థశృంఖలము సాగుచుండును. బ్రహ్మసుఖము స్వప్రకాశమై పరమపురుష సేవారూపమున నెపుడు పరిణమించుచున్నదో, అప్పుడర్థశృంఖలము పరిపూర్తిఁ జెంది పరమ ఫలరూపమగు పరమార్థలాభ మొక్కటియే చేకూరుచున్నది. అపవర్గశబ్దమునకు మోక్షమనియు, భక్తియనియు రెండర్థములు గలవు. మోక్షప్రాప్తిచే నాత్మ జడముక్తమగుచు నిత్యధర్మరూపమగు భక్తి లాభమునొందును.

ధర్మమెంతపర్యంత మర్థమును మాత్ర ముద్దేశించుచుండునో, అంత పర్యంతమా ధర్మ మార్థికమనియే చెప్పఁబడును. కాని యెప్పుడది పరమార్థము నుద్దేశించునో, అప్పుడు దానిని పరమార్థ ధర్మమనియే చెప్పనగును.

---

* తావత్స మోదతే స్వర్గే యావత్పుణ్యం సమాప్యతే
క్షీణపుణ్యః పతత్యర్వాగనిచ్ఛన్ కాలచాలితః
కర్మాణి దుఃఖోదర్కాణి కుర్వన్ దేహేన తైః పునః
దేహమాభజతే తత్ర కిం సుఖం మర్త్యధర్మిణః
లోకానాం లోకపాలానాం మద్భయం కల్పజీవినాం
బ్రహ్మణోఽపి భయం మత్తో ద్విపరార్ధపరాయుషః.

భా. 11.10.26, 29 & 30.

ఆస్తికధర్మమునకే నైతికధర్మమనియు, స్మార్తధర్మమనియు నామాంతరములు.

ఆస్తిక పారమార్థిక ధర్మముల పృథక్త్వము.

పారమార్థికవైదిక ధర్మమునకే సాధనభక్తి యని పేరు. నైతిక, మనఁగా, స్మార్తధర్మమందు నిర్వర్తింపఁబడు నిజ్య, వందనము, సంధ్యోపాసనము, యజ్ఞేశ్వరపూజనము మున్నగు నీశారాధనములు పారమార్థికములు గావు. ఏమన, నట్టి నిత్యములును, నైమిత్తికములును నగు నీశ్వరపూజనములచే ధార్మికుని జడస్వభావవృత్తియు, సామాజికోన్నతియుమాత్రమే సాధింపఁబడుచున్నవి. అర్థసంపాదనమే యీపూజలకన్నింటికిని ఫలమగుటయు, నట్టి యర్థలాభము నొందినవెనుక నీపూజలతోఁ బనిలేకుండుటయు, స్పష్టమే కనుక నీపూజలు కర్మరూపములే యగుచున్నవి. స్మార్తధర్మనీతులలో నీశ్వరపూజనముగూడ నొకనీతిమాత్రమే యగుటచేతను, నిత్యభగవ దనుశీలనలక్షణము దానియందు లేకుండుటచేతను, అది పారమార్థికవిధి కానేరదు. లోకమునందుఁ గననగు శారీరక, మానసిక, సామాజిక సుఖసాధనములగు కర్మలన్నియును నైతికములు. తాత్త్వికరూపమున నీశ్వరు నంగీకరింపక ప్రవృత్తిబోధన నైతికకార్యమునందుపాసనారూపముగ నంగీకరించుటచేఁ దత్పూజనము నైరీశ్వరికధర్మమే యగుచున్నది. నాస్తిక ప్రధానుఁడగు కాంట్ (Compte) అనునతఁడు చిత్తబోధనమగు నీతోపాసనాపద్ధతి నొకదానిని వెలువరించెను. కర్మమార్గమందలి యీశ్వరారాధనముగూడ నించుమించుగ నట్టిదే. యోగశాస్త్రమునం దీశ్వర ప్రణిధానముచేఁ జెప్పఁబడిన యోగసిద్ధికూడ తద్రూపమైనదే. కాని భక్తిశాస్త్రమునందుఁ జెప్పఁబడిన వైధీభక్తి వ్యవస్థమాత్రము విశుద్ధమగు కేవలాపవర్గధర్మము. బాగుగ విచారించినచో నైతిక (స్మార్త) మతమునకు సంబంధించిన విధిమయమగు నాస్తికధర్మమునకును, ఈశానుగత్యరూపమగు నిత్యవైధపారమార్థికధర్మమునకును ఇంతింతని చెప్పుటకు వీలులేని తాత్త్వికభేదము కలదు. ఈతాత్త్వికభేదము కర్మస్వరూపమునకు సంబంధించినది కాక చిత్తమునందలి నిష్ఠకు సంబంధించినదిగఁ జెప్పఁబడుచున్నది. నిరీశ్వరనైతికుల

కును, కర్మక్రియలకు స్మార్తగణమును, కేవలనైతికనిష్ఠనే ప్రధానముగఁ జెప్పి విధినియామక ధర్మముయొక్క యుపధిని సంకుచితపఱచి ధర్మార్థకామములనే ప్రధానములుగఁజేసి, యాధర్మమునకుఁ త్రైవర్గికాకారమునిచ్చిరి. వైధపారమార్థిక భక్తగణము వైధార్థిక ధర్మఫలములకు ధర్మార్థకామములకు మొదట నపవర్గ (మోక్ష)మును, దదుపరి నిరుపాధిక ప్రీతిరూపమగు నపవర్గాంతఫలలబ్ధియును, జేర్చి, యాధర్మపద్ధతియును వృద్ధిబొంది దానికి యాకృతిఁగల్గించిరో అదికేవలము భిన్నమగునదనియే తెలియవలెను. నైతికధర్మము వాస్తవముగఁ బారమార్థికధర్మమునందుఁ జేరిన యొకఖండ ధర్మవిశేషము. వైధధర్మమున కెప్పుడు పూర్ణత్వము సిద్ధించెనో, అప్పుడది ముఖ్యవిధియను పేరువహించి పారమార్థికధర్మముగఁ బరిణతినొందుచున్నది.* ఆర్థికవైధధర్మమున కన్నిలాభము కలిగినచో నదియే పారమార్థికవైధధర్మమగుచున్నది. ఈకాలానుగత్యరూపమగు జీవుని నిత్యధర్మము వార్థికవైధధర్మములోఁ జేర్చినచో వార్థికవైధధర్మమనెడి ముకుళము పారమార్థికవైధధర్మరూపమున వికసించును. సంసారాసక్తుఁడగు జీవుఁడు పారమార్థికధర్మము నవలంబించినను వర్ణాశ్రమగతమగు వైధార్థికధర్మమును విడువఁగూడదు. వర్ణాశ్రమ ధర్మసాహాయ్యముచే శరీరము, మనస్సు, సమాజము నానావిధములుగఁ బుష్టిలాభము నొందుచున్నవి. అట్టిపుష్టిగలిగి మనుజుఁడు స్వచ్ఛందవృత్తితో సుఖాసీనుఁడయ్యెనేని వానియాత్మ పరమేశ్వరారాధనమొనర్చుచు నిత్యానందలాభము నొందుచుండును.† వైధార్థికధర్మము కర్మకాండ

---

* స వై పుంసాం పరో ధర్మో యతో భక్తిరధోక్షజే
అహైతుక్యప్రతిహతా యయాత్మా సుప్రసీదతి
వాసుదేవే భగవతి భక్తియోగః ప్రయోజితః
జనయత్యాశు వైరాగ్యం జ్ఞానంచ యదహైతుకం.

భా. 1.2.6 & 7.

అతః పుంభిర్ద్విజశ్రేష్ఠా వర్ణాశ్రమవిభాగశః
స్వనుష్ఠితస్య ధర్మస్య సంసిద్ధిర్హరితోషణం.

భా. 1.2.13.

యనియు, వైధపారమార్థికధర్మము భక్తి, లేక, సాధనభక్తియనియుఁ జెప్పఁబడుచున్నది. కావున వైజ్ఞానిక విచారమందు గౌణవిధిరూపమగు కర్మ మొకపర్యాయముగను, ముఖ్యవిధిరూపమగు భక్తి వేఱొకపర్యాయముగను జెప్పఁబడినవి.

భక్తిలాభమునకు ద్వివిధ ప్రథ.

ఇచట మఱియొకవిషయముగూడ విచారింపవలసియున్నది. జీవునికి భక్తిలాభము గలుగుటకు మార్గములు రెండుగఁ జెప్పఁబడినవి. అందొకటి క్రమోన్నతి ప్రథయు, రెండవది యాకస్మిక ప్రథయును. శ్రీచైతన్య చరితామృతమున మధ్యఖండమందు శ్రీరూపగోస్వామికి శ్రీమన్మహాప్రభువు క్రింద వివరించిన క్రమోన్నతి ప్రథ నుపదేశించెను.

—జీవశ్రేణివిభాగము.—

“ — బద్ధులగు ◆ జీవు లసంఖ్యాకములు
వానియందుఁ గననగు రెండగు స్థా ◆ వరజంగమభేదములు
కానిపింతు జంగములఁ దిర్య ◆ క్ఖలజలచరభేదములు
వానియందు నత్యల్పసంఖ్యగల ◆ వారలు నిజముగ నరులు
ఆనరులం దధికసంఖ్య బౌద్ధులు ◆ యవనపుళింద శబరులు
వేదనిష్ఠులందు సగమునందిది ◆ వేషధారివర్తనము
వేదకర్మాల్యాపరతులు; వారికి ◆ లేదు ధర్మచింతనము
ధర్మాచారము గల వారలలోఁ ◆ గర్మనిష్ఠులే మెండు
కర్మనిష్ఠు లొక కోటియందు నొ ◆ కఁడు జ్ఞాని మాత్రము యుండు
కోటిజ్ఞాన నిష్ఠులయందుండు నొ ◆ కొఱుఁడు ముక్తపురుషుండు
కోటిముక్త జనులం దరుదుగఁ జి ◆ క్కునొక కృష్ణభక్తుండు
శాంతలక్షణము గలది సుమ్ము ని ◆ ష్కామమగు కృష్ణభక్తి
శాంతిమీరఁదగు భుక్తిముక్తి వాం ◆ ఛలుగల దోసప్రవృత్తి.

భక్తజీవన సర్వశ్రేష్ఠత్వము.

వృక్షాదులగు సకలస్థావరములును ఆచ్ఛాదితచేతనములు. తిర్యక్కులు, జలచరములు, స్థలచరములును, సంకుచితచేతనములు. పుళిందులు, శబరులు మున్నగు వన్యజాతులును, విజ్ఞానశిల్ప సభ్యతాసంపన్నులగు మ్లేచ్ఛగణములును, నీతిశూన్యులు. బుద్ధుఁడు మున్నగు నిరీశ్వర మానవగణము కేవల నైతికులు. హృదయముచేఁ గాక నోటిచే వేదప్రమాణము నంగీకరించువారు కల్పితసేశ్వరనైతికులు. ధర్మప్రవర్తకులగు వారలే వాస్తవసేశ్వర నైతికులు. వారిలో నెవరో శుద్ధతత్త్వజ్ఞాననిరతులుగూడ నుందురు. అనేక తత్త్వజ్ఞానులలోఁ గొందఱుమాత్రమే జడబుద్ధి ముక్తులు. కోటిజడబుద్ధి ముక్తులలో నెవరో యొకరు భక్తిని స్వీకరింతురు. సేశ్వరనైతికులలోనైనను భోగరూపమగు కర్మఫలమును, ముక్తిరూపమగు జ్ఞానఫలమును, సిద్ధిరూపమగు యోగఫలమును నభిలషించువారికి మాత్రము శాంతిముగలుగదు. కేవలశాంతిమును గూర్చునది కృష్ణభక్తియనియు చెప్పవలెను. వన్యజాతులలోఁజేరిన నరగణము మొదట సభ్యత్వముబొంది జ్ఞానపరాయణులగుటయు, పదుపరి నీతిపరులగుటయు, దరువాత సేశ్వర విశ్వాసముకలిగి ధర్మప్రవర్తకులగుటయు, వారలు మఱల భుక్తి ముక్తి సిద్ధిరూపములగు నవాంతరఫలములను లోఁబడక కృష్ణభక్తి నంగీకరించుటయును నరజీవనముయొక్క క్రమోన్నతికి సాధనసోపానములనుచు శ్రీమన్మహాప్రభుని వాక్యములవలన మనకుఁ దెలియుచున్నది. ఇదియే సర్వశాస్త్రములయందును జెప్పఁబడిన నిర్మలవిధానమును, నిశ్చయఫలజనకమగు మార్గమును.

శ్రీసనాతన గోస్వామికి శ్రీమన్మహాప్రభువు ఆకస్మికశ్రద్ధ నిట్లుపదేశించెను.

"తరియించును సంసారగర్తములు ♦ జరుపుచు నే యొక సుకృతి
ఉదధిజలస్థితకాష్ఠము తా ♦ నొక తటి దరిఁ జేరుంగతి."

కృష్ణకృప, సాధువులకృప, పూర్వసాధన ఫలమునకుఁ గలిగినవిఘ్నము తొలఁగిపోవుట, యను నీమూఁడిటివలన నాకస్మికశ్రద్ధ కలుగుచున్నది.

అచ్చోటఁ గర్మోన్నతిప్రభ కుంఠితమగుచున్నది. సమస్త విషయములను విధాత యగు శ్రీకృష్ణభగవానుని స్వతంత్రేచ్ఛయే దీనికి మూలకారణము. ఇది యుక్తిచే సమంజసమగునది కాదు. సమస్త విపరీతధర్మములును సమంజసలాభము నొందుచున్న తత్త్వమందే నరబుద్ధి నతిక్రమించి యుక్తిగత విరోధములుగఁ దోఁచువిధియును, అనుగ్రహమును నను నీరెండును గూడ సమంజసలాభము నొందుచున్నవి. నీతిరహితుఁడగు వ్యాధుఁడు నారదకృపచే నైఘ నీతిమార్గము నాశ్రయింపకయే భక్తజీవనలాభము నొందెను. శ్రీరామచంద్రుని కృపచే నాటవికయగు శబరి భావభక్తి లాభము నొందెను. ఈమె సభ్యజీవనమునకును, భక్తజీవనమునకును నడుమనుండు సమాంతర జీవనభేదముల నభ్యసింపలేదు. భక్తజీవనము ప్రాప్తించినంతనే సభ్యజీవన నైతికజీవనగతములగు సమస్త సదంశములును దజ్జీవనమున కలంకార స్వరూపములగుటలో సందేహము లేదను విషయము మనము గ్రహింపవలసియుండును. *

భక్తజీవనమందు సమస్తనైతికగుణములు ననుస్యూతములు.

---

* సత్సంగేన హి దైతేయా యాతుధానాః ఖగామృగాః
గంధర్వాప్సరసో నాగా స్సిద్ధచారణ గుహ్యకాః
విద్యాధరా మనుష్యేషు వైశ్యా శ్శూద్రా స్త్రియోఽంత్యజాః
రజస్తమఃప్రకృతయ స్తస్మిం స్తస్మిన్ యుగే యుగే
బహవో మత్పదం ప్రాప్తా స్త్వాష్ట్రకాయాధవాదయః
వృషపర్వా బలి ర్బాణో మయశ్చాథ విభీషణః
సుగ్రీవో హనుమా నృక్షో గజో గృధ్రో వణిక్పథః
వ్యాధః కుబ్జా వ్రజే గోప్యో యజ్ఞపత్న్య స్తథాపరే
తే నాధీతశ్రుతిగణా నోపాసిత మహత్తమాః
అవ్రతాతప్తతపస స్మత్సంగా న్మాముపాగతాః

భా. 11.12.3 to 7.

ఆకస్మికశ్రద్ధ మిక్కిలి యరుదుగాఁ గలుగునదియును, అచింత్యమును, కావున నది కలుగునను విశ్వాసముతో నుండక క్రమోన్నతి ప్రథ నవలంబించుటయే మానవుని సుచితము. అట్టిస్థితిలో నేదే నొక దినము హఠాత్తుగ నాకస్మికశ్రద్ధ తనంతటఁ దాను సంభవమైనచో సర్వోత్తమమే కాదా?

క్రమోన్నతి, కోమల నియమాగ్రహము పరిత్యాజ్యము.

క్రమోన్నతి ప్రథ ననుసరించి జీవుఁడు తాను ప్రస్తుతమే స్థితియం దుండెనో, ఆస్థితికంటె నున్నతమగు జీవనస్థితి యందుఁ బ్రవేశింపుటకు విశేష ప్రయత్నము సేయవలెను. స్వభావస్థములగుచు నేవైన మంగళబీజము లెవనియందైన నున్నచోఁ దన్మూలమున జీవునికిఁ గాలక్రమమున నున్నతగతి సంప్రాప్తించును. కాని యడుగడుగునందును విఘ్నములుండుటచే ననేకస్థలములయందుఁ గాంక్షితఫలము లభింపకపోవచ్చును. కావున నున్నతజీవనమునకై ప్రయత్నించువారు సర్వదా జాగరూకులై యుండవలెను. ఒక జీవనస్థితిని విడిచి వేరొక జీవనస్థితియం దడుగుపెట్టఁ దలఁచు నతఁడు రెండు విషయములు బాగుగ గమనింపవలసి యుండును. మొదటి విషయమిద్దియనఁ, దానే జీవనస్థితి నుండెనో అద్దానియందు దృఢస్థితి గలుగుటను నిష్ఠను సంపాదించుట. రెండవది, తానే జీవనస్థితియందు దృఢపడుచుండెనో దానిని వదలి యుచ్చ

యం న యోగేన సాంఖ్యేన దానవ్రత తపోఽధ్వరైః
వ్యాఖ్యాస్వాధ్యాయసన్న్యాసైః ప్రాప్నుయాద్యత్నవానపి
భా. 11.12.9.

తస్మాత్త్వముద్ధవోత్సృజ్య చోదనాం ప్రతిచోదనాం
ప్రవృత్తించ నివృత్తించ శ్రోతవ్యం శ్రుతమేవచ
మామేక మేవ శరణమాత్మానం సర్వదేహినాం
యాహి సర్వాత్మభావేన మయాస్యాహ్యకుతోభయః.
భా. 11.12.14 & 15.

జీవనస్థితియం దడుగిడఁ దలఁచినపు డుచ్చ సోపానముపై నొకయడుగు దృఢముగ నిలిచిన పిమ్మటనే క్రిందిమెట్టుపై నున్న రెండవయడుగును దీనిపై మెట్టునఁ జేర్చుట. ఇట్లొనర్చినపు డేక సోపాన నిష్ఠాత్యాగము, నపరసోపాన నిష్ఠాప్రాప్తియు నొక్కకాలమందే సంభవించుచున్నది. పదార్పణము తొందరగాఁ జేయఁబడినచోఁ గాలు జారిపడుటయు, మిగుల విలంబముగఁ జేయఁబడినచో ఫలప్రాప్తి దూరీభూతమగుటయు, సంభవించును. వన్యజీవనము, సభ్యజీవనము, కేవల నైతికజీవనము, కల్పిత సేశ్వర నైతికజీవనము, సాధనభక్తి జీవనము మున్నగు నన్ని సోపానములను క్రమోన్నతి విధి క్రమమున నతిక్రమించి జీవుఁడు ప్రేమమందిరమునఁ బ్రవేశించుచున్నాఁడు. ఏదేనొక సోపానముపైఁ దొందరగాఁ బదార్పణము చేసినచో విఘ్నములు వాటిల్లి యధఃపతనము గలుగును. ఏదేనొక సోపానమున జాలముచేసినచో జీవుఁడు మందబుద్ధియై తన యున్నతిప్రాప్తినిఁ జెఱచుకొనును. కావున త్వరితావిలంబములు రెండును విఘ్నములుగనే యెంచి, నిష్ఠాత్యాగ నిష్ఠాగ్రహణములు యథాయోగ్యములుగఁ జేయుచుఁ గ్రమపద్ధతిని జీవనోన్నతి సంపాదింపనగును. "కృష్ణభక్తి నాకేలఁ గలుగదే" యనుచు ననేకులు దుఃఖించుట గలదు కాని తద్భక్తి సోపానమందుఁ బదార్పణము చేయుటకు వారెట్టి ప్రయత్నమును జేయరు. అసభ్యావస్థయందునో, సభ్యతావస్థయనెడి జడవిజ్ఞానావస్థయందునో, లేక నిరీశ్వర నైతికము, సేశ్వర నైతికము లనఁబడు నవస్థలయందునో నిష్కారణముగఁ జిక్కుపడి యున్నతి సాధనము నొనర్పరు.* ఒక సోపానమందే నిలువఁబడి దానిని వదలకుండువారల కుచ్చ సోపాన లబ్ధియు, సౌధాగ్ర గమనప్రాప్తియు నెట్లు చేకూరఁగలదు? వైధభక్త జనులనేకులు భావలబ్ధికొఱకుఁ బ్రయత్నమే చేయరు కాని యది రాలేదని

---

* అత్యాహారః ప్రయాసశ్చ ప్రజల్పో నియమాగ్రహః
జనసంగశ్చ లౌల్యంచ షడ్భిర్భక్తిర్వినశ్యతి.

శ్రీ ఉపదేశామృతమ్.

మాత్రము చింతపడుచుందురు. వర్ణాశ్రమాభిమానులగు వారెల్లరు వర్ణ ధర్మ నిష్ఠయందు మిక్కిలి యాసక్తి గలవారగుటచే భావ ప్రేమాది లాభముల మొదల నుపేక్ష వహించియుందురు. అందువలన వారల క్రమోన్నతికి వ్యాఘాతము సంభవించుచున్నది. కాని శ్రీచైతన్యశిక్షామృత లాభమునొందిన ధన్యాత్ములును, సుకృతులును, అతి శీఘ్రముగ నున్నతి లాభము నొందుదురు. మానవుని క్షుద్ర జీవితకాలమందయినను సామాన్య వర్ణాశ్రమ ధర్మ నిష్ఠనుండియే నిరుపాధికమగు ప్రేమరత్నము సహజముగ లభించుచున్నది. యథార్థక్రమోన్నతి విధి నవలంబించువారికి మరియొక జన్మమెత్తవలసిన యవసరముండదు. కాని యెవఁడు తనజీవితమును భాగ్య ప్రవాహమున కప్పగించివేయునో, అట్టివాని జీవితము చచ్చిన చేపవలె భవసముద్రమును జేరుకొని యటు దూగాడుచుఁ బోటువేళను పైకెగయుచు, పాటువేళను వెనుకకుఁ బోవుచునుండును. కాని యది గమ్యస్థానము నెన్నఁడును బొందజాలదు.*

జ్ఞాన కర్మాన్యాభిలాషాదులచే ననావృతమగు ననుకూల కృష్ణానుశీలనమే భక్తి.

పైనిఁ జెప్పఁబడిన రెండువిధములగు భక్తియొక్క సామాన్యలక్షణము వైధీభక్తియందు లక్షితమగుచున్నది. భక్తియొక్క సామాన్యలక్షణ మిట్లు చెప్పఁబడుచున్నది:— స్వవృత్తిని బుద్ధి యొనర్చుకొను నభిలాషము తప్ప వేఱొక యభిలాషము లేక, జ్ఞాన కర్మాదులచే నావరింపఁబడక, అనుకూల భావముచేఁ జేయు కృష్ణానుశీలనమే భక్తి యనఁబడును. † అను శీల

---

* మాం హి పార్థ! వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాస్తేఽపి యాంతి పరాం గతిమ్.
కింపునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా
అనిత్యమసుఖం లోక మిమం ప్రాప్య భజస్వ మాం.

గీ. 9.32 & 33.

† అన్యాభిలాషితాశూన్యం జ్ఞానకర్మాద్యనావృతం
ఆనుకూల్యేన కృష్ణానుశీలనం భక్తిరుత్తమా.

భక్తిరసామృతసింధువు.

నమే భక్తిస్వరూపము. కర్మమార్గమందలి యే యీశ్వరానుశీలనము వర్ణా శ్రమ ధర్మ విచారమున నిరూపింపఁబడుచున్నదో, అది నైతిక కార్యవిశేషముకాని భక్తి కాదు. తద్విశేషమున నీతియే ప్రభువు. ఈశ్వరానుగత్యరూపమగు వృత్తి యీ ప్రభునియొద్ద దాసరూపమున నుండును. జ్ఞానమార్గమందు విచారింపఁబడు నిర్విశేషబ్రహ్మను గూర్చి చేయు ననుశీలనము శుష్క జ్ఞానమయము. ఇచ్చట జ్ఞానము ప్రభువు. ఈశానుగత్యరూపమగు వృత్తి దాని స్వరూపము. అది భక్తియే కాదు. కావున భగవదనుశీలనమే భక్తి.* ఆ యనుశీలనముగూడ సర్వదా యానుకూల్యభావయుతమగుటయే యావశ్యకము. అనుశీలనము ప్రాతికూల్యమయమైనచో నది భక్తి యనఁ దగదు. కావున జీవనమును భక్తి కనుకూలించుదానిఁగఁ జేసి భక్త్యనుశీలనము చేయుటయే యుచితము. సంసారమందుండు సమస్త జీవులకును శరీర సంబంధ జనితమగు కర్మయును, దేహాత్మ సంబంధ విచార రూపమగు జ్ఞానమును, అనివార్యములు. కాని భగవదనుశీలనము నీ జ్ఞానకర్మ లావరించెనేని భక్తి యచట నిలువఁజాలదు. ఈశానుగత్యరూపవృత్తి యెచ్చోట జ్ఞానకర్మలపైఁ బ్రభుత్వము సిద్ధించెనో, అచ్చోట భక్తిఁ దావేర్పడుచున్నది.

---

* దేవానాం గుణలింగానా మానుశ్రవిక కర్మణాం
సత్త్వఏవైకమనసో వృత్తిస్స్వాభావికీతుయా
అనిమిత్తా భగవతి భక్తిస్సిద్ధే ర్గరీయసీ
జరయత్యాశు యాకోశం నిగీర్ణమనలోయథా.

భా. 3.25.32 & 33.

మద్గుణశ్రుతిమాత్రేణ మయిసర్వగుహాశయే
మనోగతిరవిచ్ఛిన్నా యథాగంగాంభసోఽంబుధౌ
లక్షణం భక్తియోగస్య నిర్గుణస్య హ్యుదాహృతమ్
అహైతుక్యవ్యవహితా యాభక్తిః పురుషోత్తమే.

భా. 3.29.12 & 13.

ఆత్మమూలమును, గృహస్థానుశీలనానుగత్యమును నగు దేహానుచాలనమే వైధీభక్తి.

భగవదనుశీలనమే జీవితముయొక్క ప్రధానకార్యమని వైధభక్తజన మెఱింగియున్నారు. సర్వదా అనుకూలభావముతోనే వారు భగవదనుశీలన మొనరింతురు. భయముచేఁగాని, ద్వేషముచేఁగాని ప్రేరితులై యనుశీలన మొనరింపరు. ప్రీతి సహితముగ ననుశీలనమే యొనరింతురు. వీనినే యానుకూల్యమందురు. వర్ణాశ్రమధర్మము నాశ్రయించి వారలు జీవయాత్ర నిర్వహించుకాలమునఁ దద్ధర్మమూలమగు నీతిని ప్రధానముగను, భగవదనుశీలనము నప్రధానముగను సేయక, తదనుశీలనమునకు నీతినే పరిచారిగను జేసి నైతిక వ్యవహార మొనరింతురు. ఆత్మ జడాతీతావస్తువనియును, చిత్తత్వమనియును, స్పష్టముగ ననుభవనీయముగుటచే తాము సేయు జ్ఞానవిచారమును భగవదనుశీలనమునకు దాసరూపముగ నుంచునుగాని తదనుశీలన వృత్తిపై నది ప్రభుత్వస్థాపనము చేయుట కంగీకరింపరు. సంసారమందుండి వారలు సేయు కర్మలును, జ్ఞానవిచారమును, వారల భక్తిపుష్టి సాధనములగుటచే యుద్దేశింపఁబడినవిగాని స్వతంత్ర యభిలాషతోఁ జేయఁబడినవి కావు. ఇదియే వైధభక్తజనుల జీవనము.

తృతీయవృష్టి—ద్వితీయధార.

భక్త్యనుశీలనవిధి.

శ్లో. జిహ్వైకతోఽచ్యుత! వికర్షతిమా వితృప్తా
శిశ్నోఽన్యత స్త్వగుదరం శ్రవణం కుతశ్చిత్
ఘ్రాణోఽన్యతశ్చపల దృక్క్వచ కర్మశక్తిః
బహ్వ్యస్సపత్న్య ఇవ గేహపతిం లునంతి.

భక్తియోగము.

వర్ణాశ్రమానురూపధర్మము నాచరింపుచు జీవయాత్ర సేయుచుండు వైధభక్తజనము తనచిత్తమును గృష్ణపాద పద్మములయందుఁ జేర్చుటకు సదాప్రయత్నము సేయుచుండుట. ఇదియే భక్తియోగము.*

---

* సర్వతో మనసోఽసంగమాదౌ సంగంచసాధుషు
దయాం మైత్రీం ప్రశ్రయంచ భూతేష్వద్ధా యథోచితం
శౌచం తపస్తితిక్షాంచమౌనం స్వాధ్యాయమార్జవం
బ్రహ్మచర్యమహింసాంచ సమత్వం ద్వంద్వసంజ్ఞయోః
సర్వత్రాత్మేశ్వరాన్వీక్షాం కైవల్యమనికేతతాం
వివిక్తచీరవసనం సంతోషం యేనకేనచిత్
శ్రద్ధాం భాగవతేశాస్త్రే నిందామన్యత్ర చైవహి
మనోవాక్కర్మదండంచ సత్యం శమదమావపి
శ్రవణం కీర్తనం ధ్యానం హరే రద్భుత కర్మణః
జన్మకర్మగుణానాంచ తదర్థేఽఖిలచేష్టితమ్
ఇష్టం దత్తం తపోజప్తం వృత్తం యచ్చాత్మనః ప్రియం
దారాన్సుతాన్ గృహాన్ప్రాణాన్ యత్పరస్మై నివేదనం.

భా. 11.3.27 to 32.

వైధభక్త్యంగములకు భగవదనుశీలనమే కర్తవ్యము. అది ఐదు విధములు.

—పంచవిధవైధభక్తి.

(1) శరీరగతానుశీలనము.
(2) మనోగతానుశీలనము.
(3) ఆత్మగతానుశీలనము.
(4) ప్రకృతిగతానుశీలనము.
(5) సమాజగతానుశీలనము.

ఈ ఐదింటిని నేను క్రమానుసారముగ విచారింతును. మొదట శరీరగతానుశీలనముగూర్చి చెప్పెదను. శరీరగతానుశీలన మేడువిధములు (బాహ్యేంద్రియ సముదాయముగూడ దీనిలోఁ జేరినదే).

సప్తవిధవైధానుశీలనము.

(1) శ్రవణగతానుశీలనము.
(2) కీర్తనగతానుశీలనము.
(3) ఆఘ్రాణగతానుశీలనము.
(4) దర్శనగతానుశీలనము.
(5) స్పర్శగతానుశీలనము.
(6) స్వాదుగతానుశీలనము.
(7) అంగగతానుశీలనము.

వీనిలో శ్రవణగతానుశీలనము మఱల మూఁడువిధములు.

—త్రివిధ శ్రవణగతానుశీలనము.—

(1) శాస్త్రశ్రవణము.
(2) భగవన్నామ శ్రవణము, లేక, భగవద్విషయక సంగీతశ్రవణము.
(3) భక్తిపూరకోపన్యాస శ్రవణము.

పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః.

గీ. 9.26.

భగవత్తత్త్వవిచార శ్రవణమును, భగవల్లీలాది వర్ణనరూపమగు శ్రీమద్భాగవత గ్రంథమును వినుటయు, వైష్ణవజీవన చరిత్రములు వినుటయు, వైష్ణవ గృహములందుఁ బురాణములను, ఇతిహాసములను వినుటయు శాస్త్రశ్రవణ మనఁబడును. అవైష్ణవసిద్ధాంతముల నవలఁద్రోచి మహానుభావులచే రచింపఁబడిన సకల తత్త్వగ్రంథములను వేదాంత తాత్పర్యసహితముగ వినుటయే ప్రధానభగవదనుశీలన కార్యముగ తెలియఁగనగును. భగవద్భక్తియే సర్వశాస్త్రముల తాత్పర్యము. ఉపక్రమము, ఉపసంహారము, అభ్యాసము, అపూర్వతా ఫలము, అర్థవాదము, ఉపపత్తి యను నీయాఱును శాస్త్రతాత్పర్యమును బోధించుటకు లింగములని చెప్పఁబడుచున్నవి. ఈయాఱులింగములచే నిర్ధరింపఁబడిన హరిభక్తియే సమస్తవైదికశాస్త్రముల తాత్పర్యము.

కేవల మింద్రియతృప్తికొఱకుఁగాక భగవల్లీలావర్ణన మూలమున భక్తిప్రవృత్తికిఁ బుష్టికలిగించు సకలవిధములగు సంగీతములను వినుట యుక్తము. కర్ణేంద్రియమున కానందము గల్గించునట్టియు, విషయవాంఛలతో నిండియున్న చిత్తమునకు విషయానురక్తిఁ బెంపొందఁజేయునట్టియు, సంగీతమును దూరముగ విడిచిపెట్టవలెను. భగవత్సేవా కాలములయందు జరుగుచుండు గీతావాద్య వందనాదికములను వినుట లాభకరము.

పంచవిధ కీర్తన గతానుశీలనము.

కీర్తనగతానుశీలనము మిగుల ముఖ్యమైనది. భక్తిశాస్త్రసంబంధకీర్తనము, నామలీలాది కీర్తనము, విజ్ఞప్తి, జపము అని కీర్తనమైదువిధములు. నామలీలాది కీర్తనము, ఉపన్యాసరూపముగను, గాథారూపముగను, వ్యాఖ్యారూపముగను, గీతారూపముగను, నిర్వర్తింపనగును. విజ్ఞప్తి ప్రార్థనమయమనియు, దైన్యబోధకమనియు, లాలసామయమనియు, మూఁడువిధములు. మంత్రముయొక్క సులఘూచ్చారణమే జపము.

ఆఘ్రాణ గతానుశీలనము.

భగవదర్పితములగు పుష్పచందన తులసీధూపమాల్య కర్పూరాది గంధద్రవ్యముల నాఘ్రాణించుటచే ఘ్రాణేంద్రియ మూలమున భగవదనుశీలనము చేయఁబడుచున్నది. అనర్పిత ద్రవ్యాఘ్రాణముచేఁ దుష్టమగు నింద్రియ విషయరాగమే వృద్ధిఁబొందుచున్నది. ఇయ్యది ప్రయత్నపూర్వకముగఁ ద్యజింపవలెను.

దర్శన గతానుశీలనము.

శ్రీవిగ్రహదర్శనము, తత్కృపాదృష్టిలాభము, భగవద్భక్తదర్శనము, భగవత్తీర్థ భగవన్మందిర భగవద్యాత్రాది దర్శనము, భగవత్కీర్తిస్మారకములగు చిత్రాదిదర్శనము మున్నగువానిచే దర్శన గతానుశీలనము సేయుట కర్తవ్యము. దర్శనేంద్రియవృత్తి జీవునికి బహిర్ముఖమైనపుడు దర్శనప్రాప్తి మాత్రము గలిగించి యతనిని విషయ విషయరూపమునఁ ద్రోచివేయును; కావున దానినిఁ బరిత్యజింపవలెను. లోకమునందుఁ గనఁబడు సమస్త విషయములందును భగవత్సంబంధమును గ్రహింపుట కర్తవ్యము.

స్పర్శ గతానుశీలనము.

త్వగింద్రియమూలమున స్పర్శకార్యమగుచున్నది. బహిర్ముఖ శరీరములను, ద్రవ్యములను దాఁకుటమాని, సేవాకాలమున భగవన్మూర్తి స్పర్శాహ్లాదమును బొందుటయే వైధభక్తజనులకుఁ గర్తవ్యము. భగవద్భక్తజనులను స్పర్శించుటచేతను, ఆలింగనము సేయుటచేతను, ఇంతయని చెప్పుటకు వీలులేని సుఖము కలుగుచున్నది. స్పర్శేంద్రియము మిగుల బలవత్తరమైనది. దానిమూలముననే జీవున కసత్సంగము, స్త్రీసంగము మున్నగు పాపములు సంభవించుచున్నవి. భగవద్భక్తులు దప్పనితరుల నెట్టిసందర్భములయందైనను స్పర్శింపమను దృఢప్రతిజ్ఞను భక్తజనులు సదా కలిగియుండవలెను. కేవల శరీరమాత్రస్పర్శయే స్పర్శయనిపించుకొనదు. శరీరసంలగ్న మూలమునఁ జిత్తమునను, ఇంద్రియములు

మను, ఏది సుఖము కలిగించునో అదియే స్పర్శము. స్పర్శేంద్రియమే కాక సమస్తేంద్రియ కార్యములును స్పర్శశబ్దముచే సంగ్రహింపఁబడుచున్నవి.

స్వాదుగతానుశీలనము.

ప్రసాదాస్వాదనమనియు, శ్రీచరణామృతాస్వాదనమనియు, స్వాదుగతానుశీలనము రెండువిధములు. భక్తజనము భగవత్ప్రసాదమును దప్ప మఱిదేని నారగింపరాదు. రసనమును బహిర్ముఖవస్తుభక్షణమునందే వినియోగింపుచుండినచోఁ గ్రమముగ బహిర్ముఖతావస్థయే ప్రబలమగును. భగవత్ప్రసాదము, భగవద్భక్తప్రసాదమునను నీరెండే, యారగింపఁదగినవియును, భక్తివృత్తికిఁ బుష్టిఁ గలిగించునవియును.

అంగగతానుశీలనము పండ్రెండు విధములు:—

—అంగగతానుశీలనము.—

(1) తాండవము.
(2) దండప్రణామము.
(3) అభ్యుత్థానము.
(4) అనువ్రజ్య.
(5) అధిష్ఠానస్థానగమనము.
(6) పరిక్రమము.
(7) గురుజన పరిచర్యయు, భక్తజనపరిచర్యయు.
(8) శ్రీమూర్తిపరిచర్య.
(9) అర్చనము.
(10) భగవద్భావమిశ్రిత పుణ్యజలస్నానము.
(11) వైష్ణవ చిహ్నధారణము.
(12) హరినామాక్షరధారణము.

తాండవమనఁగ నృత్యమని పేరు. దండమువలె నేలను సాష్టాంగపడి భగవన్నుతి చేయుటయే దండప్రణామము. శ్రీవిగ్రహదర్శనము కాఁగను,

భగవద్భక్తుల దర్శనముకొఱకును, దానికై పోయి వారిని సంభావించుటయే అభ్యుత్థానము. వారలను వెన్నంటి నడచుటయే యనువ్రజ్య. శ్రీమందిరములు, భగవత్తీర్థములు, వైష్ణవాలయములు మున్నగు నవధిష్ఠానస్థానములు. వానిం దర్శించుటకై ప్రకాశ్యపూర్వకముగ నడచి పోవలయును. నిర్దిష్టములగు నుపకరణములతో భగవంతునిఁ బూజించుటయే యర్చనము. భగవచ్చింతనము సేయుచు గంగా యమునా ప్రభృతి నదుల యందు స్నానము సేయుటయే పుణ్య జలస్నానము. గురువు ప్రసాదించు తిలకము, మాలికలు మున్నగు వైష్ణవ చిహ్నములను, శరీరమున చందనముతో హరినామాక్షరములను ధరించుట వైధభక్తి జనులకుం దగినట్టి శ్రేష్ఠసంస్కారము.

వైదీకానుశీలన మంతయు భక్తిమిశ్రిత మగుటయే కర్తవ్యము.

ఇన్నియును శరీరగత భగవదనుశీలనము వైధభక్తి జనులకుఁ గర్తవ్యరూపముగఁ జెప్పఁబడెను. బద్ధజీవుఁడు శరీరోపాధి గలవాఁడు కావున నాశరీరమున సంబంధముచేతను బహిర్ముఖావస్థ రాకుండుటకును, అది సుసంపన్నముగ నుండుటకును, ఏయే కార్యము లోనర్పఁబడెనో, అవి యన్నియు భగవద్భావ మిశ్రితములుగ నాచరింపఁబడినచోఁ దమ్మూలమున భగవదనుశీలనము పుష్టియగును. ఇదియే వీని తాత్పర్యము.

పంచవిధ మానసికానుశీలనము.

ఇఁక మనోగతానుశీలనము విచారింపుదము. శరీరగతములగు సమస్త కర్మములును మనఃకర్మములే యగుచున్నవి. కాని మనోగతములగు కొన్నికర్మములు శరీరచేష్టలవలె స్పష్టముగ వ్యక్తములు కాకయుండును. ఆకర్మములన్నియును మనోగతములను నామముఁబొంది శరీరగతములగు కర్మలకంటె వేఱుగఁ జెప్పఁబడుచున్నవి. స్మృతి, చింత, చిత్తనమ్రత, భావము, జిజ్ఞాస, జ్ఞానసంగ్రహము మనునవి శుద్ధమనోగత కార్యములుగ నిర్ణయింపఁబడినవి. మనోగతానుశీలన పంచవిధములు:—

(1) స్మృతి (2) ధ్యానము (3) శరణాపత్తి (4) దాస్యము (5) జిజ్ఞాస.

స్మృతి.

నామస్మృతి, మంత్రస్మృతి యని స్మృతి రెండు విధములు. తులసీ మాలచే సంఖ్యాక్రమమున హరినామము చేయుట నామ స్మృతి. ప్రేమమై లెక్కింపకుండఁ జేయు మంత్రస్మరణమునకు మంత్రస్మృతి యని పేరు.*

ధ్యానము.

స్మృతికిని, ధ్యానమునకును గల భేదమేమనగ స్మృతియందు నామ మంత్రములయొక్క రూపము, గుణము, లీల మున్నగునవి యస్పష్టరూపమున నుదయించును. ధ్యానమందు రూపము, గుణము, లీల మున్నగునవి సుస్పష్టరూపమునఁ జింతనము చేయఁబడుచున్నవి. ధ్యానము దీర్ఘకాలము నిలిచినచో ధారణయగును. ధ్యానము గాఢమైనచో నిధిధ్యాసమగును. కావున ధ్యానమే ధారణానిధిధ్యాసలను క్రోడీభూత మొనర్చుచున్నది.

శరణాపత్తి.

శరణాపత్తిగూడ మానసిక కార్యవిశేషమే. సమస్త ధర్మాధర్మములను విడిచి జీవుఁడు శరణాపన్నుఁడగుట యొక భక్తివిశేషము.† వైధభక్తిగణ మంతటి యధికావలాభమును బొందుటలేదు. భగవంతుఁ

---

* యేతుసర్వాణి కర్మాణి మయిసన్న్యస్య మత్పరాః
అనన్యేనైవయోగేన మాంధ్యాయంత ఉపాసతే
తేషామహం సముద్ధర్తా మృత్యుసంసార సాగరాత్
భవామి నచిరాత్పార్థ! మయ్యావేశిత చేతసామ్.
గీ. 12-6 & 7.

† సర్వకర్మాణ్యపి సదాకుర్వాణో మద్వ్యపాశ్రయః
మత్ప్రసాదా దవాప్నోతి శాశ్వతం పదమవ్యయమ్.
గీ. 18-56.

లోకుఁడే యాశ్రయింపఁదగినవాఁడను నిశ్చయబుద్ధియే వారలకు శరణాపత్తి యగుచున్నది. కర్మజ్ఞానముల సాయముతో వారికిఁ బనిలేదు.

భగవద్దాస్య మొక మానసిక భావము. *

దాస్యము.

వైధభక్తిగాను రాగవిశేషాంతర్గతముగను దాస్యమును సంపూర్ణముగఁ జరిపింపఁ జాలుదు.

జిజ్ఞాస యనునది భక్తజనులకుఁ బ్రధానకార్యము.† భగవత్తత్త్వ

జిజ్ఞాస.

జిజ్ఞాస కలిగినంతనే మొదట గురుపాదాశ్రయమును, దరువాత దీక్షయు, పిమ్మట భజనక్రియాజ్ఞానమును బొందవలెను. తత్త్వజిజ్ఞాసచేఁగాక మఱి యేవిధముగ బద్ధజీవుఁడు శ్రేయోలాభము బొందఁగలఁడు? సద్వస్తువు గూర్చి ప్రశ్నించుటయే ప్రధానాంగముగ భక్తిశాస్త్రమునందు గ్రహింపఁబడుచున్నది.

ఆత్మగతానుశీలన మాశ్రింప విధించినరీతిగ నాఱువిధములు.

(1) సఖ్యము.

(2) ఆత్మనివేదనము.

(3) భగవంతునికొఱకై సమస్తకర్మల నాచరించుట.

(4) అవసరమగునంతవఱకే విషయస్వీకారము.

(5) భగవంతునకై సర్వభోగవర్జనము.

(6) సాధుమార్గానువర్తనము.

---

* మన్మనాభవ మద్భక్తో మద్యాజీమాం నమస్కురు
మామేవైష్యసి సత్యంతే ప్రతిజానే ప్రియోసి మే.

గీ. 18.65.

భక్త్యామామభిజానాతి యావాన్ యశ్చాస్మి తత్త్వతః
తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరమ్.

గీ. 18.55

వైధభక్తజనులకు సంబంధించి చెప్పఁబడిన యాత్మ పరిచయమందు జడబద్ధముగు నాత్మ చెప్పఁబడినది కాని జడముక్తాత్మ చెప్పఁబడలేదు. పరిశుద్ధాత్మకుఁ బ్రాకృతాహంకారముండదు. వైధభక్త జనులయాత్మ, జడబంధనమునుండి విడివడుటకుఁ బ్రయత్నించుచుండును. అందువలన వారలకుఁ బ్రాకృత సంబంధము తెగిపోవుచున్నను బ్రాకృతాహంకారము మాత్రము వారలను విడువదు.* అట్టి యవస్థయందుండు నాత్మ వైధభక్తి సాధనకాలమందుఁ దన సంబంధమును నొక భావవిశేషమును విచారించును; అట్టి విచారమునకు నాత్మగత భగవదనుశీలనమని పేరు.

వైధభక్తుఁడు ప్రాకృతాహంకారమునుండి సంపూర్ణముగ ముక్తుఁడు కాఁడు.

మొదట భగవంతుఁడు తన కత్యంతప్రియసఖుఁడను భావము కలుగును. కాని యాసఖ్యము రసగత సఖ్యముకంటె భిన్నమైనది. ఈ సఖ్యమే రసగత సఖ్యమునకు బీజస్వరూపము.

వైధభక్తుని యాత్మగత భగవదనుశీలనము.

భగవంతుని పాదపద్మమునం దాత్మ తన సర్వస్వమును నివేదించును. "నాదని చెప్పునదంతయు నేను భగవంతుని కర్పించివేసితి" నను నిశ్చయబుద్ధి కలిగి వైధభక్తుఁ డాత్మరక్షణమునుగూర్చి ప్రయత్నింపఁడు. శరీరగత మనోగతములగు కర్మల నతఁ డేవేవి చేయునో, అవియన్నియు భగవంతుని నుద్దేశిం

దేహ మనస ఆత్మలు భగవంతుని కొఱకే నియోజ్యములు.

---

* వివిక్తసేవీ లఘ్వాశీ యతవాక్కాయమానసః
ధ్యానయోగ పరో నిత్యం వైరాగ్యం సముపాశ్రితః
అహంకారం బలం దర్పం కామం క్రోధం పరిగ్రహమ్
విముచ్య నిర్మమశ్శాంతో బ్రహ్మభూయాయ కల్పతే

చిదమే చేయుచుండును. తన భాగ్యము, మిత్రుఁడు, గృహము, పశువులు, ధనము, సంపత్తి, శరీరము, మనస్సు మున్నగునవన్నియును భగవత్సేవ కొఱకగు నుపకరణములని యతఁడు తెలిసికొనును. "సమస్త విషయములు భగవంతునివే. వానిలో నేవి నాకు మిక్కిలి యానుకూల్యకరములో, వానిని భగవత్సేవయం దుపయోగించు నిమిత్తమే నేను భగవంతునివద్దనుండి ప్రసాద రూపముగ స్వీకరించితిని. ఇంతకుమించి యితర ద్రవ్యములతో నాకుఁ బని లేదు" అని తత్కాలముం దతఁడు భావించుచుండును. భగవంతునికొఱకతఁడు సమస్త భోగములును బరిత్యజించును.

సాధువర్త్మానువర్తనము.

పూర్వులును, వారికిఁ బూర్వులును నగు భక్తులును ఏది సాధుమార్గమని స్థిరపఱచిరో దానినే తాను స్వీకరించి శక్తివంచనము లేకుండ దాని ననువర్తించును.

పై భక్తుఁడు శరీరగత మనోగతాత్మగతానుశీలనము చేయుటచేతనే సంతుష్టి నొందఁడు.

దేశకాల ద్రవ్యగత భగవదనుశీలనము.

ఏమన శరీరమనఃఆత్మల కతిరిక్తమును, ఆవరణరూపమును నగు నీ ప్రాకృత జగత్తతనికి దృష్టిగోచరమగుచున్నది. అతఁడిట్లనుకొనును.—"నాశరీరమును, శరీరాంతర్గతమగు నా మనస్సును, ఆత్మయు నీజగత్తునందు సూక్ష్మాతి సూక్ష్మములగు క్షుద్రాంశములు. ఈజగమంతయు నాప్రభువును గూర్చియే చింతనము సేయుగాక. నాకన్నులతో నేను ఏ యనంతకాలమును, అనంతదేశమును జూచుచున్నానో, రెండియు వస్తు స్వరూపములుగ నేయే ద్రవ్యములను గనుచున్నానో, అవియన్నియు నాప్రభుని యర్చనమునకై సామగ్రులగును గాక.

బ్రహ్మభూతః ప్రసన్నాత్మా న శోచతి న కాంక్షతి
సమఃసర్వేషు భూతేషు మద్భక్తిం లభతే పరామ్.

గీ. 18-52 to 54.

ప్రభువు నాకన్నులయెదుట సర్వత్ర నాట్యమాడుచుండునుగాక. మఱియు సమస్త వస్తువులును ప్రభుని నుపాసింపుటకే నియోగింపఁబడును గాక." అను నిట్టిభావములు గలిగి ద్రవచిత్తుఁడై యాతఁడు దేశకాలద్రవ్యగత భగవదనుశీలనము సేయుచుండును.

ప్రకృతిగతానుశీలనము క్రింద వివరించినరీతిని మూఁడువిధములు:—

(1) దేశగతానుశీలనము *
(2) కాలగతానుశీలనము †
(3) ద్రవ్యగతానుశీలనము ‡

దేశగతానుశీలనము—తీర్థభ్రమణము, తీర్థవాసము.

విష్ణుసంబంధములగు తీర్థములకుఁ బోవుట, భగవదధిష్ఠానములగు స్థానములకుఁ బోవుట, వైష్ణవుల గృహములను, జీర్ణాలయములను దర్శింపుటకై యాత్రవెడలుట, అని దేశగతానుశీలనము మూఁడువిధములు. ద్వారక, పురుషోత్తమ క్షేత్రము (శ్రీ జగన్నాథము), కాంచి, మధురామండలము, శ్రీ నవద్వీపమండలము మున్నగునవి విష్ణుసంబంధతీర్థములు. ఆయాస్థానములయందు భగవల్లీలాకథనము కర్ణగోచరమగుచుండును. దానియందు శ్రద్ధగలిగి యాయా తీర్థములందుఁ గ్రుమ్మఱుటయు, నేఁడొక తీర్థమునందు వాసము సేయుటయును,

---

* అథ దేశాన్ ప్రవక్ష్యామి ధర్మాదిశ్రేయ ఆవహాన్
స వై పుణ్యతమో దేశః సత్పాత్రం యత్రలభ్యతే.
భా. 7.14.28.

† త ఏతే శ్రేయసః కాలా నౄణాం శ్రేయోవివర్ధనాః
కుర్యాత్సర్వాత్మనైతేషు శ్రేయోఽమోఘం తదాయుషః.
భా. 7.14.25.

‡ పాత్రంత్వత్ర నిరుక్తం వై కవిభిః పాత్రవిత్తమైః
హరిరేవైక ఉర్వీశ యన్మయం సచరాచరమ్.
భా. 7.14.35.

కర్తవ్యములు. భగవచ్చరణామృతరూపమగు గంగానదియందును, భగవత్స్వాపరాయణమగు యమునానదియందును శ్రద్ధతో స్నానము సేయ నగును. ఏయే స్థానములయందు భగవంతుని యర్చావతార రూపమగు శ్రీమూర్తిసేవనము జరుగుచుండునో, ఆస్థలముల కన్నిటికిని బోవలయును. పరమభాగవతులగువారల గృహములును, గ్రామములును, సకల స్థానములును, సదా వైష్ణవ జనపాలనములును, ఆశ్రితములు నగును. శ్రీ చైతన్యదేవుని పార్శ్వవర్తులగు మహానుభావుల జన్మస్థానములును, నివాస స్థానములును ప్రయత్నపూర్వకముగ దర్శింపవలెను. ఈ సకల తీర్థములకుం బోవుట, నందు నివసింపుట, నచ్చటం బ్రతిదినమును భగవత్కథలను, భగవద్భక్తుల కథలను వినుచుండినచో భగవంతుండగు శ్రీకృష్ణచంద్రునియం దనురాగము జనించును.

కాల గతానుశీలనము, శ్రీహరి వాసర ప్రభృతి.

కాలగతానుశీలనము సర్వదా విధిగా చేయందగినది. పదునైదు దినములు సంసారిసంబంధమగు నానావిధ కార్యములను నిర్వర్తించిన వెనుక హరివాసరమందు నిద్రాహారములు విడిచి భగవదనుశీలనము సేయుట జీవునికి ముఖ్యకర్తవ్యము. దినమంతయు హరిలీలాప్రసంగములలోం గడపుట మిగుల శ్రేయస్కరము. పరమభాగవతుల జీవితములందే యే పెద్దపెద్ద ఘటనలు గలవో, తత్సంబంధములగు దినములనుగాని, తిథులనుగాని పరిపాలింపుట యత్యంత కర్తవ్యము.

ద్రవ్య గతానుశీలనము, ధాత్ర్యాశ్వత్థ గో విప్రపూజనము.

ద్రవ్యగత భగవదనుశీలన మనేకవిధములు. వానిని లెక్కింపుట ద్రవ్యములను లెక్కింపుటవలెనే చాలం గష్టము. కావున వానిలోం గొన్నిటి నుదాహరించినచో సముదాయజ్ఞాన మేర్పడుచున్నది. వృక్షమనున దొక ద్రవ్యవిశేషము. ఆద్రవ్యమునందు భగవదనుశీలనము చేయవలయుననిన నత్యంత పవిత్రము

లగు రావి, యుసిరిక, తులసి మున్నగు వృక్షములందు భగవచ్చింతనము సేయనగును. శ్రీమూర్తి యొక్క ద్రవ్యవిశేషము. కావున జీవుని శుద్ధచిత్త మందుఁ బ్రతిఫలించిన భగవత్స్వరూపముయొక్క ప్ర—

శ్రీమూర్తి సేవనము.

తిబింబరూపమగు నా శ్రీమూర్తిని సేవించుట మిగులఁ గర్తవ్యము. పర్వతములలో గోవర్ధన పర్వతమును, నదులన్నిటిలో గంగా యమునా నదులును, పశుగణమందు గోవులును, గోవత్సములును, భగవదనుశీలనమునకు నిదర్శనస్వరూపములు.* మానవ వ్యవహారమందు శయనము, ఆసనము మున్నగువాని నుపయోగించు సమస్త సామగ్రులును, అట్లే చందన గంధ ద్రవ్యాదులును, వస్త్ర తైజస పర్యంకాది సముదాయమును, శ్రీమూర్తి సేవనార్చనాసమయములందుపయోగమునకై భగవంతునకర్పింపఁదగినవిగ నిర్దేశింపఁబడినవి. ఎవరెవరికే ద్రవ్యము లతిప్రియములో, ఆయాద్రవ్యములు భగవదర్పితములైనచో వైధసేవనము సర్వాంగ సుందరమగును. శ్రీమూర్తు లష్టవిధములు.† వైధభక్తుని దృష్టి యిట్లుండుననినఁ, దన శరీరమున ఆత్మలతోడను,

అష్టవిధశ్రీమూర్తులు.

వ్యావహారికములగు దేశకాల ద్రవ్యములతోడను, దాను భగవదనుశీలనము సేయుచుండియును, అట్లు చేయుటచేఁ దన కపారమగు నానందము గలిగియుండియును, దన యనుశీలనమందింకను గొంచెము కొఱఁతయున్నదనియె చెప్పుచు చిత్తి

---

* తస్మాత్పాత్రం హి పురుషం యావానాత్మా యథేయతే
దృష్ట్వా తేషాం మిథో నృణామవజ్ఞానాత్మతాం నృప ।
త్రేతాదిషు హరేరర్చా క్రియాయై కవిభిః కృతా.
భా. 7.14-39 & 40.

† శైలీ దారుమయీ లౌహీ లేప్యా లేఖ్యా చ సైకతీ
మనోమయీ మణిమయీ ప్రతిమాష్టవిధా స్మృతా.
భా. 11.27.12.

శోధము నొందను. ఇతరమానవులతోఁ దనకెట్టి సామాజిక సంబంధము గలదో దాని ననుసరించి భగవదనుశీలనము చేసినచోఁ దనకుఁ బూర్ణసుఖము ప్రాప్తించునను నభిప్రాయముతో నతఁడు సమాజగతానుశీలన విధిని గూడ నేర్పఱచెను.*

సమాజగతానుశీలనము నాలుగు విధములు. ఎట్లన,

—నాలుగువిధములగు సమాజగతానుశీలనము.—

(1) సద్గోష్ఠీమహోత్సవము.

(2) వైష్ణవ జగత్సమృద్ధి.

(3) వైష్ణవ సంసార పత్తన నిర్మాణము, తన్నాగరికరణము.

(4) వైష్ణవధర్మము సర్వజీవులకును బోధించు ప్రయత్నము.

భక్తసమాగమము, వారలతోఁ గూడి మహోత్సవాదులొనర్చుటయును.

పరమేశ్వర భక్తులతో సమాగమము సేయుట, వారితోపాటు ప్రసాద మారగించుట, హరికథలు వినుట, హరిగానము సేయుట మున్నగు నానా ప్రకారశుద్ధానందజనకములగు కార్యములాచరించుచు మహోత్సవాదులు జరుపవలెను. అట్టి భక్తులలో మధుర రసానుభవము గలవారున్నచో వారలచే శ్రీమద్భాగవత ప్రభృతి రసగ్రంథముల యర్థము తెలిసికొనవలెను. సద్గోష్ఠీవిచారమందు భక్త్యావిరోధము కలుగకుండుటకై రెండు విషయములు బాగుగ గమనింపఁదగును. వైష్ణవాపరాధవిషయమై మన మతి జాగరూకతతో నుండవలయునని శ్రీమన్మహాప్రభువు సెలవిచ్చెను. పూర్తిగఁ గపటస్వభావము గలవారలను బహిర్ముఖులుగ భావించి పరిత్య

శ్రీమద్భాగవతార్థాస్వాదనము.

* ఏవం కృష్ణాత్మనాథేషు మనుష్యేషు చ సౌహృదమ్
పరిచర్యాం చోభయత్ర మహత్సు నృషు సాధుషు.

భా. 11-3-33.

జింపుటొకటి. * సరళస్వభావము గలవారితో సద్వ్యవహారము సేయుట రెండవది. అట్టివారితోఁ జేయఁదగు వ్యవహారములు రెండువిధములు. మొదటిది సేవనమును, రెండవది మర్యాదయును. యథార్థవైష్ణవుని సహవాసము దొరికినచో వానితో నంతరంగ సంగమును, వాని కంతరంగ సేవయు నొనర్పవలెను. సామాన్య వైష్ణవుల నందఱను మర్యాద మాత్రము సేయవలెను. ఆ మర్యాదకూడ బహిర్ముఖ సేవా రూపమున నవశ్యముగఁ జేయవలయును. సాధారణ వైష్ణవుల నందఱను మూఁడు విధములుగ విభజింపవచ్చును.

బహిర్ముఖ సంగత్యాగము.

ప్రకృత వైష్ణవులను సేవింపుటయు, సాధారణ వైష్ణవులను మర్యాదసేయుటయును.

—సాధారణ వైష్ణవులు త్రివిధము.—

(1) తాము వైష్ణవులు కాకున్నను భక్తితత్త్వమే సర్వోత్తమమైనదని సిద్ధాంతము సేయువారు.

(2) తాము యథార్థవైష్ణవులు కాకున్నను వైష్ణవులయెడల శ్రద్ధకలిగి వైష్ణవ చిహ్నములను, వైష్ణవాభిమానమును గలుగువారు.

(3) తాము ప్రకృతవైష్ణవులుగాక, వైష్ణవాచార్యుల వంశమున జన్మించి వైష్ణవ చిహ్నములను వైష్ణవాభిమానమును అంగీకరింపువారు.

కృష్ణభక్తి యొకనియం దెంతవట్టు నిర్మలమును, గాఢమునునై యొప్పుచుండునో, ఇతరులయెడలఁ దనశక్తి నెవఁ డెంతవట్టు వినియోగింపఁగల సమర్థుఁడో, అతఁ డంతవట్టు ప్రకృతవైష్ణవుఁడు. విమలమగు కృష్ణ భక్తి కొంచెమైనను హృదయమందుఁ గలుగు

విమలకృష్ణభక్తియు, నితరులకు శక్తిసంచార మొనర్చు సామర్థ్యశ

* తతో దుస్సంగముత్సృజ్య సత్సు సజ్జేత బుద్ధిమాన్
సంత ఏవాస్య ఛిందంతి మనోవ్యాసంగముక్తిభిః
భా. 11.26.26.

ప్రాకృతవైష్ణవ లక్షణములు.

మును వాఁడు ప్రాకృతవైష్ణవుఁడగుటకు సందేహము లేదు. వైష్ణవునియొక్కయు వైష్ణవసంగము, వైష్ణవ మర్యాదయొక్కయు నిరూపణ చేయఁబడినది. దీనిని గమనించక వైష్ణవుఁడు కాని వానిని వైష్ణవునిగ భావించి వానితో సంగమును, వానికి మర్యాదయుఁ జేసినయెడల భక్తి క్షీణించిపోవును.* కాఁబట్టి వైష్ణవచిహ్నములు ధరించువారిలోను, వైష్ణవాభిమానము గలవారిలోను, క్రిందవివరించిన వారలనుమాత్ర మవశ్యముగఁ బరిత్యజింపవలెను. అట్టివారలయెడల గౌణవిధినుండుఁ జెప్పఁబడిన సర్వజన సామాన్యమర్యాదనే నెఱపి వారలను సంతోషపెట్టవలెను. వారలను భక్తగోష్ఠులలోనికిఁ దోడ్కొనిపోరాదు. "సంయోగి" వైష్ణవులచేతఁ వ్యవహరింపఁబడువారు శుద్ధభక్తసేవవల్లనే శుద్ధవైష్ణవ సంగయోగ్యులు కాఁగలరు :—

కపటభక్త సంగము భక్తిక్షయకారి.

కపటవైష్ణవులు.

(1) కేవలము కొంతకాలముకొఱకు వైష్ణవచిహ్నములు ధరించువారు.

(2) వైష్ణవుల కభేదవాదమును బోధించు నుద్దేశము మనమున నిడుకొని వైష్ణవాచార్య పరంపర లోనివారుగఁ దమ్ముగూర్చి చెప్పుకొనువారు.

(3) అర్థలోభముచేఁగాని, ప్రతిష్ఠాలోభముచేఁగాని, లేక నేదైన భోగవాంఛగలిగిగాని వైష్ణవపక్షములోని వారుగఁ దమ్ముగూర్చి చెప్పుకొనువారు.

---

* కృష్ణేతి యస్యగిరి తం మనసాద్రియేత,
దీక్షాస్తిచే త్ప్రణతిభిశ్చ భజంతమీశం
శుశ్రూషయాభజన విజ్ఞమనన్య మన్య,
నిందాదిశూన్యహృద మీప్సితసంగలబ్ధ్యా.

శ్రీఉపదేశామృతమ్.

బహిర్ముఖ సంసారము, వైష్ణవ సంసారమును

తన యాశయముల కనురూపములగు నాశయములుగల స్నేహితులతోఁ దప్ప నితరులతో రసప్రసంగము నెన్నఁడును జేయరాదు. వైష్ణవలోకమును విస్తరింపఁజేయు సందర్భమున వైష్ణవసంగము నే తప్ప నితర సంగమును గోరరాదు. తాను పెండ్లాడిన స్త్రీకి వైష్ణవ సంప్రదాయమునందే శిక్షనిప్పించి తన శక్తివంచనములేకుండ వైష్ణవతత్త్వ మామెకు బోధింపవలెను. ఎంతటి ధనాఢ్యునికోగాని వైష్ణవ పత్నిలాభము సంభవింపదు. అట్టి వైష్ణవ పత్నితోఁగూడి వైష్ణవజగత్సమృద్ధి నొనర్చుచుండవలెనని బహిర్ముఖవిషయచింతనము మఱికలుగనేరదు. తనకు బిడ్డలుకలిగిరేని వారినందఱను భగవద్దాసులనియే పిలువ నగును. భగవద్దాసులసంఖ్యను వృద్ధిపఱచుచుంటినని తా నానందింపుచుండుట యుక్తము. బహిర్ముఖుల సంసారమునకును, వైష్ణవసంసారమునకును, నిష్ఠాభేదము తప్ప నాకారభేదమేమియు లేదు.

నిష్ఠామాత్ర భేదమే కాని యాకృతి భేదము లేదు.

బహిర్ముఖుఁడగు వ్యక్తికూడ వివాహ మాడును; ధనార్జనము సేయును; ఇల్లు గట్టుకొనును; న్యాయదృష్టితో సకలకార్యములు నిర్వహింపును; మఱియు సంతానవంతుఁడుఁగూడ నగును. కాని యతని నిష్ఠ యెట్లుండుననిన, నీరీతిగఁ దా నొనర్చు పనులకు ఫలముగ నైహిక సుఖవృద్ధియో, ఆత్మసుఖవృద్ధియో తప్ప వేఱొండు సంకల్పింపఁబడదు. వైష్ణవులుగూడ బహిర్ముఖులవలెనే సమస్తకార్యము లొనర్చుచున్నను వానిఫలముఁ దా మభిలషింపరు; భగవత్సేవారూపముగనే ఆయా కార్యములను నిర్వహింతురు. కావున వైష్ణవజీవనము శాంతి భూయిష్ఠముగ నుండును. బహిర్ముఖుల జీవితాదర్శము ఉన్నతిలాభమును, భుక్తిముక్తులు నగుటచేఁ దత్సంబంధములగు కామక్రోధములకు వారు సదావశులగుట వలన వారలకు శాంతికలుగదు. వైధభక్తిగణము వైష్ణవ సంసారములను స్థాపించియుఁ దన్మూలమున భక్తిచింతనము లోకమందు సమృద్ధమగుటకై తదున్నతి సాధన మొనరింతురు.

సర్వజీవులయెడ దయయే వైష్ణవ స్వభావము.

సర్వజీవులయెడలను దయఁ గలిగియుండుట యనునది వైష్ణవప్రధాన భూషణము. సకలజీవులను వైష్ణవులనుగఁ జేయవలయునను నాశయముతో వారు లక్షోపాయము లాలోచించుచుందురు. జీవులనుఁగల పరస్పర సంబంధము యోజించువిషయము నాలుగువిధము లగు భేదము గలది.

(1) ప్రేమ (2) మైత్రి (3) కృప (4) ఉపేక్ష.

పరమేశ్వరుని కర్పించునది ప్రేమ. శుద్ధభగవద్భక్తులయెడఁ జూపునది మైత్రి. కనిష్ఠాధికారులయెడలను, బహిర్ముఖులగు జీవులయెడలను జూపునది కృప.* ఏజీవులు తమభాగ్యవశతచే సాధుసంగలాభమునొంది భక్తిమార్గమునఁ బోవుటకు యోగ్యులగుచున్నారో, అట్టి వారియెడలఁ బరమభాగవతు లపరిమితకృపను జూపుదురు, వారికిఁ బరమార్థశిక్షనిడి భక్తిసంచారభాగ్యకముగ వారి నుద్ధరింతురు. మందభాగ్యులగు కొందఱు బహిర్ముఖజనసంపన్నులై కుతర్కములుచేయుచు వివిధములైన వాగ్ప్రశ్న ప్రయత్నమొనర్చెదరు. వారలయెడల నుపేక్షకలిగియుండుట కర్తవ్యము.

---

* ఈశ్వరే తదధీనేషు బాలిశేషు ద్విషత్సు చ
ప్రేమమైత్రీకృపోపేక్షా యః కరోతి స మధ్యమః ॥

భా. 11.2.46.

తృతీయవృష్టి—తృతీయధార.

అనర్థవిచారము.

శ్లో. నైషాం మతిస్తావ దురుక్రమాంఘ్రిం
స్పృశత్యనర్థాపగమో యదర్థః
మహీయసాం పాదరజోఽభిషేకం
నిష్కించనానాం నవృణీత యావత్.

పూర్వోక్తముగ నైదువిధములచేఁ జెప్పఁబడిన భగవదనుశీలనము వైధభక్తజనులకుఁ గర్తవ్యకర్మము. కర్తవ్యకర్మ మాచరింపుచుండినను దానికి వ్యాఘాతములు కలిగించు నిషిద్ధాచారములు కొన్నిగలవు. వానినిఁ బ్రయత్నపూర్వకముగ వర్జింపుటగూడ వారికిఁ గర్తవ్యమే. నిషిద్ధాచారములు క్రిందవివరించిన రీతిగఁ బది విధములు :—*

వైధ భక్తియందు భక్తికి ప్రతికూలములగు నిషిద్ధాచారములు త్యాజ్యములు.

దశవిధ నిషిద్ధాచారములు.—

(1) బహిర్ముఖ జన సంగము.†
(2) అనుబంధము.

---

* నాసచ్ఛాస్త్రేషు సజ్జేత నోపజీవేత జీవికాం
వాదవాదాం స్త్యజేత్తర్కాన్ పక్షంకంచిన్న సంశ్రయేత్
న శిష్యాననుబధ్నీత గ్రంథాన్నైవాభ్యసేద్బహూన్
న వ్యాఖ్యాముపయుంజీత నారంభా నారభేత్క్వచిత్.
భా. 7-13.7 & 8.

† సత్సంగాచ్ఛనకైస్సంగ మాత్మజా యాత్మజాదిషు
విముంచేన్ముచ్యమానేషు స్వయం స్వప్నవదుత్థితః.
భా. 7-14-5.

(3) మహారంభాద్యుద్యమము.

(4) బహుగ్రంథ కళాభ్యాసము, వ్యాఖ్యానవాదమును.

(5) కార్పణ్యము. *

(6) శోకాదులకు వశీభూతమగుట.

(7) అన్యదేవతల నవమానించుట. †

(8) సకలభూతములకు నుద్వేగము కలిగించుట.

(9) సేవాపరాధము, నామాపరాధమును.

(10) భగవన్నిందయు, భాగవతనింద ననుమోదించుటయు, శ్రవించుటయును.

—వర్జనీయ బహిర్ముఖ జనము—

(1) బహిర్ముఖజను నాలుగువిధములు, ఎట్లనిన:

(i) నీతిరహితులును, ఈశ్వర విశ్వాసరహితులును.

(ii) నీతియుక్తులయ్యును, ఈశ్వరవిశ్వాసము లేనివారు.

(iii) ఈశ్వరుని నీతికధీనునిగఁ జేయు సేశ్వర నైతికులు.

(iv) మిథ్యాచారులు, శఠ, దాంభికులు (వైరాగ్యవ్రతులు, బకవ్రతులు, వారలచే వంచింపఁబడినవారును.)

---

* జిహ్వైకతోఽచ్యుత వికర్షతి మావితృప్తా
శిశ్నోఽన్యత స్త్వగుదరం శ్రవణం కుతశ్చిత్
ఘ్రాణోఽన్యతశ్చపల దృక్క్వచ కర్మశక్తి
ర్బహ్వ్యస్సపత్న్య ఇవ గేహపతిం లునంతి.

భా. 7-9-40.

† హరిరేవ సదారాధ్యస్సర్వదేవేశ్వరేశ్వరః
ఇతరే బ్రహ్మరుద్రాద్యా నావజ్ఞేయాః కదాచన
ముముక్షవో ఘోరరూపాన్ హిత్వా భూతపతీ నథ
నారాయణ కలాశ్శాంతా భజంతి హ్యనసూయవః

భక్తిరసామృతసింధువు.

(v) నిర్విశేషవాదులు.

(vi) బహిరీశ్వర వాదులు.

నీతిని, ఈశ్వరునిఁగూడ నంగీకరింపనివారు వితర్క (లేక, అతర్క) పరాయణులు. నీతిలేనివారు స్వేచ్ఛావిహారమం దాసక్తిగలిగియుందురు. ఇంద్రియసుఖ సంపాదనము కొఱకును, స్వార్థసాధనము కొఱకును, నీతిహీనులును, నిరీశ్వరులు నగువారు లోకమున కనేకవిధములగు నమంగళములను గలిగింతురు. కొందఱు వ్యక్తులు నీతి నంగీకరింతురుగాని యీశ్వరు నంగీకరింపరు. ఈశ్వర విశ్వాసరహితమగు నీతి సర్వథా భయశూన్యమును, కర్తవ్యభ్రష్టమునని వారు వాదింతురు. ఈశ్వర విశ్వాసమందు నీతి యొక ప్రధానాంగమని వారెఱుంగరు. ఈశ్వరవిశ్వాసము లేనిచో నైతికవిధానమంతయు వ్యర్థమగును. ఈవిషయము ఫలకాలమున స్పష్టపడును. నిరీశ్వరనైతికులు తమ యవసరమునుబట్టి తమ నీతిని స్వార్థమునకు బలియిడరను నమ్మకమెక్కడిది? వారి నడవడిని బరీక్షించినచో వారల పనికిమాలిన యూహాలన్నియుఁ దేటఁబడఁ గలవు. స్వార్థబలము ప్రబలమై తమ నీతికి విరుద్ధముగఁ దోఁచినచో, "నటునుండి నఱుకుకొని ర" మ్మన్న రీతిగఁ దమనీతినే ముందుగ బలిదానమిత్తురు. రెండవతెగలోని వారు నిరీశ్వరకర్ములు. మూఁడవతెగలోని బహిర్ముఖులు సేశ్వరకర్ములు. ఈసేశ్వర కర్ములందు మఱల రెండుతెగలు. నీతివర్తనము నీశ్వరవిశ్వాసము తమ ప్రధాన కర్తవ్యములలో నొకదానిగ నెంచుచు నీశ్వరుని యస్తిత్వము నంగీకరింపనివారు మొదటితెగ. వీరు ఈశ్వరు నొకనినిఁ గల్పించి తమనీతి ఫలప్రదాయియగుటకు వానికి శ్రద్ధాపూర్వక ప్రణిధానమొనర్చి నీతిఫలమగు సత్ప్రవర్తనము తమకుఁ గూడితేనంతనే యీ

నీతిహీనులును, నిరీశ్వర వ్యక్తులును.

నైతిక నిరీశ్వరవ్యక్తులు, లేక, నిరీశ్వర కర్ములు.

సేశ్వర కర్ములందు రెండుతెగలు.

శ్వరు సేవలనుఁ ద్రోచివైతురు. రెండవ తెగకుఁ జేరిన సేశ్వరకర్మ్యుల మత ప్రకార మీశ్వరోపాసనా సాధనము సంధ్యావందనాది కార్యములో సర్వ సంగోఁ జిత్తశుద్ధి కలుగును. చిత్తశుద్ధిచే బ్రహ్మజ్ఞానము కలుగును. బ్రహ్మజ్ఞానము కలిగిన పిదప జీవునికి చేయవలసిన కర్తవ్యములేదు. కావున నీశ్వరునితోఁ జీవునికి గల సంబంధము సాధనసంబంధము మాత్రమే; నిత్యసంబంధ మెన్నటికిని గాదు. ఈవిధముగ నీ రెండుతెగల

వీరందఱును భక్తి బహిర్ముఖులు.

వారి భక్తియు బహిర్ముఖ భక్తియగుచున్నది. మిథ్యావాదులు నాలుగవ తెగలోని బహిర్ముఖులు. వీరు ఐంద్రజాలికులు, తద్వంచితులు అని రెండు విధములు. ఐంద్రజాలికులకు నిజముగ భక్తియుండదు. కాని భక్తిచిహ్నములను బెట్టుకొని వారు సదా ధరింతురు. తమ మనస్సులందేదో కొన్ని దురా[illegible]సములు చేయుచుందురు. [illegible]దసములు తెలిసినచో వాస్తవ భక్తులు వారిని జాలిఁ దిరస్కారభావముతోఁ జూతురు. లోకమును వంచించుటకై యీ ఐంద్రజాలికులు భక్తిపేరు

అట్లే, కపటాచారులును, కనక కామినీప్రతిష్ఠాలోలుపులును.

పెట్టి యొక సాధర్మ్యమార్గమును లోకమునకుఁ బ్రదర్శింతురు. అజ్ఞానుల నేకులు వారల బాహ్యవేషముఁ జూచి వంచితులై వారలమార్గము నవలంబించి భగవద్బహిర్ముఖులగుదురు. బయటికి దివ్యములగు భక్తిచిహ్నములు, సర్వదా భగవన్నామము, లోకవిషయములం దనాసక్తాభినయము, సమయస్ఫూర్తిగల సంభాషణములు యివన్నియు గోచరించుచుండును. లోపల కాంతాకనకములయందలి వ్యామోహము మున్నగు భయంకరములగు నాంతరంగిక పాపములు పనిచేయుచుండును. ఇట్టి సంప్రదాయము లనేకము లిప్పటిప్పటిఁ గలవు.

నిర్విశేషవాదులు ఐదవ తెగకుఁ జేరిన బహిర్ముఖులు. వారిమతము

నిర్విశేషవాదులు.

ప్రకారము భక్తినాచరించుటచేఁ జిత్తశుద్ధి గలుగును. చిత్తశుద్ధిచే తత్త్వము స్పష్టీభూతమగును. ముక్తియే తత్త్వము. జీవుని సర్వనాశనమే

ముక్తి. జీవనామముగల విశేషమునాశనమై పూర్ణమగుదు నిస్సమైనచో నొక నిర్విశేషావస్థకలుగును. వారిమతమునందు భక్తియు, భగవంతుఁడును ననిత్య పదార్థములు. దాస్యబోధ కేవలము సాధనమే కాని ఫలముకాదు. ఇచ్చట వారిమతముఁగూర్చి విపులముగ విచారింపఁబడదు కాని సంక్షేపముగాఁ జెప్పు నదేమన నీమతావలంబులు భక్తజనులదృష్టియందు బహిర్ముఖులు; కావున వర్జనీయులు. వారలను విడువనిచో వారలసాంగత్యమున భక్తినాశనమగును.

బహీశ్వరవాదులు. — బహీశ్వరవాదుల కేకనిష్ఠ సహజముగ నుండదు కావున వారల సాంగత్యముచేఁగూడ భక్తినిష్ఠ చెడిపోవును.*

ఈయాలునగలగు బహిర్ముఖజనులతో నైగభక్తజనులు సాంగత్యము సేయరాదు. ఒకసభయందు వారలతోఁగలసి కూర్చుండుటయు, ఒకయోడనెక్కి సమీప్రయాణ మొనర్చుటయు, ఒక్కరేవున వారితో స్నానము సేయుటయు, ఒకయంగడియందువారితోపాటు క్రయవిక్రయములుచేయుటయు, సంగమనిపించుకొనదు. ఒకానొకవ్యక్తితో నాంతరంగిక సోదర భావమున వ్యవహరింపుటే సంగమనఁబడును.† ఇట్టిసంగము బహిర్ముఖ జనులతోఁ జేయరాదు.

సంగమననేమి?

---

* యథాతరోర్మూలనిషేచనేన, తృప్యంతి తత్స్కంధభుజోపశాఖాః
ప్రాణోపహారాచ్చ యథేంద్రియాణాం, తథైవ సర్వార్హణ
మచ్యుతేజ్యా.
భా. 4.31.14.

† దదాతి ప్రతిగృహ్ణాతి గుహ్యమాఖ్యాతిపృచ్ఛతి
భుంక్తేభోజయతేచైవ, షడ్విధం ప్రీతిలక్షణం.
శ్రీ ఉపదేశామృతమ్.

(2) అనుబంధము జైనభిక్షువుల కొరకు నిషిద్ధాచారము. అనుబంధము నాలుగు విధములు: ఎట్లన,

(i) శిష్య మోహానుబంధము

(ii) సంగి మోహానుబంధము

(iii) భృత్య మోహానుబంధము

(iv) బాంధవ మోహానుబంధము

ధన జనలోభములచే సంధకారులగువారలను శిష్యులుగ స్వీకరింపుట వలన సంప్రదాయమునకు గళంకము గలుగును. కావున దగిన పాత్రుడు దొరకనిచో జైనభిక్షువులు శిష్యగ్రహణమే చేయరాదు.

భక్తుడు కానివానితో సహవాసము చేసినచో జైనభిక్షుల కనేకములగు అనర్థములు వాటిల్లును. కావున సంగ్రహణము సేయకుండుటయే వారికి మేలు. ముఖ్యముగ నభక్తులతోడి సంగము సేయరాదు.

భగవత్ప్రాయణులుగాని భృత్యులను సంగ్రహింపుటచే మిక్కిలి కీడు వాటిల్లును.

ఎవనితోనైనను నూతన బాంధవము సేయదలంచినప్పుడువారు భక్తులగుదురో లేదో, వారల భక్తి యెట్టిదో ఎంతటిదో జాగరూకతతో బరీక్షింపనగును.

మహారంభాదిప్రయాసము పరిత్యాజ్యము.

(3) మహారంభాద్యుద్యమము మోదవస్థలయందు బూర్తిగా బరిత్యాజ్యము. ఉద్యమకర్తకు ధనాభావము గలిగినప్పుడా యుద్యమము వదలి విడువవలెను. ముసలితనమాసన్నమై జీవిత సమాప్తికాలము తటస్థించునప్పుడు పెద్ద పెద్ద కార్యములు తలపెట్టరాదు. అనేకులతోడ్పడినగాని యేకార్యము చేయ సాధ్యపడదో, అట్టి సాహాయ్య సంపత్తికి సులభోపాయము చెప్పుట లేదో, అట్టికార్యము నుద్యమించుట వలన పెట్టి శ్రేయస్సును లేదు. మీదు మిక్కిలి తన హానిభజనమును

వ్యాఘాతము గలుగును. మఠము, ప్రార్థనగృహము, మందిరము, సభాగృహము మున్నగు పెద్దపెద్ద కట్టడములు నిర్మాణము పైనిఁ జెప్పినరీతిని దుస్సాధముగఁ దోఁచినచో దానివిషయమై ప్రయత్నముగూడఁ జేయరాదు.

బహుగ్రంథ కళాభ్యాస వ్యాఖ్యాన వర్జనము.

(4) భక్తగణము భక్తిశాస్త్రమును, దదనుగతములగు జ్ఞానకర్మశాస్త్రములను బఠింపవలెను. కాని కాలము చాలదని చెప్పుచు ననేక గ్రంథములలో నొకొక్క యంశము మాత్రము చదివి విడిచిపెట్టరాదు. చదువ నెంచిన గ్రంథమును సమగ్రముగఁ జదువనిచోఁ గేవల నిరర్థకవాద పరాయణత్వ మేర్పడి చివరకుఁ దర్కపండితులలోఁ బరిగణింపఁబడుదురు. ఏదైన నొక యుపన్యాసమును గాని, వ్యాఖ్యానమును గాని, వినినంతనే యందలి మంచి చెడ్డల నేమియు నాలోచింపక యందువిషయమై ప్రతివాదములు మొదలిడు స్వభావముగలవారు కొందఱుందురు. భక్తజనుల కిది మిగుల నిషిద్ధకార్యము.

త్రివిధకార్పణ్యము.

(5) భక్తజనులకుఁ గార్పణ్య మత్యంత దూషణీయము. వ్యవహారకార్పణ్యము, అర్థకార్పణ్యము, శ్రమకార్పణ్యము నని కార్పణ్యము మూఁడు విధములు.

అభ్యుత్థానము, అంతస్స్నిగ్ధతయుఁ బ్రకటింపుచు వైష్ణవులతో వ్యవహరింపవలెను. లౌకిక సన్మాన పురస్కారములు నెఱపుచు బ్రాహ్మణులతో వ్యవహరింపవలెను. యథాయోగ్యముగ వస్త్రములను, ఉత్తరీయములను నిడి పాల్యగణమును సత్కరింపవలెను. సరియగు మూల్యము నిడి యితరుల ద్రవ్యమును గ్రహింపవలెను. కరకులాడుదులిడుచుఁ బరిపాలకులకుఁ దోడ్పడవలెను. సత్కరించినవారియెడలఁ గృతజ్ఞత చూపుటయు, దరిద్రులకన్నాదులిడుటయు, రోగుల కౌషధదానము, శీతార్తులకు వస్త్రదానము మున్నగునవియొనర్పుటయు సద్వ్యవహారలక్షణము. లోకమునందలి వ్యవహార యోగ్య

లందఱితోడను యథాసాధ్యముగ వ్యవహరించవలెఁ గార్పణ్యదోషము గలుగను. వారల కిష్టుల కేమియు లేనిచో మధురవాక్యముల చేతనైన సర్వులకును సంతోషము గలుగునట్లు వ్యవహరించిన నదే చాలును. మధుర భాషణచేఁ గొందఱితోడను, అర్థదానముచేఁ గొందఱితోడను, దేహశ్రమచేఁ గొందఱితోడను, సద్వ్యవహారము నుండవలెను. వ్యవహారకార్పణ్యము ధర్తుల విషయమున నిషిద్ధము.

(6) వశవర్తి యనునది ప్రధానసాధనము. అది నాలుగు విధములు:—ఎట్లన,

—నాల్గువిధ వశవర్తిత్వము.—

(i) కామాదులను వశమగుట.

(ii) అభ్యాసములను వశమగుట.

(iii) మాదకాదులను వశమగుట.

(iv) దుస్సంపాదనములను వశమగుట.

కామాదులను వశవర్తిత్వము.

సంసారమునఁ బడియున్న జీవులకు కామము, క్షోభము, క్రోధము, భయము, లోభము, మోహము మున్నగునవి గలుగుచుండుటకు లెక్కలేని కారణములుగలవు. వైశ్యధర్తుల కట్టి కారణములు కలిగినను వారు కామాదులకు వశవర్తులు కాఁగూడదు. అందువలనఁ దమకు లాఘవము గలుగుటయే కాక భక్తి విచారమునకు సంపూర్ణ వ్యాఘాతము కూడఁ గలుగును. కావున నిందువిషయమై ధర్తుఁడు జాగరూకుఁడై యుండవలెను.

అభ్యాసములను వశవర్తిత్వము.

పగలు నిద్రించుట, సూర్యోదయమైన వెనుకఁ గూడ నిద్రింపుచుండుట, అకారణ తాంబూల చర్వణము, అకాలపానము, భోజనము, అకాల శౌచాదిగమనము, ఉత్తమ శయ్యలపైఁ బరుండుట, ఉత్కృష్ట పదార్థముల నారగించుట

మున్నగు నభ్యాసములను లోఁబడియేని కొంతకాలమునను వాని కవరోధములు గలిగినప్పుడు చాలవ్యసనము గలుగును. ప్రాణధారణమున కెంతవఱ కావశ్యకమో, అంతమాత్రమే విషయోపభోగము సేయుచు నిట్టి యభ్యాసములకు వైధభక్తుఁడు వశీభూతుఁడు కాఁగూడదు. మాదకద్రవ్యములను సేవింపుటచే ననేకములగు ననర్థములు కలుగును. విశేషించి యట్టి యభ్యాసములను వశీభూతుఁడైనవానికి సోపాధికభక్తియే కలుగుచున్నది. మద్యము, గంజాయి, నల్లమందు, చరస్, సిద్ధి, గుళి యనెడి మాదకముల విషయమై చెప్పనక్కఱయే లేదు నశిగదా తుదకుఁ బొగాకు కూడ భక్తుఁడు తాఁకరాదు. ఇట్టివి సేవింపుట భక్తిశాస్త్రమునకు విరుద్ధము.. ధూమపత్రసేవనమునకు మిక్కిలి యలవాటు పడినవారు దానికి బానిసలై తత్సేవనాభిలాషతో దుస్సంగమునకైనఁ జేయుదురు. *

మాదకములను వశవర్తిత్వము.

కుసంస్కారములను లోఁబడి ప్రవర్తించుటొక యుత్పాతమువంటిది. కుసంస్కారములచే పక్షపాతబుద్ధి కలుగును. పక్షపాతమెప్పుడు కలిగెనో సత్యమునం దాదరము మఱి యుండదు. † భక్తచిహ్నములను ధరించుట వైధభక్తిలో నొకయంగముగఁ జెప్పఁబడినది. దానిచే దేహగత భగవదనుశీలనము నిర్వర్తింపఁబడుచున్నది.

కుసంస్కారవశవర్తిత్వము.

---

* లోకే వ్యవాయామిషమద్యసేవా, నిత్యాస్తు జంతోర్నహి తత్ర చోదనా
వ్యవస్థితిస్తాసు వివాహయజ్ఞ సురాగ్రహైరాసు నివృత్తిరిష్టా.
యేత్వనైవం విదోఽసంత స్తబ్ధాస్సదభిమానినః
పశూన్ ద్రుహ్యంతి విస్రబ్ధాః ప్రేత్య ఖాదంతి తేచ తాన్.

భా. 11-5-11 & 14.

† యే కైవల్యమసంప్రాప్తా యే చాతీతాశ్చ మూఢతాం
త్రైవర్గికా హ్యక్షణికా ఆత్మానం ఘాతయంతి తే.

ఇట్లుండ నా చిహ్నధారణమే భక్తికి ప్రధాన లక్షణమను నిశ్చయబుద్ధి యెప్పుడును గలిగినచో నదియే సంప్రదాయ పక్షపాతరూపమగు దుస్సంస్కారమగుచున్నది. ఇట్టి దుస్సంస్కారములచే చిహ్నరహితులగు నాను భక్తజనులయెడల ననాదరబుద్ధి కలుగుచున్నది. దీనికి ఫలితమేమన, తన సంప్రదాయమందుఁ దనకు సాధుసంగలాభము చిక్కనపుడీ దుస్సంస్కారములమున నన్యసంప్రదాయములయందైన సాధుసంగ లాభమునొందుటకుఁ బ్రయత్నించుటకు బుద్ధిపుట్టదు. సాధుసంగముచేఁ దప్ప నేయితర విధముగ భక్తియున్నతిలాభము పొందుటకు మార్గమే లేదు. కావున నిట్టి దుస్సంస్కారము భక్తుని కాత్మఘాతప్రాయమగుచున్నది. మఱియును, వర్ణాశ్రమ ధర్మ సంలగ్నతయను దుస్సంస్కారమునకు వశవర్తులైనవానికి దానికంటె నుచ్చగతి రూపమగు భక్తితత్త్వమం దభిరుచి జన్మింపదు. మీఁదు మిక్కిలి తన యాత్మనాశమునకే హేతువగు భక్తవిద్వేషము కూడ సంభవించితీరును.

దేవాంతర విద్వేషము నిషిద్ధము.

(7) ఇతరదేవతల నవమానపఱచుట యత్యంత నిషిద్ధకార్యము.* భగవదవతారములనియు, భగవదధికారప్రాప్తజీవులనియు, నవతారములు రెండువిధములు. భగవదవతారములలో నేనియందైనను తిరస్కారబుద్ధి లేకుండుట మిగుల నావశ్యకము. ఇందువిషయమై

ఏత ఆత్మహనోఽశాన్తా అజ్ఞానే జ్ఞానమానినః ।
సీదన్త్యకృతకృత్యా వై కాలధ్వస్తమనోరథాః ॥

భా. 11.5.16 & 17.

సత్త్వం రజస్తమ ఇతి ప్రకృతేర్గుణాస్తై-
ర్యుక్తః పరః పురుష ఏక ఇహాస్య ధత్తే ।
స్థిత్యాదయే హరివిరించిహరేతి సంజ్ఞాః
శ్రేయాంసి తత్ర ఖలు సత్త్వతనోర్నృణాంస్యుః ॥
ముముక్షవో ఘోరరూపాన్ హిత్వా భూతపతీంస్తథా
నారాయణకలాఃశాన్తాః భజన్తి హ్యనసూయవః ॥

సందేహింపవలసిన దేమియును లేదు. భగవత్కృపాబలముచే లోకశాసనము, లోకపాలనము చేయుటకు సమర్థత గలిగిన జీవులు దేవతలుగనే పరిగణింపఁ బడుచున్నారు. "సమశీలా భజంతిహి" యను సామ్యముగ నా జీవులనెందఱుజీవులో ఆశ్రయింపుటయు, పూజింపుటయు, గలదు. అట్టిదేవతల సమూయతోఁ జూచుటయు, అవమానింపుటయు, భక్తజనులకుఁ దగని కార్యము. వారలను యథాయోగ్యముగఁ బూజించి కృష్ణభక్తి తమకుఁ గలుగునట్లు వరమనుగ్రహింపుఁడని వారలను ప్రార్థింపవలెను. కాని యెట్టి జీవులనుగూడ నవమానింపరాదు. ఏయేదేశములం దేయే ప్రతీకములతో సకల దేవతాపూజనము నిర్వర్తింపఁబడుచున్నదో, అట్టి పూజనమును భక్తుఁడు పూర్తిగ సన్మానింపవలెను కాని యాక్షేపింపరాదు. ఏమన నట్టి ప్రతీకముల మూలముననే మందాధికారులగు జీవులకందఱకును భక్తిమార్గమునఁ ప్రాథమిక శిక్షణము లభించుచున్నది. ఆక్షేపణబుద్ధిచే నరుల కహంకారము వృద్ధియగును; అకించనబుద్ధి నాశనమగును; హృదయము భక్తికి స్థానమగుటకు మఱి యవకాశముండదు.

(8) భూతముల కుద్వేగము గలిగించుట చాల నింద్యమగు కార్యము.*

తాను భుజింపుటకొఱకైనను జీవహింస చేయుట ఏ ప్రాణులకైన భూతోద్వేగకార్యమే. అమంగళ వాక్యములు

రజస్తమఃప్రకృతయః సమశీలా భజంతిహి
పితృభూతప్రజేశాదీన్ శ్రియైశ్వర్యప్రజేప్సవః.
భా. 1.2.24, 27 & 28.

* యద్యధర్మరతస్సంగాదసతాం వా జితేంద్రియః
కామాత్మా కృపణో లుబ్ధస్త్రైణో భూతవిహింసకః
పశూనవిధినాలభ్య ప్రేతభూతగణాన్ యజన్
నరకానవశో జంతుర్గత్వా యాత్యుల్బణం తమః.
భా. 11.10.27 & ౨౦.

నుద్వేగము గలిగించుట నిషిద్ధము.

పలికి యితరుల కాందోళనము కలిగించుట, ఇతరులను నిందించుట, ఇతరులతోఁ గలహింపుట. పరుషము లాడుట, కూట సాక్ష్యములు చెప్పుట, ఆత్మభోగము కొఱకితరుల సుఖమును జెఱచుట, మున్నగు భూతోద్వేగ కార్యము లసంఖ్యములు గలవు. వైధభక్తులు ప్రయత్నపూర్వకముగ నిట్టి కార్యములనుండి విరమింపవలెను. పరహింస, చౌర్యము, పరధనాపహరణము, ఆధూలీకరణము, పరస్త్రీలోభము మున్నగునవి గూడ భూతోద్వేగకరములే.

భూతోద్వేగ సంబంధమున నొకవిషయము విచారింపవలసియున్నది.

వైష్ణవుఁడు సర్వజీవ దయాపరుఁడు.

భక్తి గలిగినవారికి సర్వజీవులయెడలను దయగలిగి యుండుట స్వాభావిక ధర్మము. * 'దయ' అను నది భక్తికంటె వేఱైనది కాదు. ఏవృత్తి పరమేశ్వరుని కర్పింపఁబడినపుడు భక్తియనియు, ప్రేమయనియు, పిలువఁబడుచున్నదో అది అన్యజీవులయెడల నొసఁగఁబడినపుడు మైత్రీ, కృపా, ఉపేక్షా స్వరూపములను దాలిచి యుండుచున్నది. ఇది జీవుని నిత్య స్వధర్మాంతర్గత భావవిశేషము. వైకుంఠ (ముక్త)దశయందుఁ గేవల మైత్రియనియు, బద్ధావస్థయందుఁ బాత్రవిశేషమునుబట్టి మైత్రి, కృప, ఉపేక్షలనియును నామములు గల భావములన్నియు నిత్య స్వధర్మగతమగు దయయొక్క వేఱువేఱు రూపములే. సంసారమందుఁ బ్రవర్తింపుచున్న జీవునియందీ దయాగుణమే మిగుల ముకుళిత స్థితియందుండి స్వదేహనిష్ఠారూపము వహించియుండును. అది కొంచెము వికసించినచో స్వగృహవాసి జీవనిష్ఠారూపము వహించును. మఱి కొంచెము వికసించినచో స్వవర్గనిష్ఠగను, మఱి కొంచెము వికసించినచో స్వదేశవాసి స్వజాతినిష్ఠగను, ఇంకను

* తస్మాత్సర్వేషు భూతేషు దయాం కురుత సౌహృదం
భావమాసుర మున్ముచ్య యయా తుష్యత్యధోక్షజః.

భా. 7-6-32.

వికసించెనేని స్వదేశవాసి సర్వజన నిష్ఠగను, మఱి యింకను వికసించెనేని సర్వమానవ నిష్ఠగను, పూర్తిగ వికసించినచో సర్వజీవ నిష్ఠార్ద్రభావవిశేషముగను, భిన్నభిన్న రూపములు వహించును. ఇంగ్లీషుభాషలో పేట్రియాటిజమ్ (Patriotism) అనునది స్వదేశవాసి స్వజాతి నిష్ఠాభావ విశేషము. ఫిలాంత్రపి (Philanthropy) అనునది సర్వమానవ నిష్ఠాభావ విశేషము. భక్తజను లీ భావములలో దేనియందును అనురక్తులై యుండరాదు. ఎట్టి భూతములకు నుద్వేగము కలిగింపనట్టియు, సర్వజీవులయెడల నార్ద్రితా స్వరూపమైనట్టియు, దయయొక్కటే భక్తుల కలంకారరూపమగు వర్ణనీయ భావము.

(9) సేవాపరాధములు, నామాపరాధములు అనువాని విషయమై వైధభక్తగణము సదా అప్రమత్తులై యుండవలెను.

పంచవిధ సేవాపరాధములు.

సేవాపరాధములును, నామాపరాధములును వేఱు వేఱుగ నిరూపింపఁబడుచున్నవి. వరాహ, పద్మ పురాణములయందుఁ జెప్పినరీతిగ సేవాపరాధము లైదు విధములు: ఎట్లన,

(1) సాధ్యమత యత్నాభావము.
(2) అవజ్ఞ.
(3) అపవిత్రత.
(4) నిష్ఠాభావము.
(5) గర్వము.

శ్రీవిగ్రహసేవా సందర్భమునఁ జేయఁబడునట్టియు, శాస్త్రములన్నిఁటి యందు నుల్లేఖింపఁబడినట్టియు నపరాధములన్నియుఁ బైనిఁ జెప్పినరీతిగఁ బంచ ప్రకారములే యని స్థిరపఱుపఁబడినవి. అపరాధముల నన్నిఁటిని వివరించుట దుస్సాధము. ఏ కొన్ని యపరాధములు పద్మ, వరాహపురాణాదులలో వివరింపఁబడినవో, అవియే యిచ్చట సంక్షిప్తముగ వివరింపఁబడును.

సాధ్యమత యత్నాభావము.

కావలసినంత ద్రవ్యమున్నను శ్రీమూర్తిసంబంధములగు నియమితోత్సవములు సేయకుండుట, సమర్థత యున్ననుగా పదాగమూలమునఁ బూజనము నిర్వర్తింపుట, ఆయాకాలములందు దొరకు ద్రవ్యములను, ఫలములను బ్రయత్నపూర్వకముగ సంపాదించి భగవంతుని కర్పింపకుండుట, భగవంతునికి స్తవము, వందనము, దండప్రణామము సమర్పింపకుండుట, దీపారాధనము సేయకుండ భగవన్మందిరమునఁ బ్రవేశించుట మున్నగు కార్యములన్నియు సాధ్యమత యత్నాభావమునుండి బయలుదేఱినవే.

అవజ్ఞ.

వాహనము నెక్కియు, పాదుకలు తొడిగికొనియు భగవన్మందిరమునకుఁ బోవుటయు, శ్రీమూర్తిసన్నిధిఁ బ్రణామము సేయకుండుటయు, ఒక చేతితోఁ బ్రణామము సేయుటయు, ప్రేలితో భగవన్మూర్తినిఁ జూపించుటయు, శ్రీవిగ్రహము నెదుటఁ బ్రదక్షిణము సేయుటయు, భగవంతునియెదుటఁ గాళ్లు చాఁచుకొని కూర్చుండుటయు, పర్యంకబంధనముతోఁ గూర్చుండి భగవత్స్తోత్రములను బఠించుటయు, శ్రీవిగ్రహము నెదుట శయనము, భోజనము మున్నగునవి సలుపుటయు, బిగ్గరగా మాట్లాడుటయు, ఒకరితో నొకరు సంభాషించుటయు, విషయాంతరములను స్మరణకుఁ దెచ్చుకొని యేడ్చుటయు, కలహము, ఇతరులనుగూర్చి ప్రసంగించుటయు, అధోవాయు పరిత్యాగము, తెచ్చిన ద్రవ్యములలో నగ్రభాగ మితరులకిడి యవశిష్టభాగము భగవంతునికి నివేదించుటయు, శ్రీమూర్తివైపు వీఁపుద్రిప్పి కూర్చుండుటయు శ్రీవిగ్రహము నెదుట నితరులను నైవారము సేయుటయు, శ్రీమూర్తి నకాలమున దర్శించుటయు (భగవన్మందిరద్వారము తెఱచియుండు కాలము నతివ్యతీతమగునది యకాలము), మున్నగు కార్యములన్నియు సేవనమునకు సంబంధించిన యవజ్ఞతలు.

ఎంగిలినోటితోఁగాని, చేతితోఁగాని, లేక, నేలువిధమగు నశుచిగల దేహముతోఁగాని భగవన్మందిరమునఁ బ్రవేశించు
అపవిత్రత. టయు, ఉసురోమములతో నిర్మింపఁబడిన వస్త్రమును ధరించి శ్రీమూర్తిని సేవించుటయు, పూజాసమయమున నిష్ఠీవనము విడుచుచుండుటయు, సేవాసమయములం దితర విషయములను జింతింపుచుండుటయు, మున్నగు ననేకాపవిత్రతా లక్షణములు నింద్యములుగ వర్ణింపఁబడినవి.

భగవత్సేవకుఁ బూర్వమే జలపానము సేయుట, నివేదింపఁబడని అన్నమును, జలమును ఆరగించుట, తత్సేవాదర్శన
నిష్ఠాభావము. ములు నిత్యము సేయకుండుట, తనకుఁ బ్రియమగు పదార్థములను, ఆయాకాలములందు దొరకు సుఖాద్యఫలాదులును, భగవంతుని కర్పింపకుండుట, ఏకాదశినాఁ డుపవాసము సేయకుండుట —ఇవన్నియు నిష్ఠాభావములు.

సేవాకాలమునందుఁ దన్నకించన భగవద్దాసునిగఁ జెప్పుకొనుట సర్వోత్తమము. అట్లుచేయక తాను గొప్పవాఁడ
గర్వము. ననియు, దనపూజయే శ్రేష్ఠమగు పూజయనియు, నభిమానపూర్వకముగఁ జెప్పుటయే సేవాకాలీనమగు గర్వము. తనవైభవమంతయుఁ బ్రకటించుటకై యనేక సామగ్రులతోడను, వివిధాడంబరములతోడను, శ్రీమూర్తిని సేవించుటకూడ గర్వమనఁ బడుచున్నది.

ఈ రైదు విధములగు సేవాపరాధము లొనరింపకుండ శ్రీమూర్తిసేవన మాచరింపవలెను. ఈయపరాధములు విగ్రహప్రతిష్ఠాతకును, అర్చకునకును, సాధారణభక్తజనులకును సంబంధించునవి.

హరిభజనముసేయువారు నామాపరాధములు సేయుదురు. కావునఁ బ్రయత్నపూర్వకముగ వానిని వర్జింపుటయే వారికిఁ గర్తవ్యము.

—దశవిధ నామాపరాధములు—

నామాపరాధములు పదివిధములు:—ఎట్లన:

(1) సాధునింద.
(2) శివాదిదేవతలు భగవంతునికంటె స్వతంత్రులని చెప్పుట.
(3) గుర్వవజ్ఞ.
(4) వేదశాస్త్రములయు, తదనుగత శాస్త్రములయు, నింద.
(5) హరినామ మహిమను ప్రశంసామాత్రమే యనుట.
(6) హరినామమునకుఁ బ్రకారాంతరముగ నర్థమును గల్పించుట.
(7) హరినామబలమునఁ బాపకార్యము లొనర్చుట.
(8) హరినామముతో నితరశుభకర్మలకు సమానత్వము చెప్పుట.
(9) శ్రద్ధలేనివారికి నామోపదేశము సేయుట.
(10) నామమహాత్మ్యమును వినియు నామమునందుఁ బ్రీతిలేక పోవుట.

(i) సాధునింద.

నైతిక ధర్మశాస్త్రములందుఁ బరనిందయొక్కటే దోషరూపముగ వర్ణింపఁబడినది. కాని దోషతారతమ్యమును విచారించునట్టి తాత్త్వికధర్మ (భక్తి) శాస్త్రమునందు సాధునిందయే ప్రధానాపరాధములలో నొకటిగ వర్ణింపఁబడినది. సాధువులను నిందించువారలకు సాధుసంగలాభము గలుగుట యసంభవముగనుక వారలభక్తి యున్నతస్థితికి రాఁజాలదు. కృష్ణపక్షచంద్రునిమాడ్కి దినదినము క్షీణించి పోవుచుండును. అట్లే భక్తజనుల హృదయమందుండు భక్తివృత్తియు సాధునిందా దోషముచేతనే నానాఁటికి నశించిపోవును. వర్ణాశ్రమధర్మము తమచే నుత్తమరూపమున ననుష్ఠింపఁబడుచున్నను భక్తసాధుసంగము తమకు లభింపకుండుటచేతను, సాధునిందాపరాధము తాము సదా చేయుచుండుటచేతను, మానవుల హృదయసీమలయందుండు భక్తివృత్తి పూర్తిగ నణఁగిపోవును. భక్త

జనులను నిందించుట యను నపరాధక్రమమున వర్ణాశ్రమాచారనిష్ఠగల పురుషులు క్రమముగ నధఃపతితులై నిరీశ్వర నైతికులుగనో, తుదకు నీతివిహీనులుగనో పరిణామమునుబొంది పశుప్రాయులుగ వ్యవహరించు టనేకస్థలములయందుఁ జూడఁబడుచున్నది. కావున సాధునిందను జేయకుండుటయే మానవుని కర్తవ్యము.

(ii) శివాదులగు దేవతలు స్వతంత్రులును ఈశ్వరులును ననుట.

శివుఁడు మున్నగు దేవతల నెవరు భిన్నదేవతలుగ భావింతురో, మఱియు భగవంతుని వారలకంటె భిన్నునిగ నెవరుభావింతురో, వారు బహ్వీశ్వరవాదులగుచున్నారు. అట్టివారలు నిష్ఠాశూన్యులై భక్తులనిపించుకొనరు. వాస్తవముగఁ బరమేశ్వరుఁ డొక్కఁడను నదియే తత్త్వజ్ఞానము. ఇట్టి తత్త్వజ్ఞానము లేకపోవుటచే వారలజ్ఞానులును, అపరాధులును, అగుచున్నారు.

శివాదిదేవతలు గుణావతారములు లేక, భగవద్భక్తులు.

శివాదిదేవతల నామములు హరినామములకంటె భిన్నములైనవి కావు. కావున శివాదిదేవతలు భగవదవతారవిశేషములనియో, భగవద్భక్తులనియో చెప్పుటుచితము. కాని కొందఱు శివుఁడే పరమపురుషుఁడనియు, విష్ణువాతని యవతారమనియు, వాదింతురు. శివనామమందు నిష్ఠగలిగి విష్ణునామస్వాతంత్ర్యమును వారంగీకరింపరు. ఇట్టివాదము సంప్రదాయక తర్కమగుటచే దీనివలనఁ జీవులకట్టి ఫలమును గలుగదు. ఒక్కఁడగు పరమేశ్వరుని భజింపుటే మనకుఁ గర్తవ్యము. హరినామనిష్ఠయే మనకావశ్యకము. నిర్గుణతత్త్వమే పరమతత్త్వము. సత్త్వరజస్తమోగుణ విశిష్టులగు సకలదేవతలును భగవదవతారములని మాత్రము తెలిసికొని వారలయెడల నెట్టియసూయయు, ననాదరమును గనుపఱుపక నిర్గుణుఁడును, విశుద్ధ సత్త్వగుణాధిష్ఠితుఁడును నగు హరి నొక్కనినే భజించుట కర్తవ్యము. వేదశాస్త్రములును, తదనుగతశాస్త్రములును మనకేమార్గమును జూపింపుచున్నవో, ఆమార్గమునువిడిచి పెడదారులను

మనము ద్రోహించినచో మహాపాతకములు సంభవించునని మనము పూర్తిగ భావింపవలెను.

ఏయే శాస్త్రములందు శివ, ప్రకృతి, గణేశ, సూర్యేంద్ర ప్రభృతుల యుపాసనము చెప్పఁబడెనో, ఆయా శాస్త్రములందు వారలు సగుణదేవతలనియు, నిర్గుణబ్రహ్మలాభముకొఱకుఁ గల్పింపఁబడిన యుపాయరూపులనియు, స్థిరపఱుపఁబడియున్నది.* భక్తిశాస్త్రమునందు హరిని సచ్చిదానంద సాకారపరమతత్త్వముగనే వర్ణించినారు. హరిసేవనమువలన బ్రహ్మలాభమను సిద్ధాంతము లేదు. కావునఁ గల్పితదేవతలను భగవంతునితో సమానులుగఁ జేయరాదు. శివాదిదేవతలే సిద్ధస్వరూపులని చెప్పినచో నద్వైతవాదము, భక్తివాదముకూడ నాశనమగును. కావున శాస్త్రమును దాఱుమాఱుచేయకుండ దేవతలందఱను భగవద్భక్తులుగనో, భగవంతుని గుణావతారములుగనో వర్ణింపుట పండితులకుఁ గర్తవ్యము. అట్లు వారిని భావింపనిచో నిత్యసిద్ధస్వరూపుఁడగు భగవంతునియెడల మన మపరాధులమగుదుము.

విష్ణువు నిత్యసచ్చిదానంద ఘన నిత్యసాకార మూర్తి.

గుర్వవజ్ఞ యనునది ప్రధానాపరాధము. సాధకునకుఁ దనగురువునందచలమగు శ్రద్ధయుదయింపనంతవఱకును గురుదత్తమగు నుపదేశమునందు సంపూర్ణమగు విశ్వాసము కలుగదు. విశ్వాసము కలుగనంతవఱకు భజనము మున్నగునవి సాగనేరవు. కావున మనము దీక్షాగురువు, శిక్షాగురువులయెడల నిశ్చలమగు శ్రద్ధకలిగియుండవలెను. మహాత్ముల యుపదేశ

(iii) గుర్వవజ్ఞ.

* యేప్యన్యదేవతా భక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః
తేపి మామేవ కౌంతేయ ! యజన్త్యవిధిపూర్వకమ్
యాంతిదేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః
భూతాని యాంతి భూతేజ్యా, యాంతి మద్యాజినోపి మామ్.

గీ. 9.23 & 25.

ముల నతిక్రమించు బుద్ధిప్రబలియుండువారు గుర్వవజ్ఞాపరాధముచేసిన వారలగుదురు. పరమతత్త్వనిష్ఠ వారల కుదయింపదు.

(iv) వేద వేదానుగత శాస్త్రనిందనము.

ఋగ్యజుస్సామాథర్వవేదములును, తదనుగతములగు సకల పురాణములును, మహాభాగవతమును, ఇరువది ధర్మశాస్త్రములును, పాంచరాత్రము మున్నగు సమస్త సాత్త్వికతంత్రములును, హరినామమహిమను, హరిభక్తిమాహాత్మ్యమును, వేయినోళ్లతో నుద్ఘోషించుచున్నవి. ఆశాస్త్రములన్నియు యథార్థములగు శాస్త్రములు. వానిని నిందించువారు భక్తితత్త్వమం దున్నతిలాభము నొందఁజాలరు. ఈశాస్త్రములయం దాదరములేక హరిభక్తివిషయమై నూతనమార్గము లాలోచించువారు జగదుత్పాతకారకు లగుచున్నారు. ఇప్పుడిప్పుడు బయలుదేఱుచున్న నేశ్వరమతసమూహములన్నియు నిప్పుడు చెప్పినదానికుదాహరణములు. దత్తాత్రేయ, బుద్ధ, బ్రహ్మ, థియాసఫీ మున్నగు మతములను విచారించినచో నీవిషయము స్పష్టపడును. వీనిమూలతాత్పర్యమును విచారించితిమేని సాధ్యవస్తువును గూర్చిన సాధనోపాయములు వీనియన్నిఁటియందు నొకరూపమున గోచరింపుచుండును. భాషాభేదమునుబట్టియు, వ్యవహారభేదమును బట్టియు, సాధనప్రక్రియ లాయాదేశములయందుఁ గొంతభేదముగనున్నను ఈమతముల తాత్పర్యము మొత్తముమీఁద నొక్కటియే. విజ్ఞానదృష్టితోఁ జూచువారలకు వీనియందలిభేదము స్పష్టపడఁగలదు. వేదశాస్త్రము నిత్యమైనది. దానియందుఁ జెప్పఁబడిన సాధనప్రక్రియ యంతయు సనాతనమైనది. తదనుగతశాస్త్రములయందు జెప్పఁబడిన ప్రక్రియకూడ వేదసమ్మతములగు ప్రక్రియలే. కాని దంభముకొఱకును, నూతన ప్రక్రియా ప్రకాశకులను కీర్తినొందుటకొఱకును, నూతనమతములను స్థాపించువారలు దంభమతస్థాపకులనియే వ్యవహరింపఁబడుదురు. ఆమతములన్నియు నిస్సారములగుటచేఁ దన్మతావలంబులాచరించు హరిభక్తి జగత్తున కుత్పాతజనకముగ నుండును.

(v) హరినామము స్తుతివాదమనుట.

పుణ్యకర్మ లనేకములుగలవు. వానిఫలములుమాత్రము వాస్తవములుకావు. కాని బహిర్ముఖులగు లోకులు వానియందు ప్రవర్తింపుటకై వానిఫలములు కీర్తింపబడుచున్నవి.* ఈఫలకీర్తనమునకే లోకమునందు గర్హ్య ప్రశంసయని పేరు. హరినామ మాహాత్మ్యమును వినిన యనేక మందభాగ్యులు దానినిగూడఁ బ్రశంసయనియే చెప్పుదురు. కాని హరినామఫలము నిత్యమైనది. దాని యితరఫలము లేవేవి కలవో వాని నేశాస్త్రమును గీర్తింపఁజాలదయ్యెను. లోకమునందు భజనసంకీర్తనము లెన్నెన్ని గలవో వానియన్నిటిలో హరినామమే సంక్షిప్తసారస్వరూపము. అట్టి హరినామమును ప్రశంసామాత్రముగా నెవరు భావింతురో వారు అపరాధులు.

(vi) హరినామమున కర్థకల్పనము చేయుట.

ప్రకారాంతరముగ హరినామమున కర్థకల్పనము చేయుట యొక మహాపరాధము. హరిశబ్దము సహజముగఁ బరమరసాధార సచ్చిదానంద విగ్రహుఁడగు శ్రీకృష్ణుని నిరూపించుచున్నది. శ్రీవిగ్రహతత్త్వము లెస్సగ దెలిసికొనుటకు సమర్థతలేనికొందఱు హరిని నిరాకారునిగ భావించి 'బ్రహ్మ' శబ్ద 'హరి' శబ్దముల కేకార్థమే చెప్పుచు నిరాకారుఁడగు హరినొకనినిఁ గల్పింతురు. మఱికొందఱు 'హరి' యనినఁ గృష్ణుని స్ఫురింపఁజేయునను భయముతోఁ దాము హరినామోచ్చారణముసేయు సమయమున 'నిరాకారహరి,' 'చిదానందహరి' యనుచు గుణవాచకప్రయుక్తముగ హరిని స్మరింతురు. ఇట్లు చేయుటచే వారలు హరినామమున కర్థాంతరము నేఁ గల్పించుచున్నారు. ఇది పెద్ద యపరాధము. ఇట్టి యపరాధమును జేయువారలహృదయము శుష్కజ్ఞానమయమై రసశూన్యముగ నున్నది.

---

* వేదోక్తమేవ కుర్వాణో నిస్సంగోఽర్పిత మీశ్వరే
నైష్కర్మ్యం లభతే సిద్ధిం రోచనార్థా ఫలశ్రుతిః.

భా. 11.3.50.

(vii) హరి నామ బలముచేఁ బాప ప్రవృత్తి గలుగుట.

హరినామ బలముచేఁ బాపాచరణ బుద్ధికలుగుటొక ప్రకాండమగు నపరాధము. పాప ప్రవృత్తియు, విషయానురాగమును సమానముగ నివారింపఁబడుచుండు నప్పుడే హరినామమందనురాగము జన్మించును. హరినామము నాశ్రయించినవారికిఁ బాపములు చేయుటయందు సహజముగ నభిరుచి యుండదు. కాని యెవరు హరినామ మాలికను జేతఁబట్టుకొని లోలోపల ననేక పాపకార్యముల నాలోచింపు చుందురో, అట్టి మందభాగ్యు లాత్మవంచనమే యొనరింపుచున్నారు. పాపము లొనర్చుటకు సంసిద్ధులై యున్న కొందఱు తమ మనస్సులందు, "నేనీ పాపముచేసినగాని నాకార్యము కొనసాగ నేరదు. వెనుక హరినామ స్మరణముచేసి పాపమును గడుగుకొనవచ్చును; కావునఁ బాపాచరణముచే నాకార్యమును నేను సాధించుట మేలు." అను నిట్టి దుష్టాలోచనలు గలిగియుందురు. ఇట్టి యపరాధములను జేసినని లోఁబడక యకించనభావముతో హరినామస్మరణముచేయుట జీవునికిఁ గర్తవ్యము.

(viii) హరి నామ మన్య శుభ కర్మలతో సమమైనదనుట.

యజ్ఞము, తపస్సు, యోగము, స్వాధ్యాయము, వర్ణధర్మము, ఆశ్రమ ధర్మము, ఆతిథ్యము మున్నగు ననేక పుణ్యకర్మములు గలవు. కర్మజడులగు మానవులు హరినామమును గూడ నొక కర్మవిశేషముగనే భావించి యితర పుణ్యకర్మలతోఁ జేర్చి చెప్పుదురు. ఇది యొక మహాపరాధము. అనిత్యమగు కర్మ యెచ్చట? నిత్యానంద స్వరూపమగు హరినామ మెచ్చట? నాస్తికులకును, కేవల నైతికులకును, కర్మపరాయణులకును చిత్తశుద్ధి యుండనందున వారలకు హరినామమం దధికారము లేదు.

అధికారము లేనివారలకును, శ్రద్ధ లేనివారలకును హరినామ ముపదేశించుట చవిటినేలను విత్తనములు నాటుటవలె నిరర్థకమగుచున్నది. ధనాపేక్షతో శ్రద్ధలేని మనుజులకు హరినామ ముపదేశించువాఁడు హరినామ విక్రయముఁ జేయఁబడును. అట్టివాఁ డమూల్యమగు రత్నము నతి తుచ్ఛ వినిమయముచే వెల లేనందుఁ జేసి హరిభజనమునందుఁ దాను చ్యుతుఁడగుచున్నాఁడు.

(ix) అశ్రద్ధధానులకు హరినామోపదేశము.

(x) నామ మాహాత్మ్యము వినియును దానియందుఁ బ్రీతి కలుగకుండుట.

చిన్మయమగు హరినామముయొక్క మహాత్మ్యము వినినప్పటికిని మమతా రాహంకార పరవశు లగుటచేఁ దన్నామమునందుఁ బ్రీతి గలుగని వారు మిక్కిలి మందభాగ్యులు. వారు ప్రేమాదూరులును, అపరాధులును.

శుద్ధభక్తు లీ పదివిధములగు నపరాధములను జేయకుండ భగవద్భక్తి సేయవలెను. వైధభక్తగణము భగవన్నిందయు, భాగవత నిందయు, దదనుమోదన సాహాయ్యములను మనస్సుచేతనైన నాదరింపరాదు. ఏ సభలయందైన నిట్టి నిందలు చేయఁబడుట తనకుఁ దెలిసినేనిఁ దనవద్ద యోగ్యత యున్నచోఁ దన్నిందకులతో వెంటనే ప్రతిఘటింపవలెను. అట్టి యోగ్యత లేనప్పుడుగాని, ప్రతివాదము చేసినను నిష్ఫలమని తనకుఁ దోఁచినప్పుడుగాని, బధిరునివలె వ్యవహరింపుచుఁ దన్నిందలను చెవినిబెట్టించుకొనరాదు. ఆస్థలమునుండి కూడ వెంటనే లేచిపోవలెను. గురుదేవుని ముఖమునుండి యిట్టి నింద యెప్పుడైన వినుట తటస్థించినచోఁ దగు వినయముతో నా యపరాధమును వానికిఁ గనఁబఱచి దానినుండి యతఁడు విరమింపునట్లు ప్రయత్నింపవలెను. కాని భక్తజనద్వేషముతో నతఁడు సదా మాటలాడుచుండెనేని వానిని వెంటనే విడిచి మఱియొక యుపయుక్త గురువు నాశ్రయించుటయే కర్తవ్యము.

భగవన్నిందాదులు.

శుద్ధభక్తులకీ దశాపరాధములు పరిత్యాజ్యములు.

ఇట్టి దశవిధనిషిద్ధాచారములను బూర్తిగఁ ద్యజించి వైధభక్తులు పూర్వోక్తమగు పంచవిధ భగవదనుశీలనమును శ్రద్ధాపూర్వకముగ నాచరింపుచుఁ దమ భక్తివృత్తియొక్క యున్నతిలాభము గోరిన సర్వవిధములఁ బ్రయత్నింపుట వారికి విధాయకమగుచున్నది.

తృతీయవృష్టి—చతుర్థధార.

గౌణముఖ్యవిధులకుఁ గల పరస్పర సంబంధ విచారము.

శ్లో. కామాదీనాం కతినకతిధా పాలితా దుర్నిదేశా
స్తేషాంజాతా మయినకరుణా నత్రపా నోపశాంతిః
ఉత్సృజ్యైతా నథయదుపతే! సాంప్రతం లబ్ధబుద్ధి
స్త్వామాయాత శ్శరణమభయం మాంనియుంక్ష్వాత్మదాస్యే.

కర్మకాండమును వైధ భక్తికిని గల భేదము.

స్వధర్మ రూపమగు కర్మకాండమునకు, వైధభక్తికిని గల భేదమేమి? ఆ రెంటికిని చాల భేదము గలదు. జడ విషయములందు నిర్వేదము గలిగిన యతఁడు జ్ఞానయోగమున కధికారి. కామ్య బుద్ధి గల పురుషుఁడు కర్మయోగమున కధికారి. భగవత్తత్త్వము నందు శ్రద్ధగలిగి యధిక నిర్వేదమును, అధిక కర్మాసక్తియు లేని పురుషుఁడు భక్తియోగమున కధికారి.* వర్ణాశ్రమ ధర్మ రూప స్వధర్మమును, శరీర యాత్రయు, దేహమునకుఁ గలుగు తొమ్మిదియవస్థలును, † సామాజికక్రియ.

---

* నిర్విణ్ణానాం జ్ఞానయోగో న్యాసినా మిహ కర్మసు
తేష్వనిర్విణ్ణచిత్తానాం కర్మయోగస్తు కామినాం
యదృచ్ఛయా మత్కథాదౌ జాతశ్రద్ధస్తు యః పుమాన్
అనిర్విణ్ణో నాతిసక్తో భక్తియోగోఽస్య సిద్ధిదః

భా. 11.20.7 & 8.

నిషేకగర్భజన్మాని బాల్యకౌమార యౌవనం
వయోమధ్యం జరామృత్యు రిత్యవస్థా తనోర్నవ.

భా. 11.22.47.

లును, కర్మకాండయందును జెప్పఁబడినవి; భక్తి గ్రంథములయందును గలవు. కాని వీని రెంటికిని భేద మెచ్చట నున్నదనిన, కర్మకాండయందు బహిర్వ్యాగసేవయు, నింద్రియ ప్రీతిరూపమగు కామమును, జడీయ సన్మానమును, కొన్ని కొన్ని విధములగు జీవహింసలును, జన్మను బట్టి వచ్చిన వర్ణమును సన్మానింపుటయు, మొదలగు భక్తి విరుద్ధములైన యనేకావస్థలు గలవు. వైధభక్తి జీవనమందు విష్ణు సేవనము, అప్రాకృత విషయములందుఁ బ్రీతి, వృత్తినిబట్టి యేర్పడిన వర్ణముగల బ్రాహ్మణులయొక్కయు, భక్తులయొక్కయు సేవ, సర్వ భూత దయారూపమగు సహింస, మున్నగు కొన్ని లక్షణములు కనఁబడుచున్నవి. ఇపుడు తెలిసికొనఁదగిన దేమన, నింతను ముందే వర్ణాశ్రమ ధర్మము చెప్పఁబడినదో దానికిని, వైధభక్తికిని గల సంబంధమేమి యనునది. ఇంకను స్పష్టముగఁ జెప్పవలయుననిన, వర్ణాశ్రమ ధర్మమును ధ్వంసము చేసిగాని, పరిత్యజించిగాని వైధీభక్తి నాచరింపవలయునా? లేక యాగకర్మమును యథావిధిగఁ బాలింపుచు భక్త్యనుశీలనముకొఱకు వైధభక్తి మార్గము నవలంబింపవలయునా? అను విషయము స్థిరపడవలసియున్నది. శుద్ధ భక్తికి సాధనములని యుద్దేశించిరే శరీరపాలనము లెస్సగఁ జేయుటయు, మానసవృత్త్యనుశీలన రూపమగు నున్నతి సాధనమును, సామాజిక మంగళచర్యయు, నాధ్యాత్మిక శిక్షయు, వర్ణాశ్రమ ధర్మముయొక్క ముఖ్య తాత్పర్యము * లని యింతకుఁ బూర్వమే చెప్పఁబడినది. మానవుఁ డెంత

* ఏతత్సంసూచితం బ్రహ్మం స్తాపత్రయచికిత్సితమ్
యదీశ్వరే భగవతి కర్మబ్రహ్మణిభావితం
ఆమయో యశ్చభూతానాం జాయతే యేన సువ్రత
తదేవహ్యామయద్రవ్యం నపునాతి చికిత్సితం
ఏవంనృణాం క్రియాయోగాః సర్వేసంసృతిహేతవః
తఏవాత్మ వినాశాయ కల్పంతే కల్పితాఃపరే

వర్ణాశ్రమ ధర్మముతో భక్తికిఁ గల సంబంధము.

పలుకు జనకశిరోధార్యములు యుండును. అంతవఱకును వర్ణాశ్రమ ధర్మ ప్రయోజనము నెవ్వఁడును స్వీకరింపకుండ నుండఁజాలఁడు. స్వీకరింపనిచోఁ బైనిఁ జెప్పిన నాలుగువిధములగు శిక్షలును లేక మానవజీవనము పతనగామి యగునుగాని శ్రేయోదాయకము కాఁజాలదు. కావున శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక బలసాధనముకొఱకు వర్ణాశ్రమ విధానమును లెస్సగఁ దెలిసి కొని దానిని బాలింపవలెను. వర్ణాశ్రమ ధర్మపాలనము జీవుని చరమ ప్రయోజన మెంతమాత్రమును గాదు. కనుకఁ

వర్ణాశ్రమ ధర్మసాధనము చరమ ప్రయోజనము కాదు.

తద్ధర్మానుకూలముగు భక్త్యనుశీలనమే సాధనగును. భక్త్యనుశీలనముకొఱకే వర్ణాశ్రమ ధర్మపాలనము ప్రయోజనీయముగనున్నది. కాని వర్ణాశ్రమధర్మములు బహుకాల సాధ్యములగు కార్యములగుటచే దాని నాచరింపుచున్నపుడు భక్త్యనుశీలనమున కవకాశముండునా?* అట్టి యవకాశము లేనపుడేమి చేయవలయును? ఇందునుగూర్చి ముందుగ మన మాచరింపవలసినదేమన, శరీర మానస సామాజికాధ్యాత్మిక వృత్తుల రక్షణము, పోషణము నిర్వర్తింపఁబడనిచో వీనికంటె మహోత్కృష్టమగు భక్తి యెట్లాచరింపఁబడును? అతిశీఘ్రముగ మృత్యువు సంభవించుటచే గాని, చిత్త

యదత్ర క్రియతే కర్మ భగవత్పరితోషణం
జ్ఞానం యత్తదధీనం హి భక్తియోగ సమన్వితమ్.
గృణంతి గుణనామాని కృష్ణస్యాను స్మరంతిచ
కుర్వాణా యత్ర కర్మాణి భగవచ్ఛిక్షయా సకృత్.

భా. 1.5.32 to 36.

సహ్యాంతో ఽనంతపారస్య కర్మకాండస్య చోద్ధవ
సంక్షిప్తం వర్ణయిష్యామి యథావదనుపూర్వశః.

భా. 11.27.6.

పాలనము మిన్నగు వ్యాసనలు సంభవించుటచేఁగాని, సమాజ విప్లవకారణముగ దుస్సంగ దుష్టాచారము లలవడుటచేఁగాని, యప్రాకృత తత్త్వ శిక్షణము లభింపనిచో భక్తి కంకుర రూపమగు శ్రద్ధ మానవ హృదయమునం దుదయించుట కెట్లవకాశముగ నుండును? ఇఁక వర్ణాశ్రమ ధర్మాచరణము విడిచి స్వేచ్ఛావర్తనము నవలంబించినచో శారీరక మానసిక స్థితు లతిప్రమత్తతనొంది యథేచ్ఛావర్తనమందాసక్తి వహించును. మనుజుఁడు చెడు కార్యము లొనర్చుటకుఁ బూర్తిగ నలవాటుపడును. అటి భక్తి యేవిధము చేతనైన నుదయించుట కవకాశ ముండదు. కావున వర్ణాశ్రమధర్మము కొంత విలంబకార్యమైనను దానిని భక్తిసాధనమున కనుకూలరూపమున గ్రహించుటయే మానవునికిఁ గర్తవ్యము.* వైధభక్త్యనుశీలనము క్రమముగ సాగుచుండెనేని దాని విలంబ (దీర్ఘసూత్రితా) లక్షణము గూడఁ గ్రమముగఁ దొలఁగిపోవును. దాని యంగములన్నియుఁ గ్రమముగ భక్త్యంగములుగఁ బరిణామము నొందును. మొదట వర్ణాశ్రమ ధర్మమును జక్కఁగఁ బరిపాలించుచు శ్రీమన్మహాప్రభు వుపదేశించిన వైధవిధములగు భక్తినిగూడ సాధ్యమైనంతవఱ కనుశీలన మొనర్పవలెను. వర్ణాశ్రమ ధర్మాంగములయందేదైన భక్తికిఁ బ్రతికూలముగ నున్నచో దానినిఁ గ్రమముగ విడిచివేయుటయే మేలు. ఇట్లొనర్చుటచేఁ దుదకు భక్తిజీవనమందు వర్ణాశ్రమధర్మము భక్తిచేఁ బవిత్రమగుచుఁ బరమ సాత్త్వికభావము నొంది సాధనభక్తికి దాసరూపమగుటచేఁ గర్మయు, భక్తియు నొకదాని కొకటి విరోధము లేకుండ వర్తించుచుండును. భక్త్యనుశీలన క్రమమున బ్రాహ్మణ జీవన మకించనత్వ లాభమునొంది భక్తిచేఁ బవిత్రమగు శూద్రుని

భక్త్యనుశీలన సోపానములు.

---

* శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్
స్వభావ నియతం కర్మ కుర్వన్నాప్నోతి కిల్బిషం.

గీ. 18.47.

జీవనములోఁ బారమార్థిక సమత్వము నొందును. శూద్రజీవనముగూడ భగవత్సేవచేతను, భాగవతసేవచేతను, ఉత్కృష్టస్థితి నొంది యకించన స్వభావయుక్త విప్రజీవనములో సామ్యము వహించును. అప్పుడు భక్తజన ప్రాశస్త్యభావముయొక్క పవిత్రతచేఁ జాతుర్వర్ణ్యజీవన ముజ్జ్వలత వహించి వైకుంఠ జీవనముయొక్క ప్రారంభస్థితిని బొందుచున్నది. దేహాత్మాభిమానముచేఁ గలిగెడు నుపద్రవములు తగ్గినచో జీవులయొక్క సర్వ సమత్వము సహజముగ వ్యవస్థాపితమగును. *

వర్ణాశ్రమము, వైధభక్తియు.

వర్ణాశ్రమ ధర్మరూపమగు సేశ్వర నైతిక జీవన ముదయించినంతనే నిరీశ్వర నైతిక జీవనము దానియందు లీనమై నిర్దోషభావమున నెట్లు పరిణతి నొందుచున్నదో, అట్లే సేశ్వర నైతిక జీవనము గూడ వైధభక్తి యుదయించినంతనే పూర్వదోషమును బరిత్యజించి వైధభక్తి జీవనరూపమున నొక యపూర్వపరిణామము నొందును. వర్ణాశ్రమ ధర్మమం దీశ్వరభజన మాయానీతులయం దొక నీతిమాత్రముగనే పరిగణింపఁబడుచుండునుగాని భక్తిజీవనమం దీ క్రమము సన్నివేశమైనపుడు జీవుని సమస్త కర్తవ్యములయందు నీశ్వర భజనమునకుఁ బ్రధానత్వమీయఁబడుచున్నది. వర్ణాశ్రమ ధర్మగతములగు నితరనీతులన్నియు నీశ్వర భజనమునకు దాసరూపమున నపుడు ప్రవర్తించుచుండును. మొదటఁ జూచినపు డీమాఱు పాటు సామాన్యముగఁ గనుబడవచ్చునుగాని భక్తినిష్ఠ ప్రబలముగనుండ మానవజీవనమున కది మఱియొక యుత్కృష్టరూపమును బ్రసాదించును. వర్ణాశ్రమ ధర్మజీవనమందును, వైధభక్తిజీవనమందును నిట్లొక యపూర్వమగు భేదము లక్షితమగుచున్నది.

---

* విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః.

గీ. 5-18.

ఎట్టి నరునికైనను భక్తియం దధికారము గలదని శాస్త్రములు ఘోషించుచున్నవి. భక్తియే జీవుని సహజధర్మము గనుక భక్తి సంపాదనమునకై యందఱును యత్నించుట కర్తవ్యము.* కావున వర్ణాశ్రమ గతిములగు నాలుగువర్ణములయందును, నాలుగాశ్రమములయందును గల సమస్త పురుషులకును భక్తియందధికారముగల దనుమాట యంగీకరింపఁబడినట్లే. అంతేకాక సంత్యజులుగూడ నరులుగనే భావింపఁబడి భక్త్యధికారులగుచున్నారు. వారలకు భక్తియం దధికారముండుట నిజమేకాని భక్తిలాభము కొఱకు వారంత యవకాశస్థితియం దుండరు. వారల జన్మమును, సంసర్గమును, గర్మయు, బ్రవృత్తియు నస్వైరములగుటచే వారిజీవన మెల్లప్పుడును జడాసక్తమైనదగుచుఁ బశుజీవనముతో సమానముగ నుండును. ఉదరపోషణకొఱకు వారందఱు స్వార్థపరులును, బరద్రోహశీలురును, నిర్దయులు నగుచున్నారు. వారల హృదయము మిగులఁ గఠినముగ నుండును. కావున వారలకు భక్తిమార్గ మతి ప్రయత్నపూర్వకముగ లభించుచున్నది.† వారల భక్తితత్త్వాధికారము గూర్చి తెలిసికొనవలెనని ప్రహ్లాదానుభావుఁడు, నారద శిష్యుఁడగు వ్యాసుఁడు, జేసను, పౌలు మున్నగు భక్తజనుల యితిహాసములను జదివితిమేని మనకు స్పష్టపడును. ఇంతేకాక వారందఱు ననేక కష్ట

నరమాత్రులకందఱకును భక్త్యధికారము గలదు.

---

* నహ్యచ్యుతం ప్రీణయతో బహ్వాయాసోఽసురాత్మజాః
ఆత్మత్వాత్ సర్వభూతానాం సిద్ధత్వాదిహ సర్వతః

భా. 7-6-27.

† సుఖమైంద్రియకం దైత్యా దేహయోగేన దేహినాం
సర్వత్రలభ్యతే దైవా ద్యథాదుఃఖ మయత్నతః
తత్ప్రయాసో నకర్తవ్యో యత ఆయుర్వ్యయః పరం
నతథా విందతే క్షేమం ముకుందచరణాంబుజమ్.

భా. 7-6-8 & 9.

ములు వదలి భక్తిపథ లాభము నొందినట్లును, వారల భక్తజీవన వి-ప్రచారమున నధికకాలము నిలువనట్లును గూడ స్పష్టపడును. భక్తి సేయుట కెల్లజాతి మనుష్యులకు నధికారము గలదను మాట సత్యమే కాని యుందులో వర్ణాశ్రమాచారముగల పురుషులకు ముఖ్యముగఁ దదనుశీలనమందు సంపూర్ణ సౌకర్యముగలదు. అధికారము, సౌకర్యముగూడఁ గలిగియుండియును వర్ణాశ్రమాచారులనేకులు బహిర్ముఖులగుటయే చూచుచున్నాము.* ఇందులకుఁగారణము విదితము. నరజీవన మనేక సోపానములుగల ఘటనా విశేషము. అంత్యజజీవన మన్నిసోపానములకుం దట్టడుగు సోపానము. నిరీశ్వర నైతిక జీవనము రెండవసోపానము. సేశ్వర నైతిక జీవనము మూఁడవసోపానము. వైధభక్తజీవనము నాలుగవసోపానము. ఇఁక రాగమార్గభక్తజీవనము తత్సోపానముపైనున్న యుపస్థానవిశేషము. జీవుఁ డేసోపానమునందుండునో, దానికిఁ బైనున్న సోపానమునకుఁ బోవుటకు వానికి సహజముగఁ బ్రవృత్తి గలిగియుండును. ఆప్రవృత్తి క్రమమున వేగిరపడి కాని, యసమయమందుఁగాని యొకసోపానము విడిచి వేఱొక సోపానముపైఁ బోవుటయును, ఒకసోపానముపై నుత్తమరూపమునఁ గాలునిలిపిన పిదపనే పైసోపానమునకుఁ బోఁగలుగుటయును, సోపాననిష్ఠారూపమగు నధికారము పూర్తిగ వివరింపఁబడెను. పైసోపానమునందుఁ గాలుపెట్టుట కధికారము ప్రాప్తించిన సమయమందు నిమ్నసోపాననిష్ఠను విడుచుట కర్తవ్యము.

నరజీవనము సోపానమువంటిదగు నొక ఘటనా విశేషము.

---

* యన్నామధేయం మ్రియమాణ ఆతురః,
పతన్స్ఖలన్వా వివశో గృణన్ నరః
విముక్తకర్మార్గళ ఉత్తమాం గతిం
ప్రాప్నోతి యక్ష్యంతి నతం కలౌజనాః.

భా. 12.3.44.

భక్తజీవనమే సో-
పానోపగ్యవస్థానము.

అట్లువిడువక దానియందే బద్ధుఁడైయుండుటనే సదనియమాగ్రహ కుసంస్కార మనఁబడును. ఈ కుసంస్కార బలముచేతనే యంత్యజులు తమకుఁ బైసోపానమగు నిరీశ్వరనైతిక జీవనము నాదరింపరు. నిరీశ్వరనైతికులు కాల్పనిక సేశ్వరనైతిక జీవనము నాదరింపరు. కాల్పనిక సేశ్వరనైతికులు వాస్తవసేశ్వరనైతికులను దృణీకరింతురు.

నియమాగ్రహము.

వాస్తవసేశ్వరనైతికులు వైధభక్తుల నవమానింతురు. అట్లే వైధభక్తులుగూడ రాగాత్మికాభక్తి ననాదరము సేయుదురు. ఈ కుసంస్కార దోషమువలననే వర్ణాశ్రమ ధర్మప్రవర్తకు లనేకులు వైధభక్తి ననాదరముసేయుదురు.* ఇందువలన వారిభక్తి కిట్టిభంగమును రాదుగాని తమయొక్క మందభాగ్యతనే యది వెల్లడించును. ఉచ్చసోపానమందున్నవారు క్రింది సోపానముపై నున్నవారి యున్నతివిషయమై యాతురపడుట సహజము. కాని నిమ్నసోపానమందున్నవారికి భాగ్యోదయమగు నంతవఱకు నాత్మసోపాననిష్ఠను విడుచుటయును, ఉచ్చసోపానమును బొందుటకును బుద్ధి పుట్టనే పుట్టదు.

కర్మయు, భక్తియు.

వర్ణాశ్రమ ధర్మరూపమగు సేశ్వరనైతిక జీవనము భక్తిభావ పరిణామము నొందుటచే భక్తజీవన మగుచున్నది. కాని యింతవఱకు సేశ్వరనైతిక జీవనము స్వస్వరూపమును విడిచి భక్తజీవన స్వరూపము వహింపదో అంతవఱకు దానికిఁ గర్మ యనియే పేరు. కర్మయున్నఁడును భక్త్యం

* విప్రాద్ద్విషడ్గుణయుతా దరవిందనాభ
పాదారవింద విముఖాచ్ఛ్వపచం వరిష్ఠం
మన్యేతదర్పిత మనోవచనే హితార్థ
ప్రాణం పునాతి సకులం నతుభూరి మానః.

భా. 7-9-10.

గము కాదు. అది పరిణామావస్థయందు భక్తిసాధక స్వరూపమును వహియించును. అప్పు డది భక్తియని పిలువఁబడును గాని కర్మయను పేరు నిఁక దాని కుండదు. భగవత్సంబంధి యగు శ్రద్ధ యుదయించినతోఁ గర్మాధికారము తొలఁగిపోవును. కర్మాంగములగు సంధ్యావందనాదికములు ధర్మనీతి గతములగు కర్తవ్య కర్మవిశేషములు కాని శ్రద్ధచే జనించిన భక్తికార్యములుగావు. భగవత్సంబంధిని యగు శ్రద్ధ యుదయించినంతనే భగవదానుగత్య రూపములగు సమస్తభక్తికార్యములును సాధకునికిఁగల భగవద్రతిపరతచే విశేషాదరణీయములు లగుచున్నవి. సంధ్యావందన కాలమునం దెచటనైన హరికథ జరుగుచుండెనేని దానికిఁబోయినచో సంధ్యావందనాదికమే నిర్వర్తింపవలయునను కోరికపుట్టదు. సంధ్యావందనాదికమునకుఁ దాత్పర్యరూపముగనున్న భక్త్యంగము సంప్రాప్తించినపుడు దానిని విడిచి యితరాంగములను స్వీకరింపుటచే నేమిప్రయోజనమని సాధకుఁ డపుడు తెలిసికొనును. జ్ఞానవైరాగ్యములను రెండును

జ్ఞానవైరాగ్యములు చిత్తమునకుఁ గఠినత గొల్పి భక్తివిరోధములుగ
భక్త్యంగములు కావు. నేర్పడుటచే నవి యొక్కటికిని భక్త్యంగములు
కావు. కాని యవి భక్తిమార్గమునఁ బ్రవేశింపుటకుఁ బూర్వము కొన్నికొన్ని స్థలములయందు సాధకున కుపకారకములుగ నుండును. కొన్నికొన్ని స్థలములయందు భక్తిమార్గమునఁ బ్రవేశించిన వెనుకఁగూడఁ బ్రథమావస్థయందుఁ గొందఱకుఁ గొంతసాహాయ్యభూతములుగ నుండును. జ్ఞానవైరాగ్యములతో భక్తికిఁగల సంబంధము వేఱొకస్థలమందు నిరూపింపఁబడును.

శ్రీ "హరిభక్తివిలాసము" నందు వైధభక్తియొక్క యంగము లన్నియు విచారింపఁబడినవి. "భక్తిసందర్భ" గ్రంథమునందుఁగూడ వీని యంగములన్నియు నవవిధభక్తులు వివరించు సందర్భమున సన్నివిష్టములై వర్ణింపఁ బడినవి. శ్రీ "భక్తిరసామృతసింధువు" నందు వైధభక్త్యంగము లఱువది

నాలుగు నిరూపింపఁబడినవి. వానిలో నైదంగములు ముఖ్యములుగఁ బరిగణింపఁ బడుచున్నవి. అవి యేవన,—

—ఐదుమాత్రమే ముఖ్యభక్త్యంగములు.—

(1) శ్రీమూర్తిని సేవింపుటయందలి ప్రీతి.

(2) రసికులవలన శ్రీమద్భాగవతార్థమంతయు నెఱుంగుట.

(3) తనయభిప్రాయముల కనుకూలములగు నభిప్రాయములు గలవారితో స్నేహమును, సజాతీయశ్రేష్ఠులగు సాధుల తోడి సంగమును.

(4) నామసంకీర్తనము.

(5) వ్రజవాసము.

ఏసాధకుని కేయంగమం దధికరుచి గలిగియుండునో, ఆయంగమే వానికి విశేషాదరణీయముగుచున్నది. ఒకానొకయంగమునం దభిరుచిగలదని చెప్పినప్పు డితరాంగములయెడల ద్వేషము జన్మించుననుట కాదు. అయిన నిందువిషయమై యప్రమత్తతతో నుండుటయే కర్తవ్యము.

విధి నిషేధము.

వైధభక్త్యంగములమూలము విచారించుసందర్భమున రెండువిషయములు మనము గ్రహింపవలసి యుండును. అవి యేవన,—(1) భగవంతుఁడు జీవునిచే నియతముగ స్మరింపఁదగినవాఁడు. అట్టి స్మరణమున కేయేకార్యము లనుకూలములుగనుండునో వానినాచరింపుటయే సాధకుల కందఱకును విధి.

(2) భగవంతుని మఱచుటయే జీవుని యమంగళములకు మూలము. ఏయేకార్యములు భగవంతుని స్మరింపుటకుఁ బ్రతికూలములుగ నుండునో వాని నాచరింపుటే సాధకులయెడ నిషేధము.

మూలవిధినిషేధములకు నిలిచియుండుటను వృత్తినిలిపి, నిషేధాగ్రహమును పొత్తుగాఁ ద్యజించి సాధకగణ మొక్కా నాక సముచ్చయము లోకానాకవిధి నాదరింపుటకును, లోకాలోకసముచ్చయమందు దానినిఁ బరిత్యజింపుటయును, సమస్థితి కలిగియుందురు. వైధభక్తులే నిజమైన సాధకులు. అవస్థాభేదముచే వారు మూఁడువిధములు:—

త్రివిధవైధసాధకులు.

(1) శ్రద్ధావంతులగు సాధకులు (2) నైష్ఠిక సాధకులు (3) రుచియుక్తసాధకులు.

సాధనక్రమము.

శ్రద్ధావంతులగు సాధకులు విమలశ్రద్ధాబలముచే గురుపాదముల నాశ్రయించి దీక్షను స్వీకరించి సాధుసంఘముతోఁ గూడి హరిభజనము సేయుచుందురు. సాధుసంగముచేఁ జేసి భజనము సేయఁగా సేయఁగా సర్వానర్థములును దూరములగును.* అనర్థములు తొలఁగినంతనే శ్రద్ధ విశుద్ధమై నిష్ఠారూపముగఁ బరిణామమునొందును. నిష్ఠయుఁ గ్రమముగ నఖిలామృతరూపము నొంది రుచియనుపేరు వహించును. సాధనభక్తియొక్క యున్నతిలాభ మింతవరకే. రుచియుఁ గ్రమముగ సాసక్తియై కొంతకాలమునకు భావస్వరూపము వహించును. అది లోకోత్తరస్థలమున వివరింపఁబడును.

---

* తే వై విదంత్యతి తరంతి చ దేవమాయాం
స్త్రీశూద్రహూణ శబరా అపి పాపజీవాః
యద్యద్భుత క్రమ పరాయణ శీలశిక్షా
స్తిర్యగ్జనా అపి కిము శ్రుతధారణా యే.

భా. 2.7.46.

చతుర్థవృష్టి.

రాగానుగాభక్తి విచారము.

శ్లో. కృష్ణభక్తి రసభావితా మతిః
క్రీయతాం యది కుతోఽపి లభ్యతే
తత్ర లౌల్య మపి మూల్యమేకలం
జన్మకోటి సుకృతైర్న లభ్యతే.

ఇంతవఱకుఁ గలుగు వైధీభక్తినే నేను విచారించితిని. సాధనభక్తి యందు వైధీభక్తియను నంగమేకాక వేఱొక విధియు, రాగమను యంగముగూడఁ గలదు. దానిపేరు రాగానుగా సాధనభక్తి. దానిలోఁ బణము రెండువిధములుగ సాధింపవచ్చునని నేనిదివఱకుఁ బూర్వమే చెప్పియున్నాఁడను. విధికిసంబంధించి యొక విధముగు సాధనమును, రాగమునకు సంబంధించి మఱియొక విధముగు సాధనమును నేర్పఁడుచున్నవి. ఈస్థలమునందు విధికిని, రాగమునకును గల తాత్త్వికభేదమును విచారింపుటావశ్యకము. కర్తవ్యబుద్ధి ననుసరించిన విచారముతో నే యీశ్వరసాధనప్రణాళి నిర్మింపఁబడినదో దానిని వైధీభక్తి యందురు. కర్తవ్యబుద్ధిచే నేనియమము స్థిరపఱుపఁబడెనో, దానిపేరు విధి. స్వాభావికమగు రుచివలన నుత్తేజితమగు భక్తిపేరు రాగము. ఇష్టవస్తువు నందలి స్వాభావికమగు పరమావిష్టతయే రాగమనఁబడుచున్నది. రాగము ఏవస్తువువంకఁ బఱువెత్తునో అదియే దానికిష్టవస్తువు. రాగమునకు విచారముతోఁగాని, కర్తవ్యాకర్తవ్యవివేచనముతోఁగాని ప్రయోజనము లేదు. రాగము సిద్ధప్రవృత్తిస్వరూపము. జడబద్ధుఁడగు జీవుని యాత్మయందలి

రాగము దేహాత్మాభిమానమూలమగు వికారము చెందినవు డింద్రియార్థములనే తనకు విషయములుగ స్వీకరించును. ద్రవ్యములయం దొకరికిని, ధర్మములయం దింకొకరికిని, పశువులయందు వేరొకరికిని, ఒకరికి మాదకద్రవ్యములయందును, ఇంకొకరికి వస్త్రములయందును, వేఱొకరికి నగరు (మేడ)లయందును, వేరొకరికి స్త్రీలయందును రాగము జనించుటచే సమస్తజీవులకును సంసారము ప్రాప్తించెను. ఈకారణమువలన బద్ధజీవునికి భగవంతునియెడల రాగము మాయమయ్యెను. రాగరాహిత్యము ముక్తజీవులయం దరుదయ్యెను. కావున నిత్యానిత్య వివేకపూర్వకముగా భగవదుపాసనమొక్కటియే కర్తవ్యమైనది. ఈహితాహిత వివేచనమునుండియే విధిప్రాముఖ్యత మగుచున్నది. విధిని సాధించు ప్రయత్నమందే రాగముయొక్క స్వాస్థ్యము సంధానము చేయబడును. విధి యొక్కప్పుడును రాగమునకు విపరీత తత్త్వము కాదు. ఇంగ్లీషు భాషయందు విధిని రూల్, రైట్, రిచువలిజమ్ (Rule, Rite, Ritualism) అని చెప్పుదురు. రాగమును ఫ్రీ స్పాంటేనియస్ అటాచ్మెంట్ (Free spontaneous attachment) అని చెప్పుదురు.

విధి—రాగములు విపరీత తత్త్వములు కావు.

విధియు, రాగమును భిన్నభిన్న తత్త్వములైనను సుగాఢసంయుక్త తాత్పర్య విశిష్టములైనవి. నిర్మల విధిరాగమునకు వైరి కాదు. నిర్మల రాగము భగవదిచ్ఛారూపముగా విధి ననుగమించును. భగవత్పక్షమున విధికి జయము, జీవపక్షమున రాగమునకు ఆదరము చెప్పఁబడుచున్నవి. జడజగత్తున విధికిని, రాగమునకును గల విపరీతభావము రాగముయొక్క యస్వాస్థ్య నిబంధనచేఁ గలిగినదే. రాగము మలిన స్వాస్థ్యలాభము నొందువఱకే విధి యపుడు స్వకార్యనిర్వాహక మొనర్చినదగుచుఁ దనంతటఁ దానే సహజముగఁ దొలఁగిపోవును. కావున స్వాస్థ్యస్థితినొందిన రాగమే జీవునివిషయమై సర్వప్రధానముగఁ జెప్పఁబడుచున్నది. వస్తుగతరాగ మెంతయధమమో, సద్వస్తుగతరాగ మంతయు త్తమము. ఔషధమునకును, శరీరమునకు నెట్టి

సంబంధమో విధికిని రాగమునకును అట్టిసంబంధము. రాగముచేనగు కార్యము లనంతములు; కాని విధికార్యము రాగమును రక్షింపుటయు, పోషింపుటయు మాత్రమే. రాగము పుష్టమైనచో నది విధియొక్కసాయమును మఱియపేక్షింపదు. శుద్ధుఁడును, జడముక్తుఁడును నగు జీవుఁడుతప్ప నేఱొకఁడు విశుద్ధ భగవద్రాగమున కాశ్రయుఁడు కాఁజాలఁడు. విశుద్ధ భగవద్రాగమునకే రాగాత్మికాభక్తి యని పేరు.

నిర్మలవిధి రాగమునకు సహకారి.

భగవల్లీలల సహకరణరూపముగ నున్న శుద్ధజీవుఁడే రాగాత్మికాభక్తి కధికారి. వ్రజవాసులఁ దప్ప మఱియెవరికిని రాగాత్మికాభక్తియం దధికారములేదని తత్త్వజ్ఞాన విచారమునందుఁ జూపఁబడినది. అదియిచ్చట దిగ్దర్శనమాత్రముగ నుల్లేఖింపఁబడుచున్నది. భగవంతుఁడగు శ్రీకృష్ణచంద్రునికి వ్రజవాసులర్పించు రాగాత్మికాభక్తిని గూర్చి శాస్త్రములయందలి వర్ణనమువినుటచే దానిననుకరింపవలయునను లోభగుణము జన్మించి యేభక్తి యాచరింపఁబడుచున్నదో అదియే రాగానుగాభక్తి. అదియుత్తేజకముగుటకుఁ గారణమిచట సద్వస్తువిషయకమగు లోభమేకాని శాస్త్రయుక్తియు, విధియుఁ, గారణములు కావు. జీవప్రవృత్తి నుత్తేజకమొనర్పుట కనేకోపాయముల నవలంబించి విధి తత్ప్రయత్నమొనర్పుచుండ, భాగ్యవశమున సద్వస్తులోభమొక్కటే తత్కార్యసాధన మొనరింపఁగలిగినపుడీభక్తిని సాధనకాలమందైనను వైధీభక్తియని పిలువరాదు. అది నిజముగ రాగానుగాభక్తియే. కావున సాధనభక్తి వైధసాధనభక్తియనియు, రాగానుగాసాధన భక్తియనియు, రెండువిధములు. వైధసాదనభక్తి యింతకుఁబూర్వమే వివరింపఁబడినది. రాగానుగాసాధనభక్తి యిపుడు వివరింపఁబడును.

నిర్మలరాగము విధ్యనుగతము.

రాగాత్మికా భక్తి, రాగానుగా భక్తి.

రాగాత్మికాభక్తి రసాస్వాదము చేయుచూ తదీయ భావములలో శ్రీకృష్ణచంద్రునికిఁ బ్రీతిఁ గొలుపుచుండ, ఆయా భావములు తనకుఁ గలుగవలెనను ప్రగాఢాభిలాషముగల యతఁడే రాగానుగాభక్తి కధికారి. వైధీసాధన భక్తియం దేయేయంగములుగలవో వానినన్నిటినిగూడ రాగానుగాభక్తి స్వీకరించును. వైధభక్తులు విధిమార్గమున నుత్తేజితులై సకలాంగముల నంగీకరించ రాగానుగాభక్తిసాధకులు రాగానుగా ప్రవృత్తిమార్గమున నాయా కార్యములందు నియుక్తులగుచున్నారు. శరీరయాత్ర నడపించు శారీరిక మానసిక సామాజిక కార్యములన్నియు బద్ధజీవుని జీవన నిర్వాహమునకై ప్రయోజకములగుచున్నవి. ఆజీవనమును బహిర్ముఖస్థితినుండి కాపాడుట కొఱ కాచరింపఁబడు భక్తిసాధనమందుఁ బ్రయోజకములగు వైధభక్తి క్రియ లింతకుఁబూర్వము వివరింపఁబడినవో, అవియన్నియు రాగానుగా భక్తి సాధకులకుఁగూడఁ బ్రయోజకములగుచున్నవి. రాగానుగాభక్తిసాధన మంతరంగ స్వభావముగలది. కావున సాధనకాలమందలి జీవన మేభావమును గ్రహింపఁగలిగియుండును? అంతరంగసాధనమున నుపయోగించుటకై వైధభక్తి సంబంధించిన సకలాంగములను స్వీకరించనిచో జీవిత మకాలమున ముగియుటచేఁగాని, లేక యది బహిర్ముఖమగుటచేఁగాని రాగానుగా వృత్తియంతరించిపోవుచున్నది. ముఖ్యముగ భగవద్విరతము సర్వభావములతోఁ జేయఁబడనిచో నంతరంగసాధనము పుష్టిలాభమొందుటగాని, సురక్షితమగుటగాని, సంభవింపనేరదు. రాగానుగావృత్తి పుష్టిలాభమునొందినను శ్రవణము, కీర్తనము మున్నగునంగము లాచరణమును విడువఁదగినవి కావు. సేశ్వర నైతికజీవనము భక్తజీవనమందుఁ బరిసమాప్తినొంది భిన్నరూపము ధరించినట్లు వైధభక్తిజీవనము రాగానుగాభక్తిజీవనమం దొకించుక పరిణతి లాభమునొంది యొకానొక స్వాధీనలక్షణముతోఁ గూడిన పృథగ్భావమును ధరించుచున్నది. స్థలవిశేషమునుబట్టి విధివర్గమందుఁ గొన్నికొన్ని న్యూనాధిక భావములును, మఱికొన్ని స్థలములయందు రూపాంతరభేదములును, గోచరమగుచున్నవి. ఈభేదములన్నియు భక్తుల జీవితచరిత్రములు గమనించినచోఁ

దేట తెల్లముకాఁగలవు. ఈసకల పరివర్తనములును, ఏదేనొకశాస్త్ర విధి ననుసరించి కలిగినవికావు; భక్తుల రుచిభేదములచే నుత్పన్నములైనవి. కావున వీనికి సరియైన యుదాహరణము లిచ్చుటకేమియు నవకాశములేదు. కేవల వైధభక్తినిగూర్చి విచారించునపుడే యుదాహరణ లిడుట కవకాశ ముండును. రాగాత్మికాభక్తియందుఁగల విభాగవిచారమును, సంబంధ విచారమును రాగానుగాభక్తియం దవశ్యముగనుండును. వాని వివరము భక్తిరస తంత్రమునందుఁ గననగును. ఇచ్చట విపులముగ వ్రాసినచోఁ బునరుక్తిదోషము వాటిల్లును. సంక్షేపముగఁ జెప్పవలయుననిన రాగానుగా భక్తి రాగాత్మికా భక్తివలెనే రెండువిధములు. ఎట్లన.—

—రాగానుగాభక్తి ద్వివిధము.—

(1) కామరూపభక్తి.
(2) సంబంధరూపభక్తి.

విషయములను భోగింపవలెనను నభిలాషయే కామ మనఁబడును.

కామరూపము.

బద్ధజీవుని యింద్రియార్థములే విషయములు. కావున నింద్రియతృప్తికే పండితులు కామమును పేరిడిరి. పరతత్త్వరూపుఁడగు భగవంతుఁడు విషయరూపమున వరింపఁబడు నపుడావిషయపు భోగాభిలాషము ప్రేమ యనఁబడును. కామమునకును, ప్రేమమునకును విషయభేదము తప్ప స్వరూపభేదములేదు. నిత్యసిద్ధజీవరూపులగు వ్రజగోపికలకు విషయాంతరము లేనందునఁ బ్రేమయే వ్రజతత్త్వమునఁ గామమగుచున్నది. కావుననే వ్రజమందుఁ గామమునకును, ప్రేమకును భేదములేదు. వారల రాగాత్మికాభక్తి కామరూపమైనది. వారి భక్తి ననుకరించునట్టి జీవుని రాగానుగాభక్తియు నట్టే కామరూపమైనది. జలమునకును, పిపాసకునుగల సంబంధము మించి వేఱొకవిధమగు సంబంధము సాధ్యసాధకులనడుమ గోచరింపనందున నట్టిది సంబంధమనుటకే యవకాశములేదు. కామరూపమగు రాగానుగాభక్తియందుఁ గృష్ణసుఖము తప్ప నితరసుఖములకై దేవిరించుటయు, ప్రయత్నించుటయు, లేదు.

ప్రభుదాససంబంధము, సఖ్యాసంబంధము, పితాపుత్రసంబంధము, వివాహిత స్త్రీపురుషసంబంధము అనునీనాలుగు ముఖ్యసంబంధములు గల రాగాత్మికా భక్తియు సంబంధరూపమైనది. దాని ననుకరించు జీవుని సంబంధరూపమగు రాగానుగాభక్తి సాధనకాలమందు విదితమగుచున్నది.

సంబంధరూపాను.

వ్రజవాసి భక్తుల యొకానొక భావమందు సాధకుఁడు తలంపుఁగొని వారి యనుచరునిగఁ దన్నుఁదాను స్థిరపఱచుకొని వారి ననుగమించుచు వారలభావము తానొంది సిద్ధదేహముతో నంతరంగ భగవద్భజనము సేయును. ప్రేమయొక్క ప్రారంభరూపమగు భావముదయించు నంతవఱకుఁ దనభజన కనుకూలించు వైధభక్త్యంగముల నన్నిఁటిని బహిరంగ సాధనములుగ నంగీకరించితీరును. తన భావమునకు శాస్త్రమును, యుక్తియు ననుకూలించునెడల నతఁడు వానియనుశీలన మొనరించును. మఱియుఁ గృష్ణునియొక్కయు, కృష్ణభక్తజనులయొక్కయు, సశ్రద్ధసేవయు, దచ్చరిత్రాకర్ణనము, భక్తిపీఠములగు స్థలములందు స్థూలదేహముతో నివాసమును, లేక, మానసిక వ్రజవాసమును సాధకుఁ డొనరించును.

సిద్ధదేహముతో భజనము.

శాస్త్రగతమును, యుక్తిగతమును నగు విధమే వైధీభక్తికిఁ గారణము. రాగానుగాభక్తి లాభమునకు శ్రీకృష్ణునియొక్కయు, కృష్ణభక్తుల యొక్కయు, కరుణయే యేకమాత్ర కారణము. కొందఱు వైధీభక్తి ప్రేమభక్తియొక్క మర్యాదాస్వరూపమని చెప్పుచు దానికి మర్యాదామార్గమను నామమిడిరి. ప్రేమభక్తిని బోధించునదే రాగానుగాభక్తియని వారిమతము. కాని వైధీభక్తి యైశ్వర్యజ్ఞానముతో సదా కూడుకొనియుండును. రాగానుగాభక్తియం దెప్పుడును ఐశ్వర్యజ్ఞానముండదు. వైధభక్తులు కొన్ని కొన్ని స్థలములందు వైధీప్రవృత్తినే యవలంబింతురు. రాఁబోవు వృష్టియందు రాగజనిత భగవద్భక్తుల లక్షణములు ముఖ్యమగునవి విచారింపఁబడును.

పంచమవృష్టి—ప్రథమధార.

భావభక్తివిచారము.

—భావభక్తి.—

శ్లో. భువనవిభవ హేతవేప్యకుంఠ
స్మృతి రజితాత్మ సురాదిభిర్విమృగ్యాత్
నచలతి భగవత్పదారవిందా
ల్లవ నిమిషార్ధ మపి యస్స వైష్ణవాగ్ర్యః.

ప్రేమభక్తియే సాధనభక్తికి ఫలము. ప్రేమ భక్తికి రెండవస్థలు గలవు. ప్రథమావస్థ భావము; రెండవది ప్రేమము.

ప్రేమభక్తి ద్వివిధావస్థ గలది. ప్రేమ సూర్యునితోను, భావము సూర్యకిరణములతోను, ఉపమింపఁబడుచున్నది. భావము విశుద్ధ సత్త్వస్వరూపమై రుచి మూలమునఁ జిత్తమును మెత్తఁబఱచును. ఇంతకు ముందు భక్తియొక్క సామాన్యలక్షణములు వివరించినపు డుల్లేఖింపఁబడిన కృష్ణానుశీలనకార్యము లేయవస్థయందు శుద్ధసత్త్వస్వరూపము వహించి రుచిమూలమునఁ జిత్తమునకు మృదుభావ మొదవించుచున్నదో, ఆ యవస్థనే భావమందురు.

భావము, ప్రేమము, రతి. భావము మనోవృత్తియందుదయించియు మనోవృత్తిస్వరూపమునే వహించును. భావము వాస్తవముగ స్వయంప్రకాశ రూపమే. కాని మనోగతమగుటచేఁ బ్రకాశ్యరూపమున వెలుగొందును. ఇప్పుడు భావమని చెప్పఁ

ఐదుచున్నదానికే రతి యను మఱియొక పేరు గలదు. రతి స్వయముగ నాస్వాద స్వరూపమయ్యును కృష్ణాదివిషయముల నాస్వాదింపఁజేయుటకు హేతురూపముగ నొప్పుచుండును. రతి చిత్తత్త్వ విశేషముగాని జడమునకు సంబంధించిన తత్త్వముకాదని ముఖ్యముగ గుర్తింపవలెను. బద్ధజీవునికి జడ విషయములయెడలఁ గలుగు రతి జీవుని చిద్విభాగగతభావముయొక్క జడ మయవికారమే. జడజగత్తునందుండి భగవదనుశీలనము సేయుకాలమందా రతియే సంవిదాంశముచే భగవద్విచారసంబంధములగు నన్ని విషయముల నాస్వాదించుటకు హేతువగుచున్నది. ఆకాలమందే హ్లాదిన్యంశముచే నది భగవదానంద దాయకమగుచున్నది. ప్రేమమను కల్పవృక్షమునకు రతియే బీజ స్వరూపము. ఇతర భావము లయందించి రతికిఁ దోడ్పడినప్పుడు భావోదయరూపమున నదియే ప్రేమ వృక్షమును బ్రకటించును. రసతత్త్వవిచారమందిందులకుదాహరణములు విశేషముగఁ జూడనగును.

రతియే ప్రేమ కల్ప తరువునకు బీజము.

రతియనునది ప్రేమయొక్క యత్యంత సూక్ష్మాంశవిశేషము. దానికంటె స్వరూపగత సూక్ష్మాంశము వేఱొకటి యుండఁబోదు. నూఱను సంఖ్యయందొకటియనునదెట్లఖండితాతి సూక్ష్మవిభాగమో, అట్లే ప్రేమ తత్త్వమందు రతి యనునదొక యఖండితసూక్ష్మ విభాగము. సాధనభక్తియందుఁ గననగు రుచి, శ్రద్ధ, ఆసక్తి మున్నగునవన్నియును రతియొక్క భగ్నాంశవిశేషములు. శ్రద్ధయు రుచియు సాధనాంగములుగ లేనియెడల సాధనప్రవృత్తిగ విఫలమగును. వర్ణాశ్రమాది ధర్మముసంశ్లేషింపఁబడిన శ్రద్ధయు, రుచియుఁ గూడ రతియొక్క భగ్నాంశములగుట నిజమేకాని యవి పైనిఁజెప్పిన భగ్నాంశములయొక్క ప్రతిబింబ రూపములగు భావములు. నీతి విరుద్ధ జీవనమందు రతియొక్క భగ్నాంశములన్నియు

రతియే ప్రేమయొక్క సూక్ష్మాంశము.

రతియొక్క వికృతియు, స్వీయప్రకృతియు.

మిగుల వికృతములుగనుండును. నైతికజీవనమందవి యొకింత విధిబద్ధములుగ నుండును. సేశ్వర నైతిక జీవనమందవి యధికతర విధిబద్ధములుగ నున్నను మొత్తముపైని వికృతప్రాయములే. సాధన భక్తి జీవనమందు వానికి వికారముండదు. అయిన నవి భగ్నాంకములగుటచేఁ బూర్ణాంక స్థితి యొనఁగూడదు. భాగవత జీవన మావిర్భవించినంతనే యేకాంకస్థలీయమగు రతి లక్షితమగుచున్నది. పూర్ణాంకస్థలీయమగు రతి యుదయించినంతనే జీవనము చరితార్థత నొందుచున్నది. రతి సంపన్నుఁడగు పురుషునకు దేహాత్యాగపర్యంతము ప్రపంచ సంబంధముండును. ప్రపంచోన్ముఖతయే రతియొక్క వికృతి. ఈశోన్ముఖతయే యావికృతికిముక్తి; అనఁగా స్వీయ ప్రకృతి.

రతి లేక భావము రెండువిధములు. ఎట్లన,—

(1) సాధనాభినివేశజభావము.

(2) ప్రసాదజభావము.

వీనిలో సాధనాభినివేశజభావము మఱల రెండువిధములు, ఎట్లన,—

(1) వైధసాధనాభినివేశజభావము.

(2) రాగానుగాసాధనాభినివేశజభావము.

శ్రద్ధావంతులగు సాధకులయొక్క సాధనాభినివేశమే క్రమముగఁ బరమేశ్వరునియెడల రుచి పుట్టించును. ఆ రుచి మఱల సాధనాభినివేశము చేతనే యాసక్తిగఁ బరిణమించి మఱల నదియే రతిరూపమునఁ బుష్టిలాభము నొందును. ఇదే సాధనయొక్క ఫలక్రమము. శ్రీ నారదుని జీవనమే వైధ సాధనాభినివేశజ భావమున కుదాహరణము. పద్మపురాణమందు రాగానుగాభక్తులు శ్రీభావ ప్రాప్తినొందుటయే రాగానుగా సాధనాభినివేశజ భావమున కుదాహరణము.

ప్రసాదజభావము రెండువిధములు. ఎట్లన,—

(1) కృష్ణప్రసాదజభావము.

(2) భక్తప్రసాదజభావము.

—త్రివిధ కృష్ణప్రసాదము.—

కృష్ణప్రసాదజభావము మరల మూఁడువిధములు. ఎట్లన,—

(1) వాచికము.

(2) ఆలోకదానము.

(3) హార్దము.

భగవంతుఁ డెవనియెడలనైనను ప్రసన్నుఁడగుచు సంభాషణముచే వానికానందము గలిగించినపుడది వాచికప్రసాదమనఁబడుచున్నది. భగవంతుఁడు స్వయముగ దర్శనమిచ్చి యనుగ్రహించినపుడది యాలోకదానమనఁబడును. హృదయమందుత్కృష్టభావ ముదయించినపుడది హార్దప్రసాద మనఁబడును.

భక్తప్రసాదజభావము.

నారదుఁడు మున్నగు భక్తుల యనుగ్రహముచేత ననేక జీవుల హృదయములందు భావోదయమయ్యెను. అదియె భక్తప్రసాదజభావము. * భక్తులయందొక మహత్తరమగు శక్తి యుదయించును. వారాశక్తిమూలమున నితర జీవుల కనుగ్రహపూర్వకముగ శక్తిసంచార మొనరింతురు. నారదుని కృపచేఁ బ్రహ్లాదునకును, వ్యాధునకును, నైసర్గికమగు రతి సంప్రాప్తించెను. శక్తిసంచార సందర్భమున కొన్నిమాటలు చెప్పవలసియున్నది.

శక్తిసంచారము.

ప్రేమభక్తుల శక్తి యపారమైనది. పాత్రత యున్నను లేకున్నను వారి కనుగ్రహము కలిగెనేని యెవరికైనను వారు శక్తి

---

* గుణైరలమసంఖ్యేయైర్మాహాత్మ్యం తస్య సూచ్యతే
వాసుదేవే భగవతి యస్య నైసర్గికీ రతిః.

భా. 7.4.36.

సంచారము సేయఁగలరు. భావభక్తులు సాధనభక్తులపైఁ గృపగల్గినచో వారు తమ్ము ననుగమించునంతటి శక్తి సంచారము భావభక్తులొనర్పఁ గలరు. తమ తమ పవిత్రవర్తన బలముచే బహిర్ముఖులకుఁగూడ బూర్వజన్మ సుకృతి క్రమమునఁ బరమేశ్వరునియందు రుచి పుట్టింపఁజాలుదురు. వైధ సాధనపరులును, రాగానుగా సాధనపరులును సగుభక్తులు శిక్షచేతను, ఉదాహరణపూర్వకముగను, బహిర్ముఖజనుల ప్రాక్తన సుకృతి ననుసరించి వారలనుఁ బరమేశ్వరునియందు శ్రద్ధ గలుగునట్లొనర్పఁగలరు. *

ఇచట విచారింపవలసిన మఱియొక విషయముకూడఁ గలదు. సాధన క్రమమున జీవులకు భావభక్తి లభించుట ప్రాయికమేకాని ప్రసాదజ భావము మిక్కిలి యరుదుగ సిద్ధించుట లోకమందుఁ గనుచున్నాము. అత్యంత కనిష్ఠాధికారికూడఁ బ్రసాదక్రమమున భావాధికారముఁ బొందఁ గలుగును. సమస్తవిధులకును బ్రభువగు భగవంతుని యచింత్యశక్తి యొక్కటే యిందులకుఁ గారణము. ఇట్టి యనుగ్రహము నెఱపుట భగవంతుని పక్షమున నన్యాయమని చెప్పుచు నెవ్వరు నభిమానము జూపరాదు. ఏమన, సర్వస్వతంత్రుఁడగు శ్రీకృష్ణచంద్రుఁ డిట్టి యధికారము కలిగియుంటలో నన్యాయమేమున్నది? న్యాయ్యమన నేమి? పరమేశ్వరునిచ్ఛయే న్యాయ్యము. వాని యిచ్ఛవలన నేయే విధులుత్పన్నములైనవో వానినిఁ బాలించుటయే న్యాయపక్షమని జనులు చెప్పుదురు. స్వతంత్రేచ్ఛామయుఁడగు వ్యక్తి చెంగట విధి యతి క్షుద్రస్థితి నవలంబించి సదా వాని యధీనమందేయుండును. మనుష్యులు తమకేవి ప్రమాణములని చెప్పుదురో అట్టి ప్రమాణము

---

* వాణీగుణానుకథనే శ్రవణం కథాయాం
హస్తౌచకర్మసు మనస్తవ పాదయోర్నః
స్మృత్యాం శిరస్తవ నివాస జగత్ప్రణామే
దృష్టిస్సతాం దర్శనేఽస్తు భవత్తనూనాం.

భా. 10.10.39.

లచే నే న్యాయాన్యాయములు స్థిరపడుచున్నవో ఆసమస్త ప్రమాణముల కును శ్రీకృష్ణచంద్రుఁ డన్నివిధములచేత నతీతుఁడు.

భక్తభేదమును బట్టి రతి యైదువిధములు. రసవిచారము సేయుచోట వీని ప్రత్యేకముగ నిరూపించఁబడును. ఏమానవుని హృదయమునందు భావాంకురము పొడమునో వాని జీవనమంత పవిత్రమైనది. వైధభక్తజనుల జీవితమందు రతి యుత్పన్నమైనచో నా కారణమున జీవితమందు స్వాభావికముగఁ గలుగవలసిన మార్పులన్నియు నవశ్యముగ సంభవించును. విధి బంధనము లనేకములు శిథిలమైపోవును. ఆచారముగూడ నాకాంక్షిత స్వచ్ఛందవృత్తి నవలంబించును. వైధ భక్తజన ముక్తప్రాయముగ భావజీవనరూపముగ మారునప్పుడు జరపోయునను భావమునఁ డొనరించు కార్యములన్నియు విధి స్వతంత్రములుగఁ గానవచ్చును. ప్రకృతి నీతియందున్న పూర్ణగతియే వాని సమస్త కార్యములను నియమించును.*

భక్తభేదమును బట్టి రతి పంచవిధములు.

---

* క్వచిద్రుదంత్యచ్యుత చింతయా క్వచిత్,
ధసంతి నందంతి వదంత్యలౌకికాః
నృత్యంతి గాయంత్యనుశీలయంత్యజం,
భవంతి తూష్ణీం పరమేత్యనిర్వృతాః.

భా. 11.3.36.

శృణ్వన్ సుభద్రాణి రథాంగపాణేః,
జన్మాని కర్మాణిచ యానిలోకే।
గీతాని నామాని తదర్థకాని,
గాయన్విలజ్జో విచరేదసంగః.

భా. 11.2.39.

నదతి క్వచిదుత్కంఠో విలజ్జో నృత్యతి క్వచిత్
క్వచిత్తద్భావనాయుక్త స్తన్మయోఽనుచకార హ
క్వచిదుత్పులకస్తూష్ణీ మాస్తే సంస్పర్శ నిర్వృతః
అస్పంద ప్రణయానంద సలిలామీలితేక్షణః.

భా. 7.4.40 & 41.

భావుఁడు స్వేచ్ఛావృత్తి సంపన్నుఁడని చెప్పుటచే వానివలన లోకమున కేదైన నుద్వేగము కలుగునని భావింపరాదు.

భావము లోకోత్పాత విషయము కాదు.

భావుకునకు మొట్టమొదటఁ బుణ్యపాపములయం దభిరుచితగ్గిపోవును. తనకుఁ గర్తవ్యమని చెప్పుచు భావుఁడెట్టికర్మయు నొనర్పఁడు. ఇతరుల నెవరినైన ననుకరింపవలెనను ప్రవృత్తి యతనికిఁ గలుగనే కలుగదు. శరీరమున ఆత్మసామాజిక పోషణక్రియలన్నియును బూర్వాభ్యాసవశతచే ననాయాసముగ నతనిచే నిర్వర్తింపఁబడుచుండును. అతనికిఁ బుణ్యకర్మలమొదల నుదాసీనత యుండునుగాని యాకారణముచేఁ బాపకార్యప్రవృత్తి సంభవింపనేరదు. రతి పరిచాలనక్రమమునందుఁ గొన్ని కొన్నిచోట్ల వైధాచారమునకు వైగుణ్యము కనఁబడినను దానినిఁ గని వైధభక్తులసూయపడరాదు. భావసంపన్నుఁడగు పురుషుఁడు సర్వవిధములచేతను గృతార్థుఁడు. అట్టివాని నవమానపఱిచినచో వైధభక్తుని భక్తి ధనమంతయు నాశనమగును. భావభక్తజీవనమును, సాధనభక్తజీవనమును ఇంచుమించుగా నొకదాని నొకటి పోలియుండును. అయినను భావజీవనమం దొకానొక నూతన లక్షణము సర్వదా విచారణీయముగనే యుండును.

పంచమవృష్టి—ద్వితీయధార.

భావుక లక్షణము.

శ్లో. అతిభూమి మభూమి మేవవా
వచసాం వాసిత వల్లవీ హృదం
మనసా మపరం రసాయనం
మధురాద్వైత ముపాస్మహే మహః.

భావుక లక్షణము లన్నిటిలో నీదిగువవివరించిన తొమ్మిదియు ప్రధాన లక్షణములు:—

—నవవిధ భావుక లక్షణము.—

(1) క్షాంతి.
(2) అవ్యర్థకాలత్వము.
(3) విరక్తి.
(4) మానశూన్యత.
(5) ఆశాబంధము.
(6) సముత్కంఠ.
(7) సర్వదా నామగానమందు రుచిగలిగియుండుట.
(8) కృష్ణ గుణాఖ్యానమం దాసక్తి.
(9) కృష్ణవసతి స్థలములయందుఁ బ్రీతి.

క్షోభ, అనఁగా చిత్తమున నుద్వేగము గలుగుటయుఁ గారణము సంభవించినను భావుకుని చిత్తము కలఁతనొందదు.

(1) క్షాంతి. ఎవరైనను దనపై శత్రుత్వము వహించినను, దన యాత్మీయుల కెవరికైనఁ గష్టముగాని, మృత్యుశు

గాని సంభవించినను, ఏదైననొక సొత్తుపోయినను, సంసారమునందుఁ గల హానిగాని, పీడగాని సంభవించినను వానివిషయమై భావభక్తుఁడు తాత్కాలికమగు ప్రతిక్రియమాత్ర మొనరించునుగాని యతనిచిత్తము భగవంతుని పాదపద్మములందే లగ్నమై యుండుటచే నది యెన్నఁటికిని క్షుభితముగాదు. క్రోధము, కామము, లోభము, భయము, ఆశ, శోకము, మోహము, అనునవి చిత్తక్షోభమునకుఁ హేతువులు.

(2) అవ్యర్థకాలత్వము.

భావుకుఁడు వ్యర్థముగఁ గాలము పోఁగూడదను వ్యాకులత కలిగి భావదృష్టిలో సర్వకార్యము లొనరింపుచు భగవదనుశీలనము సేయుచుండును. ఏకార్యము దాను సేయవలసివచ్చినను దాని నుపకరించు భగవల్లీలాస్మరణ మొనరింపుచుఁ దదాచరణకాలమందు శ్రీకృష్ణభావోద్దీప్తి నభిలషించును. సమస్తకార్యములను భగవద్దాస్య రూపమున నతఁ డొనరించును.

(3) విరక్తి.

ఇంద్రియములకు విషయములకు వానియన్నిఁటియందును స్వాభావికముగఁ గలుగు నరుచి విరక్తియనఁబడును. భావోదయమైనచో నీవిరక్తి ప్రబలమగును. భావసంపన్నులగు పురుషుల కింద్రియార్థములయందరుచి యుదయించును. కాని భగవద్విషయకములగు నింద్రియార్థములయందు వారి కత్యంత ప్రీతి గలిగియుండును. విర్క్త్ (విరక్త) బావాజీలను నొకతెగ గలదు; వారు వైరాగివేషము ధరించి తాము విరక్తులమని చెప్పుకొందురు. విరక్తియనఁగా దానికి సంబంధించు బాహ్యచిహ్నములు ధరించుటమాత్రమే కాదు. భావోదయ క్రమమున నింద్రియార్థములయందరుచి జనింపకుండ విరక్తవేషముదాల్చుట కేవలము విధిబాహ్యము. విరాగి యన నర్థమేమి? భావోదయమగుటచే విరక్తి గలిగినవారికి సంసార నిర్వాహక మెంతమాత్రమును సుకరముగనుండదు. హరిభజనమున కనుకూలత

గలుగనివారు భోగేచ్ఛనుబూర్తిగ నుపసంహరించుకొని సామాన్యముగ కుప్రవసనము, బొంత, కమండలువు మున్నగునవి ధరించి భిక్షాటన మొనరించుచు శ్రీమహాప్రసాదసేవతోఁ జీవితము గడపుచుందురు.* ఇట్లు కొంత కాలము జరుగుచేని వారికాత్మదర్శనము పరిపాటి యగుటలో సందేహములేదు.

---

* భిక్షుర్యాచ్ఛన్న నిర్మానః కౌపీనాచ్ఛాదనం తథా
త్యక్త్వాంథ దండపాత్రాభ్యా మన్యత్కించిన నాదది
దృష్టిపూతం న్యసేత్పాదం వస్త్రపూతం పిబేజ్జలం
సత్యపూతాం వదేద్వాణీం మనఃపూతం సమాచరేత్
వీతస్పృహ స్పృహామేతాం నిస్సంగస్స యతే ప్రియః
ఆత్మక్రీడశ్చాత్మరత ఆత్మవాన్ సమదర్శనః
అన్వేతి తాత్మనో బంధం మోక్షంచ జ్ఞాననిష్ఠయా
బంధ ఇంద్రియవిక్షేపో మోక్ష ఏషాంచ సంయమః
జ్ఞాననిష్ఠో విరక్తోవా మద్భక్తోవా నపేక్షకః
సలింగా నాశ్రమాం స్త్యక్త్వా చరే దవిధిగోచరః
వేదవాదరతో నస్యాన్న పాషండీ న హైతుకః
శుష్కవాద వివాదేన కంచిత్పక్షం సమాశ్రయేత్
నోద్విజేత జనాద్ధీరో జనంచోద్వేజయేన్నతు
అతివాదాం స్తితిక్షేత నావమన్యేత కంచన
దేహముద్దిశ్య పశువద్వైరం కుర్యాన్న కేనచిత్
ఏక ఏవ పరోహ్యాత్మా భూతేష్వాత్మ న్యవస్థితః
అలబ్ధ్వా నవిషీదేత కాలే కాలేఽశనం క్వచిత్
లబ్ధ్వా నహృష్యేద్ధృతి మానుభయం దైవ యంత్రితమ్
ఆహారార్థం సమీహేత యుక్తం తత్ప్రాణధారణం
తత్త్వం విమృశ్యతే తేన తద్విజ్ఞాయ విముచ్యతే
యదృచ్ఛయోపపన్నాన్న మద్యాచ్ఛ్రేష్ఠముతాపరమ్
తథావాస స్తథాశయ్యాం ప్రాప్తం ప్రాప్తం భజేన్మునిః

ఇట్టిపరివర్తన కధికారము గలిగి యుండుటగూర్చి శ్రీగురుదేవునితో సంప్రదించి యది సర్వశాస్త్ర సమ్మతముగ నున్నట్లేర్పడినచో నపుడు "వైరాగి" వేషధారణము సార్థకమగును. కాని యిప్పటి వేషధారణము మిగుల నవమాన

రతి కలుగనివారు బయటికి విరక్తిభావము గ్రహింపుట సకలోత్పాత హేతువు.

జనకముగ నున్నది. భావ సంపన్నత లేక పోవుట వలనకాని తుదకు వైధభక్తియందుఁగూడ నిష్ఠలేని యనేకులు క్షణవైరాగ్యము గలుగుటచేఁగాని, యథేష్టముగ విహరింపుచు సుఖజీవనము సేయుటకో యనఁగాని, వైరాగి వేషము ధరింతురు. భార్యాభర్తలు కలహించుటచేతఁగాని, సంసార సంబంధములగు కష్టములు కలుగుటచేతఁగాని, వివాహము కాకపోవుటచేతఁగాని, శిష్యలు తనువృత్తిని విడిచిన తరువాతగాని, యేదేనొకమాదక ద్రవ్య వశమున నున్నప్పుడుకాని, కేవల మవివేకముచేతఁగాని, కలిగెడి సంసార వైరాగ్యమునే క్షణవైరాగ్యమందురు. అట్టి క్షణవైరాగ్యము కలిగిన యిప్పటివారు కొందఱొక బావాజీయొద్దనుఁగాని, గోస్వామి యొద్దనుఁగాని, తత్క్షణమేపోయి, వానికిఁ గొంతధనమర్పించి కౌపీనమును, బహిర్వాసమును గ్రహింతురు. ఇందువలనఁ ఫలమేమన, నత్యల్పకాలములోనే వారికా వైరాగ్యము తొలఁగిపోవుటచే విగతవిరాగులగునట్టి యాస్త్రీపురుషు లింద్రియపరవశులై యక్రమ సంసారములను నిర్మాణమొనరింతురు; లేదా లోలోపల నింద్య ప్రవర్తన మవలంబించి తన్మూలమున నింద్రియతృప్తి నొందుచుందురు. వారికిఁ బరమార్థములో నేమియు సంబంధములేదు. ఇట్టి దుష్టవిరాగిగణము నొక్కుమ్మడిగా నవలకు సాగనంపనిచో భక్తలోకమున కెట్టిశ్రేయస్సును గలుగనేరదు. ఇంతకుముందు వర్ణాశ్రమధర్మవిచారమున నక్రమవైరాగ్యము జగన్నాశ కార్యరూపమగు పాపముగఁ జెప్పఁబడినది. ఆ యక్రమవైరా-

---

యస్త్వసంయత షడ్వర్గః ప్రచండేంద్రియ సారథిః
జ్ఞాన వైరాగ్య రహితస్త్రిదండ ముపజీవతి.

భా. 11.18.15 to 40.

గ్యము వర్ణాశ్రమధర్మగతమగు సన్న్యాసాశ్రమమునకు సంబంధించిన పూర్వ కార్యము. కాని యిప్పుడు చెప్పఁబడిన యవైధవైరాగ్యము భక్తిజీవనగత మహాబంధాంశము. శ్రీమద్గోపాలభట్ట గోస్వామికృతమగు "సత్క్రియా సారదీపిక" యొక్క పరిశిష్ట ప్రకరణమం దీవిచారమంతయుఁ జూడనగును.

నాలుగు విధములగు అవైధ "వైరాగులు"

వైష్ణవ "వైరాగి" నామము ధరించినవారిలో యథార్థభక్తిచే వైరాగ్యలాభము పొందినవా రతిస్వల్ప సంఖ్యాకులైయుందురు. అట్టివారి చరణములకు నేను సదా దండప్రణామము మాచరింతును. అవైధ వైరాగు లీక్రింద వివరించినరీతిగ నాలుగు తరగతులుగ నుందురు:—

(1) మర్కట వైరాగి.
(2) కపటవైరాగి.
(3) అస్థిరవైరాగి.
(4) సోపాధికవైరాగి.

మర్కటవైరాగి.

వైరాగ్య మేమాత్రమును లేక విరాగివలె వేషధారణ నవలంబించి స్త్రీద్రవ్యాభిలాషము కలుగుచు నింద్రియ నిగ్రహము లేకపోవుటచే సర్వానర్థముల ననుభవించువాఁడు మర్కట వైరాగి యని శ్రీమన్మహా ప్రభువు తెల విచ్చెను.

కపటవైరాగి.

"మహోత్సవాదులలో వైష్ణవులతోపాటు నాకును భోజనము జరిగిపోవునుగదా? నేనెట్టి తప్పు పనులు చేసినను నేను చచ్చినతరువాత నాదగిన పూర్వాకముగా నాదేహ సంస్కారాదులు చేయువారు వైష్ణవులే గదా? గృహస్థులందఱును నాకుఁదగిన మర్యాదచేసి భోజనమిడుచు గంజాయి, పొగాకు మాత్రమే కాక నాయవసరవస్తువులకొఱకు వలయు ధనము కూడ నిడుదురుగదా?" అను నిట్టి దుష్టాలోచనలతో వైరాగివేషము చేయువారు కపటవైరాగులు.

అస్థిరవైరాగి.

కలహము, నష్టములు, ధనలోపము, అనారోగ్యము, వివాహము కాకుండుట మున్నగు కారణములచేఁ గలిగెడు క్షణ వైరాగ్యమునుబట్టి వైరాగ్యవేషము దాల్చువారస్థిర వైరాగులు. వారల వైరాగ్యమెంత కాలమో యుండునదికాదు. కనుక వారలతిశీఘ్రముగఁ గపట వైరాగులగుదురు.

ఔపాధికవైరాగి.

మాదక ద్రవ్యములు సేవించుటచే సంసారముసేయుట కట్టియోగ్యతయులేక నిష్పాసరుచియనుం డౌపాధిక హరిభక్తిని ప్రకటించుట కభ్యాసపడినవారును, అభ్యాసముచే లభించిన రతిమూలమున భక్తిలక్షణములను ప్రకటించుట కలవడినవారును, జడరతి నాశ్రయించి తన్మూలమున శుద్ధరతిని సాధింపఁ జూచువారును, వైరాగ్యవేషధారులగు నౌపాధిక వైరాగులనఁబడుదురు.

యథార్థవైరాగ్యము భక్తజీవనమున కలంకారము.

పైనిఁజెప్పిన రకరకములగు వైరాగ్యములన్నియుఁ దుచ్ఛములు, దుష్టములు, నమంగళసాధనములును. భక్తిమూలమునఁ గలిగెడి వైరాగ్యమే భక్తజీవనమునకు వన్నెఁ దెచ్చునది. మొదట వైరాగ్యమును సంపాదించి తదుపరిభక్తిని సంపాదింపఁబూనుట అసహజమును, అమంగళ జనకమును. భావసంపన్నులగు పురుషులకైనను, స్త్రీలకైనను యథార్థమగు విరక్తియే యలంకారము వంటిదని తెలియనగును. విరక్తి యనునది భక్త్యనుభావ స్వరూపమైనది కాని భక్త్యంగమెన్నఁడును గాదు.

మానశూన్యత.

తాను సర్వోత్తముఁడయ్యును నట్టి యభిమానమేమియు లేకుండుటయే మానశూన్యత. ఉత్కృష్టతలేనివారు గూడ మానశూన్యులే. కాని యట్టి మానశూన్యత భక్తజీవనమున కలంకారముగఁ జెప్పఁదగదు.

భావసంపన్నుఁడగు పురుషుఁడు తనకు భగవత్ప్రాప్తి సంభవించునను దృఢనిశ్చయము గలిగియుండుటచే నాశాబంధ ముత్పన్నమగును. అప్పుడు వితర్కజనిత సందేహములేవియు నతనికిఁ గలుగవు.

ఆశాబంధము.

తన యభీష్ట మెప్పుడులభించునను మిక్కిలి తత్తరిల్లు చుండుటయే సముత్కంఠ యనఁబడును. భావ సంపన్నుఁడగు వ్యక్తికి భగవంతుఁ డొక్కఁడే నిజాభీష్ట వస్తువు. దానియందే యతఁడు సముత్కంఠ గలిగి యుండును.

సముత్కంఠ.

— నామగానమందు సదారుచిగలిగి యుండుట. —

భావ సంపన్నుఁడగు పురుషునకు భగవన్నామ గానమందే సదా యభిలాషయుండును; తదితరములేవియు నతనికి రుచింపవు.

— కృష్ణగుణాఖ్యానమం దాసక్తి. —

భగవంతుని గుణగణములు కీర్తింపుటయందే జాతభావపురుషునకు సర్వదా ఆసక్తి గలిగియుండును. * రుచియొక్క గాఢతరావస్థయే ఆసక్తి; గాఢతమావస్థ రతి.

భగవంతుని వసతిస్థలములయందుఁ బ్రీతి గలిగియుండుట భావ సంపన్నుఁడగు పురుషుని లక్షణములలో నొకటి. ప్రపంచ గతములనియు, ప్రపంచాతీతములనియు భగవంతుని వసతిస్థలములు రెండు విధములు. ప్రాకృత జగత్తునందలి హరి లీలాపీఠములన్నియుఁ

కృష్ణవసతి స్థలముల యందలి ప్రీతి.

* నాత్యంతికం విగణయంత్యపి తే ప్రసాదం
కిం వాన్యదర్పితభయం భ్రువ ఉన్నయైస్తే
యేఽఙ్గత్వ దంఘ్రిశరణా భవతః కథాయాః
కీర్తన్యతీర్థ యశసః కుశలా రసజ్ఞాః.

ప్రపంచగతములు. పరాభక్తియోజనాపూర్వకముగ వానిని భక్తినేత్రముతోఁ గనినపు డవియే ప్రపంచాతీత వసతిస్థలములను నిదర్శన స్వరూపములగు చున్నవి. చిజ్జగత్తొక్కటియే ప్రపంచాతీత వసతిస్థలము. శుద్ధచిజ్జగత్తు, ధామచిజ్జగత్తు అని చిజ్జగత్తు రెండువిధములు. విరజానది కావలనున్న పరవ్యోమమే శుద్ధచిజ్జగత్తు. అచ్చటనుండు భిన్నభిన్న రసపీఠరూపములగు నాయా ప్రకోష్ఠములందు భగవంతుఁ డాయారసోచితములగు స్వరూపములను ధరించి యాయా రసోపకరణ రూపులగు శుద్ధజీవులతోఁగూడి నిత్యవిరాజమానుఁడై యుండును. ఆయాప్రకోష్ఠములకు సంబంధములగు రసముల నాస్వాదించుటయందుఁ గోర్కెగల బద్ధజీవులయొక్క భక్తిపూరిత హృదయములందలి చిద్భాగముల యందుఁగూడ భగవంతుఁడు తత్తద్రసోపయోగి స్వరూపములతోఁ బ్రకాశించుచుండును. కావున వైకుంఠము, భక్తహృదయమునను నీరెండును భగవంతునియొక్క అప్రాకృతవసతి స్థలములే. ప్రపంచమధ్యగతములగు భగవల్లీలా స్థానములును, భక్తుల భజనపీఠ సముదాయమును, భగవంతుని ప్రపంచవిజయములని చెప్పఁబడుచున్నవి. శ్రీధామ బృందావనము, శ్రీధామ నవద్వీపము మున్నగు భగవల్లీలాస్థానములును, శ్రీనిత్యానంద ప్రభుని శిష్యులు నివసించిన పండ్రెండు పవిత్రస్థానములును [ద్వాదశపాట (పీఠ)], నైమిశారణ్యము మున్నగు మహాభాగవతుల క్షేత్రములును, గంగాతీరము, తులసీక్షేత్రము, భగవత్కథాస్థానములును, శ్రీవిగ్రహాధిష్ఠాన సమూహములును, భగవంతుని వసతిస్థలములు.* భావ సంపన్నుడగు పురుషుఁ డీస్థలములయందు నివసింపుట కెల్లపుడు గోరుచుండును.

---

* పుణ్యాబతవ్రజభువో యదయం నృలింగ
గూఢః పురాణపురుషో వసచిత్రమాల్యః
గాః పాలయన్ సహబలః క్వణయన్ స్వవేణుం
విక్రీడయాంచతి గిరిత్ర రమార్చితాంఘ్రిః.

భా. 10-44-14.

పంచమవృష్టి—తృతీయధార.

జ్ఞా న వి చా ర ము.

శ్లో. జ్ఞానేప్రయాస ముదపాస్య నమంత ఏవ
జీవంతి సన్ముఖరితాం భవదీయవార్తాం
స్థానేస్థితా శ్శ్రుతిగతాం తనువాఙ్మనోభిః
యేప్రాయశోఽజిత! జితోఽప్యసితై స్త్రిలోక్యాం.

పంచవిధజ్ఞానము.

భావసంపన్నులగు పురుషులకు జ్ఞాన విచారముతో నేమిపని యున్నదో, ఆవిషయము తెలిసికొనుట కెవరెవరి కైనను గోర్కెయుండవచ్చును. భావోదయము కాకపూర్వము నైతికశక్తిని సాధించుకాలమందుఁ బురుషునకు భాగవత శాస్త్రోదితమగు సమస్త వేదాంతతత్త్వము నొకమాఱు విని సావగాహనమగుటయు, సజ్ఞానమార్గమున కనర్థము తొలఁగిపోవుటయు, గూడ సంభవించును. భావోదయమైనతరువాత దాని నాస్వాదించుట వినా జ్ఞానముయొక్క యే యితరాంశమును విచారింపఁబడదు.

జ్ఞాన మయిదు విధములు. ఎట్లన,—

(1) ఇంద్రియార్థ జ్ఞానము.
(2) నైతికజ్ఞానము.
(3) ఈశ్వరజ్ఞానము.
(4) బ్రహ్మజ్ఞానము.
(5) శుద్ధజ్ఞానము.

ఇంద్రియార్థజ్ఞానము.

ఇంద్రియ విశిష్టులగు జీవమాత్రులకే యింద్రియార్థజ్ఞానము కలుగుటకవకాశము గలదు. బాహ్యజగత్తునందలి సకల భావములును సన్నసరముల వెంట నింద్రియమూలకముగ మెదడునకుఁ జేరును. అంతరింద్రియరూపమగు మనస్సుయొక్క ప్రథమవృత్తిచే నాభావములన్నియు గ్రహణరూపము వహించును. దాని రెండవ వృత్తిమూలమున నా భావములనన్నియు నది స్మృతిరూపమున సంగ్రహించును. దాని తృతీయవృత్తిమూలమునఁ దనకనుకూలములగు భావములను స్వీకరించియు, ప్రతికూలములగు వానిని నిరాకరించియు, గల్పనము విభావనము మున్నగు కార్యముల నొనరించును. దాని నాలుగవ వృత్తిమూలమున నాభావముల నన్నిఁటిని జాతులుగ విభజించి లఘు సంఖ్యాకములుగ నొనర్చును; కొన్ని సమ్మిశ్రితములగు లఘుభావములను మఱల విభజించి వాని సంఖ్యను వృద్ధిపఱచును. దాని యైదవ వృత్తిమూలమున సంఘటితములగు (లెస్సగఁగూర్చఁబడిన, well-arranged) నా భావములనుండి సరియైన యర్థము బయలువెడలుచున్నది. దీనినే యుక్తి యందురు. యుక్తిచేతనే కార్యాకార్యములు నిర్ణయింపఁబడుచున్నవి. యుక్తిమూలముననే మానసికములును, జడీయములును నగు సమస్తవిజ్ఞానములును నిశ్సృతములైనవి. జడవిజ్ఞానము పలుతెఱంగులు. ఎట్లనిన,—

—ఆయుర్వేదజ్ఞానము, సంగీతవిజ్ఞానము మున్నగునవి.—

(i) జడగుణవిజ్ఞానము (Science of matter and motion)

(ii) చౌంబక విజ్ఞానము (Magnetism)

(iii) వైద్యుత విజ్ఞానము (Electricity)

(iv) ఆయుర్వేద విజ్ఞానము (Medicine)

(v) దేహ విజ్ఞానము (Physiology)

(vi) దృష్టి విజ్ఞానము (Optics)

(vii) సంగీతవిజ్ఞానము (Music)

(viii) తర్కశాస్త్రము (Logic)

(ix) మనస్తత్త్వశాస్త్రము (Mental Philosophy)

మున్నగునవి. ద్రవ్యగుణవిజ్ఞానము, ద్రవ్యశక్తి విజ్ఞానములవలన శిల్పకర్మ కాయకర్మతత్త్వము (Art and manufacture) లావిర్భవించినవి. విజ్ఞాన శిల్పముల పరస్పర సహానుభూతిచే లోకమునందుఁ బెద్దపెద్ద కార్యములు సాధించుటకు నవకాశము గలుగుచున్నది. ధూమ్రయానము (Railway), తటి ద్వార్తావాహము (Electric wire), అర్ణవపోతము (Ships), గృహారామ తీర నిర్మాణము (Architecture), మున్నగునవన్నియు నింద్రియ జ్ఞానములును, తత్ప్రేరిత కర్మలును, దేశజ్ఞానము (భూగోళ సమాచారము) కాల జ్ఞానము (అబ్దబోధము) (Geography and Chronology), జ్యోతిషము (Astronomy) మున్నగునవి యింద్రియార్థజ్ఞానములు. పశువృత్తాంతజ్ఞానము (Zoology), ధాతువిజ్ఞానము (Minerology), శస్త్రచికిత్స (Surgery) మొదలుగాఁగలవి మీఁద నింద్రియార్థజ్ఞానములే. ఈజ్ఞానమునందే సంబద్ధులుగ నుండఁగోరువారు దీనిని సాక్షాత్ జ్ఞానము (Positive Knowledge) గఁ జెప్పుదురు. కాని మానవప్రవృత్తి కేవల మింద్రియ జన్యమగు సాక్షాత్ జ్ఞానముతో మాత్రము తృప్తిఁజెందక యున్నత జ్ఞానాధికారము నభిలషించు చుండును.

నైతికజ్ఞానము.

ఇంద్రియార్థజ్ఞానమునందు జగత్సంగతా మంగళ విచార ప్రాధాన్యమును నీతితత్త్వమును జేర్చుటచే నైతికజ్ఞాన ముదయించుచున్నది. మనుష్యుని కనుకూలములగు విషయములందుఁ బ్రీతియు, ప్రతికూలవిషయములందు ద్వేషమును మున్నగు సుఖదుఃఖములు గలుగుటకుఁ గారణములగు మాత్రాస్పర్శములే నైతికజ్ఞానమునకు విషయములు. ఏతద్విషయ సంయోజనా క్రమముచేతనే యుక్త నీతిశాస్త్రము యుక్తిమూలముగఁ గల్పింపఁబడినది. ప్రీతి నిష్పత్తిలాభము కల్పించుట, ద్వేషమును సంకుచితపఱచుట, తచ్ఛాస్త్రము యొక్క యావశ్యక విధానమైయున్నది.

నీతి యనేకవిధములు. ఎట్లన,—

—రాజనీతి, శరీరనీతి మున్నగునవి.—

(i) రాజనీతి (Politics)

(ii) దండనీతి (Penal Code)

(iii) వణిజ్నీతి (Laws of Trade)

(iv) ప్రయోజనవిజ్ఞానము (Utilitarianism)

(v) శ్రమవిభాగము (Division of Labour)

(vi) శరీరనీతి (Rules of Health)

(vii) సంసారనీతి (Socialism)

(viii) జీవననీతి (Rules of Life)

(ix) భావసాధనము (Training and Development of Feelings)

మున్నగునవి. కేవల నైతికజ్ఞానమందుఁ బరలోకజ్ఞానముగాని, యీశ్వరజ్ఞానముగాని, సంలబ్ధమై యుండవు. కొందఱీ నైతికజ్ఞానమునే సాక్షాత్ జ్ఞానముగ భావించి దీనిని నిశ్చయజ్ఞానము (Positivism) గాఁ జెప్పియున్నారు. కాని మానవప్రకృతియందు వేఱొక యున్నతజ్ఞానమును సంపాదించుట కనువగు ప్రవృత్తి యుండుటచేఁ గేవల నైతిక జ్ఞానముతో మానవుఁడు సంతృప్తినొందఁజాలఁడు. నైతికజ్ఞానమందుఁ జెప్పఁబడిన ధర్మాధర్మములు, పుణ్యపాపములును గేవలము నామమాత్రములు. వానికి శారీరక, మానసిక, సామాజిక ఫలములు మాత్రము గలవు. మరణాంతమందైనను గీర్త్యపకీర్తులు తప్ప వేఱుఫలములు మనుజునకుఁ గలుగనేరవు; కలుగునను నాశయు లేదు.

ఈశ్వరజ్ఞానము.

లోకమునందలి సమస్త వస్తుసంఘటనమును, వానికిఁ గల పరస్పర సంబంధమును, ఒకదాని కొఱంతలను దీర్చుటకును, దాని నున్నతస్థితికిఁ దెచ్చుటకును వేఱొకటి తోడ్పడువిధానమును గమనించి జగత్తు స్వయం

భవము కాఁజాలదని సదియుక్తి స్థిరపఱచెను. ఒకానొక ప్రధాన జ్ఞాన స్వరూప తత్త్వమునుండి యీ ప్రపంచ మావిర్భవించెననియు, నా జ్ఞాన స్వరూపుఁడు జగత్కార్యుఁడనియు, సర్వశక్తి సంపన్నుఁడనియు, కొందఱు చెప్పుదురు.* అతఁడు కరుణామయ సృష్టి నొనర్చెననియు, మనము కృతజ్ఞతతో నతనినిఁ బూజింప నుచితమనియు, నతఁడు సంతోషించుచోనే మన కనేక సౌఖ్యము లొనగూడుననియు, మన కొంతలన్నియుఁ దీఱుననియు, కొందఱు చెప్పుదురు. ఇట్టి యస్థిర సిద్ధాంతము లనేకమాలోచింపుచు నీతిగ నైతిక జ్ఞానమం దీశ్వర విశ్వాసమును జేర్చి యీశ్వరజ్ఞానమును వారు సంస్థాపించుచున్నారు. సేశ్వర జ్ఞానవాదులగు కొందఱు మతము ననుసరించి కర్తవ్యకర్మాచరణమునకు బహుమానరూపముగ స్వర్గాదిభోగములును, నకర్తవ్యములగు కర్మల నాచరింపుటచే నరకాదిక్లేశములును కలుగుచున్నవి. వర్ణాశ్రమ ధర్మములు, అష్టాంగ యోగాదిక్రియలు, తపఃక్రియలు, ఆయా దేశములందలి భిన్నభిన్న వాదములతోఁడి యీశ్వర సాధనరూపములగు ధర్మవ్యవస్థలు మొదలగునవి యీశ్వరజ్ఞానముచేఁ గలుగు భిన్నభిన్న విధానములుగ నెంచఁబడును. ఈ జ్ఞానమందుఁ గర్మలు సమస్తమును, జ్ఞానము కొంచెముగను, నంతర్గతములుగనుండును. ఈ జ్ఞానముచే జీవునికి నిత్యసిద్ధస్వరూపబోధ కలుగదు. కావున నైతిక జ్ఞానావస్థితులగు పురుషులు వీని క్షుద్రతా స్వభావము గోచరించినంతనే యున్నతజ్ఞానము నెట్టులు ప్రాప్తించుననుచు వారు

* శ్రేయస్త్వం కతమద్రాజన్ కర్మణాత్మన ఈహసే
దుఃఖహానిః సుఖావాప్తిః శ్రేయస్తన్నేహ చేష్యతే.
నజానామి మహాభాగ పరం కర్మాపవిద్ధధీః
బ్రూహి మే విమలం జ్ఞానం యేన ముచ్యేయ కర్మభిః.

భా. 4.25.4 & 5.

శ్రేయసామిహ సర్వేషాం జ్ఞానం నిఃశ్రేయసం స్మృతం
సుఖం తరతి దుష్పారం జ్ఞాననౌర్వ్యసనార్ణవం.

భా. 4.24.75.

తత్తరిల్లుచుందురు. అట్టి తత్తరపాటు నొందుచు నోపిక చాలమిచేఁ దద్జ్ఞానలబ్ధికొఱకుఁ దా మోపినయంతవట్టు యుక్తిని మాటిమాటికిఁ బేషణ మొనరింతురు. కాని యాయుక్తి తన కతీతమగు దానినిఁ జేఱుట కసమర్థ మగుటచే ముందునఁ జనుట కధికారములేక శబ్దములయొక్క లక్షణార్థమును మాత్ర మాశ్రయించి తన యధికారానుసారము వారలను వ్యతిరేకచింత నొదవించును. ప్రపంచమంతయు నాకారభూయిష్ఠము గనుకఁ బ్రాహ్యతత్త్వము నిరాకారమగ నుండుననియు, సర్వము వికారమయము గనుకఁ బ్రాహ్యతత్త్వము నిర్వికారమనియు, సర్వము గుణమయము గనుకఁ బ్రాహ్యతత్త్వము నిర్గుణమనియు, సర్వము సవిశేషము గనుకఁ బ్రాహ్యతత్త్వము నిర్విశేషమనియు, నీప్రకారము లక్షణావృత్తిమూలమున విచారము సల్పి వారలొక నిర్విశేషతత్త్వమును గల్పించి యాతత్త్వమందుఁ దమ చరమగతినిఁ గనుఁగొనఁ జూతురు. ఈరీతిగ నీశ్వరజ్ఞానము బ్రహ్మజ్ఞానముగఁ బరిణమించును. కాని యెవరు ధీరులై యాత్మ (తమ) యందే చిత్తత్త్వము కొఱకన్వేషణము సలుపుదురో, అట్టివారికిఁ బంచమ జ్ఞానరూపమగు శుద్ధజ్ఞానము లభించును. బ్రహ్మజ్ఞానమే చతుర్థజ్ఞానము. బ్రహ్మజ్ఞానానుసార మీజగత్తు మిథ్యయు, నవిద్యాకల్పితమను వస్తువొక్కటే; దాని పేరు బ్రహ్మ. జగత్తు కలదను విశ్వాసము కేవల మాయామాత్రము. అవిద్యాశ్రితుఁడగు బ్రహ్మయే జీవుఁడు. అవిద్య నశించెనేని జీవుఁడే బ్రహ్మ. అప్పుడతనికి శోక మోహ భయములు కలుగవు. దీనినే మాయావాదమనియు, నద్వైతవాదమనియు, జెప్పుదురు. ఇంగ్లీషు భాషలో దీనిని ప్యాంథీయిజమ్ (Pantheism) అందురు.

బ్రహ్మజ్ఞానము.

మాయా వాదము, వివర్తవాదమును.

మాయావాదమనియు, వివర్తవాదమనియు నద్వైతవాదము రెండువిధములు. జగత్తనునది లేనే లేదు; మాయామూలమున జగత్ప్రతీతి గలుగుచున్నదనుట మాయావాదము.

వివర్తవాద మొకవిధముగ మాయా కార్యము నంగీకరించును. అది మరల వికారవాదనియు, వివర్తమనియు, రెండువిధములు.

వికారము, వివర్తమును.

సత్యమంగీకరింపఁబడియు దానియం దన్యథాబుద్ధి గలుగుటయే వికారము. ఎట్లన, దుగ్ధమంగీకరింపఁబడి దానియం దన్యవస్తు రూపముగ దధివికార మావిర్భవించుచున్నది. సత్యమంగీకరింపఁబడక దానియందుఁ దోఁచు ప్రతీతిజ్ఞానము వివర్తమనఁబడుచున్నది. ఎట్లన, రజ్జువునందు సర్పజ్ఞానము, ముత్తెపుఁజిప్పయందు రజతజ్ఞానము. మాయావాద వివర్తవాదములం దింకను పెక్కువిధములగు జీవవాదప్రవృత్తి భిన్నభిన్నములుగను గోచరించుచున్నవి. కాని వానిమూలసిద్ధాంతవిషయములందు వానికన్నిటికి నైక్యమేర్పడును. వాని సంక్షేపవిచార మీక్రిందఁ గననగును:—

(1) బ్రహ్మ వినా వేరొక వస్తువు లేదు. ఉన్నట్లు ప్రతీతి గలిగినను నది సత్యము కాదు; వ్యావహారిక ప్రతీతిమాత్రమే.

(2) జీవుఁడు లేఁడు; ఉన్నయెడల నది బ్రహ్మవికారముగాని, వివర్తము గాని యగును.

(3) జగత్తు మిథ్యా స్వరూపము.

(4) జీవాభిమానము గల వాఁడట్టి యభిమానము విడువఁ గలిగెనేనిఁ దత్క్షణమే బ్రహ్మ యగును.

(5) ముక్తియే చరమప్రయోజనము.

(6) బ్రహ్మ నిర్గుణుఁడును, నిశ్శక్తికుఁడును.

వ్యవహారమునందుఁ గనఁబడుదానికి విరుద్ధముగ నేదేని మనము చెప్పఁ దలఁచినచో నతి జాగరూకతతోఁ జెప్పవలయునే కాని లేనిచోఁ దానికిఁ బ్రమాణముఁ జూపఁజాలని యెడల లోకము మనలను పిచ్చివాండ్ర క్రింద లెక్క సేయును. జగత్తు సత్యమనియే లోకప్రతీతి. జీవుఁ డొక క్షుద్ర విశేషవస్తువని యదియు లోకప్రతీతియే. వస్తువునకును బ్రహ్మ యొక్క కర్తయు, నియా-

మనుఁడును, బాలకుఁడు ననుమాట కూడ యుక్తిచే సాధించి యితరులను విశ్వసింపఁజేయవచ్చును. "నేను లేను. నాకన్నులతో నేను జూచుచున్న యీ దృశ్యసృష్టి కూడ నేను జూచిన విధమున లేదు. అన్నిఁటికి నంతర్భూతముగ నొక సత్యమున్నది. దాని నాశ్రయించి భానస్వరూపమగు నీ సమస్త ప్రతీతియుఁ గలిగినది." అని యిట్లు ప్రస్తావించువాఁడెవఁడు? ఈప్రస్తావనుఁడు భ్రాంతతత్త్వస్వరూపుఁడగు జీవుఁడేయైనచో వానియొక్క-

భ్రాంతి.

యితర ప్రస్తావనలవలెనే యీ ప్రస్తావన కూడ మిథ్యయే కావలెను. మాదకసేవనము చేయువార లీవిధముగ ప్రస్తావనలు సర్వదా చేయుచునే యుందురు. వారలొక్కొక్కప్పుడు తాము పాదుసాలమనియు, నవాబులమనియుఁ జెప్పుకొనుచు నట్టియభిమానముతో వ్యవహరింప నుద్యుక్తులగుటఁ గూడ మనము చూచుచున్నాము. అట్టివారలు "మేము బ్రహ్మల" మని చెప్పుకొనుటలో నందేహమేమున్నది? భ్రాంతి యనేకవిధములు. వానిలోఁ గుతర్క జనితభ్రాంతి, చిత్తపీడనముచేఁ గలుగు భ్రాంతి, మాదకసేవచేఁ గలుగు భ్రాంతియుఁ బ్రధానములు. ఇట్టి విషమభ్రాంతి కలుగుటకుఁ దర్కహతమగు నరబుద్ధియే కారణమగుచున్నది. యూరపుదేశమందు ప్యాంథీస్టు (Pantheist) లని చెప్పఁబడువారీమతమువారే.

ప్యాంథీస్ట్.

వారిలో స్పైనోజా (Spinoza) యను పండితప్రవరుఁడీ మత పరాకాష్ఠను జవిజూచినవాఁడు. అమెరికా మున్నగు దేశములందు థియాసఫిస్ట్ (Theosophist) మతప్రచారముచేయువారుకూడ నద్వైతవాదులే. పండి-

థియాసఫిస్ట్.

తాభిమానులచేఁ బోషింపఁబడెడి మతములను విచారశక్తిలేనివారలు సహజముగ నామోదింతురు. మనదేశమందు దత్తాత్రేయుఁడు, అష్టావక్రుఁడు, శంకరుఁడు మున్నగు తర్కప్రియులగు పండితాభిమానులీమతమునే యీపద్భేదములతో విస్తరింపఁ

దత్తాత్రేయుడు, అష్టావక్రుడు, శంకరుడు.

చేసియున్నారు. నేటి భాగవతమతావలంబులు తప్ప నితరమతముల వారందరు నిర్విశేషమనుగ మించువారే. ముఖ్యముగ బ్రాహ్మణులయం దీమతము ప్రబలియున్నది. ఇట్లిది వ్యాపించుటకుఁ గారణమేమన, దీనివలనే భ్రాంతిలబ్ధములగు నితరమతములన్నియు నీమతమున 'కధీనములైనచో' సహింపబడు చిరస్థాయిగ నుండఁగల వనుటయే. ఏమనుజుండైనను, ఏసంప్రదాయమైనను, ఐకుపునా కదానిని దెచ్చి, దానియం దీశ్వరభావనచేసి పూజించవచ్చునని సహజముగ నద్వైతవాదము దానికిఁ బ్రాప్తించును. అద్వైతవాదమును వారలంగీకరింపుటకుఁ గారణమేమనిన, నిశ్చయబుద్ధితోఁ బరుడును ధ్యానించినచో సాధకునకుఁ జిత్తశుద్ధియు, చిత్తస్థైర్యమును గలుగుటయు, నట్టి శుద్ధమగు నాచిత్తము పరినిత్యమునుండి సంభవించి యద్వైతతత్త్వమందు నియోగింపుట కవకాశముండుటయు, వస్తుతాత్పర్యము. అద్వైతమతమం దిట్టి వ్యవస్థయుండుటచేతనే యందఱు నద్వైతవాదమే తమ్ముద్ధరింపఁ గలదని చెప్పుచుఁ దానినే పూజింతురుగాని మూలతత్త్వమందలి దోషగుణమును మాత్రము గమనింపరు. విశుద్ధభక్తివాదు లద్వైతతత్త్వమును లెస్సగ విచారించి దానికిఁ బరమసమాదరమిడి జీవుని సహజధర్మము భక్తినే యనుశీలన మొనరింతురు.*

---

* నైవేచ్ఛత్యాశిషః క్వాపి బ్రహ్మర్షిర్మోక్షమప్యుత
భక్తిం పరాం భగవతి లబ్ధవాన్ పురుషేఽవ్యయే.

భా. 12.10.6.

నైకాత్మతాం మే స్పృహయంతి కేచి న్మత్పాదసేవాభిరతా మదీహాః
యేఽన్యోన్యతో భాగవతాః ప్రసజ్య సభాజయంతే మమ పౌరుషాణి

భా. 3.25.34.

అద్వైత మతముయొక్క మూలసిద్ధాంతమేమో యించుక విచారింతము.

అద్వైతవాద విచారము.

జగత్తునందుఁ గనఁబడునట్టి సమస్త జడీయవస్తువులను ద్రవ్యజాతి విభాగముచేతను, సూక్ష్మమూలాను సంధానమూలమునను, ద్రవ్యసంఖ్యను లఘుపఱచి 'జడ' ములను నామము వానికిడిరి. తదుపరి చేతనమయములగు సకలవస్తువులను 'చేతన' జాతీయ వస్తువులనుచు స్థిరపఱచిరి. ఏవృత్తిచే నీవస్తునిర్దేశములు రెండును జేయఁబడినవో, అది యుక్త్యంతర్గతమగు మనోవృత్తివిశేషము. చిత్తవృత్తి కేదిమూలమో దాని నరయుటా చిత్తము చేయఁగల పనికాదు. కనుక ననేక విధములుగ యుక్తిపటిమఁజూపి తుదకు చేతనములకును, జడములకును మూలతత్త్వముగ నొక నిర్విశేషబ్రహ్మను గల్పించిరి. తదుపరి

జగత్తు బ్రహ్మవికారము

యాబ్రహ్మయే పాలు పెరుగుగ మాఱిన విధమున తాను జగద్రూపముగ వికృతినొందెననియు, లేదా, ముత్తెపుఁజిప్పయం దొకానొక సమయమున రజత భ్రాంతి కలుగునట్లును, త్రాఁటియందుఁ బామనుభ్రాంతి గలుగునట్లును, ఆబ్రహ్మయందే జగత్తనెడిభ్రాంతి కలిగెననియు, వచించిరి. ఈసిద్ధాంత

సాలోక్యసార్ష్టి సామీప్య సారూప్యైకత్వమిత్యుత
దీయమానం నగృహ్ణంతి జనాముత్సేవనం వినా
స ఏవ భక్తియోగాఖ్య ఆత్యంతిక ఉదాహృతః
యేనాతి వ్రజ్య త్రిగుణా న్మద్భావాయోపపద్యతే.
భా. 3.29.14 & 15.

నకించిత్సాధవోధీరా భక్తాహ్యేకాంతి నోమమ
గృహ్ణంత్యపి మయాదత్తం కైవల్యమపునర్భవం.
భా. 11.20.35.

బ్రహ్మయందు జగద్భ్రాంతి.

నిర్మాణముకాఁజాలదనఁ గల్పనయు, యుక్తియుఁ జాలక్రమమ పడెననుట నిజమేయైనను దీనియందలి భ్రాంతిదోష మదుగద్దనను గోచరింపుచునే యుండును. బ్రహ్మకంటె వేఱుగా వస్తువే లేనిచో నీజగత్కల్పన మెట్లు సంభవించినట్లు? రజ్జువునందు సర్పభ్రాంతియను నుదాహరణము గేవల మసంభవము. ఏదిరజ్జువో, ఏదిసర్పమో యిచ్చటఁ జూపఁబడుటకు రజ్జువుబ్రహ్మ స్థలీయముగనగుదు సర్పమును వేఱొకవస్తు వుండవలెఁగదా యిట్టి సర్పభ్రాంతి యెటుండినవచ్చును? ఈయుదాహరణముచే నద్వైతము సిద్ధింపనేరదు. శుక్తి రజతోదాహరణముగూడ నిట్టిదే. దుగ్ధ వికారము దధియగుటచే, దుగ్ధస్థానీయుఁడగు బ్రహ్మయొక్క వికారమే జగత్తయినచో దధియెట్లు సత్యవస్తువో అట్లే జగత్తుగూడ సత్యవస్తువైయుండును. ఇచట నద్వైతమునకు గత్యుపాయము లేదు. అద్వైతమతమునకు సంబంధించిన యుదాహరణములన్నియు యుక్తివిరుద్ధములే. యుక్తిచే నద్వైతమతమును స్థాపించుట కవకాశము లేదు. అయినచో, యుక్తిని విడిచిపెట్టుదము గాక. ఇఁక నామతమును స్థాపించు మార్గమేది? సహజజ్ఞాన (commonsense) మని చెప్పుదువేని నదియునుగాదు. సహజజ్ఞానమునందు భేదప్రతీతియుండుటచే నది నశించుటకు మనకు యుక్తుల సాయముపడ వలెను. పోనీ, వేదమే యద్వైతమతము నుపదేశించె నందుమేని నదియుఁ గూడ నసంభవము. ఏమన, నద్వైతమతవాదు లేయేశ్రుతులను దమ మత పోషకములనుచు నాధారముగ స్వీకరించిరో, ఆయాశ్రుతులయందే యద్వైత మతపోషకములగు వాక్యములతోపాటు ద్వైతమతపోషకములగు వాక్యములు గూడఁ జేరియున్నవి. సిద్ధాంతవిషయమునందు వేదమునకు మతపక్షపాత మింతయు లేదు. బాగుగవిచారించినచో సకలవేదములు నద్వైతమతము నను, ద్వైతమతమును నతిక్రమించి యచింత్యభేదా

అచింత్య భేదాభేద

భేదజ్ఞానమునే సిద్ధాంతీకరించుచున్నవని మనముఁ

తత్త్వమే వేద తాత్పర్యము.

తేటఁబడఁగలదు. వివదమానములగు నీరెండు మతములనుగూడ నిరసించు నభిప్రాయముతోడ నే యీయాస్థలములయం దుభయమత పోషకములగు వాక్యము లుపయోగింపఁబడినవి. కేవలాద్వైతమతమే వేదమతమనుట వాస్తవముకాదు. వేదశాస్త్రము సిద్ధజ్ఞానావతార స్వరూపమును, నిష్పాక్షికమును. వేదమునందు మతవాదమెచ్చటను లేదు. సహజజ్ఞానము, వేదశాస్త్రము, యుక్తి, సహజానుభూతి, సిద్ధజ్ఞానము, ప్రత్యక్షానుమాన రూపములగు సకలప్రమాణములు,—వీనిలో నెవ్వియు నద్వైతవాదమును బోధింపనేరవు. భ్రాంతతర్కము, అయుక్తవిశ్వాసము నను నీరెండే తన్మతపోషకములు.* జీవుఁడు ముక్తుఁడైనచో బ్రహ్మయగునను విషయము రూపకాలం.

---

* ఏతైరుపద్రుతో నిత్యం జీవలోకః స్వభావజైః
నకరోతి హరేర్నూనం కథామృత నిధౌ రతిం
ప్రజాపతి పతిస్సాక్షా ద్భగవాన్గిరిశోమనుః
దక్షాదయః ప్రజాధ్యక్షా నైష్ఠికాస్సనకాదయః
మరీచి రత్ర్యంగిరసౌ పులస్త్యః పులహః క్రతుః
భృగుర్వసిష్ఠ ఇత్యేతే మదంతా బ్రహ్మవాదినః
అద్యాపి వాచస్పత యస్తపోవిద్యా సమాధిభిః
పశ్యంతోపి నపశ్యంతి పశ్యంతం పరమేశ్వరం
శబ్దబ్రహ్మణి దుష్పారే చరంత ఉరువిస్తరే
మంత్రలింగై ర్వ్యవచ్ఛిన్నం భజంతో నవిదుః పరం
యదాయ మనుగృహ్ణాతి భగవానాత్మభావితః
సజహాతి మతింలోకే వేదేచ పరినిష్ఠితాం
తస్మాత్కర్మసు బర్హిష్మన్నజ్ఞానాదర్థకాశిషు
మార్థదృష్టిం కృథాః శ్రోత్రస్పర్శే ష్వస్పృష్ట వస్తుషు
స్వంలోకం నవిదుస్తేవై యత్రదేవో జనార్దనః
ఆహుర్ధూమ్రధియో వేదం సకర్మక మతద్విదః.

భా. 4.29.41 to 48.

కారముగఁ జెప్పినచో నిర్దోషముగ స్వీకరింపఁబడును. జడాభిమానము పోయినచో బ్రహ్మాభిమానము కలుగుటయుచితమే. కాని యాబ్రహ్మయందలి స్వగతభేదరూపమగు సాధ్యసాధక సాధనరూపభేదత్రయము బ్రహ్మ భూతవ్యక్తి కపుడనివార్య ధర్మమగుచున్నది. ముక్తియననేమి? చిత్తత్త్వ స్వరూపుఁడగు జీవునికి జడాభిమానము వదలిపోవుటయే ముక్తి. ముక్తియనునది గుణకార్య విశేషము. నిత్యసిద్ధులగు జీవులచే ముక్తి యేవిధముచేతనైనను స్వీకరింపఁబడదు. ఏమన, వారెల్లప్పుడును బద్ధులుగారు. ముక్తియొక్క ప్రయోజన మేమి? కేవలబద్ధజీవులకే ముక్తితోఁ బ్రయోజనము. జీవులు రెండువిధములు. ఈవిషయము ముందుజీవ విచారమునను వివరింపఁబడును. ముక్తియనునది సర్వజీవులను సంబంధించిన తత్త్వము కాదు గనుక నది జీవునికిఁ గల ప్రయోజనమని చెప్పుటకు వలనుపడదు. ప్రేమయే సకల జీవులను సంబంధించిన తత్త్వము. కావునఁ బ్రేమయే ప్రయోజనము.

ముక్తియన నేమి? జీవుని జడాభిమాన సమాప్తియే ముక్తి.

ప్రేమ సకలజీవులను సంబంధించిన తత్త్వము. కావున నదియే ప్రయోజనము.

అద్వైతవాదమందు బ్రహ్మ నిర్విశేషుఁడనియు, నిశ్శక్తికుఁడనియుఁ జెప్పఁబడినది. బ్రహ్మ నిర్విశేషుఁడనుటచే సవిశేషములగు నితర ప్రాపంచిక వస్తువులకంటె భిన్నుఁడని చెప్పుటయే యభిప్రాయము. అనిర్విశేషత్వముగూడ బ్రహ్మయొక్క యొక విశేషగుణముగనే పరిగణింపఁబడుచున్నది. బ్రహ్మశక్తిహీనుఁడే యైనచో సృష్టియో, లేక, భ్రాంతియో యైనట్టి యీజగత్తునకస్తిత్వ మెటునుండివచ్చును? ఈమతముప్రకారము బ్రహ్మ వ్యతిరిక్తమగు వేరొక వస్తువే లేనందున బ్రహ్మశక్తియే యగత్యముగఁ బ్రపంచకారణమని చెప్పక తీరదు. ఇంకను జెప్పవలసిన ముఖ్యవిషయము లధికముగ నున్నందున నద్వైతవాదఖండన మింతటితో నిలుపుదును.

బ్రహ్మజ్ఞానమని చెప్పఁబడు నీనాల్గవ తెగజ్ఞానము శుద్ధజ్ఞానాంతర రూపముగా నీశ్వరజ్ఞానముయొక్క వికృతిరూపమగుచున్నదనిమాత్ర మిచటఁ జెప్పవలసియున్నది. శంకరాచార్యుఁడు, అష్టావక్రుఁడు, దత్తాత్రేయుఁడు, నానక, కబీరు, గోరక్షనాథుఁడు, శివనారాయణుఁడు మున్నగు వారందఱు నీచతుర్థశ్రేణికి సంబంధించిన జ్ఞానమును బ్రచారణసలుపు నాచార్యులని తెలియనగును. పైనఁజెప్పిన జ్ఞానాంతరమునుండి యుదయించిన శుద్ధజ్ఞానమునం దీయద్వైతవాదముండదు. శుద్ధజ్ఞానమును విచారింపఁబూనితిమేని గ్రంథము పెద్దదగుటయేకాక జీవుని నిత్యధర్మవిచారముకొఱకు నుద్దేశింపఁబడిన యీగ్రంథమున దానికి స్థానమే చిక్కదు. కావున శుద్ధజ్ఞాన విచారమిచట సంక్షేపముగ నొనరింతును.*

శుద్ధజ్ఞాన మైదువిధములగు ననుభవ స్వరూపముగలది. ఎట్లన:—

—పంచవిధ శుద్ధజ్ఞానము.—

(1) శరణానుభవము.

(2) స్వానుభవము.

(3) స్వధర్మానుభవము.

(4) ఫలానుభవము.

(5) విరోధానుభవము.

---

* తత్కర్మ హరితోషం యత్సావిద్యా తన్మతిర్యయా
హరిర్దేహభృతా మాత్మాస్వయం ప్రకృతిరీశ్వరః
తత్పాదమూలం శరణం యతః క్షేమో నృణామిహ
సవై ప్రియతమశ్చాత్మా యతో న భయమణ్వపి
ఇతివేద సవై విద్వాన్ యో విద్వాన్ సగురుర్హరిః.

భా. 4-29-49 to 51.

పరోక్షానుభవము మూల బ్రహ్మానుభవము, పరమాత్మానుభవము, భగవదనుభవము అని మూఁడు విధములు.* జగత్తు

పరోక్షానుభవము.

నందలి సమస్త సవిశేషచింతలను విపరీతముగ నొకానొక నిర్విశేష చింతాగత పరోక్షభావమునకే బ్రహ్మమని పేరు. పరతత్త్వము సర్వవిధములచేతను స్వప్రకాశమైనది. జ్ఞానానుశీలనము చేయు జీవులకొఱకుఁ బరోక్షానుభవము పైనిఁ జెప్పిన మూఁడువిధములుగఁ బ్రకాశించును. కేవల చింతాపేక్ష మొనర్చుటచే

బ్రహ్మానుభవము

వ్యతిరేకావస్థయందుఁ బరతత్త్వమునకుఁ గలుగు నిర్విశేషావస్థయే బ్రహ్మ మనఁబడును. అది పరతత్త్వముయొక్క నిత్యసిద్ధ స్వరూపముగాదు. చింతాశీలురగు వ్యక్తుల కద్వైతవాదమోదనప్రక్రియ తగులని సమయమున వారి కీయుపాయముచే నొకవిధమగు పరోక్షసంబంధము ప్రాప్తించుచున్నది. ఇది పరోక్షానుభవమని చెప్పినచో నది మిగుల సామాన్యమైనదగుటచేఁ దుదకుఁ బరమానంద ప్రదముకాఁజాలదు. దీనియందు రతికూడ నొకింతఁ గలిగియుండును గాని సంబంధాభావముచే నది పుష్టిలాభము నొందఁజాలదు. సనకాది మహాత్ము లీరతియం దాసక్తులగుటచే శాంతరసాశ్రయులుగ నుదాహరింపఁ బడుచున్నారు.

పరమాత్మానుభవమే ద్వితీయ పరోక్షానుభవము. తృతీయ శ్రేణికి సంబంధించి యీశ్వరజ్ఞానము నిరూపింపఁ

పరమాత్మానుభవము.

బడినచో దాని చరమావస్థయందుఁ బరమాత్మానుభవ ముదయించును. బద్ధజీవులకుఁ గర్మఫలముల నొసంగుచు, సర్వకర్మలను దానే ప్రయోజక కర్తయగుచు, జగత్తునం దనుప్రవేశ మొనర్చిన పరోక్షానుభవమునకుఁ బరమాత్మయని పేరు. అష్టాంగ

---

* జ్ఞానం విశుద్ధం పరమార్థమేకమనంతరం త్వబహిర్బ్రహ్మ సత్యం
ప్రత్యక్ప్రశాంతం భగవచ్ఛబ్దసంజ్ఞం, యద్వాసుదేవం కవయో వదంతి.

భా. 5-12-11.

యోగాదులచే నే యీశ్వర ప్రణిధానము వ్యవస్థాపింపఁబడెనో, ఆ యీశ్వరుఁడు పరమాత్మయొక్క కాల్పనికమగు నట్టిదో, లేక, వాస్తవికమగు నట్టిదో, అవధారణీయము. దీనినే శాస్త్రము లందుఁ బలుకుచుందురు. వ్యష్టిప్రకాశమనియు, సమష్టి ప్రకాశమనియుఁ బరమాత్మకు రెండు విధములగు ప్రకాశము గలదు. సమష్టి ప్రకాశముచే నతఁడు విరాట్టు—బ్రహ్మాండ విగ్రహుఁడు—అగుచున్నాఁడు. వ్యష్టిప్రకాశముచే నతఁడు జీవునికి సహచరుఁడై యతనిహృదయమందంగుష్ఠప్రమాణ పురుషావతారముతో సదా నివసించుచుండును. కర్మమార్గమందు వాస్తవికుఁడగు నీశ్వరుఁ డుద్దేశింపఁబడెనే నది కర్మకర్తయగు పరమేశ్వర యుపాసనమే యగుచున్నది. చింతయొక్క చరమావస్థయందుపాసనీయుఁడగు బ్రహ్మయొక్క సాక్షాత్కారమెట్లగుచున్నదో, అట్లే కర్మయొక్క చరమావస్థయందుపాసనీయుఁడగు పరమాత్మయొక్క సాక్షాత్కారమగుచున్నది.

పరమాత్మయొక్క ద్వివిధ ప్రకాశము — వ్యష్టి, సమష్టి.

భగవదనుశీలనమే మూఁడవదియు, గడపటిదియు నగు పరేశానుభవము.* స్వరూపవిశిష్టుఁడై, సర్వశక్తిమంతుఁడై, సమస్త గుణాధారుఁడైన పరేశతత్త్వమే భగవంతుఁడు. మూలతత్త్వము విచారించినచో భగ

భగవదనుభవము.

---

* జ్ఞానం యతః ప్రతినివృత్తగుణోర్మిచక్ర,
మాత్మప్రసాద ఉభయత్ర గుణేష్వసంగః
కైవల్యసమ్మత పథస్త్వథ భక్తియోగః
కో నిర్వృతో హరికథాసు రతిం న కుర్యాత్.

భా. 2.3.12.

జ్ఞానం మే పరమం గుహ్యం యద్విజ్ఞాన సమన్వితం
సరహస్యం తదంగంచ గృహాణ గదితం మయా

వంతునికంటె వేఱుగ స్వతంత్రవస్తువు లేదు. భగవంతుఁడు శక్తిమంతుఁడు. అతని యచింత్యశక్తి ప్రభావముచే సమస్త జీవరాసులును, సమస్త బ్రహ్మాండములును, సృష్టింపఁబడెను. శక్తిమంతునికంటె శక్తి భిన్నమైనది కాదు. జగత్తును, జీవులును భగవచ్ఛక్తియొక్క పరిణామము లగుటచే మూలతత్త్వ విచారమునుబట్టి యవి భిన్నపదార్థములు కాఁజాలవు. కాని తటస్థవిచారమును బట్టి శక్తి శక్తిమంతుఁడను వస్తువు కాఁజాలదు గనుకఁ దటస్థ విచారక్రమమున జీవజగత్తులు భిన్నభిన్న పదార్థములు. ఈవిధమున మనము యుగపద్భేదాభేదము స్వీకరింపనిచో సత్యమునకుఁ బరితార్థత కలుగదు. ఈయుగపద్ధర్మ మెట్లు సంభవమగునని కాని, యుక్తిచే నిది యెట్లు సాధింపఁబడునని కాని, యడిగినచో దాని నుత్తర మిచ్చుచున్నాను. ఈ ధర్మము భగవంతుని స్వరూపముచే నాశ్రయించియున్నది. భగవంతుని యచింత్యశక్తివలననే విపరీతధర్మములు సామంజస్యము నొందుచున్నవి. యుక్తి సహజముగ క్షుద్రమగు వృత్తి కావున నీ ధర్మము పొలిమేరకైన నరిగాఁజాలదు.† భగవంతునియిచ్ఛయు,

భగవంతుఁడు శక్తిమంతుఁడు.

జీవజగత్తులు భగవచ్ఛక్తి పరిణామములు.

యుక్తి వృత్తి పరతత్త్వమును స్పృశింపఁజాలదు.

యావానహం యథాభావో యద్రూపగుణకర్మకః
తథైవ తత్త్వ విజ్ఞానమస్తు తే మదనుగ్రహాత్
అహమేవాసమేవాగ్రే నాన్యద్యత్సదసత్పరం
పశ్చాదహంయదేతచ్చ యోఽవశిష్యేత సోఽస్మ్యహం

భా. 2.9.31 to 33.

సఖల్విదం భగవాన్కాల శక్త్యాగుణప్రవాహేణ విభక్తవీర్యః
కరోత్యకర్తైవ నిహంత్యహంతా చేష్టావిభూమ్నః ఖలుదుర్విభావ్యా.

భా. 4.11.18.

నిర్వికారత్వము, అపరిచ్ఛేదత్వము, నిర్విశేషత్వము, అచింత్యత్వము, దుర్
గమ్యత్వము, నిరపేక్షత్వము, సర్వశక్తిమత్త్వము మొదలగు విరుద్ధ
ధర్మములు భగవంతుని విగ్రహమునందు సమంజసము లగుచుండుట చేత
స్వరూపగతమగు సభేదమును, తటస్థ విభాగగతమగు భేదమును యోగ్యపదార్థ
ములుగ నేల యంగీకృతములు కావు? * కేవలాద్వైతమును స్థాపించుట
పెట్టి భ్రమజనితము కాదగునా, కేవలద్వైతమును స్థాపించుటకు గూడ శక్తి
భ్రమజనితము కాదగునే. భగవంతుని నిజవిగ్రహమును సమస్త జగములు
కంటెను, సమస్త జీవులకంటెను భిన్నమైనది. † అతని స్వశక్తియైన
సమస్త చేతనాచేతనములకును నిత్యత్వము, సత్యత్వమును సిద్ధించుచు
న్నది. ఈకారణముచేతనే వేదమునందు ఒకప్పుడు అద్వైతవాక్యములును, మఱి
యొకప్పుడు ద్వైతవాక్యములను ప్రయోగించుచుండును. భగవదనుభవమే
ముందే చెప్పఁబడిన బ్రహ్మానుభవ పరమాత్మానుభవముల చరమావస్థానము.
ఈ రెండనుభవములును, జీవుని జ్ఞానకర్మయోగములకు సాధ్యములగుచు,
ఆరోహక్రమముచే ఆనందానుభవ మాత్రములు. భగవదనుభవము కేవల
విశుద్ధ భగవద్భక్తిమూలమగునది సాక్షాత్కారముచే సంభవించుచున్నది.
స్వరూపప్రాప్తిగల వస్తువు నిత్యసిద్ధవస్తువు. [illegible]
ష్టము కాలేదు అది వస్తువులలో విశేషమాత్రమే, బ్రహ్మము, పరమాత్మము

* యస్మిన్ విరుద్ధగతయో హ్యనిశం పతంతి,
విద్యాదయో వివిధశక్తయ ఆనుపూర్వ్యాత్
తద్బ్రహ్మ విశ్వభవమేక మనంతమాద్యం,
మానందమాత్ర మవికార మహం ప్రపద్యే.

భా. 4.9.16.

† యథా మహాంతి భూతాని భూతేషూచ్చావచేష్వను
ప్రవిష్టాన్యప్రవిష్టాని తథా తేషు న తేష్వహం.

భా. 2.9.35.

స్వరూప నిర్దేశము లేదు. వస్తుతః పరిచ్ఛేదముచేతనే వారు తెలియఁబడు చున్నారు. కావున వారియందొక్కని ముఖ్యావస్థితి లేదు. భగవంతుని గౌణావస్థితి మాత్రులుగనే వారు చెప్పఁబడుచున్నారు.

భగవంతుఁడు సర్వవృత్తిగమ్యుఁడు.

ఇందువలన వారొక్కొక్క వృత్తిచేతనే పొందఁబడుచున్నారు. భగవంతుఁడు సర్వవృత్తిగమ్యుఁడు. సమస్తవృత్తులను నధీశ్వరియగు భక్తి యన్నివృత్తులను దన యొడియందిడుకొని భగవంతుని సాక్షాద్దర్శనము సేయును. ఆమెయొక్క దర్శనవృత్తి చరితార్థతఁ బొందినచో దాని యధీన మందుండెడి సమస్తవృత్తులును సంతృప్తిఁ జెందును.

భగవదనుభవము నాలుగు విధములు. ఎట్లన,—

—చతుర్విధ భగవదనుభవము.—

(1) కర్మప్రధానీభూతానుభవము.

(2) జ్ఞానప్రధానీభూతానుభవము.

(3) కర్మజ్ఞానోభయ ప్రధానీభూతానుభవము.

(4) కేవలానుభవము.

జీవునకు జడసంబంధము విడువనంతవఱకు నాల్గవమాదిరి భగవదనుభవము వానికిఁ గలుగనేరదు. కర్మప్రధానబుద్ధిగల కొందఱు భగవంతుఁడు కర్మఫలదాతయనుచు వానిని భక్తితో సేవించుటచేఁ గర్మప్రధానీభూత భగవదనుభవము ప్రకాశితమగుచున్నది. జ్ఞానప్రధానబుద్ధిగల కొందఱు జీవానుగ్రహముకొఱకు భక్తిసేవన మందు నియుక్తులగుటచే జ్ఞానప్రధానీభూత భగవదనుభవము ప్రకాశితమగుచున్నది. జ్ఞానకర్మలను రెంటియందును సమాననిష్ఠగలవారు కూడ నట్లే భక్తిసేవన మొనరించుటచే నుభయప్రధానీభూత భగవదనుభవలక్షణము ప్రకాశితమగుచున్నది. ఫలకాలమం, దనఁగా, జడవిముక్తి గలుగుకాలమున నీమూఁడువిధములగు భగవదనుభవము మహిమజ్ఞానయుక్తమగు భగవదనుభవరూపమున గోచరించును. ఇట్టి జ్ఞానముగల

వారు భగవంతునికిఁ బారిషదులై సాలోక్య, సార్ష్టి, సామీప్యములను మూఁడుగతుల నొందుదురు. సాధనకాలమందు రాగానుగా మార్గగతమగు కేవల సాధనమొనరించువారికి ఫలకాలమునఁ గేవలానుభవరూపమగు జ్ఞానోదయమగుచున్నది.* భగవదనుభవము (i) మహిమ జ్ఞానరూపానుభవమనియు, (ii) కేవల జ్ఞాన రూపానుభవమనియు, రెండు విధములు. మహిమజ్ఞాన రూపానుభవమునకుఁ బరవ్యోమవాసియు, ననంత బ్రహ్మాండనాయకులకుఁ బ్రభువును, బరమైశ్వర్యపతియు, శ్రీనివాసుఁడును, నగు శ్రీమన్నారాయణుఁడే విషయము. కేవల జ్ఞానమిశ్రిత మహిమ జ్ఞానమునకు మధురా నాథుఁడును, ద్వారకా నాథుఁడును, భగవంతుఁడునునగు శ్రీకృష్ణచంద్రుఁడు విషయము. శుద్ధ కేవలజ్ఞానమునకు వ్రజనాథుఁడగు శ్రీకృష్ణుఁడొక్కఁడే యనుభవ విషయమని తెలియనగును. మహిమ జ్ఞానానుభవమునకును, కేవల జ్ఞానానుభవమునకును గల భేదము నిత్యమును, భగవత్తత్త్వగతమును. ఈభేదము సాధనకాలమున మాత్ర మీ

ద్వివిధ భగవదనుభవము.

---

* తజ్జన్మ తాని కర్మాణి తదాయుస్తన్మనో వచః
నృణాం యేన హి విశ్వాత్మా సేవ్యతే హరిరీశ్వరః
కిం జన్మభిస్త్రిభిర్వేహ శౌక్లసావిత్రయాజ్ఞికైః
కర్మభిర్వా త్రయీప్రోక్తైః పుంసోఽపి విబుధాయుషా
శ్రుతేన తపసా వా కిం వచోభిశ్చిత్తవృత్తిభిః
బుద్ధ్యా వా కిం నిపుణయా బలేనేంద్రియరాధసా
కిం వా యోగేన సాంఖ్యేన న్యాసస్వాధ్యాయయోరపి
కిం వా శ్రేయోభిరన్యైశ్చ న యత్రాత్మప్రదో హరిః
శ్రేయసామపి సర్వేషామాత్మా హ్యవధిరర్థతః
సర్వేషామపి భూతానాం హరిరాత్మాత్మదః ప్రియః

భా. 4.31.9 to 13.

ప్రపంచమున గోచరించుననుట సత్యముకాదు. రెండు విధములగు భగవదనుభవములును వైకుంఠతత్త్వానుగతములును, నిత్యములని యెఱుంగవలెను.

మహిమ జ్ఞానానుభవమే కాని, కేవలానుభవమే కాని, భగవదనుభవము త్రివిధము. ఎట్లన,——

(1) స్వరూపగత భగవదనుభవము.

(2) శక్తిగత భగవదనుభవము.

(3) క్రియాగత భగవదనుభవము.

భగవంతుని స్వరూపము.

భగవంతుని నిత్యవిగ్రహమే భగవంతుని స్వరూపము. ఐశ్వర్యము, వీర్యము, యశస్సు, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము ననునీయాఱును భగవంతుని స్వరూపగతగుణములు. జడవస్తువుల యందువలె గుణ గుణిభేదము ప్రకృత్యతీతతత్త్వమగు భగవంతునియందు లేదు. అయినను గుణసమూహమం దేనొక గుణమునకుఁ గర్తృత్వమేర్పడినప్పుడా గుణమే ప్రాధాన్యభావము నొంది యితరములగు నన్ని గుణములకు నాధారరూపమున నొప్పుచుండును. శ్రీ (శోభ) యనునది గుణముగఁ బరిగణింపఁబడినపు డదియే సమస్తగుణములకు నాధారముగు శ్రీయే పరాశక్తి యని తెలిసికొనవలెను. శ్రీయే భగవద్విగ్రహరూపిణియగు పరాశక్తి. ఆవిగ్రహమం దితర గుణములు స్థిరనివాసమేర్పఱచుకొని భగవంతుని యఖండత్వము, సర్వప్రభుత్వము, అనంతవీర్యత్వము, అనంతయశము, సర్వజ్ఞత్వము, సర్వవిధాతృత్వము నను వానిని గ్రమరూపమునఁ బ్రకటించుచుండును. భగవంతుని నిత్యవిగ్రహము నంగీకరించనివారల భక్తివృత్తి నిత్యత్వలాభము నొందఁజాలదు. అచింత్య విగ్రహుండగు భగవంతుండు చిత్ప్రపంచమందు సూర్యునివలెఁ బ్రకాశించుచుఁ జంద్రునివలె నానంద విస్తారముఁ

నిత్యవిగ్రహము, నిత్యయగు భక్తి.

పగుచుండును. విగ్రహమనిన జడీభూతమగు విగ్రహమను నర్థము జడ బుద్ధిగల మానవులు మాత్రమే చేయుదురు. జడజగత్తునందు జడ విగ్రహముల మూలమున భిన్నత్వమేరీతిగ సిద్ధించుచున్నదో, అట్లే చిజ్జగత్తునందుఁ గూడ నట్టి చిద్విగ్రహములమూలమున భిన్నత్వ మేర్పడుటచే భగవంతుఁడుకూడ నన్యచిత్పదార్థములకంటె భిన్నుఁడగుచున్నాఁడు. భగవంతుని చిద్విగ్రహము సర్వ చిత్తత్త్వములకును బరమాకర్షకరమును, ప్రభుస్థానమును, అగుచున్నది.

చిద్విగ్రహము.

జడజగత్తునందుఁ గల విశేషధర్మము జడజగత్తుతోడనే యుత్పన్నమై దానితోడనే లయమగుననుట సరికాదు. జడతత్త్వము చిత్తత్త్వముయొక్క ప్రతిఫలిత తత్త్వవిశేషమైన విధముగనే విశేష ధర్మముగూడ నారీతిగఁ జిద్గత ధర్మమగుచున్నది; ప్రతి ఫలితమగు జడమునందుఁ బ్రతి ఫలిత ధర్మరూపముగనే ప్రకాశించుచున్నది. విశేషతత్త్వము భగవద్గతమగు తత్త్వము కానిచో నట్టి సృష్టియు సంభవము కానేరదు సరేకదా జీవుఁడు కూడ నస్తిత్వ ప్రాప్తినొంది జడవిచారము సేయఁజాలఁడు. చిద్గతమగు నా విశేష ధర్మముచేతనే పరమేశ్వరుని శక్తియు, నిచ్ఛయు, సమస్త క్రియలును విచిత్రతాలాభము నొందుచున్నవి. భగవంతునిశరీరము సమస్త వైకుంఠ తత్త్వములకంటె భిన్నముగనున్నను అది సర్వత్ర యనుస్యూతముగనే యున్నది. నేయేలని వైకుంఠముయొక్క ప్రతిఫలనరూపముగ నున్న యీ జడ జగత్తునందుఁగూడ యుగపద్ధర్మముచే నంతటను బూర్ణరూపమున నిండియున్నది. కావున భగవంతుని స్వరూప విగ్రహ మలౌకికమును, నచింత్యమును నగుచున్నది. * ఆ స్వరూప సూర్యునియొక్క గుణకిరణ రూపుఁడగు బ్రహ్మయనంతమగు జగత్తునకుఁ బ్రాణస్వరూపుఁడుగ నొప్పుచున్నాఁడు. పరమా

---

* సర్వేషామపి భూతానాం భావార్థో భవతిస్మృతః
తస్యాపి భగవాన్కృష్ణః కిమతద్వస్తురూప్యతాం.

భా. 10.14.57.

త్తియు నమష్టి జగత్తునకును, వ్యష్టి జగత్తునకును, నియామకుఁడగుచు విరాజిల్లుచున్నాఁడు. భగవత్స్వరూపము బ్రహ్మరూపమును, పరమాత్మరూపమును వహించి సర్వవ్యాపకముగ నున్నను నది నిత్య వైకుంఠస్థమగు లీలావిగ్రహావిశేషము. ఐశ్వర్య ప్రధాన ప్రకాశమందావిగ్రహమున నారాయణాకృతి గలుగును. ఆమూర్తి యనంతమూర్తులనుదు నాయా లీలల నాశ్రయమై యుండును. మాధుర్య ప్రధాన ప్రకాశమం దావిగ్రహము శ్రీకృష్ణరూపము వహించి చిద్విలాస సమూహములయొక్క యనేకాంతరంగిక ప్రభావములతో నొప్పుచు నిత్యవ్రజలీలా పరాయణమై యుండును. † రసతత్త్వానుభవహృదయులే యీ లీలల ననుగ్రహింపఁగలవారు. భగవత్స్వరూపము నిత్యసిద్ధము. ఆ స్వరూపమున కవస్థానము, చిన్మయధామము, ఉపకరణములు, చిన్మయకాలము, సంగిజనము గూడఁగలదు. తత్త్వరసగతులగు వారలకు మాత్రమే యీవిషయము గోచరము కాఁగలదు. ఆస్వరూపము నాశ్రయించి యనంతములగు చిద్విలాసములు నిత్య నూతన రూపములతోఁ బ్రవహింపుచుండును. అతని స్వరూపము, అవస్థానము, ఉపకరణములు, సంగిజనము, విలాసములు ననునవన్నియుఁ జిన్మయములును, నిత్యములును, పరమోపాదేయములును, నిర్దోషములును, సద్విశుద్ధభక్తాశయముల కే మాత్ర నిలయములును.

నిర్విశేషకల్పనము. జడజగత్తు రచించుశక్తియు, సూక్ష్మజగత్తును బొందుట కుపలబ్ధియేర్పడనట్టియు, నవస్థయందున్న మానవులే నిర్విశేష కల్పనము సేయువారు. గంభీరరూపమున విచారము సేయఁజాలక వారలీజగత్తునం దేయేభావ

---

† యన్మర్త్యలీలౌపయికం స్వయోగ
మాయాబలం దర్శయతా గృహీతం
విస్మాపనం స్వస్య చ సౌభగర్ధేః
పరం పదం భూషణ భూషణాంగం.

భా - 3.2.12.

ములుగలవో వానికి విపరీతములగు భావముల సమష్టిచే నుచ్చజగత్తు నిర్మింపబడినదని వారు సిద్ధాంతీకరింతురు. జడజగత్తునం దాకారము, వికారము, గుణము, విశేషము, ధారా, కర్మ, బహుత్వమునను సకలభావములుగలవు. వానికి విపరీతములగు భావములన్నియు, నసంగా, నిరాకారము, నిర్వికారము, నిర్గుణము, నిర్విశేషము, అచ్ఛాయ, నైష్కర్మ్యము, అద్వయము ననునవి యేకత్రితములగుటచే నేజగత్తు ప్రకటితమగుచున్నదో, అదియే యుచ్చజగత్తు. ఈసిద్ధాంతము కేవలము యుక్తిమిశ్రితమైనదో కాదో బాగుగ నాలోచించి చూడుఁడు. యుక్తి జడమునుండియే యుత్పన్నమైనది. దానినిఁ బేషణము సేయఁగాఁ జేయఁగా నదియొక విపరీతభావనను గల్పించెను. కావున నీసిద్ధాంతము కాల్పనికమగు నవస్థావిశేషము. చిదాలోచనచే సాధింపఁబడిన సిద్ధాంతమిది కాదు. సరియే. వస్తులక్షణమేదియో, అవస్తులక్షణమేదియో, ఆ యుక్తినే చెప్పుమందము.

వస్తులక్షణము.

యుక్తికి నిజముగఁ బక్షపాతముకాని, కుసంస్కారముగాని లేనియెడల నది యవస్తువనఁగా నసత్తు (ఏదిలేనిదో యది) యని యవశ్యముగఁ జెప్పును. వస్తువనఁగా సత్తు (ఉండునది) యని చెప్పును. అకాకృతమగు నీజగత్తు అవస్తువైనచో దానిం గూర్చిన సిద్ధాంతములును, పరిశ్రమములును, సర్వము మిథ్యలగును. అటు కాక వస్తువేదైనచో నేవస్తువైనను లక్షణవిహీనముగ నుండదుగదా? వస్తులక్షణమేమి? వస్తువని చెప్పినంతమాత్రమున దానికస్తిత్వమును, విశేషమును, క్రియయు, ప్రయోజనమును ఉండితీరునుగదా?

అస్తిత్వములేనిచో నప్పుడే నాస్తిత్వమువచ్చి వస్తువే లేకుండఁ బోవును. విశేషములేనిచో నపుడు దానికి స్వతంత్ర వస్తుత్వములేదు. క్రియ లేనిచో దాని పరిచయ మభావమగుటచే నది భావమాత్రమని చెప్పఁబడును. ప్రయోజనములేనిచో దానిని స్వీకరించుట వృథయగును. ఉచ్చజగత్తునే వస్తువని యగత్యముగఁ జెప్పవలెను. అపుడు దాని కస్తిత్వమును, విశేష

మును, క్రియయు, ప్రయోజనమునుగూడఁ గలుగుచున్నది. జడజగత్తునకు విపరీతములగు ధర్మములుగలది వస్తువని యెవరు చెప్పినట్లు? నేనే చెప్పుచున్నానంటివేని నీసిద్ధాంతము భిన్నాభిన్న సిద్ధాంతమగుచున్నది. విశుద్ధరూపమున నాలోచించితివేని మాయుక్తజగత్తు దోషరూపమైనదనియు, జడముకంటె విలక్షణమైనదనియు, మాత్రమే చెప్పుటకు వీలగుచున్నది. జడముకంటె విపరీతమైనదని చెప్పినచో నీది యపక్వసిద్ధాంత మగుచుండి నిన్నాక్రమించును. విపరీతవస్తువున్నదో లేదో దాని పరిచయ మెవరికిని లేదు. అట్టి వస్తువును నేనుగ్రహించుచుంటివేని నీసిద్ధాంతము మాయాజనిత సిద్ధాంతము వంటిదగును. జడముయొక్క హేయత్వము వర్జించుట యను లక్షణముచే జడవిలక్షణమగు జగత్తు ననుభవమునఁ జెప్పుకొంటివేని నిట్టిదోషము కలుగనేరదు. ఇంతకును యుక్తిమార్గమగు యంత్రము జడమును విడిచి జడముకంటె వేఱగు నిత్యసత్యావిశేషము వరకు నేఁగఁజాలదు. కాని జీవుని చిద్భాగమునను సంబంధించిన విశుద్ధభాషాలక్షణముగల యాత్మ ప్రత్యయప్రవృత్తియాలయమున నుద్బుజగద్గతముగు వస్తిత్వమును. విశేషమును, క్రియయు, ప్రయోజనమును నాశించుకొనియుంట కవకాశముఁగలదు. చిద్వస్తువున శక్తిత్వము, విశేషము, క్రియయు, ప్రయోజనమును లేవని చెప్పుదువేని నది చిత్తత్వమే కాదు. యుక్తివాద నిరతులు సుసంపన్నమును విడిచి యీవిషయమును నిష్పక్షికముగ విచారించినచో సత్యము తెలియఁగలదు.*

శక్తిగత భగవదనుభవముచే జీవుని సమస్త సంశయములను దూరీభూతములగుచున్నవి. భగవంతుని శక్తి యచింత్యము, సవితర్క్యము,

* ఇదం హి విశ్వం భగవానివేతరో, యతో జగత్ స్థాన నిరోధసంభవాః
తద్ధిస్వయం వేద భవాంస్తథాపి తే ప్రాదేశమాత్రం భవతః ప్రదర్శితం
అథో మహాభాగ భవానమోఘదృక్ శుచిశ్రవాః సత్యరతో ధృతవ్రతః
ఉరుక్రమస్యాఖిలబంధముక్తయే సమాధినానుస్మర యద్విచేష్టితం.

భా, 1.5.20 & 13.

భగవచ్ఛక్తి యచింత్యము.

సపరిచ్ఛేదమును.† వస్తురూపమున భగవత్స్వరూపముకంటె నభిన్నత్వమును, కార్యరూపమున భిన్నత్వమును గలిగి యాతనిశక్తి ప్రకాశించును. నరబుద్ధి నెంతదూరము వినియోగించినను భగవచ్ఛక్తిని గూర్చి యది యిదమిత్థమను సిద్ధాంతమెన్నఁడును జేయఁజాలదు. ఒకవేళ నట్లు సేయుటకుఁ బ్రయత్నించెనేనిఁ బశువువలె నిశ్చేష్టతనొంది కొంతవడికి నిరాశ చేసికొనును. ఆపరాశక్తి సమస్తవిపరీతగుణములకు నాశ్రయమగుచు వానిని నియమించుచున్నది. ఇచ్ఛయు, నిర్వికారతయు, విశేషత్వము, నిర్విశేషత్వమును, ఏకస్థానవ్యాపిత్వము, సర్వవ్యాపకత్వమును, వైరాగ్యము, రాగవిలాసమును, నైష్కర్మ్యము, క్రియయు, యుక్తియు స్వేచ్ఛామయతయు, విధియు, స్వాధీనతయు, ప్రభుత్వముఁ గైంకర్యమును, సర్వజ్ఞత్వము జ్ఞానసంగ్రహమును, మధ్యమాకృతియు, సపరిచ్ఛేదత్వమును, సర్వార్థసిద్ధియు, బాలచేష్టయు, మున్నగు సకలవిపరీతగుణములు నీశక్తినాశ్రయించి సామంజస్యమును బొందుచున్నవి. ఆపరాశక్తియొక్క చిత్ప్రభావముచే భగవత్స్వరూపమును, విగ్రహమును, లీలాస్థానములును, లీలోపకరణ సమూహమును నిత్యత్వమువహించి ప్రకాశించుచున్నవి.* ఆశక్తియొక్క జీవప్రభావక్రమముచే ననంతసంఖ్యగల

---

† అహో భాగవతీ మయా మాయినా మపి మోహినీ
యత్స్వయం చాత్మవర్త్మాత్మా న వేద కిము తాపరే.
భా. 3.7.39.

నమో నమస్తేఽస్త్వృషభాయ సాత్వత
నమో నమస్తుభ్య మనహ్యాయేగ
శక్తిత్రయా యాఖిలధీగుణాయ
ప్రపన్నపాలాయ దురంతశక్తయే
కదింద్రియాణా మనవాప్యవర్త్మనే.
భా. 8.3 28.

* యథాత్మ మాయాయోగేన నానాశక్త్యుపబృంహితమ్
విలుంపన్ విసృజన్ గృహ్ణన్ బిభ్రదాత్మాన మాత్మనా.
భా. 2.9.27.

ముక్తజీవులును, బద్ధజీవులును, అనంత చిత్కణములును దనస్థితిలాభము నొందుచున్నారు. ఆశక్తియొక్క మాయాప్రభావముచే లెక్కకు మీరిన జడమయ జగత్తు లావిర్భవించి బద్ధజీవులకు బాంధనివాస రూపములై వ్యాపించియున్నవి. ఆమాయాప్రభావములయొక్క సంధిన్యంశముచే మాయాధామములయందలి దేశమును, కాలమును, స్థానమును, ద్రవ్యమును, భిన్నభిన్నోపకరణములును ప్రాదుర్భావములయ్యెను. సంవిదంశముచే భావజ్ఞాన, సంబంధసమూహము లావిర్భవించి మాయాధామములయందలి భావవైచిత్ర్యమును ప్రకటించెను. హ్లాదిన్యంశముచే మాయాధామములయం దుపభోగించు సానందస్వరూపాస్వాదనముకొఱకు సర్వవిధములగు కార్యములను సంపాదింపఁబడుచున్నవి. ఇంతయేల? సర్వశక్తి కర్తృత్వముచేతనే భగవంతుఁడు ప్రకాశలాభము నొందుచున్నాఁడని యొక్క మాటలో చెప్పవచ్చును.

శ్రీమాయాశక్తి భగవదనుభవము గనువిచారమందు వర్ణింపఁబడును గావున నది యిప్పుట వివరింపఁబడలేదు.

స్వానుభవము.

స్వానుభవము శుద్ధజ్ఞానమునందలి ద్వితీయప్రకరణము. జీవుని స్వరూపజ్ఞానమే స్వానుభవ మనఁబడుచున్నది. జీవుని స్వరూపమెట్టిది? భిన్నభిన్న ప్రకృతులను పరిభాగులగు మానవు లీప్రశ్నకు నెడు భిన్నభిన్నములగు నుత్తరముల నిత్తురు. నీతివిరుద్ధ (అంత్యజ) జీవనము చేయువారు ప్రాకృత పదార్థముల నాయాభాగముల లెక్కను సమ్మేళనముసేయుటచే మానవ శరీరమును, దానియందుండెడి సమస్తయంత్రములు నుత్పన్నమయ్యెననియు, నాయంత్రములన్నియుఁ జలించుటచే నాకానాక జ్ఞానపర్వముదయించి

క్రీడస్యమోఘ సంకల్ప ఊర్ణనాభిర్యథోర్ణుతే
తథా తద్విషయాం ధేహి మనీషాం మయి మాధవ.

భా. 2.9.28.

సనియు, దజ్ఞానగుణ విశిష్టయంత్రసమన్వితమగు నరదేహమే జీవుఁడనియు, నరదేహము హతమయ్యెనేని జీవుఁడు నశించుననియు, పశువులను జీవులనఁ గూడదనియు, జెప్పుదురు. నైతికజీవనము సేయువారుకూడ నిదేవిధముగ నుత్తర మిత్తురుగాని జీవుఁడు నీతిపరాయణుఁడనియు, నీతివిరుద్ధములును, నీతియుక్తములునగు కార్యములచేతనే పశువునకును, మనుజునకును భేద మేర్పడెననియు, గూడఁజెప్పుదురు. కల్పితనేశ్వరనైతికులుగూడ నిదేవిధ ముగ నుత్తరమిచ్చుచు జీవుని సామాజికశ్రేయస్సుకొఱ కీశ్వరు నొకనినిఁ గల్పించి వానియందు విశ్వాసముంచుటయు, వాని యధీనమున మనముండు టయు, నుచితమనికూడ వచింతురు. వాస్తవనేశ్వర నైతికులు జీవుని నీశ్వ రుఁడే మాతృగర్భమందు సృజించెననియు, కర్తవ్యపాలనముచే జీవునికి స్వర్గాదిభోగములు కలుగుటకు యోగ్యత యేర్పడుచున్నదనియు, నసత్కా ర్యము లొనరింపుటచే నరకప్రాప్తి గలుగుచున్నదనియుఁ జెప్పుదురు. కాని మాతృగర్భమునకు గాకపూర్వము జీవుఁడెట్లుండె నేమయ్యెనను సమాచారము వారలెఱుఁగరు; అట్లే పరలోకతత్త్వముకూడ వారికి స్పష్టముగాఁ దెలియదు. కావున జీవునికి, జడమునకుఁగల సంబంధము వారి కవగాహనము లేదు.* ఇఁక బ్రహ్మజ్ఞానపరాయణుల సిద్ధాంతముప్రకారము జీవుఁడు

* బాలిశాబతయూయంవో అధర్మే ధర్మమానినః
యేవృత్తిదం పతింహిత్వాజారం పతిముపాసతే
అవజానంతి యేమూఢా నృపరూపిణమీశ్వరం
నానువిందంతి తే భద్రమిహలోకే పరత్రచ
కోయజ్ఞపురుషో నామయత్రవో భక్తిరీదృశీ
భర్తృస్నేహ విదూరాణాం యథాజారే కుయోషితాం
విష్ణుర్విరించో గిరిశ ఇంద్రో వాయుర్యమోరవిః
పర్జన్యో ధనదస్సోమః క్షితి రగ్నిరపాంపతిః
ఏతేచాన్యేచ విబుధాః ప్రభవో వరశాపయోః
దేహే భవంతి నృపతే స్సర్వదేవ మయో నృపః

వాస్తవముగ బ్రహ్మమే. అతఁడవిద్యచేత బద్ధుఁడైనాఁడు. అవిద్యాబంధ మొదలేనేని జీవుఁడు బ్రహ్మమయియగును. అనుసక్తి యున్నపుడు, సశంప్ర జ్ఞానము, సాయుజ్య ముక్తము, భిన్నాభిన్నములచేఁ దీవిరుద్ధ వాదనగూడ స్వస్వరూప జ్ఞానమును సంపాదింపనేరదు. విశుద్ధజ్ఞానముగలవారు తెలిసికొనఁగలిగిన దేమన, గర్భధారియైనను సంసారమునను జీవుఁడు సదానివసించు వాఁడుకాఁడు. జీవుఁడిప్పుడు పొందియున్న దేహము నిత్యదేహముకాదు.

జీవుఁడు చిత్తత్త్వము, సఱుచైతన్యుఁడును.

జీవుఁడు చిత్తత్త్వము. భగవంతుఁడు విభుచైతన్యుఁడును, జీవుఁడణుచైతన్యుఁడును. భగవంతుఁడు పూర్ణ సత్స్వరూపుఁడును, జీవుఁడు తత్కిరణ సత్స్వరూపుఁడును. భగవంతుఁడు పూర్ణసచ్చిదానందుఁడును, జీవుఁడు చిదానందకణ విశేషమును. చిద్విపరీత లక్షణము కలిగియుండుటచే జడజగత్తుగాని, జడముగాని భగవత్తత్త్వమునకు సమీప తత్త్వములు కానేరవు. జీవుఁడు చిద్వస్తువగుటచే భగవంతుని కత్యంత సమీపసంబంధము గలవాఁడగుచున్నాఁడు. భగవంతుని కెట్లు స్వరూపవిగ్రహముగలదో జీవునికిఁగూడ నట్లే నిత్యమగు నొక చిద్దేహముగలదు. ఆ చిద్దేహము వైకుంఠస్థానమందే ప్రకాశితమగుచున్నది.

చిద్దేహము రెండావరణములలో నడఁగియుండును.

జడజగత్సంబంధి బద్ధదశనొంది రెండావరణములలో నడఁగియుండును. దానిలో మొదటి యావరణమునకు లింగావరణమని పేరు.* అహంకారము, మనస్సు, బుద్ధి యనునవి లింగజగత్తు సందలి తత్త్వవిశేషములు. జడజగత్తు కంటె

తస్మాత్త్వం కర్మభిర్విప్రా యజధ్వం గతమత్సరాః
బలించ మహ్యం హరత మత్తోఽన్యః కోఽగ్రభుక్ప్రభుః.
భా. 4.14.23 to 28.

* యావల్లింగాన్వితో హ్యాత్మా తావత్కర్మనిబంధనమ్
తతో విపర్యయః క్లేశో మాయాయోగోఽనువర్తతే. —భా. 7.2.47.

లింగజగత్తు సూక్ష్మమైనది గనుక లింగావరణముగూడ సూక్ష్మమైనదే. స్థూలజగత్తునందుఁగల యాత్మబుద్ధికిని, స్థూలమే నేనను నభిమానమునకును, నహంకారమని పేరు. జీవుఁడు తనకు జడసంబంధము గాకపూర్వము తనకుఁగల చిద్దేహమునం దభిమానము కలిగియుండుట న్యాయ్యమును, స్వాభావికమును గాని జడసంబంధము కలిగిన వెనుక జడపదార్థములయందుఁ దాను జేయు నాత్మాభిమాన మౌపాధికమును, నన్యాయ్యమును.† దీనికే మఱియొక పేరవిద్య. ఈయహంకారమే జీవుని

లింగావరణము.

జడమునను బంధించుసూత్రము. జడమునందుఁ జేతి జీవుఁడెపుడు దానియం దభినివేశము నొందునో, అపుడా యహంకారము స్థూలమై చిత్తమగుచున్నది. తదుపరి యెపుడది జడవిచారము సేయుటకు మొదలిడునో, అపుడది మఱియొకించుక స్థూలమై బుద్ధి యను పేరు వహించుచున్నది. తదుపరి యింద్రియముల మూలమున సాక్షా జ్జడవిచారము సేయునపు డదియే మనస్సగుచున్నది. అహంకారము మొదలుకొని మనస్సు పర్యంతముగల తత్త్వములు శుద్ధజీవునికి సంబంధించినవి కావు; జడమునకు సంబంధించినవియు గావు. కావున వానికి లింగమని పేరు. శుద్ధావస్థయందు జీవునికిఁగల చిద్దేహము, చిత్కార్యము, చిదనుశీలనమును లింగదేహమునందొకించుక యనుభవమునకు వచ్చుటచే సామర్థ్యవర్తి తత్త్వమునే లింగమందురు. లింగబద్ధజీవునకుఁ దన చిద్దేహమునందు గల యహంకార మమకారములు జడసంగముచే మిగులఁ గుంఠితములగుచు లింగదేహమం దవి యావిర్భవించుటచేఁ జిద్దేహగతమగు తత్పరిశయము లుప్తప్రాయమును, విస్మృతప్రాయమును గూడ నయ్యెను. మీఁదు మిక్కిలి లింగదేహమునం దిపు డుదయించిన యహంకారము, దానికి జడసంబంధము గలుగుటచే నా యహంకా

† వితథాభినివేశో౽యం, యద్గుణేష్వర్థ దృగ్వచః
యథామనోరథ స్వప్నస్సర్వమైంద్రియకం మృషా.

భా. 7-2-48.

రమే దానియందు ఆరోపితముగుచున్నది. జీవుఁడు తన చిద్దేహమందుఁ దనకుఁ గల కృష్ణదాసత్వాభిమానము పూర్తిగ దూరమైన యపుడు విషయదాసత్వాభిమానమును బూర్తిగ వహించుచున్నాఁడు. ఇట్టి యవస్థయందు జీవునికి మాయాబంధము కలుగుచున్నది. జీవుని చిద్దేహమునకుఁ బ్రథమావరణము లింగదేహమును, ద్వితీయావరణము స్థూలదేహమును. స్థూలదేహ మొనరించు సకల కర్మలయొక్క ఫలములను లింగదేహ మనుభవించుటచే దానికి దేహాంతరప్రాప్తి కలుగుచున్నది. స్థూల, లింగగతుఁడగు జీవునికిఁ గర్మచక్రమును, దుర్భిక్షాంతరంగములును, సాధారణముగ నివృత్తి నొందఁజాలవు. తత్త్వజ్ఞులగు పురుషులు కర్మ యనాదియు, సంతతమునగు సత్యమని స్థిరపఱచిరి. ఏ కర్మ జడ జగత్తునందుఁ దప్ప వేఱొకచోటనిలేదో, ఆకర్మ జీవుఁడు ముక్తినొందుమునుపు తనను వరించుచున్నదను విషయము తత్త్వవాదులందఱు నంగీకరించినదే. కాని కర్మ యెట్లనాదియైనదో ఆవిషయము మాత్రము చాలమందికి స్పష్టముగాఁ దెలియదు. జడకాలము చిత్కాలముయొక్క జడప్రతిఫలన మగుటచేఁ గర్మ వ్యవహారమున కుపయోగించు జడద్రవ్య విశేషమగుచున్నది. జీవుఁడు వైకుంఠమందుఁ జిత్కాలము నవలంబించును. ఆకాలమునకు భూత భవిష్యత్తులను రెండవస్థలును లేవు. కేవల వర్తమానావస్థయే కలదు. జడబద్ధుఁడైనపుడు జీవుఁడు జడకాలమునందుఁ బ్రవేశించి భూతభవిష్యద్వర్తమాన రూపములగు మూఁడు కాలములను సేవింపుచు సుఖదుఃఖముల నొందుచుండును. జడకాలము చిత్కాలముచేఁ గలిగినదైనను జిత్కాలముయొక్క యనాదిత్వముతోఁ గూడుకొన్న జీవుని జడకర్మయొక్క ప్రారంభరూపమగు భగవద్వైముఖ్యత జడకాలమునకుఁ బూర్వమే కలిగెను. కావున జడకాలసంబంధమగు తటస్థ విచారమందుఁ గర్మయొక్క ఆది జడకాలమునకుఁ బూర్వస్థమగుటచేఁ గర్మ అనాది యని చెప్పుటకుఁ గారణమైనది. స్పష్టముగఁ జెప్పవలయుననిన, గర్మ జడకాలము

స్థూలావరణము.

కర్మ అనాది యెట్లు?

నను సంబంధించి యనాది యగుచు, జడకాలము నందే యంతమొందుటచేఁ గర్మ నశించుచున్నదని చెప్పుట యుక్తివిరుద్ధము కాఁజాలదు. జడకాలము నందుఁ గర్మ కాది లేదుగాని యంతము గలదు.

ముక్తజీవులు, బద్ధజీవులు.

ఈవిచారముచేఁ దేలిన సిద్ధాంతము ప్రకారము ముక్తజీవులనియు, బద్ధజీవులనియు, జీవులు రెండువిధములు. ఐశ్వర్యమయ మాధుర్యమయ భేదములచే ముక్తజీవులు మఱల రెండువిధములు. బద్ధజీవు లైదువిధములు. ఎట్లన, —

—పంచవిధ బద్ధజీవులు.—

(1) పూర్ణవికచిత చేతనములు.
(2) వికచిత చేతనములు.
(3) ముకులిత చేతనములు.
(4) సంకోచిత చేతనములు.
(5) ఆచ్ఛాదిత చేతనములు.

ద్వివిధముక్తజీవులు.

ముక్తజీవుల విచారము మొదట ముగింతును. నిత్యముక్తులనియు, బద్ధముక్తులనియు ముక్తజీవులు రెండువిధములు. ఎన్నఁడును జడబద్ధులు కాకుండ నిరంతర వైకుంఠవాసముచేయువారు నిత్యముక్తులు. కపట రహితమును, స్వార్థరహితమును నగు నిరంతర భగవత్సేవయే వారి స్వభావమును, ఆచరణమును. భగవంతుని యనంతలీలలయందు వారు సహకారులుగ నుందురు. తన యచింత్యశక్తిచే భగవంతుఁడు ప్రపంచమునం దవతరించునపు డనేక ముక్తజీవులు వానితోఁగూడఁ బ్రపంచమునకు విచ్చేయుదురు; కాని వారెన్నఁడును జడబద్ధులు కారు. మఱల భగవంతునితోడనే వారు శుద్ధధామమునకుఁ బోవుదురు. ఆజీవులందఱును నిత్యసిద్ధులును, భగవంతుని నిత్యపరికర స్వరూపులును. వార లసంఖ్యాకులు. బద్ధముక్తజీవుల యాచర

ణము గూడ సన్నిధములవలెను నిత్యసిద్ధుల యాదరణమువలెనే యుండును గాని వారు బద్ధభావమునుండి ముక్తులగుటచే వారలకు జడజగత్తునందలి సమస్తవిషయములు సదా గాహనములైయుండును. కొన్నికొన్ని సమయములందు వారు జడజగత్తునకు వచ్చిన యోగ్యులగు జీవులకు భగవన్నిర్దేశమును కృపాపూర్వకముగఁ బ్రకటింతురు. తరువాత సిద్ధదేహములతో వారు తమ యిచ్ఛవచ్చినట్లు విహరించి తుదకు శుద్ధధామమునకుఁ బోవుదురు. ఇట్లు విహరించుటచే వారలకు మరల బద్ధత్వము కలుగదు.* ముక్తజీవుల యాశ్రయములును, అహంకారము, చిత్తము, మనస్సు, ఇంద్రియములు, శరీరముగూడఁ జిన్మయములే. వారల కితరులతో సహవాసము చేయవలయునను కోర్కెయుండదు. భగవత్సేవాతృష్ణయే వారు సదాకలిగి యుందురు. భగవత్సన్నిధిని సదా వర్తింపుచుండుటచేఁ దమతమ విశేషత్వానుసారము భిన్నభిన్న సంబంధగతములగు విచిత్రసేవనము లనురక్తిమై నొనరింపుచుందురు. ఐశ్వర్యభావమందు దాసభక్తిగలవారి సేవాలాభము దాస్యపర్యంతముండును. మాధుర్యభావముగలవారు సఖ్య, వాత్సల్య, శృంగార సేవాలాభములొందుదురు. జీవులందఱును దమతమ భావముల కనురూపములగు స్వభావముగలిగి కొందఱు స్త్రీత్వమును, కొందఱు పురుషత్వము నవలంబింతురు. ఇట్లు చెప్పుటచే జడదేహధారులవలె వారలకు స్త్రీ వ్యవహారము, సంతానోత్పత్తి, శారీరిక మలాదివిసర్జనము సంభవించునని యెంచ గాదు. భగవత్ప్రీతిసాధనరూపమగు చిత్పదార్థ సేవ

చిద్ధామమందు హేయ మగు నదిలేదు.

---

* అంతర్బహిశ్చలోకాంస్త్రీన్ పర్యటామ్యస్కందితవ్రతః
దేవదత్తామిమాం వీణాం స్వరబ్రహ్మవిభూషితామ్
మూర్ఛయిత్వా హరికథాం గాయమానశ్చరామ్యహమ్
అనుగ్రహాన్మహావిష్ణో రవ్యాహతగతిః క్వచిత్.

భా. 1.6.32 & 33.

నముచే వారలు ప్రీతిధర్మము పుష్టిలాభము నొందుచుందురు. భగవత్సేవనముకొఱకుఁ బరస్పరసఖాసఖి సంగమ మచట నిరంతర ప్రవర్తకమై యుండును. అచ్చట శోకము, భయము, మరణమును లేవు. లోభమను శబ్దమచట నుండదు. అచ్చటి కాలము చిన్మయమైనది. అందు భూతభవిష్యత్తులు లేవు. కేవల వర్తమానకాలమునందే యచ్చటి సమస్త వ్యాపారములును సాగుచుండును.* సిద్ధజ్ఞానగతమగు స్ఫూర్తికార్యము వర్తమానకాలమం దనాయాసముగ లభ్యమగుచుండుటచే నచట

శుద్ధాహంకారము.

స్ఫూర్తియొక్క ప్రయోజనమే లేదు. నేను సదా కృష్ణదాసుఁడననుచుఁ దన్నుఁదా నెఱుంగుటకే శుద్ధాహంకారమని పేరు. ఆనంద మచట ననుదినము నిత్యనూతనరూపమొందుచు నధికతరఘనీభూత మగుచుఁ బ్రకాశించుచుండును. తృప్తియనునదచట లేనేలేదు. లోభమును, ఆనందమును, బ్రచురరూపమున నచట నవ్యవహితపద్ధతిని దనరారుచుండును. భగవత్సేవోపయోగములగు రసముల ననుసరించి యపూర్వములును, నిత్యములు నగు ప్రకోష్ఠము లచటఁ బెక్కులు గలవు. రసము లన్నిఁటిలో శృంగార రసమే సర్వప్రాధాన్యము. అందులో సంబంధరూప శృంగారముకంటెఁ గామరూపమగు శృంగారము బలవత్తరమైనది. ఆరసమునకుఁ బీఠస్వరూపమగు నిత్యబృందావన మచట నన్నిఁటి కుపరిభాగమందు విరాజమాన మగుచుండును. సకల రసములయందును భగవంతుఁడు స్వయం సేవ్యుఁడగుచుఁ దనస్వరూపము నొకభాగమును, సేవకరూపమున నన్యభాగమును, గ్రహించి తదన్యభాగ గతస్వరూపముచే

---

* తస్మై స్వలోకం భగవాన్ సభాజితః, సందర్శయామాస పరంనయత్పరం
వ్యపేత సంక్లేశ విమోహసాధ్వసం స్వదృష్టవద్భిర్విబుధైరభిష్టుతమ్
ప్రవర్తతే యత్ర రజస్తమస్తయోః సత్త్వంచ మిశ్రం న చ కాలవిక్రమః
న యత్రమాయా కిముతాపరే హరే రనువ్రతా యత్ర సురాసురార్చితాః.

భా. 2-9-9 & 10.

నాయా రససేవనము సేయువారి కాదర్శమూర్తులగుచు నచింత్య లీలను ప్రకటించుచుందురు. శృంగార రసమందు శ్రీమతి రాధికయు, వాత్సల్య రసమందు నంద యశోదలును, సఖ్యరసమందు సుబలుఁడును, దాస్యరస మందు రక్తకుఁడును తత్తద్రసగతులంవలె భగవంతునకు సేవకభావ విశేష ములు. వీనిలో మఱియొక భేదముకూడఁ గలదు. శృంగార రసమందు శ్రీరాధిక యెట్లు భగవంతుని సాన్నిధ్యభాగ్య విశేషమునందున్నదో, ఇతర రసములయం దదేవిధమున బలదేవుఁడు సాన్నిధ్యభాగ్య విశేషముగను న్నాఁడు. నంద యశోదలును, సుబలుఁడును, రక్తకుఁడును, నతని యంగ వ్యూహ స్వరూపములుగ నెఱుంగవలెను. అవతారకాలమందుఁ దన యచింత్యశక్తి ప్రభావముచే భగవంతుఁడగు శ్రీకృష్ణచంద్రుఁడు తన లీలా పీఠములను, తన యనుచరులను గూడఁ దోడ్కొనివచ్చి వారలతోఁగూడి ప్రపంచమధ్యమున స్వైరవిహార మొనర్చును. ఆవిహార కార్యములయందుఁ ప్రపంచదృష్టికి గోచరించు భగవంతుని యనుచర బృందమును, రసోపకరణ సమూహమును, రసపీఠములును ప్రపంచసంబంధములగు ప్రకృతికి నధీనములు కావు. భగవంతుని యచింత్యశక్తికి సాధ్యములగు కార్యవిశేషములు.

బద్ధజీవు లైదువిధములని చెప్పఁబడెను. ఎట్లన,—

(1) పూర్ణవికచిత చేతనములు.
(2) వికచిత చేతనములు.
(3) ముకుళిత చేతనములు.
(4) సంకోచిత చేతనములు.
(5) ఆచ్ఛాదిత చేతనములు.

వీనిలోఁ బూర్ణవికచిత చేతనములు, వికచిత చేతనములు, ముకుళిత చేతనములగు బద్ధజీవులు మానవదేహ సంపన్నులు. సంకోచిత చేతనము లగు బద్ధజీవగణము పశుపక్షి సరీసృపదేహాగతము. ఆచ్ఛాదిత చేతనములు చెట్లు, రాయి లోనగు రూపములు వహించిన బద్ధజీవులు. తాను కృష్ణదాసుఁ డను మాట మఱచునప్పటియే జీవుని యవిద్యాబంధనమునకుఁ గారణము.

ఆమఱి యెంత గాఢముగనుండునో చేతనవిశిష్టుండగు జీవుని జడదుఃఖావస్థాప్రాప్తి యంతగాఢముగనుండును. చేతనధర్మము మఱుఁగుపడిన యవస్థయే యత్యంత బహిర్దుఃఖావస్థ. కేవల సాధుసంస్పర్శచేఁగాని, లేక, వారిపాద ధూళి సోఁకుటచేఁగాని, యీయవస్థ తొలఁగిపోవును. అహల్యాయమళార్జున సప్తతాళవిషయములకు సంబంధించిన పురాణగాథలు తిలకించినచో నీవిషయము స్పష్టపడఁగలదు. ఆయాఁ దుదాహరణములయందును భగవత్సంస్పర్శయే సాధుసంస్పర్శ యగుచున్నది. పూర్ణప్రేమ ప్రాప్తిఁగల జీవుఁడును, భగవంతుఁడును దప్ప నితరు లెవరుతాఁకినను దదవస్థావిమోచనము కలుగ నేరదు. చేతనధర్మము సంకోచిత మైనపుడు తద్విమోచనకు (నృగు మహారాజును నూసరవెల్లి రూపుతొలఁగుటకువలె) భగవత్సంస్పర్శయే ప్రధానమగు కారణము. ప్రేమారాధకులగు పురుషు, లసంగా, నారదాదు లగు భక్తులును, సిద్ధజీవగణమును ననుగ్రహించినచోఁ గూడ సంకోచిత చేతనులగు జీవులుద్ధరింపఁ బడుదురు.

మానవదేహధారులు ముకుళితచేతనులనియు, వికచిత చేతనులనియు, బూర్ణవికచిత చేతనులనియుఁ జెప్పియుంటిని. ఇందుల కుదాహరణములు సులభముగ నీయవచ్చును. నరజీవనమందు దృష్టినిలిపితిమేని నవి సహజముగ మనకు లభ్యమగును. నరజీవన మైదువిధములు. ఎట్లన,—

—పంచవిధ నరజీవనము.—

(1) నీతిశూన్య జీవనము.
(2) కేవలనైతిక జీవనము.
(3) సేశ్వరనైతిక జీవనము.
(4) సాధనభక్త జీవనము.
(5) భావభక్త జీవనము.

నీతిశూన్య జీవనమందును, కేవలనైతిక జీవనమందును నీశ్వరచింతన ముండదు. సేశ్వరనైతికజీవనము మఱల రెండువిధములు. కల్పితసేశ్వర నైతిక జీవనము మొదటిది. వాస్తవసేశ్వర నైతికజీవనము రెండవది. నీతి

[illegible] కేవలనైతిక కల్పితసేశ్వర నైతికజీవనములందు ముకులిత చేతనులగు జీవులే నిర్దిష్టులగుచున్నారు. వారిది క్షుద్రవృత్తిచాలనము యుక్తిపర్యంతమే. యుక్తినిమించిన యున్నతవృత్తి వారలెఱుంగరు. కాని సరళజీవన మెంతవఱకు మున్నతిలాభము పొందఁగలదో దానినిఁబట్టి చూచినపు డీయవస్థయందలి చేతనము కేవలముకులితమైనదే కాని ప్రస్ఫుటితము కాలేదని సిద్ధాంతముగఁ జెప్పవచ్చును. వాస్తవసేశ్వర నైతికజీవనమందు సమస్తమునకుఁ గర్తయు, పాలకుఁడు, నియామకుఁడు నగు పరమపురుషుఁ డొకఁడవశ్యముగ నున్నాఁడను విశ్వాసము ప్రాదుర్భవించుటచే నాజీవనమందుఁ జేతనపుష్పము వికసించుటకు సంసిద్ధముగనుండును; కాని వెంటనే యది వికసింపదు. సాధనభక్తిమయ జీవనమందు శ్రద్ధ, నిష్ఠ, రుచి, ఆసక్తియను రేకులు మాత్రమా పుష్పమున వికసించియుండును. పూర్ణముగ వికసించనేని భావభక్తిజీవనమారంభ మగును. కావున వాస్తవసేశ్వర నైతిక జీవనమందును, సాధనభక్తిమయ జీవనమందును, వికసిత చేతనులగు జీవులే నిర్దేశింపఁబడుచున్నారు. భావ భక్తిమయ జీవనమందుఁ బూర్ణవికసిత చేతనులు నిర్దిష్టులగుచున్నారు. భావభక్తి సంపూర్ణమైనచోఁ బ్రేమభక్తి యగుచున్నది. భావభక్తి యనినఁ బ్రేమభక్తియనియు యనుట సర్థము. ప్రేమభక్తునికి జీవ సాంసారికమున కెట్టి బద్ధసంబంధమును గలుగదు. జీవుఁడప్పుడు బద్ధముక్తుఁడగుచు శుద్ధ వైకుంఠధామమునఁ బ్రవేశించును.

స్వధర్మానుభవము. స్వధర్మానుభవము శుద్ధజ్ఞానమునందలి తృతీయప్రకాశము. స్వధర్మ మని దేని నందురు? స్వీయధర్మమే స్వధర్మము. ప్రతిపదార్థమందును నొక నిత్యధర్మముండును. వస్తుధర్మము వస్తువునుండి వేఱుగ నుండదు. జీవుఁడనువస్తువునకుఁ బ్రీతియే స్వధర్మము.* శక్తి, గుణప్రకృతి, వృత్తియను

---

* యథా భ్రామ్యత్యయో బ్రహ్మన్ స్వయమాకర్షసన్నిధౌ
తథా మే భిద్యతే చేతశ్చక్రపాణేర్యదృచ్ఛయా. భా. 7-5-14.

నవి ధర్మమునకు నామాంతరములు. ధర్మమే తదధిష్ఠానమగు వస్తువుయొక్క పరిచయము గలిగించును. అగ్నియనునట్టి వస్తువో యెవ్వరు నెఱుఁగరు. దగ్ధముసేయుట, వేఁడినిచ్చుట, వెలుఁగునిచ్చుట యగ్నిధర్మములు. ఆధర్మములచే నగ్నియనువస్తువు మనకుఁ బరిచితమగుచున్నది. ధర్మము, లేక,

వస్తుధర్మముయొక్క త్రివిధావస్థలు.

గుణమునకు వ్యతీతమగు వస్తువులేదని చెప్పినచో వినియందుఁ గల దోషమేమనిన నేదేనొక సాధారణాధారమందునకే తప్ప రెండు మూఁడు గుణములు కలిసియుండుట కవకాశములేదు. అట్టికలయిక యెచ్చట గోచరించెనో, అచ్చట మనము వస్తుభావమును గ్రహింపనిచో విజ్ఞానముగాని, సహజజ్ఞానముగాని, సంతృప్తి నొందఁజాలవు. వస్తుధర్మమునకు సుప్తావస్థయనియు, జాగ్రదవస్థయనియు, వికృతావస్థయనియు, మూఁడవస్థలు గలవు.

అగ్గిపుల్లకుఁగాని, చెకుముకికిఁగాని మఱొకవస్తువుతో ఱాపిడి గలిగినపు డగ్నిసంభవమగును. అగ్నియందు వెలుఁగు నిచ్చునట్టియు, వేఁడి నిచ్చునట్టియు, దహించునట్టియు, శక్తులు మూఁడుగలవు. యుగపద్ధర్మమున నగ్నియందు వస్తురూపము గూడ మన కనుభవమునకు వచ్చుచున్నది. సంభవకాలమునకుఁ బూర్వము దాని ధర్మములన్నియు సుప్తావస్థయందుండును. తదుపరి జాగ్రదవస్థనొందును. ఆయవస్థయం దది విషయభేదముచే స్వాస్థ్యలాభముగాని, వికృతస్థితినిగాని, పొందును. కట్టెయం దగ్ని ధర్మములన్నియు స్వాస్థ్యలాభము నొంది కార్యపుష్టి వహించును. కట్టె కాక మఱిదే నొక యనుపయుక్తవస్తువు నది తాఁకనేని దానిం గాల్పఁగలిగియుండియు వెలుఁగు నిడలేకపోవచ్చును. వెలుగు నిచ్చియుఁ గాల్పలేకపోవచ్చును. ఇచ్చట వెలుగు నిచ్చుటయను ధర్మము వికృతమయ్యెను. ప్రతిపదార్థమునం దొక్కొక్క మూలధర్మముండును. అది తన భిన్నభిన్నవృత్తుల మూలమునఁ గార్యనిర్వాహక మొనరింపుచుండును. ఆమూలధర్మ మేదేనొక

క్రియాకరణమును వలపెట్టినపుడా క్రియాకరణముం దది విస్మృతిధర్మము నొందనేని దదితర ధర్మము (వృత్తు)లు గూడ విస్మృతావస్థ నొందును. దీనినే ధర్మవిస్మృతియందురు. విషయప్రాప్తి లేనపుడు ధర్మము సుప్తావస్థ నుండును. యోగ్యమగు విషయము సంప్రాప్తించినపుడు ధర్మము జాగ్రదవస్థ నొందును. అయోగ్యవిషయము సంప్రాప్తించినపుడు ధర్మమునకు విస్మృతావస్థ గలుగును. ధర్మము యథార్థ వికసనత్వము నొందుటకు మూఁడు విషయములు సుయోగ్యములై యుండుట యావశ్యకము. ధర్మమే వస్తువు నాశ్రయించునో, అద్దాని నాశ్రయమని చెప్పుదుము. ధర్మము స్వయం వృత్తి రూపముగలది. దేనియందా వృత్తి నియుక్తమగుచున్నదో, అద్దానిని విషయమని చెప్పఁగుదు. ఆశ్రయయోగ్యత, వృత్తియోగ్యత, విషయయోగ్యత యను ఈ మూఁడు విధములగు యోగ్యతలును సమ్మేళనము గానిచోఁ గార్యము సంపూర్ణరూపమున సిద్ధి గాదు. ఈ మూఁడు యోగ్యతలలో నేదే నొకటి న్యూనమైనటులో, లేకుండుటయో, సంకుచితమైనటులో, సంభవించెనేని గార్యము గూడ సంతేనట్టు లోపయుక్తముగనే యుండును. విషయాశ్రయ వృత్తులు పరస్పర సంబంధము గలిగి పరస్పర విశుద్ధతచేఁ బరస్పరోన్నతికిఁ గారణములగుచున్నవి. వృత్తి విశుద్ధమైనచో నాశ్రయమునకుఁ బవిత్రతాలాభమును, సున్నతిలాభమును, గలుగుచున్నవి. ఆశ్రయము విశుద్ధమయ్యెనేని వృత్తిపరిశుద్ధత్వము సహజముగఁ గలుగును. విషయము విశుద్ధమైనచో వృత్తియొక్క శుద్ధతారతమ్యమున నాశ్రయమునకుఁ దుష్టియు, పుష్టియుఁ గలుగుచున్నవి. కావున విషయాశ్రయధర్మము (వృత్తు)లొకదాని నొకటి యాధారభూతములుగ నుండును.

వస్తువు ద్వివిధము.

చిద్వస్తువనియు, జడవస్తువనియు, వస్తువు రెండు విధములు. ప్రపంచమంతయు జడవస్తుమయమే. ఈ జడజగత్తునందు జీవుఁడు తప్ప వేఱొక చిద్వస్తువు లేదు. చిజ్జగత్తునందు భగవంతుఁడు, జీవుఁడు, లీలాపీఠములు

ఉపకరణములు గూడఁ జిన్మయములే. ఈప్రపంచమందు జీవుఁడొకతెగ వస్తువును, జడము వేఱొకతెగవస్తువును. జడబద్ధుఁడు కాఁగానే జీవుని కొక నూతనదశ కలుగుచున్నది. జడమధ్యమందుఁ గూడ జీవుఁడొకవస్తువే.

జీవుని ధర్మము.

వస్తుస్వరూపుఁడగు జీవుని ధర్మమేమి? ఏధర్మము జడప్రపంచమంతయు గాలించినను * లభ్యముకాదో, ఏది కేవలము జీవునియందే లక్షితమగుచున్నదో, అదియే జీవధర్మము. బాగుగ విచారించి చూచినచో నానందమే జీవధర్మముగ నిర్ణయింపఁబడుచున్నది. † జీవులందఱును జడజగత్తు నొక్కసారిగా విడిచిపోయిరేని జగత్తంతయు నిరానందమయమగును. జలము, అగ్ని, వాయువు, ఆకాశము పృథివి యనునవి మఱి యానందజనకములు కానేరవు. జీవుఁడే జగత్తున కానందదాయకుఁడు. జీవుఁడు చిద్వస్తువని యింతకుముందే చెప్పఁబడినది. ఆనంద ధర్మవిశిష్టుఁడనికూడ నిపుడు తెలిసినది.

జీవుఁడు చిదానందుఁడు.

జడసంబంధముచే జీవుని చిద్ధర్మమెట్లు లింగదేహముచేతను, స్థూలదేహముచేతను మఱుఁగుపడెనో, అట్లే జీవుని యానందరూప ధర్మము కూడనట్టి లింగస్థితియు, స్థూలస్థితియు నొంది దుఃఖరూపముగఁ బరిణామము నొందుచున్నది. ఆదుఃఖ మెచట నొకింత నివారితమైనట్లు కనఁబడునో, అచ్చట క్షణకాలముండునట్టి స్వభావముగల యొకవిధమగు సుఖమనుభవింపఁబడుచున్నదని చెప్పనగును. సుఖదుఃఖములు రెండును

---

* తస్యైవహేతోః ప్రయతేతకోవిదోనలభ్యతే యద్భ్రమతాముపర్యధః
తల్లభ్యతేదుఃఖవదన్యతస్సుఖంకాలేన సర్వత్ర గభీరరంహసా.

భా. 1.5.18.

† అహమాత్మాత్మనాం ధాతః ప్రేష్ఠస్సన్ప్రేయసామపి
అతోమయిరతింకుర్యాద్దేహాదిర్యత్కృతేప్రియః

భా. 3.9.42.

వాస్తవమగు జడ వికార విశేషములే. జీవుడు చిదానందుడు. వాని స్వరూపమును, వాని ధర్మమును వైకుంఠధామమునందు నిత్య విశుద్ధరూపమున నొప్పుచుండును. జడ జగత్తునందా స్వరూపమును, ఆధర్మమును వికృత రూపము వహించియుండును. చిద్వస్తువు యొక్క గుణములుగను, ఇంద్రియ ములుగను, కనుగొనబడునవి కాజాలవు. చిద్వస్తువును చిద్వస్తువే తెలిసి కొనగలుగును. 'చిత్తు' అనునది స్ఫూర్తిలక్షణ సామగ్రి విశేషము (Self-Conscious Entity). దానిచేత జీవుల చిద్దేహములు, వైకుంఠధామము, భగవన్నిలయము, భగవద్విగ్రహము నిర్మించబడినవి. ఆ చిద్దేహమిచ్ఛా శక్తి యొక్క సాహాయ్యముచే తత్పదార్థమునందలి ధర్మరూపముగాను ఆనందమునకు చాలితమగును. చిత్ప్రకాశమయమైన సంధిన్యంశమునుండి చిద్దేహమును, సంవిదంశమునుండి యభిజ్ఞయు, హ్లాదిన్యంశమునుండి యానందమును ప్రాదుర్భవించి యేకత్రితమగుటచే జీవనిర్మాణము కలుగుచున్నది. జీవుని దేహము చిత్పరమాణుస్వరూపము; జీవుని యభిజ్ఞ సంవిత్ప్రకాశ విశేషము; జీవుని యానందము హ్లాదినియొక్క యత్యంత క్షుద్రాంశము. ఇదే జీవుని స్వరూపము; ఇదే జీవుని ధర్మము. హ్లాదినిచే కలిగెడు ఉల్లాస రూపము స్ఫూర్తి లక్షణయుక్తంబగు జీవునియందు ప్రకాశించునప్పుడు జీవుని రతిధర్మముదయించును.

జీవుని స్వధర్మము.

ఆనందము, ప్రీతి, రతి యను పదములచే వైష్ణవధర్మము నిర్దిష్టమగు చున్నదో, అదియే జీవుని స్వధర్మము. * ముక్తావస్థయందా ధర్మ మత్యంత శుద్ధమును, విమలమును, అప్రతిహతమునునై తనరారును. జడబద్ధావస్థయందది వికృతమగును. కావున బద్ధజీవుని స్వధర్మము సంబంధగతమేకాని స్వరూపగతమైయున్నదియు గాదు. నీతి శూన్యజీవనమందును, నిరీశ్వర నైతికజీవన

---

* పూర్తేన తపసా యజ్ఞైర్దానైర్యోగసమాధినా
రాద్ధం నిఃశ్రేయసం పుంసాం మత్ప్రీతిస్తత్త్వవిన్మతమ్.

భా. 3.9.41.

మందును, కల్పిత సేశ్వర నైతిక జీవనమునందును, స్వధర్మము విషయరాగ రూపమున వికృతిఁజెందును. ఆయీరెండు విధములగు జీవనములయందును గలుగు ధర్మ వికృతియందొకింత తారతమ్యము గూడఁ గలదు. ఆజీవనముల యందది విపరీతవిషయ గతమగుటచే స్వధర్మ మత్యంత విపరీతాకారము నొందుచున్నది. ఉత్తమ బుద్ధిగలవారు దానిని స్వధర్మమని పిలువక వైధ ధర్మమని పిలుతురు. నిరీశ్వర జీవనమం దాహారము, నిద్ర, స్త్రీ సంగము మున్నగు పశుధర్మకార్యములందే జీవుఁ డనురక్తుఁడై యుండును. ఆయను రక్తిని నైతికులు విధర్మమని చెప్పుదురు. నైతికులకుఁగూడ నీ సమస్త విషయములందును రాగముండునుగాని తద్విషయభోగమం దొకింత నియమమును పాటింతురు. చెప్పవలసినదేమనిన, నీతిశూన్యులగువారల చరిత్ర మపకృష్ట పశుచరిత్రము; నీతియుక్త నిరీశ్వరవాదుల చరిత్ర ముత్కృష్ట పశుచరిత్రము. ఆ రెండుతెగలవారి నడవడియందును జీవుని స్వధర్మ మత్యంత వికృతముగ నుండును. వాస్తవికేశ్వర విశ్వాసముగలిగి యెవరు నైతికజీవనము సేయుదురో, వారల విషయరాగ మీశ్వరచింత కధీనమగుటచే జీవుని స్వధర్మ మచట వికృతిత్యాగమున కున్ముఖమైయుండును. † వైధభక్త జీవనమందు స్వధర్మము చాలినంత ప్రకాశముగలిగియుండును.‡ భావభక్త జీవనమందది పూర్ణప్రకాశము నొందును. వర్ణాశ్రమ ధర్మమునందును, వైధభక్త జీవనమందును గల యధికారవిభాగముల ననుసరించి తదధికారగతమగు నిష్ఠ

---

† అస్త్రియజ్ఞపతిర్నామ కేషాంచి దర్హసత్తమాః
ఇహాముత్రచ దృశ్యంతే జ్యోత్స్నావత్యః క్వచిద్భువః.

భా. 4.21.26.

‡ తమేవయూయం భజతాత్మవృత్తిభి
ర్మనోవచఃకాయగుణైస్స్వకర్మభిః
అమాయినఃకామదుఘాంఘ్రిపంకజం,
యథాధికారావసితార్థసిద్ధయః.

భా. 4.21.32.

తోఁగూడిన పరభక్తియే స్వధర్మమనుచు బద్ధజీవుల విషయమై చెప్పఁబడినది. అర్జునుని యుద్ధమును, ఉద్ధవుని వైరాగ్యరూపమగు వర్ణాశ్రమ కర్మత్యాగమును, నివిధమగు స్వధర్మమున కుదాహరణములు. సంక్షేపముగఁ జెప్పవలయునని బద్ధజీవులకుఁ ప్రీతియే స్వధర్మము. బద్ధజీవులకు భక్తియే ముఖ్య స్వధర్మము. వర్ణాశ్రమధర్మములును గౌణస్వధర్మములు. అవి భక్త్యధీనములుగ నాచరింపఁబడినపో నధికారభేదమును బట్టి స్వధర్మములగును. భక్తికి విపరీతముగ నాచరింపఁబడినపో నవి వైధధర్మములై పరిత్యాజ్యములగుచున్నవి. బద్ధుఁడై యున్నంతకాలము జీవుని స్వధర్మము శుద్ధము కాఁజాలదు. * బద్ధజీవుఁడు ప్రీతినందుచున్నాఁడన బహిర్ముఖభావమున స్వధర్మాలోచనము సేయుటకు సమర్థుఁడు కాఁడు. బద్ధుఁడైనంతమాత్రముననే స్వధర్మ విచారము దుర్లభముగుచున్నది. స్వధర్మము తెలసియుదే జీవుని చిత్స్వరూపమును, స్వధర్మస్వరూపముగు ప్రీతియుఁ క్రమముగ విశుద్ధలాభము నొందుచున్నవి.

—పంచవిధ ఫలానుభవము.—

ఫలానుభవము జీవుని శుద్ధజ్ఞానమునకు ప్రతిబంధకము. ఫలానుభవ మైదువిధములు. ఎట్లన,—

(1) వికర్మ ఫలానుభవము.
(2) అకర్మ ఫలానుభవము.
(3) కర్మ ఫలానుభవము.
(4) జ్ఞాన ఫలానుభవము.
(5) భక్తి ఫలానుభవము.

* ఇన్ద్రియైర్విషయాకృష్టై రాక్షిప్తం ధ్యాయతాం మనః
చేతనాం హరతే బుద్ధిః స్తంబస్తోయమివ హ్రదాత్
భ్రశ్యత్యనుస్మృతిశ్చిత్తం జ్ఞానభ్రంశః స్మృతిక్షయే
తద్రోధం కవయః ప్రాహు రాత్మాపహ్నవమాత్మనః

నీతిశూన్యజీవనము సర్వదా వికర్మమయము. పాపకర్మనే వికర్మ యందురు. ఇంద్రియ సుఖసంపాదనమే యాజీవనముయొక్క యేకమాత్ర తాత్పర్యము. ఆ జీవనమందుఁ బరలోకవిశ్వాసము శూన్యము. పీడ, అకాల మృత్యువు, అకాల బలవీర్యాదిక్షయము, మనోయాతనము, కొన్నిశాస్త్రము లందుఁ జెప్పినట్లు నరకాది గమనము, అయశము, అందఱకు నవిశ్వసనీయుఁడగుట,—ఇవియే యా జీవనమునకు ఫలములు. వీనిమూలమున నరజీవనము తీఱనికష్టములకు విషయమగుచున్నది. ఏమాత్రము బుద్ధియున్నను నిట్టి భయంకరములగు ఫలముల నెవ్వరును వాంఛింపరు.

వికర్మ.

నిరీశ్వర నైతికజీవనము, కల్పితనేశ్వర నైతికజీవనము సర్వదా యకర్మ మయములు. కర్తవ్యకర్మ చేయకపోవుటయే అకర్మ యనఁబడును. మానవజీవనమందుఁ గల కర్తవ్యకర్మల నన్నిఁటిలోఁ బరమేశ్వరుని మొదలఁ గృతజ్ఞతతో వానినుపాసించుటయు, వానికివందనాదు లర్పించుటయు, ముఖ్యకర్తవ్యములు. అట్టి యుపాసనాదులు లేనప్పుడు జీవన మితర విషయములయం దెంత నైతికముగ నున్నను నకర్మ మూలమున దూషితమగుచున్నది. నీతిమూలమున శరీరాదులు సురక్షితములుగ నున్నను మానవుని కెంతపర్యంత మీశ్వరవిశ్వాసము గలుగదో, అంతపర్యంత మతఁ డెవరికిని విశ్వాసపాత్రుఁడు కాఁడు. ఈశ్వరవిశ్వాస మేహృదయమందు లేకుండునో, ఆహృదయము సూర్యుఁడులేని జగత్తువలె భయానకమై యుండును. కొన్ని కొన్ని సమయములం దాహృదయమునందు నిండి

అకర్మ.

నాతః పరతరో లోకే పుంసః స్వార్థవ్యతిక్రమః
యదధ్యన్యస్య ప్రేయస్త్వమాత్మనః స్వవ్యతిక్రమాత్
అర్థేంద్రియార్థాభిధ్యానం సర్వార్థాపహ్నవో నృణామ్
భ్రంశితో జ్ఞానవిజ్ఞానా ద్యేనావిశతి ముఖ్యతామ్.

భా. 4.22.30 to 33.

యున్న ...గారము సాకారము చేసికొని మహాపాతకము లనెడి పశువులను గూర్లు కట్టుకొని నివసించును. నిరీశ్వరులగు వ్యక్తులు సిరిని బాలింపు మున్నను నరకమునే పొందుదురని శాస్త్రములుగూడఁ జెప్పుచున్నవి. ఇందలి సత్య మనుభవముమీఁదనే తెలియఁగలదు. కల్పిత నీశ్వరనాస్తిక జీవనము ధూర్తతా మూలమున సర్వదాశ్వగ్రామముల, పాప మయమును నగుచున్నది.

వర్ణాశ్రమాచారము గల పురుషులు.

ఎవరు వాస్తవముగ నీశ్వరవిశ్వాసముగలిగి నీతిఁ దప్పకుండ జీవనము చేయుచున్నారో* వారలే భారతదేశమందు వర్ణాశ్రమాచారములుగల పురుషులని చెప్పఁబడుచున్నారు.* ఇతర దేశములందు నివసించు నిట్టి లక్షణములుగల పురుషులు వర్ణాశ్రమములను గ్రహింపకపోయినను ఇట్టివి గ్రహించిన వారివలెనే జీవనము గడపుచుందురు. వ్యావహారిక దృష్టితోఁ జెప్పినచో విధి యనునది యుద్దేశికి సంబంధించిన మానవులనే దృష్టిపథమం దిడికొని సర్వదా విధింపఁబడుచున్నది. వెనుక నితర మానవులుగూడ నావిధియొక్క తాత్పర్యము ననుసరించియే తమ తమ కార్యముల నాచరింతురు. భారతవాసు లార్యశ్రేష్ఠులు. వర్ణాశ్రమ విధి వారలను గుఱించుకొని దిడికొనియే నిర్మింపఁబడినది. ఆవిధియొక్క తాత్పర్యము ననుసరించి యితర జాతులుగూడఁ దమ తమ సంసారములను నిర్వహించుచున్నారు. ఎట్టులనగా వారల జీవనమం దీశ్వరోపాసనము గూడ నితరకర్తవ్య కర్మలతోఁ గలిసియుండుటచే నది వికర్మమయముగాని, అకర్మమయముగాని కానేరదు; వారు చేయునవన్నియుఁ గర్మలే యగుచున్నవి. కర్మకే ప్రాధాన్యము చెప్పుచు దానినే సర్వోపరితత్త్వముగ నిర్ణయించుటచే వారలు చేయు కర్మను కర్మయనియే పిలువవలెనుగాని

* ఇతిమాం యస్స్వధర్మేణ భజన్నిత్య మనన్యభాక్
సర్వభూతేషు మద్భావో మద్భక్తిం విందతేఽచిరాత్.

భా. 11.18.44.

యుత్తరనామము దానికిడుట తగదు. తాముచేయు సమస్తకర్మలకును ఫలము లొసంగుట కీశ్వరుఁ డొకఁడుగలఁడు. వారల కీశ్వరుఁ డొకకర్మాంగ విశేషమే. వారలుచేయు కర్మలచే నీశ్వరుఁడు సంతుష్టుఁడయ్యెనేని స్వర్గ వాసాదిఫలములు వారలకొసంగును. వారల యీశ్వరుఁడు కర్మస్వతంత్రుఁడుకాఁడు. కావున నీశ్వరానుగత్యము వారి యనేకకర్మలలో నొక కర్మగనే యేర్పడుచున్నది. దానికి స్వర్గప్రాప్తియేఫలము. ఇతరకర్మల పరిమాణానుసారముగ స్వర్గాదిభోగముల ననుభవించి జీవుఁడు మఱలఁ గర్మక్షేత్రమునకువచ్చి కర్మచేయును.* కర్మయు, దత్ఫలమును నీరీతిగఁ జక్రాకారముగఁ బ్రాప్తించుచుండును. వారి యభిప్రాయము ననుసరించి కర్మను విడువవలెనను వాసనగూడ నొకపాపకార్యమగుటచే నీకర్మ చక్రమునుండి విడువడు మార్గమేలేదు. కొందఱి మతముప్రకారము కర్మక్షేత్రమందు జీవుఁ డొనరించు సకలకర్మలను విమర్శింపుటకొరకా నొకదినము† నిర్ణయింపఁ బడుచున్నది. మరణానంతరము జీవులందఱును దమ తమకర్మఫలములను బొందుటకొఱ కాదినముదనుకను వేచియుండవలసియుండును. సత్కర్మల నొనర్చినవారును, దమ తమగురువులను సర్వవిధముల ననుసరించువారును, చిరకాలము స్వర్గమునందు నివసింతురు. అట్లుకాక యెవరు తమయాచార్యుల యనుగ్రహమునకుఁ బాత్రులు కాకుండుదురో, లేక, యెవరు మంచికర్మలు సేయక నింద్యములగు కర్మలనొనర్చిరో, వారు చిరకాలము నరకమందు

* త్రైవిద్యామాం సోమపాః పూతపాపా
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే
తేపుణ్యమాసాద్య సురేంద్రలోక,
మశ్నంతిదివ్యాన్ దివిదేవభోగాన్॥
తేతంభుక్త్వాస్వర్గలోకం విశాలం క్షీణేపుణ్యే మర్త్యలోకం విశంతి
ఏవంత్రయీ ధర్మమనుప్రపన్నా, గతాగతం కామ కామాలభంతే॥

గీ. 9.20 & 21.

† Day of Judgment—Millennium.

వసింతురు. క్రైస్తవులు, మహమ్మదీయులును సేశ్వర నైతిక సంప్రదాయమున దృఢ విశ్వాసమును గలిగియుందురు. ఇటువంటి విశ్వాసముగలవారి జీవనమెట్లు ఉండును? సుస్థిరస్థితికి రావలెను. జీవునియొక్క యొకక్షుద్ర జీవితకాలము దనిఁజేసేమి యొనర్చినా దానిని గమనించు బుద్ధిహీనుల వ్యసనముల గదా! మీఁదట శాశ్వతముగా నరకగతుల మీశ్వరుఁడొసంగునఁట! దుష్ట కుటుంబమందు జన్మించుట చేఁగాని, దుష్టసహవాసము సేయుట చేఁగాని బాగో గులు తెలియని బాల్యమందే పాపబుద్ధిని గలిగి పాపకార్యముల నొనరిం తురో వారికిఁ జిరస్థాయి యగు నరకమనుభవింప వలయునఁట! వారికి మఱి పుణ్య కర్మలనుభవించ నవకాశమే లేదఁట! అటుగాక సద్వంశమందు జన్మించి బాల్యకాలమునందే పాపసంక్రాంతి కలిగినవారికిఁ జిరస్థాయి యగు స్వర్గఫలమఁట! అంగవికలత్వమున దరిద్రమియో యోగ్యతఁ గనఁబడి నాఁడని సృష్టిఫలవిహీనుఁ బడుచున్నచో! పరమేశ్వరుని యాలోచన శీఘ్ర తిగనున్నచో దుర్వ్యాపారము జీవునికి యుక్తమేమి చెప్పవలెను? ఈమతస్థు లనుఁగల యీశ్వర సంబంధము ననుభవము మిగులఁ గుంఠితము. వారలభి లషించు కర్మఫలము లత్యంతనుద్యములును, యోగ్యతా శూన్యములును.

సంక్షేపముగఁ జెప్పవలయునన సేశ్వర నైతిక జీవనము కర్మమయము కాని యకర్మ వికర్మలుకావు. ఈజీవనమునను సంబంధించిన కర్మను మూఁడు భాగములుకలవు. ఎట్లన, —

(1) నిత్యకర్మ—సంధ్యావందనాదికము.
(2) నైమిత్తికకర్మ—శ్రాద్ధాదికము.
(3) కామ్యకర్మ—పుత్రేష్టి యాగాదికము.

సేశ్వరనైతిక జీవనమందు (i) నీచప్రకృతి జనిత సేశ్వర నైతికజీవన మనియు, (ii) ఉచ్చప్రకృతిజనిత సేశ్వరనైతిక జీవనమనియు రెండవాంతర విభాగములుగలవు. నీచప్రకృతి సేశ్వరనైతికులకు నిత్యనైమిత్తిక కర్మల యందుఁగంటెఁ గామ్యకర్మలయందు విశేషాసక్తియుండును. ఉచ్చప్రకృతి సేశ్వరనైతికులు కామ్యకర్మలు మాత్రమేయొనర్పరు. నిత్య నైమిత్తికకర్మలు

గూడఁ గొందఱు నిష్కామరూపముగను, గొందఱు బ్రహ్మార్పణపూర్వకముగను, గొందఱు భగవదర్పణపూర్వకముగను జేయుచుందురు.* వీరిలో నిష్కామకర్ములుమాత్రమే కేవల కర్మపరులు. బ్రహ్మార్పణ పరాయణులు సేయుకర్మ జ్ఞానసీమాపరిచయ ప్రాప్తినొందును. భగవదర్పణ పరాయణులకర్మ భక్తిసీమాపరిచయము నొందును. భక్తిసీమాపరిచితిగలకర్మ భక్తియే యగుటచే దానిని గౌణీభక్తియందురు.† వైధభక్తు లిట్టి కర్మలాచరింపుచునే తమజీవయాత్ర గడపుదురు. ఇతరములగు సమస్తకర్మలఫలములు సమంగళజనకములే యగుచున్నవి. ఫలితార్థముగఁ దెలియఁదగిన దేమన, కర్మఫలములు సమ్మఁదగినవి కావు. శరీర యాత్రకొఱకుఁ గర్మయవశ్యముగ నాచరణీయమే కాని బద్ధజీవుఁ డాకర్మఫలమును గ్రహించువిషయమం దత్యంతము మెలఁకువ గలిగియుండవలెను.

జ్ఞానఫలానుభవము విచారింపకపూర్వ మొకమాట చెప్పవలసియున్నది. శుద్ధజ్ఞానమునకు ఫలము ప్రేమయగుటచే నాజ్ఞానఫలవిచార మిచటఁ జేయఁబడదు. ఇంద్రియార్థజ్ఞానము, నైతికజ్ఞానము, ఈశ్వరజ్ఞానము, బ్రహ్మజ్ఞానమునను నీనాలుగువిధములగు జ్ఞానములచేఁగలుగు ఫలము మాత్ర మిచట విచారింపఁబడును. వీనిలో నింద్రియార్థజ్ఞాన నైతికజ్ఞానములకు సంబంధించిన విచార మింతకుఁబూర్వము చాలినంతఁ జేయఁబడుటచే నిచట నీశ్వరజ్ఞాన బ్రహ్మజ్ఞానముల ఫలముమాత్ర మొకింత వివేచింపఁబడును.

---

* బ్రహ్మణ్యాధాయకర్మాణి సంగంత్యక్త్వా కరోతియః
లిప్యతేనసపాపేన పద్మపత్రమివాంభసా.

గీ. 5-10.

† నైవకించిత్కరోమీతి యుక్తోమన్యేత తత్త్వవిత్
పశ్యఞ్శృణ్వన్ స్పృశఞ్జిఘ్రన్నశ్నన్గచ్ఛన్ స్వపన్ శ్వసన్
ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్నిమిషన్నపి
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతిధారయన్. గీ. 5-8 & 9.

ఈశ్వరజ్ఞానము చేతనే కర్మయొక్క కర్తృత్వము నిరూపింపఁబడుచున్నదని యింతవఱకే చెప్పఁబడినది. కర్మకు రెండువిధములగు ప్రవృత్తిగలదు.

కర్మయొక్క ద్వివిధ ప్రవృత్తి.

ఫలముకొఱకుఁగాక, జీవుఁడు దానిని భోగించునట్లు చేసి, కర్మ్యలను ననుసరించి నానా త్రికారణముగ నతనిని జనకధీనుఁడగు నట్లాచర్చి, యతనిచే మరలఁ కర్మ చేయించు ప్రవృత్తియొకటి. ఈశ్వరతోషణమునకు జీవునికి శాంతిగలిగించు ప్రవృత్తి యింకొకటి. ప్రథమ ప్రవృత్తి యింతవఱకుయాధ్యాయమే విచారింపఁబడినది. ద్వితీయ ప్రవృత్తిక్రమమున నీశ్వరజ్ఞాన జనితమగు కర్మ జీవుని కుత్కృష్టలాభము క్రమముగఁ గలిగింపఁ జాలును గాని యుల్లాసమ్ములకుఁ దుదను దానికి సమర్థత లేకపోవును. అష్టాంగయోగశాస్త్రమందలి యీశ్వర ప్రణిధానము చేఁ జిత్తము వశీభూతముగుచుండ నందుఁ జెప్పఁబడిన యామయోగ్యులు, "నేను కుదుఱ కైవల్యమొందఁగలేను" యనుచు వైరాగ్యులకై వాక్యములు చెప్పవచ్చును.* కాని యాకైవల్యముయొక్క యాకారమునుదాదిస్తే పరిణామముకు మిథ్యయని స్పష్టముగ బోధపడును. పాతంజలయోగశాస్త్రమం దీశ్వరుఁడు క్లేశము, కర్మము, విపాకము, ఆశయము ననువానిచే పరామృష్టుఁడుగాని పురుషవిశేషుఁడని మొట్టమొదటనే చెప్పఁబడినది. అయీశ్వరుఁడు లేకుండు. జీవుఁడు కూడ యోగపరిపక్వముగలిగి కైవల్యలాభము నొందును. పరిమే కాని యట్లు కైవల్యలాభమునొందిన జీవుల కీశ్వరుతో నొకరి కొకటి సంబంధము గలిగి యుండును? అంతేకాక నేను తెలిసికొనిన యీ యీశ్వరుఁడు 'నాకేఁ నేను

* యమాదిభిర్యోగపథైః కామలోభహతో ముహుః
ముకుందసేవయా యద్వత్ తథాత్మాద్ధా న శామ్యతి.

భా. 1.7.36.

విద్యాతపఃప్రాణనిరోధమైత్రీ తీర్థాభిషేకవ్రతదానజప్యైః
నాత్యంతశుద్ధిం లభతేఽన్తరాత్మా, యథా హృదిస్థే భగవత్యనంతే.

భా. 12.3.48.

రయొనర్చును? వీనికుత్తరము యోగశాస్త్రమందు లేదు. కనుక వీనిని బట్టి నేనేమి తెలిసికొనవలెను? ఈశ్వరుఁడు కల్పిత పురుష విశేషుఁడనియే కదా నేను తెలిసికొనవలసినది? సాధనకాలమందే వానివలని ప్రయోజనము కాని తరువాత వానిదర్శనము మనకు లభింపదు. ఇపుడు కైవల్యలాభము నొందిన జీవులనేకులగుచుండ నదియెట్లు కేవలత్వమనఁబడును? పోనీ, ఈశ్వరుఁడొక యవస్థావిశేషమనియు, నాయవస్థయందు సమస్త జీవులును లయమగుదురనియుఁ జెప్పినచో నీశ్వర సాయుజ్యవాదము సిద్ధించుచున్నది. అయినఁ దప్పేమన్నచో నీ యీశ్వర సాయుజ్యమతమునకును, నద్వైతమతమునకును నామమాత్రభేదము తప్ప రెండు నొక్కటియే యగుచున్నవి. ఒక్కటే మతము రెండు నామములతోఁ బ్రచారము కావలసిన యవసరమే మున్నది? యోగశాస్త్రమునందలి ఫల విభూతు లనిత్యములగుటచే నెట్ల గ్రాహ్యములగుచున్నవో, అట్లే తచ్ఛాస్త్ర చరమఫలమగు కైవల్యము గూడ

కైవల్యము.

భక్తి విరుద్ధవాదమనుచు నెఱిఁగి దానిని గ్రహింపకుండుటయే కర్తవ్యము. యోగ ప్రతిజ్ఞలు వినుటకు బాగుగ నుండునుగాని ఫలవిషయమై యవి యతి తుచ్ఛములు. ఈశ్వర జ్ఞానఫలములని చెప్పుచు ననేక శాస్త్రములు సాలోక్య సార్ష్టి సామీప్యములను ముక్తిత్రయమును వచించెను. కాని యవి మూఁడును వాస్తవికఫలములు గావు. ఏమన నీమూఁడిఁటి మూలమున భగవత్సేవయే తుదకుఁ జేయఁబడుచున్నది. ఈ ముక్తులన్నియును భగవత్సేవకు ద్వారములవంటివని కొన్ని శాస్త్రములయందు వ్రాయఁబడినది. ఈశ్వర జ్ఞానముచేఁ గృష్ణభక్తి కెపుడు పుష్టిలాభము గలుగునో, అపుడా యీశ్వర జ్ఞానస్వరూపము శుద్ధజ్ఞానస్వరూపముగ శీఘ్రముగఁ బరిణామమునొందును. ఇట్లగుటచే నీశ్వరజ్ఞానము చరితార్థత నొందును.

ఈశ్వరజ్ఞానము

విపథగామియైనచో బ్రహ్మజ్ఞానముగఁ బరిణమించునని యింతకుముందే చెప్పఁబడినది. బ్రహ్మ

బ్రహ్మజ్ఞానము.

జ్ఞానఫలమగు సాయుజ్యమను నిర్వాణ ముక్తి నితాంత హేయము. నిర్విశేషతత్త్వమనుచు నొక

బ్రహ్మ యేర్పాటు చేయఁబడియే యుండెను. నిర్విశేష బ్రహ్మయని చెప్పి నపుడు సర్వప్రకారములను నస్తిత్వమునకును విపరీతముగు తత్త్వ మెయ్యదియో అదియే యని తెలియవలెను. అస్తిత్వమునకు విపరీతముగు తత్త్వమునకు సహజముగు పేరు నాస్తిత్వము. నిర్వాణశబ్దము కూడ నాస్తిత్వముసే చెప్పుచున్నది. బ్రహ్మ సాయుజ్యమనుటచే నిర్వాణము, లేక, నాస్తిత్వము నిర్దిష్టమగుచున్నది.

నిర్వాణము.

జీవుఁడు బ్రహ్మసాయుజ్యలాభము బొందెనని చెప్పుటచే నేమయ్యెను? జీవుఁడు సర్వనాశనమయ్యెను. ఇందువలన వచ్చిన లాభమేమి? ఇట్టి ఫలప్రాప్తికొఱకు ప్రయత్నమైనను జేయు టుచితముగునా? భగవంతునియొద్ద మహోపభోగ మొసఁగ్గిన కంసుఁడు, శిశుపాలుఁడు మున్నగు వారు పొందిన ఫలము నేము బొందవలెననుచు శిష్టజను లెవరైన వాంఛింతురా? కావున జ్ఞానఫల మతి తుచ్ఛము. ముక్తియే జ్ఞానమని చెప్పువారు కూడ జ్ఞానఫల మతి నిరుపయోగమనియే యొప్పుకొనవలెను. జడజగత్తును విడిచి బయటికిఁ బోవుటకు ముక్తికి సామర్థ్యము లేదని యింతకుముందే చెప్పి యున్నాను. అట్లు పోవుటకొఱకై ప్రయత్నించినచో సవిలక్షణవృత్తినే యవలంబించును గావునఁ దన్మూలమునఁ బ్రకృత్యతీత తత్త్వవిచారము ఫలదాయకము కాఁజాలదు. ముక్తికార్యము సాగనప్పుడు నాస్తికత బయలుదేలుట ప్రాయికముగఁ గనుచున్నాము. తన కధికారములేని విషయములందుఁ బ్రవేశించి ముక్తి చర్యాప్రభావము చూపుటచే సందేహవాదము, నాస్తికవాదము, జడవాదము, నిర్వాణవాదము మున్నగు సమస్తవాదములును బయలుదేఱినవి. కావున జ్ఞానఫలము జీవుని కన్నివిధములచేతను అమంగళప్రదమే యగుచున్నది.

జ్ఞానఫల మమంగళ జనకము.

భక్తిఫలానుభవమే కడపటి విషయము. భక్తి జీవుని స్వధర్మమని పూర్వమే చెప్పఁబడినది. స్వధర్మోన్నతియు, స్వాశ్రయోన్నతియు, విషయసద్భావస్థితియు, స్వధర్మమునకు ఫలములు. స్వర్గము, ముక్తి, జడశరీరో

న్నతి, మన ఉన్నతి, బద్ధాత్మ వికారోన్నతి, సమాజోన్నతి మున్నగువానికి సంబంధించునవెవ్వియు భక్తికి ముఖ్యఫలములు గావు. భక్తి యహైతుకియు, జీవుని స్వాభావిక ప్రవృత్తియు.* భక్తియున్నతిలాభము నొందనేని ప్రేమ రూపము వహించును. ఇదే భక్తికార్యము. జడబద్ధుఁడగు జీవునికిఁ దదవస్థ నతిశీఘ్రముగఁ దొలఁగించి స్వస్వరూప మొందఁజేసి భగవత్సేవయందతనిని సుయోగ్యముగ నియమించును. ఇదియే దాని కార్యము. సంక్షేపముగఁ జెప్ప వలయుననిన భక్తికి భక్తియే ఫలముగాని వేఱొండు ఫలములేదు. భుక్తి ముక్తులయెడల నాసక్తిగలచోట భక్తి పూర్తిగ మఱుఁగుపడును. కర్మ జ్ఞానములు భక్తి నాశ్రయించి తా మిడఁగల ఫలముల నొసంగును. కాని భక్తి స్వతంత్ర యగుటచే సమస్తఫలములను దాను స్వయముగ నీఁగలిగియు న్నను స్వధర్మోన్నతికంటె వేఱగు నెట్టిఫలము నది యనుగ్రహింపదు.

విరోధానుభవము శుద్ధజ్ఞానమందలి పంచమమును, గడపటిదియు నగు ప్రకరణము. విరోధానుభవము నాలుగు విధములు. ఎట్లన,—

—చతుర్విధ విరోధానుభవము.—

(1) పరేశ స్వరూప విరోధానుభవము.

(2) స్వస్వరూప విరోధానుభవము.

---

* దేవానాం గుణలింగానా మానుశ్రవికకర్మణాం।
సత్త్వ ఏవైకమనసో వృత్తిః స్వాభావికీ తు యా॥
అనిమిత్తా భాగవతీ భక్తి స్సిద్ధేర్గరీయసీ।

భా. 3.25.32.

మద్గుణశ్రుతిమాత్రేణ మయి సర్వగుహాశయే।
మనోగతి రవిచ్ఛిన్నా యథా గంగాంభసోంబుధౌ।
లక్షణం భక్తియోగస్య నిర్గుణస్య హ్యుదాహృతం।
అహైతుక్యవ్యవహితా యా భక్తిః పురుషోత్తమే॥

భా. 3.29.11 & 12.

(3) స్వధర్మ స్వరూప విరోధానుభవము.

(4) భగవత్స్వరూప విరోధానుభవము.

పరమేశ్వరుని రూపగుణలీల లేక్రితమైనప్పుడే వాని స్వరూప మేర్పడుచున్నది. అతఁడు నిరాకారుఁడని చెప్పినచో వాని సచ్చిదానంద రూపమునకు విపరీత బాధ కలుగుచున్నది. జడరూప మతనికి లేదని చెప్పినంతమాత్రమున నతఁడు నిరాకారుఁడు కాఁజాలఁడు. వానిగుణము లచింత్యములు. అతఁడు కేవల సర్వవ్యాపి యని చెప్పినప్పుడు క్షుద్ర గుణ విశిష్టునిగనే మనము భావించుచున్నాము. మధ్యమాకారుఁడయ్యును యుగపత్సర్వమున నతఁడు సర్వత్ర పూర్ణరూపమున నిండియుండును. ఇది యతని యలౌకికమును, అచింత్యమును నగు సామర్థ్యము.* అతఁడు నిర్విశేషుఁడని చెప్పినప్పు డొకరి— నిర్విశేషగుణమే యతని యందారోపించి యతనికి క్షుద్రత కల్పించుచున్నాము. అతఁడు సవిశేషుఁడుగను, నిర్విశేషుఁడుగను, నేక కాలమునందే యున్నాఁడని చెప్పినప్పు డతని [illegible]చింత్యగుణ పరిచయము లభించుచున్నది. ఈశ్వరుఁడు సమస్త జీవులను మాతృగర్భమందు

* అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయః।
పరంభావమజానంతో మమావ్యయ మనుత్తమమ్॥
నాహంప్రకాశః సర్వస్య యోగమాయా సమావృతః।
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్॥

గీ. 7.24 & 25.

యేషాంత్వంతగతంపాపం జనానాం పుణ్యకర్మణాం।
తే ద్వంద్వమోహనిర్ముక్తా భజంతే మాం దృఢవ్రతాః॥

గీ. 7.28.

న చాంతర్న బహిర్యస్య న పూర్వం నాపి చాపరం।
పూర్వాపరం బహిశ్చాంతర్జగతో యో జగచ్చ యః॥

భా. 10.9.13.

సృష్టించి, తనచే నిర్మింపఁబడిన సుఖాలయమగు జగత్తునందలి సర్వప్రకారములగు సుఖములను నున్నతిలాభము కలిగించుటకు వారలను నియమించెననియు, నీశ్వరునకుఁ బ్రియమగు నాకార్యమును లెస్సగ నొనర్చువారికి సుఖప్రదాన మొసంగుచుండు ననియు, నిట్టియూహలుగలిగియే యీశ్వరుఁడు జీవజగత్తును సృష్టించెననియు, జెప్పితిమేని నీశ్వరుని యచింత్యలీల కివి విరోధవాక్యము లగుచున్నవి. సిద్ధ సంకల్పుఁడును, సర్వశక్తిమంతుఁడును నగు పురుషుఁ డిచ్ఛగించినచో నీ జగత్తింతకంటె వేయిమడుంగు లున్నతిలాభము నొంది యెట్టికొఱఁతలును లేనిది కాఁగలదని నపు డీశ్వరుని యిచ్ఛామాత్రమే యీ జగత్తునకుఁ దద్రూప సుఖసంపన్నత నొడఁగూర్పఁ గలిగియుండునుగదా? ఈశ్వరుఁడు తాను జేయఁగలిగినదంతయుఁ జేసి మిగిలిన కార్యము జీవులకు విడిచిపెట్టెనని యెవ్వరైన భావించినచో నట్టివారలీశ్వరుని పని నేర్పులేని యగసాలెవానిగను, కమ్మరివానిగను, వడ్లవానిగను, బరిగణింపుచు వానికి క్షుద్రత గలిగించుచున్నారు. ఇట్టి యశుద్ధములును, నకించిత్కరములును నగు సిద్ధాంతముల మూలమున ననేకములగు ననార్యజుష్టమతములు జగత్తునందుఁ బ్రచారము నొందుచున్నవి. స్వరూపవిచారము ననుసరించి భగవంతుఁ డేకతత్త్వమేయైనను దన్ను దర్శించు జీవుల యధికారము ననుసరించి యుదయభేదముల నొందుచుండును. ఆభేదములయందలి దృష్టిచే భగవంతుని యేకతత్త్వమును గ్రహింపకుండుటయే పరేశ స్వరూప విరోధకార్యము. *

పరేశ స్వరూప విరోధకార్యము.

భగవంతుఁడు ఛాయాసహితుఁడు కానన్నను భక్తియోగముతో నకు శ్రీమూర్తియందుఁ బ్రతిఫలించుచున్నాఁడు. ఇది భగవంతుని యచింత్యశక్తి

* నతేఽభవస్యేశ భవస్య కారణం వినావినోదం బత తర్కయామహే।
భవోనిరోధః స్థితిరప్యవిద్యయా కృతా యతస్త్వయ్యభవాశ్రయాత్మని॥
భా. 10.2.41.

కార్యము. భక్తజనమం దట్టి ప్రతిభాతి శ్రీమూర్తి సేవన మొనరించుట మిక్కిలి యుచితమగు కార్యము. అట్టి శ్రీమూర్తి నవలఁ ద్రోఁచి బ్రహ్మ నిరాకారుఁడనియు, వానికి స్వరూపవిగ్రహము లేదనియుఁ జెప్పుచు సా నిరాకారతత్త్వమును బొందుటకొఱకు మిథ్యాకృతిని నిర్మించి దాని నుపాసించువారు కేవల పౌత్తలికులు (విగ్రహారాధకులు). వారి యుపాసనాఫలమును నట్టిదే యగుచున్నది. ఇట్టి యుపాసకులలోఁ గొందఱు పండితాభిమానులట్టి పౌత్తలికతను బరిత్యజించి ప్రణవము ధనువనియు, నాత్మ శరమనియు, బ్రహ్మ దానికి లక్ష్యమనియుఁ జెప్పుచు నధ్యాత్మ యోగసాధనమందుఁ బ్రవృత్తులగుచున్నారు. పౌత్తలికులు కనులు విప్పి చూచునపుడు వారలకుఁ గనఁబడునది మట్టితోఁగాని, రాయితోఁగాని చేయఁబడిన ప్రతిమూర్తియనియు, వారలు కనులు మూసినపుడా ప్రతిమూర్తికిఁ బ్రతిమూర్తినే తమహృదయములలోపలఁ గనుచు, తమ ప్రేమసంతతియు దానియందే నిలుపుదురనియు, నందువలన వాస్తవముగ నెట్టి లాభమును గలుగదనియు, నా పండితులు యుక్తిగఁ జెప్పుదురు. వారు చెప్పిన దొకవిధముగ వాస్తవమే కాని వారు కూడ నటువంటి కార్యమునందే ప్రవృత్తులగుచున్నారు. పరమేశ్వరుని యాకారము నెఱుఁగనివారు పరమేశ్వరుని రూపమనుచు నొక యాకృతిని నిర్మించిరని వారలవశ్యముగఁ బౌత్తలికులే. ఇందుల కుదాహరణము:— నేను సనాతనవర్తి నెన్నఁడును జూడకున్నను వానిమూర్తి నొకదానినిఁ గల్పించినచో నది యెన్నఁడును సరిగా నుండదు. అట్టి మూర్తియందుఁ బ్రేమను నిలిపినచో నది సనాతనునిఁ జేరునా యనునది పెద్ద సందేహమే. కాని సనాతనుని నెఱిఁగినవాఁడు వాని ప్రతిచ్ఛాయ (Photograph) నొకదానిని సంపాదించి దానిఁ దన కనులతోఁ జూచిన పైని కనులుమూసికొనినచో వాస్తవ సనాతనుఁడే హృదయమందు వానికిఁ గోచరించును. ప్రతిచ్ఛాయ సత్యభావమునే కలిగించునుగాని పౌత్తలికత యనిపించుకొనదు. మీఁదు మిక్కిలి యీ ప్రతిచ్ఛాయను యథార్థస్మారక చిహ్నముగ వైజ్ఞానికులు గూడ నంగీకరించిరి. “ ప్రణవము ధనుస్స ”

మున్నగు ప్రక్రియలుగల యధ్యాత్మయోగము సాధకులయొక్క కేవల ప్రాథమిక వ్యాపారముమాత్రమే. * ఆమాత్రముచేత సాధకుని హృదయము చరితార్థత నొందదు. భగవత్స్వరూప దర్శనమగుసంతవఱకు నిట్టి కొన్ని ప్రాథమిక క్రియ లా యా యధికారుల కవశ్యకర్తవ్యములే. కాని భగవత్స్వరూప దర్శన ప్రాప్తిగలవార లనుక్షణమును దమ హృదయములందు భగవద్ధ్యానము సేయుచునే యుందురు. మఱియు నీప్రాకృత ప్రపంచమునందు భగవదనుశీలనము వ్యాప్తిం జెందుటకై తదనురూపమగు శ్రీవిగ్రహమును గూడఁ బ్రకాశింపఁజేయుదురు. ఆ శ్రీ విగ్రహము తన్ను దర్శించువారలకు నుద్దీపకత్వమగుచున్నది. యాథార్థ్యసాధకమగుచు నది వారలకు పరమార్థలాభము కలిగించును. స్వరూపదర్శనమం దధికారము గలవారలకు మిథ్యాకల్పితమూర్తు లనర్థములు కలిగించునట్లే స్వరూపాభావ రూపాసక్తులగు బ్రహ్మోపాసకులకుఁగూడ నట్టి యనర్థములే వాటిల్లును. ఇట్టి క్షుద్రప్రక్రియ లన్నియు వస్తులాభప్రాప్తికిఁ బూర్వముననే యాచరితము లగుచున్నవి. సామాన్యభావయుం దివియన్నియు వస్తువుకొఱకుఁ జీఁకటిలోఁ దడవులాడుటలు వంటివి. ఇవన్నియు భగవత్స్వరూపమునకు విరోధములగుటచే సర్వవిధములచేతను బరిత్యాజ్యము లగుచున్నవి.

---

* త్వం భక్తియోగ పరిభావిత హృత్సరోజ
ఆస్సేశ్రుతేక్షితపథో ననునాథ పుంసామ్ ।
యద్యద్ధియాత ఉరుగాయ విభావయంతి
తత్తద్వపుః ప్రణయసే సదనుగ్రహాయ॥

భా. 3.9.11.

విదితోఽసి భవాన్ సాక్షాత్పురుషః ప్రకృతేఃపరః।
కేవలానుభవానంద స్వరూపస్సర్వబుద్ధిదృక్॥

భా. 10.3.13.

కలియుగమునందు మానవులు పరమేశ్వరుని స్వరూపజ్ఞానమును పొంద లేక భక్తిలోపమునందు శ్రీ విగ్రహారాధనము పౌత్తలికత యని చెప్పుచు నిందా వాక్యములు పలుకుచుందురు. ముసల్మానులు యావత్పూర్ణమతమును, క్రైస్తవుల సామదిగ నాగరము, వీని రెండిటి ననుసరించు బ్రహ్మసమాజము భారతవాసుల యొక్క పవిత్రమగు మతసంప్రదాయమును దూషిత మొనరించుటచే నవీన సంప్రదాయము వారికి శ్రీవిగ్రహసేవయందు నశ్రద్ధ యుదయించెను. ముఖ్యముగ కొందరు సూటిగ ఖండించుచుండగా శ్రీవిగ్రహములను నిందించుచుండుట పూర్వపరంపరాగత విగ్రహసేవా తత్త్వమును గూర్చి విచారించకయే. శ్రీమద్భాగవతమున శుకుఁడు స్పష్టముగఁ జెప్పఁబడిన విధానమును సమర్థించినదే. శ్రీవిగ్రహసేవ నంగీకరింపని సంప్రదాయము మిక్కిలి నవీనమైన సంప్రదాయము అయియున్నది. భక్తిమార్గమునందు శ్రీవిగ్రహసేవవంటి శ్రేష్ఠమగు భగవత్సేవాయుక్తము లేదు. కావున విగ్రహ (నిందు) కులు విచారణాశక్తి లేక దీని నాశించుట విచారణచేయు అసమర్థతము.

శ్రీవిగ్రహసేవకును, భాక్తికునకును, గల భేదము.

శ్రీవిగ్రహసేవకును, భాక్తికునకును మహత్తరమగు భేదముగలదు. పరమేశ్వరుని సత్యస్వరూపము నవలంబించియే శ్రీవిగ్రహము సేవింపఁబడుచున్నది. దివ్యమగు నేత్రములతో పరమేశ్వరుని స్వరూపము చూడఁబడుచున్నది. వ్యాసుఁడు, నారదుఁడు మున్నగు విద్వజ్జనులును, సాధారణముగ నిరుపాధిక భక్తజనులందఱును పరానందసమాధి సమయమునందు సచ్చిదానంద స్వరూపుఁడగు భగవంతుని నిత్యరూపమును దర్శించుచుందురు. మనస్సుచే వారు రూపము ననుదినమును ధ్యానించుచుందురు. ప్రాకృతప్రపంచమందు ఆ నిత్యరూపమునకుఁ బ్రతిచ్ఛాయాస్వరూపమునను శ్రీవిగ్రహమును కన్నులపండువుగ దర్శించుచుందురు. ఇట్టి శ్రీవిగ్రహము కల్పితమును, జీవనిర్మితమును నగు వస్తువెన్నఁ

డును గాదు. భక్తిహీనునకు భగవత్స్వరూపప్రాప్తి గలుగదుగాని భక్తుని చెంగట నానిత్య చిన్మయమూర్తి యర్చావతారుఁడై వెలుఁగొందుచుండును. శ్రీవిగ్రహము భగవత్స్వరూపముయొక్క సాక్షాన్నిదర్శనమే యగునుగాని స్వరూపేతరవస్తువు కాఁజాలదు. పరోక్షములగు తత్త్వములయొక్క స్థూల ప్రతిమూర్తులన్నియును శిల్పవిజ్ఞానమం దెట్లు లక్షితములగుచున్నవో, అట్లే శ్రీవిగ్రహములుకూడ జడనేత్రముతోఁ జూడఁబడనట్టి భగవత్స్వరూపమునకుఁ బ్రతిమూర్తు లగుచున్నవి. భక్తజనుల నిమిత్తమేర్పడిన భగవత్స్వరూప ప్రతిమూర్తుల వాస్తవత్వమును వానిచేఁగలుగు విశుద్ధభక్తి వృద్ధిరూపమగు ఫలముచేతనే భక్తులనుక్షణమును బరీక్షించుచుందురు. విద్యుత్పదార్థమునకు విద్యుత్యంత్రముతోఁగల సహజసంబంధము విద్యుత్ఫల కోత్పత్తిరూపమగు ఫలముచేతనే తెలియఁబడుచున్నది. కాని యీవిషయమం దనుభవము లేని వారు విద్యుత్యంత్రమును జూచుటచే నేమి గ్రహింపఁగలరు? అట్లే తమ హృదయములందు భక్తిలేనివారు శ్రీవిగ్రహములను బుత్తళికలనక మఱి యేమందురు? భక్తి సిద్ధాంత ప్రకారము శ్రీవిగ్రహసేవకులు పౌత్తళికులు కారు. పౌత్తళికుల నెవరో యిచటఁ గొంచెము విచారముసేయుదముగాక. భగవత్స్వరూపముతో సంబంధము లేని వస్తువు నుపాసించువారు పౌత్తళికులు. వార అయిదువిధములు. ఎట్లన,—

శ్రీవిగ్రహసేవకుఁడు పౌత్తళికుఁడు కాఁడు.

—పంచవిధ పౌత్తళికులు.—

(1) వస్తుజ్ఞానములేక జడమునే యీశ్వరునిగ భావించి పూజించువారు.*

---

* యస్యాత్మబుద్ధిః కుణపే త్రిధాతుకే, స్వధీః కళత్రాదిషు భౌమఇజ్యధీః
యత్తీర్థబుద్ధి స్సలిలే న కర్హిచిజ్జనేష్వభిజ్ఞేషు సఏవగోఖరః.

భా. 10-84-13

(2) సనకుండుఁ దుష్ప్రజ్ఞానముగలిగి జనవిపరీత భావముచే యీశ్వరుఁడేమునుఁ బూజించుచున్నారు. *

(3) ఈశ్వరుండు స్వగుణ-పరిపూర్ణుండనియు స్థిరమైంది స్వరూప స్థితిని చింతించి విచారించుచు దానినిఁ బొందుట కష్ట మనుటచే సుఖాసనా సౌలభ్యముగానున్న శిష్యునికి జనా దాంతము గల్పించుచున్నారు. †

(4) చిత్తవృత్తి శుద్ధమగుటచేఁ గాని, ఉపస్థితి లాభమొందుటచేఁ గాని యీశ్వరుని నామనునిఁ గల్పించి యాకల్పిత మూర్తినిఁ బూజించుచున్నారు. ‡

(5) జీవుని యీశ్వరునిగాఁ బూజించుచున్నారు.

---

* తస్యారవింద నయనస్య పదారవింద
కింజల్క మిశ్ర తులసీ మకరంద వాయుః
అంతర్గతః స్వవివరేణ చకార తేషాం
సంక్షోభ మక్షర జుషామపి చిత్త తన్వోః.

భా. 3.15.43.

† ప్రాదుశ్చకర్థ యదిదం పురుహూత రూపం
తేనేశ నిర్వృతి మవాపురలం దృశో నః
తస్మా ఇదం భగవతే నమ ఇద్విధేమ
యోఽనాత్మనాం దురుదయో భగవాన్ ప్రతీతః

భా. 3.15.50.

‡ కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యంతేఽన్యదేవతాః
తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా.
అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసాం
దేవాన్ దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి.

గీ. 7-20 & 23.

కాంతి మంతములగు వస్తువుల నీశ్వర భావముతోఁ బూజించుట పౌత్తళికత.

అసభ్యులగు వన్యజాతులును, అగ్నినిఁ బూజించువారును, జోవ్ (Jove), శాటర్న్ (Saturn) ప్రభృతి గ్రహములను బూజించునట్టి గ్రీసుదేశపు మానవులును, ప్రథమశ్రేణికి సంబంధించిన పౌత్తళికులు. ఈశ్వర స్వరూపజ్ఞాన ముదయింపక పూర్వము గూడ నీశ్వర విశ్వాసము సహజముగ నుండుటవలనఁ గాంతిమంతములగు వస్తువుల నీశ్వరభావముతోఁ బూజించుటయే యీశ్రేణికి సంబంధించిన పౌత్తళికత. కానివారల యధికారమునుబట్టి యీవిధమగు పౌత్తళికత నిందనీయముగాదు.

నిర్విశేష వాది పౌత్తళికుఁడు.

జడజ్ఞానవిచారము తీవ్రముగ నొనర్చి సమస్త జడగుణములకును విపరీతమగు నిర్విశేష భావమే యీశ్వరుఁడనుచు యుక్తిచే స్థిరపఱచినపుడు రెండవశ్రేణికి సంబంధించిన పౌత్తళికత కలుగుచున్నది. నిరాకారవాదులే యీశ్రేణికి సంబంధించిన పౌత్తళికులు. నిర్విశేషభావమెపుడైన నీశ్వరస్వరూపముగాని, యీశ్వర స్వరూపమునకు సంబంధించిన భావముకాని కాఁజాలదు. ఈశ్వరునికిఁగల యనంత విశేషములలో నిర్విశేషతనుగూడ నొకవిశేషముగఁ జెప్పినపు డది స్వరూపసంబంధమగు భావమగుచున్నది. ఈశ్వర స్వరూపము జడవిలక్షణమైనదే కాని జడవిపరీతము కాఁజాలదు.

పంచోపాసనము పౌత్తళికతయే.

నిర్వాణముక్తిఁ గోరుచు విష్ణు, శివ, ప్రకృతి, గణేశ, సూర్యులను సగుణమూర్తుల పూజనమందులకు సాధనోపాయముగఁ గల్పించువార లీశ్వరుని నిత్యస్వరూపము నెఱింగినవారు కారు. వారలు కల్పితమూర్తులను సేవించుటచే మూఁడవశ్రేణికి సంబంధించిన పౌత్తళికులుగ నెన్నఁబడుచున్నారు. నేఁటికాలపు "పంచోపాసన"

మూఁడవశ్రేణిలోని నాస్తికతయు. ఏదోనాఁటికైనను పాత్రమయి చివరకు దానికి తగినట్టి సుజ్ఞానావస్థ యొక్కను లభింపఁగలదో బోధపడదు.

కల్పితమూర్తి ధ్యానము నాస్తికతయే.

యోగులలో నొకరు కల్పిత విష్ణుమూర్తిధ్యానమే నాలుగవ శ్రేణికి సంబంధించిన నాస్తికత. అట్టిధ్యానముచే మంచి యోగ్యమైన లాభముండిన నుండవచ్చునేమో కాని భగవంతుని నిత్యస్వరూప సాక్షాత్కారమను నట్టి పరమలాభము మాత్రము కలుగ నేరదు.

జీవుఁడే ఈశ్వరుఁడనుట నాస్తికతయే.

జీవుఁడే ఈశ్వరుఁడని చెప్పి దానినే బోధించువారు అయిదవ శ్రేణికి సంబంధించిన నాస్తికులు. శ్రీమచ్ఛంకర ప్రభుని శిష్యప్రశిష్యులలో కొందఱిట్టి మహాపరాధము చేసిన నట్టి లేదు. పూజార్హులను జీవులనందఱను భగవద్విగ్రహంబులుగ భావించి పూజించినచో జీవునియం దీశ్వరభావ మారోపించుట యను మహాపరాధము సంభవింపనేరదు. శ్రీరామకృష్ణపరమహంసవారాది స్వామివారులను భజించుట నాస్తిక వ్యాపారము కాదను విషయము నాచే రచింపఁబడిన "శ్రీకృష్ణసంహిత" ను చదివిన వారికిఁ దెలియఁగలదు.

పైనఁ జెప్పిన యైదువిధములగు నాస్తికులును భగవత్స్వరూపమును నిందించుచుఁ దమలోఁ దమ్ముఁగూడ నొకరి నొకరు నిందించుకొను చున్నారు. ప్రథమశ్రేణి నాస్తికులు జడాకాశముయొక్క సర్వవ్యాప్తిత్వగుణ మీశ్వరుని ప్రధానగుణమని చెప్పి భగవత్స్వరూపమును నిందించుచుఁ గల్పితములును, పరిమితములును నగు సకలదేవతా స్వరూపములనుగూడ నిందించు చున్నారు. దీనికి ఫలితముగ సమసాధకుల సాపత్న్యభావమును, దమ్ము లమునఁ గలహములును ననివార్యము లగుచున్నవి. నాస్తికులు నాస్తికులనే నిందించుచున్నారు. భగవత్స్వరూపమును దాఁచిపెట్టి యుండుటచే నన్నాస్తికులగు భగవద్భక్తులను మాత్ర మెట్టి నాస్తికులయందును ద్వేషము కలుగదు. స్వరూపజ్ఞానము కలుగనంతవఱకును గల్పనకాక మఱేమి

సేయనగుననియు, గల్పన చేయఁగా జేయఁగా సాధుసంగ్రమమునఁ గల్పన హేయమను జ్ఞానము కలిగి స్వరూపజ్ఞాన ముదయించుననియు, మాత్రమే వారు భావింతురు. అప్పుడు మఱి వివాద ముండదు.

జీవుని స్వరూప విచారమునకు సంబంధించిన విరోధజ్ఞానము లెన్నెన్నికలవో వాని నన్నిఁటిని విమర్శించి నిరాకరించుట యుక్తము. ఒకమతమువారు చిదానంద స్వరూపుఁడగు జీవుని జడమధ్యమందుఁజేర్చి, యనేక జడభావనలు వాని కారోపింతురు. జడదేహాగతుఁడగు జీవుఁడు తన యుపాధికారణముచే శుద్ధజీవునికంటె వేఱగువస్తువుగాఁ దన్నుఁదాను భావించుచుండును. మాతృగర్భమందు జీవుని యుత్పత్తియు, నాజీవనమందు ధర్మవిచారము చేయుటచేఁ బరమేశ్వరుఁడు సంతుష్టుఁడై వాని కొక పాపరహితమగు స్వరూపమొసంగుటయు, ననునది యొకవిధమగు జీవస్వరూపవిరోధ జ్ఞానము. క్రిశ్చ్యనులు, ముసల్మానులు, బ్రహ్మవాదులు మున్నగు నల్పమతములవారు దీనినే యుపదేశింతురు.

జీవస్వరూప విరోధ మత సమూహము.

అవిద్యయందుఁ జేఱుటచే బ్రహ్మమే జీవుఁడగుచున్నాఁడు. "నేను బ్రహ్మ" (అహం బ్రహ్మాస్మి) ననుచు ననుసంధానము చేయఁగా జేయఁగా నవిద్యతొలఁగిపోవుటచే జీవునికి జీవత్వము నశించి బ్రహ్మత్వము గలుగును. ఇది ప్యాంథీస్ట్, థియాసఫిస్ట్, మనదేశమందలి యభేదబ్రహ్మవాది, యనువారల మతము. ఇది స్పష్టముగ జీవస్వరూప విరోధజ్ఞానమే. ఘటనావశతచే జీవుఁడు జడమునుండి యుద్భవించి జడగతమగు తన పార్థివోన్నతి సాధనము చేయఁగా జేయఁగాఁ బంచత్వలాభము నొందినంతనే యతఁడు నాశనమొందునని కొందఱు చెప్పుదురు. దేహాసత్త్వము నాశనమైనను జీవుని క్రియాశక్తి నశింపకుండుటచే నది పరలోకజీవుని యున్నతిసాధనమున కగుచున్నదని మఱికొందఱు చెప్పుదురు. ఇది చార్వాకుల యొక్కయు, కామ్టే, మిల్, సోషలిస్ట్

(Compte, Mill and Socialist) ప్రభృతి నాస్తికులయొక్కయు మతము. "జీవుఁడనేక జన్మలనెత్తి కర్మలు చేయుచుఁ క్లేశముల నందుచున్నాఁడు. ప్రేమమైత్రీ వైరాగ్యములచే శిక్షింపఁబడి స్వభావశుద్ధి నొందినంతట బుద్ధత్వలాభమును, పిమ్మట నిర్వాణలాభమును పొందుచున్నాఁడు" అనునది శాక్యసింహుని యనుయాయులగు బౌద్ధులయొక్కయు, ఇరువదినలుగురు దేవతలను బూజించు జైనులయొక్కయు మతము. ఘటనావశతచే జీవుఁడీ సంసృతియందు జన్మించి మహావిపత్తుల నొందుచుండుటచే సంసార సుఖములందొక్కదానినైన స్వీకరింపక యెదోవిధముగ జీవితమును గడపి మరణించినచో శాంతిగలుగునని షోపెన్‌హారర్ (Schopenhauer) మున్నగు పెసిమిస్టు (Pessimist) ల మతము. "ప్రకృతిపురుషులయొక్క సంయోగముచే జీవత్వము కలిగెను. జీవత్వ విచ్ఛేదమే పరమ పురుషార్థము. కర్త నిమిత్తమే కాని, వివేకము నిమిత్తమే కాని, ప్రకృతిపురుషుల భోగ్యభోక్తృత్వస్వభావ మనాదిసిద్ధమై యున్నది. అది ఛేదింపఁబడినచోఁ త్రివిధ దుఃఖములయొక్క యాత్యంతిక నివృత్తి రూపమగు పురుషార్థము లభించుచున్నది." ఇట్లు చెప్పునది సాంఖ్యమతము; దీనిచే జీవస్వరూపముపై కత్యంత విరోధము గలుగుచున్నది. "జీవుఁడు చేయు కర్మల మూలముగఁ గలిగెడి 'అపూర్వ' మే జీవుని కర్మఫలదాత. జీవునికి మోక్షములేదు. ఈశ్వరుని కైశ్వర్యము లేదు." ఇది జైమిని ప్రోక్తమగు పూర్వ మీమాంస దర్శనముయొక్క మతము. వైదుష్యశ్రవణమును, అపరిజ్ఞాతావస్థారూపమును గను జీవుని కైవల్యము మొదట క్రియాయోగముచేఁ బుద్ధిలాభము నొంది పిమ్మట వైరాగ్యయోగముచే ఫలరూపముగఁ గలుగుచున్నది. పాతంజలమతమునను సంబంధించిన యీ జీవస్వరూప విరోధమతమింతకు ముందే నిరూపింపఁబడినది. గౌతముని న్యాయశాస్త్రమందును, కణాదుని వైశేషికశాస్త్రమందును పరమాణువుల నిత్యత్వముతోపాటు జీవేశ్వరుల నిత్యత్వము కూడ నంగీకరింపఁబడినది. కాని జీవుని చిత్తత్త్వమంగీకరింపఁబడ

లేదు. వారి సిద్ధాంతము ననుసరించి జీవుఁడును, మనస్సును గూడ నణుస్వరూపములే. జీవుఁడే లింగశరీరమని కూడ వారల మతము. కొందఱు నైయాయికులు ముక్తి సంగీకరింతురుగాని బ్రహ్మసాయుజ్య ముక్తివలె వారి ముక్తికూడ జీవుని సర్వనాశన విశేషమే. శంకరాచార్యులుగూడఁ దన వేదాంతభాష్యమందు జీవుఁడనిత్యుఁడనియే చెప్పెను. కూల వేదాంతశాస్త్ర మొక్కటే యథార్థ మంగళ మయశాస్త్రము. ఆశాస్త్రమునఁ గల భక్తి పోషక భాష్యమునందు జీవుని శుద్ధ స్వరూపము విచారింపఁబడియున్నది. నిజము చెప్పవలసి వచ్చినపుడు పూర్వోక్తములగు మతములన్నియును జీవ స్వరూప విరోధములగు మతములే. కావున నన్నియుఁ బరిహార్యములు.

భక్తియే జీవుని స్వధర్మము.

స్వధర్మస్వరూప విరోధానుభవమును దెలిసికొనుట మిక్కిలి యావశ్యకము. భగవచ్ఛ్రద్ధ, భగవదానుగత్యము, భగవన్నిష్ఠ, భగవద్రుచి, భగవదాసక్తి, భగవద్రతి, భగవదనురాగము, భగవత్ప్రీతి, భగవద్భావము మున్నగు శబ్దములే భగవద్భక్తి నుద్దేశించి చెప్పఁబడినవో, ఆభక్తియే జీవుని స్వధర్మము. వికర్మబుద్ధి, కర్మబుద్ధి, అయుక్త వైరాగ్యబుద్ధి, అశుద్ధజ్ఞానము నను నివన్నియు జీవ స్వరూప విరోధభావములు. మఱియు నీవిషయము లింతకుఁ బూర్వమే విచారింపఁబడినవిగాన వానియందు దృష్టి నిలిపి స్వధర్మ విరోధానుభవము తెలిసికొనుట శ్రేయస్కరము.

ఫల స్వరూప విరోధానుభవముయొక్క పరిచయము గూడ నితాంత కర్తవ్యము. భక్తి దేనికి ఫలమో ఆవిషయ మింతకు ముందే చెప్పఁబడినది. భుక్తి (స్వర్గాదిభోగము), ముక్తి (సాలోక్య, సార్ష్టి, సామీప్య, సారూప్య, సాయుజ్యములను పంచవిధములగు జడమోచనము), యను నీరెండును గొన్ని మతములందు భక్తికి ఫలములుగఁ జెప్పఁబడుచున్నవి. భక్తికి ఫలమగు నీభుక్తిని భక్తియనుచు భక్తిశాస్త్రమందెచ్చటను జెప్పఁబడలేదు. భక్తిలక్షణ

మింతకుముందే వివరింపఁబడినది. భక్తునకు భోగేచ్ఛ యొక్కయూహైనను గలుగనేరదు. భుక్తి కర్మఫలముగాని భక్తిఫలముగాదు. భక్తి సాధనచే దప్ప మఱే యేవిధమగు సాధనచేతను ఫలప్రాప్తి సిద్ధింపదు కావున నిజాభీష్ట ఫలప్రదానముకొఱకు కర్మ భక్తినే యాశ్రయించును. భక్తి యాఫలము నొసంగి దానిని కర్మ కొప్పగించి తాను తొలఁగిపోవును. భుక్తి కర్మఫలమనునదియే వైజ్ఞానిక తీర్మానము. అవిద్యయే జీవునికి బంధనము. శుద్ధజ్ఞానముదయించినచో నవిద్య దూరస్థమగుచు జీవునికి స్వస్వరూపలాభము కలుగుచున్నది. కావున ముక్తి జ్ఞానఫలముగాని, భక్తిఫలము కాదు. సాలోక్య, సార్ష్టి, సామీప్య, సారూప్యములు భగవత్సేవ నుపయోగించు నవస్థావిశేషములు. కాని యేకాంత భగవద్భక్తులు భగవత్సేవ తప్ప మఱిదేదియును వాంఛింపరు. సేవాలాభము కొఱకవాంతరావస్థారూపములగు ముక్తులన్నియును శుద్ధజ్ఞానము చేతనే కలుగుచున్నవి. కావున నవి యెప్పుడును భక్తిఫలములు గావు. జీవుని బంధమోచనానంతరమగు నవస్థావిశేషమే ముక్తి. ఈ యవస్థకుఁ బూర్వమందును, పరమందును గూడ భక్తి యుండును.

భక్తికి ఫలము భక్తియే—భుక్తిగాని, ముక్తిగాని కాదు.

ముక్త్యవస్థకుఁ బరమందుండెడి భక్తికి ఫలమేమి? భక్తియను ఫలమే యప్పుడు నిజమగు ఫలము. ముక్తి భక్తిఫలమని వైజ్ఞానికులు విశ్వసింపరు. భక్తియే భక్తికి ఫలము. భుక్తి ముక్తులయందు వాంఛగలవారికి శుద్ధభక్తి యుదయింపదు. కావున భుక్తి ముక్తి స్పృహయే భక్తికి స్వరూప విరోధి.

బ్రహ్మజ్ఞానమీశ్వర జ్ఞానముయొక్క యుపశాఖయే.

ఇప్పుడు విచారింపఁబడిన త్రివిధములగు జ్ఞానములలో నింద్రియార్థజ్ఞానము, నైతికజ్ఞానము, ఈశ్వరజ్ఞానము గూడను, అనఁగా, శరీరమునకును, మనస్సునకును, బద్ధజీవునకును, సమాజమునకును సంబంధించినవగుటచే నవి జీవునివిషయమై యసంపూర్ణములును, అకించిత్కరములును, అగుచున్నవి. బ్రహ్మజ్ఞాన

మీశ్వరజ్ఞానమున కొక యుపశాఖమాత్రమే. అది సాధనవిషయమం దచ్చటచ్చట నొకింత యుపకారముగనున్నను మొత్తముమీఁద నది యనుపకారియే. ఇవన్నియు జ్ఞానములేయైనను హేయములే. శుద్ధజ్ఞానమొక్కఁడే యుపాదేయజ్ఞానము. అది భక్తి కనన్యసహచరరూపమున నుండును. భావభక్తులకు భగవద్గుణాఖ్యానమునందు గలుగు నాసక్తికి శుద్ధజ్ఞానమొక్కఁడే విషయము. భగవల్లీలాజ్ఞానము కలుగనిచో భగవద్గుణజ్ఞానమును, దచ్ఛ్రవణకీర్తనాదులును సంభవింపనేఱవు. భగవంతుఁడు మధ్యమాకారుఁడయ్యును నపరిమేయుఁడే యనునట్టి గుణాఖ్యానోదాహరణస్వరూపముగు యశోదాకర్తృక భగవద్ధస్తబంధనము మొదట సాధ్యపడలేదు. తదుపరి భగవంతుఁడు తానపరిమేయుఁడైనను భక్తివిషయమునఁ జిన్నవాఁడై యప్పుడనాయాసముగ బంధింపఁబడెను. భగవల్లీలలకు సంబంధించిన యాకథలన్నియును గేవల శుద్ధజ్ఞానమువలనఁ బుట్టిన తత్త్వసమూహము లగుచున్నది. కావున భావభక్తి శుద్ధజానముల యైక్యవివేచనముకొఱకు జానములని పిలువఁబడుచున్న యశుద్ధజ్ఞానములఁ గూర్చి భక్తిశాస్త్రమునందు "జ్ఞాననింద" వినఁబడుచున్నది. శుద్ధజ్ఞానమును జ్ఞానకాండ యనరాదు. ముందుఁ జెప్పఁబడిన నాలుగువిధములగు జ్ఞానమే జ్ఞానకాండ. అది భక్తునకు వర్జనీయమగుచున్నది.

జ్ఞానము యొక్క మూఁడువిధములగు విభాగములు.

ఇచ్చట మఱియొక సూక్ష్మవిచారము గలదు. జ్ఞానమునందు జిజ్ఞాస, సంగ్రహము, ఆస్వాదనమను మూఁడు విభాగములు గలవు. భావభక్తులవిషయమై జిజ్ఞాసయు, సంగ్రహమును బూర్వమందే సాధనభక్తజీవనమున శ్రీమద్భాగవతార్థాస్వాదనమూలమున సమాప్తములయినవి. భావభక్తజీవనమం దాస్వాదనాంశ మొక్కటియే నిర్వర్తింపఁ బడుచున్నది. ఈ యాస్వాదనాంశము ముక్తి లభించిన వెనుకను, వైకుంఠధామమందును జాజ్వల్యమానముగ

నుండును. ఇట్టి బద్ధావస్థయందు వాని యొక్క పరిమితము నుండి ముక్తావస్థయందు అనంతత్వము పొందును. ఏస్థానమందు భగవదాస్వాదన యోగ్యతను జ్ఞానము పరిమితముగ నుండునో, ఆస్థానమును బంధములు లేకుండుగా. శుద్ధజ్ఞానాస్వాదనము (పరమానుభవము), విరక్తి (భక్తి కనుకూలములగు విషయముల యందు ఉదాసీనత), భక్తి (భగవంతుని యెడల ననురాగము) అను మూడును భక్త్యుదయమున దేశకాలములతో నిమిత్తముండదు. ఒకదానితో గూడి వస్తువగుచున్నవి. భక్తి యనఁబడు వస్తురూపము గ్రహింపఁబడుచున్నదో, అదట శుద్ధజ్ఞానము (భగవదనుభవము)ను, విరక్తియు, ఏకకాలమందు దాని సేవ యొనర్చును. * భావభక్తి విచారమందు శుద్ధజ్ఞానమును, యుక్తవైరాగ్యమును స్వతంత్ర విషయములు కావు. అవి భావముతోడనే ఫలస్వరూపముగ నుదయించి భక్తిని సేవించును. అవి రెండును లేనిచోట భావము కూడ లేదనియు తెలిసికొనవలెను. అట్టియెడల నట భావలక్షణములు గోచరించెనే నది భావాభాసమని యెఱుఁగవలె మాత్రమే యగుచున్నది. అది చతుర్థధారయందు విచారింపఁబడును.

---

* అసేవయాయం ప్రకృతేర్గుణానాం జ్ఞానేన వైరాగ్యవిజృంభితేన।
యోగేన మయ్యర్పితయా చ భక్త్యా మాం ప్రత్యగాత్మానమిహావరుంధే॥
భా. 3.25.27.

పంచమవృష్టి—చతుర్థధార.

ర తి వి చా ర ము.

శ్లో. సతాం ప్రసంగాన్మమ వీర్య సంవిదో
భవంతి హృత్కర్ణ రసాయనాః కథాః
తజ్జోషణా దాశ్వపవర్గ వర్త్మని
శ్రద్ధారతిర్భక్తి రనుక్రమిష్యతి.

ఇౌన సందర్భమునఁ జాల సావకాశముగ నేను విచారణ సల్పియుంటిని. ఇఁక భావభక్తివిషయమై చెప్పవలసిన దేమున్నదో యిపుడు చెప్పుచున్నాను. సాధనభక్తిచేఁగలిగినదేకానీ, కృష్ణునియొక్కయు, కృష్ణభక్తులయొక్కయు ననుగ్రహముచేఁ గలిగినదేకానీ, భావభక్తి కృష్ణభక్తసంగముచేతఁ దప్ప పుష్టిలాభము నొందఁజాలదు. కృష్ణభక్తునియెడల నపరాధ మొనర్చినచో నా యమూల్యమగు రతిధనము క్షీణించి క్షీణించి తుదకు శూన్యమైపోవును; లేదా తుచ్ఛవజాతిలోనైనఁ జేటిపోవును. ఇది మిగుల శోచనీయమగు విషయము. కావునఁ బ్రీతిలక్షణముగల భక్తులలోఁ జేయుటయు, భక్తాపరాధము కలుగకుండునట్లు సర్వవిధములచేతను బ్రయత్నింపుటయు భక్తసాధకులకును, భావోదయముగల పురుషులకును నితాంత కర్తవ్యము. అట్లొనర్చుటచే సాధనకాలమం దనర్థనివృత్తియు, భావదశయందుఁ దత్పుష్టియు నవశ్యముగ సాధింపఁబడుచున్నవి.

అమూల్యధనమని చెప్పఁబడిన యీరతి కొన్నికొన్ని స్థలములయందు భగవద్భక్తులు కానివారియందుఁగూడ లక్షితమగుచున్నదేయను సందేహ మెవరికైనను గలుగవచ్చును. శుద్ధ రతియొక్క పరిచితికొఱకై నే నీవిషయ

మిచట నిరాకరింపుదును. ఇతర సంప్రదాయములయందలి ద్వేషముచేగాని, యితరుల భజనప్రతీకములయందలి ద్వేషముచేగాని, నే నిచటఁ జెప్పునది మియు నుండదు కాని భక్తుల జిజ్ఞాస ననుసరించి వారలను భక్తి దృఢపడుటకై యీ రెండుమాటలు నే నిచటఁ జెప్పఁబూనితినో యని యన్యసంప్రదాయములయొక్క భజన ప్రక్రియలకు విరుద్ధములైనచో వారలు నన్ను క్షమింతురు గాక. జీవునియొక్క భాగ్యవశతచే శుద్ధభక్తియందు వానికి రతి గలుగుచున్నది. గ్రంథ రచనమూలమున నితరులకు రతి శిక్షణ మొసంగుట యసంభవము. శుద్ధభక్తియందు శ్రద్ధగలిగినవారి నిమిత్తమే యీ గ్రంథము రచింపఁబడినది. కనుక వేరే యే కారణముచే నన్య సంప్రదాయములకుఁ జెందినవారికి చదువుట సంభవించినచో నే నందులకు నింద్యుఁడనుగాను. ఒకవేళ యదృష్టము బాగుగ నుండి యీ గ్రంథమునందలి యభిప్రాయములు తమ యభిప్రాయములతో నేకీభవించినచో సర్వవిధములచేతను మేలే యగును. అట్లేకీభవించనిచో నీగ్రంథమింకొకరి కర్పింపవలెననియు, నాపై నసూయఁ జూపకుండవలయుననియు వారలను వినయముగ వేడుకొనుచున్నాను.

అభేద బ్రహ్మవాదుల మతము ననుసరించి బ్రహ్మ నిర్గుణుఁడు. సగుణోపాసనములతోఁ జేయు నుపాసనము సాక్షాద్బ్రహ్మోపాసనము కాదు. జీవుఁడు సగుణుఁడగుటచే వానికి సగుణోపాసన తప్ప వేఱొండు గతిలేదు. అందువలన జీవుఁడు మొదట సగుణత్వముచేఁ గల్పింపఁబడిన యనేక మూర్తుల నుపాసించి క్రమముగ బుద్ధి స్థిరపడినచో నిర్గుణలక్షణుఁడగు బ్రహ్మయందపుడు జ్ఞాన వైరాగ్యానుసంధానము చేయుచున్నాఁడు. వైరాగ్యము, వివేకము, శమము, దమము, ఉపరతి, తితిక్ష, శ్రద్ధ, సమాధానము, ముముక్షుత్వము నను నీతొమ్మిది సాధనములచేఁ బురుషుఁడు బ్రహ్మవిచారము చేయఁగా చేయఁగాఁ గర్తవ్యజ్ఞానలాభము కలుగుచున్నదని యభేద బ్రహ్మవాద మతమునకుఁ బ్రధానాచార్యుఁడగు శ్రీ శంకరస్వామి

తన యపరోక్షానుభూతి గ్రంథమునందు రచించెను. వర్ణాశ్రమధర్మము, తపస్సు, హరితోషణము నను నీమూఁడును జక్కఁగ నిర్వర్తింపఁబడినచోఁ బూర్వోక్త సాధనసమూహము లభ్యమగుటయు, నుపయోగకరమగుటయు, సంభవించును. సగుణదేవతోపాసనమే హరితోషణమని చెప్పఁబడుచున్నది. అద్వైతవాదులకుఁ బ్రకృతి, సూర్యుఁడు, గణేశుఁడు, శివుఁడు, విష్ణువు నను నీ యైదుగురే సగుణదేవతలు. ఈ దేవత లేవురను సంబంధించిన యుపాసనాకాండ భిన్నభిన్న విధములుగ నుండుటచేఁ బంచోపాసనాపద్ధతికి సమ్మతమగు తంత్రమంతయు విరచింపఁబడినది. ఆ యందఱిదేవతల యుపాసనము సేయఁగా జేయఁగా జిత్తైకాగ్రతాఫలము లభించునని యందలి సిద్ధాంతమున కభిప్రాయము. ఆ ఫలసాధన క్రమమున నిర్విషయత్వము గలిగి నిర్విశేషాభినివేశ లక్షణమగు జ్ఞానముదయించును. ఈ జ్ఞానము గాఢతరమైనచో "నేను బ్రహ్మ" ననునట్టి జ్ఞానము గలుగును.

లెస్సఁగ వివేచింపఁబడిన యీ సిద్ధాంతము ప్రకార మద్వైతవాదులు బ్రహ్మ నొక్కనినే వస్తువందురు. బ్రహ్మేతరమంతయు నవస్తువే. సాధనకాల ప్రారంభమున నేదేవత లుపాసింపఁబడిరో వారుగూడ నవస్తువులే. నిర్విశేషావస్థయందు దా దేవతలకు స్థానములేదు. కావున నా దేవతలు కల్పిత దేవతలే. ఈ మతాంతర్గతులగు రామకృష్ణాదిమూర్తులుగూడఁ గాల్పనికులే. ఆది ప్రకృతియగు కాళియు, సూర్యుఁడును, గణేశుఁడును, శివుఁడును, విష్ణువును వారి మతానుసారము కాల్పనికులే. అష్టాంగయోగులును, బంచోపాసకులును, వారి యనుయాయులును, దుదకు బ్రహ్మవాదులందఱుఁ గూడ ముక్తిపక్షమువారే. తాముపాసించు దేవతలు మిథ్యలనియు, గల్పితులనియు బాగుగ నెఱింగియే యుపాసించుచున్నారు. ఉపాసనాకాలమందు వారియందే రతిలక్షణము గోచరింపుచున్నదో దానినే రతియని చెప్పవలెనని వారి యభిప్రాయము. ఉత్సవకాలములందుఁ గంపము, స్వేదము, వైవర్ణ్యము, నశ్రుధారాపాతము, రోమహర్షణము మున్నను లక్షణములను

ప్రకటించుచు వారు నృత్యము సేయుదురు. అవి రతిలక్షణములగుట నిజమే కాని నే శ్రద్ధఁ గూర్చియు, నే నిరుపాధిక రతి గూర్చియు వ్రాసియుంటినో వానిలక్షణములు మాత్ర మవి కావు.

రతి యెన్నివిధములు ? బాగుగ విచారించినచో నైదువిధములగు రతి జగత్తునందు లక్షితమగుచున్నది. ఎట్లన,—

—రతి పంచవిధములు.—

(1) శుద్ధారతి.
(2) ఛాయారతి.
(3) ప్రతిబింబిత రతి.
(4) జడరతి.
(5) కపటరతి.

శుద్ధారతి.

శుద్ధారతికి భక్తిశాస్త్రమున నాత్మరతి, భగవద్రతి, చిద్రతి, భావము ననుసు నామాంతరములు కలవు. జీవుఁడు పరిశుద్ధావస్థయం దేవృత్తిచే భగవత్తత్త్వముతో నియోజితుఁడైయుండునో దానికి రతి యనిపేరు. ఆ యవస్థయందు భగవదితర విషయములందు రతి మఱియుండదు. ఏక నిష్ఠయే రతి లక్షణము. ఆర్ద్రిత, మసృణత్వము, ఉల్లాసము, రుచి, ఆసక్తి యనునవి రతి తత్త్వముయొక్క యవస్థాభేదమాత్రములు.

ఛాయారతి.

శుద్ధారతియొక్క కించిదావిర్భావమునకే ఛాయారతి యని పేరు. శుద్ధారతియొక్క క్షుద్రాకారమగుటచే నిదియును క్షుద్రమే. ఇది యెప్పుడుదయించునో అప్పుడే యిది క్షుద్రమును, కౌతూహలమయమును, దుఃఖహారిణియు, నగుచున్నది. భక్తుల సాంగత్యముచేఁగాని, వైధభక్తి సాధన కాలమందుఁగాని యీరతి కలుగుచున్నది. ఈ ఛాయారతి చంచలమైనది. దీనికి స్థాయి లేదు. భక్త సాంగత్యముచే నిది తత్త్వవేత్తలుగాని వారికిఁ

గూడఁ గలుగుచున్నది. శుద్ధారతికిఁ గాంతిరూపమగు నీ ఛాయారతి మహా భాగ్యవశమున జీవుల హృదయములయం దుదయించుచున్నది. దీని యుదయమే జీవుల భావిశ్రేయస్సునకు మూలము. ఈ ఛాయారతి యథార్థమగు భావముగాదు. కావున దీనిని భావాభాసమని యందురు. విశుద్ధభక్తుల యనుగ్రహము కలిగనే నీభావాభాసము భావముగఁ బరిణమించుచున్నది. కాని భక్తాపరాధము సంభవించినచో నీ ఛాయారతి యంతరించిపోవును. భక్తసాన్నిధ్యముచే నభేద బ్రహ్మవాదులయొక్కయును, వారి కధీనులగు కల్పిత దేవదేవ్యుపాసకులయొక్కయును, హృదయములందు రతి ప్రతిబింబించుచున్నది.

ప్రతిబింబితరతి.

ఒకానొక భక్తుని సాత్త్వికవికారముల యొక్క మాధుర్యమును దిలకించి యా ముక్తిపక్షులందఱును గీర్తనాది కాలములయందును, ఉత్సవకాలములయందును, ననుకరించు సాత్త్విక వికారములను బ్రతిబింబిత రతి యందురు. కావున సగుణోపాసకుల రతిలక్షణ మిటువంటిదే యగుచున్నది. దీనియర్థమేమనిన సగుణోపాసకులు తమ గురువుచే నుపదేశింపఁబడిన పద్ధతిప్రకారము ముక్తిలాభము నొందుట మహత్తరమగు కష్టమని యెంచి కల్పిత దేవతామూర్తులయెదుట రతియొక్క సహజ లక్షణములను బ్రకటింపుచుఁ దమ హృదయవేదనను వారికి విజ్ఞాపించుటయే. వారి చరమోద్దేశమగు భుక్తికిఁగాని, ముక్తికిఁగాని సంబంధించిన యే సుఖలేశము గలదో, అదియే వారల రతిప్రకటనమందు వ్యంజితమగుచున్నది. ఛాయారతియు, బ్రతి బింబితరతియుఁ గూడ రత్యాభాసమాత్రములే; వానిలో నెద్దియు శుద్ధారతి కాదు. శుద్ధారతి కేవల భగవన్నిష్ఠయే. అది నిత్య భగవత్స్వరూపమును విషయరూపమున నవలంబించి జీవునిఁ దనకాశ్రయరూపునిగఁ జేసికొనును. కల్పిత దేవదేవ్యుపాసకుల విచారమందుఁ దొలుత జీవునికి నిత్యత్వము లేదు; కావున రతికి నాశ్రయము లేదు. వారల చరమప్రయోజన మభేద జ్ఞానమగుటచే భగవంతునికి స్వరూపగత విశేషత్వము లేదు. కావున వారిమతమందు

శుద్ధారతికి విషయము గూడఁ గనఁబడదు. ఈ కారణముచే వారల రతి శుద్ధారతికిఁ బ్రతిబింబముగాని, జడరతికి రూపాంతరముగాని, యగుచున్నది; కొన్ని స్థలములయందు నది కపటరతియుఁగూడ నగుచున్నది. రతి కాశ్రయుఁడగు జీవుఁ డనిత్యుఁడనియు, రతికి విషయుఁడగు పరమేశ్వరుఁడు నిర్విశేషుఁడును, స్వరూప శూన్యుఁడుననియు, చెప్పుచు నిరూపాసనము చేయుదురో, అట్టివారల రతి యనిత్యమును, ఔపాధికమును, కపటమును, జడగతమును, ప్రతిబింబ స్వరూపమును, నగుచున్నది. కాని భాగ్యవశమున, ననఁగా, గురుదేవుని తాత్పర్యము బోధపడుటచేఁగాని, తనకే యభిరుచి కలిగి కాని, "నా యుపాస్యతత్త్వము నిత్యమైనది; నేను దానికి నిత్యదాసుఁడ" ననుచు నా పంచోపాసకుల మనమున నిట్టి నిశ్చయముదయించినచో నా వెంటనే శుద్ధారతియొక్క యంకురమొకటి యావిర్భవించును. విష్ణు, శివ, గణేశోపాసకుల రతి యిట్లు చైతన్యోద్దేశనిష్ఠమైనచోఁ గ్రమముగ నది శ్రీకృష్ణునియందే పర్యవసానమొందును. అప్పుడు సూర్యోపాసకులకు భర్గచింత తొలఁగి యాభర్గస్థుఁడగు శ్రీ నారాయణమూర్తియందలి రతి యావిర్భవించును. ప్రకృతి పూజకులకు శక్తి చింత తొలఁగి క్రమముగ శక్తిమంతుఁడగు భగవంతునియందు రతి గలుగును. అన్యదేవతోపాసకులు గూడ నవిధిపూర్వకముగఁ దన్నే భజించుచున్నారనియు, తుదకుఁ దననే పొందుదురనియు, శ్రీ కృష్ణభగవానుఁడు భగవద్గీతయందుఁ జెప్పెను. * రతికి విషయాశ్రయములగు వానియం

---

* అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం॥
యేఽప్యన్యదేవతాభక్తా యజంతే శ్రద్ధయాన్వితాః ।
తేఽపిమామేవకౌంతేయ! యజంత్యవిధిపూర్వకం॥
యాంతిదేవవ్రతాదేవాన్ పితౄన్యాంతి పితృవ్రతాః ।
భూతాని యాంతి భూతేజ్యా యాంతిమద్యాజినోఽపిమాం॥

గీ. 9.22. 23 & 25.

డొకింత శుద్ధతా లోపమున్నచో రతి సంపూర్ణము కాఁజాలదు. క్రమ విచారము సలుపఁగా సలుపఁగా రతికిఁ బుష్టిలాభము గలిగి యనేక జన్మ క్రమమున విషయాశ్రయముల కషాయత్వము నశించుచున్నది. అప్పుడు సకల జీవులకును విశుద్ధమగు కృష్ణభక్తి యుదయించుచున్నది. మధ్య మధ్య గలుగు సాధుసంగమే రతి పుష్టికిఁ గారణమగుచున్నది.

జడరతి.

లోకమునందు జడరతికుదాహరణములు మాదక సేవకులయొక్కయు, వేశ్యాలంపటులయొక్కయు, నత్యంత గృహాసక్తి గలవారియొక్కయు, నుదర పరాయణులయొక్కయు, జీవితములందుఁ గుప్పతెప్పలుగ లభించుచున్నవి. 'లైలా' మరణించినచో 'మజను' జీవింపఁజాలఁడు. ఊర్వశి తన్ను విడిచి పోవుటచేఁ బురూరవునకుఁ బ్రాణవియోగమువలెను వచ్చెను. 'జూలియట్' కొఱకు 'రోమియో' జీవితమును గోలుపోయెను. ఇట్టి యుదాహరణములు పుస్తకములందుఁ జాలఁగలవు. ఇవన్నియు రతిలక్షణములేనా? ఈ రతికిఁ భేదేమి? చిన్మయుఁడగు జీవుఁడు జడబద్ధుడై జడాభిమానము సేయుచుఁ దన స్వధర్మమగు భగవద్రతి యాశ్రయ సహితముగ వికృతిలాభము నొందుచుండ భగవద్రూపమగు విషయమును విడిచి జడవిషయజ్ఞానమందు స్వీయ లక్షణమిట్లు వ్యాపింపఁజేయుచున్నాఁడు. అభేదవాదపక్షులగు సగుణోపాసకులు సేయు దేవ దేవీపూజనము గూడ జడీయకల్పనమాత్రమే. జడీయ కల్పనాగతవిషయమందు జడరతి యెట్టి కార్యాచరణ మొనర్చునో, కల్పిత దేవ దేవీసంబంధమున గూడ నట్టిదే యొనర్చును. గలివరు (Gulliver) ని యుపన్యాసము చదివినవారును, విన్నవారును, వానికి దుఃఖము కలిగినపుడు తాము దుఃఖింపుచును, వానికి సుఖము కలిగినపుడు తాము గూడ సుఖానుభవమొందుచును దమ కల్పిత మనోచరిత్రమున వానితో సహానుభూతిఁ జూపుచు నెట్లు రతి లక్షణములను బ్రకటించుచుందురో, అట్లే కల్పితదేవదేవీ లీలావర్ణనములనుస్మరించి తత్సేవకులు రతిలక్షణములను బ్రకటించుచుందురు. ఇందులో నాశ్చర్యమేమున్నది? రామాయణమును వినుచుండిన యొక వృద్ధ

వనిత రాముని వనవాసగమనమును విని మిక్కిలి వ్యాకులపడుచుండెను. అప్పుడు చేరినవారిలోఁ గొందఱామెను జూచి యేమి యిట్లు విలపించు చుంటివని యామెను నడుగఁగా, "అయ్యా! నా మేఁక యొకటి యడవిలోఁ దప్పిపోయి మరి యింటికి రాలేదు. ఇప్పుడు రాముని వనవాసకథను వినుట వలన నాసంగతి యిపుడు నాకు స్మరణకు వచ్చుటచే నిట్లేడ్చుచుంటి" నని జవాబు చెప్పెను. ఈవిషయమును బాగుగ నాలోచింపుఁడు. ఈశ్వరోపాస నమును చేరితో జేయువారిలో నెవ్వరికిని శుద్ధారతి యుండదు. వారిలోన నే కులకు జడరతిమాత్రమే యుండును. ఈ జడరతియు, గొన్నిచోట్లఁ బ్రతి బింబరతియు, గల్పిత దేవోపాసకులయొక్కయు, బ్రహ్మవాదులయొక్కయు, రతిలక్షణములను నిరూపించుచున్నవి.

కపటరతి.

ముందుఁ జెప్పఁబడిన నాలుగువిధములగు రతులందుఁగూడఁ గాపట్య లక్షణము గలదు. ధూర్తురాలగు స్త్రీ తనభర్త సందేహములు నివారించుటకుఁ గపట జడరతినిఁ బ్రకటించును. వైదేశ్యమైన చెంటునే మేఁకమాం సము మున్నగు నపవిత్రయును దినవచ్చునను నాటలో ధూర్తులనేకులు కల్పిత దేవదేవి సాన్నిధ్యమున రతి లక్షణములను బ్రకటించుచుఁ గపటరతి కుదా హరణము లగుచున్నారు. తమ గురువుల మెప్పుఁ బొందుటకును, సాధు మండలముందుఁ జేరి వసించుటకును, సాధారణ జనుల నాకర్షించుటకును, గాలనేమివలె స్వకార్య సాధనముకొఱకును, మహోత్సవములందు సన్మా నము నొందుటకును, అనేకులు భగవద్రతిని గపటవిధముగ నభినయింపుచు నృత్యము, స్వేదము, పులకాశ్రువులు, నేలను దొర్లాడుట, ఒక్కొక్కప్పుడు భావపర్యంతము నగు రతి లక్షణములనుగూడఁ బ్రకటించెదరు. కాని వారల హృదయమందు సాత్త్విక వికార ముండనే యుండదు. *

---

* తదశ్మసారం హృదయం బతేదం, యద్గృహ్యమాణైర్హరినామధేయైః ।
న విక్రియేతాథ యదా వికారో నేత్రే జలం గాత్రరుహేషు హర్షః ॥
భా. 2.3.24.

లోకమునం దిన్ని విధములగు రతులుండుట నెఱింగి శుద్ధమగు భాగవతీరతిని యథాయోగ్యముగ నాదరింపనివారు శోచనీయులును, క్షుద్రాశయములు గలవారును. ఎట్టిసాధనము సేయకుండఁ గొందఱి కాకస్మికముగ భాగవతీరతి యుదయించును. పూర్వజన్మములయందుఁ జేసిన రతి సాధనమునకు విఘ్నము కలుగుటచే నపుడు రతి యుదయింపక యీ జన్మమునఁ దద్విఘ్న నివారణ మేకారణముచేతనైన నేమి సంభవించుటచే నాచ్ఛాదితమగు నారతి కాచ్ఛాదనము తొలఁగి రతి హఠాత్తుగ నుదయించెనని యిచటఁ దెలియనగును. దానితోపాటు భక్తియు, బరేశానుభవమును, నితర వైరాగ్యమును గూడ నుదయించి శుద్ధారతి కనుభావరూపమున నుండును.

షష్ఠవృష్టి—ప్రథమధార.

ప్రేమభక్తి విచారము.

—ప్రేమభక్తి విచార భేదము.—

శ్లో. నప్రేమగంధోఽస్తి దరోఽపి మే హరౌ
క్రందామి సౌభాగ్యభరం ప్రకాశితుం
వంశీవిలాస్యానన లోకనం వినా
బిభర్మి యత్ప్రాణపతంగకాన్ వృథా.

ప్రేమభక్తి.

ఇఁకఁ ప్రేమభక్తి విచారము చేయఁబడును. సాంద్రత నొందిన భావమునకును, గాఢతరమగు రతికిని, ప్రేమయని పేరు. * ప్రేమోదయమైనచో సంతఃకరణము మెత్తనై ద్రవీభూతమగును. అధికమేమన, భగవంతునియం దనన్య మమత గలుగును. రతికి విలాసరాహిత్యత కలిగినచో దాని నప్పుడు ప్రేమ యనఁబడును. రతియందు మమత గలదుగాని యామమత యనన్య భావ లాభమును బొందింపదు. † శుద్ధారతి తనకు భగవంతుఁడే విషయమను నిశ్చయములో నుండవలసి యుండెనుగాని భగవద్వ్యతిరిక్తమగు

---

* సమ్యఙ్మసృణితస్వాంతో, మమత్వాతిశయాంకితః ।
భావః స ఏవ సాంద్రాత్మా బుధైః ప్రేమా నిగద్యతే॥
భక్తిరసామృతసింధువు.

† అనన్యమమతా విష్ణౌ మమతా ప్రేమసంగతా ।
భక్తిరిత్యుచ్యతే భీష్మ ప్రహ్లాదోద్ధవ నారదైః॥
పంచరాత్రము.

వేఱొక విషయము లేదనునట్టి నిశ్చయావస్థ దానికిఁ గలుగవలెను. కాని యెప్పుడట్టి నిశ్చయావస్థ యుదయించుచున్నదో, అప్పుడు రతి విశుద్ధమగుచు విలాసవతియై ప్రకాశించును. రసోపయోగియగు రతియే ప్రేమయనఁబడును. ఇంతకుముం దేరతిని గూర్చి చెప్పఁబడినదో, ఆ రతియే ప్రేమాంకురము. అది శుద్ధారతియగుట నిజమేకాని కృష్ణునియందలి యనన్య మమత్వము దాని యందు లేకుండుటచే నది రసోపయోగి కాఁ

స్థాయీభావము.

జాలదు. రతికిఁ బ్రేమావస్థ ప్రాప్తించినపు డది స్థాయీభావరూపము వహించుచున్నది. స్థాయీ భావము లేనియెడల నేది రసము కాఁగలదు? ప్రేమయనఁగాఁ బ్రేమారంభ మనిమాత్రమే తెలియనగును. ప్రేమ రెండువిధములు. మొదటిది భావోత్థ ప్రేమ; రెండవది ప్రసాదోత్థప్రేమ. భావ మెప్పు డంతరంగములగు సకలాంగ ములయొక్క నిరంతరాను సేవనముచేఁ బరమోత్కర్ష పదము నొందుచు న్నదో, అపుడు దానికి భావోత్థప్రేమ యని పేరు. భావముయొక్క యంత రంగములన్నియు నింతకుముందే వివరింపఁబడినవి.

శ్రీహరిస్వరూపము హృదయసంగతమగుటచే నుదయించెడి ప్రేమకుఁ బ్రసాదోత్థ ప్రేమ యనిపేరు.

భావోత్థప్రేమము రెండువిధములు. ఎట్లన,—

—ద్వివిధమగు భావోత్థప్రేమము.—

(1) వైధ భావోత్థప్రేమము. *

(2) రాగానుగా భావోత్థప్రేమము.

అతి ప్రసాదోత్థప్రేమము రెండువిధములు. కేవల భగవత్సంగ బలము చేతనే తత్ప్రసాదోదయమగుచున్నది. ప్రేమ సంపన్నులగు పురుషుల యను

---

* ఏవంవ్రతస్స్వప్రియనామకీర్త్యా, జాతానురాగో ద్రుతచిత్తఉచ్చైః ।
హసత్యథో రోదితిరౌతి గాయత్యున్మాదవన్నృత్యతి లోకబాహ్యః॥
భా. 11-2-40.

ద్వివిధమగు ప్రసాదోత్థప్రేమము.

గ్రహముచే నాయాభక్తులు భావపర్యంత ముదయించి తదుపరి కృష్ణసంగముచేఁగాని, భావాంగముల యుపసేవనముచేఁగాని ప్రేమ యుత్పత్తి మగుచున్నది.

ప్రసాదోత్థప్రేమ రెండువిధములు. ఎట్లన, —

(1) మాహాత్మ్యజ్ఞానయుక్తప్రేమ. (2) కేవల ప్రేమ.

మాహాత్మ్యజ్ఞాన యుక్తప్రేమము.

విధిమార్గము ననుసరించుటచే నుదయించెడి ప్రేమ మహిమ జ్ఞానయుక్తమగుచున్నది. దీనిచే కొందఱు స్వేహాభక్తియుందురు. ఈ ప్రేమచే జీవునికి సార్ష్టి, సారూప్య, సామీప్య, సాలోక్య లాభప్రాప్తి కలుగుచున్నది. జీవుఁడు జడ ముక్తుఁడగుచు నాయాభావములతో భగవత్సేవ సేయుచుండును.

కేవల ప్రేమ.

రాగమార్గము ననుసరించుటచే నుదయించెడి ప్రేమ ప్రాయికముగఁ గేవలత్వము వహించును. ప్రాయిక మనుటచే రాగానుగా సాధనకాలమందు వైధాంగా భక్తి యున్నచోఁ బ్రేమ కేవలత్వము నొందదు. రాగానుగా సాధనభక్తియందుఁ గేవల ముఖ్యావశతచే వైధాంశయున్నను దానియందాసక్తిలేనిచో సిద్ధికాలమునందుఁ గేవలప్రేమ యుదయించును.

ప్రేమయే సర్వార్థ శిరోమణి.

ప్రేమోదయమైనచో జీవము సార్థకమగును. జీవునికి సర్వార్థసిద్ధి కలుగును. సమస్తామంగళములును దూరములగును. ప్రేమ ప్రాప్తికంటె వేఱగు నున్నతిలాభము జీవునికి లేదు. ప్రేమసన్నిధిని మోక్షమొక క్షుద్రమును, తుచ్ఛమును నగు తత్త్వవిశేషము. ప్రేమప్రాప్తికి సంబంధించిన యనేకములగు నవాంతరఫలములలో మోక్షమొకఫలము.

మోక్షము క్షుద్రావాంతరఫలముమాత్రమే.

జడసంబంధము సాగుచుండియు నొక్కమాఱుగాఁ బ్రేమోదయమైనచో మఱి యాజడసంబంధమను భవమునకు రాదు. ప్రేమభక్తుని జీవన మత్యంత జడ సంగ రహితమును, గృష్ణమయమును నగుచున్నది. సూర్యోదయమైనప్పుడు మెఱుఁగుడు పురుగు కాంతి యెట్లడఁగి పోవుచున్నదో, ప్రేమోదయమైనప్పుడు విధి కార్యము గూడ నట్లే యడఁగి పోవుచున్నది. ప్రేమ భక్తునకు భూలోకము కూడ వైకుంఠము వలెఁ బ్రకాశించుచుండును.

ప్రేమోదయ క్రమ విచారము.

శ్లో॥ మృద్వీకా రసితా సితా సమసితా స్ఫీతం నిపీతం పయః
స్వర్యాతేన సుధాప్యధాయి కతిధా రంభాధరః ఖండితః
సత్యంబ్రూహిమదీయజీవ! భవతాభూయోభవేభ్రామ్యతా
కృష్ణేత్యక్షరయోరయం మధురిమోద్గారః క్వచిల్లక్షితః॥

ప్రేమయొక్క నవవిధోదయక్రమము.

ఇట్టి పరమపురుషార్థ స్వరూపమగు ప్రేమయొక్క సాధనకాలము మొదలుకొని సాధ్యావస్థ పర్యంతము దానికి గలుగుచుండునుదయక్రమము తెలిసికొనుట కర్తవ్యము. ప్రేమోదయక్రమమందు తొమ్మిదవస్థలు గోచరించుచున్నవి. ఎట్లన,

(1) శ్రద్ధ.	(4) అనర్థనివృత్తి.	(7) ఆసక్తి.
(2) సాధుసంగము.	(5) నిష్ఠ.	(8) భావము.
(3) భజనక్రియ.	(6) రుచి.	(9) ప్రేమ. *

నీతిశూన్యజీవనము కేవల పశుజీవనము. ఆ జీవనమం దింద్రియసుఖముల కొఱగొను బుద్ధిచేఁ గలిగెడు పదార్థవిజ్ఞానమును, శిల్పాదుల యున్న

---

* ఆదౌ శ్రద్ధాతతస్సాధు సంగోఽథ భజనక్రియా ।
తతోఽనర్థనివృత్తిస్స్యాత్తతోనిష్ఠారుచిస్తతః ॥
అథాసక్తి స్తతోభావ స్తతఃప్రేమాభ్యుదంచతి ।
సాధకానామయంప్రేమ్ణః ప్రాదుర్భావే భవేత్క్రమః॥
భక్తిరసామృతసింధు.

తియుఁగనునవి, కేవల మాసురికములు, ననిత్యములు, నకించిత్కరములు నగు
చున్నవి. నైతికజీవనము నీతిబద్ధమైనను దానియందుఁ బరలోకముయొక్కయు,
నీశ్వరునియొక్కయు భావము శూన్యమగుటచే నది క్షుద్రమును, జీవునికయో
గ్యమును, నగు జీవనమగుచున్నది. సేశ్వర నైతిక జీవనమందుఁ బరలోక
చింతయు, నీశ్వరచింతయు నొప్పుచున్నను ఆ జీవనాశయ మశుద్ధమును,
క్షుద్రమును, నతృప్తికరమును. జీవుఁడింతమాత్రమున సంతుష్టి జెంది దీని
యందు నిత్యబద్ధుఁడై యుండఁజాలఁడు. అభేదవాదుల జీవన మత్యంత
హేయమును, కుమార్గగతమును. భక్తజీవన మొక్కటే యవలంబనీయమగు
చున్నది. * పరమేశ్వరుఁడొక్కఁడే సర్వమయుఁడును, సర్వకర్తయు, సర్వని
యంతయును. వానియందుఁ బరమానురాగము కలిగియుండుటయే మేళ్లన్నిఁ

---

* ప్రయత్నాద్యతమానస్తు యోగీసంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధ స్తతోయాతి పరాంగతిం ॥
తపస్విభ్యోఽధికోయోగీ, జ్ఞానిభ్యోఽపి మతోధికః ।
కర్మిభ్యశ్చాధికోయోగీ తస్మాద్యోగీ భవార్జున ! ॥
యోగినామపిసర్వేషాం మద్గతేనాంతరాత్మనా ।
శ్రద్ధావాన్ భజతేయోమాం సమేయుక్తతమోమతః॥

గీ. 6-45 to 47.

సమోఽహంసర్వభూతేషు నమేద్వేష్యోస్తి నప్రియః ।
యేభజంతితుమాంభక్త్యా మయితేతేషుచాప్యహం ॥
అపిచేత్సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ సమంతవ్య స్సమ్యగ్వ్యవసితోహిసః ॥
క్షిప్రంభవతిధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి ।
కౌంతేయ ! ప్రతిజానీహి నమేభక్తః ప్రణశ్యతి ॥
మాంహి పార్థ! వ్యపాశ్రిత్యయేఽపిస్యుః పాపయోనయః ।
స్త్రియోవైశ్యాస్తథాశూద్రాస్తేపియాంతిపరాంగతిం ॥

టిలో ముఖ్యమైన మేలు. ఇతరములగు మోక్షాదులుఁగూడ నా యనురాగమునకే యాధీనములై యుండును. జీవచేష్టారూపములగు కర్మలును, జీవబుద్ధియాజమగు జ్ఞానమును మిక్కిలి క్షుద్రములును, పరిమేయములును. వీనివలముననే పరమేశ్వర తుష్టిసాధనము జరుగనేరదు. స్వార్థరహితమగు భగవద్భక్తియే జీవునికిఁ గర్తవ్యము. జీవుఁడు నిత్య భగవద్దాసుఁడు. జడసంగమే జీవుని కధోగతి కలిగించెను. అయోగ్యతయే యీజడ సంక్రాంతికిఁ గారణము. భగవద్వైముఖ్యమే యీదుర్గతికి హేతువు. జీవుఁడు తన బంధమునకుఁ దానే హేతువు. భగవంతుఁడు కర్మఫలదాయకుఁడు మాత్రమే యగుచున్నాఁడు. జగత్తు మిథ్యకాదు. సత్యమైనదే; కాని నిత్యమైనది కాదు. అయోగ్యజీవుల దండనమునకేర్పడిన కారాగృహమే లోకము. భగవంతుఁడు దయామయుఁడు. జీవుఁడు క్లేశముల నొందుచుండుటచే వాని క్లేశముల నుండి తొలఁగింపుటకై తాను స్వయముగ వానివెంట నంటియుండును.

కింపునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా ।
అనిత్యమసుఖం లోకమిమం ప్రాప్య భజస్వ మామ్ ॥

గీ. 9.29 to 33.

స్వధర్మనిష్ఠః శతజన్మభిః పుమాన్
విరించతామేతి తతః పరం హి మామ్ ।
అవ్యాకృతం భాగవతోఽథ వైష్ణవం
పదం యథాహం విబుధాః కలాత్యయే ॥

భా. 4.24.29.

న సాధయతి మాం యోగో న సాంఖ్యం ధర్మ ఉద్ధవ ।
న స్వాధ్యాయస్తపస్త్యాగో యథా భక్తిర్మమోర్జితా ॥

భా. 11.14.20.

తచ్ఛ్రద్దధానా మునయో జ్ఞానవైరాగ్యయుక్తయా ।
పశ్యన్త్యాత్మని చాత్మానం భక్త్యా శ్రుతగృహీతయా ॥

భా. 1.2.13.

జీవుఁడు నిజచేష్టలమూలముననే యోగ్యత సంపాదించుటకొఱకును, దన యనంతలీలామృత మతని కొసంగుటకొఱకును, భగవంతుఁడు సదా ప్రయత్నించుచుండును. ఇచ్ఛామాత్రముచేతనే తానందఱ జీవుల నుద్ధరింపఁగలవాఁడేకాని తన యచింత్య లీలాక్రమమున జీవుని భక్తిమార్గమందుఁ బ్రవర్తింపఁజేసి యందాతఁడొనరించు సర్వ ప్రయత్నములయందును భగవంతుఁడంతరంగోప దేశకుఁడుగను, బ్రోత్సాహకుఁడుగను, ఉండును. అయోగ్యుఁడగు తనపుత్త్రునికిఁ దండ్రి సమస్త సంపదల నీఁగలిగినను బుత్త్రుని ముందు యోగ్యునిగ నొనరించి వెనుక సంపత్తు నొసఁగినచో నతని కధికతరానందముగ నుండునుగదా? ఇదే భగవత్స్నేహముయొక్క ప్రతిఫలము. భగవద్దాస్యమే జీవునికి శ్రేయస్సును, బ్రేయస్సును.

(i) శ్రద్ధ.

జీవునికి భగవద్దాస్యమే శ్రేయస్సును, బ్రేయస్సును—ఇట్టి విశ్వాసమే శ్రద్ధ.

ఇట్టి విశ్వాసమునకే శ్రద్ధయని పేరు. నేనింత విపులముగ నిచట వ్రాసితినిగాని సంక్షేపముగఁ జెప్పినప్పుడు భగవద్విశ్వాసమే శ్రద్ధయని చెప్పవలెను. భగవత్తత్త్వమందలి దృఢవిశ్వాసమును, దన క్షుద్రతవాస్తవమను విషయమునందుఁగూడ దృఢవిశ్వాసమును జీవునికేక్షణమం దుదయించునో, ఆక్షణమందే పైనిఁ జెప్పినవాక్యములన్నియును శ్రద్ధావంతుఁడగు మానవుని నోఁటినుండి సహజముగ వెలువడును. విశ్వాసమను తత్త్వమును విమర్శించితిమేనిఁ బూర్వోక్తములగు భిన్నభిన్న విశ్వాసములన్నియును భగవత్తత్త్వమునందలి యేకమాత్ర విశ్వాసమునందంతర్భూతములని విశదమగును. పరానంద స్వరూపుఁడగు శ్రీ శ్రీ చైతన్యచంద్రుఁడీవిశ్వాసము భక్తిలతకు బీజమువంటిదని చెప్పెను. మనము భక్తుల జీవితచరిత్రములను బరికించితిమేని శాస్త్రవిచారము చేయుటచేఁ గొందఱకు నిరపేక్షత్వము కారణముగ శ్రద్ధయుదయించెననియు, ననేకులకు సాధుసంగక్రమమునను, సాధూపదేశక్రమమునను శ్రద్ధ యుదయించెననియు, స్వధర్మాచరణముచేతను, గర్మ

ఫలములయం దనురాగము లేకుండుటచేతను, మఱికొందఱకు భక్తితత్త్వమందు శ్రద్ధ యుదయించెననియు. మఱికొందఱకు జ్ఞానఫలములయందలి విరక్తిచేతను, జాగృత్ఛేతను శ్రద్ధ యుదయించెననియు, మఱికొందఱ కాకస్మికముగ శ్రద్ధ యుదయించెననియు, మనము స్పష్టపఱచఁగలము. కావున శ్రద్ధ యుదయించుట కొకానొక విధియున్నదని చెప్పుటకు వలనుపడదు. భక్తిలతకు బీజము నీశ్రద్ధ విధి కతీతమగు తత్త్వము. కావున భాగ్యవంతుఁడగు జీవునికి మాత్రమే శ్రద్ధ యుదయించునని చెప్పవలసియుండును. కర్మాధికార పరిసమాప్తియు, శ్రద్ధోదయమును నేక కాలమందే సంభవించును. *

శ్రద్ధోదయము గల వాఁడే భాగ్యవంతుఁడు.

శ్రద్ధ యుదయించినంతనే జీవునకు వ్యాకులపాటు కలుగును. జీవుఁడు సహజముగ ననర్థములకు వశీభూతుఁడే. “ఇప్పుడు నేనేమి చేసిన నీ యనర్థములు తొలఁగు” ననుచుఁ దీవ్ర విచారము చేసి యనర్థనివృత్తి గల సాధుపురుషుల పాదముల నాశ్రయించును. అప్పుడు సాధుసంగముకొఱకుఁ దత్తఱిల్లుచు వెదకఁగా వెదకఁగాఁ గొంతకాలమునకుఁ గృష్ణకృపచే సాధుసంగము లభించును. ఇది ప్రేమోదయమునకు మొదటి చిహ్నము.†

సాధుసంగము.

---

* తావత్కర్మాణి కుర్వీత న నిర్విద్యేత యావతా ।
మత్కథాశ్రవణాదౌ వా శ్రద్ధా యావన్న జాయతే॥
భా. 11.20.9.

† సతాం ప్రసంగాన్మమ వీర్యసంవిదో,
భవంతి హృత్కర్ణరసాయనాః కథాః।
తజ్జోషణాదాశ్వపవర్గవర్త్మని
శ్రద్ధారతిర్భక్తిరనుక్రమిష్యతి.
భా. 3.25.25.

భజనక్రియ.

తనకు లభించిన యా సాధుపురుషులు హరికథాశ్రవణము, కీర్తనము, హరినామము, రూపగుణలీలాస్మరణము మున్నగు భజనక్రియలయందు సదా ప్రవృత్తులై యుందురు. పూర్వోక్తమగు పంచవిధ వైధభక్త్యనుశీలనము చేయఁగాఁ జేయఁగా ననర్థమూలములగు నింద్రియార్థములును, వాసనయు నిపుడు భక్తి ననుగమించును. అనర్థములు దేహగతములుగ నున్నను వాని వాసనమాత్రము పూర్తిగ వదలిపోవును. భజన క్రియ ప్రేమలాభమునందలి ద్వితీయక్రమము. *

అనర్థ నివృత్తి.

విషయాసక్తియు, పాపాచరణము, హింస, లోభము మున్నగునవి భగవదనుశీలన క్రమమున నంతరించుచుండ జీవుఁడు నిర్లోభుఁడగును. దీనినే యనర్థ నివృత్తి రూపమగు తృతీయక్రమమని యందురు.

నిష.

నిర్లోభత్వము కలుగఁగానే యన్య నిష్ఠ దూరమగును. అపుడు శ్రద్ధ భగవన్నిష్ఠారూపమునఁ బరిణామము నొందును. అనర్థము లుండువఱకును శ్రద్ధ కేక నిష్ఠ కలుగదు. అనర్థములు నివారింపఁబడుచుండ శ్రద్ధ క్రమముగ నిష్ఠారూపము వహించును. నిష్ఠ ప్రేమలాభమందుఁ జతుర్థ క్రమము.

రుచి.

నిష్ఠ కలుగుటయు, భగవదనుశీలన మధికతర యత్నముతో సాగుచుండుటయు, సాధుసంగమింకను దీవ్రతర యత్నముచే సంలభ్యమగుచుండుటయు, నీ సకల ప్రక్రియలచే ననర్థనాశనమగుచుండ దానితోపాటు

---

* శుశ్రూషోః శ్రద్ధధానస్య వాసుదేవకథారుచిః ।
స్యాన్మహత్సేవయా విప్రాః పుణ్యతీర్థనిషేవణాత్ ॥

భా. 1.2.17.

నిష్ఠయు నుల్లాసలాభము నొందును. ఉల్లాసభావమును బొందిన నిష్ఠను రుచి యని పేరు. రుచియే పంచమక్రమము. కృష్ణునియందు రుచి పొడమెనేని మరి దేనియందును రుచి కలుగదు.

ఆసక్తి.

రుచి రానురాను స్థిరత వహించుచుండ మఱింత మఱింతగ ననర్థనాశనమగుచు దానితోపాటు ఆసక్తి యుదయించును. ఆసక్తిపర్యంతమే సాధనము. సాధనము సంపూర్ణమైనచో నాసక్తి పూర్ణత్వలాభము నొందును; అప్పుడు జీవుఁడు కృతకృత్యుఁడగును. ప్రేమోదయమందాసక్తి షష్ఠమక్రమము. *

భావము.

ఆసక్తి పూర్ణమైనచో దానికి భావమనియు, రతియనియు, ప్రేమాంకురమనియుఁ బేళ్లు. ఆసక్తికి శుద్ధసత్త్వ స్వరూపము లేదు. కాని భావము శుద్ధసత్త్వ స్వరూపలాభము నొందును. అపుడు చిత్తమునకు మెత్తందన ముద్భవించును. ఇదే ప్రేమకు సప్తమక్రమము. †

---

* తత్రాన్వహం కృష్ణకథాః ప్రగాయతా,
మనుగ్రహేణాశృణవం మనోహరాః ,
తాః శ్రద్ధయా మేఽనుపదం విశృణ్వతః
ప్రియశ్రవస్యంగ మమాభవద్రుచిః॥

భా. 1.5.26.

ఇత్థం శరత్ప్రావృషికావృతూ హరే
ర్విశృణ్వతో మేఽనుసవం యశోఽమలం ,
సంకీర్త్యమానం మునిభిర్మహాత్మభి
ర్భక్తిః ప్రవృత్తాత్మరజస్తమోపహా॥

భా. 1.5.28.

స్థాయీ భావము, ప్రేమ.

భావ మనన్య మమతా లాభము నొందె నేని ప్రేమ యగుచున్నది. ఇదియే రసోపయోగి యగు స్థాయీభావము.

సాధనభక్తులు తమ యవస్థను సర్వదా పరీక్షించుకొనుచుందురు. "నిన్నను నేనేస్థితిలో నుంటిని? నేడేమాత్ర మున్నతిలాభము నొందితి?" యనుచు నిట్లు కొన్నిదినములు తమ్ముఁ దాము పరీక్షించుకొనుచుఁ దమకెట్టి యున్నతిలాభమును గలుగనట్లు కనుపడినచో నేదే నొక యపరాధము జరిగెనంచు నూహింతురు. ఆ యపరాధమేదో తెలిసికొని దానినిఁ దాము బరిహరింతురు. సాధుసంగ సేవామూలమున నట్టి యపరాధమువలనఁ గలిగిన గాయమును మానునట్లు చేయింతురు. భక్త్యనుశీలనఁ మనుత్తుణమును జేయుచుఁ దమ యా వేదనమును శ్రీకృష్ణుని కెఱింగింపుచు మఱల నట్టి యపరాధము కలుగకుండునట్లు మిగుల మెలఁకువతో నుందురు. క్రమోన్నతి యందు దృష్టిలేనివారికిఁ దామెఱుంగకుండనే లెక్కలేని వ్యాఘాతములు సంభవించుచుండుటచే నున్నతిలాభము మిక్కిలి విలంబమగును. కావున నో సాధకులారా! ఇందువిషయమై విశేష సావధానులరు కండు.

తదారజస్తమోభావాః కామలోభాదయశ్చయే
చేతఏతైరనావిద్ధం స్థితంసత్త్వేప్రసీదతి॥

భా. 1.2.19.

రసోవై సః॥ రసగ్ హ్యేవాయంలబ్ధ్వాఽనందీభవతి.

తైత్తిరీయోపనిషత్.

షష్ఠవృష్టి—తృతీయధార.

ప్రేమాధికారమునుబట్టి నామభజన విచారము.

శ్లో. వజ్రంపాప మహీభృతాం
భవగదోద్రేకస్య సిద్ధౌషధం
మిథ్యాజ్ఞాన నిశా విశాల
తమసస్తిగ్మాంశు బింబోదయః
క్రూరక్లేశ మహీరుహాముర
భరజ్వాలా జటాలశ్శిఖీ
ద్వారం నిర్వృతి సద్మనో
విజయతే కృష్ణేతి వర్ణద్వయం.

ప్రేమాధికారులు రెండు తెగలు—ప్రేమారురుక్షువులు, ప్రేమారూఢులు.

పే 1 మఱియు జీవుని ప్రయోజనతత్త్వము. భావజీవనము పుష్టిమైనచోఁ ప్రేమజీవనమగుచున్నది. జీవుఁడు కృష్ణోన్ముఖుఁడై యున్నకాలమునఁ బోఁగాఁ బోఁగాఁ క్రమముగఁ ప్రేమసంపన్నునిఁ జేయును. కావునఁ ప్రేమాధికారికిఁ ప్రేమారురుక్ష్వవస్థయు, ప్రేమారూఢావస్థయు ననియివి రెండవస్థలు గలవు. ప్రేమారూఢుఁడైనవానికి నంతకంటె నున్నతావస్థ మఱిలేదు. అప్పుడు సఖండ కృష్ణనామమొక్కఁడే యద్వయతత్త్వమై ప్రకాశించుచుండును. ఆరూఢావస్థయందలి భక్తజనము వివిక్తానందులనియు, గోష్ఠ్యానందులనియు రెండువిధములు. వివిక్తానందు లాచారప్రియులు; గోష్ఠ్యానందులు సర్వదా ప్రచారప్రియులు. వారిలోఁ గొందఱున్నతము ప్రియ

భావము గలిగి యానందించుచుందురు. భగవంతుని స్మరించుటయే ప్రేమభక్తుని యాచారము. భగవన్నామకీర్తనమే ప్రేమభక్తుని ప్రచారకార్యము.

ఆరురత్న్వవస్థయందలి ప్రేమభక్తు లేకాంత కృష్ణభక్తులు. ఏకాంత శరణాగతియే వారి సాధారణ లక్షణము.*

శరణాగతి లక్షణము—భక్తి కనుకూలించునది స్వీకరించుట, ప్రతికూలించునది త్యజించుట.

ఏకాంత శరణాగతుల విశేష మాహాత్మ్యము శ్రీమద్భాగవతమందును, భగవద్గీత యందును నెక్కుడుగఁ గీర్తింపఁబడెను. ఏకాంత శరణాగతిలేనివారికిఁ బ్రేమప్రాప్తి దూరమగుటట్లుండ భావముకూడ నుదయింపదు. ప్రేమభక్తి కేది యనుకూలించునో, అదియే యేకాంత శరణాగతి యందు స్వీకరింపఁబడవలెను. ఏది ప్రతికూలించునో అది వర్జనీయము. "కృష్ణుఁడొక్కఁడే రక్షించువాఁడు. వేఱొక రక్షణోపాయము లేదు. మఱియొక రక్షకుఁడు లేఁడు" అనునదియే యేకాంతభక్తులవిశ్వాసము. "కృష్ణుఁడొక్కఁడే నన్నుఁ బాలించువాఁ" డను విషయమందు వారికెవ్విధమగు సందేహమును లేదు. "నేను మిగుల దీనుఁడను, హీనుఁడనని చెప్పుచు భక్తుఁడు సుదృఢమును, నకపటమును నగు విశ్వాసము గలిగియుండును. "నేనేమియుఁ జేయఁజాలను. కృష్ణుని యిచ్ఛకు వ్యతిరేకముగ నెవఁడును నేమియుఁ జేయఁజాలఁ" డనునదియే యేకాంతభక్తుల విశ్వాసము.†

---

* సర్వధర్మాన్పరిత్యజ్య మామేకం శరణంవ్రజ
అహంత్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామిమాశుచః.
గీ. 18-66.

మామేక మేవ శరణ మాత్మానం సర్వదేహినాం
యాహిసర్వాత్మభావేన మయాస్యాహ్యకుతోభయః.
భా. 11-12-15.

† ఆనుకూల్యస్యసంకల్పః ప్రాతికూల్యస్యవర్జనం ।
రక్షిష్యతీతివిశ్వాసో గోప్తృత్వేవరణంతథా ।

శ్రీనామము ననన్య భావముతో నాశ్రయింపుట.

ఏకాంతశరణాగతభక్తులు భక్త్యంగము లన్నిటిలో శ్రీనామము ననన్యభావముతో నాశ్రయింతురు. శ్రీనామస్మరణమందును, శ్రీ నామకీర్తనమందును వారికి మిక్కిలి రుచి కలిగియుండును. * భజనాంగములలో భగవన్నామముకంటె విశుద్ధ చిన్మయమైన దేదియుంగను లేదు. శ్రీహరిభక్తివిలాసమందలి యైకాంతిక కార్యములన్నిటిలో నామస్మరణముయొక్కయు, నామకీర్తనముయొక్కయు, నధిక మాహాత్మ్యము వర్ణింపబడెను.

నామనాముల కభేదము.

కృష్ణనామమునకును, కృష్ణునికిని గొంచెమైనను భేదము లేదని శాస్త్రములు చెప్పుచున్నవి. నామము చింతామణి తత్త్వము. కృష్ణుని చైతన్య రస విగ్రహరూపమున నామ మీలోకమున నుదయించెను. †

శ్రీనామ స్వరూప

కృష్ణ స్వరూపానుభవముయొక్కయు, నామ స్వరూపానుభవముయొక్కయు, ప్రాప్తియం దిచ్ఛగలవారు చిత్స్వరూపానుభవముకొఱకు ప్రయత్నింపవలెను.

ఆత్మనిక్షేపకార్పణ్యే షడ్విధా శరణాగతిః॥

పద్మపురాణము.

తవాస్మీతి వదన్ వాచా తథైవ మనసా విదన్ ।
తత్ స్థానమాశ్రిత స్తన్వా మోదతే శరణాగతః॥

తత్రైవ.

గర్భజన్మజరారోగ దుఃఖసంసారబన్ధనైః ।
నబాధ్యతే నరో నిత్యం వాసుదేవమనుస్మరన్॥
నామచింతామణిః కృష్ణ శ్చైతన్యరసవిగ్రహః ।
పూర్ణశ్శుద్ధో నిత్యముక్తోఽభిన్నత్వాన్నామనామినోః॥

తత్రైవ.

జ్ఞానమే భజనోన్నతికి హేతువు.

చిత్తత్త్వముయొక్క స్వరూపానుభవము కలుగనంతవఱకును సాధకునికి భజనచాతుర్యము కలుగదు. ఆకారణముచే సాధనఫలరూపమగు సాధ్యవస్తుప్రాప్తి కవకాశముండదు. చిత్తత్త్వముయొక్క స్వరూపజ్ఞాన ప్రాప్తియొక్కటే భజనోన్నతికిఁ గారణము.* ఆవిషయమై యిచటఁ గొంత విచారము చేయఁబడును.

జీవుఁడు చిత్కణమనియు, కృష్ణధామము చిజ్జగత్తనియు, కృష్ణుఁడు చిత్సూర్యుఁడనియు, కృష్ణభక్తి చిత్ప్రవృత్తియనియు, కృష్ణనామము చిద్రసవిగ్రహ విశేషమనియు నింతకు ముం దనేక స్థలములలోఁ జెప్పియుంటిని; శాస్త్ర ప్రమాణములనుగూడ నిచ్చియుంటిని. ఇప్పుడు ప్రేమారురుక్షువులగు మహాత్ములతోఁగూడి చిత్తత్త్వవిచారము కొంచెము సలిపి నాయాత్మప్రసాదముకొఱకు నేను బ్రయత్నింతును. నాకుఁ బూర్వజన్మ సుకృతముగలదేని నా హృదయమునఁ జిత్సుఖముదయించును. చిన్మాత్రోపలబ్ధిరూపమగు బ్రహ్మజ్ఞానమునందుఁ జిద్వస్తుసంబంధమగు క్రియావిలాసము లేసందున నాకు దానియం దభిరుచి లేదు. †

దశమూలము.

కలియుగ పావనావతారుఁడగు శ్రీకృష్ణచైతన్యుఁడు వేదమే ప్రమాణమని చెప్పుచు దానియందుఁ దొమ్మిది ప్రమేయములను జూపించెను. శ్రీమద్భాగవతమం దీవిషయము విపులముగ వివరింపఁబడినది. వేదప్రమా

---

* జ్ఞానతః సులభా ముక్తి ర్భుక్తిర్యజ్ఞాది పుణ్యతః ।
సేయం సాధనసాహస్రై ర్హరిభక్తిస్సుదుర్లభా ॥ తన్త్రే.

† యానిర్వృతి స్తనుభృతాం తవపాదపద్మ
ధ్యానాద్భవజ్జనకథాశ్రవణేన వా స్యాత్ ।
సా బ్రహ్మణి స్వమహిమన్యపి నాథ మా భూత్
కిం స్వన్తకాసిలులితాత్ పతతాం విమానాత్ ॥

భా. 4-9-10.

ణముచేతనే జీవుఁడు చిత్కణమని స్థిరపఱుపఁబడినది. * కృష్ణ స్వరూప సూర్యుని కిరణకణమని చెప్పుటచే జీవుని చిత్కణత్వము నిర్ధారితమైనది.

కృష్ణుఁడర్క-స్వరూపుఁడు, జీవుఁడు కిరణస్వరూపుఁడు.

వస్తుతత్త్వమును బట్టి కృష్ణునియందును, జీవుని యందును చిత్స్వరూపావస్థ గోచరించుచున్నది. కాని భేదమెప్పటి కున్నదనిన, కృష్ణుఁడు సూర్య స్వరూపుఁడు; జీవుఁడు వాని కిరణకణము. కృష్ణుఁడు మహేశ్వరుఁడు; జీవుఁడు వానికి నిత్య దాసుఁడు. కృష్ణధామమును పరవ్యోమము, మఱఁగా, గోలోకము సాక్షాచ్చిన్మయ ధామమనుటలో సందేహము లేదు. 'వైకుంఠము,' 'చిజ్జగత్తు' అను పేళ్లతో నా చిన్మయధామ మభిహితమగుచున్నది. † వాజసనేయోపనిషత్తునందుఁ గృష్ణస్వరూపమునకుఁ గల శుద్ధచిన్మయత్వము నిరూపింపఁబడినది. ‡ అపరమే

---

* యథాగ్నేః క్షుద్రా విస్ఫులింగా వ్యుచ్చరన్తి
ఏవమేవాస్మాదాత్మనః సర్వాణి భూతాని వ్యుచ్చరంతి ।
తస్య వా ఏతస్య పురుషస్య ద్వే ఏవ స్థానే భవతః
ఇదంచ పరలోకస్థానంచ సంధ్యం తృతీయంస్వప్నం॥

బృహదారణ్యకే.

† దివ్యే బ్రహ్మపురే హ్యేష వ్యోమ్న్యాత్మా సంప్రతిష్ఠితః.

ముండకే.

‡ సపర్యగాచ్ఛుక్రమకాయమవ్రణ
మస్నావిరగ్ంశుద్ధమపాపవిద్ధం ।
కవిర్మనీషీ పరిభూః స్వయంభూర్యాథా
తథ్యతోఽర్థాన్ వ్యదధాచ్ఛాశ్వతీభ్యః సమాభ్యః॥

ఈశోపనిషత్.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానా
మేకో బహూనాం యో విదధాతి కామాన్.

కఠోపనిషత్.

శ్వత పరబ్రహ్మరూపములు శ్రీకృష్ణుని నిత్యశక్తికి సంబంధించిన విషయములని శ్వేతాశ్వతరోపనిషత్తునందు వర్ణింపఁబడినది.* భక్తి చిద్రసమని ముండకోపనిషత్తునందుఁ జెప్పఁబడినది. కృష్ణుఁడు సర్వ

కృష్ణ స్వరూపము శుద్ధచిన్మయము, భక్తి చిద్రసము.

భూతములకును బ్రాణస్వరూపుఁడని యెఱింగి పండితుఁ డతివాద శుష్కజ్ఞానమును, దర్కమును బరిత్యజించి యాత్మ క్రీడ ననుభవించుచున్నాఁడు.† శుద్ధ జ్ఞానముచే నా విషయము తెలిసికొని ధీరపురుషుఁడు । పజ్ఞా (శుద్ధభక్త్య) ను శీలనము సేయును. ఇట్టి యనుశీలనము సేయువాఁడే బ్రాహ్మణుఁడు. ఈ విషయ మెఱుంగకుండ నీలోకమును విడుచువాఁడు కృపణుఁడు; శోచనీయుఁడు. దీని నెఱింగిన వాఁడే బ్రాహ్మణుఁ, డనఁగాఁ గృష్ణభక్తుఁడగు వైష్ణవుఁడు.‡

భక్తిస్వరూప మిట్లు ప్రదర్శింపఁబడుచున్నది:—"ఓ మైత్రేయీ! ఆత్మయే చూచుటకును, వినుటకును, మననము సేయుటకును, ధ్యానించుటకును యోగ్యమైనది. ఆత్మ దృష్టమును, శ్రుతమును, ధ్యాతమును, విజ్ఞాతము నైనచో సర్వమును విదితమగుచున్నది. ఆత్మ (కృష్ణుఁడు) సకలమునకు నంత

శ్యామంప్రపద్యే—ఛాందోగ్యోపనిషత్.

* పరాస్యశక్తిర్వివిధైవశ్రూయతే స్వాభావికీజ్ఞానబలక్రియాచ.

† ప్రాణోహ్యేయుషః సర్వభూతైర్విభాతి
విజానన్ విద్వాన్ భవతే నాతివాదీ
ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియావానేషు బ్రహ్మవిదాంవరిష్ఠః.
ముండకోపనిషత్.

‡ తమేవధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీతబ్రాహ్మణః ।
ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽత్మాఽఅస్మాల్లోకాత్
ప్రైతి సకృపణోఽథయ ఏతదక్షరం గార్గి
విదిత్వాస్మాల్లోకాత్ ప్రైతిసబ్రాహ్మణః.
బృహదారణ్యకే,

ర్యామి యగుటచేఁ బుత్త్రునికంటెను, విత్తము కంటెను ప్రియుఁడగుచున్నాఁడు. కామముల యందు సహజ ప్రియత్వము లేదు. అవి తనకొఱకైనచో సకల విషయములును ప్రియములగును.* కావునఁ గృష్ణునితో జీవునకుఁ గల నిత్య సుఖ సంబంధమునకుఁ ప్రేమ యని పేరు. ప్రేమ పూర్ణ చిత్స్వరూపమగు తత్త్వము.

కృష్ణునితో జీవునకుఁ గల నిత్య సుఖ సంబంధమే ప్రేమ.

దృశ్యమానమగు నీ జడజగత్తుతోఁ జిత్తత్త్వమునకుఁ గల ప్రకృత సంబంధమేమి? యథార్థసంబంధ జ్ఞానము కలిగినచో భక్తిరూపమగు ప్రవృత్తి యుదయించును. చిత్తత్త్వము విమర్శింపఁబూనినప్పుడు మన కనేక సంశయములును భ్రాంతియు కలుగుచుండును. యుక్తివిచారము చేసినచోఁ జిత్తత్త్వము జడతత్త్వమున కతీతమగు తత్త్వమనియే తెలియును. యుక్తివిచారముచేఁ జిద్రసమాత్రమగు పరమతత్త్వము దూరమై యస్పష్టమును, చిదాభాసమాత్రమును, నసంపూర్ణమును నగు నధ్యాత్మ బ్రహ్మకల్పన మొకటి యుత్పన్నమగుడు మనము దానితో సంతృప్తిఁ జెందుదుము. ఆ చిన్మాత్ర బ్రహ్మకల్పనమునకు సంబంధించిన బ్రహ్మ నిరాకారుఁడును, నిర్వికారుఁడును, నిరవయవుఁడును, గుణశూన్యుఁడును, భేదశూన్యుఁడు నగుచు నాకాశపుష్పమువలె ననిర్వచనీయ వస్తుస్వరూపుఁ

యుక్తి పరిమితి గలది.

---

* ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యో మైత్రేయ్యాత్మని ఖల్వరే దృష్టే శ్రుతే మతే విజ్ఞాత ఇదం సర్వం విదితం । తదేతత్ప్రేయః పుత్రాత్ ప్రేయో విత్తాత్ ప్రేయోఽన్యస్మాత్ సర్వస్మాదంతరతరం యదయమాత్మా । న వా అరే సర్వస్య కామాయ సర్వం ప్రియం భవతి । ఆత్మనస్తు కామాయ సర్వం ప్రియం భవతి.

బృహదారణ్యకే.

డగుచున్నాఁడు. అప్పుడు మన మాచిన్మాత్రుని గుణక్రియారూపనామములు తెలిసికొనుట కసమర్థుల మగుటచే నైష్కర్మ్యలాభము నొందుచున్నాము. కావున నీ శుష్కజ్ఞానము జీవునికి మహోత్పాతము ఘటించుచున్నది. ఈ విషయము వ్యాసనారద సంవాదమునఁ జూడనగును. *

చిద్విలాసము.

శుద్ధచిదాభాసరూపమున నొప్పుచుండెడు చిన్మాత్ర బ్రహ్మయందు మనము సంలగ్నులమైనచోఁ బరబ్రహ్మయొక్క చిద్విలాసమును దెలిసికొనుటకు మఱి యవకాశ ముండదు. ఇది నిశ్చయము. కావున నో సోదరుఁడా! అగ్రేసరుఁడవు కమ్ము. చిన్మాత్ర ప్రతిభను ఛేదించుకొని చిద్ధామ మందుఁ బ్రవేశింపుము. అచ్చటఁ బరబ్రహ్మను, వాని చిద్విలాసమును, గూడఁ జూడఁగలవు. అపు డఖండ బ్రహ్మరసమను వస్తువును నీ వాస్వాదింతువు. అపుడు నీవు మఱి యపమార్గమునఁ బడి యెండుకట్టె యొక్క స్థితికి రాకుండువు. ఆత్మవేత్తలగు పురుషులు ప్రకృతియొక్క పరతత్త్వరూపమగు హిరణ్మయ (శుద్ధచిన్మయ) ప్రకోష్ఠమునందు రజోగుణనిర్లిప్తుఁడును, నిష్కలుఁడును నగు విశుద్ధ పరబ్రహ్మ విరాజిల్లుచుండుట తెలిసికొందురని ముండకోపనిషత్తు చెప్పుచున్నది. † ప్రాకృతజ్యోతి కతీతమును, బూర్ణమును నగు

---

* నైష్కర్మ్యమప్యచ్యుతభావవర్జితం,
న శోభతే జ్ఞానమలం నిరంజనం ।
కుతః పునశ్శశ్వదభద్రమీశ్వరే
నచార్పితం కర్మ యదప్యకారణం. భా. 1-5-12.

† హిరణ్మయే పరే కోశే విరజం బ్రహ్మనిష్కలం ।
తచ్ఛుభ్రం జ్యోతిషాంజ్యోతి స్తద్యదాత్మవిదోవిదుః॥
నతత్ర సూర్యోభాతి నచంద్రతారకం
నేమావిద్యుతోభాంతి కుతోఽయమగ్నిః।
తమేవభాంత మనుభాతి సర్వం
తస్యభాసా సర్వమిదం విభాతి. ముండకోపనిషత్.

స్వప్రకాశిత జ్యోతిమూలమున దాని నామ రూప గుణ లీలలు ప్రకాశించు చుండును. జడజగత్తునందలి సూర్యుడును, చంద్రుడును, నక్షత్రములును, మెరుపులును, వహ్నియు నా చిద్ధామమున జ్యోతి నిచ్చుటకు యోగ్యత గల పదార్థములు కావు. చిద్ధామమునందే జడాతీతమగు చిజ్జ్యోతి కలదో, అదే యా ధామమునకు వెలుఁగు నిచ్చునది. ఆ వెలుఁగుయొక్క మలిన ప్రతిఫలన స్వరూపులును, జడజ్యోతి నొందినవారును, నగు సూర్యచంద్రులనే మనము వెలుఁగు నిచ్చు వస్తువులుగ భావించుచున్నాము. వాస్తవముగ వెలుగు నిచ్చునవి కావు. ఛాందోగ్యపనిషత్తున బ్రహ్మపురివర్ణనమం దీవిషయము విపులముగఁ జెప్పంబడినది. చిజ్జ్యోతిర్మయమగు చిత్ప్రపంచమే యీ జడ ప్రపంచమున కాదర్శరూపమగుచున్నది. అచ్చట హేయమగున దణుమాత్ర మును లేదు. ఆ లోకమే యచ్చటి సుఖ జనక ద్రవ్యాగారము. ఈ జడ జగత్తునందలి దుర్ఘట ఘటనములు నా యాదర్శముయొక్క హేయ ప్రతిఫలనము లగుచున్నవి. అచ్చటి జ్యోతియొక్క స్థూల ప్రతిఫలనములు సూర్యాదులును, సూక్ష్మ ప్రతిఫలన రూపము మనోబుద్ధ్యహంకార గతమగు జడ జ్ఞానముయొక్క వెలుఁగును. స్థూలేంద్రియములమూలమున మనము స్థూలసూర్యాదుల కాంతిని గనుచున్నాము. సూక్ష్మమనోబుద్ధ్యహంకారములచే సాధితమగు నష్టాంగ యోగ ప్రణాళి మూలమున జడజ్ఞానమును బహుమానించుచున్నాము. ఇవన్నియు జడబద్ధజీవునియొక్క నైసర్గిక కార్యవిశేషములు. నారదోపదేశముచే వ్యాసునకుఁ గలిగిన యాత్మగత సహజ సమాధియం దతఁడు పరమ పురుషుని నామమును, రూపమును, గుణమును, లీలలను, సంపూర్ణరూపమునఁ జూడఁగలిగెను.* పరాశక్తికి ఛాయారూపమగు నా మాయను బర

జడ జగత్తు చిద్ధామముయొక్క హేయ ప్రతిఫలనమాత్రము.

* భక్తియోగేన మనసి సమ్యక్ప్రణిహితేఽమలే ।
అపశ్యత్పురుషం పూర్ణం మాయాంచ తదపాశ్రయామ్॥

తత్త్వముయొక్క యపాశ్రయశక్తిగ నెఱింగెను. ఆ మాయచే మోహింపఁబడిన జీవరూపచిత్తత్త్వముయొక్కయనర్థముల నతఁడు తెలిసికొనెను. భక్తియోగరూపమగు సహజ సమాధిమూలమున నా

కృష్ణ బహిర్ముఖత కనర్థములే కారణము.

జీవులకు స్వస్వరూపప్రాప్తి కలుగుననుచుఁ దెలిసి కొని భగవంతుని చిన్మయలీలలను బ్రకటించునట్టి శ్రీమద్భాగవతగ్రంథమును వెలువరించెను. జీవుని స్వస్వరూపభ్రమ, కృష్ణస్వరూపభ్రమయను నీరెండును ప్రధానములగు ననర్థములు. ఈ యనర్థములవలననే కృష్ణ బహిర్ముఖతయు, నందువలన మాయాచక్రమునఁబడి కర్మమార్గము ననుసరించుటయు, నందువలన సుఖదుఃఖమయ సంసారమును సంభవించుచున్నవి. కర్మమార్గమందలి యష్టాంగవిచారముచేతను, జ్ఞానమార్గమందలి సాంఖ్యవిచారముచేతను, గలిగిన యతన్నిరసనరూప జడీయజ్ఞానజనితమగు యుక్తియొక్క బహిర్ముఖ వ్యాపారముడిగి శుద్ధ భక్తియోగాశ్రయ మెపుడు లభించుచున్నదో, అపుడు జీవునికిఁ గలిగిన సహజ సమాధిమూలమున సకల తత్త్వములును శుద్ధ జ్ఞానసంబంధమగు వెలుఁగు వెల్లువయందు యథాగతములుగఁ జూడఁబడుచున్నవి. జడసుఖము లపుడు తుచ్ఛములుగ భావింపఁబడును. కృష్ణప్రేమయు నపుడుదయించును. శుద్ధభక్తియందెపుడు శ్రద్ధగలిగెనో, అపుడు జీవుని యాత్మగత వ్యాపారము ప్రారంభమగును. అపుడు చిత్సూర్యస్వరూపుఁడగు కృష్ణునియొక్క

యయాసమ్మోహితోజీవ ఆత్మానంత్రిగుణాత్మకం ।
పరోఽపిమనుతేఽనర్థం తత్కృతంచాభిపద్యతే॥
అనర్థోపశమంసాక్షా ద్భక్తియోగమధోక్షజే ।
లోకస్యాజానతోవిద్వాం శ్చక్రేసాత్వతసంహితామ్॥

భా. 1-7-4 to 6.

కృప గలుగును. కృష్ణ కృపాబలముకంటె నసర్థనాశమునకును, అలౌకికస్థితి లాభమునకును వేఱొక యుపాయమే లేదు.*

వ్యాసనారదసంవాదము.

శుద్ధ భక్తిమార్గమునందు మానవునకుఁగల నిష్కాపట్యమగు విశ్వాసమే సహజ సమాధికి మూలకారణము. వ్యాస మహర్షికి మంచికాలము వచ్చుటచేతనే కర్మ కాండయొక్కయు, శుష్క జ్ఞానకాండయొక్కయు ప్రయోజనము విషయమై సంశయముకలిగి యుండెను. అప్పుడతఁడు తనకు గురువగు శ్రీ నారదమహర్షి నిఁజూచి, "ఓ స్వామీ! తమరే జ్ఞానముగూర్చి తెలియఁజెప్పితిరో, అదియంతయు నేను సంపాదించియే యుంటిని కాని యందువలన నాకెట్టి సంతుష్టియుఁ గలుగలేదు. కావున ఓ బ్రహ్మనందనా! నా యీ దురవస్థకు మూలకారణ మెద్దియో తాము తెలుపుదురుగాక. నేను బహుకష్టస్థితిలోనుండి తమవలన నిది తెలిసికొనఁ గోరుచున్నాను †" అని చెప్పెను.

---

* నాయమాత్మా ప్రవచనేన లభ్యో,
న మేధయా న బహునా శ్రుతేన ।
యమేవైష వృణుతే తేన లభ్యస్తస్యైష
ఆత్మా వివృణుతే తనూగ్ స్వాం॥
నాయమాత్మా బలహీనేన లభ్యో,
న చ ప్రమాదా త్తపసో వాప్యలింగాత్ ।
ఏతైరుపాయైర్యతతే యస్తు విద్వాం
స్తస్యైష ఆత్మా విశతే బ్రహ్మధామ॥

ముండకోపనిషత్.

† అస్త్యేవ మే సర్వమిదం త్వయోక్తం,
తథాపి నాత్మా పరితుష్యతే మే ।
తన్మూలమవ్యక్త మగాధబోధం
పృచ్ఛామహే త్వాత్మభవాత్మభూతమ్॥

భా. 1.5.5.

అప్పుడు శ్రీ నారదమహర్షి యిట్లు సెలవిచ్చెను. "ఓ వ్యాసుఁడా! ఆయా పురాణములయందును, వేదాంత సూత్రములందును, శ్రీమహాభారతమందును ధర్మార్థ కామమోక్షములను పురుషార్థములను నీవెంత విపులముగ వర్ణించితివో అంత విపులముగ భగవంతునియొక్క నిర్మల చిన్మయ లీలోదయములు వర్ణించితివి కావు. తత్కారణముచే నీకుఁ గల్గిన క్షుద్రావస్థను బట్టి నీకు తుష్టిలాభము కలుగలేదు. మీఁదు మిక్కిలి బద్ధజీవునికి వర్ణాశ్రమ ధర్మమే స్వధర్మమనుచు నీవు దాని నతిశయముగ శ్లాఘించుటచేఁ డీలని ముప్పు వచ్చినది. ఇట్టి యౌపాధికమగు స్వధర్మము నాచరించుట మాని యెవ్వఁడైనను హరిభజనము సేయుచు నపక్వస్థితియందుఁ బతితుఁడైనచో నందువలన వానికేమి యమంగళము కలుగుచున్నది? పోనీ, ఆ యౌపాధిక స్వధర్మమునే యాచరింపుచు హరిభజనము బొత్తుగ మానుకొన్నవాని కెట్టి దుర్లభమగు స్వర్గలాభము కలుగనున్నది?"*

ఈ యుపదేశముచే హరిభజనముకంటె వేఱగు నుపాయమే లేదని తెలియుచున్నది. ఏకాంత నామాశ్రయరూపమగు హరిభజనమే జీవునికి సమస్తలాభములను సమకూర్చును.†

---

* త్యక్త్వా స్వధర్మం చరణాంబుజం హరే,
ర్భజన్నపక్వోఽథ పతేత్తతో యది ।
యత్ర క్వ వాభద్రమభూదముష్య కిం,
కో వార్థ ఆప్తోఽభజతాం స్వధర్మతః॥
భా. 1.5.17.

† ఏతన్నిర్విద్యమానానా మిచ్ఛతామకుతోభయం ।
యోగినాం నృపనిర్ణీతం హరేర్నామానుకీర్తనం॥
భా. 2.1.11.

ఏతావానేవ లోకేఽస్మిన్ పుంసాం ధర్మః పరః స్మృతః ।
భక్తియోగో భగవతి తన్నామగ్రహణాదిభిః॥
భా. 6.3.22.

కృష్ణభక్తియే ఆత్మయొక్క నిత్య సహజ ధర్మము.

ఈ భక్తియోగముయొక్క సాహాయ్యముచేతనే వ్యాస దేవునకు సహజ సమాధిలాభము కలిగెను. జీవునికిఁ గృష్ణభక్తియే యత్యంత సహజధర్మముగాటచే నీసమాధి సహజ సమాధియని చెప్పఁబడుచున్నది. ఆత్మయొక్క నిత్యధర్మమే జీవుని సహజధర్మము. సహజధర్మముయొక్క ప్రవృత్తియే యిది.

అపుడు జీవుఁడు కర్మమార్గముచేఁ దనకెట్టి నిత్యలాభమును గలుగదనియు, ఐదానిమిది యజ్ఞాదికర్మలయందు యోగ్యత కలుగుటచేఁగాని, అష్టాంగయోగము మున్నగు మోక్షయోగములందు యోగ్యత కలుగుటచేఁగాని, తనకు స్వధర్మమగు కృష్ణదాస్యము లభింపనేరదనియు, లింగశరీర వ్యాపార మాత్రమగు జడజ్ఞానము చేతను, ఆధ్యాత్మికమగు చిన్మాత్రోద్దేశక క్షుద్ర జ్ఞానముచేతను, దనకు నిత్యలాభము కలిగెడివిధము కనఁబడదనియు, స్పష్టముగఁ దెలిసికొనును. * అపుడు వానికెట్టి యుపాయము తోఁచక సాధుపురుషుఁడగు గురుదేవుని కటాక్షముకొఱ కిట్లు మొఱ పెట్టును:—"ఓ కృష్ణా! ఓ పతితపావనా! నేను నీకు నిత్యదాసుఁడనై కూడ సంసార సముద్రమునఁ బడి కష్టముల ననుభవించుచుంటిని. ప్రభూ! అనుగ్రహించి నీ చరణధూళి నా కాశ్రయముగ నిమ్ము."†

---

* పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో
నిర్వేదమాయాన్నాస్త్యకృతః కృతేన ।
తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్
సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్॥

ముండకోపనిషత్.

అయినందతనూజ! కింకరం, పతితం మాం విషమే భవాంబుధౌ।
కృపయా తవ పాదపంకజ స్థితధూళీసదృశం విచింతయ॥

శ్రీ శిక్షాష్టకమ్.

కృష్ణశరణము.

ఈ మొఱవిని కృపామయుఁడగు భగవంతుఁడు తన పాదపద్మముల సన్నిధిని జీవునిఁ జేర్చుకొని వాని నాదరించును.

సాధుసంగమున శ్రవణకీర్తనములు.

సరళ (అకపట) ములగు పులకాశ్రువులతోఁ గృష్ణనామశ్రవణమును, కీర్తనమును, స్మరణమును జేయఁగాఁ జేయఁగా భావజీవన ముదయించును. కృష్ణుఁడపుడు హృదయమందుఁ బ్రవేశించి హృదయగతములగు ననర్థముల నన్నిఁటిని బాఱఁద్రోలి, దానినిఁ బరిశుద్ధము చేసి యందుఁ దన ప్రేమను కృపాపూర్వకముగ నునుచును. ఇట్టి యవస్థయం దెవరికి శరణాగతి శూన్యమగుచున్నదో, అట్టివారు దంభపూర్వక వ్యాపారము నవలంబించి కూటసమాధి నభ్యసించి హృదయమును శుష్కమొనర్చి ప్రేమలాభమునందు వంచితులగుచున్నారు. కావున జీవుఁ డప్రమత్తుఁడగుచు దైన్యమును, ఆత్మనివేదనమును నిష్కపటభావమున నవలంబించి తనహృదయమందిరము కృష్ణప్రవేశయోగ్యముగ నొనర్చుకొనవలెను. అప్పుడు జడవృత్తులన్నియు నొక్కమాఱుగా నడఁగి యాత్మనేత్రము తెఱవఁబడుటచే భగవత్తత్త్వదర్శనలాభము కలుగును. అసత్సంగపరిత్యాగమును, సత్సంగాదరమును గలిగినచో భగవద్దర్శనకార్యమందు నిర్బంధినీమతి జన్మించి నిష్ఠాదిక్రమమున భావోదయమగును. కుటిలాంతఃకరణము గలవారికిఁ గుమార్గగతియే యవశ్యము ప్రాప్తించును.

అప్రాకృత తత్త్వోపలబ్ధి చిత్తస్థైర్యముచేఁ గలుగును.

ప్రేమాదురుత్సువగు మానవుఁడు సాధుసంగమందుఁ జేఱి సరళభావమునఁ గేవల కృష్ణనామ జపమును సర్వదా చేయుచుండును. భక్తియొక్క యితరాంగము లెవ్వియును వానికపుడు రుచింపవు. నామమందుఁ గొద్దిదినములు చిత్తమేకాగ్రమొనర్చినచో యమ నియమ ప్రాణాయామ ధ్యాన ధారణా ప్రత్యా

యాగముల ఫలము లభించి తీరును. ఆయా అంగములం దొక్కటియు నభ్యసింపకపోయినను నామముయొక్క కృపచే చిత్తవృత్తి నిరోధరూపమగు ఫలము గలిగి తీరును. చిత్తము నిర్మలమైనచో సర్వప్రాకృత జగత్తునందలి వైచిత్ర్యమంతయు నందుదయించును. నామభజనముచే నెంతటి సుఖము గలుగుచున్నదో అందులో నణుమాత్రమైన నితరములగు నేయుపాయముల చేతను గలుగనేరదు. కృష్ణ కృపాసాధనమును మించి జీవుడు కోరవలసిన వేఱు ధనము లేదు.

నామము చిన్మయమును పరమారాధ్యమునగు వస్తువు.

నామము చిన్మయవస్తువు. నామముతో సమానముగ జ్ఞానమును, నామముతో సమానముగ వ్రతమును, నామముతో సమానముగ ధ్యానమును, నామముతో సమానముగ ఫలమును, నామముతో సమానముగ త్యాగమును, నామముతో సమానముగ శమమును, నామముతో సమానముగ పుణ్యమును, నామముతో సమానముగ గతియు, మఱియొక్కటియును లేదు. నామమే పరమ ముక్తి, నామమే పరమగతి, నామమే పరమశాంతి, నామమే పరమస్థితి, నామమే పరమభక్తి, నామమే పరమమతి, నామమే పరమప్రీతి, నామమే పరమస్మృతి, యనెడి నిశ్చయము సదా కలిగియుండవలెను. నామమే జీవునికి కారణము, నామమే జీవునికి ప్రభువు, నామమే పరమారాధ్యవస్తువు, నామమే పరమగురువు.

నామ భజనమునకు

నామముయొక్క చిన్మయత్వమును, సర్వతత్త్వాధికత్వమును వేదములు [illegible] వర్ణించినవి. * ఓ భగవంతుడా! నీ నామము సర్వోత్తమమైనదని నేను

* ఓం ఆస్య జానంతో నామ చిద్వివక్తన మహస్తే విష్ణో సుమతిం భజామహే ఓం తత్సత్ । ఓం పదం దేవస్య నమసా వ్యన్తః శ్రవస్యవశ్రవ ఆపన్న మృక్తం । నామాని చిద్దధిరే యజ్ఞియాని

దేశకాల నియమము లేదు.

విచారపూర్వకముగఁ దెలిసికొని నేను దానిని భజించుచున్నాను. నామభజనమందుఁ గొంచెమైనను నియమము లేదు. నామము సకల సత్కర్మలకు నతీతమైనది. అది చిత్స్వరూపవస్తువు. తేజస్స్వరూప ప్రకాశము. ఆనామమునుండియే సమస్తవేదములు నావిర్భవించినవి. అది పరమానంద స్వరూపమును, బరబ్రహ్మ స్వరూపమును. నామమునే మనము చక్కఁగ భజింపఁగలము. ఆత్మస్వరూపమును దెలిసికొనుటకంటె నామమును దెలిసికొనుట సులభము. నామము శోభన విద్యారూపము. కావున సాధనమును, సాధ్యమునుగూడ నదియే. ప్రభూ! నీవు పరమ పూజనీయుఁడవు; పదస్వరూపుఁడవు. నీ చరణకమలములకు నేను మఱల మఱల నమస్కరించుచున్నాను. ఆత్మశ్రేయస్సాధనకొఱకు నీ నామమహత్త్వము నొకరితో నొకరు విచారింపుచుందురు. కొందఱు దానిని వేనోళ్లతోఁ జాటుచుందురు. నీనామము చైతన్యస్వరూపమని తెలిసికొని దానిని శరణజొత్తురు. నీయొక్క యశఃకీర్తన స్వరూపమగు నామగానమును వినుటకై నీ భక్తగణము సర్వదా నామగానము సేయుచుందురు. అట్లు చేయుటచే వారు పవిత్రులగుచున్నారు. నామమే సత్తును, సత్యస్వరూపమును, వేదమాతయును, సారభూతయును, సచ్చిదానంద ఘనమును. ఓ విష్ణూ! నిన్ను స్తుతించుటకు నేను నామకృపచేతనే సమర్థుఁడ నగుచున్నాను. కేవలము నీ నామమునే భజింతును. శ్రీమన్మహా

నామము నుండియే వేదాదులు నిఃసృతములు.

భద్రాయ స్తే రణయంతః సందృష్టౌ । ఓం తముస్తోతారః పూర్వ్య యథావిద ఋతస్యగర్భం జనుషాపి పర్తన్ ఆఽస్యజానంతో నామ చిద్వివిక్తన । మహాస్తే విష్ణో సుమతిం భజామహే ॥

శ్రుతిః.

ప్రభువు శిక్షాష్టకమందు నామమాహాత్మ్యమునే వచించెను. * నామము యొక్క భజనక్రమ మెనిమిదిశ్లోకములలో భూమికారూపమున శిక్షించెను.

శిక్షాష్టకమందు నామభజనప్రణాళి వక్కాణింపఁబడినది.

పది నామాపరాధములలో దేనికిని లోఁబడకుండ నామభజనము సేయుటెట్లో దాని లక్షణము "తృణాదపి సునీచేన" శ్లోకమూలమునఁ జెప్పెను. అహైతుకీ భక్తితో నామభజనము సేయుటెట్లో అది, "నధనం నజనం" మను శ్లోకమునందుఁ జెప్పెను. విజ్ఞప్తి సేయుటెట్లో అది "అయినంద తనూజ" యను శ్లోకమందుఁ జెప్పెను. వ్రజభజనమందు సంభోగ విప్రలంభగతమున శ్రీమతి పదుగమిందును నామభజనము సేయుటెట్లో అది కడపటి నాల్గుశ్లోకములలోఁ జెప్పెను. నామ మాహాత్మ్యమును గురించి శాస్త్రములందుఁ జెప్పిన దంతయు నీ పుస్తకమున వ్రాయఁబూనినచో నది శ్రీహరిభక్తివిలాసమంత పెద్ద గ్రంథమగును. నామ మాహాత్మ్యమును గూర్చి మఱి యధికముగఁ జెప్పకుండ నిపుడు నామభజన ప్రణాళిని గూర్చి కొంచెము వివరింతును.

---

* చేతోదర్పణమార్జనం భవమహాదావాగ్నినిర్వాపణం
శ్రేయఃకైరవచంద్రికావితరణం విద్యావధూజీవనం ।
ఆనందాంబుధివర్ధనం ప్రతిపదం పూర్ణామృతాస్వాదనం
సర్వాత్మస్నపనం పరం విజయతే శ్రీకృష్ణసంకీర్తనమ్॥
శ్రీ శిక్షాష్టకమ్.

నామ్నామకారి బహుధానిజసర్వశక్తి
స్తత్రార్పితానియమితః స్మరణే న కాలః ।
ఏతాదృశీతవకృపాభగవన్మమాపి
దుర్దైవమీదృశమిహాజని నానురాగః॥

శ్రీశిక్షాష్టకమ్.

నామస్వరూపజ్ఞానము నిజస్వరూపజ్ఞానము నామభజనమునకుఁ బూర్వమే కలిగియుండుటావశ్యకము.

ప్రేమారురుక్షువులగు పురుషులు నామభజనము సేయుటకుఁ బూర్వమందే యొక కొన్ని విషయములను సదా జ్ఞప్తియందుంచుకొందురు. కృష్ణస్వరూపమును, కృష్ణనామస్వరూపమును కృష్ణసేవా స్వరూపమును, కృష్ణదాస స్వరూపమును నిత్యముక్తములు చిన్మయములనియు, కృష్ణుఁడును, వాని ధామమును, వాని సమస్త లీలాపరికరములును చిన్మయములు మాయాతీతములనియు, కృష్ణసేవకు సంబంధించిన వానిలోఁ బ్రాకృతమగున దొక్కటియు లేదనియు, కృష్ణుని పీఠము, గృహము, ఉద్యానము, వనము, యమున, మఱియు సమస్త ద్రవ్యములును చిన్మయములు కావున నప్రాకృతములనియు, వారు మొదటనే తెలిసికొని యుందురు. మఱియు వారి విశ్వాసము జడసంబంధమగు నంధ విశ్వాసము కాక యిది పరమసత్యమును, నిత్యమును నగు సమ్మిగయనియు, ఈజగత్తునందా ద్రవ్యస్వరూపము లెవ్వియును వాస్తవ స్థితియందు సందృశ్యములు కావనియు, మాయావస్తువులయం దభిమానముగల శుద్ధభక్తుల హృదయములయందు మాత్రము వాని స్వరూపములు నిత్యము ప్రకాశించుచుండు ననియు, ఈలోకమునందు సాధనకు ఫలము స్వరూప సిద్ధిమాత్రమేయనియు, స్వరూపసిద్ధిగలవానికిఁ గృష్ణకృపచే నతిశీఘ్రముగ వస్తుసిద్ధి కలుగుననియు, నా పరమసిద్ధవస్తువుయొక్క యాభాసమాత్రమే యిచట సాధనఫలముగ నుదయించుననియు, ఈయుదయముయొక్క మొదటివిధము ముక్తియనియు,* గడపటివిధము ప్రేమయనియుఁ, గూడఁ దెలిసికొందురు.

---

* ముక్తిర్హిత్వాన్యథారూపం స్వరూపేణవ్యవస్థితిః.

భా. 2.10.6.

షష్ఠవృష్టి—చతుర్థధార.

నామభజనప్రణాళి.

శ్లో॥ అవ్యాఖ్యేయాం వితరతి పరాం ప్రీతిమంతర్నిమగ్నా
కంఠేలగ్నా హరతి నితరాం యాంతరధ్వాంతజాలమ్
తాం ద్రాక్షాద్యైరపి బహుమతాం మాధురీముద్గిరంతీం
కృష్ణేత్యాఖ్యాం కథయ రసనే! యద్యసిత్వం రసజ్ఞా.

నామము కృష్ణావతార స్వరూపము.

అప్రాకృత తత్త్వములయొక్క స్వరూపజ్ఞానమే స్వరూపసిద్ధి యనఁబడుచున్నది. దీనినే ప్రకృతసంబంధజ్ఞానమందురు. కంటి ధ్యానముకంటెయు ప్రేమానుశీలన నామమున సన్నిధానమును, ప్రేమప్రాప్తి రూపమున ప్రయోజనమును గలుగుచున్నవి. కృష్ణుని చిద్ధామమును తన్మయ నామమును, తన్మయగుణమును, తన్మయలీలలును ప్రేమాంతర్గతములగు ప్రయోజన విశేషములు. ప్రశ్నోపనిషత్తునందు భగవన్నామభజనము నిర్ణయింపఁబడినది. * కృష్ణుఁడే జగత్తునకు నామరూపమున నవతరించెననునది సర్వ సమ్మతిమగు సిద్ధాంతము. అక్షరాత్మకమైనను నామములను చేతనే యీ యక్షరాత్మకమగు నామ మప్రాకృత కృష్ణావతార

---

* ఋగ్భిరేతం యజుర్భిరంతరిక్షం సామభిర్యత్తత్కవయో వేదయంతే తమోంకారేణైవాయతనేనాన్వేతి విద్వాన్ యత్తచ్ఛాంతమజరమమృతమభయం పరంచేతి॥ తేషు సత్యం ప్రతిష్ఠితం బ్రహ్మణో నామ సత్యమ్.

ప్రశ్నోపనిషత్.

విశేషమగుచున్నది. † నామనామ్య భేద విచారమును బట్టి శ్రీకృష్ణుఁడు గోలోక బృందావనమునఁడి నామరూపమున విజయంచేసెను. కావునఁ గృష్ణనామమే కృష్ణునియొక్క ప్రథమ పరిచయము. కృష్ణుని బాంధవలయొ నను సంకల్పముచేతనే జీవుఁడు కృష్ణనామమును గ్రహించుచున్నాఁడు. శ్రీ స్వరూప దామోదర గోస్వామియొక్క ప్రియశిష్యుఁడగు శ్రీ గోపాల గురు గోస్వామి హరినామార్థనిర్ణయము సేయుచోట నగ్నిపురాణమునందలి,

> "శ్లో॥ హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
> రటంతి హేలయా వాపి తే కృతార్థో ససంశయః".

అను శ్లోకమును, బ్రహ్మాండపురాణమునందలి,

> "శ్లో॥ హరే రామ హరే రామ రామ రామ హరే హరే
> యే రటంతి ఇదం నామ సర్వపాపం తరంతి తే"

అను శ్లోకమును రచించెను. ఏతచ్ఛ్లోక సంగ్రహకారుఁడగు శ్రీకృష్ణచైతన్య మహాప్రభువు,

> "శ్లో॥ శ్రీ చైతన్యముఖోద్గీర్ణ 'హరే కృ' ష్ణేతివర్ణకాః
> మజ్జయంతో జగత్ప్రేమ్ణి విజయంతాం తదాజ్ఞయా"

అను శ్లోకానుసారముగ,

---

† ఓంకార ఏవేదం సర్వం, ఓమిత్యేతదక్షర మిదగ్ సర్వం ।
సర్వవ్యాపినమోంకారం మత్వాధీరో నశోచతి ।
ఓంకారో విదితో యేన సముని ర్నేతరో జనః॥
అవతారాంతరవత్ పరమేశ్వర స్యైవవర్ణరూపేణావతారోఽయమితి।
తస్మాన్నామనామినో రభేదఏవ ।

భగవత్సందర్భే.

ఓమిత్యేతద్బ్రహ్మణో నేదిష్ఠంనామ యస్మా దుచ్చార్యమాణ ఏవ సంసార భయాత్తారయతి తస్మాదుచ్యతే తార ఇతి.

భక్తిసందర్భే.

"హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే"

అనునట్టి పదునారు నామములను, ముప్పది రెండక్షరములును గల నామమాలను జీవులు గ్రహింపవలెనని శ్రీ చైతన్య చరితామృతమందును, శ్రీ చైతన్య భాగవతము నందును విధించెను.

పదునారు నామముల యర్థము.

శ్రీ గోపాల గురు గోస్వామి యీ పదునారు నామములకు నిట్లర్థము చెప్పెను:— హరిశబ్ద ముచ్చరించుటచే దుష్టచిత్తులయొక్క సమస్తపాపములును దూరీభూతములగుచున్నవి. అగ్నిని దాహకశక్తియున్నదను యుద్దేశము లేకున్నను దానిని దాకినచో నది యెట్లు దహించునో, అట్లే హరినామము నుచ్చరించు నుద్దేశము లేకపోయినను దాని నుచ్చరించునప్పు డది సర్వపాపములను హరించును (దహించును). ఈ హరినామము చిద్ఘనానంద విగ్రహరూపమగు భగవత్తత్త్వముచే ప్రకాశిత మొనర్చుచు నవిద్యను, దత్కార్యమును గూడ హరించును (నాశనము చేయును). ఇట్టి కార్యము లొనర్చుటచేతనే 'హరి' యను నామ మేర్పడెను. స్థావర జంగమములయొక్క తాపత్రయములను హరించును గనుక నది 'హరి' నామమాయెను. అప్రాకృతములగు సద్గుణములను వినుటచేతను, కీర్తించుటచేతను సమస్త లోకములయొక్క మనస్సును హరించునదియే హరినామము. తన కోటి మన్మథ లావణ్యముచేతను, తన సహజ మాధుర్యముచేతను సమస్తలోకములయొక్కయు, మదన అవతార మూర్తులయొక్కయు మనస్సులను హరించునదే హరినామము. హరిని సంబోధించునపుడు 'హరే' శబ్దము ప్రయోగింపబడుచున్నది. లేక, బ్రహ్మసంహిత మతానుసారము స్వరూప ప్రేమ వాత్సల్యముచే నెవతె శ్రీ హరియొక్క మనస్సును హరించుచున్నదో, అట్టి 'హరా' శబ్దవాచ్యయగు వృషభానునందిని శ్రీమతి రాధికను సంబోధించుటయందు 'హరే' యనునది ప్రయుక్తమగుచున్నది. 'కృష్ణ' శబ్దార్థమాగమ మతానుసారమిట్లు

చెప్పఁబడుచున్నది:—'కృష్' ధాతువునకు 'ణ' ప్రత్యయముఁ జేర్చుటచేనైన 'కృష్ణ'శబ్దమునకు నాకర్షకుఁడును, నానందస్వరూపుఁడును ననియే యర్థము. కృష్ణుఁడే పరంబ్రహ్మ. కృష్ణశబ్దమునకు సంబుద్ధి 'కృష్ణ'.

ఆగమమిట్లు చెప్పుచున్నది:—"ఓదేవీ! 'రా' యను శబ్దముచ్చరించుటచే సమస్తపాపములును దూరములగుచున్నవి. మఱల నవి లోపలఁ బ్రవేశింపకుండ 'మ' శబ్దము కవాటరూపమునఁ బ్రయుక్తమై 'రామ' నామమగుచున్నది."

పురాణమిట్లు చెప్పుచున్నది:—"వైదగ్ధ్యసార సర్వస్వమూర్తియు, లీలాధిదేవతయు నగు నెవఁడు శ్రీరాధికతో నిత్యము రమించుచుండునో అతఁడు రామశబ్దవాచ్యుఁడగు కృష్ణుఁడు."

భజన క్రియావిచారమందుఁ బ్రత్యేక ప్రయోగములతోఁ గూడిన నామార్థము వివరింపఁబడును.

సంఖ్యానామము. ప్రేమాతురుత్సుకులగు భక్తులీ "హరే కృష్ణ" మున్నగు నామములను లెక్కించుచుఁ గీర్తనమును, స్మరణమును జేయుదురు. కీర్తనకాలమందును, స్మరణకాలమందును నామార్థముచే నప్రాకృత స్వరూపముయొక్క నిరంతరానుశీలనము సేయుచుందురు. నిరంతరానుశీలనము చేయఁగాఁ జేయఁగా సకలానర్థములు నతిశీఘ్రముగ దూరములై చిత్తము నిర్మలమగును. నామాభాసతోఁగూడి సర్వదా నామము జపించుచుండుటచే శుద్ధచిత్తమున నప్రాకృతనామము సహజముగ నుదయించును. *

---

* స్యాత్ కృష్ణనామ చరితాది సితాప్యవిద్యా
పిత్తోపతప్తరసనస్యనరోచికాను
కింత్వాదరా దనుదినం ఖలుసైవజుష్టా
స్వాద్వీక్రమాద్భవతి తద్గదమూలహంత్రీ.

శ్రీఉపదేశామృతమ్.

నామము చేయువారు సాధకులనియు, సిద్ధులనియు, రెండువిధములు. సాధకులు ప్రాథమికులనియు, ప్రాత్యహికుల నియు మరల రెండువిధములు. వీరుగాక తక్కిన వారందఱును దేహసంబంధము గలిగిన నిత్య సిద్ధులు. ప్రాథమిక సాధకుఁడు * సంఖ్యావృద్ధితో నామము చేయుఁగాఁ జేయుఁగా నామకీర్తనమందు నైరంతర్యము

ద్వివిధ నామగ్రాహకులు.

* తత్ర భక్తో ద్వివిధః సాధకః సిద్ధశ్చ సాధకో ద్వివిధా ప్రాథమికః ప్రాత్యహికశ్చ దేహేన సిద్ధో నిత్యసిద్ధః । తత్ర ప్రాథమికో నిజ చిత్తశుద్ధ్యర్థం జపతి;

(1) హే హరే! మచ్చిత్తం హృత్వా భవబంధనాన్మోచయ.
(2) హే కృష్ణ! మచ్చిత్త మాకృష.
(3) హే హరే! స్వమాధుర్యేణ మచ్చిత్తం హర.
(4) హే కృష్ణ! స్వభక్తద్వారా భజనజ్ఞాన దానేన మచ్చిత్తం శోధయ.
(5) హే కృష్ణ! నామరూపగుణ లీలాదిషు మన్నిష్ఠాం కురు
(6) హే కృష్ణ! రుచిర్భవతు మే.
(7) హే హరే! నిజసేవాయోగ్యం మాం కురు.
(8) హే హరే! స్వసేవామాదేశయ.
(9) హే హరే! స్వప్రేష్ఠేన సహాస్వాభీష్ట లీలాంశ్రావయ.
(10) హే రామ! ప్రేష్ఠయా సహాస్వాభీష్టలీలాం మాం శ్రావయ.
(11) హే హరే! స్వప్రేష్ఠేన సహ స్వాభీష్టలీలాం మాం దర్శయ.
(12) హే రామ! ప్రేష్ఠయా సహ స్వాభీష్టలీలాం మాందర్శయ.
(13) హే రామ! నామరూపగుణలీలాస్మరణాదిషు మాంయోజయ.
(14) హే రామ! తత్రమాం నిజసేవాయోగ్యం కురు.
(15) హే హరే! మాం స్వాంగీకృత్య రమస్వ.
(16) హే హరే! మయా సహ రమస్వ.

లభించుచున్నది. నైరంతర్యలాభము నొంది యతఁడు ప్రాత్యహికుఁడగుచున్నాఁడు. ప్రాథమిక సాధనల యవిద్యాపిత్తోపతప్త రసనకు నామము రుచింపదు.

సాధకులు, సిద్ధులును.

తులసీమాలయందు లెక్కింపుచు నామము చేయఁగాఁ జేయఁగా నైరంతర్య సిద్ధి కాని, లేక, ప్రాత్యహికావస్థయందు నామమం దపు డొకవిధమగు నాదరము గాని, కలుగును. ఇట్టి యవస్థ ప్రాప్తించినపుడు సాధకుఁడు నామభజనము మాని యూరకుండఁజాలఁడు. ఆదరణపూర్వకముగ నామమును సర్వదా చేయుచుండుటచే నామమందు మిక్కుటమగు నభిరుచి యుదయించును. ఈ యవస్థయందుఁ బాపమును, పాపబీజమగు పాపవాసనయు, వీని కన్నిఁటికిని మూలకారణమగు నవిద్యాభినివేశమును, సాధకుని విడిచి దవ్వులకుఁ బోవును. ప్రాథమికావస్థయందు నామభజన మపరాధశూన్యముగఁ జేయవలయునను పట్టుదల పూర్తిగఁ గలిగియుండుట మిగుల నావశ్యకము. దుస్సంగమును కేవలము విడుచుటచేతను, సాధుసంగమందు సద్ధర్మశిక్ష నొందుటచేతను, సాధకున కట్టి పట్టుదల కలుగుచున్నది.

సత్సంగమందుఁ జేతి కృష్ణనామ కీర్తనము.

* ప్రాథమికావస్థ దాటినచో నైరంతర్యక్రమమున నామమందలి రుచియు, జీవుల

పునః పునః సుదృఢాభ్యాస జన్యసంస్కారేణ నైసర్గికః ప్రాత్యహికః సాధకః సిద్ధానుగో మనసి స్యాదితి.

గోపాలగురుః.

* తథాపి సంగః పరివర్జనీయో గుణేషు మాయారచితేషు తావత్ ।
మద్భక్తియోగేన దృఢేన యావద్రజో నిరస్యేత మనఃకషాయః॥
భా. 11.28.37.

యత్రానురక్తాః సహసైవ ధీరా వ్యపోహ్య దేహాదిషు సంగమూఢమ్।
వ్రజంతి తత్పారమహంస్యమంత్యం యస్మిన్నహింసోపశమః స్వధర్మః॥
భా. 1.18.22.

యందలి దయచేత, సహజముగ వృద్ధిఁబొందును. ఇందులకుఁ గర్మ జ్ఞాన యోగముల సాహాయ్యమేమియు నవసరము లేదు. ఒకవేళ నీ మూఁడింటి కార్యములు సాధనకాలమునఁ బ్రబలముగఁ దోఁచిన వానిని విడువవలెనని నపుడు తన శక్తిగ యోగ్రతా నిర్వాహమునకు వాని నచటఁ దుపయోగించును. మిక్కిలి శ్రద్ధతోఁ సాధుసంగమందు నామకీర్తనము చేయఁగాఁ జేయఁగా స్వల్పకాలములోనే చిత్తశుద్ధియును, అవిద్యా నాశ ప్రవృత్తియును, సంభవ మగును. అవిద్య నాశనమగుచున్న కొలది యుక్త వైరాగ్యమును, సంబంధ జ్ఞానమును ప్రాదుర్భవించి చిత్తము నతి నిర్మలమొనర్చును. ఈ విషయము సమస్త పండితులచేతను మాటిమాటికిఁ బరీక్షింపఁబడుచున్నదై యున్నది.

నామము వెంట సక్రందనప్రార్థన ముచితము.

నామము చేయుకాలమందు నామము యొక్క స్వరూపార్థానుశీలనము దశాపరాధములవిగి కృష్ణుని యెదుట సంక్రందనసహితముగ ప్రార్థనము చేయఁగాఁ జేయఁగాఁ కృష్ణుని కృపచే భజన మార్గ ప్రగతి నొందును, సాధకుఁ డిట్లు చేయనిచోఁ గర్మివలెను, జ్ఞాని వలెను నామగూడ నపేక్ష జన్మలెత్తుచు సాధనము చేయవలసివచ్చును.

భారవాహి, సారగ్రాహి.

భజనము సేయువారిలో రెండు తెగలు గలవు. ఒక తెగ భారవాహులు; వేఱొక తెగ సారగ్రాహులు. భుక్తిముక్తులయందు వాంఛగలిగి జడ సంసారమునం దాసక్తి గలవారగుచు ధర్మార్థ కామమోక్షములను సాధించు కార్యభారము గలవారు భారవాహులు. సారవస్తువగు ప్రేమను వారు తెలియంగఁజాలరు. కావున భారవాహులెన్ని కార్యములాచరించినను, ఎన్ని ప్రయత్నములు చేసినను భజనోన్నతి లాభమును బొందఁజాలరు. సారగ్రాహులకుఁ బ్రేమ తత్త్వమందు లక్ష్యముండుటచే నతి శీఘ్రముగ నభీష్టపదప్రాప్తి నొందుదురు. వీరే ప్రేమారురుక్షువులు; వీరలే యతిస్వల్పకాలములోఁ బ్రేమారూఢులు గాని, సహజ

పరమహంసలుగాని, అగుదురు. భాగవాహి యొకవేళ సాధుసంగమందుఁ జేసి సారవస్తుగ్రహణమందు శిక్షితుడైనచో నతఁడు గూడ నతిశీఘ్రముగఁ ప్రేమారురుక్షువగును. *

శ్రద్ధయు, సాధుసంగమును.

అనేక జన్మగతములగు భక్త్యున్ముఖతయొక్క సుకృతబలముచేత భక్తి మార్గమందు శ్రద్ధ యుదయించును. ఆశ్రద్ధ భక్త సంగమునం దభిరుచి పుట్టించును. శుద్ధభక్తసంగమందుఁ జేసి భజనాదిక మొనర్చుచున్నచోఁ ప్రేమోన్ముఖియగు సాధనభక్తి యుదయించును. శుద్ధభక్తులకృపకుఁ బాత్రుఁడై వారలచే సాధనప్రణాళి యనుగ్రహింపఁ బడినవాఁ డత్యల్పకాలములోఁ ప్రేమారురుక్షువగును. మిశ్రభక్తులయొక్కయు, భక్త్యాభాసులయొక్కయు సంగమందు భజనశిక్ష పొందినవాఁడు ప్రేమతత్త్వమున కత్యంతము దూరుఁడగును; వాఁడేకాంతభక్తుఁడు కాఁ జాలఁడు. అట్టి యవస్థయం దనర్థములు ప్రబలియుండుటచే శుద్ధభక్తులయం దాదరముదయింపదు. కుటిలత జన్మించి హృదయమును కపటమయ మొనర్చును. అట్టి యవస్థయందున్న సాధకుఁడు కనిష్ఠాధికారివలె బహుజన్మము లెత్తవలసివచ్చును.

కనిష్ఠశ్రద్ధయనున దొకటి గలదు. అది మిగులఁ గోమలమైనదియు, సర్వదా లౌల్యముచేఁ బరిచాలనమొందునట్టి స్వభావముగలదియును. కోమలశ్రద్ధగలవారు తమ శ్రద్ధకనురూపుఁడగు గురువును, తదనురూప సాధుసంగమును సంపాదింతురు. వారల హృదయ చాంచల్యము నిర్మూలమగుట కా

---

* తేవై విదంత్యతి తరంతిచ దేవమాయాం
స్త్రీశూద్ర హూణశబరా అపిపాపజీవాః ।
యద్యద్భుతక్రమ పరాయణ శీలశిక్షా
స్తిర్యగ్జనా అపికిము శ్రుతధారణాయే॥

భా. 2.7.46.

గమమూర్ఖుడుఁ జెప్పఁబడిన యుక్త్యానువిధానము ముపయుక్తగురువుచేఁ దెలిసి కొని యానందముగ బహుకాలము జపము చేయుచుఁగాఁ జేయఁగా వారలకు నామమునందు శ్రద్ధ జన్మించును. నామమునందు శ్రద్ధ కలిగినంతనే శుద్ధ సాధు సంగమున నామభజనము సేయు ప్రవృత్తి యుదయించును.

కొందఱికుండియుఁ గృష్ణనామమునం దనన్య శ్రద్ధగల సౌభాగ్యవంతు లవలంబించు భజనావిధానమింతకంటె వేఱుగనది.

నామతత్త్వవిజ్ఞుని పదాశ్రయము.

కృష్ణుని యనుగ్రహముచే వారలు నామతత్త్వవేత్తయగు గురువునే యాశ్రయింతురు. నామ తత్త్వవేత్తయగు గురువు నధికార నిర్ణయము శ్రీమన్మహాప్రభువు సెలవిచ్చియుండెను. నామతత్త్వవిదుఁడైన శిష్యగురుని యోగ్యతను తెలిసికొనుటకు నామతత్త్వగురుని యోగ్యత స్వతస్సిద్ధము కదా? నామాక్షరములు ప్రకృతి లభించుచు నుండును. కాని వాని యందలి నిగూఢతత్త్వము విశుద్ధభక్తుని కృపచేతనే ప్రకటితమగుచున్నది. గురుకృపచేతనే నామాభాస దూరమగుటయు, నామాపరాధములు తొలఁ గుటయు సంభవించుచున్నది.

నామభజనము సేయు పురుషులకు నామస్వరూప మవగతమైయుండు టచే వారలు కొందఱికుండియు మధ్యమాధి కారులే. వారు తఱచుగ నామాభాసస్థితిగతులు గనే యుందురు. ప్రకృత ప్రస్తావమందు వీరే

నామాభాసము.

ప్రేమారురుక్షువులు. కృష్ణునియందుఁ బ్రేమయు, శుద్ధభక్తిగలవారియెడల మైత్రియు, కోమలశ్రద్ధగలవారియందుఁ గృపయు, జ్ఞానలవదుర్విదగ్ధులును, భగవన్మూర్తి విద్వేషులును నగువారియెడల నుపేక్షయు గనఁబడుచు టయే వారల ధర్మవ్యవహారము. ఎవఁడు భక్తుఁడో, ఎవఁడభక్తుఁడో యను విషయము విచారించుటను సమగ్రతలేకుండుటచేఁ గనిష్ఠాధికారి యనేకస్థలముల

యందు మిగుల శోచనీయస్థితియందుండును.* మధ్యమాధికారియగు ప్రేమారురుక్షుభక్తుఁడు త్రివిధ భక్తులయెడలను ద్రివిధ వ్యవహారము యథోచితముగ నెఱపుచు నతిశీఘ్రముగఁ బ్రేమారూఢుఁడై యుత్తమ భక్తుఁడగుచున్నాఁడు.† మధ్యమాధికారియగు భక్తుఁడే సంగయోగ్యుఁడగు పురుషుఁడు.

ప్రేమారురుక్షువగు మధ్యమాధికారిభక్తుఁడు సంఖ్యాక్రమమున నామము చేసి చేసి తుదను రాత్రింబవళ్లు మూఁడులక్షల నామము చేయఁగలిగియుండును. నామము సేయుటచేఁ గలిగెడి యానందమువలన నామమును విడిచిపెట్టవలయునను బుద్ధియే యతనికిఁ బుట్టదు. శయనాది సమయములందు సంఖ్యాక్రమమున నామము చేయుట కవకాశము లేనందునఁ జివరకు లెక్కలేకుండనే నామ మొనర్చును. శ్రీ గోపాలగురు గోస్వామి చెప్పిన నామార్థము భావన సేయుచుండినచో నరస్వభావమందుఁ గల సకలానర్థములును గ్రమముగ నుపశమించి నామముయొక్క పరమానంద స్వరూపము సాక్షాత్కారమగును. నామస్వరూపము స్పష్టముగ నుదయించినపుడు కృష్ణుని చిన్మయస్వరూపము నామస్వరూపముం దైక్యమగుచు నుదయించును.

---

* అర్చాయామేవ హరయే పూజాం యశ్శ్రద్ధయేహతే ।
న తద్భక్తేషు చాన్యేషు స భక్తః ప్రాకృతఃస్మృతః॥
భా. 11-2-47.

† ఈశ్వరే తదధీనేషు బాలిశేషు ద్విషత్సు చ ।
ప్రేమమైత్రీ కృపోపేక్షా యః కరోతి స మధ్యమః॥
భా. 11-2-46.

కృష్ణేతి యస్యగిరితం మనసాద్రియేత
దీక్షాస్తిచేత్ ప్రణతిభిశ్చ భజంతమీశం ।
శుశ్రూషయాభజన విజ్ఞమనన్యమన్య
నిందాదిశూన్యహృదమీప్సితసంగలబ్ధ్యా॥
శ్రీ ఉపదేశామృతమ్.

నామముయొక్క శుద్ధరూపముదయించి రూపసాక్షాత్కారమున కనురూపముగ సాత్త్వికవికారము గాగుండగ బ్రీతి సంబంధముగా సత్త్వ రజస్తమస్సులు మాయను చిత్తము వదలి శుద్ధసత్త్వ మనగా, కృష్ణుని యప్రాకృతములగు గుణములన్నియు, నుదయించును. నామ, రూప, గుణములను మూఁడింటియొక్క నైరంతర్యానుసంధానమగు విశుద్ధభజనము సాగుచుండ సహజ సమాధితోఁ గూడుకొన్న యమలచిత్తమునఁ కృష్ణానుగ్రహముచేఁ కృష్ణ లీలాస్ఫూర్తి యుదయించును. ఈవిధమున సంఖ్యాక్రమముగా గాని, యసంఖ్యాక్రమముగా గాని కృష్ణనామభజనము, మనో నేత్రముతోఁ కృష్ణ రూపదర్శనము, చిత్తమునందుఁ కృష్ణ గుణగణానుసంధానము, సమాధి లాభము నొందిన యాత్మయందుఁ కృష్ణలీలాస్ఫూర్తియు, సంభవించును.

సాధకులకుఁ గలిగెడి యవస్థలైదు విధములు. ఎట్లన, —

సాధకులకుఁ గలిగెడి పంచవిధావస్థలు.

(1) శ్రవణదశ.
(2) వరణదశ.
(3) స్మరణదశ.
(4) "ఆపన" దశ.
(5) "ప్రాపన" దశ.

(i) శ్రవణ దశ.

సుయోగ్యుఁడగు గురుని సన్నిధిని సాధన సాధ్య విషయములు శ్రవణము సేయుటచే నే శుభానుభవదశ గలుగుచున్నదో, అది శ్రవణదశ యనఁబడును. నామాపరాధములు గలుగకుండ నామము సేయువిధమును, నామాగ్రహణ ప్రణాళియు, యోగ్యతావిషయములును, శ్రవణ దశయందు సంప్రాప్తములగును.* అందువలన నామమునకు నైరంతర్యము సిద్ధించుచున్నది.

---

* యథా యథాత్మా పరిమృజ్యతేఽసౌ, మత్పుణ్యగాథా శ్రవణాభిధానైః।
తథా తథా పశ్యతి వస్తుసూక్ష్మం, చక్షుర్యథైవాంజనసంప్రయుక్తమ్॥
భా. 11.14.26.

యోగ్యుఁడగు శ్రీ గురుదేవునివలనఁ బ్రేమగ్రథితమగు నామ మాలికను గ్రహించుటయు, శిష్యుఁడు పరమసంతోషముతో

(ii) వరణ దశ. శ్రీగురుచరణములనాశ్రయించి శుద్ధ భజనాంగీకార రూపమగు వరమును వానివలనఁ బొందుటయు, శ్రీ గురునివలన శక్తిసంచారప్రాప్తి నొందుటయు ననునవి వరణ దశను దెలుపుచున్నవి.

స్మరణము, ధ్యానము, ధారణ, ధ్రువానుస్మృతి, సమాధి యను నీ యైదును స్మరణ ప్రక్రియలు. నామ స్మరణము,

(iii) స్మరణదశ. రూపస్మరణము, గుణధారణయు, లీలలయొక్క ధ్రువానుస్మృతియు, లీలాప్రవేశముచే నగు కృష్ణరసమగ్నతా రూపమగు సమాధి లాభమును,—ఇవన్నియుఁ గ్రమముగఁ గలిగినేని 'ఆపన' దశ సంప్రాప్తించును. స్మర

(iv) 'ఆపన' దశ. ణమును, 'ఆపన' మును, అష్టకాలీయము లగు కృష్ణుని నిత్యలీలలకు సాధనము లగుచున్నవి. మఱియు వానియందు గాఢమగు సన్నివేశము * గలిగినపుడు స్వరూపసిద్ధి కలుగుచున్నది. స్వరూపసిద్ధి గల భక్తులే సహజ పరమహంసలు.

---

* మర్త్యోయదాత్యక్తసమస్తకర్మా, నివేదితాత్మా విచికీర్షితో మే।
తదామృతత్వం ప్రతిపద్యమానో మయాత్మభూయాయచ కల్పతేవై॥
భా. 11.29.34.

ఏకాంతినోయస్య నకించనార్థం, వాంఛంతియేవై భగవత్ప్రపన్నాః
అత్యద్భుతం తచ్చరితం సుమంగళం, గాయంతఆనందసముద్రమగ్నాః॥
భా. 8.3.20.

ఇదంహి పుంసస్తపసశ్శ్రుతస్యవా, స్విష్టస్యసూక్తస్యచబుద్ధిదత్తయోః।
అవిచ్యుతోఽర్థః కవిభిర్నిరూపితో, యదుత్తమశ్లోకగుణానువర్ణనమ్॥
భా. 1.5.22.

స్వరూప సిద్ధి గలిగిన భక్తునకే భగవత్ప్రాప్తి సంభవము.

ఉదయించిన కృష్ణానుగ్రహముచే దేహ పతన సమయమునందు వస్తుగుణమును విడదేహముతోఁ గాదు వ్రజలీలా పరికరమగుటయే వస్తుసిద్ధి యనఁ బడును. సాధుభజనమున కిదియే పరమఫలము.

(v) 'ప్రేమసాధన'

ప్రేమాభక్తిఫలాకాంక్షులు గృహస్థాశ్రమము విడిచి సన్యాసాశ్రమము స్వీకరింపవలసినదా? లేదు; గృహస్థాశ్రమమే కాని, వానప్రస్థమే కాని, సన్యాసమే కాని, ఏయాశ్రమము ప్రేమయుక్తమై తన ప్రేమసాధనమునకు దగ్గఱలైనం దనుకూలముగ నుండునని భావించునో, ఆయాశ్రమమునందే యుండి సాధుభజన మొనర్పవలెను. ఏ యాశ్రమము ప్రతికూలముగ దలఁచఁబడునో, ఆయాశ్రమము నతఁడు వెంటనే పరిత్యజించును. * ఈ విషయమునందు శ్రీ వాసుదేవదత్తుఁడు, శ్రీ పుండరీక విద్యానిధి, శ్రీ రామానందుఁడు మున్నగు గృహస్థాశ్రమవాసుల చరిత్రము లాలోచనీయములు. జనకాదులును గృహస్థ పరమహంసలు. పూర్వకాలమందు ధ్రువప్రభృతులనేకులు గృహస్థాశ్రమమునందుండియే పరమహంసలగుట వినియున్నాము. అటుగాక, శ్రీ రామానుజస్వామి, శ్రీ స్వరూప దామోదర గోస్వామి, శ్రీ మాధవేంద్రపురి గోస్వామి, శ్రీ హరిదాస ఠాకురు, శ్రీ సనాతన గోస్వామి, శ్రీ రఘునాథదాస గోస్వామి మున్నగు మహనీయులు గృహస్థాశ్రమము భజనమునకు ప్రతికూలమైనదనుచు దానిని విడిచి సన్యాసాశ్రమము స్వీకరించుట కూడ వినియున్నాము.

---

* భయం ప్రమత్తస్య వనేష్వపి స్యాద్యతస్స ఆస్తే సహషట్సపత్నః।
జితేంద్రియస్యాత్మరతేర్బుధస్య గృహాశ్రమః కిం ను కరోత్యవద్యమ్॥
భా. 5.1.17.

షష్ఠవృష్టి—పంచమధార.

ప్రేమారురుక్షువులగు పురుషులగతి.

శ్లో. సంత్యేవాస్మిన్జగతి బహవగ పక్షిణోరమ్యరూపా
తేషాం మధ్యే మమతు మహతీ వాసనా చాతకేషు
యైరధ్యక్షైరథ నిజసఖం నీరదంస్మారయద్భి
శ్చిత్రారూఢం భవతి కిమపి బ్రహ్మకృష్ణాభిధానమ్.

గుర్వనుగ్రహముచేతను, కృష్ణానుగ్రహముచేతను సాధకుఁడు తాను సంపాదించిన భక్తిలతాబీజము, నసఁగా, భక్తితత్వమందలి శ్రద్ధాలాభమును విశేషప్రయత్నపూర్వకముగ ఫలవంతమగునట్లు చేసికొనును. ఈవిషయము నొక రూపకోదాహరణపూర్వకముగ శ్రీమన్మహాప్రభువు ప్రయాగయందు శ్రీరూప గోస్వామికి బోధపఱచెను. సాధకుఁడు కృషికుఁడగుచుఁ దనకు దొరికిన యాబీజమును దన హృదయమందు నాటును. ఇచ్చట సాధకహృదయము క్షేత్రముగ వర్ణింపఁబడుచున్నది. క్షేత్రమునందు బీజమును నాటుటకు ముందే కర్షకుఁడు క్షేత్రమును దున్ని బీజారోపణమునకు యోగ్యమైనదిగఁ జేసికొనవలెను. భాగ్యవంతుఁడగు జీవుఁడు సద్గురునియొద్ద భుక్తి, ముక్తి, సిద్ధివాంఛాపరిత్యాగ రూపమగు నుపదేశమును బొంది తత్పరిపాలనారూపముగ క్షేత్రమును లెస్సగ శుభ్రపఱచును. ఇదే సాధుసంగఫలము. తనను దృణముకంటె హీనునిఁగఁ జెప్పుకొనును. తరువుకంటె నధికమగు సహనము గలిగి తనహృదయమును క్షోభరహితముగ నొనర్చుకొనును. *

---

* తృణాదపిసునీచేన తరోరపిసహిష్ణునా ।
అమానినామానదేన కీర్తనీయ స్సదాహరిః॥ శ్రీశిక్షాష్టకమ్.

నామ గ్రహణమున అధికారము.

నామ సేవాశక్తులు సాధించక సమానియున్న సర్వశక్తులను యథాయోగ్యముగ సమ్మానించుము. ఇట్టి వ్యవహారము కలిగినప్పుడే హరి నామ గ్రహణమున కధికారము కలుగును. ఇట్టిసాధనమే శ్రేష్ఠమును సుప్రతిష్ఠము కార్యము. అప్పటియును దగవుండుకొను విధమున మనస్సు నానావిధవేగములనుండి నిలిపి యాత్మవశ మొనర్చుకొనుటయే కర్తవ్యము. ఇదియే యుక్తవైరాగ్యము. ఇది లేనిచో నాలు మువరారకముగను. ఇట్టి యుపకారము ఫల్గువైరాగ్యమువలనఁ గలుగదు.

భక్తిలతావృద్ధి విధానము.

* భక్తిలత శ్రవణము, కీర్తనము, స్మరణము అను జలములచే తడుపఁబడుచుండుటవలనఁ గ్రమముగ వృద్ధిఁ బొందును. భక్తిలత చిత్సంబంధము గలదగుటచే దాని వృద్ధి యీ ప్రాకృతజగత్తునందే నిలిచిపోవునట్టిది కాదు. అది యూర్ధ్వలోకములను నీ బ్రహ్మాండమునంతయుఁ

వాచో వేగం మనసః క్రోధవేగం, జిహ్వావేగముదరోపస్థవేగం ।
ఏతాన్ వేగాన్ యో విషహేత ధీరః సర్వామపీమాం పృథివీం స శిష్యాత్ ॥

ఉపదేశామృతమ్.

ధార్యమాణం మనో యర్హి భ్రామ్యదాశ్వనవస్థితం ।
అతంద్రితోఽనురోధేన మార్గేణాత్మవశం నయేత్ ॥

భా. 11.20.19.

* బ్రహ్మాండ భ్రమిత కోన భాగ్యవాన్ జీవ
గురుకృష్ణప్రసాదే పాయ భక్తిలతాబీజ
మాలీ హఞా కరే సేఇ బీజ ఆరోపణ
శ్రవణకీర్తన జలే కరయే సేచన
ఉపజియా బాఢే లతా బ్రహ్మాండ భేది యాయ
విరజా బ్రహ్మలోక భేది పరవ్యోమ పాయ

క్రాంతి క్రాంతి దాని నతిక్రమించి విరజానది దాటి బ్రహ్మలోకమును ఛేదించుకొని పరవ్యోమమునం బ్రవేశించును. అప్రాకృతమగు చిన్మయ వస్తు

తబేజాయ తదుపరి గోలోక బృందావన
కృష్ణచరణకల్పవృక్షే కొరే ఆరోహణ
తాహా విస్తారిత హొఞాఫలే ప్రేమఫల
ఇహామాలీ సేచే నిత్యశ్రవణకీర్తనాదిజల
యది వైష్ణవ అపరాధ ఉఠే హాతీమాతా
ఉపాడేవా ఛిండేతార్ శుకిజాయపాతా
తాతేమాలీయత్నకోరి కొరే ఆవరణ
అపరాధహాతీ వైచ్ఛే నహొయ్ ఉద్గమ
కింతుజదిలతార్ సంగే ఉఠే ఉపశాఖా
భుక్తిముక్తివాంఛాయత అసంఖ్యతార్ లేఖా
నిషిద్ధాచార్ కుటినాటీ జీవహింసన
లాభపూజా ప్రతిష్ఠాదియత ఉపశాఖాగణ
సేకజలపాఞా ఉపశాఖా బాడిజాయ
స్తబ్ధహొఞా మూలశాఖా బాడితేనాపాయ
ప్రథమే ఇ ఉపశాఖార్ కొరయే ఛేదన
తబేమూలశాఖా బాడిజాయ్ బృందావన
ప్రేమఫలపాకి పరేమాలీ ఆస్వాదయ
లతా అవలంబి మాలీ కల్పవృక్షపాయ
తాహా సే ఇ కల్పవృక్షేర్ కొరయే సేవన
సుఖేప్రేమ ఫలరస కొరే ఆస్వాదన
ఎఇతో పరమఫల పరమపురుషార్థ
జార్ ఆగే తృణ తుల్యచారి పురుషార్థ॥

చైతన్య చరి– ...

భువ కీరియె జడాశ్రితమధర్మము. భక్తిని పొందుట్ల వేదములచేతను, ఋష్యుదుల చేతను స్వర్గాదు జ్ఞానముదయించుటచే భక్తిని యోగ్యతయా భక్తులను జడాతీతము, నిత్యము నగు తన రాజ్యముననే గొనిపోవును. క్రమముగా బరవ్యోమమున మధురభాగమందున్న గోలోక బృందావనమున కని గొనిపోవుచుండును. అప్పుడు భాగ్యశాలురు కృష్ణదగ్గర కల్పవృక్షములను బట్టుకొని బాగుగ వృద్ధిఁబొంది ప్రేమఫలములను ధరించును. కాని యిప్పుడుఁ గూడఁ గర్షముచే లతను క్రమముగ శ్రద్ధాది జలములతో నిత్యసేవనము సేయుచున్నఁ యుండవలెను. విరజానది బ్రహ్మలోకమున్న ఘరికొలను నావలను మతి యుపరతి ఘటము నుండదు. ప్రకృతి, మహత్తత్వ, అహంకార, రూప, రస, గంధ, స్పర్శ, శబ్ద, కర్మజ్ఞానేంద్రియ, మనోబుద్ధి, యాంతఃకరణ, క్షితి, జల, తేజో, మరుత్, వ్యోమములు, సత్వరజస్తమోగుణములు నీ జడ బ్రహ్మాండమునందీ లత యుండును గాన జడమైయుండును, అంతటను దాని యున్నతికి ప్రతిఘాతములు కలుగుచునే యుండును. జడాతీతము స్థలమునకు ప్రాఁకఁ గలిగినపుడు దాని స్వభావ మహిమచేతనే యది యభేద్యము, అచ్ఛేద్యమును నగుచు నూర్ధ్వగామి యగును. భక్తిలత జడమధ్యమందున్నంతకాలము గగ్గుచు రెండు దుమ్ములఁ గూర్చి మీరల జాగరూకులై యుండవలెను. వైష్ణవాపరాధమను మత్త

ఈ లతా సమూహము.

యేనుఁగు వచ్చి యీ లతను ద్రెంచివేయకుండఁ జూచుకొనుట చాల విశదము. ఇందుకొఱకు నిస్సంగభజనము, సాధుజనాశ్రయము నను

ఆవరణములు రెండు దానికి

నిర్మించుట కర్తవ్యము. శుద్ధభక్తసంగము వలన కలిగిన నిట్టి యుల్లేర మెన్నఁడును బుట్టనేరదు.

వైష్ణవాపరాధము.

మత్తేభయోగ్య విషయమే మనిన. ఈ లత జడజగత్తున వృద్ధిఁబొందుచుండఁ గనంగ దోషమున దీనికిఁ గొన్ని యుపశాఖలు పుట్టుట కారంభమగును. భుక్తివాంఛ, ముక్తివాంఛ,

నిషిద్ధాచారము కాపట్యము మున్నగునవి.

నిషిద్ధాచారము, కపటత, శఠత, ధూర్తత, జీవహింస, స్వార్థపరత్వము, సన్మానము, ప్రతిష్ఠావాసన, మున్నగు లెక్కలేని యుపశాఖలు జన్మించును. శ్రవణకీర్తనాది జలసేచనముచే నీ యుపశాఖలన్నియు వృద్ధిఁబొంది మూలశాఖయొక్క యున్నతిని నిరోధపఱచును. భుక్తిముక్తి వాంఛలుగలవారి సాంగత్యము సేయుటవలన నీ యుపశాఖలన్నియు జన్మించును. సహవాసదోషమే భక్తుల పతనమునకు సర్వత్ర కారణముగఁ జెప్పఁబడుచున్నది. కావునఁ గర్షకుఁడు

సద్గురుసంగమే యుత్పాత వినాశకారణము.

సద్గురూపదేశ క్రమమున నా యుపశాఖలు పుట్టినవి పుట్టినట్టుగనే ఛేదింపుచు వానియెడల బహు జాగరూకతతో నుండవలెను. అట్లు చేయుచుండినచో నా భక్తిలతయును మూలశాఖ క్రమముగ వృద్ధిఁ బొంది చివఱకుఁ జిద్ధామబృందావనమునఁ బ్రవేశించును. అచ్చట దానియందుఁ బ్రేమ యను పండు పండినంతనే కర్షకుఁడచ్చటనుండియే దాని నారగించును. లత నాధారము చేసికొని చిత్కణస్వరూపుఁడగు కర్షకుఁడు కృష్ణచరణ కల్పవృక్షమును జేఱుకొనును. మఱియు నతఁ డచ్చటనే యుండి కల్పవృక్షమును సేవించుచుఁ బరము పురుషార్థరూపమగు ప్రేమఫలము ననుభవించుచుండును.

ప్రేమారురుక్షువులగు పురుషు లీ ప్రణాళీక్రమమున శ్రీహరినామశ్రవణమును, కీర్తనమును, స్మరణమును జేయఁగాఁజేయఁగా చిత్తము నిర్మలమై వారలకు భావావస్థ కలుగును. భావోదయముతోపాటు రసయోగ్యతకూడ జన్మించును.

మధుర రసము.

శ్రీకృష్ణలీలలకు సంబంధించిన సకల రసములును మాధుర్యము గలవియే. శాంత, దాస్య, సఖ్య, వాత్సల్యము లనునవి కూడఁ దమతమ రసస్థానములయందుఁ బ్రత్యేకములుగఁ బరమోపాదేయములే. అధికార

భేదమును బట్టి భక్తులాయా భావములం దర్శనభేదము కలిగియుందురు. శ్రీమన్మహాప్రభుని శిక్షయందు మధురరసమే భక్తుల ఉపాస్యరసముగఁ జెప్పఁబడినది. ఈ రసమునందు శ్రీరాధికానుగతులు గానిచో తత్ రసాస్వాదనము చేయఁజాలరు. అద్వైతానందతత్త్వమే పరబ్రహ్మ. శ్రీకృష్ణుఁడు సచ్చిదానంద; శ్రీరాధిక యానందదాయిని. రాధాకృష్ణులేక తత్త్వమైయు నను రసమును విస్తరింపఁజేయుటకు రెండు రూపములతోఁ ప్రకాశించుచున్నారు. గోపికలందఱిలో శ్రీరాధయు, చంద్రావళియు ముఖ్యులు. వారిరువురిలో రాధికయే యన్నివిధములచేతను శ్రేష్ఠురాలు.

రాధాకృష్ణతత్త్వము.

ప్రకటాప్రకటలీలలయందు దర్శనభేదము గలవారు వ్రజవాసుల యనుగతులై సాధనసారస్య మొనర్చుకొని రాగానుగా భక్తి సాధనతత్త్వమందుఁ బూర్ణమే చెప్పఁబడినది. కావున శ్రీరాధాకృష్ణుల నిత్యలీలయందుఁ బ్రవేశించుట కనుయోగింపు ప్రణాళిని ప్రేమారుదు త్తులగువారు తమ గురుదేవుని యనుగ్రహము నొంది యవశ్యముగఁ దెలిసికొనవలెను. సాధకుఁడీ రసమునందుఁ దన గోపీదేహమునే భావించుచు శ్రీ రాధికాయూథమునఁ బ్రవేశలాభము నొందును. సాధన దేహమందుఁ బురుషత్వము ద్యోతకమగుచున్నను భావదేహమునందుఁ దాను గోపికయే యగును. ఇది యనుబంధమును మాత్ర మెన్నఁడు మఱవరాదు. జీవుఁడు కేవలము కృష్ణుని తటస్థశక్తియే. స్థూలదేహమునందుఁ బురుషత్వము, స్త్రీత్వమును కల్పితములగుచుండును. లింగదేహమునందుఁగూడ స్త్రీ పురుష ప్రాగ్భావముదయించియుండును. జీవునియొక్క నిత్యసిద్ధదేహము చిన్మయము. దానియందు స్త్రీ పురుష భేదములేదు. * చిన్మయ శరీరము స్వతంత్రమును,

జీవుని నిత్యదేహమందులింగభేదములేదు.

---

* బాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ ।
భాగో జీవస్స విజ్ఞేయః స చానంత్యాయ కల్పతే॥

శుద్ధ కామమయము. ఎవఁడే భావమును బొందవలయునను కోర్కె గలిగిన నా భావమునే శుద్ధజీవుఁడు పొందుచుఁ దానే స్త్రీయును, పురుషుఁడు నగుచున్నాఁడు. శాంతరసమందు నపుంసకత్వమును, దాస్య సఖ్యరసములందుఁ బురుషత్వమును, మాతృ వాత్సల్యరసమునందు స్త్రీత్వమును, పితృవాత్సల్య రసమునందుఁ బుంస్త్వమును వానికి సిద్ధించుచున్నవి. మధురోజ్జ్వలరసమునందు సకల జీవులును శుద్ధ స్త్రీరూపులే యగుచు నొక్క పరమపురుషుఁడగు శ్రీకృష్ణునే వారు సేవింతురు.

ఏ జీవుని కే రసాస్వాదనము దర్హ్యాతయుండునో అది వానికిఁ గల గాఢరుచినిఁ బరీక్షించుటవలనఁ దెలియనగును. భజనయందు శ్రద్ధ గలుగు కాలమందు సాధకుఁడే రుచిమూలముననే తనరసమందుఁ దానభినివేశము జూపును. సాధకుని రుచి పరీక్షించియే గురుదేవుఁడు వానికి భజన దీక్ష నొసంగును.

శృంగార రసమయమగు ప్రేమయొక్క స్వరూపము బృహదారణ్యకోపనిషత్తునందు వర్ణింపఁబడినది. *

నైవ స్త్రీ న పుమానేష న చైవాయం నపుంసకః।
యద్యచ్ఛరీరమాదత్తే తేన తేన స రక్ష్యతే॥

శ్వేతాశ్వతరశ్రుతిః.

క్వచిత్ పుమాన్ క్వచిచ్చ స్త్రీ క్వచిన్నోభయమంధధీః ।
దేవో మనుష్య స్తిర్యగ్వా యథాకర్మగుణం భవః॥

భా. 4.29.29.

* తద్యథా ప్రియయా స్త్రియా సంపరిష్వక్తో న బాహ్యం,
కించన వేద నాంతరం ఏవ మయం పురుషః ప్రాజ్ఞేనాత్మనా
సంపరిష్వక్తో న బాహ్యం కించన వేద నాంతరమ్ ।

బృహదారణ్యకశ్రుతిః.

శ్రీకృష్ణుఁడు శృంగారరస విగ్రహము. శ్రీరాధిక కృపచేతఁ దప్ప లౌకికవిగ్రహముగ నీరసము మూలముచేఁ గృష్ణునిఁ [illegible] మహాభావమున పొందుట సాధ్యము లేదు. కావున శ్రీ గురుదేవుని యనుగ్రహము సంపాదించి, శ్రీ గౌరచంద్రుఁడు [illegible] లు చేయు భావములను ప్రకటించెనో వానిని స్మరించియు, శ్రీ రాధాకృష్ణ లీలలను స్మరించినచో ఉజ్జ్వలరస భావముదయించును. ప్రాకృతమైన సాధకుని దేహమునందు [illegible] దేహములో నివసించుచున్న శ్రీగురుదేవుని ప్రసాదముచేఁ దన నిత్య సిద్ధదేహములో భావమార్గమున నిత్య భావన సేయుచుండవలయును. ఆసిద్ధదేహములో [illegible] సేవఁ జేయుచుండఁగా [illegible] స్వాభావికముగ కలిగి [illegible] నుండును.

తన సిద్ధదేహములో సాధకుఁడు క్రింద వివరించిన విధముగ భావన సేయవలెను:—" [illegible] శ్రీరాధికయొక్క [illegible] యూథమున శ్రీమతి లలితాగణమందు చేరియున్నాను. నేను శ్రీ [illegible] మంజరి గణగతను, [illegible] నివాసిని. నేను [illegible]. [illegible] నేను [illegible] గ్రామనివాసిని. [illegible] ఉజ్జ్వల వర్ణవస్త్రను. [illegible] శ్రీ రాధాకృష్ణుల పార్శ్వవర్తిని."

సిద్ధదేహమున సాధకునకు నామము, రూపము, వయస్సు, వేషము, సంబంధము, యూథము, ఆజ్ఞ, సేవ, పరాకాష్ఠ, పాల్యదాసి, నివాసము అను పదునొకండు పర్వములు చెప్పఁబడెను. వీని నన్నిటిని తన స్వరూపమునందు భావన సేయుటచే వీనియందభిమానము [illegible]. అప్పుడు నిత్యసేవయొక్క స్ఫూర్తిభావము గోచరించును. [illegible] సిద్ధి [illegible] మరణపర్యంతముండదని తెలియవలెను. స్థూలదేహముయొక్క రక్షణము, ధరణము, పోషణము, సేవలును తన సాధనమున కనుకూలించు క్రియలుగ భావింపఁ

బడును. ఈసందర్భమున నిచట చేర్చి వ్రాయఁబడిన శ్లోకముల * యర్థము మిక్కిలి తేలికగా నుండునుగావునఁ దెలిసికొనసగును.

---

* శ్లో॥ అథసిద్ధదేహస్య సాధనాని యథాక్రమం ।
ఏకాదశ ప్రసిద్ధాని వక్ష్యేంతేఽతి మనోహరం॥
నామరూప వయోవేష సంబంధో యూథఏవచ ।
ఆజ్ఞాసేవాపరాకాష్ఠా పాల్యదాసీ నివాసకః॥

1. నామయథా—
శ్లో॥ శ్రీరూపమంజరీత్యాది నామాఖ్యానామరూపతః ।
చింతనీయం యథాయోగ్యం సనామవ్రజసుభ్రువాం॥

2. రూపంయథా—
శ్లో॥ రూపంయూథేశ్వరీసేవా యోగ్యంభావ్యం ప్రయత్నతః ।
త్రైలోక్యమోహనంకామో ద్దీపకం గోపికాపతేః॥

3. వయోయథా—
శ్లో॥ వయోనానావిధం తత్ర యత్తుత్రిదశవత్సరం ।
మాధుర్యాద్భుతకైశోరం విఖ్యాతంవ్రజసుభ్రువాం॥

4. వేషోయథా—
శ్లో॥ వేషోనీలపటాద్యైశ్చ విచిత్రాలంకృతైస్తథా ।
స్వస్వదేహానురూపేణ స్వభావరససుందరం॥

5. సంబంధోయథా—
శ్లో॥ సేవ్యసేవకసంబంధః స్వమనోవృత్తిభేదతః ।
ప్రాణాత్యయేఽపినోహేయః కదాస పరివర్తనం॥

6. యూథోయథా—
శ్లో॥ యథాయూథేశ్వరీయూథ స్సదాతిష్ఠంతితద్వశే ।
తథైవసర్వదాతిష్ఠే ద్భూత్వాతద్వశవర్తినీ॥

రాగానుగమార్గమున దెప్పు దళిరుచి కలిగెనో, అప్పుడు సద్గురువు కడకు బోయి ప్రార్థించినచో నతడు పాదమున రుచి పరీక్షించి భజన నిర్ణయము చేయుచు దానిలో బాటు దాని సిద్ధదేహము చూయి పరిచయముకూడ

7. ఆజ్ఞా యథా —

శ్లో॥ యా దేశ్వర్యేశ్వరస్యాజ్ఞా మాదాయాహరిరాధయోః ।
యథోచితశ్చ కర్మాపి సంప్రదానం దదం యతే ॥

8. సేవా యథా —

శ్లో॥ దాసవత్సఖనారీణాం నయోగ్యప్రతిపాలనం ।
ఇతి సేవాపరిజ్ఞేయా యథామతివిభాగశః ॥

9. పరాకాష్ఠా యథా —

శ్లో॥ శ్రీరాధాకృష్ణయోర్యద్వద్రూపమంజరికాదయః ।
ప్రాప్తా నిత్యం సఖీత్వంచ తథా స్యామితి భావయేత్ ॥

10. పాల్యదాసీ యథా —

శ్లో॥ పాల్యదాసీ దయా ప్రోక్తా పరిపాల్య ప్రియంవదా ।
స్వమనోవృత్తిహాసేన యానిత్యం పరిచారికా ॥

11. నివాసో యథా —

శ్లో॥ నివాసో వ్రజమధ్యేతు రాధాకృష్ణస్థలీ సతః
వంశీవటస్తు శ్రీసంకేతశ్చాన్యస్థలికౌతుకః ॥
మంజర్యాలయపాలీరూప గుణశీలవయోన్వితాః ।
నామరూపాది తత్సర్వం గురుదత్తం చ భావయేత్ ॥
తత్రతత్రస్థితో నిత్యం భజేత్ శ్రీరాధికాపతిం ।
నామస్మృతిరతానేక స్థితా స్వకృష్ణప్రియాగృహే ॥
తదాజ్ఞాపాలకో భూత్వా కాలేష్వష్టసు సేవతే ।
సఖీనాం సంగినీరూపా మాత్మానం భావనామయం ॥

ధ్యానచంద్ర భజనపద్ధతౌ.

నతనికిఁ గలిగించును. అట్టి పరిచయముగల ప్రాత్యహిక సాధకుఁడగు నా ప్రేమారురుక్షువు గురుసలవాసము సేయుచు సర్వవిషయములను దెలిసికొని ప్రయత్నపూర్వకముగఁ దన స్వస్థానమును స్థిరపఱచుకొని భజనము సేయుట

స్వరూపసిద్ధి.

కారంభించును. గురుదత్తములగు తన నామ రూపాదులను స్మరింపఁగా స్మరింపఁగా శీఘ్రముగనే వానియం దభిమానమేర్పడును. ఈ యభిమానమే యాత్మజ్ఞానమనియు, స్వరూపసిద్ధియనియుఁ జెప్పుదురు. నామ రూప గుణలీలలను భజించుటయు, గీర్తించుటయునను నింతకుముందుఁ జెప్పిన భజనక్రమ మిపుడు పూర్తిగ వికసితమగును. తన నామరూపాదులను జింతింపుచుఁ దన సంబంధ మేర్పఱచుకొని శ్రీ రాధాకృష్ణుల నిత్యసిద్ధములగు నామ రూప గుణ లీలలయందుఁ బ్రవేశించుటే యీ భజనతాత్పర్యము. భక్తిలత విరజానదిని దాటి బ్రహ్మలోకమును భేదించుకొని పరవ్యోమోపరిభాగమగు గోలోక బృందావనమందలి కృష్ణ చరణ కల్పవృక్షముపై కెక్కునంతనే, యాలత నాధారము చేసికొని సాధక కర్షకుఁడప్రాకృతధామమునఁ బ్రవేశించును. ఈ స్వరూపసిద్ధిని గొందఱు భక్తిశాస్త్రకారులు సాధన సంపూర్తి కాకముందు సాధకుఁడు వ్రజమందు గోపగృహమున జన్మించుటగా వ్యాఖ్యానము చేసిరి. కాని యదియుఁ గూడ నసత్యము కాదు. భక్తుఁడగు వైష్ణవుఁడు వస్తుసిద్ధి నొందుటకుఁ బూర్వము ద్విజత్వలాభము పొందుటన నిదియే యని తెలిసికొననగును. భక్తుఁడు గోపీ

'ఆపన' దశ.

దేహమును బొందుటయే యతనికి శుద్ధ ద్విజత్వప్రాప్తి సంపూర్ణముగఁ గలుగుట యనఁబడును. అదియే వాని 'కాపన' దశ. ఆ యవస్థయందు గుణమయదేహము వదలిపోవునేని సాధకుని కపుడు స్వరూప సిద్ధి యతిక్ర

వస్తుసిద్ధి.

మించి వస్తుసిద్ధి కలుగుచున్నది. కృష్ణుని నామ రూప గుణ లీలా స్మరణముయొక్క వికాసముతోఁ గూడిన నిత్య బృందావన లాభ మపుడు

కలుగును. భౌమ బృందావనమునకును, గోలోక బృందావనమునకును గల యతి సూక్ష్మభేదము శ్రీ సనాతన గోస్వామి కృతమగు "బృహద్భాగవతామృత" మందు నిరూపింపఁబడినది. *

చిద్ధామము. చిద్ధామమున రజోగుణ తమోగుణములు లేవు. మిశ్ర సత్త్వగుణమైనను లేదు. కాలముయొక్క పరాక్రమముగాని, మాయాశక్తియొక్క యవస్థితిగాని యచట లేదు. కాని యచటఁ గృష్ణుఁడును, కృష్ణపార్షదులును సదా నివసించుచుందురు. † ఇది యెట్లగునను విషయము విచారణీయము. కృష్ణధామము బ్రహ్మాండమునకు నుపరిభాగమందున్నను మలిల నది నిత్యములగు సప్తకాలాది గిలలకు స్థానమయ్యెను. దేశకాల సంబంధములగు భేదములు గూడ నచటఁ గలవు. ఇది యేమాశ్చర్యము! మానవ లోకమునందుఁ గల సమస్తపదార్థములును సోపాధికములగుచు వైకుంఠమునందు నిత్యములుగ నుండునని వేదములయందును, పురాణములయందును ప్రమాణముగఁ జెప్పఁబడెనుగదా? యథార్థవిషయమేమనినను, నిజగత్తు చిజ్జగత్తుయొక్క ప్రతిఫలనరూపమగు తత్త్వము. జడలోకమందు సమస్తమును మాయాసంబంధముచేఁ గలుషితమైనది. చిజ్జగత్తునందు మాయ

జడజగత్తు చిద్ధా- యు, దాని త్రిగుణములును లేనందున నచటి సమ

* యథా క్రీడతి తద్భూమౌ గోలోకేఽపి తథైవ సః ।
అధ ఊర్ధ్వతయా భేదోఽనయోః కల్ప్యతే కేవలమ్॥
భాగవతామృతమ్.

† ప్రవర్తతే యత్ర రజస్తమస్తయో-
స్సత్త్వంచ మిశ్రం న చ కాలవిక్రమః ।
న యత్ర మాయా కిముతాపరే హరే-
రనువ్రతా యత్ర సురాసురార్చితాః॥

భా. 2.9.10.

మాయయొక్క హేయ ప్రతిఫలనము.

స్తము ననవద్యమైయుండును. అచట సమస్తము శుద్ధసత్త్వమయము. కాలమునట్టిదే. దేశమునట్టిదే. కృష్ణలీలలు మాయాతీతములు, త్రిగుణాతీతములు; కావున నిర్గుణములు. ఆలీలలకు రసపుష్టి కలుగుటకై నిర్దోషమగు కాలము, నిర్దోషమగు దేశము, నిర్దోషమగు నాకాశము, జలము మున్నగునవి కృష్ణలీలల కుపకరణము లగుచున్నవి. కావున జడీయకాలాతీతమగు నా చిన్మయకాలమునఁ గృష్ణలీల లష్టకాలీయములగుచున్నవి. నిశాంతకాలము, ప్రాతఃకాలము, పూర్వాహ్ణకాలము, మధ్యాహ్నకాలము, అపరాహ్ణకాలము సాయంకాలము, ప్రదోషకాలము, రాత్రికాలము ననునీయెనిమిదివిధము లగు కాలములచే నచటి రాత్రియుఁ బవలును విభక్తములై కృష్ణలీలలకు నిత్యమును, నఖండమును నగు రసపుష్టి నొదవించుచున్నవి.

నిత్యధామము, నిత్యలీలలు, నిత్యగణములు.

భౌమమగు గోకులబృందావనమం దేలీలలు కృష్ణుని యిచ్ఛచే నిత్యరూపములుగఁ బ్రకాశితము లగుచున్నవో, వాని కనురూపములగు లీలలు గోలోక బృందావనమందు నిత్యవర్తమానము లగుచున్నవి. పద్మపురాణమం దీక్రిందివిషయము గలదు. నారదమహర్షి తన గురుదేవుఁడగు శ్రీ సదాశివునికడకుఁ జని, "ప్రభూ! నేనడిగినవన్నియు నీవు చెప్పఁగా శ్రవణానందముగవింటిని. కాని యిపుడు నాకు సర్వోత్తమ భావమార్గమును గూర్చి వినవలయునను కోర్కె వొడముచున్నది. కావున దానిని తెలుపు"మ్మనియెను. అప్పుడు మహాదేవుఁడిట్లనెను. "ఓనారదా! కృష్ణుని దాసులును, సఖులును, దలిదండ్రులును, ప్రేయసీ గణమును నిజసదృశగుణ సంపన్నులగుటచే నిత్యులగుచున్నారు. పురాణములందు వర్ణింపఁబడిన యప్రకట లీలలన్నియును గాలచక్రమునందలి భౌమబృందావనమునందు నిత్యవర్తమానములగుచుండును. వనగోష్ఠములకు వచ్చిపోవుచుండుటయు, వయస్యులతోఁ గూడి గోచారణము సేయుటయు,—ఇవన్నియు నిచ్ఛ

టను, సత్పటను, నానావిధములగ నుండును. భౌమబ్రహ్మాండమందలి యసురసంహారము ముఖ్యముగనవి రసపుష్టికొఱకు. గోలోకము నందలి యప్రకట లీలలయం దభిమానమాత్రముండును. ఆయభిమాన భావమే యసుర సంహారకార్య రూపముగఁ బ్రకట లీలయందు గోచరమగుచున్నది. కృష్ణుని ప్రేయసీ గణము ప్రచ్ఛన్న భావములు గలిగి పరకీయాభిమానముతో నతనికి సదా సుఖదాన మొనర్చుచుందురు. వారల కనుగతులగుచుఁ గృష్ణసేవ చేయువారు కూడ వారలవంటి రూపగుణ శాలినులుగనే తమ్ముఁ దాము భావించుచుందురు. పైనిఁ జెప్పిన పరతత్త్వము గల శ్లోకములు పఠించినచో సర్వము తెలియఁ గలదు."

అసుర నాశాదులు భావమాత్ర వర్తమానములు.

అనిన విని నారదుఁ డప్రకట లీలామధనము చేసినా రతిభావముతో హరిసేవన మెట్లు చేయఁగలనని సదాశివు నడిగెను. అప్పుడు సదాశివుఁడు, "ఓ నారదా! ఆ యప్రకటలీల యెట్టిదో నాకు వాస్తవముగఁ దెలియదు. అది తెలియుటకు పోవుటకు నాకుఁ గల పురుషభావమే ప్రతిబంధకము. నీవు బృందాదేవి కడకుఁ బోయినచో నామె దానింగూర్చి చెప్పును. బృందాదేవి గోవిందుని పరిచారిక. సఖీసహితయై యామె సదా కేశితీర్థమందు నివసించుచుండు" నని వచించెను.

నారదుఁడపుడు కేశితీర్థమునకుఁ బోయి బృందాదేవిని జూచి, "ఓ దేవి! కృష్ణుని నిత్యలీలలను వినుటకు నాకు గోర్కి గలదు. దానిని వినుటకు నాకు యోగ్యత గలదని నీవుఁ దలఁచినచో నవి యనుగ్రహపూర్వకముగ నాకుఁ దెలుపు"మ్మనియెను.

ఏరూపముతో, నేభావముతోఁ బ్రాత్యహిక సాధకులు హరిభజనము చేయుదురో, ఆరూపభావములు మహాదేవుఁడే యుపదేశరూపముగ నిచట వచించెను.

షష్ఠవృష్టి—షష్ఠధార.

అష్టకాల లీలా పరిచయము.

శ్లో॥ నైతత్సమాచరేత్ జాతు
మనసాపి హ్యనీశ్వరః
వినశ్యత్యాచరన్ మౌఢ్యాత్
యథాఽరుద్రోఽబ్ధిజం విషమ్.

అష్టకాల లీలలు.

అష్టకాలలీలల విషయమై శాస్త్రవాక్య నిరూపణచేఁ బాఠకులకు శ్రద్ధ కలుగునట్లాధునిక రచనలవలన నట్టి శ్రద్ధ యుదయింపనేరదు. పురాణవాక్యము లతి సరళార్థములు. వానిందెలిసికొనుటకుఁ జదువరుల కట్టి కష్టమును లేదు. మఱియు నవి నిత్యపాఠమునకుఁ గూడ మిగుల ననుకూలముగ నుండును. ఈవిషయము నేనాలోచించి పద్మపురాణాంతర్గతమగు పాతాళఖండమునందలి వర్ణన మున్నదున్నట్లుగ నే నిచట నెత్తి వ్రాయుచున్నాను. అనేక కారణములచే దీని యనువాద మిచటఁ బొందుపఱుపలేదు.

—బృందోవాచ.—

(1) నిశాంతలీలా—

రహస్యమపివక్ష్యామి కృష్ణభక్తోసినారద!
నప్రకాశ్యం త్వయా హ్యేతద్గుహ్యాద్గుహ్యతరంమహత్.
మధ్యేబృందావనేరమ్యే పంచాశత్కుంజమండితే,
కల్పవృక్షనికుంజేషు దివ్యరత్నమయేగృహే.

నిద్రితౌ తిష్ఠత స్తత్ర వివిధాలింగితౌ మిథః,
వృందాజ్ఞా కారిభిః పశ్చాత్ పక్షిభిర్బోధితావపి.
గాఢాలింగన నిర్భేద మాప్తౌ తద్భంగ కాతరౌ,
నో మనః కుర్వత స్తల్పా త్సముత్థాతుం మనాగపి.
తతశ్చ శారికా బృందైః శుకాద్యై రపి తౌ ముహుః,
బోధితౌ వివిధైర్వాక్యై స్స్వతల్పాదుదతిష్ఠతాం.
ఉపవిష్టౌ తతో దృష్ట్వా సఖ్య స్తల్పే ముదాన్వితాః,
ప్రవిశ్య చక్రిరే సేవాం తత్కాలస్యోచితాం తయోః.
పునశ్చ శారికావాక్యై స్స్వతల్పాదుదతిష్ఠతాం,
గచ్ఛత స్స్వస్వభవనం భీత్యౌత్కంఠ్యాకులౌ తతః.

(2) ప్రాతర్లీలా—

ప్రాతశ్చ బోధితో మాత్రా తల్పాదుత్థాయ సత్వరః,
కృత్వా కృష్ణో దంతకాష్ఠం బలదేవసమన్వితః.
మాత్రానుమోదితో యాతి గోశాలాం దోహనోత్సుకః,
రాధాపి బోధితా విప్ర! వయస్యాభిస్స్వతల్పతః.
ఉత్థాయ దంతకాష్ఠాది కృత్వాభ్యంగం సమాచరేత్,
స్నానవేదీం తతో గత్వా స్నాపితా లలితాదిభిః.
భూషాగృహం వ్రజే త్తత్ర వయస్యా భూషయంత్యపి,
భూషణైర్వివిధై ర్దివ్యై ర్గంధమాల్యానులేపనైః.
తతశ్చ స్వజనై స్తస్యా శ్శ్వశ్రూం సంప్రార్థ్య యత్నతః,
పక్తుమాహూయతే తూర్ణం సఖీభిస్సా యశోదయా.

నారద ఉవాచ.

కథ మాహూయతే దేవి! పాకార్థం సా యశోదయా,
సతీషు పాకకర్త్రీషు రోహిణీప్రముఖాస్వపి?

బృందోవాచ.

దుర్వాససా స్వయం దత్తో వర స్తస్యై మహామునే!,
ఇతి కాత్యాయనీవక్త్రా చ్ఛ్రుతమాసీ న్మయా పురా.

‘త్వయాయత్పచ్యతేదేవి, తదన్నం మదనుగ్రహాత్,
మిష్టంస్వాద్వమృతస్పర్ధి భోక్తురాయుష్కరం తథా’.
ఇత్యాహ్వాయతితాంనిత్యం యశోదాపుత్రవత్సలా.
ఆయుష్మాన్మేభవేత్పుత్ర స్స్వాదులోభా త్తథాసతీ,
శ్వశ్ర్వానుమోదితాసాపి హృష్టానందాలయంవ్రజేత్.
సాసఖీప్రకరాతత్ర గత్వాపాకం కరోతిచ,
కృష్ణోపిదుగ్ధ్వాగాః కాశ్చి ద్దోహయిత్వాజనైఃపరాః,
ఆగచ్ఛతిపితుర్వాక్యాత్ స్వగృహంసఖిభిర్వృతః.
అభ్యంగైర్మర్దనంకృత్వా దాసైస్సంస్నాపితోముదా,
ధౌతవస్త్రధరస్స్రగ్వీ చందనాక్తకళేబరః.
ద్విఫాలబద్ధచికురై ర్గ్రీవాఫాలోపరిస్ఫురన్,
చంద్రాకారస్ఫురద్భాల తిలకాలోకరంజితః.
కంకణాంగదకేయూర రత్నముద్రాలసత్కరః,
ముక్తాహారస్ఫురద్వక్షా మకరాకృతికుండలః.
ముహురాకారితోమాత్రా ప్రవిశేద్భోజనాలయం,
అవలంబ్యకరం సఖ్యు ర్బలదేవమనువ్రతః.
భుక్త్వాఽన వివిధాన్నాని భ్రాత్రాచసఖిభిర్వృతః,
హాసయన్వివిధైర్హాస్యై స్సఖీంస్తైర్హసతిస్వయం.
ఇత్థంభుక్త్వాతదాఽఽచమ్య దివ్యఖట్వోపరిక్షణం,
విశ్రమ్యసేవకైర్దత్తం తాంబూలం విభజన్నదన్.

(3) పూర్వాహ్ణలీలా—

గోపవేషధరఃకృష్ణః ధేనుబృంద పురస్సరః,
వ్రజవాసిజనైఃప్రీత్యా సర్వైరనుగతఃపథి.
పితరం మాతరంనత్వా నేత్రాంతేనాపితఙ్గణం,
యథాయోగ్యం తథాచాఽన్యాన్ వినివర్త్యవనంవ్రజేత్.

తతః ప్రవిశ్య సఖిభిః ప్రియయా త్వన్వితో గతః,
విహార్తుం స్వేచ్ఛయా తత్ర వనోద్దేశగతో ముదా.
తం దయిత్వా తదా బాలా దివ్యగానైః సుమధురైః,
సంగీతరంగ ప్రదీప్త్యా త్రిలోకం వశ్యకారిణః.
సానిర్భృత్యం తదంతరం త్రిషాస్వరంగానాంగనా,
మాధుర్యభావాన్యేన మనోహారిత్యనుత్తమా.
తం దయిత్వా తదా గారీ క్రీడనం గద్యదామకం.
(4) మధ్యాహ్నలీలా—
ఇత్థం తే బహుధా క్రీడ మధ్యాహ్నే కాలే స్వతః,
విహార్తుం స్వేచ్ఛయా తత్ర వనోద్దేశగతో ముదా,
నానా విధా వనాంత సఖిభిః నిరీక్ష్య చ.
స్వచ్ఛేయం గంగ ప్రస్తం ప్రియయా సహితం యయౌ,
అస్యాః తు పుష్పబాలకే విహారైః ప్రియాగణైః,
సాకీడ్యత్రామయా కాంతి స్నాన సత్ర సంగమ,
తదంతే వాయు సౌఖ్యం తత్ఖండం స్వచ్ఛతా.
ప్రవిశ్య సంధ్యావంధ్యేభిః కుసుమాది పుష్పరచి,
నిష్కందతో యంత్రయుక్త స్త్రైంగ సంవతోముఖః.
తథా స్త్రీకందం నిష్కంటం తాంగ్ర నిందతః పునః.
తదంతే వాయునా స్పృష్ట తత్ఖండే షట్పదైః,
తత్తాంత్రకాలతిద్దైర్య్య విహారైస్సుస్నిగ్ధైః!
క్రాంతేస్వచిత్తప్రసాద మాహాద్యమునిసత్తమ!
ఉపవిశ్య స నేదిష్ఠే మధుపానం ప్రవర్తితః,
తతో మధుమదోన్మత్తా నిద్రయా మీలితేక్షణా.
మిథః పాటీపమాలంబ్య తామపాంగవశంగతా,
తరంగాదితతోమంజం వృక్షలతాస్వ ప్రసాదితా.
ప్రియతత్పతిరత్ర శాయితాం ఘనాయతా.

సఖ్యోఽపిమధుభిర్మత్తా నిద్రయాపీడితేక్షణాః.
అభితోమంజుకుంజేషు సర్వావివాపిశిశ్యిరే,
పృథగేకేనవపుషా కృష్ణోఽపియుగపద్విభుః.
సర్వాసాం సన్నిధింగచ్ఛే త్ప్రియయాప్రేరితోముహుః,
రమయిత్వాచతాస్సర్వాః కరిణీర్గజరాడివ.
ప్రియయాచ తథాతాభిః క్రీడార్థంచ సరోవ్రజేత్,
జలసేకైర్మిథస్తత్ర క్రీడతస్సగణౌతతః.
వాసస్స్రక్చందనైర్దివ్యై ర్భూషణైరపిభూషితౌ,
తత్రైవ సరసస్తీరే దివ్యరత్నమయేగృహే.
ప్రాగేవ ఫలమూలాని కల్పితాని మయామునే!,
హరిస్తుప్రథమంభుక్త్వా కాంతయాపరివేష్టితః,
ద్విత్రాభిస్సవితోగచ్ఛే చ్ఛయ్యాంపుష్పవినిర్మితాం.
తాంబూలైర్వ్యజనైస్తత్ర పాదసంవాహనాదిభిః,
సేవ్యమానోహసంస్తాభి ర్మోదతేప్రేయసీంస్మరన్.
రాధికాపి హరౌసుప్తే సగణాముదితాంతరా,
అపితత్రగతప్రాణా తదుచ్ఛిష్టం భునక్తిచ.
కించిదేవ తతోభుక్త్వా వ్రజేచ్ఛయ్యాం నికేతనే,
ద్రష్టుంకాంతముఖాంభోజం చకోరీవ నిశాకరం.
తాంబూలం చర్వితంతస్య తత్రత్యాభినివేదితం,
తాంబూలాన్యపిచాశ్నాతి విభజంతీప్రియాళిషు.
కృష్ణోపి తాసాంశుశ్రూషు స్స్వచ్ఛందం భాషితంమిథః,
ప్రాప్తనిద్ర ఇవాభాతి వినిద్రోపి పటావృతః.
తాశ్చక్ష్వేలాం క్షణంకృత్వా పతచ్ఛిదనుమానతః,
వ్యదస్యరసనాం దద్భిః పశ్యంత్యోఽన్యోన్యమాననం.
లీనాఇవలజ్జయాస్యుః క్షణమాచుర్నకించన!
క్షణాదేవ తతోవస్త్రం దూరీకృత్య తదంగతః,

[illegible]

(5) అపరాహ్ణలీలా—

ఆగచ్ఛతివ్రజం హర్షా ద్వాదయన్ మురళీం మునే!,
తతో నందాదయస్సర్వే శ్రుత్వావేణు రవం హరేః.
గోధూళి పటలవ్యాప్తం దృష్ట్వాచాపి నభఃస్థలం,
విసృజ్య సర్వకర్మాణి స్త్రియో బాలాదయోఽపిచ.
కృష్ణస్యాభిముఖం యాంతి తద్దర్శన సముత్సుకాః,
రాజమార్గే వ్రజేద్వారి యత్ర సర్వేవ్రజౌకసః.
కృష్ణోఽపి తాన్ సమాగమ్య యథావదను పూర్వశః,
దర్శన స్పర్శనైర్వాచా స్మితపూర్వావలోకనైః.
గోపవృద్ధాన్ నమస్కారైః కాయికైర్వాచికైరపి,
అష్టాంగ పాతైః పితరౌ రోహిణీ మపినారద!.
నేత్రాంతసూచితేనైవ వినయేన ప్రియాంతథా,
ఏవం తైస్తైర్యథాయోగ్యం వ్రజౌకోభిః ప్రపూజితః.
గవాలయే తథాగాశ్చ సంప్రవేశ్య సమంతతః,
పితృభ్యా మర్థితో యాతి భ్రాత్రాసహ నిజాలయం.
స్నాత్వా పీత్వా తత్రకించి ద్భుక్త్వా మాత్రాను మోదితః,
గవాలయం పునర్యాతి దోగ్ధు కామోగవాం పయః.
తాశ్చ దుగ్ధ్వాదోహయిత్వా పాయయిత్వాచ కాశ్చన,
పిత్రాసార్థం గృహం యాతి తత్రభావశతానుగః.

(6) సాయంలీలా—

తత్ర పిత్రా పితృవ్యైశ్చ తత్పుత్రైశ్చ బలేనచ,
భుఙ్క్తే వివిధాన్నాని చర్వ్య చోష్యాదికానిచ.
తన్మతిః ప్రార్థనాత్పూర్వం రాధికాపి తథైవహి,
ప్రస్థాపయే త్సఖీద్వారా పక్వాన్నాని తదాలయం.
శ్లాఘయంశ్చ హరిస్తాని భుక్త్వా పిత్రాదిభిస్సహ,
పక్వాన్నాని గృహీత్వాయా స్సఖ్యస్తత్ర పురాగతాః.

మహాగానిద ఘనస్తాని ప్రదస్తాని చ కోదయా,
సర్వస్వస్థ వదనాంద్రత్వం కృష్ణోద్భృత్యం కనకాంగద.
సర్వంతాభి ప్పమానియ రాధికాస్తు పరాద్య తే,
సాక్షిధుశ్య సక్తిరక్తగయా గదమల్లూర్ధ్వశః,
సఖీభిర్వ్యండితా రతే దధిబస్తుం సముద్యతా.

(7) ప్రదోషలీలా—

ప్రాప్తాశ్చతే మయాతాది తితపిత తతప్పళీ,
తథాభిహారితా సాల న యమునాయా ప్రభూషితః.
కల్పవృక్ష నిమంబేఒక్ష్మిన్ దివ్యరత్నమయే కృతే,
పితత్పుష్ప సితామయాగ్ర దేహ యూని పర్గయుతా.
కృష్ణోఒత విచిత్రం తిలక వృష్టా కాతూహలం తతః,
తాత్య బహ్మ మనోజ్ఞాని ప్రతాప్య గీతకాన్యపి.
ధనధాన్యాది భిశ్చ ప్రీణయిత్వా సుధాసతః,
బ్రాహ్మణాదితో మాత్రేయాంతి సఖ్యాగ్రనికేతనం.
మాతరి ప్రస్థితాయాం ప్రక్షాహితాత్ర తదోగ్రహం,
సంకేతకం విసంయాత్ర సమానిత్య దలక్షితః.

(8) విహారలీలా—

మిలిత్వా తాభి ర్భావత్ర ప్రదోషే పదరాజయు,
సహాద్రై ర్వాద్రై రాధికాదిగీత పురస్సరైః.
సాక్షయా మధ్యమం వీత్వా రాత్రౌ తత్ర విహారతః,
సంస్మృత్య విలితః సంబం మమభక్త్యదద్యలక్షితా.
వీరాంత మమస్తైః ప్రైః గిరితల్ప మనోహరే,
సుప్తాంతస్మత స్వత్ర సేవ్యమానా నిజాలిభిః.
సంపూర్ణరాత్ర్యా విధాస్తైక మయాకేళ్యత త్రపోధితం,
త్వయాకేళ్యత త్రోధసీధుం రహస్యం పరమాద్భుతం.

దైనం దినమును, నప్రాకృతమును నగు శ్రీరాధాకృష్ణుల నిత్యలీలను బఠించుట కందఱకు నధికారములేదు. ఇది పరమాద్భుత రహస్యము. దీని రహస్యమును గాపాడుట కందఱకును గర్తవ్యము. దీనియం దధికారము లేని వారి కీలీలను వినిపింపరాదు.

జడబద్ధ జీవుఁడు కృష్ణలీలా శ్రవణమున కనధికారి.

జడబద్ధజీవునకుఁ జిత్తత్త్వ సంబంధమగు రాగ మార్గమం దెంతవఱ కభిరుచి కలుగకుండునో, అంతవఱకును వాని కీలీలా వర్ణనము రహస్యముగ నుండుటయే మేలు. నామరూప గుణలీలలయొక్క యప్రాకృతములగు శుద్ధచిన్మయ స్వరూపములు హృదయోదితములగు నంతవఱకు నీలీలాశ్రవణమున కెవ్వరికి నధికారములేదు. అధికారము లేని వార లీలీలలను బఠించిరేని మాయికభావ సంపన్నులగుచు జడీయములగు స్త్రీ పురుషసంగాదులను ధ్యానించుచు నధోగతిఁ జెందుదురు. పాఠక మహాశయులు సావధాన చిత్తులగుచు నారదునివలె నప్రాకృత శృంగార సంస్కార లాభమునొంది తదుపరి యీలీలయందుఁ బ్రవేశించుట కర్తవ్యము. అట్లుకానిచో మాయికమగు కుతర్కము జనించి వారల హృదయము నంధకారమున ముంచివేయును. అధికారులకు మాత్ర మీలీలా వర్ణనము నిత్య పఠనీయమును, నిత్యచింతనీయమును, అగుచున్నది. వారల కిది సర్వపాపహరమును, అప్రాకృతభావ ప్రదమును. ఇది నరలీలవలె లౌకికముగ గోచరించుచున్నను సర్వశక్తిమంతుఁడును, సర్వమంగళమయుఁడును నగు పురుషుని విషయమున నత్యంత చమత్కారరూపమున నలౌకికమే యగుచున్నది. అధికారులచే నిత్యస్మరణ యోగ్యమగు నేతల్లీలాసంక్షిప్తసారము గోస్వామిగణముచే విరచింపఁబడినది. శ్రీగోవిందలీలామృతము మున్నగు ననేక రసగ్రంథము లీలీల నవలంబించియే రచింపఁబడినవి. అధికారులగు వారు వానినిఁ బఠించిరేని భజనానందలాభము నొందుదురు. సప్తమవృష్టియందు విచారింపఁబడిన శృంగారాది రసముల నుత్తమరూప మునఁ దెలిసికొని ప్రాత్యహిక రాగమార్గీయులగు సాధకులు లీలాస్వాద

వాని తత్పరులగుదురు నిజసేవాభావన మొనరింతురు. ఇదియే వారల నిత్యభజనము. రాసపంచాధ్యాయియందలి యాఖరిది శ్లోకమును శ్రీ మన్మహాప్రభువు మనము తెల్లగ విచారించుట కొరకొసంగెను. ఆశ్లోకమునందలి 'శ్రద్ధా' శబ్దము నప్రాకృత విషయమునందలి శ్రద్ధయని యర్థము.—

—శ్రద్ధాన్వితుండగు జీవుండే యధికారి,....

"విక్రీడితం వ్రజవధూభిరిదంచ విష్ణోః
శ్రద్ధాన్వితోఽనుశృణుయాదథ వర్ణయేద్యః
భక్తిం పరాం భగవతి ప్రతిలభ్య కామం
హృద్రోగమాశ్వపహినోత్యచిరేణ ధీరః"

శ్రీకృష్ణలీల నిత్యమనియు, నైమిత్తికమనియు, రెండు విధములు.

శ్రీకృష్ణుని నిత్యలీలయు, నైమిత్తికలీలయు.

గోలోకమునందు నిత్యవర్తియు, యష్టకాలలీలయు సర్వదా వర్తమానములై యుండును. భౌమలీలయందా యష్టకాలలీలతో నైమిత్తికలీల కలసియుండును. వ్రజమునుండి వెడలి వచ్చుటయు, మరల వ్రజమును జేరికొనుటయు, అసుర సంహార మొనర్చుటయు, మనుదవి నైమిత్తికలీలలు. ప్రపంచబద్ధులగు సాధకుల కివి యుపకార్య విషయములు. నైమిత్తికలీల గోలోకమునందు వ్యతిరేక లక్షణముగలిగి భావరూపమున నుండును. భౌమ జగత్తునందు మాత్ర మది వస్తురూపముగఁ బ్రకాశించును. నైమిత్తికలీల సాధకులకు నిత్యలీలా ప్రతిబంధకముగ గోచరించును గాని వారు ఆ లీలాంతర్గతములగు నాయా కార్యములందు దమ తమ యనర్థనాశనమునే యుత్సాహముతో గమనించు చుందురు. నైమిత్తికలీల యాక్రింద వివరింపఁబడుచున్నది.

(1) పూతనావధ.

పూతన యనిన భుక్తిముక్తి శిక్షకురాలగు కపటగురువు. భుక్తిముక్తిస్పృహలగు కపటసాధువులే పూతనాతత్త్వము. శుద్ధభక్తునియందలి

యనుగ్రహముచే బాలకృష్ణుఁడు తన సంబంధమగు నవోదితభావమును రక్షించుటకై పూతనను వధించెను.

(2) శకట భంజనము.

ఇది పూర్వజన్మములకును, నీజన్మమునకును సంబంధించిన యసత్సంస్కార జాడ్యమును, నభిమాన జనితమగు భారవాహిత్వమును. బాలకృష్ణభావము శకటభంజన పూర్వకముగ నీయనర్థమును దూరీకృతమొనర్చెను.

(3) తృణావర్త వధ.

వృథా పండితాభిమానమును, దానిచేఁ గలుగు కుతర్కమును, శుష్కయుక్తులును, శుష్కన్యాయాదులును, బండితాభిమానుల సాంగత్యమును, తృణావర్తుఁడనఁబడును. హైతుకపాషండ మతసమూహములు వీనికి సంబంధించినవే. భావసాధకుల దైన్యమును జూచి కృపాప్రపూర్ణుఁడై బాలకృష్ణుడు తృణావర్తునిఁ జంపి వారి భజనమును నిష్కంటకమొనర్చెను.

(4) యమళార్జునభంగము.

తాను రూపవంతుఁడననియు, గొప్పయింటివాఁడననియు నభిమానము గలిగి తత్కారణమున భూతహింసయు, స్త్రీసంగము, మద్యపానము మున్నగునవి యలవడుటచే జిహ్వాలాంపట్యము, దయావిహీనమగు భూతహింస, నిర్లజ్జత మున్నగు దోషములు సంభవించును. ఇదియే యమళార్జున తత్త్వము. కృష్ణుఁడనుగ్రహపూర్వకముగ యమళార్జున భంగమొనరించి యీదోషములను దొలఁగించెను.

(5) వత్సాసురవధము.

బాలబుద్ధిచే సంభవించెడి దుష్కార్యములును, బరబుద్ధివశతయు, ననునవి వత్సాసురనామకమగు ననర్థములు. కృష్ణుఁడనుగ్రహించి వానినిఁ దొలఁగించెను.

(6) బకాసురవధ.

కుటిలత, ధూర్తత, శఠత యనువానిచేఁ గలిగెడి మిథ్యాచరణమే బకాసురుఁడు. దానిని నాశనమొనర్పకున్న శుద్ధమగు కృష్ణభక్తి గలుగదు.

(7) అఘాసుర వధము.

పాతకీసంగము, ద్వేషముచే కలిగెడి పరద్రోహరూపములు పాప బుద్ధియు దుష్కృతము చేయుటయు యఘాసురుని వధించుట. ఇదియొక నామాపరాధము.

(8) బ్రహ్మ మోహనము.

కర్మజ్ఞానాదులను ఆశ్రయించుటచే కలిగెడి సందేహవాదమును, ఐశ్వర్యబుద్ధిచే మాధుర్యరసము నెరుగకుండుటయును.

(9) ధేనుక వధ.

స్థూలబుద్ధియు, సద్జ్ఞానాభావమును, మూఢత్వముచే కలిగెడి తత్త్వాంధతయును. ఇవి స్వరూపజ్ఞానమునకు విరోధములు.

(10) కాళీయ దమనము.

అభిమానము, ఖలత్వము, పరాపకారిత్వము, క్రూరత్వము, జీవుల యందలి దయాశూన్యత, యనువానిని దూరీకరణమొనర్చుట.

(11) దావాగ్ని పానము.

పరస్పరవాదము, సంప్రదాయవిద్వేషము, అన్యదేవతలయెడ విద్వేషము, యుద్ధమును. ఇత్యాది సంఘర్షణమే దావానలము.

(12) ప్రలంబ వధ.

స్త్రీలాంపట్యము, లాభము, పూజయుఁ బ్రతిష్ఠయు,—వీని దూరీకరణము.

(13) దావానల పానము.

నాస్తికబుద్ధిచే ధర్మమునకును, ధార్మికులకును గలుగు నుపద్రవమును తొలఁగఁద్రోయుట.

(14) యాజ్ఞిక విప్రపత్న్యము.

వర్ణాశ్రమాభిమానముచే కలిగెడి కృష్ణునియెడల నుదాసీనబుద్ధియుఁ గర్వమదత్వమును.

(15) ఇంద్రపూజావారణము.

బహిర్విశ్వాస బుద్ధిత్యాగమును, అహంగ్రహోపాసనాదూరీకరణమును.

(16) వరుణలోకమునుండి నందునిఁ దెచ్చుట.

వారుణి యనఁదగు మద్యములను సేవించుటచే భజనానందము వృద్ధిఁ బొందుట యను దుర్బుద్ధిని దూరీకరణ మొనర్చుట.

(17) సర్పమువలన నందుని రక్షించుట.

మాయావాదముచే మ్రింగఁబడిన భక్తితత్త్వము నుద్ధరించుట. మాయావాది సంగత్యాగము.

(18) శంఖచూడవధము మణిమోచనము.

ప్రతిష్ఠాశావర్జనము, స్త్రీసంగస్పృహావర్జనమును.

(18) అరిష్టాసురవధ.

పంచోపాసనములగు మతములయం దభిమానముచే భక్తి నపహసించుట యనుదాని నాశనము.

(20) కేశివధము.

"నేను గొప్పభక్తుఁడను, గొప్ప యాచార్యుఁడను" అనునట్టి యాభిమానము, ఐశ్వర్యబుద్ధి, పాండిత్యాహంకారము ననువానిని వర్జించుట.

(21) వ్యోమాసురవధ.

దొంగ భక్తులయొక్కయుఁ, గపట భక్తులయొక్కయు సంగమును విడుచుట.

వ్రజభజనప్రతికూలములగు తత్త్వములు.

శ్రీకృష్ణసంహితయొక్క యష్టమాధ్యాయమునందలి పదుమూఁడవ శ్లోకము మొదలుకొని యధ్యాయశేషపర్యంతము వివరింపఁబడిన వ్రజభజన ప్రతిబంధకరూపములగు పదునెనిమిది యనర్థములకు యమళార్జునభంగమును, యాజ్ఞికవిప్రుల వృథాభిమానదౌరాత్మ్యమును అను రెండులీలలను జేర్చినచో

నియమితి * ప్రతిబంధకములగును. అనర్థములు ఫలప్రాప్తికి ప్రతికూలము
లగు తత్త్వములు. నామభజనము చేయు సాధకులనుదినమును మూడు వేళల
గర్తి సంబోధనముచే ప్రతిబంధకములను నివారించుకొను శక్తి తమ కను
గ్రహింపుమని ప్రార్థించవలెను. ఇట్లు చేయగలిగినచో భక్తివృత్తము
బలిష్ఠమగును. కృష్ణుడే యాదవులను వధించెనో యా యాదవు
లందఱును తమ మనోరాజ్యమునకు బాధించు మహోత్పాతములను మూల
తొలగింప గలరనుటను సత్ప్రార్థనలతో మూల కమలమున పద్దెన్ని
ముగ నాశ్రయించుచు వేడుకొనినచో భగవంతుడు దానికి నర్థము
లను తొలగించునట్లు చేయును. ఇంక నపరాధములను బలదేవుడు నశింప
జేసినచో తత్సంబంధములగు అనర్థములను సాధకులు తమ స్వశక్తిచేతనే
నాశన మొనరింపవలెను. ప్రతిబంధకముల నివారణమిదియే. భారతా
హిత్యగురుకము చే పంపాకరమే లేను కాదు
బలదేవుని కృపచే గాదు. శ్రీ లాంపట్య లాభపూజా ప్రతిష్ఠా
దూరీభూతములగును. రూపమగునదియు ప్రలంబాసురుడను నర్థము.
సాధకుడు దీనిని బిట్టుగదలతో గూడిన స్వప్రయ
త్నముతో కృష్ణానుగ్రహము చే నివారించు కొనవలెను. స్వస్వరూపము
నకును, నామస్వరూపమునకును, ఉపాస్య స్వరూపమునకును సంబంధించిన
యజ్ఞానము, అవిద్యయు ధేనుకాసురుడు. సాధకుడు దీనిని బహుళ
ప్రయత్నముతో దూరీకృత మొనర్పవలెను. శ్రీసంగ పురుషసంగ
లాంపట్యము, సర్వలోభము, విషయచేష్టయు, స్వాసాన్యావాద్యభిమానవృద్ధి,
ద్వియపూజా ప్రాప్త్యర్థ, ప్రతిష్ఠాలాభమునకు నిషిద్ధియును ప్రలంబత్వము.
ఇది నామభజనమునకు మహాప్రతికూల విషయములని తెలిసికొని స్వప్రయ
త్నముతో సాధకుడు దీనిని దూరస్థముగ నొనర్పవలెను. సాధకునకు

* (11) దావాగ్ని నాశనము, (13) దావానల పానమును గలసి
ఏకలీలావిషయముగానే భావింపవలెను.

దైన్యము ప్రబలమైనచో నతనిపై నవశ్యముగఁ గృష్ణకృపకలుగును. అందు వలన బలదేవభావమావిర్భవించి యాయనర్థములన్నియు క్షణములో నాశన ముగును. అనర్థనాశనమగుటచేఁ గ్రమముగ సన్యయాను శీలనమునకు విశేషోన్నతి కలుగుచున్నది. ఈప్రక్రియలన్నియు సహజముగ గూఢ ములు. సద్గురునివలన నుపదేశపూర్వకముగ వీనినిఁ దెలిసికొను టావశ్య కము. కావున,

శ్లో. యస్యప్రసాదా ద్భగవత్ప్రసాదో
యస్యాప్రసాదా న్నగతిః కుతోఽపి
ధ్యాయం స్తువం స్తస్యయశ స్త్రిసంధ్యం
వందే గురోః శ్రీ చరణారవిందమ్.

